UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

Cl. No. ______________ Acc. No. 541

DATE DUE

DURATION OF LOAN—Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

# యాత్రామార్గదర్శి

ద్వితీయభాగము

## ఉపహారము

ఓమ్

# అక్షరకృతి సమర్పణము

శిష్టజనోద్ధారకుండును, దుష్టజనసంహారకుండును, ధర్మసంస్థాపకుండును, భక్తజనవరదుండును, గరుణాసముద్రుండును, జగద్రక్షకుండును, బ్రేమమూర్తియు, సర్వమునకుం దల్లియుం, దండ్రియునయి, సర్వదా సర్వప్రాణియోగక్షేమములను వహించుచు శ్రీరామనామక్షేత్రమున వేంచేసియున్న శ్రీ కోదండరామ మహాప్రభువువారి 23-వ శ్రీరామకోటి మహోత్సవసందర్భమునం దత్త్రోమలమ్ముదులపవిత్ర పాదారవిందములయందీ చిన్నిపాత్త్రమును 31-12-55 సప్రశ్రయప్రణామసహస్రముతోఁ గానుక వెట్టుచున్నాము.

ఇట్లు,

శ్రీ సీతారామనామసంకీర్తనసంఘసోదరులు.

Sri Rama Nama Kshetram, Guntur



# మనవి

[ ప్రథమముద్రణాప్రయుక్తము ]

సోదర సోదరీమణులారా !

భారతదేశమున నడుగడుగున బుణ్యక్షేత్రము లున్న వనియు, నంతర్ముఖు లగుసాధువులు నిరంతర మా యాక్షేత్రముల దర్శించుచు జీవితముల గడుపుచుందురనియు, విని, ప్రత్యేక దృష్టితో నట్టి మహనీయులకొఱ కన్వేషించుచు, భాగ్యవశమున నట్టి వారిదర్శన మైనపుడెల్ల మహానందముతో వారి నాశ్రయించుచు, ఆయాక్షేత్రముల మహిమలను వాని రహస్యములను వాని మార్గములను వెంట గొనిపోదగు సామానులను వాని యుపయోగావశ్యకతలు మొదలగు విషయములను వారి నుండి యడిగి తెలిసికొనుచు నొక పుస్తకమున గుర్తు వ్రాసి యుంచుకొనుట నా కలవాటయ్యెను. అట్లే తీర్థయాత్రలు సేవించివచ్చినవారి నడిగి, వారి యనుభవములను దెలిసికొని వ్రాసియుంచుకొను చుండెడివాడను. యాత్రాగ్రంథములను, బలువిధము లగు రైలుమార్గముల జూపుపటములను బరిశీలించు చుండెడివాడను.

పై రీతిగ నాకు దీర్థయాత్రలయం దపరిమిత శ్రద్ధాదరములు కలిగెను. ఆయాక్షేత్రములను దర్శింప బయలుదేరి దక్షిణభారతమున గల క్షేత్రములనెల్ల దర్శించి యందలి వివరములను గుర్తించుకొనుచు, ననేక క్షేత్రముల ఫోటోలను స్వయముగ దీసికొనుచు యాత్ర గావించితిని.

మిత్రు లనేకులు తాము తీర్థయాత్ర చేయుతలంపు గల

దనియు సక్రమమైనమార్గమును వ్రాసియిమ్మనియు నన్ను గోరు చుండ నట్లే వ్రాసియిచ్చుట జరుగుచుండెను. క్రమముగ నిది నాకసాధ్యమైనపనిగ దోచినది. అందుచే నేను వ్రాసికొనిన తీర్థయాత్రల గూర్చిన వివిధాంశములను విశేషములతో నొక గ్రంథముగ సంతరించి ముద్రించిన నాశ్రమ తగ్గుటయే గాక లోకోపకారముగూడ నగునని తలచి యొక యేకాంత ప్రదేశ మున వసించి గ్రంథరచనము ముగించి, మాసంఘసోదరులకు వినిపింప, వారును లోగడ దమ కిప్పని యసాధ్యమని నిర్ణే దించియున్నవా రగుట, నారచనమును సంభావించి, పరమా దరముతో దానిని 'దక్షిణ భారత యాత్రామార్గదర్శి' అను పేర 1953 డిశంబరులో బ్రచురించి, నాప్రయాసను మఱచునట్లు చేసిరి. దానినిగూర్చి అనేక దిన, వార, పక్ష, మాస, ఆంగ్లాంధ్ర పత్రికలు బహుముఖముల శ్లాఘించుచు సమీక్షించుటేగాక, ఆల్ ఇండియా రేడియోవారు మద్రాసు కేంద్రమునుండి 20-8-55 తేదీన బ్రాడ్ కాస్టు ప్రసారముగూడ గావించిరి. ఆంధ్ర స్టేట్ పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టరుగారు దానిని సర్వగ్రంథాలయము లలో నుంచదగిన గ్రంథముగ సిఫార్సుచేసిరి. ఆంధ్రసోదర మహోదయు లెంతయు నభిమానించుటచేతనే యది యిపుడు తృతీయ ముద్రణమున కెదురుచూచుచున్నది. ఈగ్రంథము నందు, నేను చేసిన యాత్రలను వర్ణించుటేగాక యాత్రికులకు మార్గమున నెట్టి కష్టములు గలుగకుండ సుఖప్రయాణము చేయుటకొఱ కుపకరించు సర్వవిషయములను వ్రాసితిని.

దక్షిణ భారత యాత్రామార్గదర్శిని జదివినవారనేకులు ఉత్తరార్ధముకొరకు నన్ను త్వరపెట్టుచు వచ్చిరి. అందుచే ద్వితీయ భాగమును సంతరింపదలంచియు స్వయముగ నాయా క్షేత్రముల దర్శించి, యందలి కష్టసుఖములగూర్చి స్వానుభవము సంపాదింపక యిట్టి గ్రంథరచనమునకు గడగుట హాస్యాస్పద మగునని నేను విచారపడుచుండ, నాపరిస్థితిని గుర్తించి, తదర్థమై మాసంఘమువారు నన్ను బహుప్రేమతో మన్నించి, 1955 మే నెలలో ఉత్తరభారత క్షేత్రములను దర్శింప బంపియుండిరి. ఇట్టి మహావకాశము కల్పించిన మా సంఘమునకు నే నెంతయు కృతజ్ఞుడను. నే నాయాతీర్థములు, ఆశ్రమములు, మహాత్ములు, జలపాతములు, ప్రకృతిసుందర ప్రదేశములు, వేసవి మకాములు (Hill Stations) హిమాలయములలోని కేదారము బదరీనారాయణము మొదలగు క్షేత్రములు దర్శించినపుడెల్ల నా కెమేరాతో వాని ఫోటోలు తీసికొనుచు, జూచునది చూచినట్లుగ వ్రాసికొనుచు, విశేష స్వానుభవమును గడించితిని. తత్పురస్సరముగ దాదాపు 400 క్షేత్రములను, చారిత్ర ప్రదేశములను, బౌద్ధ, జైన క్షేత్రమహిమలను గుర్తించి యిందు నానేర్చినట్లుగ బొందుపరచితిని. అనేకాంగ్ల గ్రంథములను బఠించి విదేశీయులు మన భారత తీర్థ క్షేత్రములనుగూర్చి పొంగిపోయి కావించిన ప్రశంసల నందందు విశదపరచితిని. ఈ గ్రంథమును సంతరించుటలో గొన్ని సంహితలును, దీర్థక్షేత్రమాహాత్మ్యాది గ్రంథములును, రైల్వేవారు, ప్రభుత్వమువారు ప్రచురించిన గైడ్లును నాకు సహాయపడినవి.

గ్రంథరచనమునకు ముఖ్యముగ భావమును, భాషయు ప్రధానములు. ఇక ముద్రణమున నక్షరపరిశోధనాదులు ప్రధానములు. ఏతదుభయమునను నాయసమర్థత బయటబడకుండ నుభయభారమును దామే భరించి గ్రంథమునకు విశిష్టత, శోభ, ఆకర్షకత కలుగునట్లు నాకనేకవిధముల దోడ్పడిన శ్రీ చతుర్వేది అమరేశ్వరశాస్త్రిలుగారికి పునః పునః ప్రణామము లాచరించుచున్నాను.

ఇట్టి యుపకారకమైన గ్రంథము నాంధ్రలోకము సమాదరించి, త్వరితముగ జేకొని, నావడిన ప్రయాసమును గుర్తించి, సహాయపడునుగాక యని ప్రార్థించుచున్నాను. అనుభవజ్ఞులీ ద్వితీయభాగమున సవరణలు సలహాలు సూచించిన కృతజ్ఞతతో స్వీకరించి పునర్ముద్రణమునందు వాని ననుసరింతును.

| | |
|---|---|
| శ్రీరామనామక్షేత్రము, | ఇట్లు, |
| అగ్రహారము, | విన్నవించువిధేయుడు, |
| గుంటూరు | రాగం వెంకటేశ్వర్లు |
| 1955 | రచయిత. |

# మనవి

[ ద్వితీయముద్రణాప్రయుక్తము ]

తీర్థయాత్రాతత్పరులారా !

1955 సం॥ డిసెంబరులో జరిగిన 23 వ శ్రీరామకోటి మహోత్సవములలో బదివేల ప్రేక్షక మహాశయుల సమక్షమున 'ఉత్తర భారతయాత్రామార్గదర్శి' ప్రప్రథమమున నావిష్కార ణోత్సవమును బడసి, మనోవేగమున యాత్రాతత్పరుల సంపూర్ణాదరాభిమానముల జూరగొని, శాశ్వతవిశాలప్రతిష్ఠను బొందెను. ప్రథమభాగమునువలెనే దీనినిగూడ నెందఱో పెద్దలు, యాత్రికులేగాక ఆంధ్రాంగ్లభాషామయ దిన, వార, పక్ష, మాసపత్రికలుగూడ బహుముఖముల ప్రశంసించినవి. ఆల్ఇండియా రేడియో మద్రాసు కేంద్రమువారు, విద్యాధి కారులు, మంత్రులు, గవర్నర్లు మున్నగు నున్నతాధికారులు పలువురు 'ఇట్టిగ్రంథ మాంధ్రభాషయందే గాదు, వేఱేభాష యందును నేటివఱకు బ్రచురింప బడ లే' దనియు, 'దీర్థ యాత్రాపరులసంఖ్య దినదినాభివృద్ధి నందుచున్న యీ శుభ సమయమున నిట్టిది వెలువడుట బహుజనోపకారక' మనియు వేనోళ్ళ దమయానందమును వెలిబుచ్చిరి. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రిరీస్ వారు దీనిని సర్వగ్రంథాలయపఠనగ్రంథముగ నాంగీకరించిరి.

ప్రకటించిన కొలదిమాసములలోనే గ్రంథములన్నియు విక్రీతము లగుటనుబట్టియే దీనియెడల నాంధ్రసోదరుల పర

మాదరము వ్యక్తమగుచున్నది. వెంటనే పునర్ముద్రణము గావింపవలసియుండియు గాగితములకఱ వేర్పడుటచే నార్థిక పుష్టి సమకూర్చుకొనుటలో నేర్పడిన ప్రకాశకసోదరుల యాలస్యమునకుదోడు, కొందఱుప్రాజ్ఞు లిచ్చినసలహాల శిరసావహించి యొకయేకాంతప్రదేశమున దీక్షతో నివసించి, పురాణేతిహాసముల నుండియు, సాధుసత్పురుషులనుండియు, భక్తయాత్రికుల నుండియు గ్రహించిన నూతన విషయసారాంశములను గ్రోడీకరించి, స్వానుభవముతో జోడించి, విశిష్టరీతిని గ్రంథమును సమకూర్చుటలో నేర్పడిన నాయాలస్యముగూడ గొంత లేకపోలేదు. గ్రంథము నింకను విస్తృతము చేయదలచి, యనేక నూతన ప్రదేశములలోని తీర్థక్షేత్రాశ్రమ మహాభవనముల ఫొటోలను జేర్చి, దాదాపు మఱినూఱుపుటల విషయమును బెంచితిని. కాగితము వెల యెంతహెచ్చినను గొప్పధనము వెచ్చించి గ్రంథమును మఱింతయాకర్షణీయముగ ముద్రింపించిన ప్రకాశకసోదరుల నెంతయు నభినందించుచున్నాను. ఈ ద్వితీయముద్రణ సందర్భమునగూడ విషయ సమీకరణభారమునేగాక పరిశోధనభారమునుగూడ దామే వహించి, నాకత్యంతము తోడ్పడిన శ్రీ చతుర్వేది అమరేశ్వరశాస్త్రిగారికి నా కృతజ్ఞతాపూర్వకాభివాదముల నర్పించుచున్నాను.

బదరీ, కేదార, కైలాస, కాశ్మీర, యమునోత్తరీ, గంగోత్తరీక్షేత్రములకు మాత్రము వెడలు యాత్రికులయుపయోగార్థము 'హిమాచలయాత్రామార్గదర్శి' యను పేర

నొకచిన్ని పొత్తము దీనినుండి ప్రత్యేకముగ బ్రకటింపబడినది. హిమాచలప్రయాణమున నింతపెద్దగ్రంథమును మోసికొని పోవుశ్రమను దగ్గించుటకే యది యట్లొనగింపబడినది.

(భారత) యాత్రామార్గదర్శి రెండు భాగములను హూణభాషలోని కనువదించి ముద్రించు టత్యావశ్యకమని బహుప్రాంతములనుండి మాన్యు లనేకులు పదేపదే హెచ్చరించుచుండినను, ఆపని కష్టసాధ్య మని సాహసింపజాలక మూడునాలుగేండ్లు మిన్నకుండియు, మాసంఘసోదరులు తుదకు 1957 డిసెంబరులో శ్రీరామకోటిరజతోత్సవసందర్భమున దక్షిణభారతయాత్రామార్గదర్శినిమాత్ర మాంగ్లీకరించి, 'PILGRIM'S TRAVEL GUIDE' అను పేరుతో మహాకర్షణీయముగ ముద్రింపించి ప్రకటించి నా కెంతయో ప్రశస్తిని గూర్చుట యట్లుండ, స్వదేశపరదేశీయుల కెంతయో మహోపకార మొనరించుటచే వారిని బహుధా కీర్తించుచున్నాను. ఆంగ్లమున ప్రకటితమైనప్రథమభాగము గూడ యావద్భారతీయ విద్వత్ప్రకాండులచేతనేకాక, అమెరికాలోని న్యూయార్కు, చికాగో, బోయిన్, కురాకో, లాస్ఏంజల్స్, కాలిఫోర్నియా, శాన్‌ఫ్రాన్సిస్కోల నుండియు, రష్యాలోని మాస్కో, లెనిన్‌గ్రాడ్లనుండియు, స్విజెర్లాండ్, ఫ్రాన్స్, న్యూజీలాండ్, కెనడా, కూబా, సిలోన్, జెకస్లోవియాల నుండియు బహుముఖప్రశంస నందుకొనినదని తెలుపుట కెంతయు నానందము. స్వదేశీయులను మించి, విదేశీయులే

యాత్రామార్గదర్శి ద్వితీయభాగాంగ్లానువాదముకొఱకు కుతూహలపడుచు, అడ్వాన్సులనుగూడ బంపుచున్నారు. దైవము దాని నెన్నడావిష్కరింపజేయునో!

ఈద్వితీయభాగముకొఱకెందఱో పాఠకులత్యంతాపేక్షతో నార్డర్లను బంపుచున్నను 1½ సంవత్సరములనుండి 'లేవు లే' వని తెలుపవలసివచ్చుట కెంతయు జింతించుచు, నేటికైన ద్వితీయముద్రణమును సాంతపఱచి, యీ 'ఉత్తర భారత యాత్రామార్గదర్శి'ని బహుస్థలముల బహురూపముల విరాజిల్లు తన యద్వితీయమూర్తివైభవమును దర్శింపగోరు యాత్రికభక్త సోదరీ సోదరుల కందింపజేయు భాగ్యమును గటాక్షించిన మా క్షేత్రపాలకుడగు శ్రీ కోదండరామప్రభువునకు నాసాష్టాంగప్రణామముల నర్పించుచు, స్వకపోలకల్పనారహితముగ నిందు బేర్కొనిననానాతీర్థక్షేత్రముల యాథార్థ్యము నభివ్యక్తపఱచుటలో దొరలిన నావాచాలోపముల నెల్ల క్షమించుటకై ప్రాజ్ఞుల వేడుకొనుచున్నాను.

| | |
|---|---|
| శ్రీరామనామక్షేత్రము,<br>అగ్రహారము, గుంటూరు<br>1959 | ఇట్లు, విన్నవించు విధేయుడు,<br>రాగం వెంకటేశ్వర్లు.<br>రచయిత. |

# ప్రకాశకుల ప్రస్తావము

"హరే రామ హరే రామ । రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ । కృష్ణ కృష్ణ హరే హరే
ఇతి షోడశకం నామ్నాం । కలికల్మషనాశనమ్ !
నాతః పరతరోపాయ । స్సర్వవేదేషు దృశ్యతే"—

"శ్రీరామ జయరామ । జయ జయ రామ"—

"శ్రీరామ రామ రామేతి । రమే రామే మనోరమే !
సహస్రనామత స్తుల్యం । రామనామ వరాననే!

"ధ్యాయన్ కృతే, యజన్ యజ్ఞై । స్త్రేతాయాం, ద్వాపరేఽర్చయన్,
యదాప్నోతి తదాప్నోతి । కలౌ సంకీర్త్య కేశవమ్"—

"....భక్త్యా త్వనన్యయా లభ్య । అహ మేవం విధోఽర్జున!"

ఇత్యాది బహుశ్రుతిస్మృతిపురాణసంహితాప్తసూక్తుల రహస్యమెఱింగి, సద్గురుచరణోపదేశానుసారము భగవన్నామ సంకీర్తనమేతప్ప నీ కరాళకలికాలమున సార్వజనీన సులభతరణోపాయము వేఱొండు లేదని దృఢముగ నిర్ణయించుకొని మిత్రులము కొందరము 1926 సం॥న నొక సంఘముగ నేర్పడి నిత్యము సాయంసమయములను విశ్రాంతిసమయములను భగవన్నామ సంకీర్తనము గావింప మొదలిడితిమి. ఇట్లు కొలది సంవత్సరములు గడచునంతలో నింక ననేకమిత్రులును దోడగుట మా సంఘము మఱింత బలిష్ఠ మయ్యెను. నియమ బద్ధముగ నొక నిర్ణీత కార్యక్రమమును నడపుచుండు మహోద్దేశముతో 1944 సం॥న మాసంఘము రిజిష్టరు చేయబడెను. అస్మత్సాంఘికు లెల్లరు నిత్యము భగవన్నామసంకీర్తనాదులు గావించుచుండుట యట్లుండ, ఆబాలగోపాలము స్వనగరము

వనే గాక పల్లీ గ్రామ పత్తనములం దాసేతు శీతాచలము భారతదేశమందెల్లెడల భగవన్నామ ప్రబోధ ప్రచారముల గావించి సర్వత్ర భగవన్నామము మాఱుమ్రోగునట్లు చేయ వలెనని యాసించితిమి. ఏతదర్థసిద్ధికై యెన్నెన్నియో సులభో పాయముల నన్వేషించుచుంటిమి. పెద్ద పెద్దలసన్నిధి జేరి వారిని సేవించి వారి సలహాలను జేకొంటిమి. క్రమముగ మాసంఘ కల్పకము సాధనశాఖ, ప్రచారశాఖ, పరిచరణశాఖ మున్నగు బహుశాఖల పెంపుతో, విస్తరింపదొడగెను. సమస్త జగ త్కల్యాణసిద్ధికొఱకును, సుస్థిరప్రశాంత ప్రాప్తికొఱకును బహుగ్రామ పత్తనములందు సంకీర్తన సంఘముల నెలకొల్పి తిమి. అందందు గల సోదరభక్తసంఘముల బ్రోత్సహించి వారితో మా సోదరభావమును విస్తారపఱచుచుంటిమి.

జనసామాన్యచిత్తములందు భగవద్భక్తిని దృఢము గను, శాశ్వతముగను బెంపొందించుకొఱకు దోలుదొల్త 'భగవన్నామ సంకీర్తన' మను చిన్ని పొత్తమును దొట్టి, శ్రీరామ పూజా, భక్తజీవన, చైతన్య చరితావళీ, భాగవత కథాదులవఱకు నిప్పటి కెన్నియో యుద్గ్రంథములగూడ బ్రక టింప గలిగితిమి. ఏతన్మాలమునను, 'మోక్షసాధని' అనెడి మాసపత్రికా మూలమునను భక్తిప్రచారమును సాగించు చుంటిమి.

భగవద్భక్తులు, మహాత్ములు నివసించి పవిత్రీకరించిన దివ్యదేశములును, భగవత్సాన్నిధ్యము విశేషముగ వెలయు

పావనభూములును స్వతస్సిద్ధముగ భక్తి నుద్భావింపజేయునను రహస్యమును గుర్తించియే యుగాంతరములనుండియు మహర్షి కల్పు లగు పుణ్యాత్ము లనేకులు మహీమహీధరారణ్యనదీనద ద్వీపాదులందు మహాకర్షకము లగు దేవాలయచైత్యవిహారాదుల నిర్మించుచు వచ్చిరి. యావద్భారతమున నట్టి వసంఖ్యాకములుగ నున్నవి. మహానదీనదములు, సరోవరాదులు, సహజపావనము లగుట నట్టిపట్ల నవి విశేషముగ గాన్పించును. ఉత్తరభారతమునకంటె దక్షిణభారతమునను, దక్షిణభారతమునకంటె నుత్తరభారతమునను, ఈరెంటియందుకంటె హిమాచలసానుగుహాశిఖరాగ్రములను నవి మఱియు హెచ్చుగ జూపట్టును. ఆయాతీర్థక్షేత్ర మాహాత్మ్యముల వివరించు పుస్తకములెన్నో యున్నవిగాని, వానిని సందర్శించుటకు సూటియగు దగ్గరమార్గము లెవ్వియో, అవి యే యేదిక్కుల నెంతెంత దూరమున నున్నవో, వ్యయప్రయాసము లెంతెంత భరింపదగియుండునో, అయ్యాయి స్థలముల వసతు లెట్లుండునో తెలియజేయు సమగ్ర గ్రంథ మొక్కటియు గానరాదు. ఈ లోటును గుర్తించి, మాసంఘసోదరులు స్వాభీష్టసిద్ధి కుపష్టంభకముగా నుండ నొకగ్రంథమును సిద్ధపఱచి ప్రకటింప సంకల్పించిరి. కాని యీపనికి బూనుకొని సమర్థతతో నిర్విఘ్న పరిసమాప్తి నొందింపజేయుదక్షు డెవరు? కథావస్తు సంగ్రహణమాత్రమున గావ్యరచన గావింపనగునేమో కాని, యీరచన యట్టిది గాదు. ఇట్టి సుకృతికి బూనుకొనదలచుసుకృతి ధీరతతో నడుముగట్టి

యెండయనక, వానయనక, రాత్రియనక, పగలనక, కష్టమనక, నిష్ఠురమనక యారోగ్యమును గాపాడుకొనుచు, రైళ్ళు బస్సులు బండ్లు రిక్షాలు మున్నగువానిలోనో కాలినడకనో భారత దేశము నలువంకల గల పుణ్యక్షేత్రముల నెల్ల మెట్టి, ఉచిత సమయముల దర్శించి, అచటి విశేషముల నెల్ల దత్రత్యస్థలజ్ఞుల వలన దెలిసికొని, విసుగక వ్రాసికొని, పాఠకలోకాకర్షకముగ నుండు నట్లు రచనము సాగించవలసియుండునుగదా! ఇంతటి శ్రమదాయకము, అసాధ్యము నగునిప్పని మనలో నేయొక్కరు మును నిర్వహింపజాల మని నిర్వేదపడి మిన్నకుంటిమి.

కాలము కొంత యట్లే గతించెను. ఇంతలో భగవ త్ప్రేరితుడై మాసంఘస్థాపకసభ్యులలో నొకరును, మామందిర మూల స్తంభము, కార్యదర్శియు నగు సమర్థ శ్రీరాగం ఆంజ నేయులుగారి యనుజన్ముడు నగు శ్రీ వెంకటేశ్వర్లుగారు మా కెఱుగ రాకుండగనే తాము యాత్రాప్రత్యేకదృష్టితో దక్షిణ భారత తీర్థక్షేత్రముల నెల్ల సేవించి, యందలి విశేషముల నెల్ల తేటతెల్లముగ సంగ్రహించి, సుఖముగ దిరిగివచ్చి, దానిని మాకు వినిపించి, నామమాత్రావశిష్టముగ నెండిపోయిన మా మనోరథాంకురము నుజ్జీవింప జేసిరి. అంత మేము నూతనో త్సాహముతో సమాలోచించి సంఘపక్షమున దానిని బ్రక టించుట కనుమతింప గోరగా వారును బ్రీతితో సమ్మతించిరి. దాని నంత 1953 డిశంబరులో శ్రీరామ సామ్రాజ్యపట్టాభి షేక మహోత్సవసందర్భమున 'దక్షిణ యాత్రామార్గదర్శి'

యను పేర ప్రథమభాగముగ ముద్రించి శ్రీ కోదండరామాం కితము గావించి, ప్రకటించితిమి.

ఇంతటితో మా మనోరథము పూర్తి కాకపోగా వృద్ధి యయ్యెను. ఉత్తరభారతక్షేత్రములను, హిమాచలక్షేత్రములను వివరించు గ్రంథములనుగూడ శ్రీ వెంకటేశ్వర్లుగారిచేతనే సిద్ధపఱపింప దలచి, వారిని ప్రోత్సహించితిమి. వారును శిథిలారోగ్యులయ్యు నీగొప్పపని నెట్లయిన బూర్తి గావించి తమ నిష్కామసేవకు బుష్కలత గూర్పదలచిరి. కాని స్వయముగ నయ్యాయి తీర్థక్షేత్రముల దర్శించి విశేషానుభవమును గడింపనిది యిట్టిబాధ్యత గలరచనకు గడగుట యనుచిత మగుటచే మాసంఘసోదరులు గడచిన మేనెలలో వారికి వలయు సాహాయ్యసంపత్తిని సమకూర్చిరి. అంత వారును వెంటనే పయనించి నాలుగైదుమాసములు బహుశ్రమల కోర్చి, మారుమూలల దూరదూరముల నుండు నానాపుణ్యస్థలముల దర్శించి, మే మాసించినదానికంటె బెక్కురెట్లు హెచ్చుగ నెన్నియో విశేషముల సంగ్రహించుకొని, శ్రీ కోదండరామానుగ్రహమున సుఖముగ దిరిగి వచ్చి, తాము సమకూర్చినగ్రంథము నంతయు మాచేతులలో బెట్టిరి.

చాలపొత్తములలో వ్రాయబడియున్న యద్దానిని మొదట మేము రెండుభాగములుగ బ్రకటింప దలచియు, పాఠకసౌకర్యార్థ మొకేగ్రంథముగ ముద్రించుట సముచితమని తుదకు

నిర్ణయించుకొంటిమి. కాని పెక్కు వ్రాతప్రతులనిండ నింపి యుంచిన యంశములనెల్ల నామూలాగ్రము చదివి చూచి, యాత్రికులకు ముఖ్యముగా వలయువిషయభాగములమాత్రమే సంగ్రహించి, చక్కదిద్ది, ముద్రణోపయుక్తముగ గూర్పకున్న గ్రంథవిస్తరము కాకతప్పనట్లు చూపట్టెను. అట్లు సమకూర్చుట మావలన గానిపని యగుటచే, తదర్థమే తత్సంస్కారసంపన్నులు, అస్మత్పరమాప్తులు నగు బ్రహ్మశ్రీ చతుర్వేది అమరేశ్వర శాస్త్రిగారి నభ్యర్థింపగా వారు దయతో నీభార మంతయు వహించి ముద్రింపించి సర్వాంగసుందరముగ వెలయింపజేసి, నేటి యీ 23 వ శ్రీరామకోటి మహోత్సవసందర్భమున శ్రీకోదండరామాంకితము గావించుభాగ్యమును గలిగించుటచే శ్రీశాస్త్రిగారికిని, ఇట్టి యపూర్వామూల్యగ్రంథమును స్వార్థాపేక్షారహితముగను, భక్తిశ్రద్ధాపురస్సరముగను, ఆంతరంగిక కైంకర్య ప్రధానముగను, సర్వస్వామ్యపరిత్యాగపూర్వకముగను మాసంఘమునకు గట్టిపెట్టినందులకు రచయిత, శ్రీ రాగం వెంకటేశ్వర్లుగారికిని మాకృతజ్ఞతాభివందనములు. ఈగ్రంథమునకు ముఖచిత్రమును, ఉత్తరభారతపటమును మహాశ్రద్ధాభిమానములతో జిత్రించిన శ్రీపుష్పాల రాజసింహముగారికిని, శ్రీ మట్టెగుంట సత్యనారాయణగారికిని, పురాణరచనములకు సరసానువాదము గావించిన శ్రీ చారాల నరసింహమూర్తి గారికిని, కోరినంతనే యనేక దేవాలయములనుండి ముఖ్యాంశములను శ్రద్ధతో వ్రాసిపంపిన దేవస్థానముల యెగ్జిక్యూటివ్ ఆఫీసర్లకును మాహృదయపూర్వక ధన్యవాదములు.

విన్నవించినంతనే హిమాచలయాత్రాపటము బ్లాకును ప్రేమపూర్వకముగ మా కొసంగిన హృషీకేశక్షేత్రవాసులు, ఆంధ్రాశ్రమనిర్మాతలునగు శ్రీ సచ్చిదానందసరస్వతీస్వామి వారికి మా వందనశతములు.

ఈగ్రంథమును వాత్సల్యముంచి, మిక్కిలి యోపికతో బరిశీలించి, గుణదోషముల వివరించి తమయక్షరాభిప్రాయ మును బ్రసాదించుడని కోరినంతనే పరమానందమున మమ్ము మన్నించి, తమ యమూల్యాభిప్రాయములను, బ్రశంసలను బ్రసాదించిన 1. మహామహోపాధ్యాయ, అవధానిశిరోమణి, మధ్వ శ్రీకాశీ కృష్ణాచార్యులవారు, 2. మధ్యప్రదేశగవ ర్నరు, మాన్యమహోదయ శ్రీ డా॥ పట్టాభి సీతారామయ్య గారు, 3. దర్శనాచార్య, మహోపాధ్యాయ బ్రహ్మశ్రీ జమ్మల మడక మాధవరామశర్మగారు, 4. ఆంధ్రప్రభుత్వ ల్యాండు రివిన్యూ, దేవాదాయధర్మాదాయశాఖామంత్రి, గౌ॥ శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు, 5. ఆంధ్రరాష్ట్రదేవాదాయ ధర్మాదాయ కమీషనరు శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారు మాకు నిరంతరము పరమసంభావ్యులు.

భక్తయాత్రికుల కత్యంతసాహాయ్యకరముగ నుండు నను తలంపుతో సంఘపక్షమున నీగ్రంథముద్రణమునకు దలపెట్టితి మని సూచించినంతనే మిత్రు లనేకులు ధనసాహాయ్యము గావించిరి. అట్టివదాన్యుల కెల్లరకు మా సంఘపక్షమున కృతజ్ఞతాభివందనముల గావించుచున్నాము.

పరిశుద్ధముగ సిద్ధపఱచుటకవకాశము లేక, కొట్టివేతలు, సవరణలు, హంసపాదములతో నిండియున్న యింతపెద్దగ్రంథముయొక్క వ్రాతప్రతినిబట్టియే విసుగక కూర్పించి, బ్లాకులతో బహురమణీయముగ నతిత్వరలో ముద్రించి సకాలమున మా కందజేసిన శాంతగుణాభ క్తుడు, శాంతిశ్రీముద్రాశాలాధిపతి, శ్రీమాన్ బెల్లంకొండ శఠగోపాచార్యులుగారు విశేషించి మా కెంతయు బ్రశంసార్హులు.

పరసాహాయ్యాపేక్ష లేకుండ భారతదేశమున దశదిశల నెసగుసమస్తతీర్థయాత్రలు గావింప నత్యంతోపకారక మగు ఈ ద్వితీయభాగమును, లోగడ మేము ప్రకటించిన ప్రథమభాగమును ఆంధ్రదేశీయ సోదరీసోదరమహోదయులను బెల్లరు మిక్కిలి యాదరించి, యింటింట నొకటి యుండునట్లు వెంటనే స్వీకరించి, తాము కావించుయాత్రలలో మాసేవను స్మరించుచు, మమ్ము మఱింత ప్రోత్సహింపవలెనని యెంతయు విన్నవించుచున్నాము.

శ్రీరామనామ క్షేత్రము,
అగ్రహారము, గుంటూరు
21-12-51

ఇట్లు, విన్నవించు విధేయులు,
శ్రీసీతారామనామసంకీర్తనసంఘసోదరులు

# మనవి

[ తృతీయముద్రణప్రయుక్తము ]

యాత్రికసోదరమహోదయులారా !

హిమాచల తీర్థక్షేత్రములను, వాని మాహాత్మ్య చరిత్రాంశములను, వాని ఛాయాచిత్రములతో నొకే భాగముగ ముద్రించుటవలన గ్రంథము పెద్దదై యాత్రికుల కసౌకర్యమును గలిగించుట గుర్తించి, సౌకర్యమును గలిగించుటకై యాభాగమును వేఱుపఱచి, దానిని తృతీయభాగముగ ముద్రింపించి ప్రకటించితిమి. కాన యాత్రికసోదరులు ఉత్తర భారత తీర్థక్షేత్రముల సేవించి, హరిద్వారము దాటి, హిమాచలముపై కెక్కి యచటి పురాతనపరమపవిత్రతీర్థముల సేవింప వెడలునపుడు, తృతీయభాగమునుమాత్రము తమకడ నుంచుకొని, తన్మార్గదర్శిత్వమున నాయాతీర్థక్షేత్రముల సేవించి ధన్యులు గావలెనని మనవిచేయుచున్నాము.

శ్రీరామనామక్షేత్రము,
గుంటూరు
10-4-1966

విధేయులు,
శ్రీసీతారామనామసంకీర్తనసంఘసోదరులు

# యాత్రాభిజ్ఞ పండితాభిప్రాయములు

౧

శ్రీ "యాత్రామార్గదర్శి" అను నీ యమూల్యగ్రంథమును సావధానముగ నామూలాగ్రముగఁ జూచితిని. ఇది ప్రతిపత్తి రసోదయముగ నున్నది. ఇంతవఱకును ఇంత మహోపకారకమగు గ్రంథమును (తీర్థయాత్రలనుగుఱించి) కని విని యెఱుఁగను. ఇది గుంటూరు శ్రీసీతారామనామ సంకీర్తన సంఘము వారి ప్రకటనలలో నత్యుత్తమము. యాత్రికులకు మాత్రమే గాక ప్రతి ఆంధ్ర భారతీయ కుటుంబమునకును ఐహికాముష్మి కానందదాయక మయి, చదువఁజదువ మనః శ్రోత్రనేత్రములను సుఖమయముల నొనర్చి, మహాపుణ్య విజ్ఞానప్రదాయక మయి సర్వక్లేశముల నీ గ్రంథము పరిహరింపఁ గలదు. నిష్ఫలములైన ప్రస్తుత విద్యావిధానములోని భూగోళ, దేశచరిత్రలకన్న నీ 'యాత్రామార్గదర్శి'ని ప్రతిభారతీయ విద్యార్థియుఁ జదువుకొనినయెడల అమూల్యజ్ఞాన విజ్ఞానముల నార్జింపఁగలఁ డని నా విశ్వాసము. కావునఁ బ్రతి పాఠశాలయందును ఈ గ్రంథము, పాఠ్యగ్రంథములలో విధింపఁబడిన నత్యుత్తమము. ఈ గ్రంథమును జేఁబూని పుణ్యదేశాటనమునకు బయలుదేరిన ప్రతి ఆంధ్ర భారతీయుఁడును, ఈ గ్రంథమున వ్రాయఁబడిన సర్వ పుణ్యక్షేత్ర, తీర్థములలోని సర్వ విషయములను 'తు-చ,' తప్పకుండ స్వయముగ నే తెలిసికొని, మహానందపుణ్యముల నార్జించికొనఁగలఁడు. మఱియు

నాయాస్థానిక భాషలను దెలిసికొని, యచ్చటి తనయవసర మగు సర్వకార్యములను నెఱవేర్చి కొనఁగలరు. మానవ్రతము గలవారు గూడఁ దమ వ్రతమునకు భంగము లేకుండఁ దీర్థ యాత్రలను అనాయాసముగ, ఆనందముగఁ జేసికొని, పుణ్య, ఆనందభారములతో నిలు చేరవచ్చును.

ఆయా క్షేత్రములందుఁ జేయవలసిన తీర్థవిధులు, తర్పణములు, క్షేత్రవాసులు పండాలు మున్నగువారి చర్యలు, రైళ్ళు, బస్సులు, ప్రయాణపుఖర్చులు మొదలగు నశేష విశేషములను ఈ గ్రంథమువలన సులభముగఁ దెలిసికొని అశేషాంధ్ర భారతీయులును, దీర్థయాత్రాఫలమునుబూర్తిగ సంపాదించుకొందురుగాక! మఱియుఁ, బుణ్యక్షేత్రములం గల దేవాలయములయు, నదీనదములయు, ఇతరవిచిత్ర విశేష దృశ్యములయు ఛాయాపటములుగూడ నీ గ్రంథమం దుంటచే స్వల్పభేదముచే సర్వవిషయములను గనులారఁ గన్గొనిన ఆనందముగూడ యాత్ర చేయలేనివారలకును గలుగును. కావన యాత్ర చేయ నవకాశము లేని యే యాంధ్రుఁడయినను, నిత్యము నీ గ్రంథమును జదువుకొనుచుఁ, దీర్థయాత్రాఫలమును సంపాదించుకొని ఇహపరసుఖముల నందుఁగాక!"

పై రీతిగ 16-11-53 తేదీన యాత్రామార్గదర్శి-ప్రథమ భాగమును జూచినపుడు నాయానందమును వెలిఁబుచ్చి పొంగి పోయితిని. తద్రచయిత, చి. రాగం వేంకటేశ్వర్లు నేఁడు స్వగ్రంథ ద్వితీయభాగమును గూడ బహునిపుణతతో సంత

రించి సంఘసోదరులచేఁ బ్రకటింపించి చరితార్థుఁ డయ్యెను. నేనే కాదు - ప్రాయశః మఱియెట్టి తీర్థయాత్రాభిజ్ఞుఁడుగూడ నింతకుఁ గని విని యెఱుఁగఁబోని ఉత్తరభారత - హిమాచల ప్రాంతములలోని నానాపుణ్యభూములను దేవభూములను రచయిత తన యీ గ్రంథమునఁ బ్రదర్శించి, యెంతయు సుగమములఁ గావించి భారతీయసోదరీసోదరుల నెల్ల నానందమానస సరోవరతీర్థమున నోలలాడించెను. ఈ భాగమును జదివిచూచి నపుడు పూర్వాపేక్షయా బహుగుణితానంద ముదయించి, తన్మయత నాపాదించుటచే నవశుఁడనై ప్రథమభాగము నెడ వ్యక్తపఱచిన నాయానందోక్తులనే యిపు డిచట నామ్రేడించుచు నిట్టి సుకృతి రచయితకు సర్వదేవతాభూతాంతర్వర్తి యగు భగవానుఁ డాయురారోగ్య సంపత్ప్రజ్ఞా విజ్ఞానాది పరిపూర్ణతను బ్రసాదించుఁగాత మని సర్వదా సంకీర్తనము గావించుచున్నాను.

గుంటూరు
8–12–55.

ఇట్లు
కాశీ కృష్ణాచార్య.

౨

శ్రీ రాగం వెంకటేశ్వర్లుగారి 'ఉత్తర యాత్రామార్గదర్శి' గ్రంథమును పఠించితిని. యాత్ర యన రైళ్ళలో మోటార్లలో ఆయాప్రాంతములు తిరిగి వానిని చూచుట గాదు. అట గలసుందరవస్తుజాలమును సేకరించుట గాదు.

యాత్ర ఒకపవిత్రసంకల్పము. అది విశాల ఉదాత్త భావజ్యోతిని ఆవిష్కరించి మనోహృదయముల ప్రకాశింపజేయు ఓజస్సు. నవీనులు గావించుయాత్రలు కేవలము భౌతికదృక్పథము కలవి. ఆ దృష్టితో చూచినను, భిన్నప్రాంతముల ప్రజలప్రభావము తెలిగి, ఆయాప్రాంతముల విశేషములను పరస్పరసఖ్యముతో సమన్వయించుటకు తోడ్పడును. సహకారము నందించును. ఆయాప్రాంతములందలి నూతనవిషయములను గమనించి మన జీవితములను విశాలగుణవంతముల చేయుటకు తోడ్పడును. నేటి విహారయాత్రలు కేవలము వినోదమునకో, వినూత్నతకో గావింపబడుచున్నవి. కాని ప్రాచీనకాలమున యాత్రలు భౌతికవికాసము కేగాక, ఆధ్యాత్మికవికాసమును చేకూర్చుటకు పర్యటన మొనర్పబడుచుండెడివి. ఈ రెంటిని సమన్వయించి, సమీకరించి తమ జీవితములను చక్కదిద్దుకొని పరిణతి గావించుటకు తోడ్పడుచుండెడివి. అందులకే యాత్ర గావించువారు ఒంటరిగగాక భార్యాభర్తలిరువురు కలిసి, ఆయాప్రాంతములు పర్యటించి, మానవత్వమును, దైవత్వమును చేకూర్చుకొనుచుండెడివారు. విషయములను గ్రంథమునుండి పఠించినంతమాత్రమున ప్రయోజనము లేదు. అందలి ప్రాంతములు స్వయముగ దర్శించి తమసంశయములను నివారించుకొనుటకు ఉపయోగపడవలయును.

"ఉత్తరయాత్రామార్గదర్శి" శైలి సులభము. విషయములు విస్పష్టములు. యాత్రలు గావించువారికి యీగ్రంథము

రాత్రియందును దీపమువంటిది. ఇట్టి గ్రంథమును రచించినవందులకు గ్రంథకర్త స్తవనీయులు. ఆంధ్రులు ఈగ్రంథమును ఆదరించి తమజీవితములను సంస్కరించుకొని, పరిణతిని, వికాసమును బడయుమార్గమున పయనింతురుగాక !

ఇట్లు
'ఆర్షవిద్యాలంకార'
కల్లూరి చంద్రమౌళి
దేవధర్మాదాయ, రెవిన్యూశాఖామాత్యులు.

24-12-55

## 3

శ్రీయాత్రామార్గదర్శనము నేడు లోకులకు విజ్ఞాన దృష్టి కలుగజేయగలదు. జల-స్థలప్రదేశములు తీర్థ-క్షేత్రములుగా భారతదేశమున, సాధకుల కుపాసనావిశిష్టతలను గూర్చుచున్నవి. తీర్థ-క్షేత్రభేదము ఉపాసనాభేదము, తద్భేదమున ఫలభేదము, సంప్రదాయసిద్ధముగా నున్నది. సాధకుల సాధన బహుళత్వము సాధ్యసిద్ధిలో నన్నియు నుపాయములని యుద్బోధించును. జనసమాజ మీనా డుపాయము కాంక్షించుచున్నది. ఈ మార్గదర్శి ఉపాయదర్శక మయినది. అనేకులు యాత్రలు చేయుదురు. నానాభావములతో చేయుదురు. వినోదము, విశేషము, విలాసము, విజ్ఞానము ఇట్లెన్ని యున్నను భక్తి కావలయుట "రాగం" అనురాగమున సూచించెను. దేవులాపత్తారకులు; దేవులు సంపత్ప్రాపకులు. మనకందర కాపదలు పోవ

లెను. సంపదలు కావలెను. ఇం దుపాయము యాత్ర. ఇది యాత్రాదర్శి, రాగం మార్గదర్శి. ప్రాకారమునుండి మూర్తి పర్యంతము సంకేతముగా నున్న భావప్రకటనమున భావభాష్యమును స్వీయముగ స్థలదేవుల యనుగ్రహమున గుర్తింపవలెనని కర్త భావము. మన పురాణములలో స్థలజలసంకేతము లెన్నియో గలవు. వాని నేటి సంకేతము లయోమయ మార్గముల దగ్గరలో తెలియునగును. కాని మారము లయినవు "డయోమయము" గనే యుండును. దుష్ప్రవేశ స్థలజలము లెన్నియో కలవు. వానిపై సమాదరమునకును రాగమనురాగము కలుగ జేయుచున్నారు. ఆ యా దేవళములలో మూర్తుల భావభారతులింకను వెలయువలసి యున్నవి సాధకభావుల భావాలభావిభాగ్యము లన్నియు సంపాదింపగలవు. ఆయాసంభారములలో భావుకసాధకులు సంపాదించు భావనానుభవములు పరస్పరసంవాదములలో గుర్తింపవలసినవి.

చరిత్రదృష్టి కలాదృష్టి తీర్థక్షేత్రవిషయమున దృష్ట్యంతరము సంపాదించును. కాని యట్లు చూచువా రుండుట ఈ కర్త గుర్తించినారు. అందునె తీర్థక్షేత్రదర్శనమున ఇతరముల గూడ నుల్లేఖించుట అంతట సంభవించినగాని సాధకునకు బుద్ధ యాత్ర లభింపదు. సర్వసంభారమునకు నేటిలోకము సౌకర్యము కోరినది. అది దీనిలో నున్నది. ఇక నిదిపట్టి యాత్రికులు సంభ్రమము లేక భారతమంతట భ్రమింపవచ్చును. ఇది యిష్టసఖిగా నుపయోగింప గలరు. భారతీయ శిల్పులు ఆత్మ ప్రాణములను ఆయాశిల్పములలో నుంచినారు. శిల్పములు

ఖండములు కాగా రాళ్లు మిగిలినవి. వాని చూచి స్మృతిలో స్మృతి లేని అమృతభావ మారాధించుటను ఈగ్రంథము సాఫుగా శ్రీ రాగం సోదరుడు సోదరరాగముతో సూచించు చున్నాడు. ఇది యందరకు హస్తభూషణమై హృదయాలంకార మగుగావుత!

బమ్ములపుడక మాధవరామశర్మ.

౪

యాత్రామార్గదర్శి - ద్వితీయ భాగము చదివినాను. ఎందఱో యాత్రలు చేసివచ్చియు నచ్చటచ్చట గల విశేషములను గొన్నింటిని తాము చూచినందులకు చింతిల్లుచు "ఈ సంగతి అక్కడ మా కెవ్వరును చెప్ప లేదు" అని వగచుట పరిపాటి. యాత్రాప్రారంభములోను, యాత్రాసమయములోను మీగ్రంథమును దగ్గర నుంచుకొనువారి కట్టి యవస్థ యుండదు. ఆయాక్షేత్రములలో దర్శింపదగిన దృశ్యములను, అనుష్ఠింపదగిన విధులను, తెలిసికొనదగిన చారిత్రక సంఘటనలను, ఆనందింపదగిన కళాది సౌభాగ్యములను, గమనింపదగిన హెచ్చరికలను - అది యిది యన నేల? సమస్త విషయములను తెలిపి మీరు యాత్రికుల కృతజ్ఞత సంపాదించుకొన్నారు. వినోదము, విజ్ఞానము, విధినిర్వాహణము - ఈ మూడింటికిని మీగ్రంథముతోడ్పడును. మీసత్కృషికి నాఅభివందనములు.

విజయవాడ, 'ఆర్ష విద్యాభూషణ'

13-3-56. జటావల్లభుల పురుషోత్తం, M. A.

# అక్షరాది తీర్థ క్షేత్ర పట్టణానుక్రమణిక


## అ

| | పుట | | పుట |
|---|---|---|---|
| అమరావతి | 13 | అల్వార్ | 271 |
| అలంపూర్ | 54 | అనుపుషహార్ | 313 |
| అంబరనాథ్ | 137 | అమృతసర్ | 322 |
| అహ్మదాబాద్ | 164 | అలహాబాదు | 357 |
| అహ్మద్‌నగర్ | 175 | అమర్‌కంటక్ | 375 |
| అజంతా | 180 | అమ్రోతీ | 380 |
| అవంతిక | 197 | అయోధ్య | 418 |
| అమ్రెలి | 208 | అగ్రద్వీపము | 460 |
| అంబికాజీ | 241 | అన్నవరము | 484 |
| అజ్మీరు | 265 | అంతర్వేది | 494 |
| అంబర్ | 271 | | |

## ఆ

| | | | |
|---|---|---|---|
| ఆబూపర్వతము | 238 | ఆలిగర్హ | 319 |
| ఆగ్రా | 273 | ఆళంది | 108 |
| ఆనందపూర్‌సాహెబ్ | 320 | | |

## ఉ

| | | | |
|---|---|---|---|
| ఉజ్జయిని | 194 | ఉన్నావక్షేత్రము | 355 |
| ఉదయపూర్ | 256 | ఉండవల్లి | 510 |

## ఓ

| | | | |
|---|---|---|---|
| ఒగేల్ గ్లాస్‌ఫ్యాక్టరీ | 125 | ఓడిఖాస్ | 260 |
| ఓంకారేశ్వర్ | 184 | | |

ఔ . ఔరంగాబాద్ 178

క


| | పుట | | పుట |
|---|---|---|---|
| కర్నూలు | 51 | కపాల్ మోచన్ | 318 |
| కొళ్ళూరు | 18 | కాన్పూరు | 351 |
| కొండవీడుఖిల్లా | 27 | కాల్విపట్టణము | 352 |
| కోటప్పకొండ | 28 | కలిన్జార్ | 371 |
| కృష్ణ | 82 | కుండినపురము | 381 |
| కిర్లోస్కర్వాడి | 125 | కాశి | 400 |
| కొల్హాపూర్ | 127 | కకోలాట్ జలపాతము | 437 |
| కర్జాట్ | 134 | కెన్దులి | 447 |
| కుర్ల | 138 | కలకత్తా | 448 |
| కపద్వన్జీ | 204 | ఖరగ్పూర్ | 461 |
| కచ్ | 233 | కంటాయ్రోడ్డు | 462 |
| కాంక్రోలీద్వారక | 254 | కమరపుకూర్ | 463 |
| కంపిలి | 279 | కోణార్క | 474 |
| కనోజ్ | 279 | కుమారారామక్షేత్రము | 485 |
| కోటా | 281 | కోటిఫలి | 488 |
| కరేలి | 282 | కొండపల్లి | 504 |
| కురుక్షేత్రము | 314 | | |


ఖ


| | | | |
|---|---|---|---|
| ఖేడ్ | 245 | ఖజూరహూ | 387 |


గ


| | | | |
|---|---|---|---|
| గుంటూరు | 1 | గుల్బర్గా | 82 |
| గుత్తికొండబిలము | 22 | గాఙ్గాపూర్ | 83 |

| | పుట | | పుట |
|---|---|---|---|
| గోపాలపురము | 94 | గోలాగోకరన్నాథ్ | 343 |
| గోలిగుమ్మాజ్ | 96 | గౌరీశంకరము | 377 |
| గోకాజలపాతము | 130 | గ్వాలియర్ | 392 |
| గఢడా | 205 | గోరఖ్‌పూర్ | 423 |
| గోపీతలావ్ | 226 | గయ | 435 |
| గాంధీగామ్ | 234 | గంగాసాగర్ | 460 |
| గోవర్ధనగిరి | 298 | గోపాల్‌పూర్ | 476 |
| గార్హాము క్తేసార్ | 313 | | |
| | ఘ — | ఘుష్మేశ్వరము | 176 |
| | చ | | |
| చేజెర్ల — | 24 | చండిఘుర్ | 329 |
| చిప్పగిరి | 71 | చిత్రకూటము | 3'7 |
| చిన్చ్‌వాడ | 131 | చందేరి | 373 |
| చంపానీర్ | 163 | చకల్దా | 381 |
| ఛన్దాడ్ | 164 | చునార్ | 398 |
| చితోర్‌ఘర్ | 263 | చిత్తరంజన్ | 441 |
| ఛాపార్ | 324 | చిలకలపూడి | 506 |
| | జ | | |
| జయపూర్ | 268 | జలియన్‌వాలాబాగ్ | 325 |
| జెజూరి | 116 | జబల్‌పూర్ | 377 |
| జునాగడ్ | 212 | జయరాంబాటి | 462 |
| జాంనగర్ | 218 | జాజ్‌పూర్ | 464 |
| జోధ్‌పూర్ | 242 | ఝాన్సీకోట | 391 |
| జైసాల్మీర్ | 245 | | |

| | | | పుట |
|---|---|---|---|
| | ట | | |
| టిటాఘర్ | 461 | | |
| | డ | | |
| డాకోర్ | 200 | ఢిల్లీ | 301 |
| | త | | |
| త్రిపురాంతకము | 31 | తక్షశిల | 321 |
| తుల్జాపూరు | 99 | తల్వాన్డి | 329 |
| తపోవనము | 169 | తులసిపూర్ | 426 |
| త్ర్యంబకము | 170 | తారకేశ్వరము | 448 |
| తలజా | 207 | | |
| | ద | | |
| ధరణికోట | 17 | దయాల్‌బాగ్ | 276 |
| ద్వాదశజ్యోతిర్లింగములు | 38 | ధరణీధరతీర్థము | 283 |
| దేహు | 112 | దేరానానక్ | 329 |
| థానా | 137 | దామ్రాన్ | 418 |
| దాదరు | 138 | ధాన్‌బాద్ | 440 |
| దౌలతాబాద్ | 178 | దుముర్దహ | 444 |
| ద్వారక | 222 | దాన్తన్ | 462 |
| థాన్ | 228 | దాక్షారామము | 486 |
| ధారాన్గధ్రా | 229 | ద్వారకాతిరుమల | 497 |
| | న | | |
| నాగార్జునసాగర్ | 18 | నాసిక్ | 166 |
| నారాయణఖేట్ | 100 | నామదేవునిసమాధి | 182 |
| నర్సోబావాడి | 126 | నాగనాథ్ | 227 |
| నేరాల్ | 135 | నవలాఖిపోట్లు | 227 |

| | పుట | | పుట |
|---|---|---|---|
| నారాయణసరోవరము | 236 | నైమిశారణ్యము | 345 |
| నాథద్వార్ | 251 | నాగపూరు | 382 |
| నింబార్కపురము | 300 | నలంద | 429 |
| నందగావ్ | 300 | నవద్వీపధామము | 445 |
| నాన్‌గల్‌డామ్ | 326 | నేలకొండపల్లి | 505 |
| | ప | | |
| పండరిపురము | 85 | పింజోరే | 329 |
| పూనా | 103 | పన్నా | 366 |
| పంచగని | 117 | పంచమర్హి | 395 |
| పూర్లివైద్యనాథ్ | 183 | పాట్నా | 427 |
| పాలిటానా | 205 | పరేస్‌నాథ్ | 440 |
| ప్రభాసపట్టణము | 209 | ప్లాసీ | 461 |
| పోరుబందరు | 215 | పూరీజగన్నాథము | 470 |
| పిండార | 221 | పిఠాపురము | 486 |
| పట్టాన్ | 237 | పత్తిసీమ | 489 |
| పరశురామమహాదేవ్ | 251 | పెనుగొండ | 494 |
| పుష్కర్‌రాజ్ | 266 | పెదకళ్ళేపల్లి | 509 |
| ఫత్తేపూరుసిక్రి | 277 | పెదకాకాని | 515 |
| | బ | | |
| బ్రహ్మముగారి మఠము | 32 | ఘట్‌భూట్ | 162 |
| బిజాపూరు | 95 | బరోడా | 162 |
| బైకుల్లా | 139 | బాగ్ | 198 |
| బొంబాయి | 139 | భీమనాథ్ | 205 |
| బ్రోచ్ | 161 | భావనగర్ | 206 |

| | పుట |
|---|---|
| భేట్‌ద్వారక | 225 |
| భద్రావతి | 235 |
| బికనీరు | 249 |
| భరతపూరు | 272 |
| బటేశ్వర్ | 272 |
| బృందావనము | 294 |
| బర్సానా | 300 |
| భాక్రాడామ్ | 326 |
| బరేలి | 342 |
| బ్రహ్మవర్తము | 353 |
| బందూర్‌పూర్ | 370 |
| బెరార్ | 380 |
| భోపాల్ | 385 |
| భీల్‌సా | 387 |
| బలరామ్‌పూర్ | 425 |
| బుద్ధగయ | 438 |
| బారాబార్‌పర్వతము | 339 |
| భాగల్‌పూర్ | 459 |
| భువనేశ్వరము | 465 |
| బిలిగట్టము | 478 |
| భీమవరము | 492 |


## మ


| | పుట |
|---|---|
| మాచర్ల | 22 |
| మహానంది | 34 |
| మంత్రాలయము | 79 |
| మంగల్‌వాడ్ | 94 |
| మెహర్‌బాబా ఆశ్రమము | 106 |
| మహాబలేశ్వరము | 117 |
| మాలావ్లి | 132 |
| మండలేశ్వర్ | 189 |
| మహేశ్వర్ | 189 |
| మన్‌డూ | 189 |
| మీరాపూర్ | 226 |
| మోర్వి | 227 |
| ములిరోడ్డు | 228 |
| మొథేరా | 237 |
| మన్‌ధోర్ | 244 |
| మెర్‌టాసిటీ | 247 |
| మధుర | 283 |
| మీరట్ | 319 |
| మైని | 326 |
| ముకలీవాలా | 330 |
| మొరాదాబాద్ | 342 |
| మిస్రికతీర్థము | 344 |
| మహోబా | 389 |
| ముచికుందతీర్థము | 394 |
| మీర్జాపూర్ | 399 |
| మఘర్ | 422 |

| | పుట | | పుట |
|---|---|---|---|
| మాయాపూరు | 447 | మోపిదేవి | 509 |
| మహేంద్రగిరి | 476 | మంగళగిరి | 511 |
| మాచికుండు | 480 | | |

య

| | | | |
|---|---|---|---|
| యాదగిరి | 62 | యెల్లోరా | 177 |
| యిండోర్ | 188 | యేకలింగజీక్షేత్రము | 261 |
| యెత్తిపోతల | 22 | యోగామాఠము | 457 |

ర

| | | | |
|---|---|---|---|
| రామప్పసరస్సుఆలయము | 63 | రాధాకుండు | 300 |
| రాజకోట | 218 | రీవా | 366 |
| రఘలేశ్వర్ | 228 | రామ్‌టేక్ | 383 |
| రాజస్థానము | 238 | రుమ్మిన్‌దేయి | 424 |
| రాన్‌పూర్ | 245 | రాజగృహ | 431 |
| రేవ్ | 249 | రాజమహేంద్రవరము | 490 |
| రాంపూరా | 261 | ర్యాలీ | 491 |
| రేణుకాక్షేత్రము | 281 | | |

ల

| | | | |
|---|---|---|---|
| లోనాహ్లా | 133 | లక్నో | 348 |

వ

| | | | |
|---|---|---|---|
| వినుకొండ | 30 | వేరవల్ | 208 |
| వీరశైవమఠములు | 46 | వాంకనీరు జంక్షన్ | 228 |
| వరంగల్ | 59 | వటేశ్వర్ | 301 |
| వడతాళస్వామినారాయణ్ | 200 | వ్యాస | 321 |
| వాలభి | 207 | విరాట్‌పూర్ | 374 |

| | పుట | | పుట |
|---|---|---|---|
| వార్ధా | 378 | వరాహక్షేత్రము | 469 |
| వింధ్యాచల్ | 395 | విజయనగరము | 479 |
| వైశాలి | 434 | విశాఖపట్టణము | 482 |
| వైద్యనాథధామ్ | 441 | విజయవాడ | 498 |
| వేడినీటిబుగ్గలు | 442 | వేదాద్రి | 505 |
| వైతరణి | 465 | | |

శ

| | | | |
|---|---|---|---|
| శ్రీరామనామక్షేత్రము | 4 | శ్రీకృష్ణజన్మస్థానము | 284 |
| శ్రీశైలము | 40 | శీతలాదేవి | 313 |
| శికింద్రాబాదు | 54 | శృంగిబేరపురము | 365 |
| శిద్ధప్పమహారాజుమఠము | 98 | శివపురి | 395 |
| శ్రీభీమశంకర్ | 135 | శ్రావస్తి | 426 |
| శకోరి | 174 | శాంతినికేతన్ | 443 |
| శ్రీకరణీదేవి | 250 | శ్రీకూర్మము | 478 |
| శ్రీకోలమాతజీ | 250 | శాంతాశ్రమము | 483 |
| శ్రీ రూపనారాయణజీ | 255 | శ్రీకాకుళము | 507 |
| శ్రీమహావీరజీ | 282 | | |

ష — షిర్డి 171

స

| | | | |
|---|---|---|---|
| సాలార్‌జంగ్‌మ్యూజియము | 56 | సుదామపురి | 215 |
| సజ్జన్‌గడ్ | 118 | సిద్ధపూరు | 231 |
| సౌందత్తి | 126 | స్తంభతీర్థము | 234 |
| సూరత్ | 160 | సిబి | 281 |
| సోమనాథపట్టణము | 209 | సతనా | 367 |

| | పుట | | పుట |
|---|---|---|---|
| సాగర్ | 374 | సదాకత్ ఆశ్రమము | 429 |
| సాంచి | 387 | సోనాముఖి | 464 |
| సారనాథ్ | 414 | సింహాచలము | 480 |
| సోనెపూర్ | 426 | | |

హ

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 55 | హృషీకేశము | 336 |
| హనుమకొండ | 61 | హరగ్రామము | 343 |
| హంపి విజయనగరము | 72 | హొషంగాబాద్ | 384 |
| హాటకేశ్వరము | 229 | హజారీబాగ్ | 339 |
| హర్ద్వార్ | 248 | హంసలదీవి | 509 |
| హరిద్వారము | 330 | | |

క్ష క్షీరారామము 493



# PATH DIVINE

[MONTHLY SPIRITUAL MAGAZINE]

Devoted for
Practical Spiritual and Cultural Phylosofical Articles
from the pen of the Holy Personages.

*Correspond with :*

Editor : "PATH DIVINE"

**SRI RAMA NAMA KSHETRAM,**

**GUNTUR-4.**

Phone : 254.

Inland Annual Sub. Rs. 4-00
Foreign ,, Dollars 2

# PILGRIM'S TRAVEL GUIDE

*By*

## V. R. RAGAM

Published in three volumes. Most useful for pilgrims and tourists. Written in simple and Easy style.

The style of narration is simple and the classification of the places to be visited is logical. *'The AmritaBazar P'*

The book is profusely illustrated and will meet a long felt want *'The Hindu'*.

It is a reliable guide. 'Bhavan's Journal'.

This data also makes interesting reading for armchair pilgrims. *Self Realization - U.S.A.*

We feel P. T. GUIDE is really a valuable possession. *Moscow.* *'Intourist'*

| | | N. India. | S. India. | Himalayan Region. |
|---|---|---|---|---|
| Size | | 7″ x 5″ | 7″ x 5″ | 7″ x 5″ |
| Pages | | 530 | 344 | 84 |
| Illustrations | | 200 | 100 | 25 |
| Pilgrim centres | | 400 | 226 | 100 |
| Maps. ... | | 2 | 1 | 1 |
| Price : | | | | |
| Ordinary editon | | Rs. 6–50 | Rs. 5–00 | Re. 1–00 |
| Library ,, | | ,, 10–00 | .. 6–00 | .. — |
| Foreign | Dollars. | 3–00 | D. 2–00 | D. 0–50 |

*For copies :* Phone : 254

**Sri Sita Rama Nama Sankirtana Sangham**

**Sri Ramanama Kshetram,**

GUNTUR. (S. India)

# ఉత్తరభారత

# యాత్రామార్గదర్శి

## క్షేత్రముల వివరణము

[ ఉత్తరభారత క్షేత్రములు :- అనగా మహారాష్ట్ర, ఘూర్జర (గుజరాత్), సౌరాష్ట్ర, రాజస్థాన, మధ్యప్రదేశ, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, అస్సామ్, ఒరిస్సా, ఆంధ్రరాష్ట్రములలోని క్షేత్రములు.]

## గుంటూరునకు ఉత్తరమునసున్న క్షేత్రములవివరణము

### గుంటూరు (GUNTUR)

ఇది గుంటూరుజిల్లాకు ముఖ్యపట్టణము. విశాలమైన నగరము. దాదాపు (1.87) లక్ష ఎనుబది ఏడు వేలు దీని జన సంఖ్య. బ్రాడ్, మీటరు గేజి రైల్వేలకూడలి. అనేక కళా శాలలు, హైస్కూళ్ళు గలవు. గుంటూరు - విజయవాడల మధ్య యూనివర్సిటీ కేంద్రమును నెలకొల్పి, పోస్టుగ్రాడ్యు యేట్ కోర్సులను నిర్వహించవలెనని ప్రయత్నాలు జరుగు చున్నవి. రాజకీయరంగములలో పేరుగాంచినజిల్లా. ఇది పొగాకువ్యాపారమున ప్రపంచఖ్యాతి గాంచెను. ఆంధ్రమహా భారతమును రచించిన ఉభయకవిమిత్రుడు శ్రీ తిక్కనసోమ యాజి గుంటూరువాస్తవ్యుడు.



శ్రీ రామనామ క్షేత్ర సింహద్వారము

చూడదగినవి :- అగ్రహారములో ఆధునికమై, మన ఆంధ్ర దేశమంతటను ప్రఖ్యాతిగాంచిన శ్రీ రామనామ క్షేత్రము, అనాదిప్రసిద్ధములైన శ్రీనృసింహస్వామివారి ఆలయము, శివాలయము, శ్రీ సత్యనారాయణస్వామిమందిరము, (మార్వాడీల దేవాలయము) క్రొత్తపేటయందలి శ్రీఆంజనేయస్వామివారిఆలయము, (ప్రతి శనివారము విశేషజనులు దర్శనార్థము వచ్చుచుందురు) శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయము, (నవరాత్రములలో వైభవముగ ఉత్సవములు జరుగును) శ్రీ కుసుమహరనాథాలయము, గౌడియామఠశాఖ, సాయినాథాలయము

శ్రీ రామకోటి మందిరము



(అరండల్ పేట), శృంగేరీశంకరమఠము, జ్యూటు, నూలు, నూనెమిల్లులు మొదలగునవి దర్శనీయములు.

వసతులు :- భోజనశాలలు, రహదారిబంగళా, సత్రములు, సిటీబస్సులు, బండ్లు, రిక్షాలు, టాక్సీలు, వగైరా సర్వ సౌకర్యములు గలవు.

## శ్రీరామనామక్షేత్రము

స్థాపనము-అభివృద్ధి :- శ్రీసీతారామచంద్రమహాప్రభు కృపచే బాల్యమునుండి శ్రీరామనామసంకీర్తనానందపరుడగు శ్రీ రాగం ఆంజనేయులుగారిచే తదనుచరుల భగవన్నామ

శ్రీ భాగవత సేవామందిరము



సంకీర్తన ద్విగుణితోత్సాహావలంబనమున నీ సంఘము 1926 సం॥న స్థాపింపబడినది. య. 6 ల స్థలమున ననేకసుందరమందిరములతో, వాపీకూపతటాక పుష్పవనములతో, 'శ్రీరామనామక్షేత్ర' మను పేర సుస్థాపిత మైనది. ఈ ప్రదేశము గుంటూరు రైల్వేస్టేషనుకు దక్షిణముగా సుమారు 1 మైలుదూరములో నుండును.

స్థానము:- గుంటూరుపట్టణమున అగ్రహారములో శ్రీకృష్ణతటాకము(నల్ల చెర్వు)నకుఉత్తరభాగమున ఈ క్షేత్రము నెలకొల్పబడినది. ప్రకృతిసౌందర్యము కడురమణీయము.

కట్టడములు:-శ్రీరామనామక్షేత్రమున మధ్యభాగమున శ్రీకోదండరామప్రభుమందిరము, దానికెదుట శ్రీ ప్రపత్త్యాంజనేయమందిరము, ఈ రెండుమందిరములను గలుపుచు వీనినడుమ 50 వేలరూప్యములతో నిర్మింపబడిన సుందర మైనశ్రవణాసదనము గలవు. ఈ మంటపమున నేర్పరచిన రామాయణచిత్రములశిల్ప మద్భుతము. ఉత్తరపు వైపున శ్రీరామకోటిమందిరము (ఇందు భక్తులచే వ్రాసి సమర్పింపబడినదాదాపు 421 కోట్ల నామముగల భగవన్నామ లేఖన గ్రంథములు భద్రపరచబడి అర్చింపబడుచున్నవి.) శ్రీ రామకోటి క్రతు స్తంభము అతిసుందరముగ నిర్మింపబడి అందు 421 కోట్ల రామకోటి ఉంచి భద్రపరచబడినది. ఇది కడువర్ణనీయము. దక్షిణమున భాగవతసేవామందిరము (ఇందు మహాభక్తులపటము లలంకరింపబడి యుండును) గలవు.

ఇందు ఆ యా సమయముల ఆ యా మహామహులజయంత్యుత్సవములు జరుపబడుచుండును. ప్రతి శుక్రవారము ఇందు శ్రీ స్వామివారి పవళింపుసేవ జరుగును. ఇందు క్షేత్రసార మను పేర ఆసేతు హిమాచలము గల క్షేత్రములందలి పవిత్ర పాదధూళి భద్రపరుపబడినది. ఈ మందిరములకు దక్షిణముగా 'శ్రీరామ తీర్థ' మను కోనేరును, శివకూప మనెడి పెద్దబావియు, వానికి దక్షిణమున భక్తులజపధ్యానాదులకు ధ్యానకుటీరములును గలవు. శ్రీ రామమందిరము వెనుక స్వామివారి పాకశాల, స్టోరుగదులు, అతిథిగృహము గలవు. క్షేత్రసింహద్వార

శ్రీరామతీర్థము





గోపాల్ ఖేల్ ఉత్సవానంతరము శ్రీరామతీర్థస్నానము



శ్రీరామకోటి స్తంభము

మునకు కుడివైపున వివిధ కార్యాలయములు, ఆధ్యాత్మిక గ్రంథాలయము, ప్రచురణశాల, సరస్వతీనిలయము, ఆఫీసు భవనమును (కార్యాలయము), దాని వెనుక భగవన్నామప్రచారశకట (Motor Van) శాలయు, ఆఫీసునకు ఎదురుగా సీతారామ పుష్పవనము, దాని వెనుక సత్రమును గలవు. లక్షా ఏబది వేల వ్యయముతో ఆధునిక సౌకర్యములతో వివాహాది శుభకార్యములకు, యాత్రికులు బసచేయుటకు కల్యాణమంటపము నిర్మాణములో నున్నది. వీని నన్నిటిని చుట్టివచ్చు ప్రాకారము నలువైపుల నిర్మింపబడినది. ఈ క్షేత్ర పరిపాలనము శ్రీ సీతా

ఉత్సవములలో — వేనవేలు ప్రేక్షకులు



రామ నామసంకీర్తనసంఘము (రిజిష్టర్డు) చే నిర్వహింపబడు చుండును.

ప్రేక్షకులు :- ఈ పవిత్రక్షేత్రమును అందలి కార్యములను దర్శించుటకును, ఆధ్యాత్మిక సాధనలు గావించుకొనుటకును భారతదేశము నలువైపులనుండి జిజ్ఞాసువులు, భక్తులు, సాధుపుంగవులు, యతీశ్వరులు, మఠాధిపతులు తరుచుగ వచ్చుచుందురు. అట్టివారికి అనుష్ఠానములకు ధ్యానకుటీరములు, బసకు అతిథిగృహమును నొసంగబడుచుండును.

## క్షేత్రమందలి నిత్యకార్యక్రమము

| | | |
|---|---|---|
| 1. స్వామివారి అర్చన - హారతి | ఉ గం. | 10-0–11–0 |
| | రా ,, | 7-0–8–30 |
| 2. దైవదర్శనమునకు వేళలు | ఉ గం. | 7-30-11-0 |
| | సా ,, | 4-0–8–30 |
| 3. సమష్టిసంకీర్తనము (వాద్యములతో) | సా ,, | 6-30–7–30 |
| 4. పురాణకాలక్షేపము | రా ,, | 7-30–8–30 |
| 5. గ్రంథాలయము తెఱచు వేళ | సా ,, | 4-0–6–0 |
| 6. అఖండహరినామ సంకీర్తనము | | నిత్యము 24 గంటలు అహోరాత్రము జరుగును. |
| 7. ఆఫీసు పనిచేయు కాలము | ఉ గం. | 7-30–11–0 |
| | సా ,, | 2-30–7–0 |
| 8. ప్రతిశుక్రవారము పవళింపుసేవ | రా ,, | 8-0–9–0 |
| 9. ఆదివార కార్యక్రమము సంకీర్తన, ఉపన్యాసము | సా ,, | 5-0–రా8-0 |

ప్రతిగురువారము ఆఫీసునకు సెలవు.

వార్షికోత్సవములు:- ప్రతిమార్గశిరమున పునర్వసునక్షత్రము వెలయుదినమున (డిశంబరు నెల) ప్రారంభించి, ఐదు రోజులు 'శ్రీరామకోటిమహోత్సవము' లను పేర వార్షికోత్సవములు జరుపబడును. ఈసందర్భమున 108 మందిరములయందు శ్రీరామకోటిలేఖనగ్రంథములపూజ, అంబారిఉత్సవము, సీతాకల్యాణము, పట్టాభిషేకము, తెప్పయుత్సవము, విరామము లేకుండ మహోపన్యాసములు, హరికథలు, పురాణ, తరంగ భజనకాలక్షేపములు జరుపబడును. ఇంచుమించు 20వేలమంది ప్రేక్షకు లిందు పాల్గొందురు.

అఖండసంకీర్తన:- డి20-12-37 శుభదినమున శ్రీ ప్రభుదత్తబ్రహ్మచారి(ప్రయాగ) మహోదయులచే శ్రీకోదండరామ

---

శ్రీ కోదండరామశ్రవణసదనము



స్వామివారి సన్నిధిని ప్రారంభింపబడిన అఖండసంకీర్తన నేటివర కును విరామములేకుండ జరుగుచునేయున్నది. ఇందు పాల్గొను వారికి భోజన, వస్త్రములయేర్పాటు గలదు. ముఖ్య దినము లందు పట్టణవీధులలో ప్రచారశకటముపై నగరసంకీర్తనగూడ గావింపబడును. 1940నుండి సంఘపక్షమున ఆంధ్రమున 'మోక్ష సాధని' (సం॥ర చందా రు3/-) అనియు, ఆంగ్లమున 'Path Divine' (సం॥ర చందా రు4/-) అనియు రెండుమాసపత్రికలు వెలువడుచున్నవి. ఉత్తమ ఆధ్యాత్మికగ్రంథముల వెల యించుప్రచురణశాఖగూడ గలదు. ఉచిత వైద్యశాలయు నడుపబడుచున్నది.

శుభాశయము:- వ్యక్తిప్రాప్యకళ్యాణమునకును, దేశ శాంతికిని భగవన్నామసంకీర్తనము, తత్ప్రచారము అత్యవసర ములు. అందుచే ప్రతిగ్రామమున పవిత్రాశయములతో సంఘములు తప్పక యేర్పడి కలిసి సమష్టికృషి చేయుట ప్రస్తుత కర్తవ్యము. అందుచే ప్రతిగ్రామమునందును సంకీర్తన సంఘ ములు స్థాపింపబడవలయుననియు, ప్రతివ్యక్తి భగవన్నామము నాశ్రయించవలెననియు, ఇట్లు యావదాంధ్ర దేశముననే గాక, యావద్భారత దేశమునగూడ భగవన్నామప్రచారము కావింప వలెననియు సంఘసోదరుల శుభాశయము.

ఆచరణము:-ప్రచారశకటము(మోటారువ్యాన్) పై వెళ్లి గ్రామాంతరములందు సభ్యులచే ప్రచారముజరుపబడుచున్నది.

## అమరావతి (AMARAVATI)

మార్గము:- గుంటూరు- గుంతకల్ రైలుమార్గములో గుంటూరులో దిగవలెను. అచటినుండి అమరావతి 21 మై. లేక విజయవాడనుండి కృష్ణానదిపై నేరుగా అమరావతి చేరనగును. నిత్యము లాంచీలు తిరుగుచుండును. నదిపై మార్గముగూడ 21 మైళ్లే. ఇది గుంటూరు జిల్లాలోనిది. పంచారామములగు అమరారామము, కొమరారామము, భీమారామము, దాక్షారామము, క్షీరారామము — అనువానిలో నిది మొదటిది. (వీనివివరణముల నీగ్రంథమున వేరొకచోట గాంచనగును.) ఇది కృష్ణానదిని ఆనుకొనియున్నది. దీని నార్యులు దక్షిణ కాశిగ భావింతురు. ఇది ఆంధ్రరాజ్య పూర్వోన్నత్యమును, శిల్పకళాతిశయమును జాటుచున్నది. ఇందలి యమూల్యశిల్ప చిత్రములలో గొన్నిటిని బ్రిటిష్‌వారు లండన్ నగరమునకు గొనిపోయిరి. అట్లే కొన్నిటిని కలకత్తా, మద్రాసునగరముల మ్యూజియములందును గాంచనగును. నేడాంధ్రప్రభుత్వ మమరావతి, శ్రీశైలము, తిరుపతి — మున్నగు క్షేత్రములను బునరుద్ధరించి వసతులు, సౌకర్యములు కలుగజేయ తలంచు చున్నట్లు తెలియుట ముదావహము.

దేవేంద్రుడు మునిపత్నియైన అహల్యను మోసగించి, తత్పాపపరిహారార్థ మిచట నీ శివలింగమును బ్రతిష్ఠించెనట. అమరపతిచేత బ్రతిష్ఠింపబడినందువలన 'అమరావతి' అను నామము ప్రసిద్ధమయ్యెను.

ఈ లింగము 15 అడుగుల యెత్తున 3 అడుగుల వైశాల్యము గలిగి తెలుపువర్ణమున నున్నది.

వసతులు :- గుంటూరునుండి అమరావతికి ప్రతి అరగంటకు బస్సులు గలవు. పెక్కుసత్రములు గలవు. రహదారి బంగళా గలదు. అన్నివస్తువులు దొరకును. గవర్నమెంటు వారికి టూరిస్టు హౌసు నిర్మింప తలంపు గలదు.



అమరావతిలో విశాలమైన బజారులు

పూర్వచరిత్ర :- ఇది 6వ శతాబ్దమువరకు ఆంధ్రరాజులచే పరిపాలింపబడిన మహానగరము. ఆనాటిఅమరావతి 12 మై. విస్తీర్ణము గలిగి, 30 లక్షల జనసంఖ్యతో శోభాయమానముగ నుండెడిదట. శాతవాహనరాజులు వైదికమతస్థులైనను బౌద్ధమతము నుపేక్షించెడివారు. అందుచే బౌద్ధులనేకులు అమరా

పతికి జేరిరి. ఇట్టి మహానగరము శాతవాహనరాజ్యపతనముతో క్షీణించినది. కాని కొండవీటి రెడ్డిరాజులకాలమున నిది పునరుద్ధరింపబడినది. క్రీ. శ. 1797 లో చింతపల్లి ప్రభువైన రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయుడుగా రమరావతిని దిరిగి యున్నతస్థితికి దెచ్చిరి. అమరావతిని దనరాజధానిగ జేసికొని విశాలమైన బజారుల నేర్పరచి విరివిగా వర్తకము గావింపజేసిరి. బౌద్ధమతము క్షీణించగనే హిందువులా బౌద్ధస్తూపమునే అమరేశ్వరాలయముగ మార్చినటుల లోకచరిత్ర చెప్పుదురు. దీనికిదాఖ్ఖాణము నేటికిని దేవాలయము స్తూపాకారమును బోలియుండుటయు, ఆలయకుడ్యములపైనను, చుట్టుప్రక్కలను బౌద్ధవిగ్రహము లుండుటయు. (శ్రీ) రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయుడిగారి మరణానంతరము వారిరాజధాని తిరిగి చింతపల్లికి మార్చుటచేత అమరావతి శోభ తగ్గి, అది నేడొక పెద్ద గ్రామమాత్రముగ నున్నది.

అమరేశ్వరాలయము :– ఇది శివాలయము. స్వామి పేరు అమరేశ్వరస్వామి. అమ్మవారు రాజ్యలక్ష్మి దేవి. ఆలయము పంచప్రాకారమధ్యమున చాల నెత్తున నున్నది. లింగము చాల ఎత్తుగనున్నది. మెట్లమీదుగ పై కెక్కి స్వామి కభిషేక మొనర్తురు. ఆలయమున కెదురుగ పెద్దనందీశ్వరుడు గలడు. ఆనందీశుని వెనుక శ్రీ రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయుడుగారి లోహవిగ్రహము గలదు. జీర్ణస్థితిలో నున్నయీయాలయమును అనవేమారెడ్డి బాగుచేయించి ధూపదీపనైవేద్యములకు వృత్తి నేర్పర

చెను. శ్రీకృష్ణదేవరాయ లీయాలయమును దర్శించి యిచ్చట తులాభారము తూగెనట. 1797 లో శ్రీ వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడుగా రాలయప్రాకారమంటపగోపురాదులను గట్టించిరి.

ఇచ్చటిశివలింగమునుగూర్చి యొకవింతకథ చెప్పెదురు. ప్రారంభమున నీ లింగము దినదినము పెరుగుచుండె ననియు, ఆలయ మెంతపెంచికట్టినను ఎత్తు సరిపోకపోయెడిదనియు, ఆకారణమున తుదకా నిర్మాత లాలింగ మంతకంటెపైకి పెరుగకుండుటకుగాను లింగము నెత్తిపై నొకచీలను (మేకును) కొట్టిరనియు, అప్పటితో పెరుగుదల ఆగెననియు జెప్పెదురు. ఈ చరిత్రకు సంబంధించి నేటికిని ఆనవాళ్ళున్నవి. ఒకటి - లింగము చాల ఎత్తుగ నుండుట; రెండు-నెత్తిపై మేకుండుట; మూడు-లింగముపై మేకు గొట్టినప్పుడు స్రవించిన నెత్తురుచారలు. అభిషేకము చేయవలెనన్న పైకెక్కి-పోయి చేయవలెను.

## అర్చన వివరములు :-

### శ్రీ స్వామివారికి

| | | |
|---|---|---|
| మహాన్యాసపూర్వక ఏకాదశరుద్రము | .... | రూ. 6-00 |
| మహాన్యాసపూర్వక ఏకరుద్రము | .... | 3-00 |
| ఏకవారాభిషేకము | .... | 1-50 |
| మంత్రపుష్పము | .... | 0-25 |

### శ్రీ అమ్మవారికి

| | | |
|---|---|---|
| లక్షకుంకుమార్చన సహస్రనామార్చన | .... | 1-50 |
| అష్టోత్తరశతనామార్చన | .... | 0-75 |

శ్రీ వేణుగోపాలస్వామివారికి

| | | | |
|---|---|---|---|
| సహస్రనామార్చన | 1-50 | పుట్టువెండ్రుకలకు | 3-00 |
| అష్టోత్తరశతనామార్చన | 0-75 | కొబ్బరికాయకు | 0-26 |
| **వివాహమునకు** | 8-00 | ప్రత్యేక దర్శనమునకు | 0-25 |
| ఉపనయనమునకు | 6-00 | శ్రీసత్యనారాయణవ్రతమునకు | 5-00 |

ఉత్సవములు :- మహాశివరాత్రికి గొప్పఉత్సవము జరుగును. అమావాస్యనాడు రథోత్సవము జరుగును. ఆయుత్సవములకు యాత్రికులు వేనవేలు వత్తురు.

దీపాలదిన్నె :- బౌద్ధస్తూపములు విగ్రహములు గల చోటును దీపాలదిన్నె అందురు. ఇది పురావస్తుశాఖవారి యధీనమున గలదు. ఇందు కొన్ని శిల్పములు గలవు. ఇవి బస్సు నిలుచుప్రదేశమునకు కడుసమీపము.

## ధరణికోట లేక ధాన్యకటకము

క్రీ. శ. 90 మొదలు 120 సం. వఱకు ఆంధ్రప్రభువు 'గౌతమీపుత్ర శాతకర్ణి' యీ ధరణికోటను రాజధానిగ చేసి పాలించెను.

అమరావతి నానుకొని 1 మైలు లోపుగ ధరణికోట గలదు. ఇది విశ్వవిఖ్యాతి వహించిననగరము. ధాన్యకటక విశ్వవిద్యాలయము విఖ్యాతమైనది. కాని అట్టిచిహ్నము లేవియు నేడు గానరావు ఈధరణికోట రాజకీయరంగముగను, అమరావతి ఆధ్యాత్మికరంగముగను ప్రసిద్ధినడసెనట. అమరావతిలో మతవ్యాప్తిగాక బౌద్ధులు ధాన్యకటకమున విద్యావ్యాప్తి గావిం

చిరి. వారు స్థాపించిన విశ్వవిద్యాలయము ప్రపంచప్రఖ్యాతి నొందెను. అందు 60 వేల విద్యార్థులును రెండువేల అధ్యాపకులును ఉండెడివారట. అట్టి అధ్యాపకులలో జగత్ప్రసిద్ధ విద్వాంసుడు నాగార్జునుడును నొకరని చరిత్రవలన దెలియుచున్నది. ధరణికోటను శాతవాహన చక్రవర్తులు నిర్మించిరని చెప్పుదురు. రాజ్యపరివర్తనములచే నేడది కుగ్రామముగ నున్నది.

### కొల్లూరు (KOLLURU)

ధరణికోటకు సమీపమున కొల్లూరు అను గ్రామము గలదు. ఇచ్చట పూర్వము వజ్రపుగనులు గలవట. ప్రపంచ విఖ్యాతిగనిన 'కోహినూరు' వజ్రము దొరకినది యిచ్చోటనే.

### వైకుంఠపురము (Vaikunthapuram)

అమరావతి నుండి దాదాపు 4 మై. శ్రీకృష్ణానది యిట ఉత్తరవాహిని. నిర్మలమైన ప్రదేశము. కొద్దిగ కొండ నెక్కవలెను. శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయము గలదు.

### నాగార్జునకొండ—నాగార్జునసాగర్ (Nagarjunasagar)

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా మాచర్ల రైల్వే స్టేషనుకు 14 మైళ్ళదూరమున పర్వతములమధ్య కృష్ణానదీ తీరమున నాగార్జునకొండ కలదు. ఇక్కడ నిప్పుడు పుల్లారెడ్డి గూడెమను గ్రామము కలదు. అది పుష్పగిరి పీఠాధిపతుల యగ్రహారము. ఇదివరకిచ్చట మంటిదిబ్బ లుండెడివి. అందులోనుండి రెండు మూడు శిలాశాసనములు తలనూపు

చుండెను. ఇచటి విగ్రహములు మదరాసు మ్యూజియమునకు జేర్చబడెను. ఆర్కియాలాజికల్ డిపార్టుమెంటువారా స్థలమును కొని త్రవ్వించగా ననేక బౌద్ధవిగ్రహములు, స్థూపములు, సంఘారామములు, విహారములు, చైత్యములు వెలువడెను.

నాగార్జును డాంధ్రుడు, క్షత్రియుడు, బౌద్ధసన్యాసి, దేశ సంచారి. రెండవ శతాబ్దమువాడు. ఈతనిబట్టియే నాగార్జున కొండ యనుపేరు కలిగెను. పూర్వమిచ్చట నాగార్జునకొండ యనుపెద్దపట్టణ ముండెడిది. అది గ్రీసు, చైనా, టిబెట్టు, బెంగాల్, కండహారు మున్నగు దేశములలో వ్యాపారమున ప్రసిద్ధిగాంచి నది. నాగార్జునుడు రాళ్ళను బంగారముగ మార్చుచు ఆంధ్ర రాజగు శాతవాహనుని మన్ననల పొందుచుండెను. ఈతడు

నాగార్జునకొండ శిల్పాలయము



భూమీశ్వరుడని రాజతరంగిణిలో దెలుపుటచే క్షత్రియుడని మన మూహింపవచ్చును. రసవాదమునం దీత డందె వేసిన చేయి. టిబెట్టునం దీతని కెక్కుడు గౌరవము కలదు. ఈతడు శ్రీశైలమున మృతినొందెనని యాంధ్రులచరిత్రలో కలదు.

మార్గము:- గుంటూరు-మాచర్ల బ్రాంచి రైల్వేలైను లోని మాచర్ల స్టేషనులో దిగవలెను. 80 మై. రు. 3-00 చార్జి. అచ్చటినుండి 14 మై. బస్సుకు 50 పై. గుంటూరునుండి నాగార్జునసాగర్ కు నేరుగ బస్సులు గలవు. మార్గములో 7 మై. పైనున్న కొప్పునూరు నొద్ద సత్రముగలదు.

చూడదగినవి :- నాగార్జున సాగర్ అనుప్రాజెక్టు. ఆంధ్ర ప్రభుత్వము దీని నిర్మాణమును దలపెట్టి పని సాగించుచున్నది. నేడిది యొక మహానగరముగ మారుచున్నది సిమెంటు ఫ్యాక్టరీ దర్శనీయము.



ఎత్తిపోతల జలపాతము- మాచర్లకు 14 మై.

ఈ నాగార్జునసాగర్ డాముకు 1955 డిశంబరు 10వ తేదీన స్వర్గీయ భారతప్రధాని జవహర్‌లాల్ నెహ్రూచే శంకుస్థాపనము గావింపబడినది. పని పూర్తి గావించుకొని 1966 ఆగష్టు 3వ తేదీన కృష్ణవేణీ జలాలు కాలువలకు వదలుట జరిగినది. అనగా 11 సం॥ లు 30 వేల మంది కూలీలు రాత్రింబవళ్ళు దీక్షతో పని గావించి యీ బ్రహ్మాండమైన డామును నిర్మించిరి.

ఈప్రాజెక్టుకు నింతవరకు 105 కోట్ల రూప్యములుఖర్చు చేసిరి. పని పూర్తిగావించుటకు మొత్తము 140 కోట్ల రూపాయలు వ్యయమగును. ఈపని పూర్తియైనప్పుడు దాదాపు 30 లక్షల యకరముల భూమి సాగులోనికి వచ్చును.

ప్రపంచములోని పెద్దప్రాజక్టులలో నిది నాల్గవదిగా పరిగణింపబడుచున్నది. దీని యెత్తు 570 అడుగులు.

నాగార్జునసాగర్ డాముకు రెండుమైళ్ళ దూరములో కుడికాలువ 4,150 అడుగుల నిడివిగల ఒక సొరంగమార్గము ద్వారా ప్రవహించుచున్నది. ఈ సొరంగము భూమి మట్టానికి 120 అడుగుల లోతున త్రవ్వబడినది.

మాచర్ల పంచాయతీ 6,000 జనాభా నుండి 15,000 సంఖ్యకు పెరిగినది.

ఇంజనీరింగు కళాశాల యొకటి నాగార్జునసాగర్ ప్రాంతమున 1968 జులై నుండి ప్రారంభింపబడునని తెలియుచున్నది.

మైసూరులోని బృందావన గార్డెన్సు నమూనాలో నాగార్జునసాగరునొద్ద, హైదరాబాదునొద్ద 50 లక్షల రూప్యవ్యయముతో చతుర్థ ప్రణాళికాకాలమున రూపొందించి వినోద యాత్రికుల విశేషముగ నాకర్షింప ప్రభుత్వమువారికి నుద్దేశము గలదు.

## ఎత్తిపోతల జలపాతము.

మాచర్ల నుండి 5 మై. జలపాతము మహారమణీయము. చంద్రవంకనది క్రిందికి పడుచుండును. ఇట శ్రీరంగనాయకస్వామి ఆలయము గలదు. తాళ్ళపల్లిలో సత్రము గలదు. రోడ్లు, బస్సు నివాసగృహముల నిర్మించి దీనిని ప్రభుత్వమువృద్ధిచేయుచున్నది.

## మాచర్ల (MACHERLA)

శ్రీచెన్నకేశవస్వామివారిఆలయ మనాదియైనది. చంద్రవంకస్నానము ముఖ్యము. సమీపమున వీరుల ఆలయమును అచటి మంటప స్తంభములపై పౌరాణికచిత్రములును దర్శనీయములు. మాచర్ల నాపరాళ్ళవ్యాపారమునకు ప్రసిద్ధము.

## గుత్తికొండ బిలము

గుంటూరు-మాచర్ల రైలుమార్గమున పిడుగురాళ్ళ స్టేషనులో దిగిన 3 మై. నడచిగాని, గుఱ్ఱపుబండ్లలోగాని మొదట గుత్తికొండగ్రామమునకు వెళ్ళి అచ్చటినుండి 2 మై. అడవి మార్గముగుండ పోయిన నీ కొండబిలము చేరనగును. ఇది షుమారు రెండుఘర్లాంగులు లోనికిమార్గముగల పెద్దగుహ. దీని

లోనికి బోవుట కష్టతరమే. ఒకరి నొకరు రాసికొనుచు కొన్ని చోట్ల పోవలెను. కొంతదూరము నిలువుండి, కొంతదూరము నడుము తల వంచి, కొంతదూరము కేవలము కూర్చుండి ప్రాకుచు లోనికి వెళ్ళవలెను. చివర కొకనీటికోన వచ్చును. గాలి తగులకున్నను ఇందలి జలము నిర్మలముగ నుండును. యాత్రికు లందు స్నానముగావించెదరు. పూర్వ మొక యోగీశ్వరుడు గంగాజలము నచటి కాకల్పించినట్లు చెప్పుదురు. తొలి యేకాదశినాడచటికి స్నానార్థము బహుజనులు విచ్చేయుదురు. ఈగుహామార్గ మంతయు ఆ సమయమున విద్యుద్దీపములతో నలంకరింపబడును. పిడుగురాళ్ళలో శ్రీ రామతీర్థ సేవాశ్రమము దర్శనీయము.

శ్రీ చెన్నకేశ్వరాలయము - మాచర్ల



## చేజెర్ల (CHEGERLA)

### శ్రీకపోతేశ్వరాలయము

మార్గము:- గుంటూరునుండి నరసరావుపేట రైలు స్టేషనులో దిగి, అచ్చటినుండి 20 మై. బస్సులో ప్రయాణము చేసి, విప్పర్ల అనుగ్రామముకడ దిగి, కాలిబాటన పోయిన చేజెర్ల క్షేత్రము చేరనగును. ఇది షుమారు 2 వేలు జనాభా గల చిన్నగ్రామము. ఇది గుంటూరుజిల్లాలో నొకముఖ్యమైన క్షేత్రము. ఆలయము పెద్దది. కపోతేశ్వరాలయము ప్రధాన మైనది. పెక్కుచిన్నఆలయములును గలవు. ఇది దక్షిణకాశి అని ఒకప్పుడు ప్రసిద్ధిచెందిన ట్లచ్చట నున్న శాసనములను బట్టి తెలియుచున్నది.

ఈక్షేత్రము మొదటి పేరు చేరుంజెర్ల. అది క్రమ ముగా 'చేంజెర్ల'గా మారి ప్రకృతము మనము పిలుచు 'చేజెర్ల' యైనది. ఈమార్పు 13వ శతాబ్దమున గలిగిన ట్లాల యమందలి శాసనములనుబట్టి తెలియుచున్నది. ఇది శివక్షే త్రము. ఇందు కపోతేశ్వరాలయము ముఖ్యము. ఇట మూడు గజములయెత్తు గల సహస్రలింగాకారమూర్తియు, మల్లికా పుష్కరిణియు, దీనిసమీపమున ఓంకారము లేక 'ఓగే' రనునదియు గలవు. ఇదొకప్పుడు మహాక్షేత్రముగ వెలసి నేడు జీర్ణావస్థలో నున్నది.

పూర్వచరిత్ర :- మాంధాతృచక్రవర్తి కుమారుడు శిబి చక్రవర్తి ధర్మాత్ముడై కాశ్మీర దేశమును పాలించెను. ఆయనకు మేఘాడంబరుడు, జీమూతవాహనుడను నిద్దరుసోదరులు. వీరు తీర్థయాత్రాపరులై కొలదిసిబ్బందితో పయనించిరి. మొదట మేఘాడంబరుడు దక్షిణదేశక్షేత్రముల సేవించుకొనుచు, చేజెర్ల చేరి యట గల ఋషీశ్వరుల గాంచి వారి యనుగ్రహమున వైరాగ్యమును బొంది దైవసాక్షాత్కారాభిరుచి కలవాడై తనపరివారమును గాశ్మీరునకు బంపివేసెనట. తాను కొంతకాలము తపమొనరించి సిద్ధిపొంది దేహమును జాలించి తన తపోమహిమవలన నొకలింగాకృతిని బడసెననియు నట నొకయాలయము క్రమముగా నేర్పడె ననియు నందురు. తమ్ముని వార్త విని శిబిచక్రవర్తి విచారగ్రస్తుడై యుండ నతని రెండవసోదరుడు జీమూతవాహనుడు సోదరుని గొనివచ్చెదనని 1500 రక్షకసేనతో బయలుదేరి చేజెర్ల చేరెను. కాని జీమూతవాహనుడును మొదటిసోదరునివలె వైరాగ్య ముదయింప తనసోదరుడు మేఘాడంబరుడు పొందినస్థితినే పొంద దలచి తనపరివారమును గాశ్మీరమునకు బంపెను. జీమూతవాహనుడు ఘోరతపము గావించి కైవల్యమును బొందెను.

ఈపరివారముద్వారా శిబిచక్రవర్తి తనయిద్దరు సోదరుల స్థితిని గాంచి దుఃఖించి తనరాజ్యపాలనము మంత్రి కప్పజెప్పి లక్షల సైన్యమును దోడ్కొని బయలుదేరెను. చేజెర్ల జేరి తనసోదరు లిద్దరు శివసాయుజ్యము నందినవిషయమును విని

తమ్మని లింగాకారమును గాంచి, అట 100 యజ్ఞములు చేయ సంకల్పించి భూరిదక్షిణలతో 99 నిర్విఘ్నముగ ముగించెను. నూఱవ యజ్ఞమును బ్రారంభించినతోడనే శిబిచక్రవర్తి త్యాగమును బరీక్షింప బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు - బాణము, కపోతము (పావురము), వేటకాడుగ రూపములు దాల్చిరి. ఆనాడు వారు రూపముల దాల్చినచోటునే నేడు 'రూపనగుంట' అనియు, ఆవేషములతో శిబిని కండ్ల గాంచిన చోటునే నేడు 'కండ్లగుంట' అనియు వ్యవహరించుచున్నారు. త్రిమూర్తులు విచ్చిన్నఁ చేరినపిదప కిరాతకుడు దుముకుచు, కుప్పింకులుగదుఱ బావురము వెంటపడెనట. అందుకనియే ఆప్రాంతమును 'గుంకులగుంట' యనియు బిలుచుచున్నారు.

ఆతరువాతిచరిత్ర యెల్లరకు దెలిసినదె. శిబియొక్క త్యాగమునకు దిమూర్తులు ప్రత్యక్షమై వరము కోరుకొనుమనగా శిబి తనదేహమును, తనవెంట వచ్చినపరివారమును శివాకారములుగ మార్చి 'చేజెర్ల' ప్రాంతముననే యుండునట్లుగ వరమిమ్మని కోరెనట. త్రిమూర్తు లట్లే యగుగాక యని వరమిచ్చి అదృశ్యులైరట. కపోతమును రక్షించినప్రదేశముగాన 'కపోతేశ్వరాలయ' మను పేరుతో నాలయప్రాకారమంటపాదు లాయాకాలములందలి చక్రవర్తులు వృద్ధిపరచిరి.

ఈక్షేత్రమునుగూర్చి కొన్నియేండ్ల క్రింద గుంటూరు కలెక్టరుగా నుండి వెళ్ళిన శ్రీరామేశన్ గారు విపులముగా హిందూపత్రికలో ప్రచురించియున్నారు. గ్రంథవిస్తరభీతిచే

ప్రాయలేదు. గుత్తికొండబిల మిచటికి 7 మై. దూరము. తొలి ఏకాదశికి యాత్రికు లనేకులు పోవుదురు. బండ్లు దొరకును.

శిబిచక్రవర్తి పావురమును రక్షించుటకై తనశరీరమును కోసియిచ్చినస్థల మిదే యని చెప్పుదురు. ఈయాలయమునకు సమీపమున నొకకొండపైన శ్రీకుమారస్వామి ఆలయము, మరియొకకొండపైన మల్లేశ్వరస్వామ్యాలయము గలవు. దర్శనీయములు.

ఉత్సవములు :- 1. ప్రతిమాసశివరాత్రికి; 2. దేవీనవరాత్రములలో విజయదశమికి; 3. తొలియేకాదశికిని గొప్ప యుత్సవములు జరుగును.

## కొండవీడు (KONDAVEEDU) జిల్లా

ఇది గుంటూరునుండి నర్సారావుపేటవైపు వెళ్ళుమీటర్ గేజిలో ఫిరంగిపురము స్టేషనుకడ దిగిన 2 మైళ్ళలో గలదు. స్టేషనునుండి నడిచిగాని లేక రెండెడ్లబండ్లపైనగాని కొండవీడుమీదుగా వెళ్ళి, కోట అనుగ్రామముమీదుగా తిరిగి రావలెను. రెడ్డిరాజులకాలమున నిచ్చట కోటలు, బురుజులు నిర్మింపబడెను. కొండశిఖరములపై బురుజులు నిర్మించిరి.అచ్చటినుండి శత్రువుల రాకపోకలకు దుర్భిణియంత్ర సహాయముతో చుట్టుప్రదేశము మైళ్ళకొలదదూరము గాంచెడివారు. కుమారగిరిప్రభువు నిర్మించిన రాజసౌధములు, ధనాగారములు మొదలైనవి గలవు. నేడివి యన్నియు శిథిలావస్థను పొందియున్నవి.

వానిని దర్శింప విద్యార్థులు పలుతావులనుండి నిరంతరము వచ్చుచుందురు. ఒక మైలులో నంది, కల్లుబావి, గణపతివిగ్రహములు గాంచనగును. పూర్వము కొండవీడు అత్తరు పరిశ్రమకు ప్రఖ్యాతివహించెను. కొండవీడుగ్రామమునుండి ఖిల్లాపైకెక్కుదారిలో నొకనృసింహస్వామివిగ్రహము గలదు. ఇది శిల్పముతో గూడినది. కొండవీటిగ్రామమున కుత్తరముగా 1 మై. దూరములో నున్న మసీదుసందొకద్వారమునకు చక్కనిశిల్పముతో తయారుగావించినదర్వాజా గలదు.

సింగిసానిపేట :- ఇది కోటకు 2 మై. దూరము. అనాది స్థాపితమైన బాలకృష్ణవిగ్రహము గలదు. (వెన్నముద్దకృష్ణుడు) నిత్యధూపదీపనైవేద్యములు గలవు. చాల పెద్దవిగ్రహము.

రెండెడ్లబండికి రానుపోను (స్టేషనుకు) రు. 2/- తీసి కొందురు.

## కోటప్పకొండ (KOTAPPAKONDA)

మార్గము:-గుంటూరునుండి 28 మై. దూరములోనున్న నరసరావుపేటస్టేషనులో దిగవలెను. రైలుచార్జి 3 వ తరగతి 90. న. పై. అచ్చటినుండి దక్షిణముగా 7 మై. అన్నిసమయములలో గుఱ్ఱపుబండ్లమీద పోవచ్చును. బస్సులుగూడ పోవును. గుంతకల్లుప్రాంతమునుండి వచ్చువారు మునుమాక (విప్రులపల్లి అగ్రహారముకడ) స్టేషనులో దిగిన నచ్చటికి 4 మైళ్ళుండును. నడిచి వెళ్ళవచ్చును. ఇది ఆంధ్రదేశమున నొక

ప్రధాన శివక్షేత్రము. కోటీశ్వరస్వామి ఆలయము కొండ మీద గలదు. దాదాపు 200 గజ. ఎత్తు ఎక్కవలసియుండును. ఇదియే త్రికూటేశ్వరక్షేత్రమని పురాణములలో చెప్పబడి యున్నది. మూడు శిఖరములు గలది గనుక త్రికూటాచల మను పేరు కలిగెను.

వసతులు :- శివరాత్రికి పెక్కు ఏర్పాట్లు గావించెదరు. కొండక్రింద కొండమీదకూడ సత్రములు గలవు. పైని దోనలలో నీరు గలదు. క్రింద చెరువు, బావులు గలవు. నరసరావుపేటనుండి గుఱ్ఱపుబండ్లు, ఎద్దులబండ్లు, బస్సులు వచ్చును. చార్జి సుమారు రెండురూపాయలు.



కోటప్పకొండ—శివరాత్రినాటి ప్రభల వైభవము

ఉత్సవములు :- శివరాత్రికి వేనవేలుగ యాత్రికులు వత్తురు. వారు ప్రభలను మహావైభవముగ నలంకరించుకొని రెండు మొదలు పదిగాండ్లయెద్దులబండ్ల మీద తోలుకొనివచ్చెదరు. ఇట్టిప్రభలవైభవ మిచ్చటదప్ప మరెచ్చటను గాంచము. రెండుదినములు (శివరాత్రి, అమావాస్య) ముఖ్యదినములు. ఇచ్చట గొప్ప కలపసంత జరుగును. వెదురు, పెద్ద పెద్ద దూలములు, కొయ్యసామానులు సంతకు వచ్చును.

గొల్ల భామగుడి:- దర్శనీయము. ఈక్షేత్రమునుగూర్చి చాల గాథలు గలవు. యాత్రికు లాక్షేత్రముల కేగినప్పుడు క్షేత్రజ్ఞుల నడిగి తెలిసికొన ప్రార్థన. గిరిప్రదక్షిణము గావించి మొక్కుబడుల చెల్లింతురు. తిరిగి నరసరావుపేట స్టేషనుకో మునుమాకస్టేషనుకో చేరవలెను.

## వినుకొండ (VINUKONDA)

మార్గము:-నరసరావుపేటస్టేషనునుండి23మై.దూరము. రైలుస్టేషను గలదు. 0-79 పై. చార్జి. ఇది గుంటూరుజిల్లాలోని వినుకొండతాలూకాకు ముఖ్యపట్టణము. శ్రీరాముడు జటాయువువలన సీతజాడ 'విన్నకొండ' గనుక దీనికి 'వినుకొండ' యను పేరేర్పడెను. కొండపైన దేవాలయము, అనేక పురాణగాథల దెల్పు ఆ ల య ము లు, జటాయువు రెక్కలు మున్నగువి శేషములు గలవు. అన్నివసతులు గలవు. ఇచ్చట గుంటి ఆంజనేయస్వామి చాలప్రసిద్ధి.

ఇచ్చటనుండి త్రిపురాంతకము, ఎఱ్ఱగుంటపాలెము, తెల్లురాయుని చెరువుమీదుగా చుక్కలపర్వతము, అచ్చటి నుండి శ్రీశైలము వెళ్ళుమార్గము (రోడ్డువేయకపూర్వము) గలదు. కాని కొంచెము దూరము. శ్రమహెచ్చు. ఈ మార్గమున బోవుచో త్రిపురాంతకమును దర్శింపవచ్చును.

## త్రిపురాంతకము (Thripuranthakam)

ఇది ఆంధ్రిలో అణగియున్న క్షేత్రము. ఇది వినుకొండ నుండి 26 మై. బస్సుపై బోయి యటనుండి 1 మైలుదూరము నడచిన నీక్షేత్రము చేరనగును. ఆలయ మొకతిప్పపై గలదు. అచట వసతులు చాలకొద్ది. ఒకపూట యుండి వంటచేసికొని భుజించి తిరిగిరావచ్చును. గుంటూరునుండి మొత్తము 85 మై. దూరము.

ఇది శివాలయము. స్వామి త్రిపురాంతకేశ్వరుడు. అమ్మవారు త్రిపురసుందరి. త్రిపురాసురరాక్షసుని జంపినస్థానము. ఈయుద్ధములో నారాక్షసుని రక్తబిందువు నేలపై బడగనే పది మందిరాక్షసులు పుట్టుచుండుటచేత శివునకు రాక్షససంహారము దుస్తరమాయెను. అందుచేత అమ్మవారు తననాలుకను జాచి యారక్తబిందువులను భూమిపై బడకుండ జేసెనట. అంతటితో నారాక్షసుడు మరణించెనట. పార్వతీ అమ్మవారి కప్పటినుండి (త్రిపురాసురయుద్ధములో సహాయపడిన నాటి నుండి) 'త్రిపురసుందరి' అని పేరు గలిగెనట.

ఆదేవి మావంశమునకుగూడ (గ్రంథకర్తగారి) కులదైవమే. మాతల్లిగారిపేరు సుందరమ్మగారు. మా మాతామహులు తమబిడ్డకు (మాతల్లికి) జబ్బుచేయగా త్రిపురసుందరికి మ్రొక్కుకొని త్రిపురాంతకమునకు వెళ్ళి అచ్చట మహావైభవముగ మ్రొక్కుతీర్చి అమ్మవారియెడ కృతజ్ఞత జూపుచు 'సుందరమ్మ' యను పేరు పెట్టికొనిరట.

ఇట్లమ్మవారు త్రిపురాసురసంహారాంతమునగూడ చాల రౌద్రాకారముతో నుండి ఆగ్రామమునగల గాజులవర్తకులను గొందరిని గ్రహించుటచేత (భక్షించుటచేత) మిగిలినవా రట గలశివునితో మొరపెట్టుకొనగా స్వామి అమ్మవారిని గోపించి కొండనుండి వెడలిపొమ్మనిరట. ఆమె దూరముగాబోయి దిగువగా కొలని కావలియున్న నిలిచెనట. నేటికిని అమ్మవారచ్చటనే యున్నది. క్రమముగా నచ్చటగూడ నొక యాలయము కట్టబడెను. సంవత్సరములో 9 మాసము లమ్మవారు నీటిలో మునిగియుండును. ఇట కదంబవృక్షములు గలవు. ఈవృక్షములు మఱియేతావునను మనకు గనిపించవు.

## బ్రహ్మముగారిమఠము

మార్గము:- ఇది విజయవాడనుండి గుంటకల్ పోవురైలు మార్గములో గలదు. గిద్దలూరుస్టేషనులో దిగి అచ్చటనుండి బద్వేలుమీదుగా బస్సులలో పోవలెను. షుమారు 30 మైళ్ళు దూరము. రు. 2 చార్జి యగును. వినుకొండనుండి గిద్దలూరుకు

75 మైళ్ళు. రు. 2-88 చార్జీ యగును. పిడిదినములలో మఠమునకు 2 మైళ్ళ దూరములో బస్సులు నిలుచును; కాని ఉత్సవములలో మఠముకడకే పోవును. మఠముగల గ్రామము పేరు కందిమల్లయ్యపల్లె అందురు.

ఇచ్చట శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి సమాధి గలదు. వీరు 16 వ శతాబ్ది ప్రాంతమువారు. వీరు కాలజ్ఞాన మనుతత్త్వములు సామాన్యభాషలో వ్రాసిరి. అందు సర్వవిషయములను తెలుపు భావములు గలవు.



ప్రతిసంవత్సరము శివరాత్రికి బ్రహ్మోత్సవము జరుగును. వైశాఖ శుద్ధ దశమి రోజున స్వామివారి ఆరాధన జరుగును. యాత్రికు లసంఖ్యాకులుగ దర్శింతురు. వీరు క్రీ॥శ॥ 1594 సంవత్సరము మే నెలలో జీవసమాధి నొందిరి.

నల్లమడ పర్వతములలో రైలుమార్గము (లోయలను కలుపు చున్న బ్రిడ్జి)

ఎగువమెట్టస్టేషను నుండి గాజులపల్లి స్టేషనువరకు రైలు మార్గము కొండలలో వేయబడినది. ప్రకృతిసౌందర్యము కడు రమణీయము. వీనిని నల్లమలయడవు లందురు. కొండగుహల నుండియు, నొకకొండనుండి మఱియొక కొండకొనకు రైలు మార్గము, విచిత్రముగా లుపు వంతెనలు, ఇంజనీరింగు నేర్పును ప్రకటము గావించును.

## మహానంది (MAHANANDI)

మార్గము:- గిద్దలూరు స్టేషనునుండి గాజులపల్లి స్టేషను 33 మై. రు 1–29 చార్జీయగును. శివరాత్రిసమయమున స్టేషను నుండి బస్సు పోవును. పిదపదినములలో గూడ ప్రయాణించిన



నల్లమలలో మఱియొక దృశ్యము

బండ్లు దొరకును. 3½ మై. చక్కని బాట గలదు. అరణ్యమార్గము మహారమ్యముగ నుండును. ఇది శివక్షేత్రము. ఇచటి దేవత



మహానంది ఆలయము [illegible] దృశ్యము

మహానందీశ్వరుడు. శివరాత్రికి గొప్ప ఉత్సవము జరుగును. నంద్యాలనుండి బస్సులు గలవు.

వసతులు : ఆలయములో వంట చేసికొనుగదులు గలవు. కోతులు విశేషము. నీరు సమృద్ధి. వస్తువు లేవియు దొరకవు.

చూడదగినవి : మహానందీశ్వరాలయము గలదు. ఆలయమున కెదురుగా 60 అ. చతురములో నొక కోనేరు గలదు. దీనికట్టుబడి అద్భుతము. మధ్యలో మంటపము గలదు. దీనిలోని కొకనంది నోటిగుండ నిరంతరము నీరు వచ్చు

చుండును. నీరు చాల తేలికయైనది. స్వచ్ఛమైనది. సుమారు రెండుగజముల లోతుండును. కోనేటి నీ రెప్పుడు నొకేమట్టమున నుండునట్లు తూముల గట్టిరి. నీటిఅడుగున నెంతటిసన్నని వస్తువున్నను పై నుండి కనుగొనవచ్చును. ఇందు స్నానము మహానందమును గలిగించును. ఈ ప్రదేశము మహారణ్యమున నున్నది. ఒకవైపు కొండలున్నవి. అడవి భీతిని గలిగించును. ఏకాంతముగ నుండి సాధనగావించుకొన దలచువారికి మహా యోగ్యమైనస్థలము. ఇచ్చటి నీ రంతయు కాలువలద్వారా వందలకొలది యకరములతోటలు సాగుచేయ నుపయోగపడుచున్నది. అందు అరటితోటలు ప్రసిద్ధి. తిరిగి $3\frac{1}{2}$ మై. గాజులపల్లి స్టేషనుకు రావలెను.



మహానందీశ్వరాలయము

ఎచ్చట చూచినను భూమిలోనుండి జలధారలు ప్రవహించుచుండును. లింగము నడుగు భాగమునుండి ఐదు జలధారలు ఆలయమున కెదురుగా నున్న కోనేటిలోనికి ప్రవహించుచుండును.

ఆలయవిమానము ఉత్తర దేశీయపద్ధతిలో నిర్మింప బడియున్నది. దీనిని రససిద్ధుడను శిల్పి నిర్మించినట్లు తెలియుచున్నది. 1046 సం॥ శివానందుని శాసనములోగూడ నీక్షేత్రమహిమ గలదు. కృష్ణదేవరాయుల కాలమున దీనికి చాలదానపత్రము లీయబడినవి. మహమ్మదీయ ప్రభువులుగూడ ఉత్సవాలకు ధన



మహానంది నీటియూటకొలను - మంటపము

సాహాయ్యము చేసెడివారట. విలాసయాత్రికులుకూడ విశేషముగా నిచ్చటికి వచ్చుచుందురు.

మహానందీశ్వరలింగము నందఱు తాకవచ్చును. ఆవు గిట్టలతో త్రొక్కబడినవిధమున రెండు భాగములుగా నీలింగము గాన్పించును. దీనికి ప్రత్యేకగాథ గలదు. లింగమున కెదురుగా పెద్దనంది గలదు. దానివలననే యీక్షేత్రమునకు 'మహానంది' యని పేరు వచ్చియుండవచ్చును.

ఆలయముప్రక్కనే అమ్మవారియాలయము దర్శనీయముగా నిర్మింపబడియున్నది. ముఖమంటప మిటీవల నిర్మింపబడినది. ఈయాలయమునకు వెనుక మూడు శివాలయములు గలవు. వీనిలోని మూర్తుల దర్శించిన స్థూల, సూక్ష్మ, కారణ దేహాలనుంచి తురీయావస్థను పోగలరని భక్తులవిశ్వాసము.

ఇటుకు 10 మైళ్ళలో నవనందీశ్వర క్షేత్రములు గలవు. శివరాత్రికి శ్రీశైలమునకు వచ్చెడియాత్రికు లెల్లను మహానందికి తప్పక వచ్చి దర్శించి వెళ్లుచుందురు.

నేడు నంద్యాలనుండి నిత్యము బస్సుసౌకర్యముగలదు. చార్జి రు. 1-00. ఒకే ప్రయివేటుబస్సు నంద్యాల మహానందులకు తిరుగుచుండును.

## ద్వాదశ జ్యోతిర్లింగములు

శ్లో॥ సౌరాష్ట్రే సోమనాథం చ ॥ శ్రీశైలే మల్లికార్జునమ్
ఉజ్జయిన్యాం మహాకాళ । మోంకారే త్వమరేశ్వరమ్

పరల్యాం వైద్యనాథం చ । ఢాకిన్యాం భీమశంకరమ్
సేతుబంధే తు రామేశం । నాగేశం దారుకావనే
వారాణస్యాం తు విశ్వేశం । త్ర్యంబకం గౌతమీతటే
హిమాలయే తు కేదారం । ఘృష్ణేశం చ విశాలకే
ఏతాని జ్యోతిర్లింగాని । సాయంప్రాతః పఠే న్నరః
సప్తజన్మకృతం పాపం । స్మరణేన వినశ్యతి.

సౌరాష్ట్రమున (నేటి కథియవార్) సోమనాథాలయమును, (నల్లమడకొండలలో) శ్రీశైలమున మల్లికార్జునాలయమును, ఉజ్జయినియందు మహాకాళాలయమును, ఓంకారమునందమరేశ్వరాలయమును, పరళియందు వైద్యనాథాలయమును, ఢాకినియందు భీమశంకరాలయమును, సేతువునందు రామేశ్వరాలయమును, దారుకావనమందు నాగేశ్వరాలయమును, వారణాసీక్షేత్రమున విశ్వనాథాలయమును, గోదావరీ తీరమునందు త్ర్యంబకేశ్వరాలయమును, హిమాలయమునందు కేదారేశ్వరాలయమును, ఘృష్ణియందు విశాలేశ్వరాలయమును విరాజిల్లుచున్నవి. ఈపండ్రెండు జ్యోతిర్లింగములు నేటికిని ప్రసిద్ధిచెందియున్నవి. ఈద్వాదశజ్యోతిర్లింగములను సంధ్యావేళలలో నెవరు స్మరించిన, వారి యేడుజన్మములలోని మహాపాపములు దగ్ధ మగునని చెప్పుదురు.

మ హి మ

శ్లో॥ కేదారే హ్యుదకం పీత్వా । వారణాస్యాం మృత స్తథా
శ్రీశైలే శిఖరం దృష్ట్వా । పునర్జన్మ న విద్యతే.

తా. కేదారక్షేత్రమునందు జలమును త్రావినను, వారణాసియందు మరణించినను, శ్రీశైలశిఖరమును దర్శించినను పునర్జన్మము లేదు.

## శ్రీశైలము (SRISAILAM)

ఇది శివక్షేత్రము. ద్వాదశజ్యోతిర్లింగములలో రెండవది. అమ్మవారి అష్టాదశ శక్తిపీఠస్థానములలో మొదటిది.

ఒకానొక సుప్రసిద్ధకవి యిట్లనెను—

శ్లో॥ మైనాకం మంథరం మేరుం । శ్రీశైలం గంధమాదనమ్
పంచ శైలాన్ పఠేన్నిత్యం । మహాపాతకనాశనమ్.

మార్గము :– మన ఆంధ్రప్రభుత్వము అనాదిక్షేత్రమైన శ్రీశైలమునకు రోడ్డును నిర్మించి, యాత్రికులకు సులభముగా శ్రీశైలశిఖరదర్శనప్రాప్తి గల్పించుట ముదావహము. మార్కాపురమునుండి నేరుగ బస్సులు ఆలయమువద్దకు పోవును.

| | |
|---|---|
| మార్కాపురమునుండి దోర్నాల, | 27 మై. |
| దోర్నాలనుండి శ్రీశైలము | 32 మై. |
| మొత్తము | 59 మై. |
| గుంటూరునుండి దోర్నాల | 105 మై. |
| దోర్నాలనుండి శ్రీశైలము | 32 మై. |
| మొత్తము | 137 మై. |

గుంటూరునుండి శ్రీశైలమునకు బస్సుచార్జీ రూ 9/– లు.

ఈ 32 మైళ్ళఘాట్ రోడ్డు నిర్మాణమునకు 20 లక్షలు వ్యయపర్చిరి. రోడ్డు తారు వేయుటకుగాను మరి 5 లక్షలు వినియోగించినారు.

ఘాట్ రోడ్డు ప్రారంభమున నొక స్తంభమును దాని ప్రక్క అందమైన నందిని నేర్పరచిరి. శిఖరేశ్వరమువద్ద నొక పాలరాతినంది నేర్పరచిరి. దానికొమ్ములనుండి శ్రీశైలశిఖరమును దర్శింతురు. ఈ రెండును నూతనముగా నిర్మింపబడినవే.

అనేకధర్మశాలలతో, నీటికుళాయిలతో, బారులుతీర్చి నగరనిర్మాణము జరుగుచున్నది.

మల్లికార్జునస్వామిదర్శనమునకు టిక్కెట్టు రూ. 1-00 (ధూళిదర్శనముతో సహా)

శివరాత్రినాటి రేయి స్వామివారిఆలయముపై నున్న శిఖరకలశమునుండి ఆలయముపై నాల్గువైపులనుండు నందులకు మూరెడు వెడల్పుగల 360 మూరలగుడ్డను చుట్టెదరు. ఈగుడ్డ రోజున కొకమూర చొప్పున సంవత్సర మంతయు 360 రోజులలో నేసెదరనియు ప్రతీతి. దీనినే పాగచుట్టుట లేక మంగళపాగా అందురు. ఈ పాగచుట్టుట రాత్రివేళ లింగోద్భవసమయమునకు ముగియును. ఆపాగ చుట్టెడిపురుషుడు దిగంబరుడై చుట్టుననియు, వానిదర్శన మెవ్వరికిని కాదనియు ప్రతీతి. ఉత్సవానంతరమున నీ మంగళపాగను చిన్నచిన్న ముక్కలు చేసి ప్రసాదముగ పంచిపెట్టుదురు.

మల్లికార్జునస్వామిని నాల్గువర్ణములవారు స్పృశించి అర్చించవచ్చును. స్వామిని దర్శించుటకు శివరాత్రిసమయములో కొంతరుసుము చెల్లించవలెను. శ్రీశైలము నల్లమడ కొండలలో నున్నది. భారతదేశములో ప్రధానమైన తూర్పు కనుమలలో నిది యొకభాగము. దీనిలో ఎత్తైనశిఖరము శిఖరేశ్వరము. అందువలననే శిఖరేశ్వరముకడ కొండమీది ఆలయములోనున్న పెద్దరుబ్బురోటిలో బియ్యము, నువ్వులు, కొబ్బరిముక్కలు వేసి, ఆబిందువులు మనమీద పడునట్లు రుబ్బుదురు. "శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే" అను పవిత్రశ్లోకమును మాటమాటికి పఠించుచు దూరములో నున్న



శ్రీ మల్లికార్జునస్వామివారి ఆలయము - శ్రీశైలము

శ్రీశైలాలయగోపురములను గాంచెదరు. ఈ శ్రీశైలము కృష్ణా నది నానుకొని యున్నది.

కైవల్యోపనిషత్తులో "శ్రీశైలదర్శనా న్ముక్తిః" అని చెప్పబడినది. స్కాందములో ప్రత్యేకించి శ్రీశైలఖండ మనేక పురాణప్రసిద్ధకథలతో గలదు.

ఇందు మూడుకోట్లయేబదిలక్షల తీర్థములు, అనంత కోటిలింగములు, 84 వేల ఋషీశ్వరులు నిరంతరము స్వామి నర్చించుచుండెదరట. 33 కోట్ల దేవతలు స్వామిని దర్శించుచు సేవించుచుందురట. దివ్యములైన యోషధులు, లతలు, వృక్షములు గలిగి మనోహరమైన ప్రకృతిసౌందర్యముతో నీపర్వతము యాత్రికుల నాహ్వానించుచుండును.

ఈ క్షేత్రమును దర్శించుట కష్టతరముగ కన్పించినను శివరాత్రి యాత్రికుల సంబరమున ముక్తి, మకారములుచేయుచు, కీకారణ్యప్రదేశములలో పశు, పక్షి, వృక్ష, లతలను గాంచుచు భగవత్సృష్టి కచ్చెరువుపడుచున్నప్పు మహానందముగ ప్రయాణము సాగిపోవును. శ్రీశైలపీఠభూమి సుమారు 85 చ. మై. వైశాల్యము గలది. ఈపీఠభూమిమధ్య కన్నులపండువుగ పురాతనమైన ఆలయ మెంతో యెత్తైనప్రాకార, గోపుర, మంటపాదులతో శోభాయమానముగ కనుపించును. ఇచ్చటి కొకమైలు దూరములో కృష్ణానది ఉత్తరవాహినియై ప్రవహించుచుండును. దీనినే 'పాతాళగంగ' యందురు. పాతాళగంగకు పోవుదారిలో

'నృసింహాబిల'మను ఒకబిలము గలదు. అందు ఋషు లుందురని ప్రతీతి. ఇచ్చటికి సమీపముననే 'లింగాలగట్టు' అనియొక రేవు గలదు. మార్గము మహాకష్టముగ నుండును. అయినను యాత్రికులు పోవుచుందురు.

ఆలయముచుట్టు కోటగోడలవలె 26 అడుగుల ఎత్తైన ప్రాకారములు గోపురములు గలవు. ఒక్కొక్కటి 7'×3' వెడల్పు గలరాళ్ళతో ప్రాకారము నిర్మింపబడినది. వీనిపై చతురంగబలాల చిత్రములు, భగవల్లీలలు, భక్తచరిత్రలు చెక్కబడియున్నవి. ఈప్రాకారము తూర్పుపడమరలు 500అ. ఉత్తరదక్షిణములు 600 అ. పొడవు గలిగియున్నది. ఆగోడలపై ననేకచిత్రములు గలవు. మల్లికార్జునాలయమునకు సరిగా వెనుకభాగమున భ్రమరాంబాలయము గలదు. అమ్మవారి దృష్టి నేరుగా శివలింగముపై బడునట్లు నిర్మింపబడియున్నది. ఈదేవి అష్టాదశపీఠస్థలములలోనిది. శ్రీ ఆదిశంకరాచార్యులిచ్చట శ్రీచక్రప్రతిష్ఠ గావించిరి. చైత్రమాసములో 'అంబ తిరునాళ్ళ'యను పేర అమ్మవారికి గొప్పయుత్సవము జరుగును.

శ్రీమల్లికార్జునస్వామి కెడమవైపున పార్వతీదేవ్యాలయమును, వెనుకవైపున భ్రమరాంబాలయమును గలవు. సంక్రాంతినాడు పార్వతికి కళ్యాణము జరుగును. శివరాత్రినాడు భ్రమరాంబాకళ్యాణము జరుగును. భారతదేశములో శైవక్షేత్రములం దెందును నీవిధముగ రెండుకళ్యాణోత్సవములు

జరుగుక్షేత్రము లేదు. దేవాలయానికి సమీపములో సాక్షి గణపతి ఆలయము గలదు. ఇచ్చట యాత్రికులు తమపేర్లను జాబితాలో చేర్చుకొని సమయము దొరకినప్పుడు పార్వతీపరమేశ్వరులతో మనవిచేయుమని గణపతిని ప్రార్థింతురు.

ఈఆలయసమీపమున 9 ఆలయాలు గలవు. తొమ్మిదవఆలయము పరసవేదిలింగమని ప్రతీతి. ఇది అనాదినుండియున్నది. కాకతీయులకాలమునాటి రుద్రమదేవి కట్టించినకట్టడములు నేటికిని కనబడుచున్నవి. విజయనగరరాజులు కట్టించిన గోపురప్రాకారమంటపములు నేటికిని కనిపించుచున్నవి.

ఈయాలయాలలో రుద్రమదేవి, నరసింహరాయలు, కృష్ణదేవరాయలు కట్టించినమంటపాలు నేటికిని క్రొత్తగనే యున్నవి. ఆకాలములో రుద్రమదేవి సంవత్సరములో నాలుగైదు నెల లిచ్చటనే మకాముచేసియుండెడిదట. శివాజీ భ్రమరాంబాభక్తుడుగాన సంవత్సరమున కొకసారియైన తప్పనిసరిగ సైన్యసమేతుడై వచ్చి దేవిని అర్చించి వెళ్లెడివాడట. శివాజీ కట్టించినగోపురము ఉత్తరద్వారముపై గలదు. మహారాష్ట్రుల పతనములో నీఆలయాలు గోల్కొండనవాబులక్రింద అక్కన్న మాదన్నల పరిపాలనలోనికి వచ్చినవి. అక్కన్న మాదన్నలు స్వామికి నైవేద్యమైనతరువాత నేభుజించెడివారట. ఇచట నైవేద్యమైనట్లు తెలియుటకొఱకు హైదరాబాదువఱకు నగారాలు మ్రోగించు నేర్పాటు గావించిరట. దేవాలయము వెనుకభాగ

మున శిథిలములై పడియున్న యినుపచట్రము లానాటినగారాలకు సంబంధించినవట. ఇచటి నగారా మ్రోగగానే కొంత దూరములో నేర్పఱచిన మఱొకనగారాయు, దానితరువాత మఱొకనగారాయు మ్రోగింపబడి అదేవిధముగ గోల్కొండవరకు నగారాశబ్దము గొనిపోబడెడిదట. ఆశబ్దమునువిని శ్రీశైలములో మహానైవేద్య మైనదని గ్రహించి వారు భుజించెడివారట. అట్టి మహావైభవము గల శ్రీశైలమునకు 'నగరు' అని నేటికిని పేరు గలదు. పూర్వ మిట 4 వేలగృహములతో నగర ముండెడిదట. 60 సంవత్సరముల క్రిందటివఱకు దేవాలయ ప్రాకారముగోడలు బంగారు రేకులతో కప్పబడియుండెనట. ఆ విజయనగరప్రభువులు ప్రసాదించినమాన్యము లేమయ్యెనో! శివాజీ నాటి దేవాలయా లెటుమాయమయ్యెనో! అక్కన్నమాదన్న లిచ్చిన 68 గ్రామా లెటు జారిపోయెనో! నేడు శ్రీశైలనాథుడు ఆదిభిక్షునామమును సార్థకముచేసికొనుచు యాత్రికు లిచ్చు ద్రవ్యముపై ఆధారపడియున్నాడు. నేడీ యాలయము శిథిలావస్థలో నున్నది. ప్రభుత్వమును, ప్రజలును దీనిని పునరుద్ధరింప తీవ్రప్రయత్నములు చేయుచుండుట ముదావహము.

## వీరశైవ ప్రధానమఠములు

శ్రీ శంకరమఠములవలె వీరశైవమఠములుగూడ భారతదేశము నలువైపుల 5 ప్రధానస్థలములలో గలవు. కేదారనాథ్ (హిమాలయములలో) ఏకోరాం మఠము, శ్రీశైలమున పండి

తేనెతో కలిపి, నైవేద్యముచేయువారు. ఈచిన్ని దేవాలయమే తారాధ్య మఠము, మెహిలె (మైసూరులో) రేవనాచార్య మఠము, ఉజ్జని (బళ్ళారి) మరులమఠము, కాశి విశ్వారాధ్య మఠము. వీరశైవమతస్థులు సామాన్యముగ వీనిని దర్శింతురు. ఈ పుణ్యస్థలమున వెలసిన శ్రీరామదేవుడే గుంటూరులోని శ్రీరామనామక్షేత్రమునకు మూలకారణము.

శ్రీశైలమునకు వెళ్ళుత్రోవలోని మేలిమకామగు పెద్ద చెరువునొద్ద గుంటూరులోని శ్రీరామనామక్షేత్రస్థాపకులగు సమర్థ శ్రీరాగం ఆంజనేయులుగారికిని, తమనుజుడనగునాకును తండ్రిగారగు కీ॥ శే॥ పిచ్చయ్యదాసుగారు 1916 ఆప్రాంతమునం దుద్యోగముచేయుచుండిరి. అప్పుడు శ్రీఆంజనేయులుగారి వయస్సు ఏడుసంవత్సరములు. చిన్నవయస్సునుండియే వారు శ్రీరామనామసంకీర్తనమువిన ఉబ్బి గంతులువేయువారు. భగవన్నామామృతపానమున శరీరము పూర్తిగా మఱచి ప్రేక్షకుల శరీరముల మఱపింపచేయువారు. శ్రీరామునిఆటలే ఆడెడివారు. భగవానునిపాటలే పాడెడివారు. ముఖ్యముగా ప్రకృతిసౌందర్యమున తనప్రియతమునిసౌందర్యమునే గాంచుచు నృత్యము చేసెడివారు. ఇట్టిసమయమున నట త్రవ్వెడిబావినుండి ఆంజనేయులు ఆడుకొనుటకో యన్నట్లు భగవదనుగ్రహముచే నొక మృణ్మయ శ్రీరామవిగ్రహము లభించెను. దానికి వెంటనే మూడు పెంకులతో నత డొక ఆలయమేర్పరచి అడవిలోనితంగేడుపూలతో తృప్తికరముగా పూజించి, పండిన వెలగపండ్లను

నేటి శ్రీరామనామ క్షేత్రమునకు ప్రథమరూపము. ఈఅర్చనయే ప్రథమార్చన. ఆనాటిభగవానుని యనుగ్రహమే నేడాంధ్ర లోకమున భగవన్నామసంకీర్తన ప్రతిధ్వనింపజేయు కారణము. నాటినుండి నేటివరకు ఆమూర్తియొక్క దేవతార్చనయే వారి ప్రథమనిత్యకృత్యము. తత్ప్రసాదమే వారిభోజనము.

వసతులు :- నేడు నలుమూలలనుండి నేరుగ శ్రీశైల ఆలయమువద్దకు బస్సులు నడచుచున్నవి. ధర్మసత్రములు లెక్కకుమించి నిర్మించుచున్నారు. అనతికాలములో సర్వ సౌకర్యములతో తులతూగుక్షేత్రముగ మారనున్నది. దేవాలయములో దర్శనమునకు టిక్కెట్టుగలదు. అది ధూళిదర్శనము మొదలు శివరాత్రినాటి భగవద్దర్శనమువరకు సహాయపడును.

ఉత్సవములు:- మహాశివరాత్రి మాఘమాసములోను, ఉగాది, చండీయాగము, కుంభోత్సవము - చైత్రములోను జరుగును.

దర్శనీయములు : శ్రీశైలమున దర్శింపదగినవి : 1. సహస్రలింగాలయము. 2. వృద్ధమల్లికార్జునస్వామి (లింగము నుండి నిరంతరము ఊటలూరుచుండును.) 3. చంద్రకుండము, (2ఫర్లాంగులు.) 4. సారంగమంటపము (2ఫ.) 5. రుద్రాక్షమంటపము. 6. పంచాక్షరీమంటపము. 7. గోగర్భము. 8. ఘంటామఠము (సమీపము) 9. చంద్రపుష్కరిణి-ఏనుగుల చెరువు. 10. పాతాళగంగ. 11. నృసింహబిలము, 12. లింగాల గట్టు. 13. శ్రీశైలవిద్యుచ్ఛక్తి కేంద్రము నిర్మాణములోగలదు.

# శ్రీ భ్రమరాంబామల్లికార్జునస్వామివారల దేవస్థానములో జరిపించు

## స్పెషల్ పూజలవివరములు-రుసుములు

| | | క్షేత్రములో | పోస్టుద్వారా |
|---|---|---|---|
| 1. | శ్రీ స్వామివారి సేవ | 1—00 | — |
| 2. | ,, ,, హారతి | 0—25 | 0—30 |
| 3. | ,, ,, కొబ్బరికాయ | 0—25 | 0—50 |
| 4. | మహాన్యాసపూర్వక కాఠక శతానువాక సహిత అతిరుద్రాభిషేకము 1331 ఆవృత్తులు | 1,116—00 | — |
| 5. | మహాన్యాసపూర్వక కాఠక శతానువాక సహిత మహారుద్రాభిషేకము 121 ఆవృత్తులు | 250—00 | — |
| 6. | మహాన్యాసపూర్వక కాఠక శతానువాకసహిత రుద్రాభిషేకము 11 ఆవృత్తులు | 116—00 | — |
| 7. | ,, ,, సకృద్వారాభిషేకము-ఏకావృత్తి | 50—00 | — |
| 8. | మహాన్యాసపూర్వక మహారుద్రాభిషేకము-11 ఆవృత్తులు | 50—00 | — |
| 9. | మహాన్యాసపూర్వక రుద్రాభిషేకము-11 ఆవృత్తులు | 25—00 | 30—00 |
| 10. | మహాన్యాసపూర్వక సకృద్వారాభిషేకము - ఏకావృత్తి | 15—00 | 16— 0 |
| 11. | లఘున్యాసరూపక సకృద్వారాభిషేకము - 11 ఆవృత్తులు | 20—00 | 25—00 |
| 12. | లఘున్యాసరూపక సకృద్వారాభిషేకము-ఏకావృత్తి | 10—00 | 11—00 |
| 13. | రుద్రాభిషేకము-11 ఆవృత్తులు | 15—00 | 20—00 |

| | | | |
|---|---|---|---|
| 14. | సహస్రధారాభిషేకము-ఏకావృత్తి | 5—00 | 6—00 |
| 15. | పురుషసూక్తవిధాన శివసహస్రనామపూజ | 6—00 | 6—50 |
| 16. | శివసహస్రనామపూజ | 5—00 | 6—00 |
| 17. | పురుషసూక్తవిధాన శివ అష్టోత్తర శతనామ పూజలు | 3—50 | 4—00 |
| 18. | శివఅష్టోత్తర శతనామపూజ | 2—50 | 3—00 |
| 19. | లక్షబిల్వార్చన | 116—00 | — |
| 20. | పుట్టువెంట్రుకలు | 1—00 | |
| 21. | ఉపనయనము | 10—00 | |
| 22. | వివాహము | 25—00 | |
| 23. | సేవలు :- | | |
| | వెండి నందివాహనము | 30—00 | |
| | వెండి కైలాసవాహనము | 40—00 | |
| | వెండి రావణవాహన సేవ | 40—00 | |
| | భృంగివాహనము | 40—00 | |
| | కల్యాణోత్సవము | 50—00 | |
| | వెండిపల్లకి సేవ | 20—00 | |
| 24. | మహానైవేద్యము (వండినది) దేవునికి నైవేద్యము చేయుటకు | 2—00 | |

పై పూజలకు కావలసిన పూజాద్రవ్యములను ఋత్విక్కులను పూజచేయించుకొనువారే యేర్పాటు చేసికొనవలయును.

__ముఖ్య సూచన:-__

పై నుదాహరించిన రుసుములు తప్ప మరి ఏవిధములయిన రుసుములును, దక్షిణలును ఇతరులకుగాని పూజారులకుగాని, యియ్య నవసరము లేదు.

## కర్నూలు (KURNOOL)

నంద్యాలనుండి ద్రోణాచలముజంక్షనుద్వారా సెంట్రల్ రైల్వేమీదుగా ప్రయాణముచేసిన కర్నూలు చేరగలము. నంద్యాలనుండి ద్రోణాచలము 48 మై. అచ్చటినుండి కర్నూలు 36 మై. మొత్తము 84 మై. రు 3-16 చార్జి అగును. లేదా నంద్యాలనుండి కర్నూలుకు నేరుగ బస్సులు గలవు. దీని విస్తీర్ణము 3.75 చ. మై. జనాభా 60,000. మునిసిపల్ వార్డులు 28.

వసతులు :- అన్ని సౌకర్యములు గలవు. పెద్దపట్టణము.

పూర్వచరిత్ర :- తొమ్మిదివందల సంవత్సరములక్రిందట పశ్చిమచాళుక్యులకాలములో నుద్భవించిన కందెనవోలు నేటి కర్నూలు. కందెనవోలు కందనూలై, ఆంగ్లేయులపరిపాలనలో కర్నూలైనది. తుంగభద్రా హంద్రీనదీసంగమ పవిత్రస్థలమున నుద్భవించిన దీ కందెనవోలు. దక్షిణకాశి యను పేరొందిన అలంపూరు శ్రీశైలమునకు పశ్చిమద్వారము. అలంపూరు దేవాలయముల నిర్మాణమునకై రాళ్లు తోలుచున్నబండ్లు మెట్టదో తుంగభద్రానదీ దక్షిణతీరము. అచటనే బండ్లు తోలువారు అన్నము తిని సేద తీర్చుకొని అచటనే యున్న గానుగనుండి ఆముదమును తీసికొని బండ్లకు కందెన వేయు చుండిరట. ఆ స్థలమే కందెనవోలుగ నుద్భవించి దినదినప్రవర్ధమానమై కందనూలుగ మారి, కర్నూలై యున్నది.

ఇచట 1886 సం॥రమున మునిసిపాలిటీ నెలకొల్పబడినది. కొందరు మునిసిపల్ నిబంధనలకు ఎదురాడి హంద్రి ఆవల స్థావరముచేసి బాధవారముపేట అనిపేరు పెట్టుకొనిరి. అదియే నేటి బుధవారముపేట అయినది. నీటికొళాయిలకు సదుపాయములు 1897 నాటి జనాభానునుసరించి చేయబడినవి. ద్రోణాచలమునుండి కర్నూలుకు రైలుమార్గము వేయబడినది. 1928 సం॥రమున హైదరాబాదుకు సరాసరి రైలుమార్గము వేయబడినది. కడప కర్నూలు ఇరిగేషన్ కెనాలు పూర్తిచేయబడినది. నరసింహారావుపేట :- సుమారు పండ్రెండు సంవత్సరములు చైర్మన్‌గానుండి యీ స్థలమును సేకరించినందున నరసింహారావుగారి పేరిటనే ఆపేట కట్టబడినది. కర్నూలు మొదట ఆంధ్ర ప్రదేశ ప్రథమ రాజధాని నగరముగ నుండెను.

చూడదగినవి:- 1. కొండారెడ్డిబురుజు, 2. సాయిబాబా మందిరము, 3. మునిసిపల్ వాటర్‌వర్క్సు, 4. పురపాలక సంఘోద్యానవనము, 5 తుంగభద్రపై రైలువంతెన, 6 హంద్రీనదిపైన కడప కర్నూలు కాలువ అక్విడక్టు, 7. తుంగభద్రానదిక్రిందుగా నైజాంస్టేటులోనికి గలసొరంగము, నవాబులనాటి భవనము, 8. రామభట్లదేవాలయము, 9. గుమ్మజీ-దీనినే అబ్దుల్‌వాహబ్ గోరీ అందురు, 10. బిర్లాఫ్యాక్టరీ.

చుట్టుపట్ల చూడదగినవి :- 1. 18 మైః లో సుంకేశుల గ్రామమునొద్ద కట్టిన ఆనకట్ట, 2. రవ్వలకోట : ఇచ్చటనే

పూర్వము వజ్రములు దొరకినవి. 3. సంగమేశ్వరము: కర్నూలుకు 20 మై. ఇచ్చట తుంగభద్ర కృష్ణానదిలో కలియును. 4. బ్రహ్మగుండము: ఇది వెలుదుర్తి రైల్వేస్టేషనుకు తూర్పుదిశగా 4 మై. ఇచ్చట నీటికోటలు, ఈశ్వరాలయము, ఇనుపగనులు గలవు. 5. అలంపురము: ఇది కర్నూలుకు 7 మై. (దీనినిగూర్చి క్రింద విపులముగ తెలుపబడినది.) 6. శ్రీశైలము: (లోగడ విపులముగ తెలుపబడినది.) 7. కాల్వబుగ్గ: ఇది కర్నూలు-నంద్యాలరోడ్డు మార్గమున గలదు. శివాలయము, నీటిబుగ్గ సరోవరము గలవు. 8. సంగమేశ్వరము: ఇది నందికొట్కూరు తాలూకాలో గలదు. ఇచ్చట కృష్ణ, తుంగభద్ర, భవనాశిని అను మూడు నదులు కలియును. ఇది



శ్రీ సాయిబాబా ఆలయము - కర్నూలు

త్రివేణివలె పుణ్యక్షేత్రము. ఆంధ్రప్రభుత్వ మిచ్చట నే యొక యానకట్ట కట్టవలెనని ప్రయత్నించుచున్నారు.

## అలంపూరు (ALAMPUR ROAD)

కర్నూలునుండి 4 మై. 0-19 పై. చార్జి. అలంపూర్ రోడ్డు స్టేషనులో దిగవలెను. అచ్చటినుండి బండ్లు దొరకును. ఇది తుంగభద్రానదీతీరమున గలదు. ఇది సెంట్రల్ రైల్వేలో గలదు.

చూడదగినవి:- ఇం రాకకోట, శిల్పనైపుణ్యములో తయారుకాబడిన పెక్కు దేవాలయములు గలవు. శిల్పము ముఖ్యముగ చూడదగును. ఈ దేవాలయము లన్నియు రాతితో నిర్మించబడి గొప్పశిల్పమును వెదజల్లుచున్నవి. ఈప్రాంతములో దేవాలయములకు జాగీరులు, మాన్యములు నీయబడినట్లు శాసనము లనేకములు గలవు. కాని నేటిస్థితిమాత్రము విషమము.

ముఖ్యాలయములు: తారకబ్రహ్మాలయము, శూలకబ్రహ్మాలయము, కుమారబ్రహ్మాలయము, అర్కబ్రహ్మాలయము, బాలబ్రహ్మాలయము, (ఇది అన్నిటికన్న ముఖ్యము) ఇందు పూజాదులు జరుగుచున్నవి. గోపురములు, ఆలయశిల్పము ముఖ్యముగ చూడనగును. పెద్దమసీదుగూడ చూడదగును.

## శికిందాబాదు (SECUNDERABAD)

అలంపూర్ రోడ్డునుండి 147 మై. రు. 5-49 చార్జి యగును. దారిలో గద్వాల్, మహబూబ్ నగర్ మొదలగు

పట్టణములు తగులును. ఇవి చరిత్రాత్మకమైన చిన్నిపట్టణములు. పెద్దపట్టణములగు 1. హైదరాబాదు, 2. సికిందారాబాదుల రెంటికిని నడుమ విశాలమైన హుస్సేన్ సాగర్ అను చెఱువు గలదు. ఈ రెండుమహానగరములను కలుపుచు హుస్సేన్ సాగర్ చెఱువు గట్టుపైగా 1½ మై. పొడవుగల విశాలమైన తారురోడ్డు గలదు. సాయంకాలమున షికారుగ నీచెఱువుగట్టుపైకి చాల మంది వత్తురు. ఈసరస్సు 4 చ. మై. విస్తీర్ణము. 11 మై. చుట్టుకొలత గలది. శికిందారాబాదులో ముఖ్యముగా జేమ్సు స్ట్రీట్ చూడదగినది.

## హైదరాబాద్ (HYDERABAD)

ఇది స్వతంత్రభారతమున 4వ పెద్దపట్టణము. 1961 జనాభా లెక్కల ననుసరించి దీని జనాభా 12.51 లక్షలు. పూర్వము దీనికి భాగ్యనగర మనిపేరు. తురకలప్రభుత్వమున నిది హైదరాబా దయ్యెను. నేడిది ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరము. హుస్సేన్ సాగర్ దాటగనే మొదట చూడవలసినది పార్కు, జంతుప్రదర్శనశాల. ఇది చాలవిశాలమైన పార్కు. ఇందు పలువిధములైన జంతువులు, పక్షులు, మృగములు విచిత్రమును గొల్పుచుండును. ఈపార్కులో రెండు పెద్దభవనముల నిర్మించి, అం దొకదానియందు అజంతాశిల్పమును, రెండవదానియందు ఆరోగ్యశాఖకు సంబంధించినవిషయముల దెలుపువాని నుంచిరి.

నయాపూల్ నుండి హైకోర్టు, సిటీకళాశాల, ఉస్మానియాజనరల్ ఆసుపత్రి, స్టేట్ లైబ్రరీ, మూస్నదీగర్భమున మనోహరమైన ఉద్యానవనములు, చార్ మినార్ అనెడి చతుష్పథము నగరములో దర్శనీయములు.

## సాలార్ జంగ్ మ్యూజియము

ఇది చార్మినారుకు వెళ్ళుదారిలో గలదు. నయాపూల్ నుండి 2 ఫర్లాంగులదూరములో గలదు. ఇది అద్భుతమైన మ్యూజియము. ఇందు రాజులు వాడినసర్వవస్తువులను, నేడు ప్రపంచమున తయారగు సమస్తవస్తువులను సేకరించి అందముగ నమర్చిరి. ఇది ప్రతిదినము ఉ॥ గం. 10-30 నుండి సా॥ గం. 5-0 వరకు తెరచియుంచబడును. దీనిలో ప్రవేశించుటకు రు. 1-00 టిక్కెట్టు. అందలి బంగారు, వెండిసామానులు చూడదలచిన 0-50 అధికము. విద్యార్థులకు సగముటిక్కెట్టు.

ఈప్రదర్శనము 80విశాలమైన గదులలోఅమర్చబడినది. దీని నంతను చూచుటకు గం. 5 తక్కువ పట్టదు. వెంట కొంత యుపహారమును తీసికొని వెళ్ళవలెను. ప్రతిగదికి నరుస నెంబర్లు వేసియుండును. ఆయాగదులలో తత్సంబంధమైనవా రుండి అచ్చటి విషయములనుగూర్చి చెప్పుదురు.

20 నెం. గదిలో ముద్రించిన ఖురాన్ గ్రంథము $1\frac{1}{4}$ అంగుళములో గలదు. చాల అద్భుతమును గొల్పును.

34 నెం. గదిలోనుండి దిగి క్రిందికి వచ్చిన, కొలను వచ్చును. దానిప్రక్కనే వెండి, బంగారువస్తువులు, కత్తులు, చేతికఱ్ఱలు (పూర్వచక్రవర్తులు వాడినవి) గలవు. ప్రత్యేకపు టిక్కెట్టు 0–50 పై.

నెం. 71 లో విచిత్ర మగుగడియారము గలదు.

నెం. 2 లో నోకప్లేటు (పళ్లెము) గలదు. అందు విషము పెట్టిన దానిరంగు మారును.

నెం. 65 గదిలో ఒకవిగ్రహము ముందు మగవేషము వెనుక ఆడువేషము విచిత్రముగ కనిపించును.

మ్యూజియములోని వసతులు:– నెం. 20 గదిలో కాల్యకృత్యముల కేర్పాటు గలదు. ఇచట నీటిసప్లయిహౌజ గలదు. నెం.34 గది దగ్గరనే 4024 నెంబరు టెలిఫోను గలదు. అచ్చటి నుండి అన్నిచోట్లకు టెలిఫోనులలో మాట్లాడవచ్చును. ఇచ్చటనే విశాలమైన చిన్నకొలను, నీటిగొట్టములు, కూర్చుండుటకు బెంచీలు గలవు.

గోల్కొండ:– ఇది హైదరాబాదుకు 5 మై. దూరము. కొండపైన గలదు. ఇందు తానీషాప్రభువు భద్రాచల రామదాసును బాధించిన కారాగారము చూడనగును. శ్రీరాముడు తానీషాకు దర్శన మొసంగిన పవిత్రస్థలము. ఈకోట 400 అడుగుల యెత్తున కొండపై గలదు.

మక్కామసీదు:- ఇది చార్ మినారుకు సమీపముననే గలదు. ఈమసీదు 10 వేలమంది ఒకేసారి నమాజుచేయగలిగినంత విశాలముగ నున్నది.

చౌక్ బజారు:- ఇది విశేషముగ దుకాణములతో, పెద్ద పెద్దషాపులతో అందముగ నుండును. ఇది యిండియాలోనికెల్ల అందమైనదని చెప్పవచ్చును.

చార్ మినార్ :- ఇది 1597 లో మహమ్మద్ కులీ కుతుబ్ షాహీచే ప్లేగు జ్ఞాపకార్థము నిర్మించబడినది. దీని గోపురములు 184 అ. ఎత్తుండును. నాలుగువైపుల తెరచియుండును. చాలగొప్ప కట్టడము.

చార్ మినార్ - హైదరాబాదు



ఫల్కునామా ప్యాలెస్:- ఇది నవాబ్ సర్ వికార్ చే 35 లక్షలు వ్యయించి నిర్మింపబడినది. దానిని నేటి నవాబ్ 1897 లో కొనెను. భారతదేశములో గల అందమైన భవనములలో నిది యొకటి. ఇది 5వ జార్జి చక్రవర్తి మొదలగు చక్రవర్తులు విడిదిగ దిగినభవనము.

ఉస్మాన్ సాగర్ సరస్సు:- ఇది హైదరాబాద్ నుండి 10 మై. దీనినే గండిపేటచెరువు నందురు. మూసీనదినీ గంతయు నిందులోనికి వచ్చునట్లు చేసిరి. అందువలన మూసీవరదలవల్ల హైదరాబాద్ పట్టణమునకు దెబ్బతగులకుండ నైనది. 1908లో నీ నదివరదలవలన పట్టణము దెబ్బతినెను. అందుచే నిచ్చట ఒక డామ్ నిర్మించిరి.

మీర్ ఆలం:- ఇదియు నొక పెద్దసరస్సు. దీనిచుట్టుకొలత 8 మై. 8 లక్షలవ్యయముతో దీనిచుట్టు గట్టిగోడను నిర్మించిరి.

శతాబ్దులనాటి మఱ్ఱిచెట్టు:- మహాబూబ్ నగర్ వద్ద చరిత్రాత్మకమైనది. దానివయస్సు నేటికెంతయుండునో యెవరును నిర్ణయించలేరు. దర్శనీయము.

## వరంగల్ లేక ఓరుగల్లు (WARANGAL)

మార్గము:- ఇది హైదరాబాద్ నుండి 82మై. ఇది వరంగల్ జిల్లాకు ముఖ్యపట్టణము. విజయవాడ - హైదరాబాద్ లైనులో సెంట్రల్ రైల్వేమీదనున్నది. ప్రతాపరుద్రుడు మొదలైన ఆంధ్రరాజులు పరిపాలించిన రాజధానీనగరము. దాదాపు

25మై. వైశాల్యము గల కోటగోడ గలదు. ఈ నగరమునకు మట్టిగోడ, దానిలోపల గట్టి రాతిగోడ కోటగోడలుగ నిర్మించిరి. లోపల అనేకాలయములు, సింహద్వారములు, చక్కని ఆర్చిలు శిల్పనైపుణ్యమును వెదజల్లుచున్నవి. దాదాపు లక్ష జనాభా గల పట్టణము.

దీని అసలుపేరు ఓరుగల్లు. ఒకానొక కాకతీయ ప్రభువుచే గోటలో నిర్మింపబడిన సుందరమైన యొంటిరాతి తిప్ప నుండియే ఆనగరమున కట్టిపేరు గలిగెను. సంస్కృతశాసనములనుబట్టి చూడ ఏకశిలానగరమనియు, ఏకోపలపురి యనియు నామములుగూడ గలవు. కోటలోని సుందర దేవాలయములు క్రీ.శ. 1164 లో నిర్మింపబడినట్లు తూర్పుదర్వాజావద్ద గల తెలుగు కన్నడ శాసనములు తెలుపుచున్నవి.

క్రీ.శ. 1310లో అల్లాయుద్దీన్ సర్వసేనానియైనమాలిక్ కాఫర్ యీనగరముపై దండెత్తి 2వ ప్రతాపరుద్రు నోడించి నగరశిల్పనాశన మొనరించి, అందలి సంపదలను వేయి ఒంటెలపై ఢిల్లీకి చేర్చెనని మహమ్మదీయచరిత్రకారులే వ్రాసిరి.

For hundreds of years, both Hanumakonda and Warangal have been renowned for their industrial importance and Marco Polo, the thirteenth Century Venetian traveller, wrote of Warangal as follows:- "In this kingdom are made the best and most delicate buckrams (cotton stuff) and those of highest price, in sooth they look like tissue of spider's web. There will be no king or queen in the world that might not be glad to wear them."

పారిశ్రామికప్రాముఖ్యమునందున హనుమకొండ, ఓరుగల్లుపట్టణములు ఖండఖండాంతరఖ్యాతిని గాంచినవి. 'మార్కోపోలో' అను పాశ్చాత్యదేశాంతరసంచారి పదుమూడవశతాబ్దిని భారతదేశమున గ్రుమ్మరుచు ఓరుగంటినిగూర్చియిట్లు నెను.

"చీనీచీనాంబరములకు తుల్యమయిన యెంతో సన్నని నున్నిత మగువస్త్రముల నిట నేయుదురు. సాలీడుపోగుకందలి పోరకూడ ఇచట తయారగు వస్త్రములకు మృదుత్వమునకు తీసికట్టగును. ఇట్టివస్త్రముల ధరించుటకై కుతూహలపడకుండెడి మహారాజులుగాని, రాణులుగాని యెందును ఉండబోరు."

## హ ను మ కొం డ (HANUMAKONDA)

ఇది వరంగల్‌నుండి 4 మై. బస్సులు, బండ్లు మొదలగు అన్ని సౌకర్యములు గలవు. ఇది ఒకప్పు డోరుగల్లురాజ్యమునకు (ఆంధ్రరాష్ట్రమునకు)రాజధానినగరముగ నుండెను. ఇది నేడు దాదాపు 20 వేల జనాభాగల పట్టణముగ నున్నది.

హనుమకొండలో వేయి స్తంభముల మంటపము, ఆలయము అద్భుతశిల్పముతో నిర్మింపబడినవి. ఇది 1162లో పాలించిన రుద్రదేవునినాటిది. ఈఆలయశిల్పము చాళుక్యశిల్పమును బోలియున్నది. కాని యాలయనిర్మాణము పూర్తికాలేదు. ముఖ్యముగ చూడదగినవి మూడువిషయములు. 1.ఆలయము— ఇది శివాలయము. మూడుద్వారములతో నున్నది. వానిదర్వాజాలమీద చెక్కబడిన శిల్పనైపుణ్యము చూచితీరవలెను.

2. ఈఆలయముముందున్న నందీశ్వరుడు- నల్లరాతిలో నెంతో సొంపుగ చెక్కబడినది. దానిపై గంటలు, మెడపట్టెడ మొద లగునవి కనుంగనుసున్నితముగ చెక్కెడి. 3. వేయిస్తంభముల మంటపము - కొన్ని స్తంభములపైన చిత్రశిల్పము ప్రదర్శిం పబడి యున్నది.

## యాదగిరి (YADAGIRI)

ఇది శ్రీలక్ష్మీనృసింహక్షేత్రము. ఆంధ్రలో ప్రధాన మైన యాత్రాస్థలాలలో నొకటి. ఈ క్షేత్రము విజయవాడ- హైదరాబాదు రైలుమార్గమున రాయిగిరి (RAIGIR) స్టేష నుకు 4 మైళ్ళలోనున్నది. స్టేషనునుండి బస్సులు, టాంగాలు, బండ్లు విశేషముగా లభించును. ఈ స్టేషనుకు యాత్రార్థము వచ్చు యాత్రికులవలన దాదాపు రెండులక్షల రూపాయలు సాలీనా ఆదాయమట. ఆలయ మొక గుట్టపై గలదు. 375 మెట్లెక్కి స్వామిని దర్శింపనగును. పైన తిరుపతిలోవలె సర్వ సౌకర్యములు గలవు. యాత్రికుల యుపయోగార్థము కొండ పైన 94 ధర్మసత్రాలు, కొండదిగువన 23 సత్రాలు నున్న వనిన ఆ క్షేత్రాని కెందఱు యాత్రికులు వచ్చుచుందురో యూహింపనగును. కొండపై నొక పుష్కరిణి గలదు. అందు యాత్రికులు స్నానమాడి స్వామిని దర్శింతురు.

కొండపైకి రోడ్డు గలదు. ప్రయివేటుకార్లు పైకి పోవ చ్చును. రోడ్డుమరమ్మత్తు అవసరము. పుష్కరిణిలో స్నాన

మూడి నియమముతో మండలము దినములు స్వామికి ప్రదక్షిణాలు చేసిన వారి బాధలు తొలగుట నిశ్చయము. 16 దినములకే స్వామి స్వప్నమున గనిపించి వారివాంఛలకు సమాధాన మిచ్చునని కూడ జెప్పుదురు.

ఈస్వామిబ్రహ్మోత్సవాలు ఫాల్గునశుద్ధ తదియనుండి ప్రారంభమై ద్వాదశితో సమాప్తమగును.

దర్శనీయములు :- శివాలయము, సంస్కృతకళాశాల, అద్దాలమంటపము, పాంచరాత్రిపద్ధతి నర్చనాదులలో శిక్షణ నిచ్చు పాఠశాల.

## రామప్ప సరస్సు - ఆలయము

ఇది వరంగల్ నుండి ఈశాన్యమూలగ 30 మై. దూరమున గలదు. ఈసరస్సునొడ్డున కొన్ని ఆలయములు గలవు. అవన్నియు హనుమకొండ ఆలయపక్కిలో నున్నవి. అందలి శిల్పలే, అదే కాలములో నిర్మించినట్లు కనబడు చున్నది. స్తంభములపై శిల్పము, ద్వారములపై శిల్పము ఆకర్షణీయము.

## శిల్పసౌందర్యమును జెల్పు నితరప్రదేశములు

1. పర్భినీజిల్లాలో జైన్ధాగ్రామములోని నాగనాథాలయము. (ఇది మైసూరులోని హలేబీడు ఆలయమును బోలియుండును.) 2. వరంగల్ జిల్లాయందు పాలెంపేటలోని గొప్ప ఆలయము. 3. రాయచూరుజిల్లా యందు ఇట్టాగిలోని శివాలయము. 4. నిజామాబాద్ జిల్లాలో దిచపాలీ లోని విష్ణ్వాలయము. 5. బీదర్ (BIDAR) లోని కోట, మసీదులు. 6 నిజాంసాగర్ డామ్ - దీనినిర్మాణమునకు రూ 426.73 లక్షలు వ్యయ పరచిరట. 7. మాణిక్యనగర్. ఇది నిజామ్ స్టేటులోని హుమ్నాబాదుకు సమీపమున గలదు. ఇచ్చట పెద్దపెద్దభవనములు, సత్రములు వగైరాలను

నిర్మించిరి. ఇది ఒక నగరమువలె నున్నది. ఇది ఒక గొప్ప మహనీయుని సమాధి సర్వసౌకర్యములు గలవు.

మాణిక్యనగర్ బాహ్యదృశ్యము.





మాణిక్యనగర్ లోపలిదృశ్యము.

పోచారంసరస్సు:- దాదాపు రూ 32లక్షల వ్యయముతో మంజీరానదియొక్క ఉపనదియైన అల్లైర్ (ALAIR) నది సహాయముతో నిర్మించిరి. దీనికి దగ్గర రైల్వేస్టేషన్ అక్కన్నపేట (AKANAPET) పోచారంనుండి 17 మై. ఈస్టేషను సెంట్రల్ రైల్వేలో గలదు.

## భద్రాచలము (BHADRACHALAM)

మార్గము:- వరంగల్ నుండి 53 మైళ్ళదూరమున నున్న డోర్నకల్ జంక్షన్‌లో బండి మారిగాని, లేదా నేరుగ ఉత్తరయాత్రలో హైదరాబాద్ మీదుగా పండరిపురము, బొంబాయి చూడదలచినవారు విజయవాడలో రైలెక్కి డోర్నకల్లులో దిగి, అచట బండి మారిగాని భద్రాచలంరోడ్డు స్టేషను చేరవచ్చును. విజయవాడనుండి భద్రాచలంరోడ్డుస్టేషను 114మై. రు. 4-35 చార్జి. అచ్చటినుండి గోదావరి ఒడ్డుకు (గుమ్మూరు) 20మై. చక్కనిరోడ్డు గలదు. స్టేట్‌బస్సుసర్వీసు గలదు. చార్జి రు 1-25.

## శ్రీ భద్రాచలమహాక్షేత్రమాహాత్మ్యము

క్షేత్రప్రాశస్త్యము:- నవభారతరాజ్యలక్ష్మికి బంగారు ఒడ్డాణ మననొప్పు ఆంధ్రరాష్ట్రమున తూర్పుగోదావరీమండలములోని భద్రాచలము వేదకాలమునుండి నేటివరకు సకల పుణ్యముల కాలవాలమై ముముక్షుజనసేవితమై, ఐహికాముష్మికఫలప్రదంబై మహాక్షేత్రమను ప్రసిద్ధిని బడసి విరా

జెల్లుచున్నది. బ్రహ్మాండపురాణమున గౌతమీమాహాత్మ్యము నందు భద్రాద్రిక్షేత్రమాహాత్మ్యము గూడ వర్ణింపబడుటవలన క్షేత్రప్రాశస్త్యము తెలియబడుచున్నది. ఇది పర్వతశ్రేష్ఠం డగు మేరుపుత్రుడు. భద్రుడనుపర్వతరాజు బహుసహస్ర వర్షములట తపంబొనరించుటచే పవిత్రమైనది. మహర్షియగు గౌతమునిచే నవతరించి వృద్ధగంగా నామాంతరమున భాసిల్లు

శ్రీ భద్రాచలక్షేత్రదృశ్యము



గోదావరీతీరస్థ మగుటచే నత్యంతపవిత్రమైనది. ఇక దైవమా కరుణాలవాల మగుశ్రీసీతారామచంద్రమూర్తి. భక్తశిరోమణి శ్రీరామదాసుగారు (గోపన్న) దీని ప్రఖ్యాతికి దెచ్చిరి. కనుక భద్రాచల క్షేత్రచరిత్రము రామదాసచరిత్రముతోడనే ప్రారంభ మగుచున్నది.

భద్రుడు:- తపోయోగసిద్ధులచే తమశరీరములు శిలామయములు గావించుకొనిన మహాత్ములే సుప్రసిద్ధము లగు కొన్ని పర్వతరాజములు. దేవలోకమునకు జెందిన కైలాస, మేరు, మందరములు, మానవలోకమున భగవత్సాన్నిధ్యము గల శ్రీశైల, మంగళగిరి, శేషాచల, (తిరుమల) వేదాచల, సింహాచల, భద్రాచలము లిట్టివే. మేరుకుమారుం డగుభద్రుడు గౌతమీతీరమున దండకారణ్యమున పెక్కు వేలవర్షములు తపం బొనరింప శ్రీరాముడు ప్రత్యక్షమై వరమును గోరుకొనుమన కైలాసమును శివు డలంకరించినట్లు తనదర్శనముచే సకల జీవులు మోక్షసామ్రాజ్య మనుభవింపగలవి శ్రేయము గలుగు నట్లు శ్రీసీతాలక్ష్మణసహితుడై తాము (రామప్రభువు) ఇచ్చట తనశిఖరమున నెలకొనవలయునని భద్రుడు వేడుకొనుటయు దేవు డనుగ్రహించి తదీయవాంఛ నెఱవేర్చుటయు పురాణ ప్రసిద్ధము.

గోపన్న 1670 లో ఈపరగణా కర్ణకారము నొంది 1674 వరకు భద్రాచల శ్రీరామాలయనిర్మాణము గావించి, 1686

వరకు కారాగారబద్ధుడై విముక్తినొంది కృతార్థుడై భద్రాచలమునకు తిరిగివచ్చి కొంతకాల ముండెనని చరిత్రవలన తెలియుచున్నది.

భద్రాచలాలయమున గోపన్నగారు చేయించిన బంగారునగ లన్నియు అద్దములు పొదిగిన ఇనుప బీరువాలలో నమర్చబడి భక్తులు దర్శింప వీలు గల్గియుండును.

ప్రభాతోత్సవ, దంతధావన, స్నానాభిషేక, బాల భోగారాధనాది నిత్యోత్సవములు, పవళింపుసేవ వఱకు దర్శనీయములు. విశేషోత్సవములుగ శుక్రవారసేవ – మహాలక్ష్మి తిరువంజనము, సహస్రనామార్చన, ఆలయ ప్రదక్షిణము,

గోదావరిపై సూర్యాస్తమయము - భద్రాచలము





శ్రీ భద్రాచలరామదాసుగారు (గోపన్న)

అద్దాలమేడ యుత్సవములు గావింతురు. పునర్వసు నక్షత్రముగల దినములందును, ఏకాదశి, పూర్ణిమలయందును, సంక్రమణములందును స్వామివారికి అభిషేక సహస్రనామార్చన, గ్రామోత్సవాదులుగావింపబడును. ద్వాదశీ అమావాస్యలయందు అమావాస్యమంటపములో ప్రభుత్వోత్సవము, ప్రదక్షిణోత్సవము నడచును.

గుంటూరు శ్రీరామనామ క్షేత్రమున జరుగు ప్రఖ్యాత శ్రీరామకోటి మహోత్సవ ప్రారంభకులును, శ్రీరామకోటిని పూర్తిచేసి 1934 లో భద్రాచలస్వామికి సమర్పించి శ్రీరామనవమినాడు భద్రాచల శ్రీరామచంద్రునిలో ఐక్యమైన భక్త పిచ్చయ్యదాసుగారు

ఈగ్రంథకర్త తండ్రిగారు. వారి తైలచిత్రపటమును దేవాలయమందు చిత్రకూట హాలులోని దేవస్థానపు ఆఫీసునందు గాంచ నగును.

భోగములు:- పులిహోర, పొంగలి, రసహోర, వడలు, దధ్యోదనము మొ॥ కనీసపుచార్జీ రు. 2/. లడ్డు, కేసరిభాత్, సీరాపూరి మొ॥ కనీసపు చార్జి రు. 15. నిత్యపడి (ఒక రోజు మహానైవేద్యపు ఖర్చు) రు. 20.

పూజలు, కట్టడులు

| | | | |
|---|---|---|---|
| అభిషేకము | రు 3–00 | రామకోటి పూర్తికి | 5–00 |
| అష్టోత్తరశతనామపూజ | 1–50 | ప్రతి 25 లక్షలకు | 1–25 |
| కేశవనామార్చన | 0–50 | ఉపనయనమునకు | 6–25 |
| కర్పూరము | 0–25 | | |
| గండదీపము | 2–00 | వివాహమునకు | 8–25 |
| పుట్టువెండ్రుకలు | 0–50 | సత్యనారాయణవ్రతము | 2–00 |

☞ ప్రత్యేకోత్సవాదులకు పెద్దపెద్ద కట్టడులు గలవు.

శ్రీరామనవమినాటి 'కల్యాణోత్సవము' దర్శింప వేల కొలది యాత్రికులు వత్తురు. అట్లేముక్కోటి ఏకాదశికిని వత్తురు. కల్యాణమంటపము. రు 3 లక్షల వ్యయముతో 300 మంది తమిళ శిల్పులతో 1960లో దేవధర్మాదాయ మంత్రి శ్రీ కల్లూరు చంద్రమౌళిగారిచే శంకుస్థాపన గావింపబడి, 6—4—64 న శ్రీ నీలం సంజీవరెడ్డిగారిచే ప్రారంభోత్సవము గావింపబడినది. దర్శనీయము.

భద్రాచలమువద్ద గోదావరిపై 70 లక్షల వ్యయముతో బ్రిడ్జివంతెన నిర్మింపబడి 13—7—65 తేదీన రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ గారిచేత ప్రారంభోత్సవము గావింపబడినది.

## భద్రాచల పరిసరస్థలములు

ఉష్ణగుండము:- 3 మై. 4 ఫ. కూనవరము రోడ్డుమీద గుండాల అను గ్రామము గలదు. ఆ గ్రామసమీపమున గోదావరినదిలో నిది గలదు. బండ్లు, బస్సులసౌకర్యము గలదు. బస్సుకు 0-25 చార్జి. వర్షాకాలములో వరదతో నిండి యుండును.

పర్ణశాల:- 22 మై. 4 ఫ. వెంకటాపురము రోడ్డు సమీపమున గలదు. బస్సు, బండ్లసౌకర్యము గలదు. బస్సుకు రు. 1-50 తీసికొందురు. బండికి మనిషికి 1-00. సత్రములు గలవు. అన్ని పదార్థములు దొరకును.

## చిప్పగిరి

ద్రోణాచలముమీదుగ గుంటకల్ చేరవలెను. సికింద్రాబాదునుండి ద్రోణాచలము 185 మై. ద్రోణాచలమునుండి గుంటకల్ 42 మై. మొత్తము 227 మై. చార్జి. 8-44 పైసలు.

గుంటకల్‌లో మకాముపెట్టుకొని 6 మై. దూరములోనున్న చిప్పగిరి అను గ్రామము బస్సుమీద వెళ్లి దర్శింపనగును. ఇచ్చట మధ్వసంప్రదాయభక్తుడును, కవియునైన 'విజయదాసు'గారు నివసించి శరీరమును చాలించిరి ఇచ్చట నొక

అనాదిదేవాలయముకూడ గలదు. ప్రతిదినము బస్సులు పోవుచుండును.

## హంపీవిజయనగరము (HAMPI)

మార్గము:- గుంటకల్ నుండి 71 మై. రైలుమార్గము. గుంటకల్-హుబ్లిమార్గములో హాస్పేటవద్ద దిగవలెను. చార్జి రు 2-66 పై. లగును. దీనినే పంపాసరోవరమనియు, కిష్కింధయనియు అందురు. రామాయణప్రసిద్ధమైనస్థలము.



ఇది తుంగభద్రానదీతీరమున నున్నది. హంపీ యనునది ఒక చిన్న కుగ్రామము. ఇది తుంగభద్రాదక్షిణతీరమున నున్న పంపాపతి ఆలయము చుట్టు ఏర్పడిన గ్రామము. అయినను నిది విజయనగరసామ్రాజ్యమునకు ముఖ్యపట్టణమైన 'విజయనగర్' శిథిలములకు సమీపముగాన నీపేరు దానికిని వచ్చినది. ఈ శిథిలమయ సౌధములు, గుహలు, కోటలు, ఆలయములు, రాజగృహములు, బురుజులు మొత్తము 9 చదరపుమైళ్ళ విస్తీర్ణములో గలవు. కాని పట్టణపుసరిహద్దు లింకను విస్తీర్ణముగ నున్నవి. అనగా మధ్యభాగమునుండి ఎటుచూచినను 9మైళ్ళ ఆవరణములో గలవు.

చూడదగినవి :- హంపిశిథిలములలో ముఖ్యముగ చూడదగినవి.

☞ క్రిందలి వరుస నంబర్లు పటములోని నెంబర్ల వివరములను తెలుపును.

1. రాణీవాసపుస్నానస్థానము
2. జలస్తంభము (Water-tower)
3. చంద్రశేఖరాలయము
4. ఎనిమిది కోణములు గల స్నాన భవనము (Octagonal Bath)
5. అష్టముఖజలమంటపము
6. సింహాసనవేదిక
7. రాజభవనము
8. భూగర్భ భవనము
9. రాజసభారంగము
10. హజారరామాలయము
11. నౌకర్ల మకాము
12. ఏనుగు శాలలు
13. రంగాలయము
14. ధనాగారము
15. టంకసాల
16. భూగర్భాలయము
17. న్యాచురల్ ఆర్చి
18. పతిష్ఠాపక చిహ్నము

19. వీరభద్రాలయము
20. నరసింహవిగ్రహము
21. శశిగెకల్లు గణపతివిగ్రహము
22. కడలైకల్లు గణపతివిగ్రహము
23. హేమకూటము
24. జైనఆలయసముదాయము
25. పంపాపతి ఆలయము
26. నందీశ్వరుడు
27. కోదండరామాలయము
28. వరాహాలయము
29. అనంతశయనాలయము
30. అచ్యుతరామాలయము
31. మాతంగపర్వతమునకు మెట్లమార్గము
32. జైనఆలయము
33. సుగ్రీవునిగుహ
34. [illegible]
35. అసంపూర్ణపు దర్వాజా
36. విఠలాలయము

ఈశిథిలములన్నిటి దృశ్యము ఒక్కసారిగ చూడవలెనన్న మాతంగపర్వతశిఖరాగ్రమున గల ఆలయమును చేరిన గాని యగును. 650 సంవత్సరములకు పూర్వము శిల్పమైనయీనగర

ఏనుగుశాలలు - హంపివిజయనగరము



మును గాంచవలెనన్న 'కమలాపురము' చేరవలెను. ఇది హాస్పేటకు 7 మై. ఇచ్చట నొకశిథిలమైన దేవాలయమును



విరూపాక్షాలయము - హంపీవిజయనగరము

రహదారిబంగళాగా మార్చి వసతులు కల్పించిరి. ఇచ్చట బియ్యము, పాలు, పెరుగు దొరకును.

కమలాపురము చేరుమార్గములో 'అనంతశయనగుడి' అనుగ్రామము చేరుదురు. అచ్చట విశాలమైన, విచిత్రమైన ఆకారముతో 'అనంతస్వామి ఆలయము గలదు. మార్గములో శిథిలమైన ఆలయములు, మంటపములు, కనుపడ ప్రారంభమగును. ఒకప్పుడు సకలసంపదలతో తులతూగి దేశ దేశముల ప్రఖ్యాతివహించిన ఈమహానగరము నేటిశిథిలస్థితినిబట్టి యాత్రికునిమనమునవిచారమును, పూర్వపుఔన్నత్యమునకు, శిల్పమునకు, దైవభక్తికి ఆనందమును కలిగించును. పోర్చుగీసుయాత్రికుడుపాయిస్ (PAES) ఈనగరమునుదర్శించి యిట్లువ్రాసెను.

The Portuguese traveller Paes who visited Vijianagaram in the Sixteenth century says that in his time all this rcad was "a street as wide as a place of tourney with both sides lined throughout with rows of houses and shops where they sell everything and all along this road are many trees that king commended to be planted, so as to afford shade to those that pass along".

పదునాఱవశతాబ్దమున విజయనగరమునకు విచ్చేసిన సుప్రసిద్ధ పోర్చుగీసుపాంథుడు 'పోయిస్' ఈ పదమునుగూర్చి ఇటుల నుడివిరి. 'సాముక్రీడారంగస్థలమంత సువిశాల మగు ఈబాటకు ఇరువైపుల సుందరసౌధరాజములు నేత్రపర్వముగ నొప్పెడివి. వాణిజ్యరంగమున అంతర్జాతీయముగకూడ ప్రసిద్ధి

కెక్కినవైశ్యశ్రేష్ఠగృహరాజములందు లభింపని పదార్థము ప్రపంచమునందింకెక్కడను దొరకుట దుర్లభమనుట అతిశయోక్తిగాదు. నీడకొఱకు నాటబడిన వృక్షరాజములుగూడ మాబోటి బాటసారులకు చల్లనినీడల నొసగుచు అతిథిసత్కార సత్కృత్యమును నిర్వర్తించి భారతీయులను ప్రబోధించుచున్నవి.'

రామాయణకాలములో—

హంపికి సమీపమున కిష్కింధ యను పట్టణము గలదనియు, అది వాలిసుగ్రీవులచే పరిపాలింపబడెననియు, నేడది శిథిలమైనదనియు అచ్చటివారు చెప్పెదరు. చరిత్ర అందరకు తెలిసినదే. ఈ మహాపర్వతముపై మతంగమహర్షి నివసించిన

విఠలాలయము - హంపీవిజయనగరము



కారణమున పంపాతీరమున నున్న యిద్దానికి మతంగ పర్వతమని నామము కలిగెను. వాలిసుగ్రీవులకలహమున సుగ్రీవుడు తన సోదరునిచే తరుమబడి తనమంత్రి యగు ఆంజనేయునితో ఋష్యమూకమున నివసించెను. అది మతంగపర్వత ప్రాంతమున గలదని చెప్పుదురు. సీతాదేవి రావణునిచే ఆకాశమార్గమున గొనిపోబడునప్పుడు తన నగలమూట నిచ్చటనే జారవిడిచినది. (ఋష్యమూకపర్వతము) ఈపవిత్ర స్థలముననే శ్రీమద్రామచరిత్రకు మూలపురుషుడైన హనుమంతుడు శ్రీరామచంద్రునితో ప్రథమముగ కలియుట గలిగినది. మాల్యవత్పర్వతగుహలో సీతాదేవి యాభరణములను సుగ్రీవుడు దాచినట్లు చెప్పుదురు. ఆ సొమ్ములు క్రిందపడినస్థానమిదేయని నదీతీరమున గుర్తుగ చూపుదురు. నింబాపుర మను చిన్నకుగ్రామముకడ 'వాలికాష్ఠము' గలదని చూపుదురు.

In the Tarvel of Caesar Frederick the palace was thus spoken of - "I have seen many kings' Courts, yet have never seen any-thing to compare with the Royal-palace of Vijianagar, which has 9 gates".

కైజరుఫ్రెడరిక్ తనయాత్రాగ్రంథమున విజయనగర రాజభవనమునుగూర్చి యిట్లు వర్ణించెను- "నేను బహురాజసౌధములను జూచితిని; గాని తొమ్మిదిమహాద్వారములతో నలరారు విజయనగరసమ్రాట్ప్రాసాదముతో బోల్చదగిన దాని నెన్నడును జూచియుండలేదు."

కన్నడభక్తుడగుపురందరదాసుసమాధి, విఠలాలయము నకు సమీపమున నొకమంటపముగూడ గలవు. అటకు సమీపమున పురందరదాసు యోగప్రదర్శనమని మరియొకస్థలము గలదు. దానిని దర్శింపనగును.

సమీపమున తుంగభద్రడాము దర్శనీయము.

## మంత్రాలయము (MANTRALAYAM)

మార్గము:- దీనిని చేరుటకు హాంపీనుండి హాస్పేటకు వచ్చి అచ్చటినుండి తిరిగి గుంటకల్ చేరవలెను. గుంటకల్ నుండి రాయచూరులైనులో నున్న తుంగభద్రస్టేషనులో దిగవలెను. దీనినే మంత్రాలయమురోడ్డుస్టేషను అనికూడ అందురు. హాస్పేటనుండి 129 మై. రూ. 4-34 చార్జి యగును. లేదా ఆదోనిలో దిగిన అచ్చటనుండిగూడ బస్సులసౌకర్యము గలదు. స్టేషనునుండి 9 మై. బస్సులు గలవు. తుంగభద్రానదీతీరము. ఉత్తరమునుండి దక్షిణమునకును, దక్షిణమునుండి ఉత్తరమునకును వెళ్ళు యాత్రికు లిచ్చట దిగి తుంగభద్రలో స్నానము చేసి సిద్ధసన్యాసు లగు శ్రీరాఘవేంద్రస్వామిసమాధిని దర్శించి వెళ్ళు ఆచారము గలదు.

వసతులు:- సత్రములు గలవు. అన్నివస్తువులు దొరకును. దేవస్థానపు బస్సులు నడచుచుండును. 0-50 చార్జి. తుంగభద్ర స్టేషనునొద్దకూడ నొక పంచాయతీబోర్డు ధర్మశాల

గలదు. దినమునకు గది 1కి 0-25 చార్జి. మంత్రాలయము లోను సత్రము గలదు.

చూడదగినవి :- శ్రీ రాఘవేంద్రస్వామివారి సమాధి గలదు. ఈస్వామి గొప్పమహిమ గలవారు. భాద్రపదమాస ములో గొప్ప ఉత్సవము జరుగును. శ్రీ స్వామివారు 17 వ శతాబ్దములో అవతరించిరి.

తంజావూరురాజ్యమున వర్షములు లేక క్షామము మిక్కుటమై ప్రజ లల్లాడుచుండ ఆనాటి తంజావూరు ప్రభువు శ్రీరాఘవేం ద్రుని మహిమలు విని వారిచెంత కేగి సాష్టాంగనమస్కారము గావించి స్వామివారిసాయమును కోరెను. వెంటనే రాఘవేం ద్రుడు రాజధానినగరము ప్రవేశించి ప్రభుత్వ ధాన్యపుకొట్టుపై బీజాక్షరమును 'శ్రీ' అని సంస్కృత భాషలో తన స్వహస్త ముతో వ్రాసిరి. ఇదే బీజాక్షరమును ప్రతిసత్యము వ్రాసి కొనుచు, జపముచేసికొనుచు కొంతకాలము ఆ రాజధానియం దుండెను. కొద్దికాలములోనే కుండపోతగా వర్షములు పడి, పంటలు సమృద్ధిగ పండి క్షామనివారణ మయ్యెను.

శ్రీ రాఘవేంద్రస్వామి భారతీయాధ్యాత్మిక విద్యకును, ముఖ్యముగా 'ద్వైతవేదాంతము'నకును చేసిన అపారసేవ నేటి కిని పలువురు ప్రశంసించుచున్నారు. వారు ఉత్తమగ్రంథము లను నలువదియారు వ్రాసిరి. ఉపనిషత్తులకు చక్కగ ఖండార్థ ములను వ్రాసిరి. అనేకాధ్యాత్మిక గ్రంథములకు వ్యాఖ్యాన

ములు వ్రాయుటలో ప్రధానత వహించిరి. వారు ముఖ్యముగా 'జ్ఞానముతో గూడినభక్తిని' ప్రబోధించిరి.

ఇట్టి ఉత్తమజీవితమును సన్న్యాసాశ్రమమున నలువది యేండ్లసంవత్సరములు గడపి మదరాసురాజధానిలోని బళ్లారి జిల్లాకు చేరిరి. తుంగభద్రానదీతీరమున సమాధిని నిర్మించుమని శిష్యులకు తెలిపిరి. 1671 అగస్టు నెలలో మధురముగ కృష్ణ నామగానముచేయుచు ఆబృందావనము (సమాధి) చుట్టు ప్రదక్షిణము చేసి వేన వేలుప్రజలు వారి అంత్యదశకు కన్నీరుకార్చుచుండ, అందు ప్రవేశించిరి. ఆ సమాధి సదరన్ మీటర్ గేజి రైల్వేలైనులో తుంగభద్రిస్టేషనుకు 9 మైళ్ళలో నున్న మంత్రాలయములో నున్నది. వారు అంత్యమున దుఃఖించుచున్న శిష్యబృందముతో "నేను 700 సం॥ వరకు నీ సమాధియం దుండి ఆశ్రయించినవారి ననుగ్రహించెదను గాన సంతసించు"డని రట.

స్వాములవారు సమాధిస్థులైనతరువాత 150 సం॥ లకు సమాధినుండి లేచివచ్చి యప్పటి మద్రాసు గవర్నర్ థామస్ మన్రోతో స్వయముగ మాట్లాడి అక్షత లిచ్చిరి. అత డత్యాశ్చర్య చకితుడై ఆ మంత్రాక్షతలను ఆనాడు వండెడి బియ్యములో కలిపి అన్నము వండించుకొని భుజించినాడు. ఈవిషయము మద్రాసు రిప్రొర్టు ఎనిమిదవ సంపుటము 280వ పుటలో వ్రాయబడి యున్నది. అందుండి యీవిషయము నెత్తి బళ్ళారి

జిల్లా గెజిటీరు మొదటి సంపుటములో పదునైదవ ప్రకరణములో ఆదోని తాలూకాను గురించి 213-వ పుటలో అచ్చువేసియున్నారు. శ్రావణబహుళ విదియ స్వామివారి మహారాధన దినముగా ప్రసిద్ధమైనది.

ఈనాటికిని అన్నిమతస్థులు నిత్యమును ఆ పవిత్రసమాధికడకు చేరి ప్రార్థనలు జరుపుచుందురు.

## కృష్ణ (KRISHNA)

మార్గము:- మంత్రాలయముస్టేషనునుండి రాయచూరుమీదుగా 34 మై. దూరము. చార్జి 1-29 పైసలగును. ఇది కృష్ణానదీతీరమున గలదు. యాత్రికులు దీనిని పుణ్యక్షేత్రముగ భావించి యిందు స్నానము గావించి యాత్ర సాగింతురు. ఇచ్చట నదిపైన 3,854 అడుగుల పొడవుగల రైలువంతెన గలదు. ధర్మశాలలు గలవు. 27 మైళ్ళ దూరములో నున్న 'యాదగిరి'లో దిగి యాత్రికులు భీమానదీస్నానముగూడ గావింతురు.(ఇది హైదరాబాద్ రైల్వేలోనున్న యాదగిరి కాదు.)

## గుల్బర్గా (GULBARGA)

ఇది చరిత్రాత్మకమైన పట్టణము. కోట చూడదగినది. ఇచ్చటి మసీదును పోలినది మరెచ్చటను లేదు. 36,720 చదరపుఅడుగులవిస్తీర్ణముగల ఆవరణకు పైన కప్పు కలదు. చాల అందముగ నుండును.

గుకంతుల్లాదర్గా:- ఇది గుల్బర్గానుండి గాన్గాపూర్ వెళ్ళురోడ్డుమార్గములో 2 మై. లో గలదు. ఒక మహాత్మ్మ దీయఫకీరు సమాధి, దానిప్రక్క నే యొకబ్రాహ్మణుని సమాధి గలవు. రెండుసమాధులకు నివేదన తీసికొని వెళ్ళుదురు. వీరు గొప్పస్నేహితులట. ఇచ్చటికి వెళ్ళుటకు ముందు 24 గంట లలో మాంసము తిని వెళ్ళరాదట. శుచిగ వెళ్ళవలెను.

## గాన్గాపూర్ (GANGAPUR)

మార్గము:- ఇది యాదగిరినుండి వాడీమీదుగా షోలా పూర్ పోవుసెంట్రల్ రైలుమార్గములో గలదు. 55మై. రు2-08 చార్జి. స్టేషనునుండి క్షేత్రము 12 మై. బస్సులు గలవు. ఇది భీమానదీతీరమునగల గొప్పదత్తాత్రేయ క్షేత్రము. ఈప్రాంత ములలో సంవత్సరము పొడుగునను యాత్రికులు వచ్చుచుం దురు. జనాభా రెండువేలు.

వసతులు:- విశాలధర్మశాల నవీనముగ, భీమానదీ తీర మున నిర్మించబడినది. లోపలగదులు దినమునకు రూ. 5/-లు. పాత్రల నుచితముగ నిచ్చెదరు. వసారాగదులు దినమునకు 1-25. వంటకు అనుకూలము కావు. లోపలిగదులు వంటకు అనుకూలమైనవి. నదిలోనుండి నీరు తెచ్చుటకు మనుష్యులు దొరుకుదురు. పెద్దబిందెడు నీరు 0-6.

చూడదగినవి:- ఆలయము చిన్నది. గర్భగుడి ముఖ ద్వారము 1½ గజములయెత్తు, ¾ గ. వెడల్పు గలిగియుండును.

ఈద్వారమునకు బంగారునీరు పోసిన రేకుతో మువ్వు బిగించి యున్నది. ఈద్వారముగుండా వంగి లోపలికి వెళ్ళగా లోపల ఎడమచేతిపై పుగోడలో ఒక జేనెడుకిటికీగుండ చూచిన 'శ్రీగురుదత్తాత్రేయస్వామి' వారిదర్శన మగును. ఇంత చిన్నద్వారములు భారతవర్షమున మరియేక్షేత్రమునగూడ కనుపించవు. దేవాలయమునకు ముందర విశాల మైనహాలు గలదు. అందు సంకీర్తన గావించుచుందురు. స్వామివారి నర్చింప నెవరికిని అవ్వాత లేదు. కాని అర్చన లన్నియు వారిపాదుకల ప్రక్కకు తీసికొని వచ్చి అచ్చట అభిషేకములు, పూజలు, భోగములు గావించెదరు. మాఘశుద్ధప్రతిపత్తున దత్తజయంతి జరుగును.

అర్చనవివరము:- పంచోపచార్ 1-25, రుద్రాభిషేకము 11 ఆవృత్తులు 1-00, లఘురుద్రాభిషేకము 3-25, మహారుద్రాభిషేకము రు. 5/-, అతిరుద్రాభిషేకము రు. 10/-, సంతతధారాభిషేకము (నిత్య) రూ. 2-00 లు, కేశర్ లేపన్, పాదుకొలంసే అలంకారపూజకు రూ. 1-00, అలంకారపూజ రూ. 3-00, లోపల రూ. 5-00, ముక్తద్వార్ ప్రయోజన్ రూ. 5-00, శ్రీగణపతి అధర్వశీర్షాభిషేకము 0-50 పై, పాలకీఉత్సవము రూ. 25, కేశకర్తన్ రూ. 3, మౌంజీ బంధన్ విధి రూ. 2, వివాహవిధి రూ. 3.

☞ ఇచ్చట పాదుకలు చాలముఖ్యము.

సంఘము:- అమరజ, భీమ అను రెండునదులు కలియు సంగమ మిచ్చటికి 2 మై. దీనిని చాలపవిత్రముగ భావించి యాత్రికులు విశేషముగ వెళ్ళుదురు.

## ప ం డ రి పు ర ము (PANDARIPURAM)

మార్గము:- ఈక్షేత్రము గాన్గాపూర్ నుండి కురుద్వాడీ జంక్షన్‌లో మారిన బార్సిలైట్ రైల్వేలో కురుద్వాడీనుండి 33 మైళ్ళలో గలదు. మొత్తము గాన్గాపూర్ నుండి 136 మై. గలదు. రూ. 5-87 చార్జి. ఈక్షేత్రము మహారాష్ట్రదేశమున ప్రధానమైనది. యావద్భారతమున నామసంకీర్తన కిది ప్రధానమైన క్షేత్రరాజము. యాత్రికులు సంకీర్తనమునిన తన్మయులగుదురు. ఎచటచూచినను సంకీర్తనసమూహములే. అభంగములు, జ్ఞానేశ్వరగోష్ఠులు జరుగుచుండును. ప్రతివాని మెడలోని గుబ్బ తాళములు ఆ క్షేత్రసంకీర్తన ప్రాముఖ్యమును తెలియజేయును. పాండురంగస్వామి పుండరీక, నామదేవ, జ్ఞానదేవ, తుకారాం, సక్కుబాయి, జనాబాయీలవంటిమహాభక్తుల నుద్ధరించిన ప్రభువు. ఈ దేవుని విఠోబా యనియు, పాండురంగమూర్తి యనియు విశేషముగ బిలుతురు. స్వామి పేరు తలపునకురాగానే తన్మయత గలిగించునంతటిమాహాత్మ్య మీనామమున గలదు.

### నదీగర్భమున గల ఆలయములు

నదిలో ఆవలియొడ్డునుండి చూచిన కుడివైపునుండి

1. పుండరీకభగవాన్ (ప్రధానమైనది), 2. లోహదండతీర్థము

(శిఖరము లేదు), 3. బ్రహ్మపురుషఅమ్మశేర్కర్ మహారాజ్, 4. చాప్పేడేఖర్ మహారాజ్, 5. భానుదాస్ మహారాజ్, 6. పుండరీకుల తలిదండ్రుల సమాధి (శిఖరము లేదు) 7. శని మహారాజు (అక్రరుద్ర అందురు) వరదలసమయమున నివి అన్నియు మునిగిపోవును.

వసతులు:- దూరమైనను శ్రీగాడ్గేబాబాధర్మశాల స్టేషనుకు సమీపములో గలదు. అన్ని మఠములలోను గదులు గలవు. ఊరంతయు ధర్మశాలలే. అన్నివసతులు గల మ్యునిసిపల్ పట్టణము. విద్యుద్దీపములు గలవు. నీటికుళాయిలు గలవు. గాడ్గేబాబాసత్రమునుండి స్టేషనుకు ఎద్దుబండి 0-35 తీసి కొందురు.

## చంద్రభాగఘాట్లు

(నదిపై గల రోడ్డుబ్రిడ్జినుండి ప్రారంభము)

1. మ్యునిసిపాలిటి, 2. కబీరుమఠము, 3. దత్తఘాట్ (దేవాలయము), 4. అమ్మళ్ళర్ ఘాట్, 5. మహాద్వార్ ఘాట్ (ముఖ్యమైనది). 6. అహల్యాబాయిహోల్కార్ రామమందిర్, 7. మురళీధర్ మందిర్ (గ్వాలియర్), కాసార్ ఘాట్ (కపోల్ ధర్మశాల), 8. భాగీరథీ లేక చంద్రభాగీరథీఘాట్, 9.దత్తఘాట్ దీనినే శ్మశానఘాట్ అందురు. 10. గోపాలపూర్-విష్ణుపాదము. నదికి ఆవలియొడ్డున మహాద్వార్ ఘాట్లకు ఎదురుగ మహాప్రభు

బేటక్ అనగా శ్రీవల్లభాచార్యసమాధి మందిరము గలదు. (గుజరాతీయులు విశేషముగ దర్శించుచుందురు.)

ఉత్సవములు :- ముఖ్యముగ ఆషాఢశుద్ధ ఏకాదశికి, కార్తికశుద్ధ ఏకాదశికి బ్రహ్మాండమైన ఉత్సవములు జరుగును. లక్షలకొలది భక్తులు వత్తురు.

చూడదగినవి:- 1. చంద్రభాగాస్నానము, పుండరీకుని దర్శనము పుండరీకాలయము నదిలో గలదు. వర్ష కాలమున నిది నీటిలో మునిగిపోవును. స్నానానంతరము చంద్రభాగనుండి మహాద్వారమువైపున నున్న ప్రదక్షిణమార్గమున నామదేవు రోడ్డులో (అనగా నదినుండి మహాద్వారము వెళ్ళుచుండగా) నెడమచేతివైపు వచ్చురోడ్డుగుండా వెళ్ళిన మొదట నామదేవు మందిరము వచ్చును. ఇది యంతయు పాలరాతితో అందముగ నిర్మించబడిన మూడు అంతస్తులభవనము. మధ్య నామదేవు విఠల్‌నాథ్ మందిరములు గలవు. ఎడమచేతివైపు నామదేవు వంశస్థులు నివసించుచున్నారు. (బోర్డుకూడ గలదు.)

2. రామమందిర్ :- అదే రోడ్డులో చిన్నమందిరము. అందముగ నిర్మింపబడినది.

3. కాళికామందిర్ :- నామదేవురోడ్డుకు ఎదురుగా గలదు. చిన్న ఆలయము. డాబాగూడ గలదు.

4. సంత తుకారాం మందిరము:- ఇది ప్రదక్షిణ మార్గమున దక్షిణపురోడ్డులో గలదు. రెండంతస్తుల పెద్దభవ

నము. మధ్యలో భక్తతుకారాం పాలరాతి విగ్రహము గలదు. చుట్టు వరండా గలదు. మధ్య 16 స్తంభములు గలవు. ఒక్కొక్క స్తంభమునకు $2\frac{1}{2}$ గ. × $\frac{1}{2}$ గ. గల పెద్ద నిలువుటద్దములు బిగించబడియున్నవి. ఏ అద్దములోనుండి చూచినను బహుచిత్రముగ తుకారామువిగ్రహ దర్శన మగును. గర్భాలయము (తుకారాంమందిరము) లో 3 పెద్దఅద్దములు గలవు. అందుండి శ్రీతుకారాం విగ్రహములు వందలకొలది కనుపించును. ఈ మందిరములో నిరంతరము సంకీర్తనము జరుగుచుండును.

5. వెంకటస్వామిమందిరము:- చాలపెద్దది. మూడంతస్తులు గలవు. సంకీర్తనహాలు చాలవిశాలమైనది. నిరంతరము నామము జరుగుచున్నది.

6. సంతబాయిమఠము - లేక రోహిదాస్ మఠము:- రోహిదాస్ గొప్పపితృభక్తి గలవాడు. ఈయనయే శ్రీపుండరీకునిగురువని చెప్పుదురు. మందిరము పురాతనమైనది. ఇది పై మందిరమున కెదురుగ నున్నది.

7. హనుమాన్ మందిర :-

8. మహీపతి మహారాజ్ మఠము :- ప్రదక్షిణామార్గములో పడమరవైపున (దేవాలయమునకు వెనుకబజారులో నొక సందులో ఈమఠము గలదు.) ఇది మూడంతస్తుల నవీనభవనము. నీటివసతి విద్యుద్దీపములు గలవు. చాల అందముగ నున్నది.

9. శ్రీజ్ఞానేశ్వరీ మహారాజ్ మఠము :- ఇది పురాతన భవనము. పెద్దసంకీర్తనహాలు గలదు. 10. ముక్తాబాయిమందిర్. 11. నివృత్తిదేవుమందిర్, 12. శ్రీగాడ్గే-బాబాధర్మశాల. ఇది సువిశాలమైనధర్మశాల. ఇందు విశాలమైన గదులు క్రిందను, మేడపైనను యాత్రికుల కిచ్చెదరు. కరెంటుచార్జి క్రింద గదికి దినమునకు రు. 0-50, డబల్‌రూమునకు రూ. 1/- తీసికొందురు. పాత్రసామగ్రి ఉచితముగ నిచ్చెదరు. శ్రీ బాబా గారు చాలగొప్పమహిమ గలవారు. వారు మహారాష్ట్రదేశమున సుప్రసిద్ధ భక్తమహాశయులు. అనేకక్షేత్రములలో ధర్మశాలలను నిర్మించియుండిరి. వారు నిరంతరము వైరాగ్యభూషణులయి దుస్తులు, అనగా పగిలినకుండ. ఓటికల్లును ధరించియుందురు. వారిశిష్యులగు శ్రీతెన్‌పూర్ మహారాజాగారు బాబాగారి ధర్మశాలకు వెనుక పెద్దసంకీర్తనహాలు, భవనములు, ఉద్యానవనములు నిర్మించి నిరంతరము బీదల కన్నదానము గావించుచు వారిచే నామసంకీర్తనము చేయించుచు యాత్రికులకోర్కెలు దీర్చుచుందురు.

శ్రీవిఠోబా ఆలయము:- ప్రదక్షిణమార్గమున తిరిగివచ్చి మహాద్వారముగుండ లోపలికి ప్రవేశించవలెను. ఈవీధి యంతయు తులసీ, పుష్పమాలలచేతను, పండరిబుక్కా, అష్టగంధము అగర్‌బత్తీ మొదలగు సుగంధవస్తువులచేతను పరిమళించుచుండును. ఈ మార్గమున ఎడమచేతివైపున పెద్దపెద్ద



శ్రీ గాడ్గే బాబామహరాజ్ - పండరిపురము

హాలులు కనుపించును. యాత్రికుల నొక్కొక్కరినే బజారుపైని నిర్మించిన (Over Bridge) బ్రిడ్జిగుండా ఆలయములోనికి ప్రవేశింపజేసి ఒక్కొక్కరినే స్వామి గర్భాలయమువరకు పోనిచ్చెదరు. ఈ యేర్పాట్లు ఆషాఢశుద్ధైకాదశికిని, కార్తికశుద్ధైకాదశికిని లక్షలకొలది వచ్చుయాత్రికుల యుపయోగార్థము గావింపబడినవి. ఈ యాలయము 350 అ. పొడవు, 170 అ. వెడల్పున నిర్మించబడియున్నది. ఇది పట్టణమునకు మధ్య నున్నది.

మహాద్వారము ముందర రోడ్డు కెడమవైపున చోకామేలుని విగ్రహము గలదు. ఆయన పంచముడు. పాండురంగ భక్తులలో చాలగొప్పవాడు. ఆయన విగ్రహము నచ్చట

పాండురంగాలయము, లోపలిదృశ్యము - పండరిపురము



స్థాపించి నిరంతరము అఖండహరినామము గావించుచుందురు. తరువాత మహాద్వారము మొదటిమెట్టుమీద నామదేవు విగ్రహము గలదు. నామదేవు పండరినాధుని కాంతరంగిక భక్తుడు. అచ్చట ఆమహాభక్తుని దర్శించి లోనికి ప్రవేశించవలెను. లోపల పెద్దహాలు వచ్చును. అచ్చట ఆంజనేయుని, గణపతిని దర్శించి మరియొక్క మంటపమును ప్రవేశించవలెను. ఈహాలంతయు చలువరాతితో మహారమణీయముగ నుండును.



శ్రీ చోకామేళ్ మందిరము - పండరిపురము

అందు ప్రవేశించునప్పు డెడమచేతివైపు వెండి రేకు తొడుపుగల రెండవ స్తంభమును గరుడ ధ్వజమని చెప్పెదరు. యాత్రికు లందరును ఆస్తంభమునకు నమస్కరించి గర్భాలయములోనికి ప్రవేశింతురు. స్వామి గర్భాలయము విశాలముగ నుండును. మంచిగాలి, వెలు

తురు వచ్చిన శ్లోన్నియో క్రొత్తయేర్పాట్లు గావించిరి. నేరుగ వెళ్ళి స్వామిని ఆలింగనము చేసికొనవచ్చును. మహా సుందరమూర్తి. వేలకొలది భక్తులకు మోక్షమొసగినమూర్తి. పండరినాథుడు భక్తులకు కల్పవృక్ష కామధేనువులవంటివాడు. పండరిభక్తవిజయములోని భక్తుల కెన్నో రీతుల సహాయపడి యుద్ధరించిన మహాప్రభువు. ప్రతి యాత్రికుడు ఆనందభరితుడై ఆనందబాష్పములు రాల శరీరములు పులకింప ఆ గర్భాలయమున ప్రవేశించును. స్వామి మహాశక్తి యథార్థమని దర్శించిన వారికి తెలియగలదు. ఆప్రదేశ మంతయు ఆధ్యాత్మికశక్తితో నిండి నిబిడీకృతమై సాధకుల కుత్తేజము కలిగించును. స్వామి పాదములను శరీరమును తాకి నమస్కరించి ప్రసాద నైవేద్యములు పెట్టుకొని, పూలహారముచే నలంకరించుకొని బయటకు రావచ్చును. (అర్చకులు పైస మొద లెంతయిచ్చినను సంతోషపడుదురు. వారికి దక్షిణ వేయనిదే మనకు మనస్సు చంచలమగునట్లు వారు ప్రవర్తింతురు. కాన వారికి వలయుదక్షిణ యిచ్చిన మన మానందముగ దర్శింపనగును.)

అచ్చటనుండి బయటికి వచ్చి ఎదుటి (మొదటవచ్చిన) పాలరాతిహాలులో తీర్థము తీసికొని ప్రశాంతముగ శాంతిభావములతో కూర్చుండి ధ్యాన మొనర్చుకొను భక్తుల ననేకుల గాంచనగును. క్షేత్రదర్శనమున కిదే ముఖ్యము. అచ్చట గూర్చుండి స్వామిని ధ్యానించుకొనవలెను.

అచ్చటినుండి స్వామిగర్భాలయమునకు, ప్రదక్షిణము గావించుకొనుచు 'కాన్హోపాత్ర' వృక్షమును దర్శించుచు 'రుఖుమాబాయి' అమ్మవారియాలయము ప్రవేశించవలెను. ఈ ఆలయముగూడ విఠోబా ఆలయమును బోలియుండును. అమ్మవారిని దర్శించి ఉత్తరద్వారముగుండా బయటికి వచ్చి గాడ్గేబాబాధర్మశాలకు వెళ్ళవచ్చును.

## గోపాలపురము (GOPALAPURAM)

ఇచ్చటికి రెండుమైళ్ళదూరములో గోపాలపుర మను ప్రదేశము గలదు. ఇచ్చటకు పడవమీద ఒక్కొక్కరికి 0-15 తీసికొందురు. లేదా రోడ్డున నడచియైన వెళ్ళవచ్చును. అచ్చట జనాబాయి, సక్కుబాయి మొదలగువారు వాడిన తిరుగలి, బిందెలు, కొన్ని రాతికుండలు గాంచనగును. పండాలు చాల పీడింతురు.

## మంగల్‌వాడ్ (MANGALVAD)

గోపాలపురమునుండి నేరుగ 12 మైళ్ళు బస్సుమీద వెళ్లిన మంగల్‌వాడ్ అను దామాజీపంతు జీవసమాధి యైన ప్రదేశమును చేరనగును. దామాజీపంతు 80 లక్షల సర్కారు పైకమును కఱవులో బీదలకు పంచెను. వీరిచరిత్ర మనఆంధ్రలోని శ్రీభద్రాచల రామదాసుగారిచరిత్రను పోలియుండును. ఆలయము, దానిముందు విశాలమైన సంకీర్తనహాలు, వెనుక వారి జీవసమాధి యైనప్రదేశమును గాంచనగును. వైశాఖ

పూర్ణిమనుండి నాల్గుదినము లుత్సవము జరుగును. ఇచ్చట పురాతనమైనఖిల్లా గలదు. అందు ఆఫీసు లుంచబడినవి. కాన్హొ పాత్రి నివాసగృహము, మహాదేవు ఆలయము, మురళీధర్ మందిర్, చోకామేల్ గృహము, కృష్ణతలావ్ దర్శనీయములు. తిరిగి పండరిపురమునకు రావలెను.

## బిజాపూర్ (BIJAPUR)

మార్గము:- ఇది దక్షిణ రైల్వేలో గలదు. బిజాపూర్ హాట్గి (HOTGI),-గదగ్ (GADAG) మార్గములో గలదు. అనగా సోలాపూర్ కు దిగువనున్న జంక్షన్ నుండి మారవలెను, మీటరు గేజిలైను. హాట్గినుండి 58 మై. రూ. 2-23 చార్జి.

ఏవైపునుండి యేమార్గముగ వచ్చినను బిజాపూర్ నగరము పదిమైళ్ళుండగనే ఆకసమునంటు చరిత్రాత్మకమైన భవనము (గోలిగుమ్మాజ్ డోమ్) దృష్టిలోనికి పడును. ఇది పరిమాణమున ప్రపంచమునందు రెండవదని ప్రసిద్ధిగాంచెను. ఇది మహామ్మద్ ఆదిల్ షాసమాధిపైన గలదు. ఆదిల్ షావంశస్థులు రెండుశతాబ్దములు 1490 నుండి 1686 వరకు పాలనచేసిరి. బిజాపూరుకోట నగరముచుట్టును 6 మై. 2 ఫ. చుట్టుకొలత గలిగి దానిచుట్టు కందకముతో నేటికిని చెక్కుచెదరక నిలిచియున్నది. ఈకోటగోడ మొదటిసుల్తాన్ యూసఫ్ కాలములో ప్రారంభింపబడి ఐదవసుల్తాన్ ఆలీకాలములో ముగింపబడినది.

## గోలి గుమ్మాజ్

## (The Unique Gol Gumbaz)

ఇది మహత్తరమైన కట్టడము. దీనిని ప్రతిభారతీయుడును గాంచనగును. దీనిగొప్పదనమును గ్రహించి దానిప్రాధాన్యమును గుర్తింపజేయుటకే మనపూర్వపు M.S M.Ry వారు దానిని వారిక్షేత్రచిహ్నముగ పరిగణించిరి. దీని విశాలమైన హాలు 18,338 చ. అ. అనగా రోమునగరములో గల పాన్థియోన్ (PANTHEON) కట్టడముకన్న పెద్దది. అది 15,883 చ. అ. మాత్రమే. గుమ్మాజ్ హాలు నలుచదరముగ నున్నది.

గోలిగుమ్మాజ్ - బిజాపూర్



నాల్గుమూలలలో నాలుగుగోపురములవలె కట్టబడినది. ఆగోపురములలో మెట్లు గలవు. వానిద్వారా పై డోమువద్దకు వెళ్ళ నగును. ఈహాలు 135 చ. అ. దానిపైనున్న డోముయొక్క (Diameter) వ్యాసము 125 అడుగులు. 8 అంతస్తులు.

అన్నిటికన్న విచిత్రమైనది విస్పరింగు గాలరీ. (Whispering Gallery) ఇది చివరి అంతస్తులో డోముకు క్రింద గలదు. మనము పైకి నెక్కుచుండగనే మన కాలిచప్పుడుకే లోపల ప్రతిధ్వనులు ప్రారంభమగును. ఎంత చిన్నశబ్దమైనను 20 రెట్లు పెద్దదిగ వినబడును. డోముకు ఒకవైపున నిలుచుండి చేతిగడియారము గోడకు ఆనించి పెట్టిన 124 అడుగులఆవలిగోడలో పెద్దశబ్దము వినిపించును. ఇది రెండువిధములుగ చెప్పుకొందురు. ఏమన - ఇంత పెద్దభవన నిర్మాణమున అది స్వాభావికముగనే కలుగునని కొందరు, శిల్పకారునియొక్క రహస్యపువిధానమువల్ల నని కొందరును అనుకొందురు. దీని పరీక్ష నేను స్వయముగ గావించి ఆశ్చర్యచకితుడ నైతిని.

దీనిని 1627-1655లో పాలించిన మహమ్మద్ షా చక్రవర్తి పరిపాలనలో చివర 20 యేండ్లు దీని నిర్మాణమునకు వినియోగించెను. దక్షిణద్వారాజామీాద నున్న శాసనమున నిట్లున్నది.

"The end of Muhammed has become laudable, Muhammed Sultan, whose abode is Paradise. The abode of Peace became Muhammed Shah."

"మహామ్మదు అంత్యజీవితము ఎంతయు స్తవనీయము. మహామ్మదుసుల్తానుస్థావరము కేవలము స్వర్గధామము. ఈ స్థానము సర్వశాంతులకు ఆశ్రయము. ఈ మహనీయుడే మహామ్మద్ షా."

జుమ్మామసీదు :- ఇది యీనగరములోని కట్టడముల లోనికెల్ల పెద్దది. దీనివిస్తీర్ణము 1,16,300 చ. అ.

మెహతార్ మహాల్:- దీనికి వాడబడిన రాళ్లు ఆచుట్టు పట్లు నెచ్చటను గానుపించవు. దానిశిల్పము గాంచిన ఆశ్చర్యము కలుగును. శిలలో నింతటి సున్నితమైనపని సాధ్యమా యని అనుమానించకమానను.

ఇవిగాక యింక అన్సారి మహాల్, తాజ్ బావిచెరువు (Taj Baudi tank) హైదర్ బురుజు, ఇబ్రహీంరోజా మొదలగునవి గలవు.

☞ తిరిగి హాట్గి చేరి సోలాపూర్ మీదుగా ప్రయాణము సాగించనగును. హైదరాబాదునుండి వచ్చు వారు ముందుగనే బిజాపూర్ దర్శించి తరువాత పంఢరి పురము చేరనగును.

## శిద్దప్పమహారాజు మఠము

ఇది బిజాపూర్ నుండి హాట్గి (HOTGI) లైనులో నాల్గవస్టేషనగు లచ్యాన్ (LACHYAN) లో గలదు.28మై.

దూరము. రైల్వేస్టేషను గలదు. శిద్ధప్పమహారాజు గొప్పమహానీయుడు. వీరు లింగాయతమతస్థులు. వీరి సమాధిదినము సెప్టెంబరు నెలలో వచ్చును. యాత్రికులు విశేషముగ వత్తురు.

## తుల్జాపూర్ (THULJAPUR)

**మార్గము** :- పండరిపురమునుండి బస్సుమీద షోలాపూర్ చేరి అచ్చటనుండి బస్సులో తుల్జాపూర్ చేరనగును.

శ్రీ భవానీ ఆలయము - తుల్జాపూర్



ఇదిశక్తిపీఠము. అమ్మవారు గొప్పమహిమగల దేవత. ఇది తాలూకా. విద్యుద్దీపములు, సినిమాశాలలు, బజారులు, దుకాణములు అందముగ నమర్చబడి యుండును. జనాభా 10 వేలు. షోలాపూర్ నుండి 25 మై. 1-50 చార్జి. గంట గంటకు బస్సులు గలవు. ప్రయాణము గంటపట్టును. కొండ

పైన గలక్షేత్రము. ఆలయసమీపమునకు బస్సులు పోవును. బస్సులు సోలాపూర్ స్టేషనుమీదుగనే పోవును. కొండపైన బస్సుస్టాండు నొద్దనే ధర్మశాల గలదు. P.W.D. బంగళా గలదు. పండాల గృహములుగూడ గలవు.

శివాజీ ప్రార్థింపగా ఈ భవాని యొక 'ఖడ్గము'ను ప్రసాదించినది. ఇది చరిత్రప్రసిద్ధ మైనవిషయము. గాయిముఖ తీర్థము- సింహాచలములోవలె నీటి ధార పడుచుండును. ఈ నీటిని అమ్మవారి అర్చనకు వినియోగింతురు.

కల్లోడుతీర్థము :- ఇచ్చట స్నానమునకు 0—25 రుసుము గలదు.

అర్చన:- 1-56. 2-50, 10-00. 10-50, 15-50 25-00 పంచామృత స్నానములు గావించెదరు.

ఉత్సవములు: నవరాత్రికి గొప్పయుత్సవము జరుగును. ప్రతి మంగళవారమునాడును, పూర్ణిమకును మూలవిగ్రహము లను తీసి ఊరేగింపు పవళింపు మొదలగు సేవలు గావించి తిరిగి అచ్చోటనే యుంచెదరు. మూలవరుల నిట్లు కదల్చునేర్పాటు భారతదేశమున మఱెచ్చటను గానము.

## నారాయణభేట్

మార్గము :- తుల్జాపూర్ నుండి బస్సుమీద సోలాపూర్ చేరవలెను. అచ్చటనుండి రైలుమీద కురుదువాడీ

మీదుగా దౌండు పూనాలకు మధ్యనున్న కేడ్‌గాన్ (KEDGAON) స్టేషనులో దిగవలెను. 130 మై. రూ. 4–89. చార్జీ. యగును.

వసతులు:–స్టేషనుకడ మూడుతరగతులవిశ్రాంతిగదులు (Waiting Rooms) గలవు. సమీపగ్రామములో ధర్మశాల గలదు. కేడ్‌గానునుండి నారాయణభేట్‌కు బస్సులు గలవు. 6 మై. 0–25 చార్జీ. ప్రతిగంటలకు బస్సు లుండును. ఇచ్చటి నుండి నేరుగ పూనాకు బస్సులు పోవుచుండును. నారాయణ భేట్‌లో అన్నివసతులు గలవు. యాత్రికులకు భోజనవసతి గలదు. [పండిట్ రమాబాయి ఆధ్వర్యమున క్రిష్టియన్ వితంతు

సంకీర్తన హాల్ - నారాయణ భేట్, పూనావద్ద



శరణాలయము, అనాథశరణాలయములు గలవు. అందు 1200 మంది నివసించు చున్నారు.]

నారాయణ భేట్ :- స్టేషనునుండి 6 మై. దూరములో శ్రీనారాయణమహారాజ్ గారి భేట్ గలదు. వీరు గొప్పతపో మహిమ గలవారు. వారు 10 సం॥ క్రిందట సిద్ధిపొందిరి. వారు తపస్సుచేసికొనుచున్న అరణ్యప్రదేశము నేడొకమహానగరము వలె భవనములు, వసతిగృహములు, విద్యుద్దీపములు, నీటి కుళాయిలతో శోభాయమానముగ నున్నది. వారిచరిత్ర అన్ని భాషలలో గలదు. దత్తాత్రేయమందిరము మహారమణీయముగ పాలరాతితో నిర్మించిరి. అందు సువర్ణవిగ్రహముగూడ గలదు. దర్శనీయము. ప్రతియేట సెప్టెంబరు, డిశెంబరు నెలలలోగొప్ప



శ్రీ దత్తాత్రేయమందిరము - నారాయణభేట్

ఉత్సవములు జరుగును. ఆయుత్సవములకు 10 వేలకు పైగా యాత్రికులు వచ్చెదరు. (శ్రీ) వారు సజీవులై యుండగ నాకు వారి దర్శనస్పర్శన భాగ్యము కలిగెను.

## పూనా (POONA)

మార్గము:- కేడ్ గాన్ నుండి పూనా 34 మై. రూ. 1-29 చార్జి. అందమైన పెద్దపట్టణము. ఇచ్చట జూన్ నుండి సెప్టెంబరు వరకు సమశీతోష్ణముగ నుండును. సగటువర్ష పాతము 29 అంగుళములు. ఇది పీష్వాలు పరిపాలన చేసిననగరము. ఇది మూలానదీదక్షిణభాగమున కలదు. పూనా మహారాష్ట్రనాయకుడైన తిలక్ మహాశయునిజన్మస్థానము. జన సంఖ్య 6 లక్షలు. సముద్రపు మట్టమునకు 1900 అ. ఎత్తుండును.

వసతులు:- గాడ్గె-బాబాగారి ధర్మశాల కలదు. అన్ని వసతులు కలవు. స్టేషనునుండి 10 గజములలో గొప్ప ధర్మశాల కలదు. టాంగాలు, ఆటో రిక్షాలు కలవు. మైలుకు (ఇద్దరికి 0-50. గంటకు ఒకరూపాయి. టాక్సీలు మైలుకు 0-75. నగరమంతయు చూపుటకు రూ.10/- నలుగురు చూడనగును.

### పూనాలో చూడదగినవి.

1. అగాఖాన్ ప్యాలెసు, 2. బన్ గార్డెన్సు, 3. ఎంప్రెస్ గార్డెన్సు, 4. సింధెఛత్రి, 5. పార్వతీఆలయము (కొండమీద) 6. శంభాజీపార్కు (పార్వతీఆలయమునకుపోవుదారిలో కలదు)

7. శివాజీటిచ్యూ, 8.శనివార్ వాడా, 9.పాసిపండగుప్ప (గుహా)
10. పేషోఉద్యాన్ (పార్వతీఆలయము కొండక్రిందిభాగము.)

## పార్వతీఆలయము

స్టేషనునుండి నెం. 3 బస్సులో వెళ్ళి స్వార్ గేట్ కడ దిగిన అచ్చటనుండి షుమారు రొక మైలుదూరం ముంఢును. సిటీ బస్సు 0–25 చార్జి. ఏటవాలుగను కడు సులువుగను, విశాలములైన 110 మెట్లెక్కిన పార్వతీఆలయము చేరగలము. ఇచ్చట 1. పార్వతీఆలయము, 2. విష్ణుఆలయము, 3. విఠల్ ఆలయము, 4. కార్తికాలయము దర్శనీయములు. అన్నియు కొండమీదనే. వీనిని ప్రధాన్ మాధవరావుబలాల్ పేష్వా



పార్వతీఆలయము–పూనా

నిర్మించెను. కార్తికస్వామి ఆలయములోని మూర్తి 1766 **A D.** లో ప్రతిష్ఠించబడినట్లు తెలియుచున్నది. నానాసాహెబ్ పీష్వాసమాధియు గలదు. పార్వతీఆలయము బాలాజీబాజీరావు పీష్వా 1753 లో జూన్ నెల 13వ తేదీన నిర్మించిరి. శివ, పార్వతీ (బంగారపుమూర్తి) విఘ్నేశ్వరమూర్తులు గలవు. ఇదియే ప్రధానాలయము. కొండపైనుండి పూనాపట్టణ దృశ్య మద్భుతముగ నుండును. పార్వతీదేవాలయము చిన్న కొండ మీద గలదు. దేవి మహాకర్షణీయముగ నుండును. 11. కొండ క్రింద 'హీరాబాగ్' అనువనము గలదు. అందుపీష్వాలవినోద భవనము గలదు. నేడది టౌన్‌హాలుగ వాడబడు చున్నది. 12. ఎఱవాడజైల్ 13. శివాజీ మిలిటరీ కాలేజీ. 14. ఇంజనీరింగు కళాశాల, 15. టంకసాల, 16. రే-మ్యూజియం

తిలక్ మార్కెట్ - పూనా



(Reay Museum) 17. మెథలాజికల్ అబ్ జర్ వేటరీ, 18. మూల, ముత్తానదులసంగమము, 19. జలపాతముపై వంతెన, 20. ఉద్యానవనములు చూడదగినవి. తిలక్ మార్కెట్టు– ఇది పట్టణమధ్య గలదు. స్టేషనునుండి నెం. 2–ఎ సిటీబస్సులో వెళ్ళి సిటీపోస్టాఫీసుకడ దిగిన 2 ఫర్లాంగులలో మార్కెట్టు గలదు. 0–25 బస్సుచార్జి. తిలక్ మార్కెట్ పైన మ్యూజియం గలదు. ఇది ఉదయము 9 నుండి సా. 6 గం. వరకును తెరువబడియుండును. శనివారము తిలక్ మార్కెట్టు మూయబడియుండును. 10. గీతాపబ్లిషింగ్ హౌస్, 11. సాధువస్వాని పాత్, పూనా–1.

## మెహర్ బాబా ఆశ్రమము.

మెహర్ బాబా యనగా 'ప్రేమపిత' యని అర్థము. వీరు 1894 లో ఫిబ్రవరి 25వ తేదీన పూనాపట్టణమున జన్మించిరి. 1914లో పూనా డక్కనుకళాశాలలో చదువుచుండగా నొకమహమ్మదీయ స్త్రీవలన వీరికి బ్రహ్మైక్యస్థితి లభించెను. 1921 నుండి శ్రీ ఉపాసనీ బాబాగారు వీరిని సరియైనస్థితిలో నుంచి ఆధ్యాత్మికలోకమున కుపకరించునట్లు చేసిరి. వీరియొక్క ఆధ్యాత్మిక కార్యక్రమము 1921 నుండి ప్రారంభమైనది. 1925 నుండి మౌనవ్రత మవలంబించి నేటివరకును మౌనములోనే యున్నారు. మౌనమునం దున్నప్పటికిని వారిభావములను ఆంగ్లేయాక్షరఫలకముద్వారా వారు వెలిబుచ్చుచున్నారు.

వీ రనేకపర్యాయములు భారత దేశము, ఇంగ్లాండు, యూరప్, అమెరికా మొదలగు దేశములు పర్యటించిరి. వీరు 1954 ఫిబ్రివరిలో నాంధ్ర దేశపర్యటనమున (శ్రీ)రామనామ క్షేత్రమునకు (గుంటూరు) దయచేసి అనేకభక్తకోటికి దర్శనమిచ్చిరి.

వీరి క్రిందితావులలో ఆశ్రమములు గలవు.

1. పూనాలో ఫర్గూసన్ కాలేజీ రోడ్డుకడ నొక కుటీరము గలదు. 2. బొంబాయియందలి దాదరు భాగమున మంజలి యామీంలో శిష్యులకు శిక్షణ నొసంగిరి. 3. అహమద్ నగర్ జిల్లాలోని మెహరాబాద్ నొద్ద ఆశ్రమమును నెలకొల్పిరి. ఇదియే వీరి ముఖ్య స్థానముగ కనబడు చున్నది. సమీపముననే మెట్టమీద వారి సమాధి కట్టబడినది. ఇచ్చట వారి శిష్యవర్గముచేత

శ్రీ మెహర్ బాబా వారు



నిస్వార్థసేవాశిక్షణయందు దీర్ఘాభ్యాసములను చేయించిరి. ఇచ్చట నొకపాఠశాల, బీదల కొకసత్రము, ఉచితవైద్యశాల మొదలగువాని నేర్పరచిరి.

వీరు పదిపర్యాయములు పశ్చిమఖండములలో పర్యటించిరి. ఐదుసార్లు ప్రపంచ మంతయు చుట్టివచ్చిరి.

## అళంది (ALANDI)

మార్గము:- పూనానుండి 16మై. రైల్వేస్టేషను గలదు. పూనా-హారిహర్ మీటర్ గేజిలైనులో గలదు. దీనిని చోర్ కా అళంది అందురు. ఇచ్చట నేమియు లేదు. అది ఒక గ్రామము పేరు. మనము వెళ్ళవలసినది దేవుకా అళంది. దీనిని చేరుటకు రైలుమార్గము లేదు. పూనానుండి 13 మై. బస్సు మార్గము. 0-75 చార్జీ యగును. 22 వేల జనసంఖ్య గలిగి యాత్రికులవన్నవలన ఒక లక్షరూపాయ లాదాయము వచ్చుచున్న మ్యునిసిపల్ బస్తీ. కుళాయిలద్వారా పట్టణమంతట నీటి సౌకర్యము గలదు. ఇది ఇంద్రాణీనదీతీరమున గలదు. చక్కని మెట్లతో నిర్మింపబడినఘాట్ గలదు.

వసతులు:- శ్రీగాడ్కేబాబా ధర్మశాల నదికి ఆవలి ఒడ్డున గలదు. అనేక ధర్మశాలలు గలవు. అళంది వెళ్ళుటకు బస్సుస్టాండు పూనాలో శివాజీనగర్ రైల్వేస్టేషను వెనుక గలదు. లేదా పూనా జంక్షన్ స్టేషను నుండి నెం. 3 వ సిటీ బస్సులో వచ్చి 'సిమ్లావాన్' వద్ద దిగిన బస్సుస్టాం డుండును.

అర ఫర్లాంగు దూరము; లేక టాంగాలో ముగ్గురకు 0–75 నుండి 1–00 చార్జి.



జ్ఞానేశ్వరీమహారాజ్ వారి సమాధి - ఇంద్రాణీతీరము - అళంది

చూడదగినవి :- జ్ఞానేశ్వరీమహారాజుగారి సమాధిస్థలము. వీరు శ్రీపాండురంగని మహాభక్తులు. వారు మహారాష్ట్రములో రచించిన గీతావ్యాఖ్యానము 'జ్ఞానేశ్వరీ' యని లోకప్రఖ్యాతి వహించినది. సమాధి మహామహిమోపేతము. యాత్రికులు నిరంతరము వచ్చుచుందురు. సమాధికి వెనుక పాండురంగ, రుక్మిణీబాయిమూర్తులు గలవు. ఇది ప్రధానాలయము. ఈఆలయముచుట్టు ప్రాకారములోనే యున్నవానిలో గణపతి ఆలయము, ముక్తాబాయి దేవీమందిర్, సిద్ధేశ్వర్ మహాదేవుమందిర్, సువర్ణపిపవ్ (అశ్వత్థ), అజాంగవృక్షము- దీని ఆకులు రాలిన యాత్రికులు మహాప్రసాదముగ తీసికొందురు. జ్ఞానదేవువారి సోదరసోదరీమణు లిచ్చటనే జన్మించిరి.

నివృత్తిదేవ్ 1273 లోను, జ్ఞానేశ్వర్ 1275 లోను, సోపాన 1277 లోను, ముక్తాబాయి 1279 లోను, జన్మించిరి.

మట్టిగోడ:- ఆదిపాండురంగ భక్తవిజయములోనిచరిత్రలలో జ్ఞానదేవులవారిచరిత్రయందు నివృత్తిజ్ఞానదేవు, సోపాన ముక్తాబాయి యొక మొండిగోడమీదకూర్చుండియుండచాంగదేవుడు తనశిష్యకోటితో నొకపులివాహనముపై జ్ఞానదేవులవారివద్దకు వచ్చుచుండ జ్ఞానదేవు తనమహిమచేత వారు కూర్చుండినమట్టిగోడను నడిపించెనట. ఆగోడ యుండినప్రదేశమున చక్కనిరాతిగోడను కట్టించి అచ్చోట నీ మూర్తులను, చాంగదేవుని పులివాహనముతోగూడ నిర్మించినట్లున్నది.

ఇవి గాక పుండరీక, నరసింహ, సరస్వతీఆలయములు. రామ మందిరము, విష్ణుమందిరము మొదలగునవి దర్శనీయములు.

అర్చనలు:- జ్ఞానదేవుమందిరలో తె. గం. 4 లకు పాఠ్ (జ్ఞానేశ్వరీపఠనము), గం. 5 అభిషేకము, గం. 6-30 లకు దూద్ హారతి, గం. 12 లకు మహానైవేద్యము, సా॥ గం. 4 లకు వస్త్రాలంకారము, రాత్రి గం. 9 లకు ధూపహారతి, రాత్రి గం. 12 లకు పవళింపుసేవలు వేడుకగా నిత్యము జరుగును. ఉదయము గం. 4 నుండి రాత్రి గం. 12 వరకు దర్శన మగుచుండును.

అందరు స్వయముగ వెళ్ళి అర్చించుకొనవచ్చును. పంచామృతాభిషేకమునకు రూ. 3-25.

ఉత్సవములు:- కార్తికశుక్ల ఏకాదశి. 2. కార్తికశుక్ల త్రియోదశి జ్ఞానేశ్వరీమహారాజ్ పుణ్యదినము (సమాధిదినము) 3. ఆషాఢశుక్ల ఏకాదశి.

నామదేవు:- 1270 లో నర్సి (NARSI) అను గ్రామమున జన్మించిరి. వీరిజన్మస్థానమునకు వెళ్ళదలచువారు పండరిపురములోని యే పండానైన అడిగి తెలిసికొనవలెను.

ఏకనాథ్:- 1533లో పైఠానా అనుగ్రామమున జన్మించిరి. ఇవన్నియు దర్శింపదగినవియే. దేహూ, అళందీలవలె ఉండును. ఏకనాథునియింట శ్రీపాండురంగడు 12 సం. నీళ్ళ కావడి మోసి భక్తసేవ గావించెను.

## దేహూ (DEHU ROAD)

మార్గము:- చిన్ చ్ వాడ స్టేషనునుండి దేహూరోడ్డు స్టేషను 5 మై. గలదు. అచ్చటినుండి 3 మై. బస్సుమీద పోవలెను. లేక అళందినుండి రోడ్డుమార్గమున రెండెడ్లబండిలో చేరనగును. ఐదారుగురు కూర్చుండవచ్చును. రూ. 4-50 తీసి కొందురు. 10 మై. గలదు. దేహూ పరమపవిత్రహృదయము గల 'భక్తతుకారాం' యొక్క జన్మస్థానము. వీరు 1608 లో జన్మించిరి. ఇది యింద్రాణీనదీతీరమున గలదు. భగవన్నామ సంకీర్తన లోకవ్యాప్తి గావించి దశదిశలకు వారు సంకీర్తన మహిమను వ్యాపింపజేసిన దీ స్థలమునుండియే.

ఇంద్రాణీతీరము - దేహూ





తుకారాం - శివాజీ సమాగమము

వసతులు:- పూనానుండి స్టేటుబస్సులుగూడ గలవు. 18 మై. 1-00 బస్సుచార్జి. ఉ. 9-0 సా. 4 గం. రెండు బస్సులు గలవు.

చూడ దగి న వి :

1. శ్రీతుకారాం జన్మస్థానము:- ఇచ్చట వారివంశస్థులు గలరు. వారేఅన్ని ఆలయములలో నుందురు. 2. శ్రీవిఠల్ ఆలయము. ఇది 250 సం॥ క్రిందట సర్దార్ యింగ్లేపటేల్ చే నిర్మించబడినది. ఇచ్చటనే తుకారాం సంకీర్తన చేయువాడట. ఈ ఆలయములోపల తుకారాంతో కలసి శివాజీ సంకీర్తన చేయుచుండ శత్రువులు వచ్చి ఆలయమును ముట్టడించిరి. అప్పుడు పాండురంగడే మాయాశివాజీ వేషమున గుఱ్ఱముపై నెక్కి ద్వారమునుండి పాఱిపోవుచుండ వారి వెంట సైన్య మంతయు పోయెను. పాండురంగడు వారినడవులలోనికి కొనిపోయి అంతర్థాన మయ్యెను. ఆలయములో నిజమైనశివాజీ తుకారాముతో ఆనందముగ సంకీర్తన గావించుచుండెను. అట్టిపవిత్రమైనది యీవిఠల్ ఆలయము. సంకీర్తనహాలు విశాలమైనది. దానిని 'చిత్రా' అనునాతడు నిర్మించెను.

శిలామందిర్:- ఇది విఠల్ ఆలయమునకు కుడిప్రక్కన గలదు. మందిరము రమణీయము. శ్రీతుకారాము తనఅభంగముల నింద్రాణీనదిలో పడిపోగా 13 దినములు నిద్రాహారములు, మాని తన అభంగగ్రంథములకొఱకు కొకబండపై కూర్చుండి

పాండురంగని ప్రార్థించెను. భగవానుడు ప్రత్యక్షమై గ్రంథ ములను తెచ్చియిచ్చిరి. వారు కూరుచున్న పవిత్ర మైనశిలను (బండను) ఈ మందిరమున ప్రతిష్ఠించిరి. దర్శనీయము.

గోపాలపురము:- ఇది ఆలయమునుండి అరఫర్లాంగు. ఇది తుకారాం వైకుంఠమునకు వెళ్ళినస్థానము. ఇట నొక తులసికోట గలదు. ఇంద్రాణీతీరము. ఫాల్గునకృష్ణవిదియ సోమవారము దాదాపు 307 సం॥ మరాటీశకము 1871 అని యున్నది. ఇందొకఝాడ్ (చెట్టు) గలదు. సరిగ ఫాల్గునకృష్ణ విదియనాడు పగలు 12 గంటలకు దీనికొమ్మలు కదలునట.

మచ్ఛిఘాట్:- అభంగములు నీటినుండి పైకి వచ్చిన స్థానము. ఇంద్రాణీతీరము. ఆలయమునకు 1 మైలు దూరము. నేటికిని చాలపెద్దపెద్దచేపలు గలవు. యాత్రికులు వాని కాహా రము వేయుదురు. ఇవి భాద్రపదములో అళందికిని, ఆషాఢ ములో పండరిపురమునకును వెళ్ళునని అచ్చటివారు చెప్పిరి. దేవతలు భక్తకోటిసేవ చేయుతలంపుతో మత్స్యరూపములతో వచ్చి యింద్రాణీనదిలో భక్తులు స్నానమాడి పవిత్రముచేసిన నీటిలో నుండి ఆనందమును పొందుచుందురని చెప్పిరి.

భండారపర్వతములు: 2మై. తుకారాము ఏకాంతముగ పర్వతశిఖరాగ్రమున కూర్చుండి భగవన్మయుడై అభంగము లతో గానమొనరించిన ప్రదేశములు గలవు. ఇంక ననేకమహి మలతో కూడినప్రదేశములు గలవు. విచారించి దర్శింపనగును.

అర్చనలు:- పంచామృతాభిషేకము రూ5/- వస్తువులతో సహా. మహాభోగము. 1-25 వస్తువులతో సహా.

దేహూనుండి పూనాపోవుమార్గ మంతయు మిలిటరీ యేరియా. 18 మై. పొడవున మిలిటరీభవనములే.

## జెజూరి (JEJURI)

మార్గము:- ఇది గొప్పక్షేత్రము. ఆ చోర్కా అళంది నుండి అదేమార్గమున 16 మై. దూరములో స్టేషన్ గలదు. చార్జి 0-59న. ఇది స్టేషనునుండి 4 ఫర్లాంగు లుండును. ఇది పూనా-హరిహర్ మీటర్ గేజి సదన్ రైల్వేలో గలదు.

వసతులు:- స్టేషన్ సమీపమున ధర్మశాల గలదు. కొలనుగూడ గలదు. ఈరెండును రాణి అహల్యాబాయిచే నిర్మింపబడినవని చెప్పుదురు.

చూడదగినవి :- పట్టణమధ్యభాగములో నొక చిన్న గుట్టపై నొకపవిత్రాలయము నిర్మింపబడినది. ఈయది మహారాష్ట్రుల కులదైవమగు 'శ్రీఖాన్డోబా' అనుస్వామికొఱకు నిర్మించబడినది. ఆలయము బహురమణీయముగ నుండును.

ఉత్సవములు.- అనేకవార్షికోత్సవములు జరుగుచుండును; గాని వానిలో సోమావతి, మాఘూయ్ భద్రిపాడ్, చంపాషష్ఠి, చైత్రిపూర్ణిమ మొదలైనవి ముఖ్యములు.

## మహాబలేశ్వర్ (MAHABALESWAR)

మార్గము:- అదే లైనులో జెజూరిస్టేషనునుండి 37 మై. దూరము. వాతర్ (WATHAR) స్టేషనులో దిగవలెను. ఛార్జి రు 1-44 న. లగును. వాతర్ స్టేషనునుండి 40 మై. బస్సు సర్వీసు గలదు. కొండమీదిమార్గము ప్రకృతిశోభచే నేత్ర పర్వము గావించును.

ఇది పడమటికనుమలలో గలదు. ఇది బొంబాయి వేసవి మకాము. ఇది సముద్రమట్టమునకు 4,500 అడుగులయెత్తు. ఇచ్చటిప్రకృతిసౌందర్యము వర్ణనాతీతము. దీనికితోడు హాయిని గొల్పుసముద్రపుగాలి పెక్కుమంది నాకర్షించుచుండును. దీనిని 1828 బొంబాయిగవర్నరగు సర్ జాన్ మాల్కొలమ్ సతారా ప్రభువులనుండి పొంది వేసవి మకాముగ నిర్మించెను.

చూడదగినవి:- చక్కనిహోటళ్ళు, గ్రంథాలయము, పార్కులు, ఫ్రెరేహాలు మొదలైనవి. 4 చ. మై. వైశాల్యములో వాసయోగ్యమైన భవనములు దాదాపు నూఱు కట్టబడియున్నవి. నడచిగాని, కారులలోగాని షికారు వెళ్ళుటకు సుందరప్రదేశములు గలవు. ఇటనుండి యాఱుమైళ్ళు పైకి బోయిన కృష్ణానదీజన్మస్థాన మగు వృద్ధమహాబలేశ్వరము గలదు.

## పంచగని

మార్గము :- వాతర్ నుండి మహాబలేశ్వర్ వెళ్లు రోడ్డు మార్గములో 29 మైళ్ళదూరమున పంచగని గలదు. ఇచ్చట

సంవత్సరముపొడుగునను భాగ్యవంతులు హెచ్చుగ పాశ్చాత్యులు నివసించుచుందురు. ఇచ్చట దక్షిణరైల్వేవారి పార్శిళ్లు, గుడ్సు బుక్ చేయు ఔట్ ఏజన్సీ ఆఫీసు గలదు. ఇటనుండి తిరిగి వాతర్ చేరవలెను.

## సజ్జన్ గడ్

మార్గము:—పూనా—హరిహర్ (మీటర్ గేజ్)లో నున్న వాతర్ నుండి సతారారోడ్డుస్టేషన్ 9 మైళ్ళలోగలదు. చా.0—31 పై. లగును. సతారారోడ్డు స్టేషనునుండి పరలి 6 మైళ్ళు. అచ్చటినుండి కొండ లెక్కవలెను. ఇది హనుమదవతార మూర్తులైన శ్రీ సమర్థ రామదాసుగారు నివసించినస్థానము. వీరు గొప్ప ఆధ్యాత్మికప్రబోధ గావించిన మహనీయులు. శివాజీమహారాజు గురువులు. నేడు శ్రీశ్రీశ్రీ భగవాన్ శ్రీధరస్వామి మహారాజుగారు మఠాధిపతులుగ నున్నారు. దర్శనీయులు. సజ్జన్ గడ్ సముద్రపుమట్టమునకు మూడువేల అడుగులయెత్తు.

వసతులు:— బంగ్లు బస్సులు గలవు. పూనానుండి నేరుగ కొల్హాపూరు వెళ్ళు బస్సులలో వెళ్లి సతారాలో దిగి, అచ్చటినుండి పరలి బస్సులో వెళ్ళవచ్చును. బస్సులు ఉ॥గం 6 మొదలు రాత్రి 9 గం. వరకు పోవుచుండును. ప్రతిగంటకు బస్సులు బయలుదేరును. సతారాస్టేషను నుండి పరలికి 3 బస్సులు గలవు. ఉదయము 8—30 లకు, మ॥ 2—30 లకు సా॥

6 గంటలకు. కోటలోనే నివసించు వసతు లనేకము గలవు. సతారారోడ్డుస్టేషనునుండి సతారా టౌను బస్సుస్టాండుకు 9 మై.



సమర్థ రామదాసస్వామి - శివాజీమహారాజసమాగమము

0–50 బస్సుచార్జి. అచ్చటనుండి పరలి 6 మై. 0–30 చార్జి పరలినుండి దాదాపు 2 మైళ్ళు కొండపైకి ఎక్కుడు కలదు. సామానులు మోయుటకు నెత్తిమోతకు 0–50 లేక 0–62 తీసికొందురు. కొండపైకి కూలీలు దొరకుదురు. ఎక్కుటకు 1½ గం. దిగుటకు 1 గంట పట్టును. భయము లేదు. కొండపైన విద్యుద్దీపములు కలవు.

సమర్థద్వార్ - సజ్జన్‌గడ్ ఖిల్లా



చూడదగినవి :– ఈ క్షేత్రమునుండియే మహనీయులగు శ్రీ సమర్థ రామదాసు, శివాజీ మహారాజు, భక్త తుకారాం గార్లు మహత్తరాధ్యాత్మిక భావములు ప్రసారము గావించి యావద్భారతమును పవిత్రపరచిరి. సజ్జన్‌గడ్‌కు అశ్వలాయన్ గడ్, అశ్వల్ గడ్, పార్లగడ్, సజ్జన్ గడ్, నవరాసతరా

అను పేర్లు గలవు. సజ్జన్‌గడ్ అనగా సజ్జను లగుసాధుమహాత్ములు సమావేశ మగుస్థాన మనిపేరు. సజ్జన్‌గడ్ అనునామమును శ్రీ శివాజీ మహారాజ పేర్పరచెను. ఈకోటను శివాజీ 1673 ఏప్రిల్ 2వ తేదీన జయించెను. ఈ కోటను జయించిన పిదప శ్రీ శివాజీప్రభువు తన గురువరేణ్యు లగు శ్రీ సమర్థ రామదాసమహారాజుగారిని సజ్జన్‌గడ్ కోటలో నివసించవలసినదనియు, తాను తరచు సేవించుటకు వీలగుననియు కోరెను. వారును అట్లే అంగీకరించి అచ్చట నివసించిరట. ఇచ్చట శివాజీమహారాజు స్వయముగ పతాకామహోత్సవము జరిపిరి. అనేక మహాత్ముల రావించి చక్కని కథాకీర్తనలు, ఉపన్యాసములు, శ్రీ శివాజీమహారాజు తాను స్వయముగ గావించిరి. శివాజీ సం॥ పొడుగున సజ్జన్‌గడ్‌కు కుటుంబసహితముగ వచ్చి శ్రీ సమర్థుని ఆశీర్వచనముల గొనిపోవుచుండెడివారు. శ్రీసమర్థ రామదాసుగారు మహారాష్ట్రదేశమునను యావద్భారతదేశమునను ఆధ్యాత్మికప్రచారము గావించి 22-1-1682 లో సజ్జన్‌గడ్‌లో సమాధిస్థులైరి. వారు నేటికిని సజీవులుగ ననేక భక్తులకు దర్శన మిచ్చుచు మహాద్భుతలీలలు గావించుచున్నారు.

శ్రీ సమర్థ రామదాసుగారు స్వయముగ అర్చించిన రామవిగ్రహము నేటికిని రామాలయమునం దర్చించబడుచున్నది. కొల్హాపూరులో నొకశిల్పికి దృష్టి చెడిపోగా శ్రీ సమ

ర్థులు తమమహిమచే వానికి దృష్టి కల్పింప, ఆ శిల్పి ఆనంద భరితుడై తనశిల్పచాతుర్యము వెలయ నీలోహవిగ్రహములను తయారుచేసి సమర్థులకు సమర్పించెనట. వారు వానిని జీవితాంతమువరకు నర్చించి యిచ్చట ప్రతిష్ఠించిరట. స్వామివారి సమాధి రామాలయముక్రింద భూగర్భమున నిర్మింపబడినది. అనేకులు వచ్చి దర్శించుచుందురు.

ముఖ్యముగ దర్శించదగినవి :- జలమందిర్, రామ మందిర్, శివాజిప్యాలెస్, కోట, సమర్థసమాధి, అంగలై దేవి మందిర్, (ANGALAI TEMPLE) మొదలైనవి.

విశ్రాంతిగృహము :- ఇందు శ్రీ సమర్థులవారు విశ్రాంతి తీసికొనెడివారు. ప్రస్తుతమందు వారుపయోగించినవస్తువు

శ్రీ సమర్థాలయము - సజ్జన్‌గడ్



లన్నియు భద్రపరచి దాని నొక ప్రదర్శనశాలగ నేర్పరచిరి. అందక్రింది వస్తువులు దర్శనీయములు.

1. పందిరిమంచము (శివాజీగారు బహూకరించినది.) 2. వారికాలములో తంజావూరిశిష్యులు భీమస్వామిచే చిత్రింపించిన శ్రీవారి పెద్దసైజుఫోటో, 3. చేతికర్ర (పేమునది), 4. కత్తికర్ర, 5. సిరాబుడ్డి, 6. లోటా, 7. రాగిపాత్రి (పెద్దది), 8. ఉమ్మివేసికొను చిన్నయిత్తడిగిన్నె, 9. చేతికర్ర, 10. పాదుకలు (సమాధివద్ద గలవు.) 11. తలపాగ, 12. చెట్టుబెరడుతో తయారుకాబడి వారిచే ఉపయోగించబడినదుస్తులు, 13. అగ్నికుండు (భస్మము) దీనినుండి వారు భక్తులకు భస్మ మిచ్చెడి వారు. అది అనేకుల కనేకమహిమలు గలిగించెడిదట.

ఒకానొకప్పుడు శివాజీ దాహముగొనగా శ్రీ సమర్థుడు తనయోగదండముతో భూమిని బొడువ, నందుండి దివ్యజలము వచ్చెనట. శివాజీ దాహముతీర్చుకొనెనట. మరాటీ భాషలో యోగదండమునకు 'కుబిడి' అని పేరు. కాన నేటికిని 'కుబిడి' జలతీర్థమును యాత్రికులు దర్శించి స్వీకరింతురు.

సమర్థుడు తన హిమాలయయాత్రిలలో శ్వేతమూర్తి హనుమాన్ సన్నిధిని దీవ్రముగ చలిగాలి వీచుచున్నను లెక్కగొనక 4 మాసము లుండిరి. ఒకానొక సమయమున దీవ్రవైరాగ్యముతో దన దేహమును త్యజింప సిద్ధపడగా శ్రీరాముడు ప్రత్యక్షమై యొక కాషాయవస్త్రమును బ్రసాదించి,

భూమిపై నింకను జీవించి తనకార్యమును నెరవేర్పవలెనని యాజ్ఞ సేయ, నట్లే చేసిరి. శ్రీరాముడు ప్రసాదించిన కాషాయ వస్త్రము నేటికిని 'సజ్జన్ గడ్' లో భద్రిపరుపబడియున్నది.

'సమర్థ సేవామండలి'యను పేరనున్న [ రిజిష్టర్డు ] సంఘమువారీ ప్రచారము గావించుచున్నారు. శ్రీసమర్థు లనేక గ్రంథముల రచించిరి. అందు దాసబోధ ప్రఖ్యాతివహించినది.

ఉత్సవములు:- 1 దాసనవమి - ఫిబ్రివరిలో వచ్చును. 2. రామనవమి-చైత్రములో [ఏప్రిల్ నెలలో] 3. మహాశివ రాత్రి, 4. వైకుంఠ, కార్తీకఏకాదసులు. వీనిలో దాసనవమికి 15 వేల భక్తులు వచ్చి పాల్గొందురు.

అర్చనలు:- అభిషేకము 1-25. లఘురుద్రము రూ 21/- మహాపూజ, రూ 11/- భోగములు [భండారా] రూ 25/- నుండి రూ 250/- వరకు.

అలంకారసేవ :- రూ 11-/ నుండి ఎంతైనను, ఉత్సవ సేవ రూ 5-00 నుండి ఎంతైనను చేయువచ్చును.

పదిసం. క్రింద పురాతన మైనచెరువును త్రవ్వుచుండగా అందు 100అ.×20అ. గుహలు కనుపించినవి. ఇవి బౌద్ధ సంబంధమైన వని భావించిరి. ఇవి క్రీ॥శ॥ 1200 కు చెందినట్లు తెలియుచున్నది. వివరములు విపులముగ పురావస్తుశాఖవారి దర్యాప్తి యైనపిదప తెలియగలవు.

## ఓగేల్ గ్లాస్ ఫ్యాక్టరీ

మార్గము :- సజ్జన్ గడ్ నుండి తిరిగి సతారా స్టేషను చేరి అచ్చటినుండి మీరజ్ వైపునకు 36 మైళ్ళు రైలుప్రయాణము చేసిన 'కరాడ్' [KARAD] స్టేషను వచ్చును. చార్జి 1-37పై.

చూడదగినవి :- ఓగేల్‌వాడీలో నున్న ప్రసిద్ధమైన ఓగేల్ గ్లాస్ ఫ్యాక్టరీ చూడదగినది. రైలుస్టేషనునుండి కొద్ది నిమిషములనడకతో చేరవచ్చును. ఇచ్చట ఎనామిల్ బోర్డులు (అడ్వర్ టైజు మెంట్లకు) తయారుచేయు యంత్రములకూడ నిటీవల నేర్పరచిరి. హరికేన్‌లాంతరు తయారుచేయు యంత్రాలయముకూడ నిచ్చట నున్నది. ఇచ్చట మసీదుగోపురములు, మట్టిస్తంభము హిందూదేవాలయములు చూడదగినవి. ఇచ్చటి నుండి $2\frac{1}{2}$ మైళ్ళలో బౌద్ధగుహాలు గలవు.

## కిర్లోస్కర్‌వాడి

కరాడ్ స్టేషను నుండి 22 మై. 0-79 పై. రైలుచార్జి. ఇది ఒక కర్మాగారనగరము. ఇచ్చట కిర్లోస్కార్ బ్రదర్సుచే 1910లో నిర్మింపబడినవ్యవసాయపు పనిముట్లు, యంత్రములు తయారుగావించు కర్మాగారము గలదు. ఇది పదియకరముల విస్తీర్ణముగల ప్రదేశములో నిర్మితము. దీనిపట్టణ మందముగ విద్యుద్దీపములతో, నీటిపంపులతో, చక్కనిరోడ్లతో నిర్మించ బడినది. ఈఫ్యాక్టరీని చూచువారు రుండుటకు కిర్లోస్కార్ బ్రదర్సు బంగళా గలదు. అం దుండవచ్చును.

## సౌందత్తి

ఇది బెల్గాంజిల్లాలో బెల్గాంనగరము (BELGAUM) నకు 41 మైళ్ళలోను, ధార్వార్ నుండి 24 మైళ్ళలోను గలదు. సౌందత్తినుండి దాదాపు 2మై. దూరమున పరాస్ ఘర్ అను నొక పురాతనపుకోటయు, శిథిలములును దర్శనీయములు. సౌందత్తి (SAUNDATTI) నుండి 6 మైళ్ళ దూరమున 'యల్లమ్మ' అను అమ్మవారి దేవాలయము గలదు. ఈప్రాంతమున యల్లమ్మఅమ్మవారిని విశేషభక్తిశ్రద్ధలతో గొలుతురు. ఇట సాలుకు రెండు లేక మూడుత్సవములు జరుగును. దర్శనార్థము 30వేల యాత్రికులవఱకు వచ్చెదరు. సౌందత్తి లో చక్కని ధర్మశాల గలదు.

## నర్సోబావాడి

మార్గము :- కిర్లోస్కార్ వాడిస్టేషనునుండి మీరజ్ జంక్షన్ మీదుగా కొల్హాపూర్ లైనులో గల జైసింగ్ పూర్ (JAYASINGPUR)స్టేషనులో దిగవలెను. 40మై. దూరము 1-50 న. పై. చార్జి. అచ్చటనుండి 9 మై. దూరములో నర్సోబావాడీ యను దత్తాత్రేయక్షేత్రము గలదు. ఈ క్షేత్రము కృష్ణా, పంచగంగానదుల సంగమమందు గలదు. దేవాలయమునకు సమీపమున నదికి చక్కని ఘట్టము నిర్మింపబడి యున్నది.

ఉత్సవములు :- గురుద్వాదశి, దత్తజయంతి. మహాశివ రాత్రి, గ్రహణకాలములలో గొప్పఉత్సవములు జరుగును. ప్రతి శనివారము యాత్రికులు విశేషముగ వత్తురు.

వసతులు :- చక్కని ధర్మశాల గలదు. స్టేషనునుండి నర్సోబావాడికి టాక్సీలు, టాంగాలు, ఎద్దుబండ్లు దొరకును. ప్రతిసంవత్సరము లక్షమంది యాత్రికులీ క్షేత్రమును దర్శింతురు.

☞ తిరిగి జయసింగ్‌పూర్ చేరవలెను.

## కొల్హాపూర్ (KOLHAPUR)

దీనిని కరవీరపుర మందురు. జయసింగ్‌పూర్ నుండి కొల్హాపూర్ 22 మై. 0-79 న. పై. రైలుచార్జి. అష్టాదశశక్తి పీఠములలో నిది ఐదవది. ఇది సముద్రపుమట్టమునకు 1,800 అడుగులయెత్తున నున్నది. మహాలక్ష్మీ దేవాలయము చాల ప్రసిద్ధమైనది. అరేబియాసముద్రతీరము. పంచగంగానదీ తీరము. పూర్వ మిచ్చట బౌద్ధమతము వెల్లివిరిసినది. దీనికి తార్కాణము అమ్మవారి ఆలయముచుట్టు శిల్పము లున్నట్లును మట్టిలో పూడిపోయినట్లును 1800 సం॥ లో కనుగొనబడినది. అందున్న శాసనమును జూడ నిది అశోకునికాలమునాటిదని తెలియుచున్నది. ఇందు 250 ఆలయము లున్నవట. 1853 భూకంపమువలన ఆలయములు నేలమట్టమైనవి.

అమ్మవారిపాదుకలు బంగారపువి. అవి తీయ వీలగును. భక్తు లర్చించ దలచిన ఆ పాదుకలను బయటికి తీసి అర్చింప

జేసి తిరిగి అమ్మవారి కలంకరింతురు. ప్రతి మంగళవారము విశేషము. ఆలయములో సరస్వతి, మహాకాళీ మందిరము లున్నవి.

---

శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు - కొల్హాపూర్.



వసతులు :- స్టేషనుసమీపమున రహదారి బంగాళా; ధర్మశాలలు గలవు. [షహాపూర్‌లో] ఆలయము వెనుకనే యొకచిన్నధర్మశాల గలదు. సిటీబస్సుసర్వీసు గలదు. షుమారు స్టేషనునుండి ఆలయము 2మై. సిటీబస్సు 0-20. బస్సుస్టాండు నుండి ఆలయము ఫర్లాంగు. రిక్షాలు గలవు. ఆలయముపై కెక్కుటకు మెట్లు గలవు

సమీపమున చూడదగినవి:- షుమారు 5 మై. దూరములో నొకకొండమీద జటిబా లేక కేదార్‌నాథాలయము గలదు. ఈస్వామి గ్వాలియర్ మహారాజులకు కులదైవము. శివుని అవతారమందురు. 1880లో స్థాపించిన కళాశాల,

శ్రీమహాలక్ష్మి ఆలయము - కొల్హాపూర్.



ఆల్బర్టు ఎడ్వర్డు ఆస్పత్రి, మహారాజాగారి నూతనభవనము టౌన్‌హాలు, టెక్నికల్‌స్కూలు, రాంకల, కలంబ చెరువులు చూడదగినవి.

## గోకాజలపాతము

కొల్హాపురమునుండి మీరజ్ మీదుగా గోకారోడ్డుస్టేషనులో దిగవలెను. కొల్హాపూర్ నుండి గోకారోడ్డుస్టేషనుకు 89 మై. రూ 3-38 పై. చార్జి. స్టేషనునుండి జలపాతము 3½ మై. చక్కనిరోడ్డు గలదు. ముఖ్యముగ జులై నుండి సెప్టెంబరులోగా దర్శింపదగిన కాలము. గోకాపట్టణము 7½ మై. (స్టేషనుకు)

జలపాతమునకు సమీపమున గోకా కాటన్‌మిల్సు గలవు. ఈజలపాతవిద్యుచ్ఛక్తినుండి మిల్సు నడుపుటకు పవర్‌ను

దూద్‌సాగర్ జలపాతము - కాజిల్‌రాక్ స్టేషన్



ఉపయోగించుచున్నారు. రైల్వేలైను సుందరమైన సరస్సుల ప్రక్కగా పోవును. వేసవిలో జలపాతములో నీరు లేనప్పుడీసరస్సునుండి నీటిని సప్లయిచేసి యంత్రములను నడుపుదురు. ఈపట్టణము బొమ్మలుచేయుటలో ప్రసిద్ధమైనది.

గోకాక్‌స్టేషనునుండి యింకను పైకి వెళ్ళదలచినవారు కొండాజంక్షన్ మీదుగా 'దూద్‌సాగర్' జలపాతము చూచుకొనుచు-మార్మగోవా, అచ్చటనుండి 7 మై. సముద్రయానము చేసి పోర్చుగీసు-ఇండియా రాజధానియైన 'పంజిం' చేరవచ్చును. తిరిగి నేరుగ లోండా, మీరజ్ మీదుగా పూనా చేరవలెను. మార్మగోవానుండి పూనాకు 363 మై. రూ 13 చార్జి.

☞ తిరిగి పూనా చేరవలెను. పూనానుండి బొంబాయికి పోవు రైలుమార్గముననే ప్రయాణము సాగించవలెను.

## చిన్‌చ్‌వాడ (CHINCHVAD)

**మార్గము:-** ఇది పూనా బొంబాయిలైనులో పూనా నుండి 10 మైళ్ళదూరములో నొక రైల్వేస్టేషను. ఇచ్చట 'మోర్యాగోస్వామి' గారి సమాధి గలదు. ప్రతిసంవత్సరము నవంబరు నెలలో పెద్దయుత్సవము జరుగును. పూనాబొంబాయి ప్రాంతములనుండి చాలమంది యాత్రికులు వత్తురు.

డామ్ (**DAM**) :- ఇది యీస్టేషనునుండి 16 మైళ్ళు; బస్సు గలదు. ఇది ముల్‌షీవద్ద కలదు. ఈయది ప్రపంచమునందలి డాములలోనికెల్ల నెత్తైనదని చెప్పుదురు. ఈ డాము

సహాయమున తాతా కంపెనీ వారు హైడ్రోఎలెక్ట్రిక్ స్కీమును నడుపుచున్నారు. ఇందుండి తయారగువిద్యుచ్ఛక్తి బొంబాయిలోని కర్మాగారములకు పవర్ సప్లయిచేయును. తప్పక చూడదగినది.

## మాలావ్లి (MALAVLI)

మార్గము:- ఇది దేహూరోడ్డు స్టేషనునుండి 19 మైళ్లు ఉండును. ఇదియు నొకరైల్వేస్టేషను.0–65 న.పై.చార్జి. స్టేషను సమీపమున ప్రఖ్యాతివహించిన 'రవివర్మ ఫైన్ ఆర్టు లెతోగ్రాఫిక్ ప్రెస్సు' కలదు. దీని తిరువాన్‌కూర్ దేశస్థుడు ప్రఖ్యాతచిత్రకారుడు నగు రవివర్మ స్థాపించెను. బహురమణీయములైన రవివర్మపటములను చూడనివారుండరు. ఎందరెందరో వీరి చిత్రలేఖనమును గాంచి జీవితపరమావధిని బడసిరి.

భోజరాజగుహాలు:- ఇవి రవివర్మప్రెస్సునుండి సుమారొక మైలుదూరములో గలవు. ఇవి తప్పక దర్శింపదగినవి. ఈ గుహాలకుపైన 'లోహాగాడ్, విజాపూర్' అను రెండుమహారాష్ట్రికోటలు చూడదగినవి. స్టేషనునుండి మైలుదూరమున శానిటోరియము గలదు.

సూచన:- ఈ స్టేషనునుండి లోనావ్లాకు రైలుప్రయాణములో యాత్రికులు చూచుచుండిన 'లోహాగ్‌ఘుర్' అను కోటయు, భవనములును, కనిపించును. వీనిని పీష్వాలు కాారా

గృహములుగ నుపయోగించిరని చెప్పుదురు. కోటలో నొక దేవాలయము, మసీదు చూడదగినవి.

## లోనావ్లా (LONAVLA)

మార్గము:- మాలాన్లి నుండి 5 మై. 0-19 న.పై. చార్జి. రైలుస్టేషను గలదు. ఇచ్చట యోగాశ్రమ మొకటి గలదు. ఇది ప్రసిద్ధమైనది. దీనిని కువలయానందస్వామి స్థాపించెను. ఈ ప్రాంతములోనే 'ఇంద్రాయణీ' అనునది పుట్టినది.

వసతులు :- స్టేషనులో విశ్రాంతిగృహములు గలవు. మంచిహోటళ్ళు గలవు.

చూడదగినవి:- ఈస్టేషను 'బోర్ కనుమ' కు పైభాగమున గలదు. స్టేషనునుండి 2 మైళ్ళలో పట్టణమునకు నీటిని సప్లయిచేయు నొకపెద్దఅందమైన చెరువు గలదు. ఖోపోలీవద్దనున్న టాటాహైడ్రోవర్క్సు నీటిని సప్లయిచేయు 'భన్ గర్ వాడి, వాల్ వనో' అను రెండు పెద్దసరస్సులు దర్శనీయములు.

లోనావ్లాచుట్టుపట్ల అంతయు సుందరమైన అరణ్యము. యాత్రికు లిచ్చటికి సాధారణముగ వేసవికాలములో వచ్చి కాలముగడుపుచుందురు. ఇది వనవిహారములకు (PICNICS) అతిప్రధానమైనది. విద్యార్థులకు మహానందమును కల్పించి ప్రకృతిపాఠముల కెంతేని తోడ్పడును.

ఇచ్చటికి ఆరుమైళ్ళదూరములో కార్ల (KARLA) గుహలు గలవు. ఇవి బౌద్ధశిల్పమునకు ప్రఖ్యాతివహించినవి.

గుహాలనుండి కొండనుదాటి 3 మై. నడచిన 'షిరావతా డామ్' చేరవచ్చును. ఇదియు చూడదగినదే.

## కర్జాట్ (KARJAT)

మార్గము :- ఇది లోనావ్లానుండి 18 మై. రైల్వేజంక్షన్ స్టేషను. ఇది 'బోర్ ఘాట్'కు కొండక్రిందిస్టేషను. ఇచ్చటిప్రకృతి సౌందర్య మద్వితీయము. ఈరైల్వేలైను 1855లో ప్రారంభింపబడి 1863లో తెరువబడినది. ఇది 16 మై. పొడవు. ఈ కొద్ది పొడవులో 26 సొరంగములు, 8 పెద్ద వంతెనలు (Viaducts) పెక్కు చిన్న వంతెనలు గలవు. దానిబేసులెవెల్ 196 అడుగులు; దాని ఎత్తు 2027 అడుగులు.

దీనిని గూర్చి 1857లో బార్కలెదార (BARKELEY) ఇట్లు వ్రాసెను.

"Of their difficult and extensive nature, it will soon be hard to form a just conception, for the ground has been cleared of jungle and is now being levelled off. The almost inaccessible character of the mountain scarps is already well nigh obliterated along the line of Railway but all that has been overcome by our Engineers and Surveyors; and the triumph of their skill and exertion will stand recorded in the various reports, plans and sections which we have submitted to our directors and in the multitude of extraordinary cross sections which amount to nearly two thousand, and are, I believe, without a parallel in the whole range of engineering experience."

ఒకనాడీపర్వతమయప్రాంతము లెంతదుర్భేద్యములో ఎంతప్రదేశము నాక్రమించుకొనినవో ఈనాడు మనమూ హింపజాలము. ఎందుకనగ ఈప్రాంతములందలి కీకారణ్యములు నేలమట్టమొనర్పబడి, నేల సమతల మొనర్పబడినది. అయోమయమార్గము [రైలు] పోడుగునను కొండలను కొట్టి అత్యున్నతమగు ఏటవాలు పర్వతసానువులు కలిపివేయబడినందున, ఈపర్వతశ్రేణి ఒకనాడు ఎంతదుర్గమమో ఈనాడు మనము ఊహింపజాలము. కాని వాస్తుశాస్త్రజ్ఞులు, భూమానశాస్త్రవేత్తలు ఈపర్వతములను భేదించిరి. కార్యనిర్వాహకవర్గమునకు వారు సమర్పించిన నివేదికలు, ప్రకరణములు, పటములు, ఈనాటికిని వాస్తుశాస్త్రవేత్తల విజయచిహ్నములుగ ఒప్పుచున్నవి. సుమారు రెండువేలకు మించు అడ్డపరిచ్ఛేదములు వాస్తువిజ్ఞానానుభవపూర్వకముగ నిర్మింపబడినందున అపూర్వములు, అత్యద్భుతములుగ పరిగణింపబడుచున్నవి.

వసతులు:- స్టేషనువద్ద ధర్మశాల గలదు.

## నేరాల్ (NERAL)

బొంబాయికి వేసవివిశ్రాంతినగరమగు(MATHERAN) మథరాన్‌కు పోవు చిన్నరైలు జంక్షన్. (HILL STATION)

## శ్రీభీమశంకర్

మార్గము :- ఇది ద్వాదశజ్యోతిర్లింగములలో నొకటి. నేరాల్ జంక్షనునుండి 16 మైళ్ళుండును. బొంబాయినుండి

70 మై. పూనానుండి ఉత్తరదిశగా 43 మై భీమానది పుట్టుక స్థానమున గలదు. ఇది సెంట్రల్ రైల్వేలో నున్నది. నేరాల్ నుండి పోవు 16 మై.లో 10మై. ఎద్దుబండిమార్గము. అచ్చటి నుండి 6 మై. నడకప్రయాణము. ఇది కనతిమార్గము. అందుచే నేరాల్‌నుంచి 44 మై. 'తలేగావు' (TALEGAVU) స్టేష నులో దిగిన, ఇచ్చటినుండి బండిమీాద నేరుగ 24 మైళ్ళలో భీమశంకర్ చేరనగును.

ఇచ్చట శంకరమహాదేవుడు సహ్యాద్రిపై గలడు. ఇచటి నుండియే భీమానది పుట్టెను శివలింగమునుండి జలము బొట్లు బొట్లుగ పడుచుండును. మందిరసమీాపమున నానాఫర్నవీస్ నిర్మించిన రెండుకోనేళ్లు గలవు. చిన్నగ్రామముగూడ గలదు.

భీమశంకరాలయమునుగూర్చి వివిధాభిప్రాయ భేదములు గలవు. భీమశంకర్ అస్సామ్‌ప్రాంతమున కామరూపుజిల్లాలో గౌహాతిసమీాపమున గలదని శివపురాణగాధవలన తెలియు చున్నది. మరియొకచరిత్ర నైనిటాల్ ప్రాంతమున 'ఉజ్జనక్' పేరుగల పెద్దఆలయమని చెప్పును.

అట్లే మనఆంధ్రప్రాంతమున గోదావరిజిల్లాలోని భీమే శ్వరస్వామి ఆలయమును భీమశంకర్ అని అందురు. ఏది యెట్లున్నను అవకాశము గలిగినవారీమూడు క్షేత్రములనుగాని శక్తిలేనివారిం దేయొక్క క్షేత్రమునైనగాని దర్శింపనగును.

## అంబర్‌నాథ్ (AMBARNATH)

నేరాల్ నుండి 16 మై. రైలుచార్జి. 0–59 పై. ఇది వ్యాపార కేంద్రమేగాక తీర్థయాత్రాస్థలముకూడ. ఇచ్చట మూడు పెద్దమిల్లులు గలవు. 1. అగ్గిపెట్టెలు తయారుచేయు కర్మాగారము, 2. మొరార్జి కెమికల్ కంపెనీ, 3. ఉన్నిమిల్లు.

ఇచ్చటి నుండి మైలుదూరములో నొకగొప్ప శివాలయము గలదు. శివరాత్రికి గొప్పఉత్సవము జరుగును. ఇది చాల పురాతనమైన ఆలయము. ఇది 1060 ప్రాంతములో నిర్మించబడినట్లు శాసనములవలన తెలియుచున్నది. లింగము భూమిలో పాతుకొనియున్నది. దేవాలయపుగోడలపై అద్భుత శిల్పము గలదు. ఇట్టిశిల్పముగల ఆలయము బొంబాయిరాజధానిలో మరెచ్చటను లేదని చెప్పుదురు. ఈ ఆలయసమీపమున గల యొకగుహాయం దొకఋషీశ్వరుడు తపస్సుచేసెననియు, అనేకాద్భుతమహిమలు చూపెననియు చెప్పుదురు.

వసతులు :– విక్టోరియాటర్మినెస్ స్టేషన్ నుండి లోకల్ ట్రెయిన్ అంబర్‌నాథ్ వరకు నిత్యము పోవును. దానిపై వెళ్ళి స్వామిని దర్శించుకొని తిరిగి బొంబాయి చేరనగును.

## థానా (THANA)

అంబర్‌నాథ్ స్టేషనునుండి థానా 17 మై. రైలు చార్జి.0–59 పురాతనపు పోర్చుగీసువారి కోట యొక 'జైలు'గా మార్చ

బడినది. ఇందు 1000 మంది ఖైదీ లుండవచ్చును. చేతిపనుల పరిశ్రమ విశేషము. చాల చెర్చీలున్నవి. ఇచ్చటినుండి 'కన్నేరీ బౌద్ధగుహాలు' 6 మై. ఈ స్టేషనునుండి 1½ మై. దూరములో '(శ్రీ)గుంటలి' అను ఉత్సవము జరుగు ఆలయము గలదు. ఈ స్టేషనునుండి 4 మైళ్ళలో థానాపట్టణమునకు నీటిసప్లయి చేయు సరస్సు గలదు. భారతదేశమున రైలుబండి మొదటిసారి బొంబాయి నుండి థానావరకు 1853 ఏప్రియల్ 16వ తేదీన నడప బడెను.

వసతులు:- స్టేషనుకు సమీపములో రహదారిబంగళా, ధర్మశాలలు గలవు. బండ్లు, కార్లు స్టేషనువద్ద దొరకును.

## కల్యాణజంక్షన్ (KALYAN-JUNCTION)

☞ నాసిక్ వైపు వెళ్లువా రిచ్చట బండి మారవలెను.

## కుర్ల (KURLA)

బొంబాయికి నీటిసప్లయి చేయు పెద్దసరస్సు గలదు.

## దాదరు (DADAR)

ఇది రైల్వేజంక్షన్. వెస్టరన్ రైల్వేకు (Western Railway) వెళ్ళువా రిచ్చట మారవలెను. ఇచ్చట సెంట్రల్, వెస్టరన్ రైల్వేలవారి ఆఫీసులు గలవు. రెండుస్టేషనులమధ్య ధర్మశాల గలదు. ఇచ్చట రెండు పాటరీవర్క్సు, రెండు మొహార్ వనములు, ఉన్నిమిల్లులు, అద్దకపుమిల్లులు గలవు.

## బైకుల్లా (BYCULLA)

విక్టోరియాగార్డెన్స్ ఇచ్చటికి సమీపము. అందు ఆల్బర్టు విగ్రహము (Albert Statue) వస్తుప్రదర్శనశాల, జంతుప్రదర్శనశాల చూడనగును. ఇందు మిలిటరీబ్యాండు వాయించుచుందురు. మలబార్, కుంబాలాహిల్సుకు (Malabar, Cumbala Hills) వెళ్లువారును, మహాలక్ష్మి ఆలయమునకు వెళ్ళువారును బైకుల్లా స్టేషనులో దిగవలెను. విక్టోరియాటెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌గూడ స్టేషనుకు సమీపమున గలదు.

## బొంబాయి (BOMBAY)

బొంబాయి నేటి భారతదేశమున గల మహానగరములలో రెండవదని పేరుగాంచినది. ఇది విశాలమైనవీథులతోను, సుందరములైన మహాసౌధములతోను, విశాలారామములతోను కళకళలాడుచుండును. ప్రపంచమున గలవివిధజాతుల వారిని, వివిధ మతములవారిని, వివిధ వస్త్రాభరణముల ధరించువారిని మన మిందు గనుగొందుము.

1961 సం॥ జనాభా లెక్కల ననుసరించి బొంబాయి నగర జనాభా 41.52 లక్షలు. నగర వైశాల్యము 169 చ.మై. బొంబాయిలో 25 భాషలు వాడుకలో గలవు.

వివిధభాషలు మాట్లాడువారిజనసంఖ్య

మరాటి – 17.75 లక్షలు, గుజరాతీ – 7.93 లక్షలు, ఉర్దూ – 4 లక్షలు, హిందీ – 3 లక్షల 40 వేలు, కొంకణి–

193000, అరవము – 1 లక్ష 4 వేలు, తెలుగు – 98 వేలు, సింధీ – 95 వేలు, మళయాళం – 66 వేలు, కన్నడము – 83 వేలు, పంజాబీ – 54 వేలు, ఇంగ్లీషు – 49 వేలు, మార్వారీ – 16 వేలు, బెంగాలీ – 15 వేలు, తులు – 10 వేలు, పర్షియన్ – 3 వేలు, గోవనీస్ – 3 వేలు, నేపాలీ– 8 వేలు, ఒరియా – 1 వేయి, పోర్చుగీసు – 1 వేయి, చైనీస్– 1941. ఇతర భాషలు 13 వేలు. మొత్తం జనాభా 41.52 లక్షలు.

ఈ మహానగరమున 42 లక్షల జనాభా గలదు. సగటు వర్షపాతము 72 అంగుళములు. సగటు ఉష్ణోగ్రత 70 డిగ్రీలు. ఇందు వందలకొలది కర్మాగారములు గలవు. ఇది బొంబాయి స్టేటుకు ముఖ్యపట్టణము. ఇది 4 మై. వెడల్పును, 11 మైళ్ళ పొడవును కలిగియున్నది. ప్రపంచములో గల రేవుపట్టణము లలో బొంబాయి మూడవదిగా నిర్ణయించబడినట్లు తెలియు చున్నది.

చరిత్ర:– 300 సంవత్సరములకు పూర్వ మిప్పుడున్న మహానగర ప్రదేశము ముంబా అను నొకకుగ్రామముగ నుండె డిది. దీనిని 1534లో గుజరాత్ సుల్తాన్ పోర్చుగీసువారి కిచ్చెను. దీనిని 1661 లో పోర్చుగీసురాజు తనకొమార్తెను 2వ ఛార్లెస్కు కిచ్చి వివాహము చేయునప్పుడు కట్నముగ నొసంగెను. ఈపల్లె గ్రామముమీద ఆదాయము వచ్చుట లేదని దానిని 1668లో ఛార్లెస్ ఈస్టుయిండియా కంపెనీవారికి 10 పౌనుల బంగారము

నకు అద్దె (లీజుకు) కిచ్చెను. 1773 లో ఇది గవర్నర్ జనరల్ పరిపాలనక్రిందికి వచ్చి బొంబాయి రాజధానిగ మారెను.

వసతులు:- ట్రాములు, బస్సులు, టాక్సీలు, టాంగాలు విశేషముగ గలవు. లోకల్ రైళ్ళుగూడ గలవు. అనేక ధర్మశాలలు గలవు. బాడీ నల్లరంగు, టాపు పసుపుపచ్చనిరంగు కలిగియుండుట టాక్సీలకు గుర్తు. బస్సులకు ఇంగ్లీషు అక్షర క్రమమును, ట్రాములకు సంఖ్యాక్రమమును వాడబడుచున్నవి. సెంట్రల్ రైల్వేకు విక్టోరియాటర్మినెస్ స్టేషన్, వెస్టరన్ రైల్వేకు చెర్చిగేటుస్టేషను ముఖ్యమైనవి. పూర్వము బొంబాయిలో ఒక్కొక్క నెంబరు ట్రాముపై ఎంతదూరమైన 0-25 చార్జి. కావున ప్రయాణము తేలికగా నుండెడిది. ఇప్పుడట్లు గాదు.

బొంబాయి దేవాలయములలోని దేవతారాధనకు రోజుకు 17,000 రూపాయలు ఖర్చగును. బొంబాయి నగరములో మొత్తము 438 దేవాలయములు, 103 మసీదులు, 22 చెర్చిలు, 18 పార్సి అగియారీలు, 8 జైనదేవాలయములు, 1 బుద్ధవిహారము గలవు.

పార్సి అగియారీలలో ప్రతిరోజు సగటున 150 పౌనుల మంచిగంధపుచెక్క సుగంధధూపముకొరకు వినియోగింపబడును. అనగా రోజుకు 500 రూపాయల విలువచేయు చెక్క. హిందూ దేవాలయాలలో 2,00,000 సంధ్యాదీపాలను వెలిగించుటకు నెయ్యిగాని, నూనెగాని మొత్తము రోజుకు 15 మణు

గులు అగును. దీని వెల 1500 రూపాయలు. 4000 రూపాయల వెలగల 20,000 కొబ్బరికాయలు, 4000 రూపాయల పుష్పాలు ప్రతిదినము దేవతారాధనలకు ఉపయోగింతురు. నేటి ధరలను బట్టి యివి యింకను పెరిగియుండును.

చెర్చిలలో ప్రార్థనా వేదికల అలంకరించుటకు 500 పెద్దపెద్ద కాండిల్స్ వేదికపయి ఉంచబడుచున్నవి. సగటున రోజుకు ఇది రూ. 300 లు.

అన్ని ప్రార్థనాలయాలలోను సామాన్యముగ వాడునది అగర్ బత్తీ. బొంబాయినగరములో జాతిమత విచక్షణ లేకుండ

---

☞ క్రిందివరుస నెంబర్లు ప్రక్కపటములోని నెంబర్ల వివరమును తెలుపును.

1. బల్లార్డు పెయిర్, 2. బల్లార్డు ఎస్టేటు, 3. సెంటుథామస్ కెతిడ్రిల్, 4. ఫోరాఫౌంటెన్ (వ్యాపారకేంద్రము), 5 ప్రిన్సి ఆఫ్ వేల్సు మ్యూజియము, 6. తాతా ఇన్‌స్టిట్యూట్, 7 గేట్‌వే ఆఫ్ ఇండియా, 8. తాజ్‌మహల్‌టహోల్ (1903, 9. బొంబాయి సెక్రటరేట్ (Secretariat) (1914-18), 10. రాజబాయి టవర్, 11. హైకోర్టు, 12. చెర్చిగేట్, 13. బ్రాబ్రోన్ స్టేడియం (1937) 14. స్పోర్ట్సుక్లబ్, 15. ఎక్వేరియం, 16 యోగాకేంద్రము, 17. చౌపాట్టిబీచ్, 18. మలబార్‌హిల్సు, (కమలానెహ్రూ), ఫిరోజషా మెహతా పార్కులు, 19. పార్సీ టవర్ ఆఫ్ సైలెన్సు, 20. బీచ్ కానడీ స్విమ్మింగు పూల్సు, 21. మహాలక్ష్మి ఆలయము, 22. హాజి సమాధి. 23. రేస్‌కోర్సు, 24. బౌద్ధాలయము, 25. విక్టోరియా గార్డెన్సు (జంతు ప్రదర్శనశాల, వస్తుప్రదర్శనశాల), 26. జవ్హేరీబజారు, 27. క్రాఫోర్డుమార్కెట్టు, 28. మ్యూనిసిపల్ కార్పొరేషన్ (1889), 29. విక్టోరియా టెర్మినస్ (సెంట్రల్ రైల్వే-1929), 30. జెనరల్ పోస్టాఫీస్.



బొంబాయి
రేడియో క్లబ్
అబ్జర్వేటరి

మొత్తము 600 పూజాలయాలలోను, 90,000 మంది ప్రజలు 4,00,000 వెలగల ఊదుబత్తీలను వాడుచున్నారు. దీనికిగాను 3000 రూపాయ లగును.

జైన దేవాలయములలో కుక్కలకు, పావురాలకు ఆహారము వేయుటకు 7 మణుగుల పిండి, 8 మణుగుల గింజలు వినియోగించుచున్నారు. వీని వెల రోజుకు 350 రూపాయలు.

దేవాలయములలో విగ్రహాలముందు పైసలు వేయుట ఆచారము. నగరములోని పూజారులు రోజుకు 2695 రూపాయలు వసూలు చేయుచున్నారు.

మొత్తాన ఒక్క బొంబాయినగరములో రోజుకు 17000 రూపాయలు, అనగా నెలకు 5,00,000 రూపాయలు దేవతాప్రీత్యర్థము వ్యయమగుచున్నవి. ఇది బొంబాయి ప్రజల ఆస్తిక బుద్ధిని తెలుపుచున్నది.

శ్రీ వేంకటేశ్వరాలయము:- పనస్ వాడిలో గలదు. దక్షిణాది ఆలయము. సహస్రనామము 2-00, అష్టోత్తరము 1-00, అష్టావింశతినామార్చన 0-50, హారతి 0-20 తిరుమంజనం, రూ25/- నిత్యము సేవాకాలము, గోష్ఠి జరుగును. యాత్రికులకు గదులు గలవు.

శ్రీలక్ష్మీనారాయణాలయము:- ఇది వేంకటేశ్వరాలయమునకు సమీపముననే గలదు. ఇది విశాలమైన జనసమ్మర్దము

గలిగియుండును. పాలరాతిని గహాను. బహుదివ్యముగ అలంకరించి హారతు లిత్తురు. ఇందు సత్రముకూడ గలదు.

మహాలక్ష్మి ఆలయము :- ఇది అరేబియా సముద్రతీరమున కుంబళ్లాకొండకు వాయువ్యమూలగా గలదు. అనేకులు వచ్చి దర్శించి దేవీపూజ గావించి పోవుచుందురు. ఇచ్చటికి సమీపముననే యొక పెద్ద మసీదుకూడ గలదు.

శ్రీ గౌడియామఠము :- గుల్లియాన్ దాస్ బిల్డింగు, గోవల్లాయి టాంకురోడ్డు, బొంబాయి-26. Gulliandas Building. Gowalia Tank Road, Bombay-26.

బాబుల్‌నాథాలయము :- ఈ యాలయముపై కెక్కిన బొంబాయినగరదృశ్యము గాంచనగును. ఇది మలబార్ హిల్సు

శ్రీ లక్ష్మీనారాయణాలయము



మీాద 1900 సం॥న నిర్మించబడినది. దీని నొకయాత్రాస్థలముగ పరిగణించెదరు.

ముంబాదేవిఆలయము :– ముంబాదేవి గ్రామదేవత. దీనినిబట్టియే కాలక్రమమున ముంబాయి బొంబాయిగ మారినది.

బొంబాయిఆధ్యాత్మిక కేంద్రము: (The Bombay Spiritual Centre) } 2, LABURNUM ROAD, GAMDEVI, Bombay - 7

1. ఆధ్యాత్మికగ్రంథములు, పత్రికలు తెప్పించి పఠనాలయము నెలకొల్పుట. 2. ఏకాంతముగ కూర్చుండుసాధకులకు విశ్రాంతిగదుల నేర్పరచుట. 3. భారతదేశము నాల్గుమూలల నుండి సాధుమహాత్ముల నాహ్వానించి వారితో సంబంధబాంధవ్యముల నెలకొల్పుట.

హిందూదేశపు ముఖద్వారము : The Gateway of India : ఇది Apollo Bunder లో గలదు. ఇందు గవర్నమెంటు ఆఫీసర్లు దిగుదురు. దీనిలోని శిల్పము మహాద్భుతముగా నుండును. 1911 ఐదవజార్జిచక్రవర్తిగారును మేరీరాణీగారును భారతదేశమునకు వచ్చినప్పుడు వారిగౌరవార్థ మీాయది నిర్మింపబడినది. Apollo Bunder అను రేవు మహాసుందరముగ నుండును. నగరవాసులు, పరదేశీయులు సాయంసమయమున గాలికొరకు షికారువత్తురు. ఈదృశ్యము యాత్రికుని మనస్సున స్థిరముగ నిల్చిపోవును. ఇచ్చటినుండి సముద్రముపై వచ్చుచు

పోవుచుండు స్టీమర్లు, లాంచీలు ఆనందమును కలిగించును. ప్రపంచమునందలి అన్ని జాతులకు సంబంధించిన ప్రజలు వివిధ వేషభాషలతో విహరించుచుండుటచే నీ నగరము ప్రపంచజాతి సమ్మేళనస్థానముగ గనిపించును. సాధారణముగ పూర్వము మన దేశమునకు వచ్చు నైరోపాయుల నిచ్చటనుండియే ఆహ్వానించెడివారు. 1948 లో చివరిసారిగా ఇంగ్లీషు సైన్యము భారత దేశమునుండి తిరిగి వారి దేశమున కిచ్చటనుండియే వెళ్ళెను. ఈకట్టడము 16వ శతాబ్దపునమూనా ననుసరించి నిర్మించిరి.

ప్రిన్సు ఆఫ్ వేల్సు మ్యూజియం:- (సర్వవస్తుప్రదర్శనశాల) (Prince of Wales Museum) ఇది Esplanade Road ఎస్ప్లనేడ్ రోడ్డు దక్షిణపుకొనన గలదు. 1905 న

బొంబాయినగరమున నొక పెద్దబజారు



ఏడవ జార్జి భారతదేశమునకు యువరాజుగా వచ్చినప్పుడు దీనిశంకుస్థాపనము గావించెను. ఇందు కళ, శిల్పము, నాచురల్ హిష్టరీకి సంబంధించిన వన్నియు నుంచబడినవి. దీనిచుట్టు చక్కనిపార్కు గలదు. ఇది ప్రతిదినము ఉ॥ గం. 10-0 నుండి, సా॥ గం. 6-0 వరకును (సోమ, గుడ్ ఫ్రైడే, స్వాతంత్ర్యోత్సవ దినము, క్రిస్టమస్ దినములలో తప్ప) తెరచియుంచుదురు.



ప్రిన్స్ ఆఫ్ వేల్సు మ్యూజియం

పురమందిరము:- (Town Hall ఇది ఎల్ఫిన్‌స్టోన్ సర్కిల్ (Elphinstone Circle) కు తూర్పు వైపున గలదు. ఇది 1833 లో నిర్మింపబడినది. లోపలనున్న పెద్దహాలును సభలకు వినియోగింతురు. అనేకవిగ్రహములుగలవు. గ్రంథాలయముగూడ గలదు. ఈ టౌను హాలుకు వెనుక పోర్చుగీసు

వారి చెర్చి గలదు. ఇది 17వ శతాబ్దిలో నిర్మించబడినట్లు తెలియుచున్నది. సరిగ ఒంటిగంటకు కాలమును తెలుపుగంట మ్రోగును. ఇచ్చటనే జెండాల నెగురవేయు నొకయేర్పాటు గలదు. (Flag Staff) దీని నుండి జెండాల నెగురవేసి ఓడలకు గుర్తులను తెలియజేయుదురు.

చిత్రపటసంగ్రహము:- (Art Gallery) చూడదగినది. జహాంగీర్ నగరమందిరము.

రాజబాయి టవర్:-(Rajabai Tower) ఇది యూనివర్ సిటీభవనమున గలదు. ఇది చాల అందమైనది. ఇది దాదాపు 260 అడుగుల ఎత్తున గలదు. మొదటిఅంతస్తులో నున్న విశ్వవిద్యాలయగ్రంథాలయములోనుండి యీగోపురమునకు వెళ్లు మార్గము గలదు. ఈగోపురముపై కెక్కిన బొంబాయినగరమంతయును కనబడును. ఇది యొక ధనికవర్తకునిచేత గట్టబడెను. దీనిపై కెక్కుటకు 0-20 చెల్లింపవలెను. దీనిపై కెక్కుటకు ప్రతిదినము ఉదయము 11-0 గంటలనుండి సాయంకాలము 5-0 గంటలవరకు తెరపిచ్చెదరు.

Marine Drive :- ఇది సముద్రతీరమున 2 మై. పొడవున మలబారుకొండలవద్ద అంత్యమగును. ఇది 25 సం॥ల క్రిందట నిర్మించబడినది. ఒకేమాదిరిభవనములు నిర్మింపవలెనను నియమముచే ఆవిధముగ నిర్మాణముచేసిరి. అభవనము లందముగ



విక్టోరియా టెర్మినస్ రైల్వేస్టేషన్



రైల్వే ఆఫీసు భవనములు

నున్నవి. మలబారుకొండనుండి చూచిన రాత్రులం దిది నగరాపూర్వరత్నకంఠహారమువలె గనుపించును.

చెర్చిగేటు స్టేషన్ :- Western Railway Local trains ఇచ్చట నిల్చిపోవును. ఈ స్టేషన్ సమీపమున రైల్వే ఆఫీసులు గలవు.

విక్టోరియా టెర్మినస్:- (The Victoria Terminus) ఇది సెంట్రల్ రైల్వేవారి ప్రధానమైన స్టేషన్. ఇందు 13 ప్లాటుఫారములు గలవు. అందు లోకల్ ట్రైన్సుకు 9 ప్లాటుఫారములు, మెయిన్ లైన్సుకు 4 ప్లాటుఫారములు గలవు. రైలువేళల చూపుబోర్డు తనంతటతానే ఆయా వేళలు మార్పుచేయుచుండును. దర్శనీయము.

చౌపత్తి:- (Chowpathy) మలబారుకొండ క్రింది భాగమునను, సముద్రతీరమునను (Marine Drive) ఉత్తరమునను బీచి గలదు. ఇచ్చట పెద్దసభలు జరుగును. చల్లగాలి కొరకు పట్టణవాసు లిచటకే వత్తురు. బఠాణ్లు, మిఠాయి అమ్మువా రుందురు. ఈ ప్రాంతము హాయిని గొల్పుచుండును.

ఆర్థర్ క్రాఫర్డు మార్కెట్టు:- (Arthur Crawford Market) ఇది బొంబాయిలోనున్న పెద్దబజారు. ఇది కార్నాక్ (Cornac) రోడ్డు, హారన్‌బీ రోడ్డు కలియుచోట గలదు. ఇచ్చట అన్ని వస్తువులు లభించును. ఇది 1871 లో నిర్మించ బడెను. పండ్లు, కూరలు, మట్టిపాత్రలు కొనుటకు ఉదయము

వనే అనేకులు వచ్చుట చూడ వేడుకగా నుండును. ఇదిగాక బొంబాయి స్వదేశీ కో ఆపరేటివ్ స్టోర్సు, బొంబాయి గృహ పరిశ్రమల ఎంపోరియం, కాశ్మీర్ ఆర్టు ఎంపోరియం గలవు. ఇచ్చట ఒకే ధర లుండును.

విక్టోరియా గార్డెన్సు :- ఇది పరెల్ (Parel-road) రోడ్డులో గలదు. దీని గేటువద్ద గడియారపు గోపురము, విక్టోరియా, ఆల్బర్టు మ్యూజియములు గలవు. జంతుప్రదర్శన శాల దీనికి తూర్పున గలదు. బొంబాయికి వచ్చిన ప్రతి యాత్రికుడు దీనిని చూడ మఱువరాదు. ఇది హారన్ బీ రోడ్డులో గలదు. పిల్ల లేనుగులమీదను, ఒంటెలమీదను స్వారిచేయుటకు

మలబార్ హిల్సునుండి నగరదృశ్యము



0–15 పైసలు చార్జి గలదు. ప్రతిరోజు సా॥ 3–0 నుండి 5–0 వరకును, సెలవుదినములలో ఉ॥ 7–30 నుండి 9–30 వరకును స్వారి ఏర్పాటుచేయుదురు.

ఆల్బర్టుమ్యూజియం:– సోమవారమున, కొన్ని సెలవు దినములలోను మూసియుండును. బుధవారము స్త్రీలకు, పిల్లలకు, (విద్యార్థి గ్రూపులకు) దీనిని దర్శింప నేర్పరచిరి.

ప్రేలాడువనములు:– (Hanging Gardens) ఇవి మలబారు హిల్సులో పెంచబడినవి. బొంబాయి సిటీరిజర్వాయర్ పై నిర్మించబడినవి. ఇచ్చటినుండి కూడ బొంబాయినగర దృశ్యము చక్కగ గాంచనగును. మలబార్ హిల్సునుండి రాత్రులందు బొంబాయి పట్టణము విద్యుద్దీపముల కాంతిలో మనోహరమై చూడనగును.

హైకోర్టుభవనములు :– ఇవి మేయో (Mayo Road) రోడ్డులో గలవు.

పరేల్ : (Parel) ఇచ్చట వెస్టర్న్, (Western) సెంట్రల్ (Central) రైల్వేలవారి పెద్ద లోకోమోటివ్ కర్మాగారములు గలవు. మొదటిది ఎడమచేతివైపున, రెండవది కుడిచేతివైపున గలవు.

ఎలక్ట్రిక్ రైలు:– కుర్లా (Kurla) బొంబాయిమధ్యలో మొదటిసారిగా ఎలక్ట్రిక్ రైలు 1925 ఫిబ్రవరి 3–తేది ప్రారంభ

మాయెను. అట్లే బొంబాయి పూనాలమధ్య 1929 నవంబరు 5-వ తేదీన ప్రారంభమాయెను.

దాదర్, మాతుంగలు విశేషించి ఆంధ్రు లుండు భాగములు. ఈరెండును బొంబాయికి శోభను కలిగించుచున్నవి.

స్టీమరులో వెళ్ళి చూడదగిన స్థానములు :-

యురాన్ :- (Uran) విహారమునకు వెళ్ళదగిన ప్రదేశము. జంతుప్రదర్శనశాలలో నొకపార్కు గలదు. ఇచ్చట నుండుటకు ముందుగా అనుమతి పొందవలెను.

నాహావా:- (Nahava) స్టీమరుమీద 10 మైళ్ళు పయనింపవలెను. ఇచ్చటికి వెళ్ళుటకు అలెగ్జాండ్రియాడాక్ నుండి బయలుదేరు స్టీమర్ లో వెళ్ళవలెను. ఇందనేకసంస్థలు, వైద్యశాల, ఆరోగ్యశిబిరము గలవు.

పాలి:- (Pali) ఇది 22 మై. స్టీమరులో వెళ్ళవలెను. ధర్మతార్ నుండి పాలీకి బస్సుసర్వీసు గలదు. పాలివద్ద మూడు వేడి నీటిబుగ్గలు గలవు. డాకుబంగళా గలదు. భోజనవస్తువులు దొరకును.

ఎలిఫెంటాగుహాలు:- ఇవి హార్బరునుండి స్టీమరులో పోయిన 6 మైళ్ళదూరములో గలవు. వీనిని చేరుటకు అలెగ్జాండ్రియా డాక్సునుండి స్టీమరులోగాని అపోలోబందర్ నుండి మోటారులాంచిమీదగాని చేరవచ్చును. లాంచీలు గలవు.

ఒక్కొక్కరికి రూ 10/- (ఫోన్ నెంబరు 32446) ముందుగ తెలిపిన టూరిస్టుఆఫీసర్ గారు లాంచిలయేర్పాటు చేయగలరు. లాంచి రేట్లు: ఒక్కరు లేక యిద్దరకు రు 35-00; ముగ్గురకు రు 40-00; నలుగురకు రు 50-00; ఐదుగురకు రు 60-00; ఆరుగురి నుండి 21రు వరకు రు70. ఇవి ముఖ్యముగ 5 గుహాలు. ఈగుహాలు 8-వ శతాబ్దమునాటివి. ఇవన్నియు ఒకేరాతిలో తొలువబడినవి. ఈ గుహాలద్వారా ప్రదేశమునుండి బొంబాయి హార్బరుయొక్క, దాపు చుట్టుప్రదేశముల యొక్క సుందర దృశ్యములు గాంచనగును.

వీనికి 'ఎలిఫెంటాగుహా' లను పేరు పోర్చుగీసువారు పెట్టిరి. వారు స్టీమరు దిగు ప్రదేశములో నొకపెద్ద యేనుగు విగ్రహ ముండుటచేత వీని ఆ పేరున బిలువజొచ్చిరట. నేడా యేనుగువిగ్రహ మచ్చటినుండి విక్టోరియాగార్డెన్సుకు తేబడినది. దీనినే మన పురాణములలో బాణాసురపుర మందురు. ఈ పట్టణమును బాణాసురుడు పరిపాలించినప్పుడు 3 గంటల కాలము బంగారువర్షము కురిసినదనియు అందువలననే దానిని 'సంతోపురి' అనియు అందురు.-అనగా బంగారుద్వీపము. ఇచ్చటి మొదటిగుహాలలో పెద్దది 130 అ॥ పొడవు గలిగియున్నది. అందు త్రిమూర్తివిగ్రహ మున్నది. ఇది 19 అంగుళములెత్తు గలది. దీనినిగూర్చి సోదరి నివేదిత యిట్లు వ్రాయుచున్నది.

Says Sister Nivedita- "How splendid is the approach to the great reredos in three panels that

takes up the whole back wall of the great cell! And in the porch, as we enter this Central Chamber, how impressive are the carvings to right and left! On the left in low relief is a picture representing Shiva seated in meditation ... on our right is another low relief of Durga, throwing herself into the universe in God-intoxication. Behind her the very air is vocal with saints and angels chanting her praises .. And we hold our breath in astonishment as we look and listen, for here is a freedom of treatment never surpassed in art, combined with a message like that of medieval Catholicism."

"ఈ మహాబిలమునకు వెనుకభాగమున గలగోడ అపురూపశిల్పసంపదతో నొప్పారుచు మూడువిధములగు చట్టములలో నమర్చబడి బల్లపరుపు అద్దమువలె ప్రతిబింబించుచున్నది. మూలవిరాట్టుకు వెనుకగల శోభాయమాన మగు నీప్రదేశమును సమీపించుట పరమానందకరము. ఆవరణమధ్యమందలి ముఖమంటపమున కుడి, ఎడమల గల శిల్పచిత్రములు మనసున గాఢముగ హత్తుకొనును. ఎడమభాగమున పద్మాసనాసీనుడై యోగముద్రాంకితు డగుపరమశివుడు, కుడిభాగమున భక్తిపారవశ్యమున తన్మయత చెందిన దుర్గామాతయు మాతృశ్రీకి వెనుకభాగమున స్తోత్రము లొనర్చు దేవర్షిగణములు — దర్శనీయములు. రాగ, తాళ, లయయుత మగు

వారి కంఠస్వరముతో అచ్చట ప్రతిధ్వనించుచున్నట్లుల తోచును. ఈగంభీరశిల్పమును జూచుచు, సంగీతధ్వనుల వినుచు, మనము సంభ్రమాశ్చర్యముల నొకమారు నిట్టూర్పు విడువకుండ లేము. మధ్యయుగములవారు తాము సృష్టించిన సజీవవిగ్రహములచే పరమధర్మములను ప్రబోధించుచున్నారు."

రాచనగరు పొలిమేరల గాంచినంతనే రాజధానిరామణీయకత అపూర్వమని తోచగలదు. ప్రాచీనాంగ్లేయుల నగరనిర్మాణవైఖరులు అచటనచట గోచరించినను హైందవులనగరనిర్మాణ నైపుణ్యము ప్రపంచమానవ నాగరికతలందు తలమానికమే.

బొంబాయిఅభివృద్ధి :– 1898 లో బొంబాయిఅభివృద్ధి సంఘము (The Bombay Improvement Trust) పట్టణాభివృద్ధి కార్యక్రమమును ప్రారంభించినది. చాలచురుకుగ, ఉత్సాహముతో పనిచేసినది. దీనిని 1933 అక్టోబరులో మునిసిపాలిటీతో కలిపిరి. ఈట్రస్టు చేసిన ముఖ్యమైన పనులు 1 కోటి 20 లక్షల చ. గ. స్థలమును ఎక్వాయిర్ చేసెను. 60 మై. రోడ్లువేయించెను. 7 లక్షల చ. గ. ఆటస్థలము సంపాదించెను. 12 వేల చెట్లను నాటెను. 1,332 ఎకరముల స్థలమును మెరక చేసెను. 50 లక్షల వ్యయముతో 10,000 గదులను నిర్మించెను.

1897-98 లో మొదటిసారిగా బొంబాయికి మోటారు కారును, 1911 లో మోటారుటాక్సీలును ప్రారంభమయ్యెను. 1874 లో గుఱ్ఱపు ట్రాముబండ్లును, 1907 లో ఎలక్ట్రిక్ ట్రాము బండ్లును ప్రారంభమయ్యెను. బొంబాయిలో 1911 లో విమానము మొదటిసారిగా ఎగురప్రయత్నము జరిగినది. బొంబాయి జహూ, (JUHU) విమానాశ్రయమున బొంబాయి పట్టణమును చూపుటకు విమానాలు గలవు. రూ. 10-00 కొద్ది దూరమునకు, రు. 25-00 పట్టణమంతయు త్రిప్పుటకు.

కార్పొరేషన్ భవనము



బొంబాయిపట్టణమున చూడదగినవి.

1. విహార్ సరస్సు :- బొంబాయికి నీటిని సప్లయిచేయు సరస్సు. ఇది విహారమునకు వినోదముగ నుండును.

2. కన్హేరిగుహాలు :- (KANHERI) ఈ గుహాలను చేరుటకు ఎలక్ట్రిక్ రైల్వేలైనులోనున్న బోరివ్లి (Borivli) అను స్టేషనునుండి ఒక్క మైలు పోవలెను. ఇది బొంబాయినుండి 25 మైళ్ళు.

3. జోగేశ్వరీగుహాలు, మండపేశ్వరగుహాలు, జోగేశ్వరీఆలయము, వేడినీటిబుగ్గలు, రామేశ్వరాలయము మొదలగునవి బస్సెయిన్ (BASSEIN) రైల్వేస్టేషనునుండి 18 మై. లో చూడనగును. బండ్లు బస్సులు కలవు

4. విర్మాల :- ఇది హిందూ పుణ్యక్షేత్రము. ఈ స్టేషనుకు సమీపమున కలదు. సుప్రసిద్ధమైన ఆలయము కలదు. కార్తికమాసములో గొప్ప ఉత్సవము జరుగును.

జూహూ బీచ్ :- (JUHU BEACH) ఇది బొంబాయికు ఉత్తరముగా 13 మైళ్ళదూరములో నున్నది. దీనిని చేరుటకు ఎలక్ట్రిక్ రైల్వేలైనులో నున్న సన్ తాక్రుజ్ (Santa Cruz) స్టేషనులో దిగవలెను. అచ్చటనుండి టాక్సీలు, బస్సులు కలవు. భోజనశాలలు మొదలగు వసతులు కలవు.

గోరేగాన్ :- (GOREGAON) ఇది పాలకేంద్రము. (Milk Colony) Marine Lines రైల్వే స్టేషనునుండి Electric Train లో మొదట గోరేగాన్ స్టేషను చేరనగును. 0-50 రైలుచార్జీ యగును. అచ్చటినుండి 0-15 టిక్కెట్టుతో

పాలకేంద్రమును చేరవచ్చును. మనప్రయత్నము లేకయే పాల డబ్బాలను వేడినీటిలో శుద్ధగావించుట, పాలసీసాలు వాని యంతట అవియే వరుసగా నడిచి వెళ్ళి శుద్ధములగుట, అవి యొకపాలధారవద్దకు వెళ్ళి నిలబడుట, ఆధార ఆసీసాలను పాలతో నింపుట, నిండినసీసా వేరొకచోటికి వెళ్ళుట, అచ్చట మరియొక యంత్రము కార్కు వేసి సీలుచేయుట, అచ్చటినుండి అవి ఒకస్టోరుగదిలోనికి నడచుట గాంచిన నవి అచేతనములా, చేతనములా యని ఆశ్చర్యము గలుగును. ప్రేక్షకులు వందల కొలది వత్తురు. బొంబాయికి వెళ్ళు ప్రతివారును పాలకేంద్రమును తప్పక దర్శింపవలెను.

ఆంధ్రసమాజము:- మాతుంగ, దాదరులమధ్య గలదు. ఆస్తికసమాజము. దక్షిణాదిసంప్రదాయముల ననుసరించి చక్కని ప్రచారము గావించుచున్నారు.

☞ బొంబాయినుండి ద్వారక నేరుగ వెళ్లదలచువారు పశ్చిమరైల్వేలైను మీద దాదర్ స్టేషనునుండి రైలు మారవలెను. అచ్చటనుండి నేరుగ అహ్మదాబాదువైపు ప్రయాణము చేయవలెను; లేదా కళ్యాణ్ మీదుగా నాసిక్, ఎల్లోరా, అజంతాగుహలు, చూచుకొనుచు, ఓంకారేశ్వర్, ఉజ్జయినీ, డాకోర్ చూచుకొనుచు, అహ్మదాబాదు చేరి సౌరాష్ట్రములో ప్రవేశించవచ్చును.

## సూరత్ (SURAT)

మార్గము :- ఇది బొంబాయినుండి అహ్మదాబాదు లైనులో 163 మై. వెస్ట్రన్ రైల్వే. ఛా 6-16 పై. రైల్వే

చార్జి. ఇది తపతీనదీతీరమున గలదు. తపతీసాగరసంగమ మిచ్చటికి 14 మై. మాత్రమే. మొగల్ సామ్రాజ్యములో నిది మక్కాకు వెళ్లుయాత్రికులకు ముఖద్వారముగ నుండెడిది. గొప్ప రేవుపట్టణముగకూడ నుండెను. ఇచ్చట కోటీశ్వరులు గలరు. ఈపట్టణము చుట్టు $5\frac{1}{2}$ మై. కోటగోడ 12 ద్వారములతో నిర్మింపబడియున్నది. ఇది జిల్లాకు ముఖ్యపట్టణము.

వసతులు:- టాంగాలు, కార్లు, బస్సులు, బంక్లు గలవు. హోటళ్ళు విశేషముగా గలవు. డాకుబంగళాలు గలవు.

చూడదగినవి:- నర్మదానది. (నదీతీరమున నున్నపురాతనపుచెర్చిపై కెక్కిన పట్టణ మంతయు కనబడును.) స్టేషన్ రోడ్డులో నున్నజంపూక్లాకెటవర్, విక్టోరియాగార్డెన్స్, ప్రిన్స్ ఆఫ్ వేల్సుగార్డెన్స్, హోప్ సర్కిల్ గార్డెన్స్, మ్యూజియం.

## బ్రోచ్ (BROACH)

మార్గము :- ఇది సూరత్ నుండి 37 మైళ్ళు. 1-44 పై. చార్జి. ఇది గుజరాత్ కు దూది ఎగుమతిచేయు పెద్దకేంద్రము. చాలమిల్లులు గలవు. ఇదికూడ నర్మదాతీరమున గలదు.

వసతులు:- బంక్లు, కార్లు, బస్సులు, గలవు. సమీపమున నే ధర్మశాల గలదు.

చూడదగినవి:- నర్మదానది, కోటగోడ, జుమ్మామసీదు, నర్మదపై వంతెన, దాదాబాయిగార్డెన్సు [స్టేషను ఎదుట]

గాంధీరోడ్డులో నున్న అలెగ్జాండ్రియా గార్డెన్స్, ఆనీబీసెంటు గార్డెన్స్, మ్యూజియం, టవర్ ఆఫ్ సైలెన్సు.

సకిల్ తీర్థము:- ఇది బ్రోచ్ నుండి 10 మై. అన్ని వసతులు గలవు. యాత్రికులు విశేషముగ వెళ్లుచుందురు. ఇదియు నర్మదాతీరము. 1 మై. దూరమున నర్మదమధ్యలో [ద్వీపము] కబీరుపంటినుండి మొలకెత్తిన వటవృక్షము గలదు. దీనిక్రింద 10 వేలమంది కూర్చుండవచ్చునట.

## భడ్‌భూట్ (BHADBHUT)

ఇది బ్రోచ్ నుండి 8 మై. బండ్లు పోవును. ఇది యొక యాత్రాస్థలము. ఇది నర్మదానది కుత్తరతీరమున గలదు. ఇచ్చట భటేశ్వరమహాదేవు శివాలయము గలదు.

## బరోడా (BARODA)

మార్గము :- బ్రోచినుండి 44 మై. 1-66 పై. చార్జి. బొంబాయి-రత్లాంసెక్షన్‌లో లేదా బొంబాయి అహ్మదాబాదు సెక్షన్‌లో బ్రాడ్ గేజీలో వెస్టర్న్ (Western Railway) రైల్వేలో గలదు. బొంబాయినుండి 244 మై. ఇది విశ్వామిత్ర నదీతీరమున గలదు. బరోడాస్టేటుకు ముఖ్యపట్టణము.

వసతులు :- బండ్లు, కార్లు, గలవు. (శ్రీ) దామాజీరావు ధర్మశాల స్టేషనుకు ఎదురుగ నున్నది.

చూడదగినవి:- 1. లక్ష్మీవిలాస్ ప్యాలెస్, 2. జంతు ప్రదర్శనశాల (ZOO) 3. మ్యూజియం, 4. పబ్లిక్ పార్కు, 5. ప్రతాపవిలాస్, 6. ఓరియంటల్ ఇన్‌స్టిట్యూట్, 7. సూర సాగర్ సరస్సు, 8. మకర్‌పురాప్యాలెసు, వనములు, 9. నజార్ బాగ్ ప్యాలెస్, 10. రాజమహాల్ మరికొన్ని దేవాలయములు.

## చంపానీర్ (పావగడ్)

చంపానీర్ ఒకప్పుడు గుజరాతుకు రాజధానీ నగరముగ నుండెను. ఇది బరోడానుండి 29 మై. బస్సుమార్గమున గలదు. లేక చంపానీర్ రోడ్డు స్టేషనులో దిగిన అటనుండి 12 మై. దూరమున గలదు.

ఈనగర మున్నతదశలో నున్నప్పుడిది 12 మైళ్ళ చుట్టుకొలత గలిగి, కోటలతో విలసిల్లినది. దీనినే పావగడ్ అందురు. విశాలమగు మైదానమున నిటారుగా నిలిచిన శిఖరమగుటచేతను, హాయినిగొల్పుచల్లగాలివీచుటచేతను, ప్రశాంతముగ నుండుటచేతను దీనికి 'పావగడ్' అను పేరు కలిగినదట.

కొండపై కాళీమాతఆలయము గలదు. నవరాత్రులలో యాత్రికులు విశేషముగ గుజరాతునుండి వచ్చెదరు. ఈ శిఖరము సముద్రపుమట్టమునకు 2800 అ. ఎత్తున నున్నది.

విశ్వామిత్రుడు క్షత్రియజన్మములోనే బ్రాహ్మణత్వమును బొందవలెనని యీ శిఖరముపై తపమొనరించెనట. ఇటనుండి విశ్వామిత్రినదికూడ పుట్టెను. ఇట గల దేవి

క్రమముగ భూమిలోనికి దిగిపోవుచున్నదట. అందువలననే మనకు విగ్రహము పై భాగము మాత్రమే కనుపించుచున్నది. ఇది శక్తి ఆలయమైనను జంతుబలులు జరుగవు.

## ఛన్‌దాడ్ (CHANDOD)

మార్గము:- బరోడానుండి నేరోగేజిరైనులో గలదు. డభోయ్ (DABHOI) నుండి 11 మై. దూరము. ఇచ్చట ఒరెసాంగ్, నర్మదాసంగమస్థానము. ఇచ్చట ప్రతిపూర్ణిమకు గొప్పమేళా జరుగును. ఇచ్చటనుండి నావపై బ్రోచ్‌కి నిరంతరము యాత్రికులు పోవుచుందురు. ఇచ్చట శేషశాయి, రాధికామాతా, కాశీవిశ్వనాథాలయములు దర్శనీయములు.

## అహ్మదాబాద్ (AHMEDABAD)

ఇది సబర్‌మతీనదీతీరమున గలదు. రైల్వేజంక్షన్. పశ్చిమ హిందూస్థానమున అందమైనపట్టణము. బొంబాయి స్టేటులో నిది రెండవ పెద్దపట్టణము. ఇది యొకప్పుడు మహమ్మదీయులకు ముఖ్యపట్టణముగ నుండెను. ఈ నగరమును 1411 లో సుల్తాన్ అహ్మద్‌షా గుజరాతీయునిచే నిర్మింపజేసెను.

వసతులు:- మోటారుటాక్సీలు, టాంగాలు, బస్సులు గలవు. స్టేషనుసమీపమున రేవాబాయి సత్రము గలదు. ఆటోరిక్షా (యిద్దరకు) మైలుకు 35 పై. టాక్సి 36 పై. అహ్మదా

బాదు పెద్దరైల్వేకూడలి. 10 ప్లాటుఫారములు గలవు. 4, 5 ప్లాటుఫారములకు Under Bridge & Over Bridge ఏర్పాట్లు గలవు. 1 నుండి 5 వరకు బ్రిడ్జ్ గేజి ప్లాటుఫారములును, 6 నుండి 10 వరకు మీటరుగేజి ప్లాటుఫారములును గలవు.

అహ్మదాబాద్‌నుండి ఇండోర్‌కు 261 మై. బస్సుచార్జి రూ. 11-51. అహ్మదాబాద్‌లో ఉ॥ 6-45 బయలుదేరి రాత్రి 7-30 ఇండోర్ చేరును. ఇండోర్‌లో ఉ॥ 7-00 కి బయలుదేరి సా॥ 5-30 కు అహ్మదాబాదు చేరును.

గుజరాత్-రాజస్థాన్ యాత్రికులసౌకర్యార్థము అహ్మదాబాదు పురపాలక ట్రాన్సుపోర్టు సర్వీసువారు 425 మై. దూర ప్రయాణమునకు బోర్డింగు, లాడ్జింగులతో రూ 65/- చార్జి చేయుదురు. పావగాడ్‌జీ - పబర్‌కంటజిల్లాలో, కేశరియా (KESARI-YAJI) రాజస్థానములో, ఉదయపూర్, ఏకలింగజీ, నాథద్వార్, కాంక్రోలి మొదలగునవి దర్శింపవచ్చును.

చూడదగినవి:- ఇందు పెక్కుదర్గాలు, మసీదులు, పెద్దభవనములు గలవు. అస్టోడియాదర్వాజులో గల రాణి సిప్రి మసీదు, దర్గా మహారమణీయముగ నుండును. ఇది 1514 లో నిర్మించబడినది, 2. భద్రాపురాతనపుకోట, 3. 1424 లో నిర్మించబడిన జుమ్మామసీదు. ఇది మూడుద్వారముల (తీన్ దర్వాజా) వద్ద గలదు. ఇది భారతదేశములోనికెల్ల అందమైన మసీదు, 4. సబర్‌మతిఆశ్రమము (మహాత్మా గాంధీజీ ఆశ్రి

ము) గలదు. 1918 నుండి 1930 వరకు గాంధీజీ కస్తూరిబాయి దంపతు లిచ్చట ఆశ్రమము నడిపిరి. ఉప్పుదండీకార్యక్రమము లిచ్చటనుండగనే ప్రారంభించిరి. 5. పట్టణము వెలుపల దాదా హరీర్స్ అనునొకవిచిత్రమైన బావి గలదు. తప్పక చూడదగినది. 6. షాహాలంభవనములు : ఇవి సుల్తాన్ మహ్మద్ బెగాడ్ చే తనగురువుగారిని సంతృప్తిపరచుటకొరకు నిర్మించబడినవి. ఇందు దర్గా, మసీదు, ప్రేక్షకశాల గలవు. 7. సర్కీజుచెరువు, 8. పట్టణమందలి బట్టలమిల్లులు, 9. సబర్మతీనది; (స్నానముచేయువారు సత్రమునుండి నెం. 3 బస్సులో వెళ్ళి విక్టోరియాగార్డెన్సు వద్ద దిగి నడిచివెళ్ళిన అరఫర్లాంగు దూరము. బస్సుకు 12 పై, 10. విక్టోరియాగార్డెన్సు : విశాలమైనపార్కు, బహు రమణీయముగ నుండును.

☞ ఇచ్చటనుండి నేరుగ ద్వారక వెళ్ళవచ్చును. లేదా బొంబాయినుండి నాసిక్, ఎల్లోరా, అజంతా, ఖండ్వామీదుగా ఓంకారేశ్వర్, ఉజ్జయిన్, డాకోర్ చూచుకొనుచు అహ్మదాబాదు చేరి సౌరాష్ట్రప్రాంతమునకు ప్రయాణము సాగించవచ్చును.

## నాసిక్ (NASIK ROAD)

(బొంబాయినుండి నేరుగ ద్వారకకు వెళ్ళువారు పశ్చిమరైల్వేమీద సూరత్. బ్రోచి, బరోడా, అహ్మదాబాదుమీదుగా పోవలెను. నాసిక్ అజంతా, ఎల్లోరా, వగైరాలు చూడదలచినవారికిక్రిందిమార్గముగ ప్రయాణము చేయవలెను.)

మార్గము:- బొంబాయిమద్రాసురైనులో నాసిక్ రోడ్డు స్టేషను గలదు. బొంబాయినుండి 117 మై. చార్జి రు4-41 పై

లగును. స్టేషనుకు సిటీకి 5½ మైళ్ళదూరం మున్నది. రు0-25 చార్జి. ఇది జిల్లా ముఖ్యస్థానము. స్టేషనునుండి తాంగా బస్సు. ఇది గోదావరీతీరమున గల పుణ్యక్షేత్రము. ఇచ్చట గోదావరి చిన్న కాలువవలె నుండును. ఇచ్చటనే లక్ష్మణుడు శూర్పణఖ అను రాక్షసి ముక్కుచెవులు ఛేదించెననియు, అందుననే యీ పట్టణమునకు 'నాసిక్' అను పేరు వచ్చెననియు నందురు. ఇది అనాదియైన యాత్రాస్థలము. యాత్రికులు సంవత్సరము పొడుగున వచ్చుచుందురు. 12 సంవత్సరముల కొకసారి 'కుంభమేళా' ఉత్సవము జరుగును. గోదావరీపుష్కరములుగూడ జరుగును. నదీతీరమున శ్రాద్ధములు విశేషముగ చేయుదురు. ఇచ్చట గోదావరీస్నానము సర్వపాపనాశనము. నదికి నీవలియొడ్డున నాసిక్, ఆవలియొడ్డున పంచవటి. పంచవటినుండి మైలుదూరమున తపోవనము గలదు.

వసతులు :- అనేకధర్మశాలలు గలవు. పెద్దబస్తీ. సిటీబుకింగుఆఫీసు గలదు. టాక్సీలో ఒక్కొక్కరికి 0-75 టాంగాలో 0-50. టాంగాఅయిన సత్రమువరకు ముందుగనే మాట్లాడు కొనవలెను.

చూడదగినవి:- 1. టాకేడ్:- నాసిక్‌నుండి 3½ మైళ్ళు. టాకిడే అనేడిది శ్రీసమర్థరామదాసుమహారాజువారు గోదావరిలో కుత్తుకబంటి నీటిలో తపస్సుచేసిన పవిత్రప్రదేశము. 2. పంచవటి:-దీనినే పర్ణశాలయని మహారాష్ట్రులందురు.భద్రా

చలముకడ పర్ణశాల యొక్కటి గలదు. ఏది నిశ్చయమయి నదో! రెండును గోదావరీతీరముననే యున్నవి. రెండును పవిత్రమైనవే. యాత్రికులు రెంటిని సేవించదగును. గోదావరి యొడ్డున అరమైలుదూరమున ఐదుమఱ్ఱిచెట్లతో నొకగుహావలె పల్లముగ కనుపించుప్రదేశమును పర్ణశాలయని చూపింతురు. అచ్చట నదికి స్నానఘట్టములు గలవు. యాత్రికులు రామ గుండమను ప్రదేశములో స్నానమొనరింతురు, 3. రామమంది రము:—విశాలమైన ఆలయము, 4. సీతగుహ:— రామాలయము నుండి 1 ఫర్లాంగు. గుహాలోనికి 0—03 చార్జి. చాల లోప లికి వెళ్ళవలెను. భయము కలుగును. అందరును వెళ్ళ మం దురు. శూర్పణఖావిగ్రహములు గలవు. 5. పాండవగుహాలు:— నాసిక్ నుండి బొంబాయి-ఆగ్రారోడ్డులో 5 మైళ్ళదూరమున గలవు, 6. చంభార్ గుహాలు :— ఇవి నాసిక్ నుండి 4 మైళ్ళ దూరము, 7. గాన్గాపూర్ జలపాతము. నాసికనుండి 5 మైళ్ళ దూరమున గలదు. 8. బాలరామాలయము, శివాలయము మున్నగునవి.

☞ ఈ క్రిందివానిని దర్శించుటకు పర్మిష నవసరము.

1. టంకసాల (గవర్నమెంటుకరెన్సీవర్కు్స), 2. గవర్న మెంటుసారాయికాచుబట్టి. (DISTILLERY), 3. సెంట్రల్ జైల్, 4. The Govt. Security Printing Press

జటాయువుమోక్షస్థానము:- ఇది ఇచ్చటనుండి 8 మై. ఇచ్చట పిండదాన మొనరించునాచారము గలదు. దీనికి సమీపమున అగస్త్యకుండు, శాయిఖేడా, పాండవగుహాలు, సుందరనారాయణ, కపాలేశ్వరమందిరములు గలవు.

తపోవనము

నాసికనుండి 2 మై. చక్కనిదారి గలదు. టాంగాలు గూడ వెళ్ళినగును. నదికి ఆవలియొడ్డున పంచవటి. పంచవటి దాటగనే తపోవనమార్గము వచ్చును. టాంగాకు రానుపోను 1-50 తీసికొందురు. అచ్చటి విశేషముల దర్శించి తిరిగి నాసిక చేరవలెను. అట నుండిన ఉండవచ్చును.

చూడదగినవి:- సంగమము - కపిలగంగ, గోదావరి సంగమము. ఇచ్చట గోదావరి నాసికలోనిమురుగుతో కలిసి వచ్చునుగాన అందు స్నానము చేయక కపిలగంగలో మాత్రమే స్నాన మాచరింతురు.

పర్ణకుటీర్ (శ్రీరామమందిర్) :- సీతాపాదములు, గుహాలు, మారీచమందిరము [లేడితో] గోపాల్ మందిరము.

లక్ష్మణస్వామిమందిర్ :- ఇచ్చటనే లక్ష్మణుడు శూర్పణఖ ముక్కుచెవులు కోసినట్లు చూపు లక్కవిగ్రహములు గలవు. లక్ష్మణుడు తపస్సుచేసిన తావు. ప్రశాంతముగ నుండును. రెండుమైళ్ళు పొడవు గలమార్గ మంతయు మందిరములతో, మఠములతో రమణీయముగ నుండును.

## త్ర్యంబకము

నాసిక్‌నుండి షుమారు 18 మైళ్ళదూరము. బస్సుకు 0.75 ఇది శివక్షేత్రము. త్ర్యంబకేశ్వరాలయము గలదు. ద్వాదశ జ్యోతిర్లింగములలో నిచటిది మూడవది. గోదావరి జన్మస్థాన మిచ్చటికొండలలోనే. సన్నని ధారవలె బొట్లుబొట్లుగ పడును. ఆ ధార యొకకుండములో పడును. అచ్చట యాత్రికులు స్నాన మొనర్తురు. ఈఆలయము బ్రహ్మగిరి నానుకొనియున్నది.

వసతులు :- ధర్మశాలలు గలవు. బస్సులు గలవు. డోలీలు గలవు. అన్నివస్తువులు దొరకును. పండాలు విపరీతము. యాత్రిపన్ను 0-36 తప్పదు.

చూడదగినవి :- బ్రహ్మగిరి:- ఇది గోదావరియుత్పత్తి స్థానము. రానుపోను 6 మై. 550 మెట్లు ఎక్కవలసియుండు గలదు. డోలీలు రానుపోను రూ 6/-ప్రయాణము 4 గంటలు పట్టును.

గంగాద్వార్ :- ఇది రానుపోను 3 మై. 750 మెట్లు ఎక్కడు. డోలీకి రు. 4 లేక రు. 5 తీసికొందురు. రెండుగంటలు పట్టును. ఇచ్చటి కొండపైన గోదావరి అమ్మవారి ఆలయము గలదు. గోదావరి బొట్లుబొట్లుగ పైనుండి క్రిందికి పడుచుండును. ఆ చోరియ 39'×26'×6' లోతు గలిగియుండును. యాత్రికులానీటిని తోడుకొని స్నానము గావించెదరు. అమ్మవారివద్ద సంకల్పస్నానమునకు రు. 1-25 రేటు గలదు. గురు

గోరఖనాథ్ గుహ, మచ్ఛీంద్రనాథ్ చరణపాదుకలు, 108 మహాదేవలింగములను గౌతముఋషి అహల్య పూజించిన స్థలమందురు. గంగాద్వార్ నుండి వెళ్ళి నీలగిరి దర్శింపవలెను.

నీలగిరి :- 250 మెట్లు. రాముపోను 1 మై. డోలీచార్జి రు.1-50 మొదలు రు.2 వరకు. అంబాదేవి ఆలయము గలదు.

కుశావర్తము :- ఇది త్ర్యంబకగ్రామములో గలదు ఇది కోనేరు. మొదట నిచ్చట స్నానముచేయవలెను. బకెట్లు సప్లయి గలదు. గట్టుమీద గంగాగోదావరి ఆలయములు గలవు. చాలపవిత్రమైన స్థానము. నీట దిగనీయరు.

త్ర్యంబకేశ్వరాలయము :- ఇదియు ద్వాదశజ్యోతిర్లింగములలో నొకటి. మహాపవిత్రము విశాలమైన ఆలయము. బహురమణీయముగ నుండును. అభిషేకమునకు 1-25 గర్భాలయమున స్త్రీలకు ప్రవేశము లేదు. బ్రాహ్మణులలో పురుషులకుమాత్రమే. ధావళి, పట్టువస్త్రములు ధరించి ప్రవేశింపదగును. లింగాకారము. 6 అం. గుంటలో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులును, గోదావరి ఊటయు ఉండును. బయటనుండి యాత్రికులచే పండాలు దర్శింపచేయుదురు. పైన తొడుపు ఉండును. త్రికాలార్చన జరుగును.

## షిర్డి

మార్గము :- నాసిక్ నుండి మన్మాడుజంక్షన్‌లో దిగి మరల మన్మాడ్ - ఢోండు రైలులో నున్న కోపర్‌గాన్

**(Kopargaon)** అను స్టేషనులో దిగవలెను. ఇది అహ్మద్‌నగర్ జిల్లాలోనిది. నాసిక్‌రోడ్డునుండి మన్మాడుమీదుగా 71 మై. రూ 2-30 పై. చార్జి. కోపెర్‌గాన్ స్టేషన్‌నుండి షిర్డీకి బస్సు సర్వీసు గలదు. 9 మై. 0-56 చార్జి.

వసతులు:- స్టేషనునుండి బండ్లు, టాంగాలు, బస్సులు గలవు. అన్నిటికన్న బస్సులే చౌక. ఆలయకమిటీవారు చక్కని ఏర్పాట్లు గావించిరి. అన్నింటికి కొద్దిటిక్కెట్లు గలవు.

| టిక్కెట్టిచ్చువేళ | భోజనమువేళ | చార్జి. |
|---|---|---|
| ఉ. 8-30 నుండి 10-30<br>12-30 ,, 1-30 | 12-30 మ. | 1-75 లు |

రాత్రిభోజనము :-

| టిక్కెట్టిచ్చువేళ | భోజనమువేళ | చార్జి. |
|---|---|---|
| రా 6 నుండి 7-30 వరకు | 7-30 రా. | 0-75 లు |

వేడినీటిస్నానము:- ఉ. 4 నుండి మ. 12వరకు. టిక్కెట్టు 0-06. లైటు : లైటు 1 కి 0-06 చొప్పున నీయవలెను.

అభిషేకము 0-50, పూజాహారతి రూ 1/-, అర్చన నైవేద్యము రూ2/-, రూ 1-25, సుమంగలి, బ్రాహ్మణసమారాధన రూ2/-, బీదల కన్నదానము రూ5/-.

చూడదగినవి :- (శ్రీ) సాయిబాబా గొప్ప అవతార మూర్తి. వీరు భక్తి, భగవన్నామప్రచారము గావించిరి. సిద్ధ

పురుషులు. అనేక మహిమలవలన ప్రజలకు వారియందు గొప్ప లక్ష్యమేర్పడెను. యావద్భారతమున వారి ప్రచారము గలదు. వారు 1918 అక్టోబరు 15వ తేదీన నీ ప్రదేశమున సిద్ధిపొందిరి. యాత్రికులు సంవత్సరముపొడుగున వచ్చుచుందురు.

ఉత్సవములు:- శ్రీరామనవమికి గొప్పఉత్సవము జరుగును. అట్లే మహమ్మదీయోత్సవము (The Muslim Sandal Procession) కూడ జరుగును. శ్రీవారి సమాధిదినమునాడు విశేషోత్సవము జరుగును.

శ్రీ సాయిబాబాసమాధి - షిర్డీ



బాబాసమాధి :- ఇది విశాలమైనచలువరాతికట్టడము. మహాపవిత్రముగ నుండును. సమాధిపై సాయిబాబా చలువ రాతివిగ్రహమును ప్రతిష్ఠించిరి. మహిమ లద్భుతము. యాత్రికు లకు భస్మము నిచ్చెదరు. భస్మము మహాపవిత్రముగ నుంచెదరు.

## శకోరి (SAKORI)

మార్గము:- ఇది కోపర్ గాన్ తాలూకా, అహ్మదునగర్ జిల్లా, బొంబాయిస్టేటులోనిది. ఇది సెంట్రల్ రైల్వేలో ధోండ్-మన్మాడ్ (Dhond-Manmad Branch) లైనులో గల చిటాలీ (Chitali) స్టేషనులో దిగిన సమీపము. అచ్చటి నుండి చిటాలీ-రహాతా (Rahata) వెళ్ళు బస్సులో వెళ్ళిన రహాతానుండి 4 ఫ. లలో శకోరి గలదు.

షిర్డీ ఇచ్చటినుండి 3½ మై. రహాతా - కోపర్ గాన్ రోడ్డులో గలదు. బస్సులు గలవు. టాంగా 2-50.

శకోరిబాబా 1910-'14 సం॥ వఱకు అఖండతపస్సును గావించి ఖరగ్ పూర్ లో ఒకసంవత్సరము గొప్పమహిమ ప్రకటించి, చివరకు 1916-17 ప్రాంతమున శకోరికి వచ్చి నిలిచిరి. వీరు శ్రీసాయిబాబాశిష్యులు. వారు నివసించినగృహ మూరి వెలుపల శ్మశానవాటికలో నేటికిని గాంచనగును. క్రమముగా అచ్చోట భక్తాగులసహాయముతో ఆలయములు, భవనములు నేర్పడెను. దీనినే శ్రీఉపాసనీసతాన్, లేక శ్రీఉపాసనీనగర్, లేక శ్రీఉపాసనీకన్యాకుమారిసతాన్ అనియు అందురు.

ఆశ్రమము నంతను అచ్చటివారు వచ్చి చూపెదరు. శ్రీ బాబావారిస్థానే నేడు శ్రీ గోదావరిమాతగారు కార్య నిర్వహణము గావించుచున్నారు.

అఖండసంకీర్తన : అర్ధరాత్రినుండి మధ్యాహ్నము 12-0 వరకు మగవారును, మధ్యాహ్నము 12-0 నుండి రాత్రి 12-0వ. స్త్రీలును గంట కొకసంఘము చొప్పున పాల్గొందురు.

శనిదేవు :- ఇచ్చట ప్రతిశనివారము బ్రాహ్మణపూజారిచే తైలాభిషేకము గావింపబడును.

ఉత్సవములు :- అన్నిజయంతులు, గొప్పపండుగలు జరుపుదురు. అందు గురుపూర్ణిమ, సంక్రాంతి అతిముఖ్యములు.

వసతులు :- యాత్రికుల కాశ్రమములో భోజన, గృహావసతి ఒకటిరెండురోజులు, అంతకు మించియైన నేర్పరచెదరు గాని ఆశ్రమనియమము తూచ తప్పక ప్రవర్తింపవలెను. కుటుంబముతో వచ్చువారికి ధర్మశాలలో గదుల నేర్పరచెదరు. భోజనము, వేడినీటిస్నానము వగైరాలకు కొలదిడబ్బు చెల్లించవలెను.

## అహ్మద్‌నగర్ (AHMADNAGAR)

మార్గము :- ఇది కోపర్‌గాన్ నుండి 69 మైళ్ళు. చార్జి రూ 2-59 పై. లగును. ఇది చరిత్రాత్మకమైన ప్రదేశము. రైల్వేస్టేషనునుండి పట్టణమునకు 3 మైళ్ళు. కంటోన్ మెంటు

5 మైళ్ళు. దీనిని సామాన్యముగ 'నగర్' అని పిలుతురు. ఇది జిల్లాముఖ్యపట్టణము.

వసతులు:- స్టేషనునుండి 2 మైళ్ళలో ధర్మశాల గలదు పూనానుండి 70 మై. చక్కని రోడ్డు గలదు. బస్సు గలవు. టాంగాలు గలవు. మైలుకు 0-25 పై. తీసికొందురు.

చూడదగినవి:- 1. కోట-ఇది రాజమార్గమున గలదు. దీనిని నైజాంషాహిప్రభువులు నిర్మించిరి. చుట్టు కందకము గలదు. 2 దామిడిమాసీదు:- ఇది విక్టోరియారోడ్డులో గలదు. 3. చాందబిబీన్ మహల్:- 4. భీమగరిన్:- ఇది స్టేషనునుండి 2 మై. ఇచ్చట నవరాత్రులలో పాలకీ ఉత్సవము జరుగును, 5. పైఠాన్:- ఇది స్టేషనునుండి 60 మై. బస్సులు గలవు. మార్చినెలలో గొప్పఉత్సవము జరుగును, 6. వాంధ్:- ఇది పైస్టేషనునుండి 32 మై. మార్చిమాసములో గొప్ప ఉత్సవము జరుగును. 60 వేలమంది యాత్రికులు బిజాపూర్, పంఢరిపూర్ ప్రాంతములనుండి వచ్చెదరు.

## ఘుశ్మేశ్వరము

మార్గము:- మన్మాడ్ స్టేషనునుండి 66 మైళ్ళలో గల దౌలతాబాద్ స్టేషనుమీదుగా 12 మైళ్ళలో గల 'వేరుల్లా' గ్రామమున ఘుశ్మేశ్వరాలయము గలదు. దీనినే ధృష్ణేశ్వర్, ఘృశ్వనేశ్వర్ అనియు నందురు. ఇదియు ద్వాదశజ్యోతిర్లింగములలో నాల్గవది. ఇది సెంట్రల్ రైల్వేలో గలదు. దౌలతా

బాద్ స్టేషనునుండి మోటరుబస్సులు గలవు. బస్సులో వెళ్ళువారు ఔరంగాబాదులో దిగవలెను. ఎల్లోరా గుహాలలో గల కైలాసగుహాయే ఘుశ్మేశ్వర్ అని కొందరందురు.

## ఎల్లోరా (ELLORA)

ఎల్లోరాలో బౌద్ధ, జైన, హైందవ మతములకు సంబంధించిన గుహాలయములు గలవు. ఇవి 5వ శతాబ్దము మొదలు 9వ శతాబ్దప్రాంతములలోనివని శాసనములనుబట్టి తెలియుచున్నది.

ఈ గుహాలయాలు కొండముఖమున నుత్తరమునుండి దక్షిణమునకు తొలువబడియున్నవి. ఇవి యన్నియు వలయాకారముగ 1 మైలు 2 ఫ. పొడవు మేరలో నమర్చబడినవి.

మార్గము:- ఔరంగాబాదు స్టేషనునుండి 15 మై. లేదా ఎల్లోరారోడ్డు స్టేషనునుండి చేరవగును. సెంట్రల్ రైల్వేలో గలదు. (లోకల్ ఫండు ధర్మశాల గలదు. అందరును గదులు పొందగును.)

చూడదగినవి:- ఈగుహాలు (శిల్పములు) అన్నియు కొండలలో చెక్కబడియున్నవి. వానికిగల ప్రపంచవిఖ్యాతియే ఇందు 12 బౌద్ధగుహాలు, 17 హైందవగుహాలు, 5 జైనగుహాలు గలవు. వీనిలోనెల్ల అతిరమ్యమైనది కైలాసగుహ. ఇందు నాటకశాల 250' × 150' వెడల్పు. ఆలయగోపురము

100 అడుగుల ఎత్తువర కున్నది. ఇంత పెద్దగుహగూడ సామాన్యముగ ఉలి, సుత్తితో నాకేరాతిలో తొలుచబడినదే. ఆ కాలములోనే గాదు నేటికిని దానిశిల్పనైపుణ్య మద్భుతము. వర్ణనాతీతము. ఈ గుహానిర్మాణమునకు 2 లక్షల టన్నుల రాయి తొలిచియుందురని కొందరి యూహ.

## దౌలతాబాద్ (DAULATABAD)

ఎల్లోరా రోడ్డు స్టేషనునుండి రైలుమార్గముగ దౌలతాబాదు 6 మైళ్లు అనగా ప్రక్క స్టేషను. రు. 0–20 చార్జి. దీనినే దేవగిరి అనియు నందురు. ఇది 12వ శతాబ్ది చివరప్రాంతములలో నిర్మింపబడినట్లు తెలియుచున్నది.

ఇచ్చటికోట త్రికోణాకారముగ నున్న తెలినచుక్కకొండ మీద ముక్కోణ సొగసైనట్లు నిటారుగా 603 అ. ఎత్తున కట్టబడినది. ఈ కోటచుట్టు కందకము, దానిపై నేకాండపు రాతిలో చక్క నేర్పాటుచేసిన వంతెన అందముగ నుండును. ఈ కందకము 100 అడుగుల లోతుగ నుండును. దానిపైన లాగివేయబడు వంతెన యున్నది. చాంద్ మీనార్ కట్టడము చూడదగినది.

## ఔరంగాబాద్ (AURANGABAD)

మార్గము :– ఇది సెంట్రల్ రైల్వేలో దౌలతాబాద్ నుండి 8 మై. అనగా ప్రక్కస్టేషను. ఇది పెద్దనగరము.

వసతులు:- దౌలతాబాద్, ఎల్లోరా, అజంతాలకు బస్సు లుండును. స్టేషను సమీపమున P. W. D. బంగళా కలదు. ఔరంగాబాద్ నుండి అజంతా రూ. 4-00. ఔరంగాబాద్ నుండి జల్గాన్ రూ. 6-25.

చూడదగినవి:- 1. రబాయిదేరాని: ఇది ఔరంగజేబు భార్య సమాధి. దీనినే బీబీకామక్బారా అందురు. ఇది తాజ్ మహల్ పోలికలో నిర్మింపబడినది. దీనిని 1650-1657 ప్రాంతములలో అజాంషా తన తల్లి జ్ఞాపకార్థము నిర్మించెను. 2. పంచక్కి (Water Mill): ఇది 1687 లో నిర్యాణము పొందిన మహా ముసఫిర్ సాహెబ్ దర్గానాను కొని యున్న నీటిమర.



(పైన) ఔరంగాబాద్ కోట (క్రింద) బీబీకామక్బారా- ఔరంగాబాద్

## అజంతా (AJANTHA)

ఔరంగాబాద్ నుండి ఉత్తరముగా 55 మైళ్ళ దూరములో అజంతా గుహాలు గలవు ఇచ్చటి ప్రకృతి సౌందర్యము, శిల్పకళా



నైపుణ్యము విజ్ఞాన యాత్రికులను సర్వప్రపంచమునుండి ఆకర్షించుచున్నది. ఈ గుహాలు దాదాపు 3 శతాబ్దాంగులవరకు కొండలలో తొలవబడినవి. ప్రతి గుహాలోను బుద్ధ విగ్రహము గలదు. ఇవి యొక మైలువలె దాదాపు 1800 అడుగులవరకు వ్యాపించియున్నవి. ఇచ్చటి 29 గుహాలలో 9, 10, 11, 12. గుహాలు మాత్రము ఆంధ్రరాజుల కాలమున ఆంధ్రశిల్పులచే నిర్మింపబడినట్లు చరిత్ర తెలుపును. ఈ శిల్పులే నాగార్జునకొండ. అమరావతి శిల్పకారులని తెలియుచున్నది. జలగాన్

మాతాశిశువులు 17వ గుహ - అజంతా



[illegible]
17 గుహ - అజంతా

స్నేహసమునుండి గూడ [illegible] వచ్చును. [illegible] గలవు.

చూడదగినవి :– 1,2, 9,10,16,18 గుహలు ముఖ్యములు అన్నిట కన్న, చిత్రలేఖనము [illegible] నకు [illegible] 17వ శతా [illegible] గల [illegible] సూచిం [illegible] గోడలను [illegible] గలను [illegible] యున్నది.

Mr. Laurence Binyon describes them as "The one great surviving monument of the painting created by Buddist faith and fervour, in the land which gave birth to that religion."

భారతదేశమున ప్రబోధింపబడి ప్రపంచ పరివ్యాప్త మయిన బౌద్ధము సృష్టించిన చిత్రకళాసంప్రదాయమునకు చిర

19 వ గుహ విచిత్రశిల్పము - అజంతా



స్థాయిని గల్పించుచున్న సుప్రసిద్ధ స్మారక సిద్ధాశ్రమమె యిది' అని శ్రీలారెన్సు విశ్వాసముగా ననుచున్నారు.

26 నెంబరు గుహలో 29 అడుగుల ఎత్తుగల్గి శివ కళతో తాండవించు నాట్యవిగ్రహము దర్శనీయము.

## నామదేవు సమాధి

ఇది హైదరాబాద్ స్టేటులో పూర్ణా (Purna) స్టేషను నుండి 21 మైళ్ళలో గల చోండి (Chondi) Purna-Hingoli) మీటరుగేజి లైనుపై సెంట్రల్ రైల్వేలో గలదు. చోండి స్టేషన్ నుండి 8 మై. లో ఔండా గ్రామము గలదు. ఇట ప్రఖ్యాతమైన నాగనాథ జ్యోతిర్లింగ క్షేత్రము శ్రీశంకరాచార్యులవారిచే స్థాపింపబడినట్లు చెప్పుదురు. ఈయాలయముచుట్టు 20 అ.

ఎత్తుగల ప్రాకారము నాలుగుద్వారములతో నలంకరింపబడి యున్నది.

ఆలయప్రాంగణములో పశ్చిమదిశగ 151 × 72 అడుగుల వైశాల్యమున పాండురంగని యాంతరంగిక మహారాష్ట్ర భక్తుడైన నామదేవులవారిసమాధి గలదు. యాత్రికులు విశేషముగా వత్తురు.

పై శివాలయములోని మంటప స్తంభము లద్భుతశిల్పమును జూపుచున్నవి. ఆలయమున పెక్కు కంచువిగ్రహములు గలవు. జ్యోతిర్లింగము ప్రధానము. శివరాత్రికి యాత్రికులు మహారాష్ట్రములనుండి వచ్చి స్వామిని సేవింతురు.
☞ తిరిగి ఔరంగాబాదుకు రావలెను.

## పూర్లి వైద్యనాథ్ (PURLI VAIJANATH)

మార్గము:- ఔరంగాబాదునుండి పర్భనీజంక్షన్ 110 మై. అచ్చటినుండి పూర్లివైద్యనాథ్ 40 మై. మొత్తము 150 మై. చార్జి రూ 5-68 పై. ఇది ద్వాదశజ్యోతిర్లింగములలో నొకటి. కొండకు సమీపమున గల వైద్యనాథ్ధామ్ అను క్షేత్రమే ద్వాదశజ్యోతిర్లింగములలో నొకటి యందురు. పవిత్రమైనయాత్రాస్థలము. అన్నివసతులు గలవు. సెంట్రల్ రైల్వేమార్గములో జాల్నా (Jalna) అను స్టేషను గలదు. దీనినే జనకపురి అందురు. సీతాదేవి ఇచ్చట నివసించెనని చెప్పుదురు.

## ఓంకారేశ్వర్ (OMKARESHWAR ROAD)

మార్గము:- పూర్లి వైద్యనాథ్‌నుండి వెనుకకు తిరిగి మన్మాడు చేరి అచటనుండి జలగాన్, భూసావల్ జంక్షన్‌ల మీదుగ ఖండ్వాజంక్షను చేరవలెను. ఇచ్చట బండి మారి మీటరుగేజిమీద (వెష్ట్రిన్ రైల్వే) 37 మై. ప్రయాణముచేసిన (ఖండ్వా KHANDWA (అజ్మీర్ AJMER లైను) ఓంకారేశ్వరరోడ్డు లేక మోరటక్కా అనుస్టేషను చేరగలరు. అచ్చటినుండి 7 మైళ్ళు బస్సులు గలవు. చక్కపితారురోడ్డు 0-30 చార్జి. ఖండ్వానుండి నేరుగ ఓంకారేశ్వరుకు బస్సులు గలవు. ఖండ్వారైలుస్టేషను నానుకొని పార్వతీబాయిధర్మశాల గలదు. పెద్దది. విద్యుద్దీపములు గలవు. గదికి దినమునకు 0-50.

పూర్లి వైద్యనాథ్ నుండి మోరటక్కాకు మొత్తము 449 మై. చార్జి రూ 15-33 పైసలగును. ఖండ్వానుండి సెంట్రల్ రైల్వే మారి, వెష్ట్రిన్ రైల్వేమీద ప్రయాణము ప్రారంభమగును.

ఇది నర్మదాతీరమున కొండల నానుకొని యున్నది. ప్రకృతి కడురమణీయము. నదికి నీవలియొడ్డున మాంధాత, ఆవలియొడ్డున ఓంకారేశ్వర్. ఇది ద్వాదశజ్యోతిర్లింగములలో నైదవది. ఆలయము కొండమీద ఎత్తుగ నుండును. చాల ఇరుకుప్రదేశము. ఇది యిందూరుమహారాజావారి పరిపాలనలోనిది.

ఓంకార్ మఠ్ :- పూర్వము మాఠ్ సంప్రదాయినారు దీనిని నర్మద నానుకొని నిర్మించిరి. కాని శిథిల మగుటచే నిటీవల దీని నిమార్ సంస్థానమునుండి బెంగాల్ వాసి శ్రీ ఓంకార్ నాథ్ మహాశయులు సంపాదించి చిన్న పెంకుటింటిని, ఒకఢాబా గదిని, భూగర్భగదిని (సాధనకు) నిర్మించిరి. వారు ప్రతిసంవత్సరము కొన్ని నెల లిచ్చట నుండి మౌనవ్రతసాధనలలో గడుపుచుందురు. శ్రీ స్వామివారు కలకత్తాకు సమీపములో గల దుమ్ముడ్వా ఆశ్రమవాసులు.

వసతులు :- ఒక పెద్దసత్రము గలదు. (జైకిషన్ గోపికిషన్ ధర్మశాల) అందు 3 దినము లుండవచ్చును. తాళము, లైటుకు 0-25 అద్దె. అన్నివస్తువులు దొరకును. బస్సుస్టాండు వద్దను కూలీలు వచ్చెదరు. మోరుటక్కాస్టేషనునుండి బస్సుకు

ఓంకారేశ్వరాలయము - నర్మదాతీరము



0-31 చార్జి. మోరుటక్కా- [ఓంకారేశ్వర్ రోడ్డుస్టేషను] వద్ద శేట్ ఓంకార్ జీ జైనధర్మశాల గలదు. గదు లిచ్చెదరు. 30 గదులు గలవు. రూ 2/- లు అడ్వాన్సు తీసికొందురు. వెళ్లునప్పుడు తిరిగి వాపసిచ్చెదరు. నదిని దాటి అవలిఒడ్డు చేరి సత్రములో దిగవలెను. స్నానమునకు చక్కని రెండుఘాట్లు గలవు. ఓంకారేశ్వరాలయము మహాదివ్యమైనది. శ్రీశైలమువలె నిదియు అనాదిఆలయము. ద్వాదశజ్యోతిర్లింగములలో నొకటి. స్వామి నందరును స్వయముగ నభిషేకము గావించవచ్చును. గర్భాలయము చాల చిన్నది.

ధారాక్షేత్రము :- ఇచ్చట నర్మదబాణములు (సాలగ్రామములు) దొరకును. పడవలో నదిమీద 16 మైళ్లు వెళ్ళి రావలెను. 3 దినములు పట్టును.

పరిక్రమము :- ఈ కొండచుట్టు పరిక్రమము చేయుదురు. మార్గములో నర్మదా, కావేరి (చిన్ననది) కలియుసంగమము గలదు. మార్గమున అనేకవిగ్రహములు గలవు. మార్గము ముండ్లతో నుండును. శివరాత్రిసమయములో మార్గము బాగు చేయుదురు. సంగమములో స్నానముచేయువలెను. తరువాత ద్వారకనాథ్, ఋణముక్తేశ్వరమహాదేవు, ధర్మరాజదర్వాజా, గౌరిశంకర మహాదేవు (8 జానలుఎత్తు. 5 జానలు వెడల్పు గల స్ఫటికశివలింగము దర్శనీయములు. 3 అంతస్తుల ఆలయము. పైకి వెళ్ళవచ్చును. ఇచ్చటికి అర్ధపరిక్రమము అగును. మొదటి

అర్ధపరిక్రమము కష్టము తక్కువ. రెండవఅర్ధపరిక్రమ మెక్కుడు ఎక్కువ. మార్గములో దూరమున కావేరీతీరమున జైన దేవాలయములు కనిపించును. కొండపైన ఓంకారేశ్వరుని సోదరుడగు సిద్ధనాథుని ఆలయము గలదు రమణీయము. ఈ పర్వతము చుట్టు నది ఉండుటచే ఒక లంకవలె నుండును.

అర్చన రేట్లు :- లఘురుద్రాభిషేకము రూ. 50 లు, రుద్రాభిషేకము రూ 5 లు, బ్రాహ్మణపూజ రూ. 3 లు,

ఇచ్చట నర్మదానదీతీరమున పిండప్రదానము చేయుదురు. పండాలు విశేషము. కనీసపు రేటు రూ. 1–25. అద్దానితో

నర్మదా జలపాతము – ధారాక్షేత్రము



తీరమున తీర్థవిధులు, స్వామికి క్షీరాభిషేకము చేయించెదరు.

మాంధాత :- నదిని దాటిన మాంధాత చేరుదుము' ఇచ్చటగూడ శివాలయము గలదు. ఇట నిత్యము మృత్తికతో 15,600 శివలింగములు తయారుచేసి అభిషేకము, అర్చన జేయు నేర్పాటు అహల్యాబాయి కాలమునుండి వచ్చుచున్నది.

సత్రము : - బలంతీబాయిపరశురాం పురాధర్మశాల మాంధాతవైపు గలదు. 3 దినము లుండవచ్చును.

ఇండోర్ (INDORE)

ఇది అజ్మీరు - ఖాండ్వా (Ajmer Khandwa) మీటరు గేజిమీద గలదు. ఇది హోల్కారువంశములో నమితపరాక్రమవంతులా లనుమహాప్రఖ్యాతికి వన్నెపెట్టెడి దైవభక్తి విశ్వాసములు గలరాణి అహల్యాబాయిచే నిర్మింపబడి. 30 సంవత్సరములు పరిపాలించబడినది. సముద్రపు మట్టమునకు 1830 అడుగుల ఎత్తు సరస్వతీఖాన్ నదీతీరము. పురాతన రాజభవనము చాల అంతస్తులతో అందముగనుండును హోల్కారుల తెగవారి సమాధులను చత్రీలందురు. ఇవి బహురమణీయమైన శిల్పసౌందర్యముతో నిర్మింపబడినవి. ఈ నగర మనేకోన్నత భవనములతో, ఉద్యానవనములతో నందముగ నుండును.

ఇది 1811 లో ఇండోర్ సంస్థానమునకు రాజధానీ నగరముగ స్థాపింపబడినది. ఎడ్వర్డుహాలు, లాల్ బాగ్ భవనము, సరస్వతీతీరమున గలవు.

## మండలేశ్వర్

మార్గము:- ఓంకారేశ్వర్ రోడ్ స్టేషనునుండి ఇందూరు వైపునకు వెళ్లు రైలుమీద 3 మైళ్ళలో ప్రక్క స్టేషనగు బర్వాహా (BARWAHA) స్టేషనులో దిగి బస్సుమీద 22 మై. వెళ్ళిన మండలేశ్వర్ చేరుదుము. ఇది శంకరుడు మండనమిశ్రునితో వాదవివాద మొనరించిన పవిత్రస్థలము. నర్మదాతీరము.

## మహేశ్వర్

మండలేశ్వర్ నుండి 7 మైళ్ళు. బస్సులో వెళ్ళవలెను. ఇదియు నర్మదాతీరము. సుందరమైన అహల్యాబాయిఘాట్ గలదు. రాజరాజేశ్వరీఅమ్మవారిదర్శనము ముఖ్యము. పార్థేశ్వర్ ఖిల్లాయు చూడదగినది.

ఇచ్చటినుండి 7 మై. బండిలో బడవాని, అచ్చటనుండి బావన్ గజా వెళ్ళి, తిరిగి బడవానికి రావలెను. ఇచ్చట నర్మద దాటవలెను. ఆవలి ఒడ్డునుండి చికల్దా 3 మై. చికల్దానుండి 30 మై. బస్సులో వెళ్ళిన బాగేశ్వరీమందిర్ వచ్చును. అచ్చటికి 2½ మైళ్ళలో పెద్ద బుద్ధవిగ్రహ మున్నగుహాలయము గలదు. తిరిగి బర్వాహా (BARWAHA) స్టేషనుకు వచ్చి యిందూర్ మీదుగా ఉజ్జయిన్ చేరవలెను.

## మన్డూ (MANDU)

ఇది ధార్ (DHAR) నుండి 20 మై. లేక ఇందూర్ (INDOOR) స్టేషనునుండి షుమారు 50 మై. బస్సులు గలవు.

పశ్చిమరైల్వేలోగల మూవ్ (MHOW) స్టేషను నుండిమాన్ డూరోడ్డుమార్గముగ 55 మై. అటనుండి 30 మైళ్ళలో బాగ్ (BAGH) గుహాలయములు గలవు. ధార్ ఇది నర్మదనానుకొని యెత్తైనశిఖరాగ్రమున ప్రకృతిసౌందర్యమధ్యమున నిర్మించిన పురాతనపుఖిల్లా. కోటలు, భవనములు, సరస్సులతో నొప్పు సమశీతోష్ణమైన ప్రదేశము. ఈ ఖిల్లాలో అనేకపరిభువులు దాదాపు 600 సం॥లు ఏకచ్ఛత్రముగ పరిపాలించినట్లు చరిత్ర తెల్పుచున్నది. ఇది మధ్యభారతములోని చరిత్రప్రసిద్ధమైన కోట.

ఇచటి కోటను 7వ శతాబ్దమున ఆనందదేవ్ చక్రవర్తి నిర్మించెను. క్రీ॥శ॥ 10వశతాబ్దమున దీనిని భోజరాజు పరిపాలించి

షిప్ ప్యాలెసు - మన్‌డూ



నట్లు చరిత్ర గలదు. ఈఘోరాడు గొప్పమేధావి, పండితుడు. ఆయన 23 ఉద్గ్రంథముల వ్రాసెను. 13వ శతాబ్దమున అల్లాయుద్దీన్ పరిపాలనమునను 1554 నుండి 1564 వరకు బాజ్ బహద్దూరు పరిపాలనమునను నుండెను.

అక్బరు చక్రవర్తి యీకోటను రెండుసార్లు దర్శించెను. జహాంగీరిచ్చట కొంతకాలము వసించెను. జహాంగీరు తన దినచర్యగ్రంథములో (Diary) నొక చిత్రాంశమును వ్రాసెను. ఏమన మాండూనగరమున గట్టెలుకొట్టువాని గొడ్డలి కేదో రాయి (పరుసవేది) తగిలి, వానిగొడ్డలి బంగారు కాగా, రాజా విక్రమజిత్తు ఆవృత్తాంత మెఱిగి యారాతిని తెప్పించి, పరిశోధించి, యది పరుసవేది యని గ్రహించి, తత్సాహాయ్యముతో గావలసినంత బంగారము గడించి, అనేక భవనములు కట్టించెననియు, ముఖ్యముగ నీకోటను నిర్మించెననియు, నతడు తుదకు వైరాగ్యమును బొంది ప్రపంచమును రోసి తనయావద్ధన, వస్తు, వాహనములను గొల్లపెట్టుచు నొక బ్రాహ్మణుని కీపరుసవేదిని సమర్పించెననియు, గాని యా బ్రాహ్మణుడు దానిగొప్పతనమును గ్రహింపలేక దానిని నర్మదలో పాఱవైచెననియు వ్రాసెను. ఆరాయి నేటికిని నర్మదలో దాగియున్నదని ప్రతీతి.

ఈ కోట చివరదశలో 15 - వ శతాబ్దమున సుల్తానుల పాలనలో రాజధానీనగరముగ నుండెడిది. ఇట గల శిథి

లములు చెదురుగా నున్నవి. వాని నాటిభోగకాల మెంత మనోహరముగ నుండియుండినదో యని ఆనందాశ్చర్యములును, నేటివాని హీనస్థితిని గాంచి దుఃఖమును చూపరులకు కలుగక పోవు. వీని నిర్మాణమున నుపయోగించిన చలువరాళ్ళు రంగురంగు శిలలు, (గ్లేజు) తళతళలాడు పెంకులు మరింత ఆకర్షణానందముల కలిగించును.

జామీామసీదు, సువర్ణ మెహర్ ప్యాలెస్సు, విజయ స్తంభము, హోసంగ్ దర్గా, హిన్ డోలామహల్, జాహాజ్ మహల్, దిల్ వార్ ఖాన్ మసీదు, మాలిక్ భవనములు దర్శనీయములు.

వసతులు :- ఇచ్చట ఆపగములతో నిర్మితమైన వసతి గలదు. గదికి నాల్గు పడకలు గలవు. వంట, స్నానము మొదలగు వసతులు బాగుగ నున్నవి. గదికి దినమునకు రూ5/- చార్జి చేయుదురు. అడ్వాన్సురిజర్వేషనుకు నీక్రింది అడ్రస్సుకు వ్రాయవలెను.

Asst. Engineer, P.W.D, Govt, of Madhyapradesh, Dhar.

ఇటీవల భారతప్రభుత్వ ఫిల్ముశాఖవారు రీమన్ మాకోటలను, భవనములను జిత్రములు తీసి ప్రజలకు తద్విశేషములను ప్రచారము మొనరించుచున్నారు.

## బాగ్ (BAGH)

బాగ్ గుహల్ కుడ్యచిత్రములు, శిల్పములకు అనాదిగా ప్రసిద్ధిచెందియున్నవి.

మార్గము : పశ్చిమ రైల్వేలైనులో గల మాహావ్ (MAHOW) కంటోన్ మెంటు స్టేషనునుండి యిచటికి సులువుగ చేరవచ్చును. మాహావ్ నుండి 55 మైళ్ళ నక్కనిరోడ్డు మాండు(MANDU) కు గలదు. అటనుండి పశ్చిమదిశన 30 మైళ్ళ రోడ్డుమార్గమున బాగ్ చేరుట సులభ మగును. మాహావ్ లో కొన్ని మంచివసతులు గలవు. బాగ్ వద్దనొక రహదారిబంగళా గలదు.

ఈబాగ్ గుహాలయములు క్రీ॥శ॥ 500 ప్రాంతమునాటివని చరిత్రవలన తెలియుచున్నది. ఈగుహాలలోని కుడ్యచిత్రములు అజంతాచిత్రముల స్ఫురణకు తెచ్చును. ఇవి గుప్తా ఆర్టుకు చెందినవి. గుహాలయములు బాగుగ నిర్మింపబడి, ఆకారమున సామాన్యముగను, ఆభరణములతోను భాగ్యవంతము గను గాన్పించును. ఒకప్పు డీప్రాంత మంతయు ఉజ్జయినీపాలన క్రింద ఉండెడిది.

వాగ్ నదీ (WAGH) తీరమున నుండుటచే నీగుహాలకు బాగ్ నామాంతరము కలిగినదని వాడుక.

ఈగుహాలు నర్మదారణ్యప్రాంతముల నతిసుందర ప్రదేశమున జపధ్యానాదుల కత్యంతానుకూల వాతావరణమున బౌద్ధులకు ప్రీతిదమైన యేకాంతస్థలమున నెలకొల్పబడినవి. ఈ గుహాలు మొత్తము పది. ఇవి వింధ్యపర్వత దక్షిణపార్శ్వమున తొలచబడియున్నవి. గుహాశిల్పమునకు భారతదేశము

3 వ శతాబ్దినుండియే పేరు గాంచియున్నది. ఇట్టిగుహాశిల్ప మానాటికి ప్రపంచమున మరెచ్చటను గానబడదు. అన్నింటి కంటె 4వ గుహాలోనిచిత్రము లత్యంత సుందరములై బాగ్ గుహాలకు విశేషకీర్తిని కట్టిపెట్టినవి. శిల్పప్రియుల కివి అవశ్య దర్శనీయములు.

☞ తిరిగి ఇందూరు చేరి ఉజ్జయినియాత్ర గావింప నగును.

## ఉజ్జయిని లేక అవంతిక (UJJAIN)

మార్గము :- బర్వాహాస్టేషనునుండి యిందూర్, చంద్రవతిగంజ్ మీదుగా ఉజ్జయిని చేరవలెను. మొత్తము 86 మై. 3–23 పై. చార్జి. 1½ లక్షల జనసంఖ్యగల అందమైన మునిసిపల్ పట్టణము. ఇది శిప్రా (క్షిప్రా) నదిఒడ్డున నున్నది. 12 సం॥ల కొకసారి యిచ్చట కుంభమేళోత్సవము జరుగును. ద్వాదశజ్యోతిర్లింగములలో నాలవది. మహాకాళేశ్వరుడని స్వామిని బిలుతురు. నది చిన్నదైనను తీరమందంతటను ఘట్టములు కలవు. విక్రమార్కుని రాజధానినగరము. భోజరాజున కిచట నొక సరోవరమున విక్రమార్కుని సింహాసనము దొరకెనట.

వసతులు:- స్టేషనుసమీపమున గ్వాలియర్ మహారాజా వారి సువిశాల మైనధర్మశాల గలదు. ఇందు పఠనాలయము, వైద్యాలయము గలవు. రిక్షాలు, టాంగాలు, సిటీబస్సులు గలవు. ఈప్రాంతమందంతట రేగుపండ్లు విశేషము.

చూడదగినవి:- శిప్రా (క్షిప్రా) నదీతీరమున స్నానఘట్టములలో ముఖ్యము రామఘట్టము. తీరమున తీర్థవిధులు నిరంతరము చేయించు బ్రాహ్మణులు (పండాలు) విశేషముగ నుందురు. యాత్రికులు నిరంతరము వచ్చుచుపోవుచుందురు. రామఘాట్ నుండి కొద్దిదూరములో అమ్మవారి దేవాలయముగలదు. గర్భాలయములో 3విగ్రహములు ఒకదానిపై నొకటి గలవు. 1.అన్నపూర్ణ, 2. హరసిద్ధి, 3. కాళికాఅమ్మవారు. పై[illegible]ములోపలి భాగమున (శ్రీ)చక్రము చిత్రింపబడినది. శక్తి అవతారములు గోడలపై చిత్రింపబడినవి. ఇది అష్టాదశపీఠస్థానములలో 6వది.

మహాకాళాలయము:- అమ్మవారి ఆలయమునుండి ఎదురుగ కనిపించుచుండునదే మహాకాళాలయము. చాల విశాలమైనది. వెనుకభాగమున చుట్టును మంటపముగల కోనేరున్నది.

(ఎడమ) రాంఘాట్-శిప్రాతీరము. (కుడి) దత్తాత్రేయఅఖాడా-ఉజ్జయిని



ఈఆలయము మూడంతస్తులుగ నుండును. భూగర్భమున గల ఆలయము మహాకాళాలయము. గర్భాలయము చాలవిశాల మైనది. మహాకాళేశ్వరలింగ మొకఅడుగు కైవారమును, ¾గ. ఎత్తును గలిగియుండును. పానువట్ట మిత్తడి, వెండి రేకులతో చేయబడి అందముగ నుండును. స్వామికి ఉదయము 4 గం॥ లకును, మరల పగలు 8 గం॥, 12 గం॥, రాత్రి 8 గం॥ లకును, మహావైభవముగ అర్చననైవేద్యములు జరుగును. భూగర్భము నుండి పైకి వెళ్ళిన చాలవిశాలమైన ఆవరణము. అందు మధ్య పైఅంతస్తుండును. ఇచ్చట నీశ్వరునకు ఓంకారేశ్వరు డని పేరు. అచ్చటినుండి యొకగవాక్షము గలదు. అందునుండి చూచిన

మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగము - ఉజ్జయిని



క్రింద మహాకాళేశ్వరదర్శనము చక్కగ నగును. మేఘసందేశమున కాళిదాసమహాకవి యీమహాకాళేశ్వరునిగుఱించి వర్ణించిరి. ఇచ్చట సంస్కృతము మాట్లాడువారు విశేషము. ఈఆలయము పై భాగమున నాగేశ్వరస్వామి గలడు. అచ్చటికి సం॥న నాగపంచమినాడుమాత్రమే యాత్రికులను పోనిత్తురు.

## అవంతిక (AVANTIKA)

సప్తమోక్షదాయకపురులలో నిది యొకటి. ఈఆలయము గూడ మహాకాళేశ్వరాలయమునకు సమీపముననే గలదు. ఈ ఆలయముముందర నొక రామాలయము గలదు. అవంతి మాయి అమ్మవారు గలదు. అమ్మవారిపేరునుండియే అవంతిక యను పేరు గలిగెను. రామఘాట్‌కు సరిగా నెదుట ఆవలి యొడ్డున శ్రీగురుదత్తాత్రేయ అఖాడాఘట్టము గలదు.

గోపాలజీమందిర్ లేక ద్వారకామందిర్:-ఇది చౌకులో గలదు. గొప్ప ఆలయము. బజారునుండి మహారమ్యముగ గనిపించుచుండును. ద్వారమును వెండిరేకులతో నిర్మించిరి. పట్టణ మధ్యమున నున్నను ప్రశాంతముగ నుండును.

సిద్ధవటవృక్షము:- లేక బడేశ్వర్:- ఇది టౌనుకు 2½ మై. రిక్షాలు, బస్సులు, టాంగాలు పోవును. ఇదియు శిప్రానదీ తీరము. నీటిలో పెద్దపెద్ద తాబేళ్ళు గలవు. మనుష్యుల నేమియు చేయవు. ఇచ్చట నొక వటవృక్షము గలదు. దీనిని బహుపవిత్ర

ముగ భావించి పూజింతురు. సంతానార్థులకు గోమయముతో ఓంకారమును పెట్టుదురు. దీనికి 0–37 రే॥ గలదు.

ఉజ్జయిని – సిద్ధవట్, ప్రయాగ – అక్షయవట్, గయ–బౌద్ధవట్, బృందావన్ – బన్‌సీవట్, అని దీనినే అందురు.

అనాదికల్పేశ్వర్ అనులింగము సిద్ధవట్ ముందర గలదు. ఆలింగము క్రమముగ నేడు భూమికి 6 అంగుళములలోతుకు దిగియున్నదట. బదరీయాత్ర వెళ్ళునచటిభక్తులు మొదట సిద్ధవట్ దర్శించిగాని వెళ్ళరు. మనవైపువారుమాత్రము గయలో పిండము వేసి బదరికి వెళ్ళుదురు.

విఘ్నేశ్వరాలయము:– ఇది మహాకాళి, అన్నపూర్ణాలయములకు నడుమ గలదు. 15 అ. పొడవుగల పెద్దవిగ్రహము. లోపల పంచముఖి ఆంజనేయాలయము గలదు.

చూడదగినవి : భర్తృహరిగుహ :– ఘాట్ నుండి 2 మై. కాల్బదేవిమహల్ :– ఉజ్జయినినుండి ఉత్తరమున 4 మైళ్ళు, కాలభైరవ:– భైరవఘాట్‌కు 2 మైళ్ళు. మంగళేశ్వర్ :– ఉజ్జయినినుండి ఉత్తరమున 2 మైళ్లు, గంగాఘాట్:–ఉజ్జయినినుండి ఉత్తరమున 2 మైళ్లు, అంగపాత్ :– ఉజ్జయినినుండి ఉత్తరమున 1½ మైళ్ళు, త్రివేణి (నవగ్రహ):– ఉజ్జయినినుండి దక్షిణమున 3 మైళ్ళు, చింతామణిగణపతి :– ఉజ్జయినినుండి దక్షిణమున 3 మైళ్లు, వేదశాల:– ఉజ్జయినినుండి దక్షిణమున 1½ మైళ్ళు,

శిప్రాఘాట్ :- ఉజ్జయినినుండి పడమట 1 మైలు, శ్రీరణజిత్ హనుమాన్ :- ఉజ్జయినినుండి పడమట 2 మైళ్లు- ఇవన్నియు దర్శించుటకు టాంగావాండ్రు ముగ్గురకు రూ 5/- తీసికొందురు.

కాల్బ దేవిమహాల్ :- ఇది ఉజ్జయినికి 4 మై. చక్కనిరోడ్డు గలదు. శిప్రానదిప్రక్కనే యొక పెద్దకుండు గలదు. దీనిని బ్రహ్మకుండు అందురు. లోపలిఏర్పాట్లు చెక్కుచెదరకున్నవి. ఈ కాలపు సౌకర్యములెల్ల గలవు. ఇచ్చట పెద్దసూర్యాలయ ముండెడిది.

దీనిని 'కాలియా దే' అనియు నందురు. దీనికి మహాత్మ్యాదియులపాలనమున బ్రహ్మకుండమని పేరు. పెద్ద స్నానఘట్ట ముండెడిది. పెద్ద సూర్యాలయ మొకటి యుండెడిది. ఆలయ శిలాశిథిలములు గాన్పించును. ఈ భవనము 1500 A. D. లో మాల్వార్ ఖిల్జీ సుల్తాన్ నాసీర్షాచే నిర్మాణము గావింపబడెను. సూర్యాలయమును ధ్వంసమునర్చి యీభవనమును నిర్మించెను. మొగల్ చక్రవర్తుల కాలమున దీనికి నూతనశిల్పములు చేర్చబడెను. అచట కనుగొనబడిన శాసనమునుబట్టి 1599 A. D. లో అక్బరుచక్రవర్తి దక్కనుపై దండయాత్రకు బోవుచు మార్గమధ్యమున నీభవనమున విశ్రమించినట్లు తెలియుచున్నది.

గోపీచంద్ గుహ :- ఇచట రాజా గోపీచంద్ తపస్సుచేసిరి. గురుగోరక్ నాథజీగుహ, న్యాయాలయములు రమ్యములు.

జంతర్ మందిర్ :- జయసింగు స్థాపించిననాలుగింటిలో నిదియొకటి. విచిత్రముగ నుండును. సూర్యచంద్రగమనములను కనుగొనుసాధనము లనేకములు గలవు. ఉజ్జయినినుండి రత్లాం రైలులో వెళ్లునప్పు డెడమప్రక్క నీమందిరమును, కుడిప్రక్క మహాకాళాలయమును గాంచనగును. అంగపాత్, గోమతి కుండు దర్శనీయములు. ఈపుణ్యప్రదేశముననే శ్రీకృష్ణభగవానుడు విద్యాభ్యాసము గావించిరి.

## వడతాళస్వామి నారాయణ్

పశ్చిమాయోమార్గమున (ANAND) ఆనంద్ ఒక ప్రసిద్ధమగు స్టేషను. ఆనంద్ నుండి 9 మైళ్ళలో ఒకలైను వడతాళస్వామినారాయణ్ (VADTAL SWAMI NARAYAN) స్టేషనుకు పోవును. స్టేషనునుండి కొద్దిదూరమున మందిరము గలదు. యాత్రికులకు ధర్మశాల గలదు. ఇది స్వామినారాయణ సంప్రదాయులకు ముఖ్యతీర్థము. ఇచ్చట స్వామివారి పెద్దమందిరము గలదు. ఈమందిరమున నరనారాయణవిగ్రహములు గలవు.

## డాకోర్ (DAKOR)

మార్గము:- ఉజ్జయిని, నగడ, రత్లాం, గోద్రాజంక్షన్ల మీదుగా 214 మై. ప్రయాణముచేసిన ఆనందగోద్రాజంక్షన్ల మధ్య డాకోర్ గలదు. చార్జి రూ 8-02 న. పై. లగును.

ఇది గొప్పయాత్రాస్థలము. రైల్వేస్టేషనునుండి 4 ఫర్లాంగుల దూరములో డాకోర్ గలదు. ఆంధ్రదేశస్థులు తిరుపతియాత్ర వలె నీప్రాంతమువారు డాకోర్ యాత్ర గావించెదరు. పదివేల జనాభా గలపట్టణము. విద్యుద్దీపములు గలవు. స్టేషను 1470 అ. పొడవుగల ప్లాటుఫారములతో అన్నివసతులతో నూతనముగ నిర్మించిరి. ఈప్లాటుఫారము ప్రపంచములోనిపొడవైనవానిలో తొమ్మిదవది. ఇందు సాధువులమఠములు, ఆశ్రమములు మెండు. ద్వారకాధీశుని ముఖ్యప్రతిమలు డాకోరులో గలవు.

చూడదగినవి :- 1. త్రివిక్రమమందిరము, 2. రామ నామహాస్న క్షేత్రము, (ఇచ్చట అఖండహరినామము చేయుదురు.

దామోదరకుండ్



పగలు 12 గంటలకు సాధువులకు భోజనము పెట్టెదరు), 3. దావూజీమందిర్ :- బలరామాలయము, (అంతయు వైష్ణవ సంప్రదాయము. ఆలయము రమ్యముగ నుండును.) ఇట్లే రామానుజకూటము, రామటేకడి, లంబేహనుమాన్, నరసింహాటెకిడి మొదలగునవి గలవు.

వసతులు :- సుమారు 15 ధర్మశాలలు గలవు. టాంగాలు, బండ్లు దొరకును. గోమతిగంగ యను చెరువులో

శ్రీరణచోర్ భగవాన్ - డాకోర్ ద్వారక



స్నానముచేయవలెను. ధర్మశాలలో రూ 5/- అడ్వాన్సు తీసి కొని తిరిగిపోవునప్పు డిచ్చివేయుచుందురు. ఇది అన్ని ధర్మ శాలలలోను మామూలే.

ఉత్సవములు :- నవరాత్రులకును, కార్తికమాసము లోను గొప్ప ఉత్సవములు జరుగును. వానికి దాదాపు లక్ష యాత్రికులకు పైగా అన్ని ప్రాంతములనుండి వచ్చెదరు.

చూడదగినవి : గోమతిఘాట్:- ఇది ప్రధానమైనస్నాన ఘట్టము. ఇచ్చటనే స్వామి ఒక ముస్కుపుడకకు సరితూగెనట. అందుననే ఆలయములో ఎడమప్రక్క పెద్ద వెండిత్రాసు గలదు.

పాదచరణములు:- గోమతీగంగనదుకు వంతెన నేర్పర చిరి. అచ్చట 1212 లో రణచోర్ జీ మొట్టమొదట వచ్చి నీటిలో 11 దినములు దాగియుండుటకు చిహ్నముగ పాదు కలు ప్రతిష్ఠించిరి. నీటిలో చేపలు, తాబేళ్ళు హెచ్చుగ గలవు.

డంకనాథ్:- ఇదియు నీయొడ్డున గలదు. ఢంకఋషిచే నేర్పరచబడిన గ్రామము గాన డాకోర్ అయ్యె నందురు.

శ్రీకృష్ణదేవాలయము :- ఇచ్చట శ్రీకృష్ణమూర్తిని ద్వారకనుండి తెచ్చి ప్రతిష్ఠించిరట. స్వామిని రణచోరజీ యందురు. ఆలయములోనికి చాతుర్వర్ణ్యమువారిని పోనిచ్చె దరు. ముందుగ ప్యాసుపొందవలెను. ఇది సులువుగనే లభించును.

లక్ష్మీఆలయము:- రణఛోర్ ఆలయమునుండి అర ఫ. దూరము గలదు. ఆలయము పాలరాతితో అలంకరించబడినది.

బోడానాథ్‌మందిరము :- ఇది యీ ఆలయమునకు నెదుట నున్నది. రణఛోర్‌నాథుని ద్వారకనుండి తెచ్చినది బోడానాథుడే. ఇది ఆయనసమాధి. భూగర్భమున గలదు.

## కపద్వన్ జీ

మార్గము :- ఇది డాకోరునుండి 20 మైళ్ళు. బస్సులు గలవు. ఈ పట్టణముచుట్టు కోటగోడ కలదు. తూర్పుగేటువద్ద ధర్మశాల గలదు. శిథిలమైన పెక్కుమసీదులు, దర్గాలు గలవు. రు 1½ లక్షలతో నిర్మింపబడిన జైనాలయము దర్శనీయము

వేడినీటిబుగ్గలు :- డాకోర్‌కపద్వన్‌జీలనడుమ వేడినీటి బుగ్గలు గలవు. అధికోష్ణోగ్రత 115 డిగ్రీలు. ఇందు స్నానము చేయుటచే చర్మసంబంధమైనజబ్బులు పోవునని ప్రతీతి.

☞ తిరిగి డాకోర్ చేరి అచ్చటనుండి ఆనంద జంక్షన్‌ద్వారా అహ్మదాబాద్ చేరి కథియవార్ ప్రయాణము చేయవలెను. దీనినే సౌరాష్ట్ర మందురు.

సౌరాష్ట్రదేశము 3 వైపుల సముద్రముచే చుట్టబడి ఒకవైపు భారతదేశముతో కలుపబడియున్నది. దీనిని ద్వీపకల్ప మందురు. ఇది అనేకస్వదేశసంస్థానములతో నుండెడిది. నేడవన్నియు భారతయూనియన్‌లో కలిసిపోయినవి. వానిలో

ముఖ్యమైనవి జునాగడ్, నవానగర్, భావనగర్, మోర్వి, గొండాల్, పోర్బందర్, ధారేన్గధార్, కతియవార్, 1101 మైళ్ళరైల్వేలైను అన్నిపట్టణములను కలుపుచు పోయినది. నేడీరైల్వే అంతయు వెస్టర్న్ రైల్వేలో చేరినది. సౌరాష్ట్రము చారిత్రకముగను, ఆధ్యాత్మికముగను ప్రసిద్ధిచెందినది.

## భీమనాథ్ (BHIMANATH)

ఇది అహ్మదాబాదునుండి 88 మై. రూ3-30 పై. రైలు చార్జి. అహ్మదాబాద్-ధోలకా-డన్ధుకా-బోటాడ్ మార్గమున గలదు. ఇచ్చట భీమనాథాలయము చాల గొప్పది.

## గథడా (GADHADA)

భీమనాథ్నుండి బోటాడ్ - చింగలజంక్షన్ మీదుగా గథడా చేరవలెను. 21 మై. రు 0-72 చార్జి. ఇచ్చట గొప్ప హిందూదేవాలయములు గలవు.

## పాలిటానా (PALITANA)

మార్గము :- గథడానుండి నింగలజంక్షన్, ధోలా జంక్షన్, షిహోర్ జంక్షను, మీదుగా పాలిటానా చేరనగును. 61 మై. చార్జి. 2-30 పై. లగును.

షిహోర్ :- ఇది పాలిటానామార్గములో వచ్చును. ఇచ్చటి కోటలో చేతితో వ్రాసిన చిత్రములు విచిత్రముగ

నుండును. పాలిటానా గొప్ప జైనయాత్రాస్థలము. ఆలయము లన్నియు కొండపైన గలవు. ఈ క్షేత్రశిల్పదర్శనార్థము జైను లన్ని మూలలనుండి విశేషముగవచ్చుచుందురు. జైనయాత్రా పర్వతము లైదింటిలో నిది యొకటి. ఈ పర్వతమును 'సతుం జయ లేక శత్రుంజయ' అని యందురు. దీనిపైన 863 జైన ఆలయములు గలవు.

## భావనగరు (BHAVNAGAR)

**మార్గము** :- పాలిటానానుండి తిరిగి షిహోర్ చేరి అచ్చటనుండి భావనగర్ చేరవలెను. (మీటర్ గేజిలైను) 23 మై. చార్జి 0-79 పై. లగును. రైల్వేస్టేషనుగల పట్ట ణము. వెష్టర్న్ రైల్వేలోనిది. ఇది భావనగర్ స్టేటుకు ముఖ్య పట్టణము. ఇది వ్యాపారరీత్యా బహువృద్ధిచెందినది. స్టీమరు లీరేవులోనికి వచ్చును. చక్కని కాలేజి, రాజభవనములు చూడనగును. సౌరాష్ట్రములోని పెద్ద నగరములలో నిది యొకటి. ఇది ప్రధానమైన విద్యాకేంద్రము. ఇచ్చటి బార్టన్ గ్రంథాలయము (Barton Library) సౌరాష్ట్రములో నెన్న దగినది. గొప్ప మ్యూజియం గలదు. ప్రఖ్యాత వైద్యా లయము, అనేక యంత్రశాలలు గలవు. గౌరీశంకర్ సరస్సు, విక్టోరియా పార్కు, గంగాజీ రూపవాణీ చలువరాతి ఆలయ ములు ప్రయాణికుల మరింత ఆకర్షించును. స్వామి రామదాసు గారి ఆశ్రమము గలదు.

## వాలభి (Valabhi)

వాలభి సౌరాష్ట్రమున నేటి భావనగరునకు 22 మైళ్ళ దూరమున గలదు. ఇది యొకప్పుడు మహానగరమై వెలుగొం దెను. ఇది గొప్ప రేవుస్థలముగ నుండెనట. కాని నేడు సము ద్రము దూరమాయెను. అయిన నిటగల పెద్దశిలలపై గల నీటి తాకుడు గుర్తులనుబట్టి పూర్వము సముద్ర మింతవఱ కుండెడి దని తెలియుచున్నది.

ఈ నగరమును హుయాన్ సాంగ్ దర్శించి యిది మహా జనసమ్మర్దము గలదనియు, 100 మంది కోటీశ్వరులే గల రనియు వ్రాసెను. నాగార్జును డిచటికి జైనమత సాధువుల రావించి గొప్పసభ గావించి వారిద్వారమున జైనవాఙ్మయ గ్రంథములను బ్రోగుచేసెనట.

నలందలోవలె వాలభిలో హీనాయన శాఖకు చెందిన విశ్వవిద్యాలయము నడచెనట. ఇటకు విదేశాలనుండి గూడ తమవిద్యకు వన్నెపెట్టుకొనుటకా యనున ట్లధ్యాపకులు, విద్యార్థులు వచ్చెడివారట. ఈ విశ్వవిద్యాలయము 400 సం॥లు నడచెను. గొప్ప పేరు గాంచెను.

## తలజా (TALAJA)

ఇది భావనగరునుండి 36 మై. న్యారోగేజితో కలుప బడినది. ఇది భావనగరుస్టేటులో నొక జిల్లాగా నుండెడిది.

పాలిటానాకు వచ్చిన యాత్రికులందరు నిచ్చటికిని తప్పక వచ్చి యిచటి శిల్పచాతురిని చూచిపోవుచుందురు.

## వేరవల్ (VERAVAL)

**మార్గము** :- తలజానుండి మహూవా, ఢసా గారు సహాసాజంక్షన్, ఖిజడియాజంక్షన్, అమ్రెలి, ధారీ, విసవ ధారు, తలాలామీదుగా వేరవల్ చేరవలెను. మార్గములో చూడదగినపట్టణము లెన్నో గలవు. మొత్తము 230 మైళ్ళు. చార్జి రూ 8-56 పై. లగును.

## అమ్రెలి (AMRELI)

ఖాజాంద్ జెడియాజంక్షనునుండి ఈపట్టణమునకు మారవలెను. ఇందు గ్రంథాలయమున నాణెములమీద శిలలమీద పురాతనవిజ్ఞానపరిశోధకచిత్రములు లిఖించబడియున్నవి.

వేడిసీటబుగ్గలు :- ఇవి గిరినారు అడవులలో తూర్పున తులసీశ్యామువద్ద గలవు. తలాల-విసవదార్ స్టేషనులమధ్య పయనించుచున్నప్పుడు రైలులోనుండి వీనిని గాంచనగును. భారతదేశమున సౌరాష్ట్రములో గిరినారు అడవులలో మాత్రమే సింహము లున్నవి. ఇవి ఆసియాలోకెల్ల సింహాలకు నిలయమైనవి. గిర్ అడవులలో 1965 నాటికి గుజరాత్ ప్రభుత్వపులెక్కల ననుసరించి 134 ఆడసింహాలు, 82 మగసింహాలు, 69 సింహపు పిల్లలు గలవు. ఆసింహాల జీవితకాలము సగటున 30 సం॥లు.

గుప్తప్రియాగ :- తలాలనుండి దేల్‌వాడాకు రైలు గలదు. దేల్‌వాడా వైష్ణవులయాత్రాస్థలము. (దీనినే గుప్త ప్రియాగ అందురు. ఇచ్చటనుండి బస్సువిూద 4 మై. పోర్చుగీసు ద్వీపము గలదు. దీనికే దివ్ (DIV) అందురు. ఇచ్చట జైనతీర్థములు గలవు.

## సోమనాథపట్టణము లేక ప్రభాసపట్టణము

ఇది వేరవల్ స్టేషనునుండి తూర్పుగా 3 మైళ్ళు. రైల్వే బస్సుసర్వీసుచే కలుపబడియున్నది. ఈ పట్టణముచుట్టును పురాతన మైనకోట గలదు. అనాది ఆలయము. చరిత్రలోను, మత సంబంధమునను ప్రసిద్ధిగలపట్టణము. గజనీమహమ్మదుచే అనేక పర్యాయములు కొల్లగొట్టపడినది. సోమనాథాలయము సముద్రము నానుకొనియున్నది. ఇది ద్వాదశజ్యోతిర్లింగములలో నేడవది. మన భారతప్రభుత్వము సోమనాథాలయమును పునరుద్ధరించి క్రొత్తగ విశాలముగ కట్టించి ప్రతిష్ఠించిరి. పురాతనాలయము నొకమ్యూజియముగ అమర్చిరి. నూతనాలయమున లింగమును తాకవీలుగాదు; గాని భూగర్భములోని ప్రాతసోమనాథుని అందరు తాకి స్వయముగ అర్చించవచ్చును.

గజనీమహమ్మదు సోమనాథాలయమును కొల్లగొట్టిన తదుపరి శ్రీ అహల్యాబాయి 1800లో తిరిగి సోమనాథాలయమును భూగర్భమున ప్రతిష్ఠించెను. 20 మెట్లు దిగిన భూగర్భ ఆలయమును చేరనగును. ఇచ్చట సంవత్సరముపొడుగునను

24గం॥ అఖండదీపారాధన వెలుగుచుండును. నూతనాలయము 11-5-1951 తేదీన భారతరాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ గారిచే ప్రతిష్ఠించబడినది.

నాటినుండి నేటివరకు అంచలవారీగా నిర్మాణము రూ 24,92,000 ఖర్చుతో తయారైనది. ఆలయ శిఖరము 155 అడుగుల యెత్తున సముద్రతీరమున గంభీరముగ నిర్మింపబడి యున్నది. 13-5-1965 తేదీన శిఖరమున కలశస్థాపనోత్సవము మహోన్నైభవముగా గావింపబడినది.

భాలక తీర్థము :- ఇది సోమనాథాలయసమీపమున గలదు. ఇచ్చట కిరాతుడు శ్రీకృష్ణభగవానుని బాణముచే గొట్టెను. ఇచ్చట కృష్ణభగవానునిపాదములో బాణము దిగి యున్నందువలన గాయమైనట్లు చూపువిగ్రహము గలదు.

సంగము:- ఇది త్రివేణి కపిల, సరస్వతి, హిరణ్య అను 3 నదులకలయికచే నేర్పడిన సంగము.

దేహూత్సర్గ-శ్రీకృష్ణభగవాను డవతారము చాలించి అంతర్ధాన మొందినతావు. దాని కెదురుగ నుండు నొక గుహ లోనికి బోయి బలరాము డదృశ్యుడైనట్లు చూపుదురు.

శ్రీకృష్ణావతార సమాప్తిప్రదేశమైన దేహూత్సర్గ మను ప్రదేశమున ఒకలక్షరూపాయల వ్యయముతో 'గీతామందిరము' హిరణ్యానదీతీరమున నిర్మింపబడినది. గీతామందిరమునందలి

హాలు 18 స్తంభములపై నిర్మింపబడినది. గీత పదునెనిమిది అధ్యాయములు 18 స్తంభములపైన చలువరాతి పలకలపై చెక్కబడి బహుజనాకర్షకముగ నున్నది.

ప్రాచిపిప్ల :- ఇది వేరవల్ నుండి 16 మై. రైల్వేబస్సు సర్వీసు గలదు. ఇచ్చట శ్రాద్ధములు పెట్టుదురు. సుభద్రార్జు

(పైన) శ్రీకృష్ణనిర్యాణస్థానము, (క్రింద) నూతన సోమనాథాలయము
ప్రభాసపట్టణము



నుల వివాహమహోత్సవ మిచట ప్రభాస పట్టణమున జరిగెను. ఇచ్చట సముద్రస్నానము పిండప్రదానము ముఖ్యము.

సూర్యమందిర్ : సూర్యకుండు, శారదాపీఠము (శంకర మఠము) చంద్రమహాళీశ, నరసింగ పెరుమాళ్ల ఆలయములు గలవు. శ్రీ వెంకటేశ్వరస్వామివారిఆలయము:- (ఇచ్చట 3 ధర్మ శాలలు గలవు. జైనఆలయము:-ఇది అతినూతనముగ 9లక్షల వ్యయముతో నిర్మింపబడినది. అంతయు పాలరాతితో అద్భుత శిల్పముతో నిర్మించిరి.

## జునాగడ్ (గిరినారు) (JUNAGADH) లేక రైవతపర్వతము

మార్గము:- వేరవల్‌నుండి జునాగడ్ 41మై. రూ1-58 చార్జీ. జునాగడ్ అనాదిపట్టణము. నేడిది అనేకరీతుల వృద్ధి పొందినది. ఇది పైపర్వతముల క్రిందిభాగమున నిర్మించబడి యున్నది. దీనినే జరాసంధునిపట్టణ మందురు.

గిరినార్ పర్వతములు:- ఇవి జునాగడ్‌కు తూర్పుదిశగ నైదుశిఖరములుగ నున్నవి. పాలిటానాతరువాత రెండవగొప్ప జైనతీర్థము. ఆశిఖరములమీద ఒక్కొక్క ఆలయము గలదు. నిమినాథ్, గోముఖ, గంగ, అంబాజీ, గోరకనాథ్, గురుదత్తా త్రేయ, కాలికాదిశిఖరములు గలవు. స్టేషనునుండి గిరినార్ కొండదిగువకు 6మై. బస్సుచార్జీ 0-37 పై. గోరకనాథశిఖరము 3,666 అ. ఎత్తున నున్నది. ఈ ఆలయములలోని శిల్పము కొని యాడదగినది. ఈక్షేత్రము పాలిటానావలె జైనతీర్థయాత్రా

స్థలము. ఈ ప్రాంతముననే మర్ఘీకుండు, దామోదర్ జీ ఆలయము, దామోదర్ కుండు చూడదగినవి. గిరినార్ కొండలలో దాదాపు 16 ఆలయములు గలవు. వానిలో పెద్దది అనాదియైనది 'నిమినాథ్' ఆలయము. ఈ ఆలయము చుట్టు 70 చిన్న ఆలయములు గలవు. ఒక్కొక్కదానియందు తీర్థంకర్ నిమినాథవిగ్రహములు గలవు. అంబాలయము తప్పక దర్శింపదగును. జూనాగడ్ పట్టణములో 'ఉపర్ కోట' పురాతనకోట, భూగర్భరహస్యమార్గములు, మ్యూజియము దర్శింపనగును.

వసతులు:- ధర్మశాలలు గలవు. బండ్లు. టాంగాలు. డోలీలుకూడ గలవు. గిరినార్ కొండ అడుగుభాగమునకు వెళ్లుటకు బస్సులు సత్రమునకు వచ్చి యాత్రికుల నెక్కించుకొనును.

గిరినార్ పర్వతముపై జైనఆలయములు – జూనాగడ్



జునాగడ్ పట్టణములో చూడదగినవి: 1. శక్కర్ బాగ్‌లో నున్న జంతుప్రదర్శనశాలలో(Zoo) గిరినార్ సింహములు, చిరుత పులులు చూడదగినవి, 2. విల్లింగ్‌డన్‌డామ్:- దాదర్ కొండల వద్ద వినోదముగ నుండును. 3. నరసింహ మెహతామందిర్ : ఇది గుజరాతులో గొప్పకవీశ్వరుడు భక్తుడునైన నరసింహ మెహతావారి నివాసస్థానము. ఆంధ్రమున శ్రీ త్యాగరాజును వలె గుజరాతులో వీరిని గొలిచెదరు. ఆయన అర్చించిన నరహరిస్వామిమందిరము గలదు. భక్తులనేకు లిచ్చట వివాహాదిశుభకార్యములు గావించుకొనుటకు వచ్చెదరు. 4. అశోక లేఖ : గిరినార్ వెళ్లుబస్సుదారిలో గలదు. ఇది బి.సి. 250 లో నిర్మించిన పెద్ద యేకాండపుశిల. దానిపై బౌద్ధమత సిద్ధాంతములు చెక్కించబడియున్నవి. 5. సర్కిల్ చౌక్ :- ఇది జునాగడ్‌కు ముఖ్యమైనబజారు, షాపులన్నియు నొకేచద్ధతిని గుండ్రముగ నిర్మింపబడి యున్నవి. 6. ఉప్పర్‌కోట:- (పురాతనపు కోట) ఇది పట్టణమునకన్న నెత్తైన గలదు. ఇందు ఆంజనేయ దుర్గాలయాదులు గలవు. లోనికి వెళ్లుటకు ననుమతి పొందవలెను. 7. మ్యూజియం (దీనినే కచ్చేరి యందురు.) ఇది సర్కిల్ చౌకునకు 50 గజములలో టాంగా స్టాండువద్ద గలదు. ఇందు జునాగడ్ పూర్వపరిపాలకుల చిత్రములు క్రమప్రకారమేర్పరచిరి. ప్రభువులు వాడిన వెండిబంగారపు మంచములు, కుర్చీలు, మేనాలు, అంబారీలు మొదలగునవి ఎన్నో గలవు.

## పోర్బందర్ లేక సుదామపురి (PORBANDAR)

**మార్గము :-** ఇది జునాగడ్ నుండి జెటల్‌సార్ జంక్షన్ మీదుగా 147 మై. రూ. 5-49 చార్జి. ఇది పురాతనమైన రేవుపట్టణము. ఆఫ్రికాతో గొప్పవ్యాపారము జరుగుచుండును. ఇది గాంధీజీజన్మస్థాన మగుటచేత నీపట్టణ మభివృద్ధికి తేబడెను. శ్రీకృష్ణుడు కుచేలున కైశ్వర్య మొసగినది యీ నగరముననే.

వసతులు :- టాంగాలు, బండ్లు, టాక్సీలు, బస్సులు, గలవు. ధర్మశాలలు గలవు.

మొదటిది-సుదామమందిర్ * రెండవది- గాంధీజీస్మారకమందిర్ -పోర్బందర్



చూడదగినవి:- 1. దర్యామహాల్, 2. నత్వార్ బాగ్,

మహాత్మాజీ జన్మగృహము-పోర్బందర్



3 సుదామాలయము :- స్టేషనునుండి 4 ఫ. సిటీ బస్సులో 0-15. విశాలాలయము. ఇట పద్మ వ్యూహమును నిర్మించిరి. యాత్రికు లందు ప్రవేశించి నడచి నడచి చివర కెట్లో బయటికి రాగల్గుదురు. దీనికి చార్జి 0-34 పై. లగును. 1903 లో భావశింగుజీ ఆలయమును పునరుద్ధరించిరి, 4. అశ్మవతీఘాట్ :- ఇది శ్మశానము, 5. మాధవపురము లోని మాధవాజీ ఆలయము, 6. మూలద్వారక విశ్వాడలో నున్నది, 7. అనేక యంత్ర శాలలు, (మిల్లులు), 8. మారీన (MARINA) సముద్రతీరపు రోడ్డు, హార్బరుకూడ దర్శనీయము, 9. మహాత్మాగాంధీ జన్మగృహము:- గాంధీగారి పురాతనగృహము. అందు వారు జన్మించిన గదిని పవిత్రముగ నుంచిరి. దానిప్రక్కనే లక్షలు

వెచ్చించి స్మారకమందిరము పాలరాతితో చక్కగ నిర్మించిరి. ఇట 67 దీపములతో అలంకరింపబడిన స్తంభమును, గాంధీ జీవితఘట్టములు హిందీలో చలువరాళ్ళపై చెక్కబడియున్నవి; దర్శనీయములు. నిరంతరము యాత్రికులు వచ్చుచుందురు. 10. శ్రీ సత్యనారాయణమందిర్ :- చాలపెద్ద ఆలయము, ప్రవచనహాలులో గీతాశ్లోకములు గోడలపై చెక్కిరి, 11. కమలానెహ్రూపార్కు:- నూతనముగ నేర్పరచిరి, 12. భోజేశ్వరమహాదేవు, 13. కేదార్‌నాథ మహాదేవు, 14. బారాముఖహనుమాన్, 15. పంచముఖమహాదేవు, 16. రామజరుఖ, 17. లక్ష్మీనారాయణమందిర్, 18. ఇంద్రవిజయహనుమాన్ (సముద్రతీరమున) రణఛోరమందిర్ - మొదలైన అనేకాలయములు గలవు.

గురుకుల్ :- ఇది ప్రభుత్వమువారిచే నడుపబడుచున్నది. స్త్రీలకుమాత్రమే చూచుట కవకాశము గలదు.

☞ పోర్‌బందర్‌నుండి గోమతి, ద్వారక వెళ్లువారు రైలుమీద వెళ్ళిన 20 గం. పట్టును. బస్సుమార్గములోనైన మూలద్వారక, హరసిద్ధి (ఉజ్జయినిలోని హరసిద్ధి అమ్మవారు ఇచ్చటరాత్రివేళ నుండుననియు పగలు ఉజ్జయినియం దుండుననియు అచ్చటివారి విశ్వాసము) మొదలగు క్షేత్రములు దర్శించుచు త్వరలో ద్వారక చేరవచ్చును. చార్జి 1-50 నయాపైస లగును.

## గొండల్ (GONDAL)

మార్గము:- పోర్‌బందరునుండి రైలుమీద బోదలచినవారు వెనుకకు వచ్చి జెటల్‌సార్ జంక్షన్ మీదుగా గొండల్,

రాజకోట్, జాంనగర్ మీదుగా ద్వారక చేరవచ్చును. లేదా పోర్ బందరునుండి ద్వారకకు స్టీమర్ లో రావచ్చును.

సౌరాష్ట్ర-రాష్ట్ర మేర్పడకపూర్వ మిది యొక ప్రత్యేక సంస్థానము. సౌరాష్ట్రమున సీనగరమే సిమెంటుఫ్యాక్టరీకు, విద్యుద్దీపములకు ప్రారంభనిలయము. పశ్చిమరైల్వేకు మండల కేంద్రస్థానము.

ఇట భాగవతశబ్దకోశ్ బహువ్యయముతో సిద్ధపరుప బడినది. ఇది గుజరాతీవాఙ్మయమున కెంతో వన్నె తెచ్చెను. ఎలెక్ట్రిక్ లితో ప్రింటింగువర్క్సు, ఆయుర్వేదరసాయనశాల, స్వామినారాయణాలయములు దర్శనీయము.

## రాజకోట (RAJKOT)

ఇది గొండల్ నుండి పోవు వీరంగం-పోరబందర్ మీటర్ గేజి లైనులో నున్నది. ఇది సౌరాష్ట్ర మధ్యభాగమున గలదు. శ్రీ గాంధిమహాత్ముడు తనవిద్యాభ్యాస మిచ్చటనే కావించెను.

చూడదగినవి:- ధర్మేంద్రసింహ్జీ కళాశాల, (శ్రీ) వల్లభ కన్యావిద్యాలయము, రాజకుమార్ కళాశాల. రెండు స్టేషన్లు గలవు. అన్నివసతులు గలవు. వాట్సన్ (WATSON) మ్యూజి యము దర్శనీయము.

## జాంనగర్ (JAMNAGAR)

మార్గము:- గొండల్ నుండి రాజకోటమీదుగా జాంనగర్ చేరవచ్చును. దీనినే నవానగర్ అందురు. ఈ నగర

రాజునే రాజప్రముఖుగ నియమించిరి. ఇది రైలుస్టేషను. పోర్‌బందర్ నుండి జాంనగర్ 178 మై. చార్జి రూ. 6-70 పై. ఇది క్రికెట్ ఆటలో ప్రపంచవిఖ్యాతిగల రంజిత్ రాజుగారి కాలములో వృద్ధిచెందెను. విశాలమైనబజారులు, మార్కెట్లు, సుందరరాజభవనములు గలుగుటచే నిది (Jewel of Kathia-war) కథియవారు శిరోమాణిక్యమని ప్రసిద్ధిజెందెను. సౌరాష్ట్రమునకు రాజధానీనగరము.

వసతులు:- సిటీబస్సులు, టాక్సీలు (మైలుకు 0-75) ఆటోరిక్షాలు [మైలుకు 0-37 ఇద్దరకు] టాంగాలు గలవు.

చూడదగినవి :- 1. చిత్రపటసంగ్రహము :- (Picture Gallery) ఇందు అపురూపచిత్రపటములు గలవు, 2. సోలేరియం:

సోలేరియము - జాంనగర్



ఇట్టిది తూర్పుఖండములలో నెచ్చటను లేదు. ఇదిచూపరుల కాశ్చర్యమును కల్పించును. ఇది సూర్యకిరణచికిత్సాభవనము. ఇది రెండుభాగములు, (1) కదలనిభాగము, (2) 40 అ. ఎత్తున తిరుగుభాగము. రెండవభాగములో పదిగదులు గలవు. ఈ గదులను సూర్యు డేదిక్కున నున్న ఆదిక్కునకు త్రిప్ప వచ్చును. ఆగదులలోని రంగురంగు గ్లాసులద్వారా సూర్యకిరణములు రోగులమీదపడి రోగముల నివారించును. నిత్యము సా॥ 3 గం. నుండి సా॥ 5 గం. వరకు దర్శింపవచ్చును. స్టేషను నుండి సోలేరియం పదినిమిషములనడక, 3. ఇర్విన్ ఆసుపత్రి, 4. భవేంద్రవిలాస్, 5. భవవిలాస్, 6 లకోటకోట (Lakhota-Kotha) 7. విమానాశ్రయము, 8. బేడీరేవు, ఇది జాంనగర్ నుండి, 4 మై. రైలుమార్గము గలదు. ఇచ్చట పెద్దస్టీమర్లు

లకోటకోట



ఆగును. 9.జనాబాయిటవర్, జూబ్లీగార్డెన్సు, 10.(ZOO) జంతు ప్రదర్శనశాల. జాంనగర్ నుండి కచ్ (CUTCH) వెళ్ళుటకు రాచబాట గలదు. తపాలబస్సులు పోవుచుండును బజారులో చక్కని జైన ఆలయములు గలవు. 11. రంజిత్ సాగర్ సరస్సు 6 మై. దూరము.

ఉద్యానవనములు:- తులసీదాస్ పార్కు, 2. కేంబ్రిడ్జి హౌస్ గార్డెన్సు, 3. లకోటావనములు, 4. జూబిలీగార్డెన్సు, 5. జాంబంగళాగార్డెన్సు.

లకోటకోట:- ఇది పెద్ద చెరువులో నిర్మింపబడిన గొప్ప భవనము. చెరువుచుట్టు చక్కని మెట్లు, బురుజులు గలవు. ఈభవనమును కలుపుచు చక్కనిరోడ్డువలె రాతిగోడ నీటిలో నిర్మించిరి. కోటలో మ్యూజియం గలదు.

రణఛోడ్ దాస్ మహారాజ్:- వీరు గొప్పసిద్ధపురుషులు. ఆహారము పుచ్చుకొనరు. జాంనగర్ లోపండ్జిబాండ్జిలో సుమేర్ క్లబ్ గార్డెన్సు వెనుక నున్నారు. వారి ఆశ్రమము దర్శింపనగును. ఈప్రాంత మంతట ఒంటెలు విశేషముగ నుండును. సామానులు మోయుటకును, బండ్లు లాగుటకును ఒంటెలే.

## పిండార

మార్గము:- దీనిని చేరుటకు జాంనగరునుండి ద్వారక వెళ్ళుమార్గమున 60మైళ్ళలో భాటియా (BHATIA)స్టేషనులో

దిగవలెను. అచ్చటినుండి 16 మైళ్ళలో పిండారక్షేత్రము గలదు. ద్వారక వెళ్లుయాత్రికులు మొదట పిండారక్షేత్రములో అన్న శ్రాద్ధము చేసి పిండప్రదానము గావించి ద్వారకకు వెళ్ళుదురు. ఇచ్చటివిశేషమేమన పితృదేవతలకై వేసెడిపిండములు నీటిలో మునుగక తేలును. ఇది ప్రబలనిదర్శనము. దీని పూర్వగాధ తెలియవలెను. ధర్మశాల గలదు. భాటియాస్టేషను నుండి అగ్గురకు రెండెడ్లబండికి రూ. 8/-లు తీసికొందురు.

భారతయుద్ధమున మరణించినవారి కగ్గున ఈక్షేత్రోదకముల పిండములు వేయగా దూర్వాసునిమహిమచే నవి నీటిపై దేలియాడెనట. శ్రీకృష్ణుడు దూర్వాసుని మహిమకు సంతసించి వరముకోరుకొనుమనగా నాపిండారాక్షేత్రమున వేయబడిన పిండములవలన బితృదేవతలు మోక్ష మలంకరింతు రనుటకు నిదర్శనముగా బిండములు నీటిపై దేలియాడునట్లు చేయు వర మడిగెనట. అట్లే కృష్ణు డనుగ్రహించెనట. నేటికిని నట్లే జరుగుచున్నది.

## ద్వారక (DWARAKA)

మార్గము:- ఇది భాటియాస్టేషనునుండి 26మై. రైల్వే స్టేషను. 0-91 పై. చార్జి. ఇది అతిప్రాచీనమైన నాలుగు ధామములలో నొకటి. సప్తపురులలో నొకటి. ఇది 98వ దివ్యదేశము. జీవితములో నొక్కసారియైన తప్పక ద్వారకాయాత్ర చేయవలెనని ప్రతిభారతీయుడు ఆతురపడవలెను.

శ్రీకృష్ణుడు మధురను విడిచినతరువాత ద్వారకలోనే కాలము గడపెను. ఇందలి దేవాలయము లతివిశాలములు. జగన్మందిర మనెడి శ్రీరణఛోరజీఆలయము సర్వముఖ్యము. దీనికి 7 అంతస్తులు గలవు. దీనియెత్తు 150 అ. స్టేషనునుండి యొకమైలు 2ఫ. దూరము. ఈ యాలయము నొకే యొకరాత్రియందు దేవతలే నిర్మించిరని పురాణప్రసిద్ధము.

రణఛోరాలయము :- ఇదియే ద్వారకలో ప్రధానమైనది. స్వామి మహాకర్షణీయముగ నుండును. దేవకీమందిరము,

శ్రీద్వారకాధీశమందిర్ - గోమతీద్వారక



బలదేవాలయము, వేణీమాధవాలయముగూడ దర్శనీయములే.

శారదాపీఠము:-శ్రీశంకరాచార్యులవారు స్థాపించిన నాల్గుపీఠములలో నొకటి. రణఛోరాలయమునకు వెనుక గలదు. మఠమునకు కుడియెడమల నెన్నో ఆలయ, మందిరములు గలవు. ఇదిగాక యిచట 33 ఆలయములు, 9స్నానఘట్టములు, కుండములు గలవు. గోమతీసంగమునందు తప్పక స్నానము చేయవలెను. వేసవియందు మట్టమధ్యాహ్నముకూడ 60 నుండి 80 డిగ్రీల వేడిమాత్రమే. అందుననే సామాన్యులుగూడ దీనిని వేసవి మకాముగా చేసికొని సుఖముతో గడపుదురు.

అర్చనలు:- రూ. 5-25 అర్చన గావించిన లడ్డు, పూరీ వగైరా ప్రసాదముల నింటికి బంపెదరు. దీపావళికి, జన్మాష్టమికి విశేషోత్సవములు జరుగును.

వసతులు:- బండ్లు, టాంగాలు గలవు. తలకు 0-40 తీసికొందురు. టాంగాలో ముగ్గురను ఎక్కించుకొందురు అంతయు ఉప్పునీరు. మంచినీటిని 1 మైలు 2 ఫర్లాంగుల దూరము నుండి తేవలెను. ఇచ్చటివారు వర్షోదకమును కుండులలో నిలువచేసికొని జాగ్రత్తగా వాడుకొందురు. సాధారణముగ యాత్రికులు గోమతి, భేట్ద్వారకలనుమాత్రమే దర్శింతురు.

లక్ష్మీనారాయణాలయము:- ఇది గోమతి కవలియొడ్డుననున్నది. ఆలయములో రామనామపత్తర్ అనునొకరాయి

గలదు. ఇది నీటిలో తేలును. పైకి తీసిన బరువుగలమామూలు రాయియే. ఇట్టిరాళ్ళతోనే రామసేతువును నిర్మించియుందురు.

## భేట్ద్వారక (భేట్ శంకోద్వార్)

ఇది గోమతీద్వారకనుండి 18 మైళ్ళు. నడుమ రుక్మిణ్యాలయము గలదు. అష్టాదశపీఠములలో నిది యొకటి. భేట్ద్వారకకు అరాండా (ARAMDA) స్టేషనులో దిగి బోటుమీదగూడ పోవచ్చును. ఇచ్చట రు.1-25 భేట్ (టిక్కెట్టు) చెల్లించవలెను; గాన దీనికీ పేరు వచ్చినది. శ్రీకృష్ణపరమాత్మనున్న విగ్రహము గలదు. సులభమార్గము-రైలుమీద ఓకాపోర్టు చేరి, అచ్చటి నుండి పడవమీద భేట్ద్వారక చేరవచ్చును. 0-3 పై. చార్జి.

రుక్మిణ్యాలయము - ద్వారక



ఇది ద్వీపము. సర్వవసతులు గలవు. ఓకాపోర్టునుండి 0–19 పై. బోటు. 3 మై. సముద్రయానము. అరగంట పట్టును.

వసతులు:– గోమతీద్వారకనుండి ఓకాపోర్టు 20 మై. బస్సుకు 0–90 చార్జి. ఉ॥ 7–30, 10–30, సా॥ 2–30, 6–30 కు బస్సులు గలవు. 0–50 యిచ్చిన వింతలను జూపువారు వెంట వత్తురు. (గైడ్లు.)

## మిఠాపూర్ (MITAPUR)

గోమతినుండి ఓకాపోర్టు రైలుమార్గములో మిఠాపూరుస్టేషను వచ్చును. ఇది 1941లో నిర్మితమైన టాటాసోడా మిల్లు. దీనికర్మాగారము మైళ్ళకొలది వ్యాపించి యున్నది. ఇచ్చట ముఖ్యముగ బహువిధలవణములను తయారుచేయుదురు. (OKHAMADHI) అను రైలుస్టేషను చేరుసరికి 3 మై. కొలది తెల్లఉప్పరాసులు భూమిపై గాన్పించి ఆశ్చర్యము కల్గించును.

## గోపితలావ్

భేట్ద్వారక దర్శించి అటనుండి సముద్రముమీద 6 మై. ప్రయాణము గావించి మండ్రాడా (MANDRADA) వార్ఫు బోటుమీద వెళ్ళవలెను. 0–37. అతి ప్రమాదముగ కనిపించును. నావలు ప్రక్క కొదిగి నీరు పడవలలో పడుచుండును. భయపడక భగవన్నామస్మరణము చేయుచుండవలెను

ఆవలిగట్టుననున్న బస్సు సిద్ధముగ నుండును. ఈబస్సు నాగనాథ్ మీదుగ స్నానాదుల కవకాశ మిచ్చుచు గోపీతలావ్ పోవును. 20 మై. ను. 1 చార్జి. ఇది యొక చెరువు. శ్రీకృష్ణ నిర్యాణమును విని గోపికలీచెరువులో ప్రాణత్యాగము చేసిరట. గోపికల మెత్తనిహృదయములవలె దీనిలోని గోపీచందనము మెత్తగ నుండును గాన పవిత్రమగు నీచందనమును బొట్టుగ ధరింతురు. 0–10 పెట్టిన గంపెడు గోపీచందన మిచ్చెదరు.

## నా గ నా థ్

గోపీతలావునుండి 5 మై. బస్సు నిచ్చటగూడ గంట ఆపుదురు. ఇది ద్వాదశజ్యోతిర్లింగములలో నెనిమిదవది. ఒక చిన్నకోలను ప్రక్కన గలదు. నేల అంతయు గోపీచందనము సుద్ద విశేషముగ దొరకును. ఇట నెమిళ్లు విశేషము.

☞ అన్నిటిని దర్శించి సాయంతనమునకు గోమతీద్వారక చేరవలెను.

## నవలాఖిపోర్టు (NAVLAKHI)

ద్వారకనుండి తిరిగి జామనగరుమీదుగా నవలాఖిపోర్టు చేరవలెను. 'కచ్చి'కి వెళ్లువారి కీపోర్టునుండి పోవుట చాల సులభము. అన్ని ముఖ్యమైన రైళ్ళు ఇచ్చట కలియును.

## మోర్వి (MORVI)

ఇది అందమైన పట్టణము. మచ్చునదియొడ్డున గలదు. దీనిపైగల 1. (Suspension bridge.) ఊగువంతెన చూడ

నగును. 2. లాయిడ్ గేటు. 3. గ్రీన్ చౌక్ టవర్ పట్టణమధ్య గలదు. రాజసౌధములతో తులతూగుచుండును. స్టేషనుసమీపమున ధర్మశాలలు గలవు. పాటరీ గ్లాసువర్క్సు చూడదగినవి.

## రఫలేశ్వర్ (RAFALESHWAR)

మార్గము :- ఇది మోర్వినుండి రైల్వేస్టేషను. దీనికి సమీపముననే యొకశివాలయము గలదు. ఇది ఒకయాత్రాస్థలము. శ్రావణ, మాఘములలో గొప్పఉత్సవము జరుగును.

## వాంకనీరుజంక్షన్ (WANKANER)

ఇది రైల్వేస్టేషను. ఇచ్చటనుండి రోడ్డున 6 మైళ్ళలో జడేశ్వర్ అనుగ్రామము గలదు. కొండమీద ఆపేరుతోనే ఒక ఆలయము గలదు. ఇది అన్నివసతులు గలవేసవిమకాము.

## థాన్ (THAN)

ఇది యాత్రాస్థలము. ఈ పట్టణము చుట్టు కొండలచే సరస్సులచే చుట్టబడియున్నది. స్టేషనునుండి 4 ఫర్లాంగులలో ప్రఖ్యాత 'సూర్యాలయము' గలదు.

## ములిరోడ్డు (MULI ROAD)

ఇది స్టేషనునుండి మూడుమైళ్ళు. ఇచ్చట సుందరమగు స్వామి నారాయణాలయము గలదు. ఇచ్చట శ్రావణ, మాఘ మాసములలో ఉత్సవము జరుగును.

## ధారాన్‌గ్రధా (DHARANGADHRA)

మార్గము:- ఇది వద్‌వాన్ జంక్షన్ నుండి హాల్ వాలా పోవురైలుమార్గములో గలదు. రాజకోట వీరంగం స్టేషనుల మధ్య బెదరి పరుగిడు లేళ్ళగుంపుల దృశ్యము రైలుప్రయాణి కులకు మనోహరముగ నుండును.

### హాటకేశ్వరము (వడనగరు)

శివభగవానుని ముఖ్యలింగములు మూడింటిలో హాట కేశ్వరలింగ మొకటి. దీనినే పాతాళమందురు. నగరబ్రాహ్మ ణుల కీదేవుడు కులదేవత.

పశ్చిమరైల్వే - అహమ్మదాబాదు - ఢిల్లీలైనుమీద అహమ్మదాబాదునుండి 43 మైళ్ళదూరమున మేహసాణాస్టేషను గలదు. అచటినుండి యొకమార్గము తారంగాహిల్ వరకు బోవును. ఆ మార్గమున మేహసాణానుండి 21 మైళ్ళదూర మున వడనగరస్టేషను (VADNAGAR) గలదు. ఈవడనగర మున హాటకేశ్వరమందిరము ముఖ్యమైనది. ఇచట మరికొన్ని మందిరములు, ఒకజైనమందిరము గూడ గలవు.

ఇచట గ్రామసమీపమున నే సప్తర్ష్యాశ్రమము, విశ్వా మిత్రతీర్థము, పుష్కరతీర్థము, గౌరీకుండము; కపిలానది, నరసింహమందిరము, అజపాలకమహాదేవమందిరము మున్నగు నవి గలవు. ఇది క్రీ॥ శ॥ 3వ శతాబ్దమున నిర్మించబడినట్లు చరిత్రవలన, శాసనములవలన తెలియుచున్నది.

స్కాందమున నాగరఖండములో నీ హాటకేశ్వర మాహాత్మ్యము, వడ్నగర్ చరిత్ర విపులముగా తెలుపబడినది. ఈనగరమునకు ఆనందపూర్, చమత్కారపూర్, మదన్‌పూర్, నగర్ అను పేర్లు గలవు. ఈ పేర్ల మొదటియక్షరముల గలిపిన 'ఆచమన' మగును.

చమత్కారప్రభువు కుష్ఠరోగనివారణార్థము సకల తీర్థముల సేవించి రోగనివారణము నొందక నిరుత్సాహుడై యీహాటకేశ్వర క్షేత్రమును జేరుకొనెను. అట గల బ్రాహ్మణు లీ చక్రవర్తిని శంఖతీర్థమున స్నానముచేయు మనిరి. అత డట్లు చేయుటచే నతనివ్యాధి నయమయ్యెనట. ఆచక్రవర్తి సంత సించి యొకనగరమును నిర్మించి దానికి దన పేరున చమత్కార పురమని నామకరణముచేసి ఆ బ్రాహ్మణులకు దానమిచ్చె నట. అట అచలేశ్వరమహాదేవాలయ నిర్మాణముగూడ జేసిరి.

ఇట 'సరస్వతప్రాద' మను నొక సరస్సు గలదు. ఈ నగరము జైనులకుగూడ యాత్రాస్థలము. క్రీ॥శ॥ 411లో జైనగ్రంథమగు 'కల్పసూత్రమును' వ్రాసిన భద్రబాహు డీనగరవాసియే. ఒకప్పు డిట 300 ఆలయము లుండెడివని యితర దేశ యాత్రికులు వ్రాసిరి. హూయాన్‌సాంగ్ ఈ నగర మును గూర్చి విశేషముగ దనగ్రంథమున వ్రాసెను.

ఉత్సవములు:-చైత్రశుక్ల చతుర్దశి హాటకేశ్వరమహాదేవ

ప్రతిష్ఠాపనదినము, శ్రావణమున ప్రతిసోమవారము, నాగపంచమి, జన్మాష్టమి గొప్పవైభవముతో నుత్సవములు జేయుదురు

ఇంతటితో కథియావార్ (సౌరాష్ట్రయాత్ర) పూర్తియగును. ద్వారక నుండి వీరంగంవరకు నేరుగ దాదాపు 250 మై. ప్రయాణము. చుట్టు ప్రక్కలకు వెళ్ళుటవచ్చిన ఇంకొక 50 మై. మొత్తము 300 మైళ్ళ ప్రయాణము. సుమారు రూ 11/-లు రైలుచార్జీ యగును.

## సిద్ధపూరు (SIDDHAPUR)

మార్గము :- ఇది వీరంగంజంక్షనునుండి కాటోసాన్ (KATOSAN) మెహసానా (MEHSANA) మీదుగా 67 మైళ్ళు. చార్జి 2–52 పై. లగును. మెహసానానుండి సిద్ధపూరు వరకు ప్రదేశము రమ్యమైనది. ఈప్రదేశము కోతులు, నెమళ్ళు,

బిందుసరోవరము - సిద్ధపూరు



ఒంటెలతో నిండియుండును. ఇది సరస్వతీనదీతీరమున నున్నది. దీనినే 'మాతృగయ' అందురు. ఇది కపిలదేవుని జన్మస్థానము. గయలోవలెనే మాతృగయలో గూడ పిండము వేయుట ముఖ్యము.

గోవిందమాధవమందిర్, రణఛోర్ మందిర్, రాధాకృష్ణమందిర్ దర్శింపదగినవి. బిందుసరోవర్‌లో (మాతృగయ) మాతృవంశమువారికి ముఖ్యముగ నిచ్చట శ్రాద్ధములు చేయుదురు. యాత్రికులు నిరంతరము వచ్చుచుందురు. సరస్వతీనదీతీరమునగూడ శ్రాద్ధములు పెట్టుదురు. బిందుసరోవర్, అల్పసరోవర్, జ్ఞానవాపి సేవ్యములు. రైలుస్టేషనునుండి లెవెల్ క్రాసింగు దాటిన నేరుగ విశాలమైనరోడ్డు 3 ఫర్లాంగులదూరమున నున్న బిందుసరోవరమునకు వెళ్లును. మార్గమున అనేకమఠములు, మందిరములు గలవు. ఇచ్చట కర్దమ మహర్షి తపస్సు గావించెను. ఇచ్చట పిండప్రదానము ముఖ్యము. స్టేషను సమీపమున ధర్మశాల గలదు. సరస్వతీనదిలో నొకరకమైనసర్పము లుండును; గాని యెవరిని కఱవవు. స్టేషను సమీపమున శేషశాయియాలయము దర్శనీయము.

రుద్రమాల:- ఇది సరస్వతీతీరమున గలదు. రుద్రమాల లేక శివాలయ మందురు. ఇది 10వ శతాబ్దమున గుజరాతు దేశసోలంకీరాజులవంశస్థుడగు మూల్ రాజుచే సంకల్పింపబడి తదనంతర మాయనమనుమడైన సిద్ధరాజ జయసింగుచే బూర్తి

గావింపబడినది. నేడు మనము గాంధుదానినిబట్టి చూడ నాలయ మెంతపెద్దదో ఎట్టిశిల్పవిశిష్టమైనదో బోధపడి మహాశ్చర్యమును గలిగించును. ఇది శతాబ్దములు గడచినను స్తంభములపై గల శిల్పము, అర్చీలు, చెక్కు చెదరక చూపరుల ముగ్ధుల గావించుచుండును.

వసతులు:- స్టేషనునుండి సరస్వతీతీరము 1 మైలు దూరము. టాంగాలో నల్గురు కూర్చుండవచ్చును. తలకు 0-25. కొందరు పండాలు అన్నియు చూపి మాతృపిండములకు కనీసము రూ 5/-లు తీసికొందురు.

## కచ్ (CUTCH)

పూర్వము కచ్ ఒకస్వతంత్రసంస్థానము. కాని భారత స్వాతంత్ర్య మేర్పడినతరువాత దీని నొకప్రత్యేకరాష్ట్రముగ నేర్పరచిరి. ఇది 16,726 చ. మై. వైశాల్యము గలిగి దాదాపు 6 లక్షల జనసంఖ్యతో, భుజ్ (Bhuj) రాజధానిగా నేర్పాటైనది. నూతనముగ గాందిశీకులకొఱ కేర్పడిన గాంధిగాము దర్శనీయము. ఇచటగలకోట, కచ్ రాజులస్మారక మందిరములు దర్శనీయములు.

ఈప్రాంతమున దర్శనీయప్రదేశములు :- కేటేశ్వరాలయము, నారాయణసరోవరము, మణిపుర్ కోట, రామ్పుర వేలా, దేవీపున్, మాతోనామద్ (ఆశాపురదేవాలయము), భద్రేశ్వరము (జైనాలయము), హాజీపీరుసంత మొదలగునవి.

## గాంధీధామ్ (GANDHI DHAM)

మార్గము :- పాలన్‌పూర్ (PALANPUR) జంక్షన్ నుండి న్యారోగేజి రైలుమార్గమున దీనిని జేరవలెను. ఇది శరణార్థుల (REFUGEES) నిమిత్తము ఎడారిలో సర్వసౌకర్యములతో నూతనముగ నిర్మింపబడినది. భారత రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ గారిచే 2-10-1952 న తెఱవబడినది. ఇది కన్‌డ్లాలో (KANDLA) కట్టబోవు రేవుస్థలమునకును సింధియా కార్పొరేషన్ నగరమునకును లింకు కలుపును.

## స్తంభతీర్థము

ఈ స్తంభతీర్థమునే 'ఖంభాత్' (Khambhat) అనియు వ్యవహరింతురు. ఈప్రదేశము కాంబేసింధుశాఖకు దక్షిణ భాగమున మాహే, సబర్మతీనదులమధ్యమున గలదు. ఇది పౌరాణికముగను, జరిత్రాత్మకముగను బ్రసిద్ధినొందిననగరము. కార్తికేయుడు, తారకాసురు డనురాక్షసుని నీప్రదేశమున సంహరించి తన విజయచిహ్నముగ నొక విజయస్తంభమును స్తంభేశ్వరమహాదేవు డనునొకశివలింగమును బ్రతిష్ఠించెను. అందువలన దీనికి స్తంభతీర్థ మనుపేరు కలిగెనట.

ఒకానొకప్పుడీఖంభాత్ గొప్పనగరముగను, భారతమున గొప్పయోడరేవుగను బ్రసిద్ధినొందెను. జైనులు, బౌద్ధులు నిట ననేకాలయముల నిర్మించి వారియాత్రాకేంద్రముగ నేర్పఱచుకొనిరి.

జైనమతాచార్యులలో బ్రఖ్యాతివహించిన హేమ చంద్రాచార్య డీప్రదేశముననే జైనమతమును స్వీకరించి కొంతకాల ముండెనట. ఇటగల చింతామణి, శాంతినాథాల యములు దర్శనీయములు.

కాంబేసింధుశాఖ క్రమముగ మేటవేయుటచే నీనగర మున కోడరేవు ప్రాముఖ్యము తగ్గి క్రమముగా సూరత్ నగరమునకు బ్రాధాన్యము పెరిగెను.

ఇటకు 4 మై. దూరమున 'నాగరకా' అనుప్రదేశమున నారదప్రతిష్ఠిత బ్రహ్మాలయము గలదు. ఇట గలసూర్యాల యముగూడ దర్శనీయము.

## భద్రావతి

ఇది మైసూరుస్టేటులో నున్న పారిశ్రామిక కేంద్రము గాదు. ఇది 14వ శతాబ్దివఱకు గొప్ప యోడరేవుగ బ్రపంచ ప్రఖ్యాతిగనిన పురాతననగరము. ఈభద్రావతి చరిత్రాత్మ కమై కచ్ఛిలో మానాదేవికి 35 మై. దూరమున నుండెడిది. అది శిథిలము కాగా దానిసమీపమున దాదాపు 400 సం॥ల క్రింద నేటి నవీననగర మేర్పడినది.

ధర్మరాజరాజసూయయాగార్శ్వ మీ నగరమున గట్టి వేయబడినదని తెలుపుదురు. నాటి శిథిలములలో ముఖ్యముగ జూడదగినవి :- మానేశ్వర్ మహాదేవాలయము, ఫుల్ సార్

సరోవరము, ఆనసాపూరీ ఆలయము, దర్గాలు, మసీదులు, ప్రసిద్ధ జైనాలయము.

ఇట నీనగరవాసియైన జగడ్షహా గొప్పధనికుడు. చాల నుదారస్వభావుడు, ధర్మవీరుడు. ఈయనయే విశేష ధనము వ్యయపఱచి జైనాలయమును నిర్మించెను. చరిత్ర ప్రసిద్ధమైన ద్వాదశవర్ష మహాక్షామములో నీ ధనికుడు తన యావద్ధన, ధాన్యములను ధర్మము గావించి క్షామనివారణము గావించెనట.

## నారాయణసరోవరము

కచ్ఛప్రదేశమున నీ ప్రాచీనతీర్థము సముద్రపుటొడ్డున గలదు. ఇది భారతమునగల ప్రధానమైన సరోవరములలో నొకటి. బొంబాయినుండి యోడపై మాండలి చేరి కచ్ఛరాజధాని భుజ్ వచ్చి అచటినుండి మోటారుమీాద నిచటికి రానగును. భుజ్ నుండి వారమునకు రెండుసారులు ఆది, మంగళ వారములలో మోటారు వచ్చును. భుజ్ నుండి నారాయణ సరస్సు 80 మైళ్ళలో గలదు. ఇచటికి గార్తికపూర్ణిమనాడు జరుగు నుత్సవములకు వెళ్ళుట మంచిది. నారాయణసరస్సు ఒక చిన్నబస్తీ. రెండు ధర్మశాలలు గలవు. ఇచట ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, గోవర్ధననాథ్, టీకంజీ మొదలగు చూడవలసిన మందిరములు గలవు. నారాయణసరస్సునుండి 24 మైళ్ళదూరమున మోటారుమార్గమున ఆశాపురి దేవిమంది

రము గలదు. నారాయణసరస్సునుండి ముందు సముద్రతట మున బస్తీనుండి మైలుదూరమున కోటీశ్వర శివమందిరము గలదు. ఇక్కడ నీలకంఠమందిరముగూడ గలదు.

## పట్టాన్ (PATTAN)

మార్గము:- సిద్ధపూర్ నుండి 15 మైళ్ళలో పట్టాన్ పట్ట ణము గలదు. ఇది ఒకప్పుడు బలహారాప్రభువులకు రాజధానిగ నుండెను. ఇది 745 ఎ. డి. లో నిర్మించబడి, తూర్పుదేశమున కెల్ల నొక అందమైనపట్టణముగ వెలుగొందెను. 1000 ఎ. డి. నాటి కీపట్టణము 18 మై. విస్తీర్ణముగల్గి అనేక దేవాలయము లతో, కళాశాలలతో నిండియుండెనట. ఆరోజులలో 'కష్టమ్స్ పన్ను' నిత్యము రూ 5,000 వరకు వసూలయ్యెడిదట. దీనినిబట్టి వ్యాపారాతిశయము తెలియగలదు. ఇది 14వ శతాబ్దమువరకు గుజరాతుకు రాజధానిగ వెలసెను. కాని రాజధానిని క్రీ. శ. 1411 లో అహ్మదాబాదుకు మార్చుటచే పట్టాన్ నగర ప్రాముఖ్యము పడిపోయెను.

## మొఢేరా (MODHERA)

ఇది పట్టాన్ పట్టణమునకు 18 మై. ఇది నేడొకచిన్న గ్రామముగా నున్నది. ఇచ్చట నున్న సూర్యాలయము తూర్పు తీరముననున్న కోణార్కాలయమునకన్న శిల్పమున మించునని పెద్దల అభిప్రాయము. ఇది 1027 లో నిర్మితమైనది. ఇది పుష్పావతి అను చిన్న నదీతీరమున గలదు. పట్టాన్ కు 18 మై.

దూరమున మొఢేరారోడ్డు స్టేషను గలదు. ఈ సూర్యాలయ మున కెదుట రామకుండ నెడి సరస్సు గలదు. పురావస్తుశాఖ వారు దీనిని త్రివ్వుటవలన ననేక విషయములు బయల్పడి నవి. ఈ యాలయము 51 అ. పొడవు, 25 అ. వెడల్పు. 13 అ. యెత్తు గల స్తంభములపై నిర్మితమైనది. శిల్పప్రియులైన చాళుక్యులు దానిని నిర్మించియుందురని చరిత్రకారులయూహ. పట్టాన్‌నుండి మొఢేరాకు బస్సులు గలవు.

☞ గాంధిధామ్-పట్టాన్-మొఢేరాల దర్శించి తిరిగి రాజస్థాన్‌లోనున్న సిద్ధపూర్-మార్వార్ లైనులో గల అబూపర్వతము చేరవలెను.

## రా జ స్థా న ము

పరాక్రమవంతులైన రాజులు తరతరాలుగ నివసించిన స్థానముగాన నిది రాజపుత్రస్థానమని ప్రసిద్ధిచెందెను. ఇది సుమారు 1,28,000 చ. మై. విస్తీర్ణము గలది. జనసంఖ్య కోటి ముప్పదిలక్షలు. ఇచట రాజపుత్రులేగాక, వారిస్త్రీలు కూడ ధైర్యసాహసములకు గణ్యత జెందిరి. ఇందలి రాజసౌధ ములు, పెద్దకోటలు, యాత్రికుల కత్యాశ్చర్యము కలిగించును.

## అబూపర్వతము - (అబూరోడ్డు - ABU ROAD)

మార్గము :- ఆబూరోడ్డు సిద్ధపూర్‌నుండి 51 మై. ఇది వెష్టరిన్ రైల్వేలోనిస్టేషను. చార్జీ రూ 1–94 పై. లగును. ఈస్టేషనులో దిగి, ఆబూపర్వతమునకు వెళ్ళవలెను. ఈపర్వత మత్యంతరమణీయము. ఆరోగ్యప్రదము. ఇందలి దేవాలయ

ముల శిల్పచాతురి దివ్యము. ఈ పీఠభూమి సముద్రమట్టము నుండి 4,500 అడుగులఎత్తు. అన్నిటికన్న నెత్తైన గురుశిఖరము 5,600 అ. ఎత్తు. సగటు ఉష్ణోగ్రత 69 డిగ్రీలు. సగటువర్షపాతము 60 అం. మార్గమంతయు పాము మెలికలవలె కొండ లెగబ్రాకును. 18 మై. తారురోడ్డుపై బస్సు ఆరోహించుట నేత్రోత్సవదృశ్యము. బస్సుకు రూ 0–14–0; మ్యునిసిపల్ పన్ను రూ 1–00. ఆరోగ్యమైన కాలము మార్చినుండి జూన్ వరకు. దీనినే అర్బుదగిరి యందురు.

వసతులు :– కొండమీద ధర్మశాలలు గలవు. క్రిందినుండి పైకి నలుగురకు టాక్సీలో రూ 19/–లు తీసికొందురు. ఆబూనుండి దిల్వాడాకు టాక్సీలో రూ 2–75. ఆబూనుండి అచల్‌నాథ్‌కు రూ 10/–లు బస్సు అయిన తలకు 0–25 మాత్రమే. 25 పడకగదులు గలవు. డబుల్ రూము దినమునకు రూ 3–50, సింగిల్ రూము రూ 2–50. ఆబూపర్వతము ముఖ్యముగ జైనుల తీర్థయాత్రాస్థలము. దిల్వాడా ఆబూ నుండి 1½ మై. దిల్వాడా దేవాలయములు గురుశిఖరమునకు వాయవ్యమూలగా 5 మై.లో గలవు. ఇందు 5 ఆలయములు గలవు. అందులో పెద్దది ముఖ్యమైనది. మూడంతస్తుల ఆలయము. ఋషభదేవు ఆలయము. ఈయన ఇర్వదినలుగురు తీర్థంకరులలో ప్రథముడు. ఈ ఆలయమునుగూర్చి శ్రీటాడ్ దొరగా రిట్లనిరి.

Colonel Todd says-

'Beyond controversy this is the most superb of all the temples in India, and there is not an edifice besides the Taj Mahal that can approach it."

భారతీయదేవాలయము లన్నింటిలో నీ దేవాలయము మాత్రమే కళ్యాణప్రద మగుకళానిలయ మనుట నిర్వివాదాంశము. ఆధ్యాత్మిక దృక్పథము నలవరచజాలు దైవనిలయ మిది యొక్కటియే. తాజ్ మహలుమాత్రమే ఈ దేవాలయముతో సరితూగునేమో !

ఈ ఆలయనిర్మాణమునకు పర్వతమును సమతలము చేయుటకు 60 లక్షలును, ఆలయనిర్మాణమునకు 18 కోట్ల

జైన ఆలయము (దిల్వారా) - అబూపర్వతము.



53 లక్షలు వ్యయపరచి 14 సం॥లలో నిర్మించిరనియు చెప్పుదురు. ఆలయముముందర ఆలయనిర్మాతవిగ్రహము గలదు.

చూడదగినవి:- 1. గోముఖము-దీనినే వశిష్ఠుని కామధేను వందురు. దీనిముఖమునుండి నిర్మలోదకము క్రింద నున్న కొలనులోనికి ప్రవహించుచుండును. 2. శ్రీమద్రామాయణమును రచించిన వాల్మీకిమహర్షి ఆశ్రమము. 3. అచలఘురమునందలి అధినాథదేవాలయములు- డిల్వార్ దేవాలయమునకు 2 మైళ్ళు. 4. సూర్యాస్తమయశోభ. 5. సరోవరప్రాంతము. కొండక్రింద, పైన గలభవనములు. 6. రఘునాథజీఆలయము:- ఇది సరస్సుఒడ్డున గలదు. ప్రకృతిసౌందర్య మద్భుతము. ధర్మశాల గలదు. ఇది రామానంద (వైష్ణవ) సంప్రదాయస్థలము.

☞ ఆబూపర్వతమును దర్శించి, తిరిగి ఆబూరోడ్డుస్టేషను చేరి అచ్చటినుండి బస్సులో అంబికాజీ చేరవలెను.

## అంబికాజీ

**మార్గము** :- ఇది ఆబూరోడ్డుస్టేషనునుండి ఈశాన్యమూలగ 13 మై. బస్సులు గలవు. ప్రతిగంటకు స్టేషనువద్దకు బస్సులు వచ్చును. ఆరాసుర్ పర్వతము (పాలరాతికొండ) గలదు. ఇట ధేలాఘుడ్ వాలే అమ్మవారి ప్రాచీనాలయము గలదు. అంబిక గుజరాతీయుల ఆరాధ్యదేవత.

వసతులు :- బండ్లు వగైరాలు గలవు. 60 లేక 70 ధర్మశాలలు గలవు. పాత్రలు వగైరా లిచ్చెదరు.

ఉత్సవములు:- భాద్రపద, ఆశ్వయుజ, కార్తిక, చైత్ర మాసములలో పూర్ణిమదినముల గొప్పఉత్సవములు జరుగును.

చూడదగినవి:- మానసరోవర్, అజాయీమాత ఆలయము, గవ్వర్ (గౌహ్వార్) స్థానము, ఉదంబర్వాన్ (సరస్వతీ నదీజన్మస్థానము.) మధుసూదన్ మందిర్, జలపాతము, తండీ ఋష్యాశ్రమము మొ॥ అంబాజీనుండి కోటీశ్వర్ వరకు బస్సు సర్వీసు గలదు.

☞ అంబికాజీనుండి తిరిగి ఆబూరోడ్డుస్టేషను చేరవలెను.

## జోధ్‌పూర్ (JODHPUR)

[ఈ ప్రయాణము ప్రత్యేకము - నార్తరన్ రైల్వేలోని జోధ్‌పూర్, మెర్టాసిటీ (మీరాబాయి జన్మస్థానము) బికనీర్ మొదలుగాగల చరిత్రాత్మకపట్టణముల దర్శించి తిరిగి మార్వార్ (MARWAR) నుండి ప్రయాణము సాగించవలెగాన దీనిని ప్రత్యేకముగ నెంచుకొనవలెను.]

మార్గము :- ఆబూరోడ్డునుండి జోధ్‌పూర్ మార్వార్, లూనీ (LUNI) జంక్షనులమీదుగా 167 మై. రూ6-29 పై. రైలుచార్జి. రాజస్థానములో జోధ్‌పూరు పెద్దసేటు. జోధ్‌పూరురాజు లిక్ష్వాకువంశస్థులు. నగరముచుట్టును 6 మై. పొడవుగల కోటగోడ ఏడుద్వారములతో కట్టబడినది. ఇందలి శిల్పవిశిష్టాలయములు, రాజసౌధములలో గిర్దికోట్, మార్కెట్టు ధాన్‌మండీ (గోధుమమార్కెట్టు) వద్దనున్న ఆలయము, వైలాతీమహల్ స్త్రీలఆసుపత్రి మొదలైనవి. ఈనగర పారిశుధ్యము నగరములన్నిటికి ఆదర్శకము.

ఈకోట పట్టణమధ్యభాగములో ఎత్తున కట్టబడినది. దీనినుండి పట్టణమంతయు చూడవచ్చును. దాదాపు 120 అ. ఎత్తునుండి పైకి కట్టబడిన రాజసౌధము లద్భుతము గొలుపును.

**సూచన:-** కోటలోనికి ఫత్తేపోల్ గేటుద్వారా ప్రవేశించవలెను. స్టేషనునుండి 1½ మై. టాంగాకు రూ. 1-00. ఖిల్లాలోనికి పోదలచు ప్రతి మగవానిచే మార్వాడీపద్ధతిగా దోవతిని తప్పనిసరిగ కట్టించి పోనిచ్చెదరు.

**చూడదగినవి:-** కోటలో కొండకొనయందు **మాతాజీ ఆలయము, సర్దారుమ్యూజియము, కుంజవిహార్ ఆలయము,**

కోట, నగరదృశ్యము - జోధపురము



రణచోర్ జీమందిరము;స్టేషనునుండి అరఫర్లాంగు. ఆలయము లన్నియు చాలపెద్దవి. సాగరైనసరస్సులు, వానితీరమున రాజసౌధములు, మహామందిర్: ఇత్యాదులు.

## మన్దోర (MANDOR)

జోథపూరు నిర్మింపకపూర్వ మిది మార్వారురాజ్యము నకు రాజధానిగ నుండెను. జోథపూరు పట్టణమున కుత్తర

మందోరాలయము - జోధపురమువద్ద



ముగా 3 మైళ్ళలో గలదు. సమీపమున నొక భవనము. 33 కోట్ల దేవతలను, వీరులయు చిత్రములు గలవు.

సూచన :- మన్దోరు వెళ్ళుటకు ఉ॥ గం॥ 9-0. రైలు మీద వెళ్ళి అన్నిటిని దర్శించి సా॥గం॥6-0 రైలుబండిలో తిరిగి రావచ్చును. విల్లింగను గార్డెన్సు,

మ్యూజియము, లైబ్రరీ, విమానాశ్రయము, కుంజబిహారీ ఆలయములు దర్శనీయములు.

## రా స్ పూ రు

ఇది జోధపూరుకు ఆగ్నేయముగా 88 మై. ఇట ఆదినాథజైన దేవాలయము ఎడారిలో కట్టబడినది.

## జైసాల్మీర్ (JAISALMER)

మార్గము :- ఇది జోధపూరునుండి సుమారు 80 మై. ఎడారిరోడ్డుమార్గమున గలదు. దీనిచుట్టు 3 మై. పొడవుగల కోటగోడ నిర్మింపబడియున్నది. ఇట దేవాలయములలో నొక గ్రంథాలయము గలదు. ఇందు 400 తాళపత్రప్రతులు, 1000 కాగితపువ్రాతప్రతులు గలవు. కొన్ని 10 వ శతాబ్దమునాటివి. కొన్ని తాళపత్రములు 34 అ. పొడవు గలిగియున్నవి. ప్రతి ఆకుమీద నాగరలిపిలో నాల్గుపంక్తులు వ్రాయబడియున్నవి. ఈఆకులు ఇండోనేషియానుండి తెచ్చిరట.

☞ తిరిగి జోధపూర్ చేరవలెను.

## ఖేడ్ (KHED TEMPLE) క్షీరపురము

మార్గము:- ఇది జోన్‌పురమునుండి లూని (LUNI) జంక్షనుమీదుగా నేటిపాకీస్థాన్ రాజ్యములోని సింధుహైదాబాద్‌ను కలుపు నార్తరన్‌రైల్వేలో ఖేడ్ టెంపిల్ స్టేషను. దీనినే క్షీరపుర మందురు.

చూడదగినవి:- రణచోరాలయము-ఇది శిల్పసౌందర్యమునకు నిలయము. జోధ్పూరునం దుత్తరరైల్వే "లూనీ - మునాబాద్" లైనుపై లూనీనుండి 50 మైళ్ళదూరమున బాలోత్రా (BALOTRA) స్టేషనునుండి దాదాపు 5 మైళ్ళ దూరమున పడమటిలూనీనదియొడ్డున నీ ప్రదేశము గలదు. నేటి ఖేడ్ మందిర(KHED TEMPLE)హాల్టుస్టేషను మందిరము దగ్గర కట్టబడినది. బాలోత్రనుండి ఖేడ్ మందిరమునకు రోడ్డు గలదు.మందిరముదగ్గర యాత్రికు లాగుటకు కుటీరములుగలవు.

ఒకానొకప్పు డిది యొకమహానగరము, తీర్థము అని చెప్పుట కిచ్చటి భగ్నావశేషములే సాక్ష్యము. ఇప్పు డిక్కడ శ్రీ రణచోడరాయమందిరము గలదు. దానిదగ్గర మూడు చిన్న జీర్ణమందిరములు గలవు. రణచోడరాయమందిరమందు పెక్కు దేవతావిగ్రహములు గర్భగృహపరిక్రమమార్గమున గలవు. సభామండపము బయట శివబ్రహ్మాలమందిరములు గలవు ఎదురుగ గోడపై విష్ణుమూర్తి శేషశాయి గలదు. మందిరశిఖరమధ్యమున జాపవ్యాసముల కిటికీ గలదు. కొద్ది దూరమున పాపీలావసరోవరము మరికొన్ని మందిరములు గలవు. పూర్వ మెన్నడో అద్దమువలె పాలిష్ చేసిన చిత్రశిల యిట గలదు. ఆశిల్పి యెవరో దీని కీవిశిష్టత కల్పించిన యతని ప్రజ్ఞ యెట్టిదో ఇప్పటికి కనుగొనినవారు లేరు. శివాలయము, దుర్గాలయము మొదలగునవి గలవు.

## మెర్టాసిటీ (MERTA CITY)

మార్గము:- జోధపూరునుండి బికనీరు వెళ్లుమార్గమున 73 మైళ్ళలో గలదు. దీనికి రెండుస్టేషనులు గలవు; రోడ్డు స్టేషను, సిటీస్టేషను. చార్జి రూ 2-81 పైస లగును. లేదా పుష్కర్ నుండి నేరుగా మీరాట్టాసిటీకి బస్సులు గలవు. 36 మై. చార్జీ రూ 2-37 పైస లగును.

నిర్జీవముగ నున్న భారతభూమిని భక్తిభావములతో తొలకరివలె చిగురుప్చునట్లు చేసిన భక్తమీరాబాయి జన్మస్థానమగు 'కుర్కీ' యిటకు సమీపము. ఆమె పేరు తలపునకు రాగానే యెవరిశరీరము పులకరించదు? ఆమెపేర నొక ఆల

మీరామందిర్ * మీరా సంకీర్తన గావించిన గది- మెర్టాసిటీ



యము నిర్మించి, అందు గోడలపై ఆమె కీర్తనలను వ్రాయించిరి. మీరాబాయి పేరు విన్నంతనే ఆమెమృదుమధురమైన కీర్తనలు, ఆమెఅనన్యప్రేమభక్తి ప్రత్యక్ష మగును. భారతభక్తరాండ్రిలో మీరాబాయి అగ్రస్థాన మలంకరించినది.

వసతులు :- ధర్మశాల గలదు. స్టేషనువద్ద కూలీలు లభింతురు. నీరు దొరకుట కష్టము; గాని చలివేంద్రలు గలవు. స్నానార్థము కొంతదూరమున చెఱువులు గలవు.

చూడదగినవి :- చార్‌భుజమందిర్ : ఇందలి స్వామి చాలశక్తిమంతుడు. ఈస్వామినే మీరాబాయి నిరంతరము ధ్యానించి, కీర్తించి సేవించినది. ఇచ్చట నేకాహసప్తాహాదులు తరుచుగ జరుగుచుండును. ఆమె కూర్చుండి గానముచేసినగది నేటికిని గలదు.

## హర్నావా

మార్గము :- మీర్తారోడ్డు - పుల్లేరాజంక్షనుల మధ్య గలడేగానాస్టేషనులోగాని, గచ్చిపురాస్టేషనులోగాని దిగవలెను. అచ్చటనుండి 4 మై. దూరమున హర్నావా గలదు. బండ్లు, బస్సులు గలవు.

ఇది భక్తరాణాబాయి జన్మస్థలము. ఈమె కన్యగానున్నపుడే రామభక్తురాలుగా గొప్పమహిమ బడసినవ్యక్తి. ఆమె సమాధిమందిరమును దర్శించుటకు వేనవేలు ప్రజలు

నిరంతరము వచ్చుచుందురు. ఆమె జీవితములో ననేకవిశేష ములు ప్రదర్శింపబడినవి. చక్రవర్తులనుండి సామాన్య ప్రజానీకమువరకు ఆమె యనుగ్రహమునకు నాడు, నేడు పాత్రులైరి.

## రేన్

మార్వాడ్ నుండి బికనీరుకు బోవు రైల్వేలైన్ పై మేడ్తా రోడ్ స్టేషను గలదు. అచటినుండి యొకమార్గము కుచామన్ రోడ్డుకు పోవును. ఆమార్గమున మేడ్తారోడ్ నుండి 12 మై. దూరమున 'రేన్' (REN) స్టేషను గలదు. అచటినుండి యొక మైలుదూరమున దరియావుజీ మహారాజుసమాధి గలదు. ఈప్రదేశ మామహాత్ముని తపోభూమి. దీనికి దగ్గరలో "లాఖోలా రామసరోవరము" గలదు. ఈ స్థానము రామసనేహి సంప్రదాయాచార్యపీఠము. మార్గశిరమునుండి చైత్రపూర్ణిమవఱకు నుత్సవములు జరుగును.

## బికనీరు (BIKANER)

మార్గము :- ఇది మెర్తారోడ్ నుండి 116 మైళ్ళు. రూ. 4-41 చార్జి. ఎడారిప్రాంతము. ఇచ్చటగూడ నొకకోట గలదు. ఇది 1588లో నిర్మించబడినది. ఇచ్చట రాజసౌధములు, దేవాలయములు పెక్కు గలవు. బికనీరు తివాచీలు ప్రాముఖ్యము. ఇట తెల్లని ఉన్నివస్తులు విశేషముగ తయారగును. ఇట సంస్కృత, పర్షియాగ్రంథాలయములు గలవు.

## శ్రీ కరణీదేవి

బికనీరునుండి మార్వాడ్ జంక్షన్‌కు పోవులైనుపై 20 మైళ్ళదూరమున దేశ్‌నోకె (DESHNOKE) స్టేషను గలదు. స్టేషనుదగ్గరగా శ్రీకరణీదేవిమందిరము గలదు. శ్రీకరణీదేవి మహామాయావతారమని యందురు. స్టేషనుదగ్గర ధర్మశాల గలదు.

శ్రీకరణీదేవి యాశీర్వాదమున బికనీరురాజ్యము స్థాపింపబడినది. ఈమె బికనీరురాజుల కులదేవత. ఈ దేవిమందిరము చాల విశాలమైనది. ప్రవేశద్వారమున లోనికి పోగానే యోగమాయాదర్శన మగును. బంగారుగద్దెపై శ్రీకరణీదేవి విగ్రహము ప్రకాశించుచుండును. ఈ మందిరమందు ఎలుకలు మిక్కుటముగా గలవు. యాత్రికులు వానిని పవిత్రముగా జూచి వాని కాహారము నిత్తురు. వానిని కాబా లందురు.

☞ పులేరా జంక్షన్‌నుండి జోధపురము, బికనీర్, మెర్టాసిటీలకు వెళ్లునప్పుడు రైలుమార్గమంతయు నెడారిప్రదేశ మగుట రైలుబండి తలుపులు బిగించుకొని కూర్చుండినను దుమారములు లేచి యిసుకతో శరీరము, సామానులు నిండిపోవును. నెవులకు గుడ్డలు కట్టుకొనవలెను. పులేరాజంక్షనునుండి 5 మైళ్ళలో దాదూజీఆశ్రమము చూడదగినది.

## శ్రీకోలయాతజీ (SRI KOLAYATJI)

ఇది నార్తరన్ రైల్వేలో బికనీరునుండి మీటర్‌గేజి లైనులో 31 మై. దూరమున నున్నస్టేషను. ఇది రాజస్థానము

లోని క్షేత్రము. ఇట శ్రీ కపిలముని తప మొనరించెను. కార్తిక మాసమున గొప్ప ఉత్సవము జరుగును. అదేసమయమున నొక సంతగూడ జరుగును. అనేకధర్మశాలలు గలవు.

## పరశురామ మహాదేవ్

అహమ్మదాబాద్ – ఢిల్లీ మార్గమున మార్వాడ్ జంక్షన్‌నుండి 41 మైళ్ళదూరమున 'ఫాల్నా' (FALNA) స్టేషను గలదు. అచటినుండి 19 మై. దూరమున రాజపురగ్రామము వరకు బస్సు గలదు. 2½ మై. ముందుకు బోయినచో బరశురామకుండము వచ్చును. మార్గమధ్యమున భోజనపూజాసామగ్రిలు లభించును. కుండముదగ్గర 2, 3 ధర్మశాలలు గలవు. పర్వతశిఖరమున బరశురామమందిరము గలదు. ఒక గుహయందు శివలింగము గలదు. శివలింగముపై నీళ్లు చుక్కలు చుక్కలుగా బడుచుండును. శివరాత్రినుండి కార్తికపూర్ణిమ వరకు నుత్సవములు జరుగును.

## నాథద్వా లేక శ్రీనాథజీ (NATHADWARA)

బి: బీ: సీ: నుండి నేరుగ ఢిల్లీకి పోవు మార్గమున రాజస్థానములోని క్షేత్రముల చూడదలచువారు తిరిగి మార్ వార్ చేరి దర్శించి ఢిల్లీ చేరవలె. మార్వార్ నుండి నాథద్వార్ రైలుమార్గము కొండలలో పోవును. ప్రకృతిసౌందర్య మద్భుతము.

మార్గము:– నాథద్వార్ మార్వార్ నుండి 84 మై. రూ. 3–16 చార్జి. ఇది వెష్టిన్ రైల్వేలో మార్వార్ మావ్ లీ లైనులోని స్టేషను. ఇది బానాస్ నదీతీరమున గలదు.

ఉదయపూరు 22 మై. మాత్రమే. ఇది భారతదేశమున నొక గొప్ప వైష్ణవక్షేత్రము. గోవర్ధనములోని శ్రీకృష్ణవిగ్రహామే యిచ్చట శ్రీవల్లభమతానుయాయులచే ప్రతిష్ఠించబడినది. వీ రాం ధ్రులు. వీరు శుద్ధాద్వైతమును స్థాపించి ప్రచారము గావించుచు, భగవదాజ్ఞచే (శ్రీ) కృష్ణమూర్తిని నాథద్వారమున ప్రతిష్ఠించిరి. ఈపట్టణము చిత్రలేఖనమునకు పుట్టినిల్లు.

శ్రీ నాథజీ - నాథద్వారము



2వ మార్గము :- ఖండ్వా ఓంకారము నుండి మోటక్కాచి తోడ్ ఘుర్, మావలీ జంక్షన్ల మీదుగా నాథద్వారస్టేషను 285 మైళ్లు గలదు. వల్లభ సంప్రదాయపు ప్రధాన గద్దీ గలదు. బాలకృష్ణమూర్తి (7, 8 సం॥ ప్రాయము) ని ఉపాసన గావించెదరు. ఇచ్చట జీవహింస బంద్ అయినది.

మేవార్ చార్ ధామ్ (నాల్గుధామములు)

1. కాంక్రోలీ-ద్వారకనాథ్-ద్వారకధామ్
2. శ్రీనాథద్వార్-శ్రీనాథజీ-జగన్నాథ ధామ్
3. ఏకలింగజీ-ఏకలింగమహాదేవ్-రామేశ్వరధామ్
4. చారుభుజ-చార్ భుజ-బదరీనాథ్ ధామ్ (ఉదయపూరులో)

దక్షిణ దేశమున శ్రీరంగములోవలె, ఆంధ్రమున తిరుపతిలోవలె నీప్రాంతమున శ్రీనాథజీలో అలంకారములు భోగములు మహావైభవముగ జేయుదురు. దినమునకు రూ. 500-00లు భోగములకు ఖర్చు కాగలదు. చాలదూరము నుండి యాత్రికులు ప్రతిదినము పందలకొలది వత్తురు.

నవనీతలాల్ లేక నమిల్ లాల్ జీ అని మరియొకమూర్తి శ్రీనాథమూర్తి ప్రక్కనే గలదు. ఈస్వామి వల్లభమతమునకు చెందినమూర్తి. ఇచ్చట శృంగార్, గ్వాల్ తప్ప మిగిలిన 5 సేవలు జరుగును. సాలీనా 40 లక్షల ఆదాయము.

వసతులు:- నాథద్వార్ స్టేషనునుండి నగరము 7 మై. రోడ్డు. ప్రతిగైలుకు బస్సులు గలవు. 0-35 చార్జి. ఇచ్చటి నుండి కాంక్రోలిద్వారక, ఉదయపూరు బస్సులు గలవు. 1-50 భోగముతో నిద్దరకు 2 పూటలకుసరిపడు ప్రసాదము వచ్చును. ఎన్నో సత్రములు గలవు. ఆరోగ్యకర మైన క్షేత్రము.

చూడదగినవి:- బనాసానది, నదీతీరస్థ శివాలయము, శ్రీనాథజీఆలయము నానుకొని వనమాలీలాల్ జీ. మీరా

బాయి, విఠల్‌నాథజీ, గోపాల్‌లాల్‌జీ, మదన్ మోహన్‌లాల్‌జీ, కళ్యాణలాల్‌జీ ఆలయములు, పురాతన రథములు, (బండ్లు) మున్నగునవి ముఖ్యమైనవి.

## కాంక్రోలీద్వారక (KANKROLI)

మార్గము –: ఇది వెస్టరన్ రైల్వేలో మార్వార్ - మావులీజంక్షన్ల నడుమ గలదు. నాథద్వారకు ప్రక్కస్టేషను.

(పైన) జలమందిర్ (క్రింద) సరస్సు, రాజభవనము కాంక్రోలీద్వారక



నాథద్వారము నుండి 11 మైళ్లు. బస్సులు గలవు. బస్సు చార్జీ 0–50 పైసలు.

శ్రీ ద్వారకాధీశ్ శుద్ధాద్వైత తృతీయ పీఠస్థానము. ఇట వైష్ణవధర్మ భక్తి తత్త్వమును సేవాప్రచారమొనరించెదరు. అంతయు చూచుటకు పూట పట్టును. ఇది ఉదయపూరు రాజసింగుచే

12మైళ్ళు విస్తీర్ణముగ నిర్మితమైన రాజసముద్ర మను నొకపెద్ద సరస్సునొడ్డున గలదు. ద్వారకాధీశాలయము ప్రధానము. నాథద్వారములోవలె అన్ని సేవలు జరుగును. వల్లభమఠము గలదు. వల్లభసంప్రదాయ గ్రంథములు ప్రచారము గావింతురు. వల్లభాచార్యులవారు ధరించిన వస్త్రము నేటికిని గలదు.

శ్రీవల్లభాచార్యులవారు తత్పురోహితుడైన శ్రీనరోత్తమునికి స్వహస్తముతో తెలుగులిపిలో 1490 మార్చి 22 వ తేదీన వ్రాసిరి. దాని నట ప్రదర్శనశాలలో గాంచనగును. వీరు ఆంధ్రులే. కాంక్రోలి నామము గోదావరీతీరమున గల వల్లభ జన్మస్థానమైన కాంకరవాడకు సంబంధించి యుండవచ్చును.

వసతులు :- స్టేషనునుండి 1½ మై. టాంగాలు గలవు. బస్సు లన్నివైపులకు గలవు. 4 ధర్మశాలలు గలవు.

## శ్రీరూప నారాయణజీ

ఈస్థానము చార్భుజాజీనుండి 6 మైళ్ళదూరమున గలదు. నాథద్వారమునుండి కాంకరోలి, చార్భుజాజీవరకు మోటారుబస్సు వచ్చును. ఇచట శ్రీ రామచంద్రుడు శ్రీరూప నారాయణుని పేరుతో సుప్రసిద్ధుడై యున్నాడు. దగ్గరగా బర్వతమునుండి యొకనది పారుచుండును. గానినే గోమతి యందురు. మందిరమందు భగవానుని శ్యామవర్ణ విగ్రహము గలదు.

పూర్వ మిచట దేవాజీ యనునతడు పూజారిగ నుండినపు డుదయపురమహారాణా నిత్యదర్శనమునకై వచ్చుచుం

డెడువాడు. ప్రసాదరూపమున దేవుని పూలమాలను రాణాకు పూజారి యిచ్చుచుండెడివాడు. ఒకరోజు రాణా ఆలస్యముగ వచ్చుటచే ఆమాలను బూజారి ధరించి, రాణా వచ్చినంతనే ఆతని కియ్యగా రాజున కందొక తెల్లని వెండ్రుక గన్పించగా "దేవుడు వృద్ధు డాయెనా?" అని పూజారిని బ్రశ్నించెను. అవునని యతడు జవా బిచ్చెను. పూజారికి రాత్రి నిద్రపట్ట లేదు. రాత్రియంతయు భగవంతుని బ్రార్థించుచుండెను. రెండవరోజున నిజముగా భగవంతుని వెండ్రుకలు కొన్ని తెల్లబడెను. మరుసటిదినమున మహారాణా తెల్ల వెండ్రుకల జూచి, యొక వెండ్రుకను లాగెను. దాని వెంట విగ్రహామునుండి రక్తబిందు వొకటి వచ్చెను. రాజునకు రాత్రి కలలో భగవంతుడు కన్పించి "రాణా! గద్దె నెక్కుటకు ముందు నా దర్శనము చేసికొ"మ్మని చెప్పెను. అదేరీతిగ నాటినుండి రాణా తాను సింహాసనము నధిష్ఠించుటకు ముందీమందిరమునకు వచ్చి శ్రీ రూపనారాయణుని దర్శించుట వాడుకయయ్యెను.

☞ తిరిగి నాథద్వారము చేరవలెను.

## ఉదయపూర్ (UDAIPUR)

**మార్గము:-** నాథద్వార్ నుండి ఉదయపూరు 33 మై. రైల్వేలైను అంతటితో ముగియును. ఇది ఉదయపూరు–చిత్తోరాఘుర్ రైలుమార్గమున గలదు. అనేకపాశ్చాత్యయాత్రికులు దీనిని పలువిధముల వర్ణించిరి. ఉదయపూరు అన 'సూర్యో

దయపట్టణ' మని పేరు. దీనిని 'Venice of the East' అందురు. $1\frac{1}{2}$ లక్షలజనాభా. సముద్రమట్టమునకు 1846 అ. ఎత్తు. ఇది పర్వతములోయలలోని సరస్సులతో వానిమధ్య గల ద్వీపములతో బహురమణీయముగ నుండును. సరస్తీరమున చలువరాతితో నిర్మించిన రాజసౌధములు నీటిలో ప్రతిఫలించుదృశ్యము యాత్రికుల ముగ్ధుల జేయును. ఉదయపురమున నింబార్కాచార్యమఠమును, రామానందమఠమును గలవు. వీనిని దర్శించుటకై ఉదయపూర్ టూరిష్టుబ్యూరో ఫోను నెం. 405 వారితో సంప్రదించు టెంతో అవసరము.

వసతులు :- నాథద్వారమునుండి ఉదయపూరు బస్సు మార్గము 30 మై. 1-25 పై. చార్జి. బస్సుమార్గములో ఏకలింగజీమహాదేవుఆలయదర్శన మగును. బస్సు అరగంట ఆపుదురు. దర్శించి రావచ్చును. ఉదయపూరును దర్శించుటకు ముగ్గురు కూర్చుండు టాంగాకు రూ. 3-50 చార్జి. 6 గంటలు పట్టును. ఉదయపూరు దర్శించుటకు అక్టోబరు-డిశంబరు నెలలు తగినవి. ఈపట్టణమును దర్శింపగనే మహారాణాప్రతాపశింగు, మహారాణిపద్మినీ దేవి ధైర్యసాహసకృత్యములు స్మృతికి వచ్చితీరును.

చూడదగినవి :- సహేలీకాబాడీ (Ladies Gardens) బహుసుందరమైన ఉద్యానవనము. ఇచ్చటనే అనార్కాలీ, శాకుంతల సినిమాలు తీసిరి. ఒక్కొక్కజట్టు (యాత్రికులు) రూ 1/- చెల్లించిన అద్భుతమైన నీటిజోటలను (Fountains) చూపుదురు.

స్వరూపసాగర్ :- ఇది విశాలమైన సరస్సు. మార్గములో లక్ష్మీవిలాస్ అను (Guest House) గలదు. ఇటనుండి ఉదయపూర్ సిటీయొక్కయు సరస్సుయొక్కయు మనోహర దృశ్యములు గాంచవగును.

రాజమహాల్ :- ఇది పిచోలాసరస్సునొడ్డున గలదు. ఐదంతస్తులభవనము. మహాల్‌లోనిపనితనమును చూచితీరవలెను. ప్రభువులు సూర్యవంశస్థులు గాన నొకచోట సువర్ణ సూర్యభగవానుని నిర్మించి దానిని విద్యుద్దీపములతో బహు తేజోమయ మొనరించి చూపింతురు.

పత్తేసాగర్ సరస్సు - ఉదయపూర్



సమ్మర్ బాగ్:- (Summer Bagh) ఇది యొకసుందరమైన వనమున గలదు. ఇందు మహారాజుల ఛాయాచిత్రములు, వా రుపయోగించిన చిత్రవస్తువులు గలవు.

గులాబ్ బాగ్:- ఇది మరింతఅందమై విశాలమై రత్న కంబళ్లు పరచిరా యన్నట్లుండును. ఇందు వస్తుప్రదర్శనశాల, జంతుప్రదర్శనశాలలు గలవు.

ఉదయపూర్ ప్రవేశించుటకు నైదుద్వారములు గలవు. పిచోలాసరస్సు (Pichola Lake) దీనికి పశ్చిమముగా నుండును. దక్షిణముగా ననేకశృంగారవనములు గలవు. పిచోలాసరస్సౌందర్యము, తన్మధ్యనున్నద్వీపములు, వానిలోని చలువరాతిసౌధ

1. పిచోలా ఘాట్ 2. రాజమహల్ - ఉదయపూర్





ములు నిరుపమానములు. విక్టోరియాహాల్ మ్యూజియము దర్శనీయము. ఈప్రభువు సాలీనా 24 లక్షలభృత్యమును పొందును.

జగ్‌మందిర్:- ఇది 17వ శతాబ్దమధ్యమున నిర్మించబడినది. ఇచ్చటనే షాజహా నొకప్పుడు రక్షణపొందెను.

## ఓడిఖాస్ (ODIKHAS)

ఇది రాజుల వేటాడుస్థానము. ఇచ్చట నిత్యము ఎలుగుబంట్లకాహారమిడుట గాంచనగును. ఇవి గుంపులుగ నుండును.

ఇచటినుండి ఒకమైలులో కొండపైన కాళికాలయము గలదు. ఇచ్చటినుండి ఉదయపూర్ నగరదృశ్యము బహురమణీయముగ నుండును.

తమ ప్రియభర్తలతో సహగమనము గావించిన సతీమతల్లుల స్మారకముగ నిర్మితములైన (Chhatris) చలువరాతికట్టడములు ఇచ్చటికి 2 మైళ్ళలో చూడనగును.

ప్రపంచములో విశాలమైన మానవనిర్మితసరస్సులలో నొకటియైన జైసమన్‌డ్‌సరస్సు (Jaisamand Lake) ఉదయపూరునకు 30 మైళ్ళలో గలదు.

ఉదయపూర్‌కు 40 మైళ్ళలో రాజసమన్‌డ్‌సరస్సు గలదు. దీనిఉత్తరతీరమున పాలరాళ్ళమీద మేవార్ రాజ్యచరిత్రను గూర్చి 1,017 శ్లోకములు చెక్కబడియున్నవి.

## రాంపురా (RAMPURA)

ఇది రాజస్థానమందు ఉదయపూర్‌కు పశ్చిమాగ్రమున గలదు. ఇట క్రీ. శ. 1440 లో ధర్మాశేట్ చే నిర్మింపబడిన పరాసనాథ్ జైనాలయము గలదు. అత డీప్రఖ్యాతాలయమును దాదాపు 77 లక్షల వ్యయముతో నిర్మించెను. 'పరాసనాథ్' మూర్తి నల్లపాలరాతిలో చెక్కబడెను. ఈఆలయము 260అ. పొడవును, 244 అ. వెడల్పును గలిగి యొకపెద్దప్రాకారముతో నందు దాదాపు 86 ఆలయములతో నాకర్షణీయముగ నున్నది. మూడంతస్తులగోపురము, అందలి ఇంద్రి, గణపతిమూర్తులు దర్శనీయములు. 420 అ. మంటప మొకటి చక్కని శిల్పసౌందర్యము గల స్తంభములతో నిర్మితమైనది. ఇట జరుగు నుత్సవాములకు వేలకొలది యాత్రికులు వత్తురు.

## ఏకలింగజీక్షేత్రము

మార్గము :- ఇది ఉదయపూర్ నుండి 14 మై. రోడ్డు గలదు. మార్గమంతయు సహజసుందరము. ఇందు నల్లశిలలో (Black Marble) శివలింగమును ప్రతిష్ఠించిరి. ఆలింగమున కమర్చబడిన నాగేంద్రినిమణులు మొదలగునవి 1½ లక్షలు చేయును. ఆలయమునకు నాలుగుద్వారములు. స్వామికి నాల్గు ముఖములు-బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, సూర్యభగవానులు. ధర్మశాల గలదు. ఇచ్చటినుండి ఉదయపూరు వెళ్లుమార్గమంతయు పర్వతమయము. (Ghat section) బస్సు 2547 అ.

యెత్తువరకు ప్రాకును. అచ్చట నొకకోటద్వారము గలదు. అట నుండి మెల్లగ దిగి ఉదయపూర్ చేరును. నేటియాలయము 15వ శతాబ్దములో రాణాకుంభచే సముద్ధరణము గావింపబడెను.

చూడదగినవి :- చార్‌భుజదేవి, మహాకాళీదేవి, అంబికాదేవి, మీరాబాయి, సోమ, వినాయకాలయములు, మందిరములు. ఇంద్రసాగర్ సరోవరము. మకరసంక్రమణ, వసంతపంచమి, శివరాత్రి, హోలీపండుగ మొదలగు ఉత్సవములు వేడుకగ జరుగును.

---

శ్రీ ఏకలింగక్షేత్రము



## చిత్తోర్ఘర్ (CHITORGARH)

మార్గము :- ఉదయపూర్ నుండి చిత్తోర్ ఘర్ 69 మై. చార్జీ రూ. 2-59 పై. లగును.

రాజస్థానములో దీనిని మించిన చరిత్రస్థలము మఱొకటి లేదు. ఇది మేవార్ రాజ్యమునకు ముఖ్యపట్టణము. కోట 700 యకరముల విస్తీర్ణము కలిగి కొండపై గలదు.

చూడదగినవి :- 1 కీర్తిస్తంభము : ఇది 75 అ. ఎత్తు గలది. దీనిమీద జైనసంబంధమైన విగ్రహములు చెక్కబడి యున్నవి. 2. జయస్తంభము :- ఇది రాణాకుంభా మహాత్మ్య

మీరామందిర్ - చిత్తోర్ ఘర్



దీయులపై తన జయసూచకముగ దీనిని నిర్మించెను. 122 అడుగుల ఎత్తు. 9 అంతస్తులు. మెట్ల వరుసలవెంట పైకెక్కిన చక్కని దృశ్యములు గాంచనగును. 3. శ్రీకృష్ణాలయము :- ఇది రాణి మీరాబాయి స్వయముగ కట్టించినది. భోజరాజు యొక్క రాణియైన మీరాబాయి తాను రాజసుఖములను మఱచి సదా శ్రీకృష్ణునే మనమున ప్రార్థించుచు పాడిన కీర్తనలు వినుట, శ్రీకృష్ణభక్త్యున్మాదములో సంచరించిన భూములను గనుట యాత్రికుల యదృష్టము. మీరామందిరము ప్రక్కనే కుంభాశ్యామ్‌జీ ఆలయము. ఇది గొప్పది. మీరా మందిరము నెదుట నొక మంటపమున రయిదాస్ పాదుకలు గలవు. ఈయన మీరాగురువు, పంచముడు. మీరామందిర ములో నొక సంఘమువారు నిరంతరము మీరాబాయి కీర్తనలు గానముచేయుచుందురు. పాతాకల్ రాణాలయము, దీని ప్రక్కనే గోమతిగంగ (ఆవుతలనుండి గంగధార పడును.) జటాశంకర్, నౌలాఖబండా, ఖాన్ పీర్ న్ వాల్, తోప్ఖానా, శివమందిర్. ఇవిగాక శృంగార్ చౌరీ, కుంభాప్యాలెస్, అశ్వర్ కాడివా మొదలైనవి.

వసతులు :- స్టేషనునుండి గ్రామములోనికి వెళ్లుమార్గములో గంభీర నది గలదు. స్టేషనునుండి 1 ఫర్లాంగుదూరములో సత్రము గలదు. సామానుల సత్రములో నుంచి గదికి తాళము వేసి ఖిల్లాకు టాంగాలలో వెళ్ళవలెను. ఒక్కొక్కరికి ఖిల్లాకు

వెళ్ళి చూచుకొనివచ్చుటకు 1-00 తీసికొందురు. అన్నియు చూచుటకు 3 గంటలు పట్టును.

1303 లో అల్లాయుద్దీన్ చిత్తూరును పట్టుకొనినప్పుడు రాణులు రాజపుత్రగౌరవమును తమమానమును కాపాడుటకు అగ్నిగుండములలో పడి (జోహారు) మరణించి తమవీరప్రతాప పాతివ్రత్యములను లోకమునకు చాటినది యిచ్చటనే.

## అజ్మీరు (AJMER)

మార్గము:- అజ్మీరు చిత్తోరాఘర్ నుండి 116 మైళ్ళు. చార్జి 4-41 పై. ఇది వెస్టరన్ రైల్వేలో నొకజంక్షన్ స్టేషను. అహ్మదాబాద్-ఢిల్లీ మార్గములో నున్నది. ఇచటనుండి ఖాండ్వావరకు నొకలైను గలదు. ఇది కొండప్రదేశము. తారగ్రహ

1. పద్మినీమహాల్, 2. రాణాకుంభాప్యాలెస్సు - చిత్తోర్‌ఘర్



పర్వతమువద్ద అక్బరుచే 1536లో నొకకోట నిర్మింపబడెను. ఈపట్టణమును క్రీ.శ. 145 లో 'అజయ' చక్రవర్తి నిర్మించెను.

చూడదగినవి :- 1. అక్బర్ ప్యాలెస్ : 2. బాద్‌షాహి భవనము, 3. అనాసాగర్ సరస్సు. 500 సం॥ తరువాత షాజహాను దీనికి చక్కనిచలువరాతి కట్టడములు, మెట్లు నిర్మించెను. దీనిసమీపముననే షాజహానుకూతుదర్గా గలదు. 4. మేయో కళాశాల-(రాజకుమారుల విద్యాస్థానము.) రైల్వేవర్క్‌షాపు.

వసతులు:- లోండాధర్మశాలలో అన్నివిధములైనవసతులు గలవు. బండ్లు, టాంగాలు, బస్సులు, హోటళ్లు గలవు. టూరిష్టుబంగళా సావిత్రి బాలికల కళాశాల రోడ్డులో గలదు. ఫోన్ నెం. 300.

పరశురామపురము:- పుష్కరునుండి 25మై. సలేమాబాదు శ్రీనింబార్కులప్రధానస్థానము. ఆచార్యపరంపర నేటికిని పీఠాధిపతులుగ నున్నారు.

## పుష్కర్‌రాజ్

మార్గము:- ఇది అజ్మీరుకు 7మై. టాంగాలు, బస్సులు, గలవు. ఇది వెయ్యిమందిపండాలు, 40 ధర్మశాలలు గలమునిసిపల్‌బస్తీ. ఇచ్చట నొకపెద్దసరస్సు, తత్తీరమున అనేకభవనములు గలవు. తెలుగు, ద్రావిడము మాట్లాడుబ్రాహ్మణులు గలరు. నవంబరునెలలో గొప్పయుత్సవము జరుగును. ఇచ్చట నొక బ్రహ్మాలయము గలదు. గాయత్రిఅమ్మవారి ఆలయము

గూడ బ్రహ్మాలయములోనే గలదు. ఇచ్చట గుఱ్ఱములసంత జరుగును. పలురకములైన గుఱ్ఱములు బికనీరుప్రాంతమునుండి వచ్చును. ఈప్రాంతమున నెమిళ్లు హెచ్చు.

వసతులు:- అజ్మీరుస్టేషనునుండి పుష్కరుకు ప్రతి గంటకు బస్సులు గలవు. 7 మై. 0-44 పై. చార్జి.

పుష్కరఘాట్లు:- పుష్కరముచుట్టు మహాచక్రవర్తులు, ధనికులు నిర్మించిన, చక్కనిఘాట్లును, వానిచెంత లక్షలఖరీదు చేయుసుందరసౌధములు నాకర్షణీయముగ నుండును. ఈసరస్సు ఒక ఫర్లాంగుచదరము గలిగియుండును. నిత్యము సాయంసంధ్య వేళ పుష్కరుకు హారతుల నిత్తురు.

చూడదగినవి:- (పుష్కర్ క్షేత్రములోని ఆలయములు) 1. బ్రహ్మాలయము (ప్రధానమైనది) 2. వరాహామందిర్, 3. అటమటేశ్వర మహాదేవ్, 4. వేణుగోపాల్ రంగజీ మందిర్ (ద్రవిడసంప్రదాయము) 5. రమావైకుంఠమందిర్ (ఇది నూతనము, బహురమణీయము.) గోపురములతో నున్న శ్రీరంగమందిరము, 6. రామలక్ష్మణ భరతశత్రుఘ్నమందిర్, 7.బదరీనారాయణమందిర్, 8.జగదీశ్ మందిర్, 9. కేదారనాథ్, 10. నీలకంఠమహాదేవ్, 11. కపాలేశ్వర్ మహాదేవ్, 12 యజ్ఞాచలము (సప్తఋషిగుహాలు గలవు.) 13 గోపీచంద్ భర్తృహరిగుహ, 14. కపిలకుండు [అజ్మీరునుండివచ్చుదారిలోగలదు.] ప్రధానములు.

పుష్కర్‌కు చుట్టుప్రక్కల నున్న క్షేత్రములు:- 1. పాండవ కుండము, 2. గోముఖకుండము, 3. బుడ్ఢాపుష్కర్ రుద్ర పుష్కరు, 4 విష్ణుపుష్కరు లేక మధ్యపుష్కరు, 5. గయా కుండము లేక శుద్ధవాయి, 6 సరస్వతీనది-పుష్కరుకు 5 మై. బస్సులో వెళ్ళవలెను. 0-31 పై. 7. సావిత్రిఆలయము, 8. పాప మోచనదేవి, ధ్రువనారాయణ, 9. అజమపాల్‌జీ, 10. నంద కేశ్వర్ మహాదేవ్, 11. కర్కోటేశ్వర్ మహాదేవు, 12. అర్థ చంద్రేశ్వర మహాదేవు సరస్సులో మొసళ్ళు గలవు.

## జయపూరు (JAIPUR)

మార్గము:- ఇది అజ్మీరునుండి ఫులేరా (PHULERA) జంక్షనుమీదుగా 85 మై. రూ. 3-23 చార్జి. ఇది వెస్టరిన్ రైల్వేలో ఫులేరా-ఆగ్రాలైనులో గలదు. జయపూరుజంక్షన్ స్టేషన్. దాదాపు 3 లక్షల జనాభా గల రాజధాని నగరము. బహుసుందరనగరములలో నిది యొకటి. ఈనగరముచుట్టు 20అ. ఎత్తు. 9అ. మందము గలకోటగోడ నిర్మించబడియున్నది. రెండవసవాయ్ జయసింగు గొప్పనగరనిర్మాత. ఈతనిపద్ధతినే అమెరికను లనుసరించిరి. ఈయన గొప్పజ్యోతిషికుడు. అయిదు నక్షత్రగణితశాలలను (Observatories (కాశీ, ఢిల్లీ, మధుర, ఉజ్జయిన్ మరియు జైపూరులలో) నిర్మించెను. జైపూరులోనున్న ప్రిన్సుఆఫ్‌డయల్స్ (Prince of Dials) 90 అ. ఎత్తు, 147 అ. పొడవుగల ప్లాటుఫారంమీద నిర్మించబడినది. ఈనాటికిగూడ దీనితో సమానమైనది లేదని చెప్పవచ్చును.

జయ్‌శింగునుగూర్చి నెహ్రూపండితు డిట్లనిరి.

"Jai Singh would have been a remarkable man anywhere at any time."

'జయశింగు ఏప్రాంతముననైన ఏకాలముననైనను నెన్నదగిన మహాపురుషుడు.'

చంద్రమహల్ :- ఇది ముఖ్యమైన రాజసౌధము. ఇందులో దివానీఖాన్, పీతాంబర్ నివాస్ రంగమందిర్, శోభానివాస్ ముఖ్యభాగములు.

అబ్దుల్ ఫజల్ మహాభారతమును నాలుగుభాగములుగ తర్జుమాచేసిన వ్రాతప్రతులు, మరికొన్ని వ్రాతప్రతులు గలవు. నేడవి 50,000 పౌన్లకిమ్మత్తగునని అంచనా వేసిరి.

హవామహల్ - జయపూర్



ఆల్‌బర్టుహాల్ మ్యూజియం: ఇది 1876లో 5 లక్షలవ్యయముతో నిర్మించబడెను. ఇందు వెలలేని పురావస్తువు లుంచబడినవి. తప్పక చూడదగినది. ఇందు 1. Industrial Art 2. Historical 3. Educational, 4. Economic విషయములు గలవు. దర్శించువేళలు - ఉ.8-0 నుండి సా.6-0 వరకు అన్ని దినములు తెరచిఉండును. హావామహల్ (The Palace of winds.) ఇది ప్రతాప్‌శింగు మహారాజుచే నిర్మించబడెను. దీనిపై కెక్కిన నగరదృశ్యము గాంచనగును.

గోవిందజీమందిర్:- ఇది కోటలోగల ప్రసిద్ధాలయము. నగరప్రజలు నిత్యము విశేషముగ వత్తురు. ఇది అంతయు చలువరాతితో నిర్మింపబడినది.

చూడదగినవి:- మాధవబిహారీమందిర్, జంతర్ మందిర్.

గల్టాఘూట్ :- ఇది 4½ మైళ్ళదూరము. రిక్షాలో రానుపో నిద్దరికి రూపాయి తీసికొందురు. కొద్దిదూరము కొండ యెక్కవలెను. ఇచ్చట గోముఖమునుండి నీటియూట పడును.

సమాధులు:- (Chhataris) మరణించిన మహారాజులయు, వారివంశస్థులయు స్మారకముగ వీనిని నిర్మించిరి. చలువరాతితో అందముగ నిర్మించిరి. అంబరు వెళ్లునప్పుడు బస్సులో నుండి కుడిప్రక్కకు చూచిన కనుపించును.

పార్కులు:- ఇవి దాదాపు 60 యకరముల విస్తీర్ణములో 4 లక్షల వ్యయముతో భారతదేశములోని ఉద్యాన

వనములలోని కెల్ల అందముగ నుండవలెనని యేర్పరచిరి. రామ నివాస్ అను సుందరమైనపార్కులో జంతుప్రదర్శనశాల గలదు. ఉ॥గం. 8-0 నుండి సా॥ 7-0 వరకు తెరచియుండును.

ప్రేమపరికాశ్ ఆశ్రమము:- ఇది స్టేషనుకు 1½ మై. దూరము. వేదాంతము, సనాతనధర్మము ప్రచార మొనరించుటే దీనిముఖ్యాశయము. ప్రస్తుత మిది స్వామిసర్వానందజీ మహారాజ్ గారి పాలనలో నున్నది. జయపూర్ నుండి జోధపురమునకు బస్సులు గలవు. చార్జి రూ 8-80. జయపూర్ నుండి అజ్మీరుకు బస్సుచార్జి రూ 4-90.

## అంబర్ (AMBER)

మార్గము:- ఇది జయపూరుయొక్క పూర్వరాజధాని. జయపూరునుండి 6 మై. చక్కని రోడ్డు గలదు. బస్సు 0-25. అంబరులో కాళికా దేవి కులదేవత. నిత్యము పశుబలి జరుగునట.

మీరాబాయిమందిరము :- మీరాబాయి ద్వారక వెళ్లుమార్గమున అంబర్ నగరము వచ్చియుండుటచే ఆమె జ్ఞాపకార్థ మానాటిప్రభువులు 9 లక్షల వ్యయముతో నొక శిల్పమందిరమును నిర్మించిరి. కోటలోనికి వెళ్ళుటకు 0-12పై. టిక్కెట్టు గలదు. ఖిల్లాను, రాజభవనములను అచ్చటిగైడ్సు (చూపువారు) 0-50 ఇచ్చిన విపులముగ చూపుదురు.

## ఆల్వార్ (ALWAR)

మార్గము :- ఇది జయపూరునుండి 93 మై. జయపూరు (Bandikui) బాందికుయ్ జంక్షన్ మీదుగా ఢిల్లీకి వెళ్లు

మార్గములో గలదు. ఢిల్లీనుండి 57 మై. కొండపైన నొకకోట గలదు. క్రింద నొకపవిత్రమైన సరోవరము గలదు.

చూడదగినవి:- 1. బన్నేన్‌బిలాస్‌ప్యాలెస్, 2. సిటీ ప్యాలెస్. 3. భక్తవార్‌శింగ్‌జీసమాధి, 4. గ్రంథాలయము, 5. శిలేషార్‌సరస్సు (ఇది అల్‌వార్‌ నుండి 7 మైళ్లు), 6. జగన్నాథాలయము; మఱి 5 ఆలయములు గలవు. ఇంకను అనేక భవనములు, మసీదులు, పార్కులు గలవు

## భరతపూరు (BHARATAPUR)

తిరిగి బాన్‌డికుయ్‌జంక్షన్‌కు వచ్చి ఆగ్రా వెళ్లుదారిలో గలభరతపూరు చేరవలెను. అల్వారునుండి భరతపూరు 98 మై. చార్జి 3-74 పై. లగును. బిహారీకృష్ణాలయము, కోట ప్రసిద్ధమైనవి. పట్టణముచుట్టు మట్టిగోడ గలదు.

## బటేశ్వర్

ఈ గ్రామము యమునపై కుడిగట్టున ఆగ్రానుండి 41 మై. దూరమున నున్నది. ఇట వటేశ్వరమహాదేవాలయముండుటచే నీగ్రామమునకు బటేశ్వర్ అనుపేరు కలిగెనందురు. ఈ యాలయము క్రీ. శ. 1646 రాజా బాదన్‌శింగుచే నిర్మితమైనది. కార్తికమాసమున నీనదీస్నానమునకు, స్వామి దర్శనమునకు దాదాపు లక్షకు పైగా యాత్రికులు వచ్చెదరు.

ఇట ఒంటెలు, ఏనుగులు, గొఱ్ఱెలు, కోతులు, బఱ్ఱెలు మొదలగు పశువులతో గొప్పసంత జరుగును.

# ఆగ్రా (AGRA)

మార్గము :- ఆగ్రా యమునానదీతీరమున నున్నది. యమునలో తాబేళ్ళు విశేషము. ఇది దాదాపు 2 లక్షల జన సంఖ్య గల పట్టణము. భరత్ పూరునుండి 33 మైళ్ళు. చార్జి రూ. 1-29 పైస లగును.

ఆగ్రా ఫోర్టు స్టేషను:- ఇందు బ్రాడ్గేజి, మీటరుగేజి స్టేషన్లు కలసి యేవు. స్టేషనులు వేరుగాని ప్రక్క-ప్రక్క-నే యుండును.

తాజ్ మహల్ ప్రపంచమందలి 7 చిత్రములలో నొకటి. ఇది యమున యొడ్డున గలదు. దీనిని చూచుటకు నానా దేశ ములనుండి ప్రజలు నిరంతరము వచ్చుచుందురు. దీని చరిత్ర సర్వవిదితమే.

వసతులు :- తాజ్ మహల్, కోట చూడగోరువారు ఫోర్టుస్టేషనులో దిగవలెను. స్టేషనునుండి ½ ఫర్లాంగులో సత్ర మున్నది. ఇవంతయు చూచుటకు 8 గం॥ పట్టును. ఫోర్టుస్టేష నుకు రెండుఫర్లాంగులలో లాల్ రామకిషన్ దాస్ ధర్మశాల గలదు. పెక్కు లాడ్జింగులు గలవు. ఉచితముగ నిచట గైడ్సు వచ్చి యాత్రికులకు తాజ్ మహల్ వివరించుచు చూపువారిని ప్రభుత్వమువా రేర్పరచిరి. ఇంగ్లీషు హిందీభాషలలో తడవకు 25 మంది జట్టుగా ఉన్నచో ఉదయము 8-30 నుండి 9-30, సా॥ 3-30 నుండి 4-30 వరకు చూపుదురు. నిత్యము తాజ్

భవనమును రాత్రి 10 గం॥ వరకు దర్శింపవచ్చును. పూర్ణిమ రోజులలో నడిరేయి వరకు దర్శింపవచ్చును.

తాజ్ మహల్ :– ఇది అంతయు చలువరాతితో నిర్మించ బడినది. దీనిని షాజహాన్ తన భార్య ముంతాజ్ మహల్ మరణ కాలములో ప్రపంచములోనికెల్ల గొప్ప కట్టడమును తనపేర కట్టించుమని భర్తను కోరగా ఆమెకోర్కెపై ఈ తాజ్ మహలును షాజహాన్ నిత్యము 20 వేలమంది కూలీలచే, 6 కోట్ల వ్యయముతో 1630 నుండి 1648 ప్రాంతములో నిర్మించెను. దీనిశోభ సూర్యకాంతిలో లోపలి భాగమును, చంద్రకాంతిలో బయటభాగమును గాంచనగును. టాజ్ మహల్పై కెక్కిన

తాజ్ మహల్ - ఆగ్రా



ఆగ్రాపట్టణదృశ్య మంతయు గాంచనగును. ప్రపంచమున గల ప్రతిశిల్పకళాకారుని దృష్టి తాజ్ మహాల్ పైపు మరలకపోదు. ఫోర్టు స్టేషనునుండి తాజ్ మహాలుకు టాంగాకు ఇద్దరికి 0–50 పైసలు.

A distinguished traveller once wrote "To those who have not already seen it, I will say, Go to India. The Taj alone is well worth the Journey."

ఒక ప్రఖ్యాత దేశాంతరసంచారి పశ్చిమ దేశీయుల నుద్దేశించి ఇట్లు వ్రాయుచున్నాడు – "ఇంతకుమున్ను దర్శింపకున్న వారికి నా చెప్పుమాట యిది – భారత దేశమునకు పొండు; మీ ప్రయాణవ్యయ మంతయు నొక్క తాజ్ మహల్‌ను దర్శించిన తీఱిపోవును."

కోట:– ఇది తాజ్ మహల్‌నుండి 1½ మై. ఇద్దరకు రిక్షా 0–37 చార్జి. ఈకోట 1565 లో అక్బరు చక్రవర్తిచే ప్రారంభించి, 8 సం॥లు నిత్యము వెయ్యిమంది కూలీలచే పనిచేయించి, దాదాపు 35 లక్షలు ఖర్చుచేయగా అక్బరుతరువాత షాజహాన్ చలువరాతిపని గావింపించెను. ఈ కోట చుట్టుకొలత 1½ మై. నాల్గుద్వారములు గల యీకోటగోడ యెత్తు 70 అడుగులు.

కోటలో చూడదగినవి:– ఢిల్లీ గేటు, అమరశింగు గేటు, నీటిగేటు, (Water Gate) నవబత్ ఖానా, జహాంగీరుమహాల్, అక్బర్ మహాల్, షాజహాన్ మహాల్, గజనీ గేటు, శేషమహాల్, భూగర్భభవనములు, తెల్ల చలువరాతి సింహాసనము, నల్లరాతి

సింహాసనము, చిత్తూరుదర్వాజా, మోతీమసీదు, (ఇది 3 లక్షలతో 7 సం॥ నిర్మించిరి.) దర్శనీదర్వాజ, పేష్కశిహాలు, న్యాయస్థానము (Imperial Balcony) రాతిగంగాళము- ఇత్యాదులు. అచ్చట నున్నగైడ్సు వీని నన్నిటిని చూపుదురు.

దివాన్ ఖాస్ - ఆగ్రాఫోర్టు



## దయాల్ బాగ్

ఇది ఆగ్రానుండి 4 మై. టాంగాలు గలవు. రూ. 2/- చార్జి. ఇది రాధాస్వామిమతస్థులకు ముఖ్యస్థానము. ఇచ్చటి కర్మాగారములలో స్వదేశవస్తువులు బహుసంఖ్యాకములు తయారగును. చేతిపనులు, యంత్రములపై తయారగు సామగ్రి విశేషము. ఇచ్చట (శ్రీ) రాధాస్వామిఆలయము చలువరాతితో

షుమారు 1904 నుండి నిర్మించుచున్నారు. ఇది తాజ్‌మహాల్ వలె దర్శనీయము. ఇచ్చటి సూర్యాస్తమయపనితనము తాజ్‌మహల్‌కంటె ఎంతో అద్భుత శిల్పనైపుణ్యముతో గూడి యున్నది. దీనిని 193 అడుగుల ఎత్తుగ నిర్మింప సంకల్పము. ఇప్పటికి మొకటి అంతస్తు పూర్తి అయినది.

మార్గము:- ఫోర్టుస్టేషన్ నుండి ఛిలియేటికీ ఘటియూరిక్షా ఇద్దరకు 0-37 అచ్చటనుండి దయాల్‌బాగ్ ఇద్దరకు రిక్షా 0-31 పైస లగును. ఇట్లు వెళ్ళుట సులభము.

## ఫత్తేపూర్‌సిక్రి (FATHEPUR SIKRI)

మార్గము:- ఇది ఆగ్రాపట్టణమునకు 23 మైళ్ళు. దీనిని కారుమీదగాని, రైలుమీదగాని చేరవచ్చును. ఇది వెస్టర్న్ రైల్వేలో ఆగ్రాఫోర్టు బయనా (Bayana) మార్గములో గలదు. ఈఅద్భుతనగరమును అక్బరుచక్రవర్తి 1569 లో నిర్మించెను. గాని నీటివసతి లేని కారణమున 15సం॥లు పూర్తి కాకమును పే రాజధానిని ఆగ్రాకు మార్చెను. ఇండియాలోనికెల్ల నెత్తుగా 176అ. ఎత్తున జయస్తంభము నిర్మించబడియున్నది.

ఫత్తేపూరుసిక్రి యనగా 'విజయనగర'మని భావము. ఈ నగరము చుట్టుకొలత దాదాపు 7 మై. దీనిని 1570 నుండి 1585వరకు అక్బరు తన రాజధానిగ నుంచికొని తరువాత ఆగ్రాకు మార్చుకొనెను. అక్బరు గుజరాతును సాధించి విజయచిహ్నముగా నీనగరమును నిర్మించెనట. అందు జామీామసీదు అతి

ప్రధానమైనది. ఈ మసీదులోనికి వెళ్ళి యెట్టి మనోవాంఛిత కార్యములు కావలెనని కోరుకొన్న నవి తప్పక ఫలించునను గట్టి నమ్మిక నేటికి నన్నిమతాలవారికి గలదు. నిత్యము పెక్కురు వెళ్ళి ముఖ్యముగా సంతానముకొరకు ప్రార్థించుచుందురు. అట్లు కోరుకొనువారికి మసీదులో రంగుదారపుపోగు లిచ్చెదరు. తమకోరికల మనస్సులో ననుకొని పాలరాతిగోడల కాదారముల ముడివైచి వెళ్లుదురు. ఈరీతిగా వేనవేలుప్రజలు చేయుచుందురు.

చూడదగినవి:- 1. జామిామసీదు, 2. పంచమహాల్, 3. దివానీఖాన్, 4. మారియంస్ భవనము, 5. జోధ్ బాయ్

---

ఫత్తేపూర్ సిక్రి



రాజభవనము, 6. ఖాన్ మహల్ మొదలగు సనేక భవనములు, మసీదులు, రాజగృహములు గలవు.

## కంపిలి

మార్గము:- ఇది ఆగ్రాఫత్తేగ్రిహాలైనులో నార్తు యీాష్టర్న్ రైల్వేలో ఆగ్రాఫోర్టునుండి 153 మై. దూరముననున్న 'కైమ్‌గంజ్' (Kaim Gang) స్టేషను.

వసతులు:- ధర్మశాలలు గలవు. బండ్లు, బస్సులు గలవు. అన్ని వస్తువులు లభించును.

ఇది మహాభారతమున దక్షిణపాంచాలరాజ్యముగను ద్రుపదమహారాజనగరముగను వర్ణించబడినది. ఇచ్చటనే ద్రుపదుడు తనకొమార్తె ద్రౌపదిని పంచపాండవుల కిచ్చి వివాహము చేసెనట.

## కనోజ్ (KANAUJ)

అదేమార్గమున కైమ్‌గంజ్ నుండి ఫత్తేగ్రహాజంక్షన్ మీాదుగా కనోజ్ స్టేషను 55 మైళ్ళు. దీనినే అశ్వత్థ మనిగూడ అందురు. ఇది కాళీనదీతీరమునను నేడు నది నగరమునకు 4 మై. దూరముగ ప్రవహించుచున్నది. ఇది ఆర్యసామ్రాజ్యమున చరిత్రాత్మకముగ ప్రసిద్ధి నొందినది.

కనోజ్ నగరము త్తరప్రదేశమున గాన్పూరునుండి 53 మైళ్ళదూరమున గాళీనదీతీరమున గలదు. ఈనది 5 మై. దిగు

వన గంగానదితో సంగమించును. ఒకప్పుడు గంగానది యీ పట్టణము నానుకొని ప్రవహించెడిదట. ఇది గాధీచక్రవర్తుల పాలనలో బ్రఖ్యాతివహించెను. ఇది విశ్వామిత్రుని జన్మ భూమి. ఈనగరశిథిలములు 5 మై. మేర ఆవరించియున్నవి.

ఈనగరమును గన్యాకుబ్జమనియు బిలుతురు. ఈనగరమును గుశనాభు డనుచక్రవర్తి పాలించెను. ఆయనకు నూరుగురు కొమార్తెలు. వాయుమూర్తి వారిని వివాహమాడగోరెను. కాని యాకన్యలు నిరాకరించిరి. అంత 'వాయువు' కోపించి వారిని వక్రరూపలు కం డని శపించెను. అందుచే నీనగరము నకు 'కన్యాకుబ్జ' మనునామ మేర్పడెను.

దేవీభాగవతము ననుసరించి 108 శక్తిపీఠస్థానములలో నిది 11వ స్థానము. ఇట గౌరీ దేవిఆలయము గలదు. వామన దేవాలయముగూడ దర్శనీయము.

ఈ నగరమును హ్యూయాన్ సాంగు హర్ష చక్రవర్తికాల మున దర్శించెను ఇట 100 బౌద్ధమఠములు గలవనియు, 10 వేల బౌద్ధభిక్షువులు గలరనియు, 200 హిందూ దేవాలయములు గల వనియు వ్రాసెను. ఈ నగరమున 30,000 తమలపాకు లమ్మెడి యంగళ్ళు గలవని మఱియొక యాత్రికుడు వ్రాసెను.

జయచంద్రునికొమార్తె రాణి సంయుక్త తనవిరోధి పుత్రికయైనను తననే వరించియుండు టెఱిగి పృథ్వీరా జిచ్చట నుండియే యామె నెత్తుకొనిపోయి వివాహమాడెను.

## సిబి

ఇది సూరదాస్ జన్మస్థానము. ఢిల్లీ – ఆగ్రాగ్రాండు ట్రంకురోడ్డులో గలదు. మహాభక్తుడైన సూరదాస్ 1540 ప్రాంతమువారు. ఆయన హిందీలో భాగవతమును 'సూర సాగర్' అను గ్రంథమును రచించెను.

☞ దీనిని దర్శించి తిరిగి ఆగ్రా చేరుకొనవలెను.

## రేణుకాక్షేత్రము

ఆగ్రానుండి మథురకు బోవురోడ్డుపై మథురనుండి పది మైళ్ళలో 'రునకత' గ్రామము గలదు. దీనినే రేణుకాక్షేత్రమందురు. ఇది జమదగ్నిఋషియాశ్రమము. ఇచట పైన రేణుకాజమదగ్నుల విగ్రహములు, క్రింద లక్ష్మీనారాయణ, పరశురాముల మందిరములును, త్రిమూర్తుల ప్రాచీనమందిరమును గలవు. గంగదశరా, పరశురామజయంతి, సోమవతి అమావాస్యనాడు మేళా అనగా ఉత్సవము జరుగును. ఇచట మహాభక్తకవి సూరదాసు చాలదినములు గడపెను. యమున యిచట బశ్చిమముగా బ్రవహించును.

## కోటా (KOTHA లేక BUNDI)

మార్గము :– ఇది బొంబాయి–ఢిల్లీ మెయిన్‌లైనులో బ్రాడ్ గేజిలో గలస్టేషన్. ఇది చంబల్‌నదీతీరమున గలదు. ఆగ్రా–నాగ్డా (Nagda) ల మధ్య గలదు. కోటా అనునది బుండీకి రాజధానినగరము. ఇది కోటాస్టేషన్‌నుండి కొండలలో సుందర

రమైన ప్రకృతిసౌందర్యములో 22 మై. న్యారోగేజి లైనులో గలదు. కోటగోడలు, దర్వాజాలు, బురుజులు, రాజభవనములు, సరస్సులు, దేవాలయములు మనల నాకర్షించును. ఈ భవనములు రాజస్థాన్‌లోని సుందరభవనములలో జేరినవి.

కన్‌సూవా (Kansuva) ఈగ్రామము కోటానగరము నుండి 2 మై. గలదు. ఇట కణ్వమహాముని ఆశ్రమము గలదు. కాళిదాసమహాకవి శాకుంతలమున వర్ణించినది దీనినే.

## శ్రీ మహావీర్‌జీ (SHRI MAHABIRJI)

మార్గము :– ఇది కోటానుండి ఆగ్రావెళ్ళుదారిలో మెయిన్ లైనులో బ్రాడ్ గేజిమీదగల రైల్వేస్టేషన్. ఇది జైన మతాచార్యు డైనమహావీరుని ఆలయము. ఇందు మహావీరవిగ్రహము గలదు. ఈఆలయము స్టేషనునుండి పడమరగా 4 మై. దూరమున గలదు. ఈజైనక్షేత్రమునకు భారతదేశము నలుమూలలనుండి యాత్రికులు విశేషముగ వత్తురు.

## కరౌలీ

మార్గము :– ఇది రైల్వేలైనులో లేదు. ఇది వెష్టర్న్ రైల్వేలైనులో శ్రీమహాబీర్‌జీ స్టేషనుకు ప్రక్కస్టేషనగు హిండౌన్‌సిటీ (Hindaun City) స్టేషనులో దిగి బండ్లమీదగాని బస్సుమీదగాని చేరనగును.

చూడదగినవి :– ఇది ప్రాచీన రాజధానినగరము. ఇది 14వ శతాబ్దమునాటిది. నగరముచుట్టు నేటికిని రాతితో

నిర్మించిన కోటబురుజులు గలవు. మదనమోహాన, శిరోమణి, కైలాసదేవి ఆలయములు ప్రసిద్ధమైనవి.

ధరణీధ ప్రతిష్ఠము

అలీగఢజిల్లాయందు అలీగఢమునుండి 22 మైళ్ళ దూరమున, మథురనుండి 18 మైళ్ళదూరమున నీస్థానము గలదు. ఇది భూనాభీస్థలమని చెప్పుదురు. విశ్వామిత్రు డిచట యజ్ఞము చేసెను. ఆయజ్ఞకుండముకడ విశ్వామిత్రసరోవరము గలదు. దీనిదగ్గర ధర్మశాల, మందిరములు గలవు.

సరోవరపార్శ్వభాగమున శివమందిరము గలదు. ఈశాన్యమున వనఖండీనాథశివమందిరము గలదు. ఆగ్నేయమందు హనుమంతునిపురాతనమందిర మున్నది. ఈయొడ్డునగూడ ధర్మశాలలు గలవు సరోవరమున కొకవైపున శివ, కాళీమందిరములు గలవు. సరోవరపశ్చిమభాగమున ధారుణీశ్వరమహాదేవమందిరము, సంకటవిమోచనహనుమంతుని మందిరమును గలవు.

## మ ధు ర (MUTTRA)

మార్గము:- ఆగ్రానుండి ఢిల్లికి వెళ్లుత్రోవలో 28 మై. దూరమున గలదు. ఈ నగరము యమునానది నానుకొని యున్నది. స్టేషనుకు పట్టణమునకు 3 మై. ఈ నగర మనాదియైనది. సప్తమోక్షదాయకపురులలో నిది యొకటి. ఇది శ్రీకృష్ణుని

జన్మస్థానము. దీనిని శత్రుఘ్నుడు నిర్మించినట్లు చెప్పుదురు. అందుచే భారతదేశము నలుమూలలనుండి యాత్రికులు నిరంతరము దర్శింపవచ్చుచుందురు పట్టణములో చాలభాగము 2 లేక 3 గజముల వెడల్పుగల గొందులు, ప్రక్కన 2,3,4 అంతస్థుల మేడలు గలవు. నదిలో తాబేళ్లు, బయట కోతులు విశేషము. యమునఒడ్డున 25 ఘట్టములు గలవు. అందువిశ్రామఘాట్ మధ్య ఉండును. మధురకు నాలుగు రైల్వేస్టేషన్లు గలవు. ఇది 99వ దివ్యదేశము. తీర్థవిధులకు ముఖ్యస్థానము.

## శ్రీకృష్ణ జన్మస్థానము

దీనినే 'కత్రా కౌశవ్ దేవ్' అనియు నందురు. ఈస్థల నిర్ణయ మొనర్చుటలో అనేకులు స్వదేశీయులు, విదేశీయ చరిత్రకారులు తర్జనభర్జనములు గావించి యేకాభిప్రాయము నకు వచ్చిరి. ఈ ప్రదేశమున ననేక కాలములలో ననేక సుందర దేవాలయములు నిర్మించినట్లు పూర్వచరిత్రవలన విశద మగుచున్నది. క్రీ॥పూ. 80 నుండి 57 B. C. వరకు పాలించిన 'వాసు' అను చక్రవర్తి సుందర మందిరము, గేటు, వేదికలు నిర్మించెను.

'కత్రా' జన్మస్థానమున గుప్తరాజులకాలమున క్రీ॥ శ. 400 A D. సం॥న విక్రమాదిత్యు నాధ్వర్యమున నొక మనోహరమైన యాలయము నిర్మింపబడెను. కాని 1017 A.D. లో గజనీమహ్మదు దానిని నాశన మొనర్చెను. ఈ విషయమును మీర్ మున్షీ తాను రచించిన 'తరికీ-ఇ-యమిని'(TAR I KE -

YAMNI) అను గ్రంథమున విశదీకరించెను. సుల్తాను తన స్వహస్తములతో నీ ఆలయమునుగూర్చి యిట్లు వర్ణించెను.

"If anyone wished to construct a building equal to it, he would not be able to do so without spending a hundred million gold mohurs, and the work could not be completed in less than two hundred years, even though the most able and experienced workmen were employed."

మూడవ ఆలయము క్రీ॥శ॥ 1150 A.D లో మహారాజ్ విజయ్‌పాల్ దేవ్ కాలమున 'జజ్జా' అనునొక ధార్మిక వ్యక్తిచే నిర్మింపబడినట్లు 'కత్రా'లో దొరకిన శాసనమున కనుగొనబడినది. దీనిని 16వ శతాబ్ది ప్రారంభమున సికిందర్ లోడీ నాశన మొనర్చెను.

జహాంగీర్ కాలమున రాజా వీర్‌శింగ్ దేవ్ ఒక సుందర భవనమును నిర్మించెను. ఇది నాల్గవది. దానిని 1650లో నొక ఫ్రెంచి యాత్రికుడు బహుముఖములుగ వర్ణించెను. ఈ యాలయము 33 లక్షల వ్యయముతో 250 అడుగుల యెత్తున నిర్మింపబడినది. ఇందు 60 అడుగుల యెత్తున ఐగజిమ్ము నీటియూటల (Water Fountains) నమర్చిరట. ఆలయము 10 లేక 12 మైళ్ళదూరమువరకు గానవచ్చెడిదట. దీని నొక యిటాలియన్ యాత్రికుడు 'ఈ యాలయ సువర్ణగోపురము 36 మై. దూరమున నున్న ఆగ్రానగరమునుండియు గాంచనగును. జన్మాష్టమినాడు వెలిగించిన దీపములకాంతి ఆగ్రానగర చక్రవర్తులు గాంతురు - అని వర్ణించెనట.

ఇట్టి సుందర మందిరమును 1669 లో ఔరంగజేబు నాశన మొనరించెను. ఆ యాలయ ప్రాంగణముననే నేడు మనకు గోచరమగు మసీదు కట్టడమున ఆలయశిల్పములు కానబడి చింత గలిగించును.

1803 లో మథుర ఆంగ్లేయులపాలనలోనికి వచ్చెను. 1815 లో ఈష్టు ఇండియా కంపెనీవారు 'కత్రా' బహిరంగముగ వేలమువేయగా కాశీరాజు రాజా పట్నీమూల్ ఉదారుడు, తిరిగి యచ్చోట సుందరాలయమును నిర్మింప నుద్దేశించికొనెను. కాని యా రాజుగారి జీవితకాలములో నాపని పూర్తి కాలేదు. శ్రీ మదన్ మోహన్ మాలవ్యాగారు 8-2-1944లో ఈ 'కత్రా' హక్కులను శ్రీ జగుల్ కిషోర్ బిర్లాగారి ద్రవ్య సహాయతతో కొని యాప్రదేశమున నొక సుందరమందిరమును నిర్మింప సంకల్పించిరి. కాని మాలవ్యాగా రాపనిని పూర్తిచేయలేకపోయిరి. 21-8-51 లో శ్రీకృష్ణ జన్మభూమి 'ట్రిష్టు' అనుపేర నొక ట్రష్టు స్థాపింపబడి సొసైటీస్ ఆక్టు క్రింద రిజిష్టరు గావింపబడెను. ఆలయనిర్మాణమునకు కల్యాణ పత్రికా సంపాదకులు, శ్రీ హనుమాన్ ప్రసాద్ పొద్దారుగారు దానికి శంకుస్థాపన గావించిరి.

వసతులు :- యమునానదియొడ్డున అనేకధర్మశాలలు గలవు. ధ్రువఘాట్ వద్ద శ్రాద్ధములు పెట్టుదురు. మథురలో 5 వేల పండాగృహములు గలవు. మథుర కంటోన్ మెంటులో దిగిన విశ్రామఘాట్ కు రిక్షా ఇద్దరకు రు 0-50 లు.

చూడదగినవి :- 1. దేవకీవసుదేవులజైలు (శ్రీకృష్ణ జన్మస్థానము) 2.బలిదేవుమందిర్, బలిచక్రవర్తి, శుక్రాచార్య వామనావతారాది మూర్తులు గలవు. 3. కంసరాజఖిల్లా : (ఇది 5000 సం॥ క్రింద నిర్మించబడినది) 4. ధ్రువతలావ్ లేక ధ్రువఘాట్ - 1868 లో నీ ఘాట్ నిర్మితమైనది. 5. సప్తర్షి మందిర్, 6. యోగమాయాజన్మస్థానము, 7. నందగృహము, 8. కంస విఖండన మందిరము - ఇద్దియే యేనుగుదంతముతో శ్రీకృష్ణుడు కంసుని జంపినప్రదేశము. 9. శ్వేతవరాహమూర్తి మందిర్, 10 విశ్రామఘాట్ (ఇట బలరామ కృష్ణులపాదములు

---

విశ్రామఘాట్ - మథుర



గలవు. కంససంహారానంతరము శ్రీకృష్ణబలరాములు విశ్రాంతి తీసికొన్న తావు). 11. లక్ష్మీనారాయణమందిరము : (ఇది పట్టణములో గలదు. దీనిమేడమీది కెక్కిన పట్టణదృశ్యమంతయు గాంచనగును) 12. ద్వారకానాథ్ మందిర్ (మధురా నగరములోని సర్వాలయములలో నిది అతిముఖ్యము. ఇది శ్రీకృష్ణాలయము. ఈ ఆలయములోని శిల్ప మద్భుతము. 180 అడుగులు పొడవు, 120 అడుగులు వెడల్పుగల ఆలయము. దర్శనవేళలు :- మంగళ్ ఉ॥ 6-30, సింగార్ (నిర్ణీత వేళ లేదు) గ్వాల్ ఉ॥ 8-0, రాజభోగము ఉ॥10-30, ఉత్థాపన్ సా॥ 4-30 భోగ్ సా॥5-45, సంధ్యాహారతి 6-0, శయన రా॥7-0, 13. కృష్ణా గంగాఘాట్, 14. సోమతీర్థ ఘాట్ లేక వసుదేవఘాట్, 15. అశీకుండ్ ఘాట్ లేక వరాహక్షేత్రము, 16. గోవర్ధననాథ్ జీమందిర్ :- పై ఆలయమునకు (ద్వారకానాథ్ ఆలయమునకు) సమీపమున గలదు. 1830లో గుజరాతీసజ్జనుడు నిర్మించెను. 17. కేశవదేవుమందిర్ : ఇది అనాదిఆలయము, 18. గోవిందదేవుజీమందిర్, 19. విహారీజీకామందిర్, మదన్ మోహన్ జీకామందిర్, వరాహజీకామందిర్, కిశోరీరమణజీకామందిర్ - మధుర అంతయు మందిరములే.

## మధురానగరిలో శ్రీకృష్ణమందిరము

శ్రీకృష్ణభగవానుని జన్మస్థలమైన మధురానగరిలో 20 లక్షల రూపాయల వ్యయముతో సుందరశ్రీకృష్ణమందిరము

నిర్మాణము జరుగగలదట. ఈమందిరములో పాలరాతి పలక లపై భాగవతములోని 18 వేల శ్లోకాలను చెక్కించడమే కాక శ్రీకృష్ణలీలలుకూడా చిత్రింపబడగలవు. ఈమందిరము నకు పుణ్యమూర్తులు, హిందీ 'కల్యాణి' ఆధ్యాత్మిక పత్రికా సంపాదకులు శ్రీహనుమాన్ ప్రసాద్ పోద్దార్ గారు శంకు స్థాపన చేసిరి. మధురలోని శ్రీకృష్ణజన్మస్థాన్ సేవాసంఘముచే శ్రీ అనంతశయనం అయ్యంగారిఅధ్యక్షతను ఈనిర్మాణము తలపెట్టబడినది. ఈ మందిరములో శ్రీకృష్ణసాహిత్య మంతయు భద్రపరచబడగలదట.

మధురాపరిక్రమము : మధురాప్రదక్షిణ మొనర్చువారు సప్తద్వీపావృతమైన భూప్రదక్షిణము చేసినవా రగుదురు. ప్రత్యేకైకాదశినుండి అక్షనవమివరకు నీపరిక్రమము జరుగును. వైశాఖశుక్లపూర్ణిమారాత్రి జరుగుపరిక్రమమును "వనవిహార" మందురు.

పూర్వము మధు వనెడి రాక్షసు డీ పట్టణమును పాలించుటచే దీనిని మధుపురమనియు మధుర యనియు పిలుతురు. మధురానగరశోభను గాంచవలెనన్న యమున కావలితీరము నుండి చూచితీరవలెను.

ఉత్సవములు :- చైత్రమున - డోలా, బ్రహ్మోత్సవములు, వైశాఖమున - నృసింహజయంతి, శ్రీరామనవమి. జ్యేష్ఠమున - గంగా, దసరాఉత్సవములు, ఆషాఢమున -

పహల్‌వాన్ దగల్‌జు ఉత్సవము, శ్రావణమున - హిందోలోత్సవము (ఊయల ఉత్సవము), భాద్రపదమున - కృష్ణాష్టమి, ఆశ్వయుజమున - రామలీలోత్సవము, కార్తికమున - దీపావళి, అన్నకూటమి, యమునాస్నానము, గోచారణలీల, కంసవధోత్సవములు, మార్గశిర, పుష్యములలో - హేమంతోత్సవములు, మాఘ, ఫాల్గునములలో - హోలీ ఉత్సవము (ఈయుత్సవములకు పంజాబీలు, గుజరాతీయులు విశేషముగా వత్తురు.)

పరిక్రమస్థానములు :- విశ్రామఘూట్, గత శ్రమనారాయణ మందిరము, కంసఖార్, సతీబుర్జ్, చర్చికాదేవి, యోగఘూట్, పిప్పలేశ్వరమహాదేవ్, యోగమార్గవటుక్, ప్రయాగఘూట్, బేనీమాధవమందిర్, శ్యామఘూట్, శ్యామజీమందిరము, బాపూజీ, మదన్‌మోహన్‌జీ, గోకులనాథ్‌జీ, కనఖల్ తీర్థము-ఇంకను సప్తసముద్రకూపము, కృష్ణకూపము, దశాశ్వమేధఘట్టము, మున్నగునవి 47 ప్రదేశములు గలవు.

వ్రజపరిక్రమము :- వ్రజపురము 84 క్రోసులని చెప్పుదురు. ప్రతిసంవత్సరము వర్షా, శరదృతువులయందు బరిక్రమమండలులు చాల వచ్చును. వానిలో 'రామదళ' మనునది ముఖ్యము. దీనియందు బురుషులైన సాధువు లెక్కువగానుందురు. ఈదళము 16 రోజులలో బరిక్రమ మొనర్చును. రెండవది గృహస్థు లధికముగా గలవల్లభకుల గోస్వాములది. ఫాల్గునములో నొకయాత్ర జరుగును.

వ్రజపాదయాత్రావివరము :- ఈవ్రజయాత్ర మధుర విశ్రామఘాట్‌నుండి బయలుదేరి 84 క్రోసులు లేక 168 మైళ్ళు పూర్తి గావించి, తిరిగి బయలుదేరినతావుననే పరిపూర్తి చేయును.

1. మధుర (మధువనము), 2. తాళవనము, 3. బేతాళవనము, 4. శాంతనకుండు, 5. బహుళావనము, 6. రాధాకుండు, 7. కుసుమసరోవరము, 8. గోవర్ధన, 9. చంద్రసరోవరము, 10. జతీపురా (గోబాలపురము), 11. డీగ్, 12. కామవనము, 13. విమలకుండు, 14. బర్సానా, 15. నందగామ్, 16. టెక్‌కదంబ, 17. కోసె, 18. సెర్‌గడ్, 19. చీరఘాట్, 20. బృందావనము, 21. మహావనము, 22. దావూజీ, 23. బ్రహ్మాండఘాట్, 24. గోకుల్, 25. తిరిగి మధురావిశ్రామఘాట్ చేరుట.

ఈవ్రజయాత్ర ప్రతిసంవత్సరము భాద్రపదశుక్ల ఏకాదశి నాడు మధురవిశ్రామఘాట్‌నుండి ప్రారంభమై తిరిగి యచ్చటనే సమాప్తమగును. ఈయాత్ర యంతయు పాదచారులుగనే చేయుదురు. నెలపై పదునేనుదినములు పట్టును. అనారోగ్యవంతులకు, వృద్ధులకు గుఱ్ఱములు, డోలీలు మొదలగు వసతులు లభించును. ప్రతివర్షము 5 లేక 6 వేలమంది భక్తులు కోలాహలముగ యాత్ర సాగింతురు.

ఈవ్రజయాత్ర చూడ భక్తనగరము నడుచుచున్నట్లుండును. ఈభక్తవ్రజ మెచ్చట మకాముచేసిన నచ్చటనే

నగరమై పోవును. దినమునకు 5 లేక 6 మైళ్ళుమాత్రము ప్రార్థన, కీర్తనల సందోహముతో ఆనందపరవశులైన భక్తవరులతో నీయాత్ర సాగిపోవుచుండును.

ఈయాత్ర మధురానగరచతుర్వేది బ్రాహ్మణులు నిర్వహించెడివారు. కాని ప్రస్తుతము శ్రీవల్లభసంప్రదాయులు ముఖ్యముగా నిర్వహించుచున్నారు.

ఈయాత్ర సర్వనవీనసౌకర్యములతో కళకళలాడుచు సాగును. పోలీసుబందోబస్తు, తపాలాసౌకర్యము, ప్రభుత్వ వైద్యాలయములు, పెద్ద కిరాణా, కూరగాయలదుకాణములు, పాలకొఱకు రెండుమూడువందల గొడిద్యాగేదెలు, వాని పాలకులు, నీటిసదుపాయములు - ఇత్యాదులతో నగరములలో వలె నేర్పఱుపబడును. డేరాలు, వానిని గొనితెచ్చుబండ్లు గూడ లభించును. అధికారులు నిర్ణయించిన రేట్ల ననుసరించి వానికి చార్జీ చేయుదురు. తప్పిపోయినపిల్లలను, వృద్ధులను భద్రపఱిచి దూరశ్రవణయంత్రములద్వారా యాత్రికులకు దెలియజేయుదురు.

ఇందువెంట నొక చక్కని రాసలీలామండలి వచ్చును. వా రేప్రదేశమున శ్రీకృష్ణు డేలీల గావించెనో ఆలీలలను యాత్రికులకు ప్రత్యక్షము గావించి, బ్రహ్మానందమును సమకూర్తురు.

మహావన్:- మధురనుండి 5 మై. ఇచ్చటనే వసుదేవుడు శ్రీకృష్ణభగవానుని (పసివానిని) యశోదప్రక్కలో పరుండబెట్టి, యశోదబిడ్డయైన యోగమాయను తీసికొని వెళ్ళినది. నందభవన్ జూడనగును. శ్రీకృష్ణుడిచ్చటనే మృత్తికను తిని యశోద కోపింపగా నోటిలో 14 భువనములను గనుపడ జేసినది.

గోకులము:- మహావన్ నుండి 1 మై. పూతనాసంహారమిచ్చటనే జరిగెను. శ్రీకృష్ణుడు గోవులను మేపిన దీవనములలోనే. ఇది 100వ దివ్యదేశము. ఇచ్చట శ్రీగోకులనాథజీ ఆలయమును, ఠాకూరాణిఘాట్ను ప్రధానమైనవి.

గోకులము - యమునాతీరము



బల్ దేవ్ గావు :- మహావన్ నుండి 6 మై. ఇచ్చట బలరామ్ ఆలయము ముఖ్యమైనది. బలదేవునకు వెన్న, మిసిరి (పటికబెల్లము) నివేదింతురు. క్షీరసాగర్ కొలను ప్రసిద్ధము.

☞ నందగావు నుండి బర్సానా పోవువారు రైలుమీద వెళ్ళి 'చాతా' స్టేషనులో దిగరాదు. అచ్చటినుండి రోడ్డు సరిలేదు. బండ్లు దొరకుట కష్టము. కాన మధురనుండి నేరుగ బర్సానాకు నిత్యము పయనించు బస్సులమీద పోవుట మంచిది.

మ్యూజియము :- మధురలోని ఢిల్లీ - ఆగ్రారోడ్డులో దాంపేరీపార్కునందు గలదు. ఇందు 4000 పూర్వకాలపు (Antiquities) మన శిల్పకళానైపుణ్యమును చాటు ననేకవిగ్రహములు, శాసనములు 1 నుండి 3వ శతాబ్దమువరకు గలవు. దర్శనవేళలు : ఉ॥ 10-30 నుండి సా॥ 4-30 వరకు. ప్రతి బుధవారము సెలవు.

తయారగువస్తువులు :- దంతపుపనిముట్లు, తాంబూర, వెండి బంగారు కిరీటములు, చంకీ కిరీటమకుటహారములు.

## బృందావనము

యమునాతీరము :- మధురనుండి 6 మై. శ్రీకృష్ణుడు స్వయముగ సంచరించిన పరమపవిత్రమైన క్షేత్రము. ఈ ప్రదేశములలో శ్రీకృష్ణునిలీలలు స్మరణకు రాగానే భక్తిపరులు తన్మయు లగుదురు. బృందావన మెంత చూచినను ఇంకను చూడవలయుననియే యుండును. అనేక ధర్మశాలలు గలవు. ఇది 101 వ దివ్యదేశము.

వసతులు : పెద్దబస్తీ అయినను ప్రశాంతవాతావరణము గలిగియుండును. మధురనుండి టాంగాలో వెళ్లుట మంచిది. అది మనల ధర్మశాలలో దింపును. ముందుగనే యట్లు మాట్లాడుకొనవలెను. టాంగాలో నల్గురకొక్కొక్కరికి రు 0-37 లు.

☞ మధురనుండి బృందావనము రైలులో వెళ్ళదలచువారు మధురజంక్షనులో బండి యెక్కవలెను. 0-25 పై. చార్జి. టాంగాలో బృందావనము వెళ్ళిన, త్రోవలో బిర్లామందిర్, దూరముగా యమున యొడ్డున ఆకూరమందిరము దర్శనీయములు.

బృందావనమునిండ మందిరములే. అందు ముఖ్యమైనవి దర్శింపదగినవి యీక్రింద వ్రాయబడినవి.

శ్రీ బాంకీ బిహారీకామందిర్ :- చలువరాళ్ళతో అందముగ నిర్మితము. ఇదే బృందావనములోనికెల్ల ప్రధానమైనది. 1. సీశ్ మందిర్ (గోడలలో అద్దములు కడునేర్పుతో బిగించిరి), 2. సహాబిహారీకి మందిర్, 3. రాధారమణ మందిర్, 4. శ్రీ బ్రహ్మచారిజీ మందిర్ (గ్వాలియర్ మందిర్ అందురు), 5. టికారీయ మందిర్ (యమునవద్ద), 6. గోపేశ్వర్ మందిర్, 7. నిధివన్ (కాళీయమర్దన స్థలము), 8. చీర్ ఘాట్ (వస్త్రాపహారణఘాట్), 9. గోవిందజీ, గోపీనాధజీ, రాధావల్లభజీ, మదన్ మోహన్ జీ, అష్టసఖీ, జయపూర్ మందిర్, ఆనంద మాయీ మందిర్, బన్ సీ వట్ మొదలైనవి దర్శనీయములు.

నందభవన్ :- ఇచ్చట నొక సంప్రదాయము వారు [సాధువులు, గృహస్థులు] బదరీ, జగన్నాథ్ మొదలగు తావుల

నుండి పేము బెత్తములు దెచ్చి యీ మందిరములో నిచ్చెదరు. ఇచ్చట అర్చన రేట్లు:- రు0-40పై. 0-62పై. 1-25పై. లు

(పైన) షహాజీ ఆలయము, (క్రింద) పురాతన గోవిందాలయము-బృందావనము



గోవిందదేవు మందిర్ :-1590 లో నిర్మించబడినది. దీని నిర్మాణమున కొక కోటిరూపాయ లైనవని చెప్పుదురు. బహురమణీయముగ నుండును.

చార్ సంప్రదాయి ఆశ్రమము :- ఇది 1925 లో స్థాపించబడినది. గౌరాంగ మహాప్రభువువారి సంస్థవలె సంకీర్తనయే ప్రధానము. ఇది బృందావన రైల్వేస్టేషన్ కు 4 ఫ॥ దూరము.

శ్రీరంగనాథమందిర్ :- ఇది దక్షిణాది శ్రీరంగమువలె నిర్మితము. దాదాపు 25 లక్షల వ్యయముతో దక్షిణాది చెట్టి యార్లచే నిర్మింపబడినది.

సంకీర్తనభవనము : శ్రీప్రభుదత్తబ్రహ్మచారి మహారాజు గారిచే నిర్మింపబడినది. దర్శనీయము.

ఇటనుండియే శ్రీబ్రహ్మచారి మహారాజుగారు భారత ప్రభుత్వమువారిచే గోవధనిషేధశాసనమును ప్రవర్తింపజేయుట కొఱకు 73 దినములు నిరాహారదీక్ష వహించిరి.

ఓరియంటల్ వేదాంతసంస్థ : ఇట్టిది భారతదేశమున మరెచ్చటను లేదు. శ్రీస్వామి బాన్ మహారాజ్ (Bon Maharaj) గారు స్థాపించిరి. వీరు గొప్ప విద్యావంతులు. భారతమున, ఐరోపా, అమెరికా దేశ విశ్వవిద్యాలయములలోను వేదాంతో పన్యాసముల నొసంగిన దిట్టలు వీరు.

స్నానఘట్టములు

బృందావనమున యమునాతీరమున విశాలఘట్టము లనేకములు గలవు. వానిలో ముఖ్యమైనవి. 1. కేశీఘాట్ [ఇచ్చట అన్ని నెలలలో నీ రుండును] 2. హనుమాన్ ఘాట్, 3. చీరాఘాట్, 4. చౌలాఘాట్, 5. రాసక్రీడాఘాట్, 6. కాళీఘాట్, 7. వంశీఘాట్.

జ్ఞానగుదిరి :- పూర్వము సాధువులు తపస్సుచేసిన చోటు. అందుననే యాత్రికు లిచటిమృత్తికను పవిత్రముగ భావింతురు.

ఆశ్రమములు:- ఉడియబాబా ఆశ్రమము-బాబావారు సిద్ధిపొందిరి. ఇప్పుడు హరిబాబా [బాంద్ బాబా]వారున్నారు. వీరును గొప్పసాధకులు. వీరి ఆశ్రమమున నిత్యము జరిగెడి రాసలీల, ప్రవచనము, సంకీర్తనము చూచి తీరవలెను.

విధవాభజనాశ్రమము :- ఇచ్చట వందలకొలది విధవా జనముచే చక్కగా అఖండసంకీర్తన జరుపబడుచుండును. వీరికి భోజనమునకు పిండి, బియ్యము మొదలగుపదార్థములిచ్చెదరు.

సేవాకుంజ్ :- ఇచ్చటనే పూర్వము రాసక్రీడలు జరిగినవి. నేటికిని శ్రీకృష్ణపరమాత్మ నిత్యము రాసక్రీడ జరుపుచుండును. రాధాకృష్ణవిగ్రహములు గలవు. రాత్రులందచ్చట పక్షులుకూడ నిలువవు. చెట్లు దట్టమైన పొదలుగ నుండి దూరుటకు వీలు గాకుండును.

నిజబిహారీవన్ :- ఇచ్చటకూడ రాసక్రీడ జరుగును. దీనియందుకూడ పొదలు గలవు. శ్రీకృష్ణు డిచ్చట రాసక్రీడ సల్పి సేవాకుంజ్‌లో విశ్రాంతి గొనునని చెప్పెదరు.

గోవర్ధనగిరి

102 వ దివ్యదేశము. శ్రీకృష్ణు డీపర్వతమునే యెత్తి దేవేంద్రుని రాళ్ళవాననుండి గోపకులను తప్పించెను. మానస గంగ యనుసరస్సు గలదు. దీనిలో స్నానముచేసిన గోవ

త్యాదోషము పోవును. ఈగిరికి 14 మై. పరిక్రమము చేయుదురు. శక్తి లేని వారు మానసగంగ పరిక్రమమైన తప్పక చేయుదురు. ఇటనుండి 1 మై. దూరమున కుసుమ సరోవర్ గలదు.

గోవర్ధనమున దర్శింపదగినవి:- 1. హరదేవుజీమందిర్, 2. మానసాదేవిమందిర్, 3. లక్ష్మీనారాయణమందిర్, 4. శౌరీ శామ్, 5. చక్లేశమహాదేవు, 6. మానసగంగ.

ఉత్సవములు :- దీపావళి, ఆషాఢపూర్ణిమ, శ్రావణ, భాద్రపద, కార్తికములలో గొప్పఉత్సవములుజరుగును.

---

భరతపూర్ రాజావారి సమాధిమందిర్ - గోవర్ధన్



## బర్సానా

రాధాదేవిగ్రామము. ఇది మధురనుండి 28 మైళ్ళు. బస్సులు గలవు. 1-00 చార్జి. రాధాదేవి ఆలయము గలదు. దాదాపు 200 మెట్లెక్కవలెను. బనోఘర్, ప్రియకుండ్లు గలవు. భాద్రపదశుక్లాష్టమికి గొప్ప ఉత్సవము జరుగును.

## నింబార్కపురము

ఇది గోవర్ధన, బర్సానాలకు మధ్య గలదు. నింబార్కుడు తపము గావించి, వేదత్రయభాష్యములు రచించిన దిచటనే.

## నందగామ్

ఇది బర్సానానుండి 3 మై. ఈ రెంటి నడుమ మనోహరమైన ప్రేమ సరోవరము గలదు. ఇచ్చట రాధాకృష్ణుల సమ్మేళన జరిగినదని చెప్పుదురు. నందుని నివాసస్థానము నందిగ్రామ్.

1. కదంబవన్, 2. కోకిలావన్, 3. పూర్ణిమాసీకుండు, 4. గేందోకర్, 5. అంజనీశిల, 6. వజ్రభూమి దర్శనీయములు.

## రాధాకుండు

ఇది గోవర్ధనమునుండి 3 మై. చక్కనిరోడ్డు. టాంగాలు రు 0-20 లు తీసికొందురు. ఇచ్చట రెండు పెద్దకొలనులు గలవు. ఈ రెంటియందు స్నానము గావింతురు. మఠములు, ఆశ్రమములు గలవు.

## వటేశ్వర్

ఇది వ్రజమండల్ పరిక్రమ మార్గములో గలదు. (చౌరాసీ పరిక్రమములో) ఇది శూరసేన నగరము. ఇది సంస్కృత కేంద్రముగ నుండెడిది. అందుననే దీనిని కాశి అనియు నందురు. యమునాతీరము, ఘట్టములు, ఆలయములు, పెక్కు.

మార్గము :- శికోహాబాద్ (Shikohabad Jn.) స్టేషన్‌లో దిగవలెను. ఈ నార్తరన్ రైల్వేజంక్షన్ స్టేషన్ నుండి బస్తీ 2మై. అచ్చటనుండి వటేశ్వర్ 13 మై. ధర్మశాల గలదు. సెంట్రల్ రైల్వేలో వచ్చువారు వాహుహోతీపురి లేక వటేశ్వర్ స్టేషన్లలో దిగవలెను. టాంగాలు, ఎద్దుబండ్లు గలవు.

ఉత్సవములు ,- కార్తిక మాసములో కృష్ణవిదియ నాడు గొప్ప ఉత్సవము జరుగును. దీనికి లక్షలు వత్తురు.

☞ మధుర, బృందావనము, గోకుల, గోవర్ధన, బర్సానా, మొదలైనవి దర్శించుకొని, మధుర చేరి, అటనుండి ఢిల్లీకి ప్రయాణము సాగించవలెను.

## ఢిల్లీ లేక హస్తినాపురము (DELHI)

మార్గము :- మధురనుండి ఢిల్లీ 89 మై. రు. 3–38 చార్జి. ఇది చరిత్రాత్మకమైన పట్టణము. ప్రపంచమున గల పురాతన నగరములలో ఢిల్లీ ప్రఖ్యాతి వహించినది. ఇది యమునాతీరమున నున్నది. యుగాంతరములనుండి భారతదేశ

మున కిదియే రాజధానినగరమై విరాజిల్లుచున్నది. మహా భారతకాలమున ఇంద్రప్రస్థపుర మను పేరు గాంచిన దిదియే. నాడు మొదలాయీలు, బ్రిటిష్ వారు, నేడు భారతప్రభుత్వము కూడ ఢిల్లీనే రాజధానిగ జేకొని పరిపాలించుచున్నారు.

దీనిని షాజహాన్ వృద్ధిపరచెను. దీనిచుట్టు 5½ మై. కోటగోడ గలదు. అందు 10 ద్వారములు గలవు. కోటలో అనేకభవనములు గలవు. కోట చూచుటకు 0-12 రుసుము. కోటలో 'దివానీఖాన్' అను అందమైనహాలులో నెమిలిసింహా సనము గలదు. ఈసింహాసనము నవరత్నములతో నలంకరింప బడియున్నది. దీనివిలువ 60 లక్షల పౌనులవరకు నుండునట. దీనిసమీపమున మోతీమసీదు గొప్పశిల్పముతో నిర్మింపబడి యున్నది. ఆసియాఖండములోనికెల్ల గొప్పదగు [200 అడుగుల పొడవు, 120 అడుగుల వెడల్పు] జుమ్మామసీదు లాల్ ఖిల్లాకు నెదుట గలదు. వీని టవర్లు 130 అ. ఎత్తున గలవు. వానిపై కెక్కిన ఢిల్లీపట్టణ మంతయు కనిపించును. ప్రతిశుక్రవారము వేలకొలది నమాజుకు వచ్చెదరు. ఇందు 899 మంది ఒకేసారి నమాజుచేయవచ్చును.

ఢిల్లీ-ఆగ్రా ఎయిర్ కండిషన్ డ్ బస్సు :- నిత్యము ఢిల్లీ లోని అజ్మీరుగేటు (న్యూఢిల్లీ) ఉ॥6-45 బయలుదేరి, సికింద్రా ఆగ్రాఫోర్టు టాజమహాల్ చూచుకొని, తిరిగి బయలుదేరిన తావునకే రాత్రి 9-0 లకు చేరును. బస్సువెంట తెలిసినగైడు

ఉండును. ఈబస్సు పోవునపుడు, తిరిగివచ్చునప్పుడు టూరిష్టు ఆఫీసు, అశోకాహోటల్ వద్ద ఆగును. రానుపోనుచార్జి 40-00 పిల్లలకు 22-00.

ఢిల్లీ ఆగ్రా ఎక్స్‌ప్రెస్ :- ఇది ప్రత్యేకించి ఆగ్రాను దర్శించు యాత్రికులకొరకు ప్రవేశపెట్టబడినది. న్యూఢిల్లీలో ఉ॥ 7-0 బయలుదేరి ఆగ్రాకంటోన్‌మెంటు స్టేషను ఉ॥ గం॥ 10-0 లకు చేరును. అదేబండి ఆగ్రాలో సాయంకాలము గం॥ 6-30 బయలుదేరి న్యూఢిల్లీ రాత్రి 9-30 చేరుకొనును. ఇందు 3వ తరగతి, మొదటితరగతి, ఎయిర్‌కండిషన్ పెట్టె లుండును.

ఆగ్రా పరిసరప్రాంతములు దర్శించుటకు గవర్నమెంటు డిలెక్సుబస్సు నేర్పరచిరి. భోజనము, కాఫీతో కలిసి మనిషికి రూ 18/-, టాజ్ ఎక్స్‌ప్రెస్సుకు ఒకటవతరగతి ఎయిర్‌కండిషన్ చార్జీ పెద్దలకు రూ 52/- పిల్లలకు సగముచార్జీ.

వసతులు :- స్టేషనుకు 2 ఫర్లాంగులలో లక్ష్మీనారాయణ ధర్మశాల గలదు. నగరమున చాలధర్మశాలలు గలవు. ఇచ్చట ఆరురైల్వేలైనులు కలియును. పెద్ద జంక్షన్ స్టేషను. ఈపట్టణమున ట్రాములు [కొన్నిస్థలములకు] గలవు. టాక్సీలు, నల్గురు కూర్చుండు ఆటోరిక్షాలు గలవు. మైలుకు 0-50. సిటీబస్సులు హెచ్చుగ గలవు. ఢిల్లీ, జయపూర్, ఆగ్రా-ఢిల్లీ నగరములలోను, పరిసరప్రాంతములలోను ముఖ్యముగ చూడదగినవానిని చూచివచ్చుటకు 3 దినముల టూరు నొకదానిని

ఏర్పాటు చేసిరి. భోజన, వసతిగాక కారుకు మనిషికి రూ 125/- చార్జి. బస్సు గవర్నమెంటు ఇండియా రీజనల్ టూరిస్టు ఆఫీసు 88. జానపత్, న్యూఢిల్లీనుండి బయలుదేరును. బస్సులో 19 మంది పయనించవచ్చును.

నెహ్రూమ్యూజియం - ఢిల్లీ :- ఇది నెహ్రూ నివాస గృహము. ఇది తీన్‌మూర్తి భవనమున గలదు. ఇందు నెహ్రూజీ వాడినవస్తువులు, వివిధచిత్రములు యిం దుంచబడి నవి. దర్శన వేళలు : ఉ॥ గం. 9-0 నుండి 12-0 వరకు, మ॥ గం. 2-0 నుండి సా॥ 5-0 వరకు, శనివారంమాత్రము : మ॥ 2-0 నుండి సా॥ 6-0 వరకు, సోమవారం మ్యూజియం సెలవు దినముగా పరిగణించబడినది.

చూడదగినవి :- ప్రాతఢిల్లీ, క్రొత్తఢిల్లీ యనెడి రెండు భాగములు. 1931లో ప్రభుత్వభవనములు 14 కోట్ల వ్యయ ముతో క్రొత్తఢిల్లీలో నిర్మింపబడినవి. వీధులు, భవనములు తీర్చిన ట్లుండును. కౌన్సిల్ హాలు, లెజెస్ లేచరు హాల్సు, రాష్ట్రపతిభవనము, మంత్రాలోచనసభామందిరము - ఇవ న్నియు వృత్తాకారమున అందముగ నిర్మించబడినవి. క్రొత్తగా నిర్మించిన సిపాయీలశలహా స్మారకమందిరము (Mutiny Memorial) యుద్ధవుసంగ్రామస్మారక 'కమాను' (War Memorial Arch) అత్యద్భుతములు.

ఇండియాగేటు:- ఇది క్రొత్తఢిల్లీలో గలదు. సువిశాలమైన ఉద్యానవనములు మైళ్ళకొలది గలవు. సిటీబస్సులన్నియు ఇండియాగేటుమీదుగా పోవును. మహాసభ లిచటనే గావించెదరు. సాయంసమయమున వందలకొలది కార్లపై షికారువత్తురు. ఈ వనముల నానుకొని పార్లమెంటు రాష్ట్రపతి భవనాదులును గలవు. అంతయు కన్నులపండువుగ నుండును.

హనుమాన్ మందిర్ :- ఇది అతి ప్రాచీనాలయము. ఢిల్లీలోని అశేషజనులు నిత్యము వచ్చి అర్చించెదరు. ప్రతి

(పైన) ఇండియాగేటు (క్రింద) ఇండియన్ పార్లమెంటుభవనము - న్యూఢిల్లీ



మంగళవారము విశేషార్చన, వరుసప్రకారము దర్శనము చేయవలెను.

గాడియామఠము:- హనుమాన్ మందిరమునకు కడు సమీపము. మేడపైగల రాధాకృష్ణమందిరము రమణీయము.

గురుద్వారా:- ఇది చాందీచౌకుబజారులో ఖిల్లానుండి వెళ్లుమన్న, కుడివైపున గలదు. ఇది శిక్కులకు ప్రధానమైనది. అందరు వెళ్ళి దర్శింపవగునుగాని (స్త్రీ, పురుషులు) నెత్తిన గుడ్డ కప్పుకొని లోనికి పోవలెను. వస్త్రము లేనివారికి వారే యిచ్చెదరు. చలువరాతికట్టడము. శిఖరము లన్నియు బంగారమే.

కన్నాటి:- అరమైలు విస్తీర్ణముగల ప్రదేశములో నానేకరకమగు భవనములు నిర్మించి, అందు పెద్దపెద్ద దుకాణముల నేర్పరచిరి. చాల అందముగ నుండును.

చాందీచౌకు :- ఇది ముఖ్యమైన బజారు. ప్రపంచములోని బజారులలోనికెల్ల విలువగల బజారుగ దీనిని పాశ్చాత్యులే వర్ణించిరి. వెండి, బంగారు షాపులతో తులతూగుచుండును. ఇది ఒకమైలు పొడవుండును.

కుతుబ్ మినార్ :- ఇది ఢిల్లీకి 11 మై. దీనియెత్తు 238 అడుగులు ; ఐదు అంతస్తులు. ఈకట్టడముపైకి బోవ

కుతుబ్ మినార్ - ఢిల్లీ



కనీసము ముగ్గురైన జట్టుగా నుండవలెను. విచిత్రమైనకట్టడము. 1202లో కుతుబుద్దీన్ ఐబెక్ చే నిర్మించబడినది. 1210-35 లో రెండవఅంతస్తు నిర్మించబడినది. దీని పై కెక్కుటకు 379 మెట్లు గలవు. పైనుండి ఢిల్లీ పట్టణ దృశ్యము గాన్పించును. 1351-88 ప్రాంతమున రిపేరు గావించబడినది. దీనిని మొదట నొక హిందూరాజు తన కొమార్తె యమునానదీదృశ్యమును గాంచుటకై యెత్తుగా గట్టించెనని యొకగాథ గలదు.

ఇనుప స్తంభము :- కుతుబ్ మినార్ కు సమీపములో నెన్నియో శతాబ్దములనుండి మెరుగు మాయక నిలిచియుండు నినుప స్తంభమును తప్పక చూడదగును. దీనిని 4వ శతాబ్దమున ధావరాజా నిర్మించినట్లు జనశ్రుతి. దీని నిర్మాణము

నకు పాశ్చాత్యు లచ్చెరువొందుచున్నారు. ఇది 16 అంగుళ ముల డయామీటర్ గలిగి, 23అ. 8అం. ఎత్తుగల ఇనుముతో నిర్మితమైనది. దీనిని చంద్రవర్మ స్తంభ మనియు అందురు.

జంతర్ మంతర్:- మహారాజా జై సింగుచే నిర్మించబడిన నాల్గింటిలో నిది యొకటి. క్రీ॥ శ॥ 1725 లో నిర్మించబడినది. ఇంకను దర్శనీయములగు మసీదులు, గోరీలు, శిల్పములు గలవు.

మహాత్మాగాంధీ సమాధి:- ఇది లాల్‌ఖిల్లాకు సమీపమున యమునానదీతీరమున రాజఘాట్‌లో నున్నది. మహాత్ముడు భారత దేశమును పాశ్చాత్యులచేతులనుండి విడిపించి స్వరాజ్యమును సంపాదించి పరమపవిత్రము, ఆదర్శకము నగు జీవితమును గడపి 1948 సం॥ జనవరి 30వ తేదీన సాయంసమయమున ప్రార్థనాసభా వేదికమీద నుండగా, హిందూ-ముస్లిం సఖ్యప్రచారము నెడ విముఖుడగు నాథూరాం గాడ్సే అను నొక హంతకుని తుపాకిగుండ్లకు గురియయ్యెను. మహాత్ముని కళేబరము మఱునాడు 31-1-48 న రాజఘాట్ వద్ద దహనము గావించబడెను. ఈప్రదేశము నేడు యావత్ప్రపంచమునకు యాత్రాస్థలముగ మారెను. భారత దేశమున కేతెంచు ప్రతి పాశ్చాత్యుడును విధిగ మహాత్మునిసమాధికడకు వచ్చుట పరిపాటి యైనది. ఈసమాధిచుట్టు అందమైనపార్కును పెంచిరి. ప్రతిశుక్రవారము సాయంతన మిచ్చట ప్రార్థనలు జరుగును.

గాంధిజయంతి [అక్టోబరు 2] గాంధినిర్యాణము [జనవరి 30] దర్శన వేళలు ఉ॥ గం. 5-0 నుండి రాత్రి గం. 8-30 వరకు.

☞ ఈవనమున ఎవరి కాళ్లు చాచి పండనీయరు.

శ్రీ లక్ష్మీనారాయణాలయము :- ఇది యింటీవల [బిర్లా మందిర్] శ్రీ శేట్ రాజా బల్‌దేవ్ దాస్ బిర్లా లక్షలు ఖర్చు చేసి బహుసువ్యయముగ నిర్మించిరి. ఆలయనిర్మాణము బహు నవీనముగ నున్నది. ఆలయకుడ్యములమీద వేదములనుండి, ఉపనిషత్తులనుండి, భారత, భాగవత, రామాయణములనుండి పరిబోధవాక్యములును, మహాభక్తులగు తులసీదాసు, నానక్, కబీరు, మీరాబాయి, మొదలగువారికీర్తనలు, ఉపదేశములు మఱపునకు రాకుండనుండునట్లు చిత్రింపజేసిరి. నిర్మాణకీభావము

బిర్లామందిర్ (లక్ష్మీనారాయణాలయము) - న్యూఢిల్లీ



కలుగుట ముదావహము. ఇందలి లక్ష్మీనారాయణమూర్తులు చలువరాతితో చేయబడినవి. 1939 లో మార్చి 18 వ తేదీన మహాత్మాగాంధీజీ కోలాహలముగ నుత్సవముతో ప్రతిష్ఠ గావించిరి. దేశదేశములనుండి ప్రముఖులు వచ్చి పాల్గొనిరి.

నేషనల్ ఫిజికల్ లేబరేటరీలవంటి పరిశోధనాలయము లనేకములు ఢిల్లీలో గలవు.

యమునపై వంతెన :- ఇది అందముగ నిర్మించిరి. పైన రైలుబండ్లు, క్రింద బస్సులు, బండ్లు పోవునట్లు చక్కని ఇంజ

1 నేషనల్ ఫిజికల్ లేబరేటరీ - ఢిల్లీ 2. గాంధీజీ సమాధి-రాజ్‌ఘాట్-ఢిల్లీ






సీరింగు నేర్పుతో నిర్మించిరి. ఇది 1867 జనవరిలో తెరువబడి నది. దీనికి 16,60,355 రూపాయలు ఖర్చు అయినదట.

లాల్ ఖిల్లా:- (Red Fort) ఇందు ప్రవేశించుటకు 0-12 పై. టిక్కెట్టు గలదు. According to Fergusson The most magnificent palace in the East or perhaps in the whole world.' దీనిని షాజహాన్ 639-48 ప్రాంతమున నిర్మించెను. ఇందలి పురాతన వస్తుశాఖను దర్శించుటకు నేసవి వేళలు:- ఉ. గం. 7-0 నుండి మ. 1-0, సా. 4-0 నుండి 7-0 (సూర్యాస్తమయము వఱకు.)

పురాణాఖిల్లా :- మహాభారతానుసారము పాండవులు తమరాజధానిగ జేసికొనిన యింద్రప్రస్థములో వసించినది యీకోటలోనే. క్రమశః శిథిలమైనది; కాని తిరిగి అదే ప్రదేశమున 1530 లో హుమాయూన్ కట్టుబడి ప్రారంభించెను. క్రీ. శ. 1540 లో శేర్ షాహాసుకీ అను ఆఫ్గన్ పాలకుడు పూర్తి గావించెను. ఈ కోట 2 మై. చుట్టుకొలత గలిగియున్నది. ఈఖిల్లాలోని అనేక భవనములు, మసీదులు చూడదగినవి.

హుమాయూన్ గోరీ :- ఇది ఉద్భాతమైన కట్టడము. తాజ్ మహాల్ నిర్మాణమునకు నిది ప్రాతిపదికము. ఈ నమూనానే తాజ్ మహాల్ నిర్మాతలనుకరించిరి. దీనిపై కెక్కిన ఢిల్లీ దృశ్య మంతయు గాంచనగును. ఇమ్ ఖాన్ టూంబు, సర్ దార్ జంగ్ టూంబు, లోడీ పార్కు, లోడీటూంబు మొదలైనవి చూడనగును.

## ఢిల్లీలోని మ్యూజియములు

1. నేషనల్ మ్యూజియము, రాష్ట్రపతిభవనము-న్యూఢిల్లీ, 2. ఇండియా నేషనల్ ఆర్చివ్స్-న్యూఢిల్లీ, 3 పురావస్తు ప్రదర్శనశాల - ఢిల్లీ ఫోర్టులో, 4. సెంట్రల్ యేషియా పురాతనవస్తు ప్రదర్శనశాల.

రాష్ట్రపతిభవనము :- ఇది 1931 లో వైస్రాయినివాస భవనముగ బహురమణీయముగ నిర్మించబడినది. నేడిది రాష్ట్రపతినివాసమున కుపయోగించబడుచున్నది. ఈభవనము 330 యకరములవిస్తీర్ణము గలిగి 340 గదులు గలిగియున్నది. ఈభవనములు భారతదేశమ్యూజియమును National museum

రాష్ట్రపతిభవనము - న్యూఢిల్లీ



of India) గ వాడబడుచున్నది. దీనిని ఉ. 10–0 నుండి సా. 5–0 వరకు దర్శింపవచ్చును. సోమవారము మూయబడును. శనివారమునాడు 0–50 టిక్కెట్టుకొనిన గైడు వెంటవచ్చి అన్నిటినిచూపును. ఇతరదినములలో ఉచితముగ జూడవచ్చును.

## అనుపుషహర్ (ANUPSHAHAR)

ఇది ఢిల్లీకి నైర్ఋతిమూలగ 75 మై. దూరమున గంగానదీపశ్చిమతీరమున గలదు. దీనిని జహాంగీర్ కాలమున రాజా అనుపురాయి నిర్మించుటచే నీపేరు గలిగెను. హిందువులు మహాపవిత్రముగ జూతురు. కార్తికపూర్ణిమకు తండోపతండములుగ యాత్రికులు స్నానమునకు వత్తురు. తీవ్రానుష్ఠానపరుల కనుకూలమైన తావు.

## శీతలాదేవి

ఇది బులన్దషహార్ జిల్లాలో అనుపషహార్కు 8 మై. దూరమునగల కరణభాష్ (KARANABASH) న గంగాతీరమున గలదు. ఇట శీతలాదేవి చాల ప్రఖ్యాత. మశూచి (Small Pox) అమ్మవారినే శీతలాదేవి యందురు. ఈ యాలయమును స్త్రీలు ప్రతిసోమవారము దర్శింతురు. నవరాత్రోత్సవములకు వేలకొలది యాత్రికులు వత్తురు.

## గార్హముక్తేసార్ (GARHAMUKTESAR)

మార్గము :– ఇది నార్తరన్ రైల్వేతో ఢిల్లీ–మొరాదాబాదు బ్రాడ్ గేజి బ్రాంచిలైనులో ఢిల్లీనుండి 54 మై. దూర

మున నున్న రైల్వేస్టేషన్. లేక మీరట్‌నుండి 26 మైళ్ళు. ఇది గంగాతీరమున కుడివైపునగల పురాణప్రసిద్ధమైన గొప్ప యాత్రాస్థలము. ఇచ్చట కార్తికములో జరుగునుత్సవమున కనేకయాత్రికులు వత్తురు. ధర్మశాలలు, సర్వసౌకర్యములు గలవు. దీనినే గడ్‌ముక్తేశ్వర్ అనికూడ నందురు. కొండశిఖర మున రెండాలయములును, దిగువ రెండాలయములును గలవు.

## కురుక్షేత్రము (KURUKSHETRA)

మార్గము :- ఢిల్లీనుండి అంబాలామీదుగా పోవు నార్తరన్ రైల్వేలో నిది యొకస్టేషను. ఢిల్లీనుండి 97 మైళ్ళు. రూ. 3-67 చార్జి. అనాదిక్షేత్రము. కురువంశ మూలపురుషు డైనకురువు యజ్ఞార్థ మీక్షేత్రమును దున్నెనట. అందువలన దీనికి 'కురుక్షేత్ర' మను పేరు సార్థకమైనది. కౌరవపాండవ ధర్మయుద్ధము నడచిన పుణ్యభూమి. శ్రీకృష్ణభగవానుడు పార్థసారథియై అర్జునునకు గీతోపదేశ మొనరించి పాండవులకు విజయము చేకూర్చిన దీపవిత్రప్రదేశముననే. ఆనాటి గీతోప దేశము నేటియావత్ప్రపంచమునకు మార్గదర్శకమై భారత దేశాధ్యాత్మికోన్నతిని జాటుచున్నది. భీష్ము డుత్తరాయణ పుణ్యకాలమువఱకు అంపశయ్యపై వేచియున్నది యీ పవిత్ర క్షేత్రముననే. ఈపేరు తలపునకు రాగానే ప్రతిభారతీయుని హృదయము ద్రవీభూతమై పొంగిపోవును. కురుక్షేత్రము 2500 చ. మై. విస్తీర్ణము గలది. ఎఱ్ఱనిభూమి. తుమ్మచెట్లు మెండు.

ఇం దేడువనములు, పెక్కు జలాశయములు, సరస్సులు మొత్తము 300 పుణ్యస్థలములకు పైగా నున్నవి. అన్నింటిలో జ్యోతిసర్ లేక కురుక్షేత్ర సరోవరము పవిత్రమైనది. ఇచ్చట పక్షులను గొట్టుట, చేపలను బట్టుట, గోహింసచేయుట నిషేధింపబడినది.

వసిష్ఠ, విశ్వామిత్రాదు లిచట దివ్యత్వము నొందిరి. పరశురాముడు శత్రువధానంతరము రక్తపూర్ణము గావించిన శమంతపంచక మిచ్చటిదే. వాల్మీకిమహర్షి రామాయణమును, వేదవ్యాసభగవానుడు మహాభారత, భాగవత, పురాణాది గ్రంథములను నిచ్చటనే వ్రాసి రందురు. మన్వాదులు ధర్మశాస్త్రములను, పాణినిపతంజల్యాదులు వ్యాకరణాది శాస్త్రములను నిచటనే ప్రవచనములు గావించిరి.

గ్రీకు రాయబారి మెగస్తనీసు క్రీ.పూ. 300 సం॥లో దీని వైభవము తనగ్రంథమున వర్ణించెను. 7వ శతాబ్దిలో పాలకు డైనహర్ష చక్రవర్తికి రాజధానీనగరమగు స్థానేశ్వరము దీనికి గడు సమీపము. చైనాయాత్రికుడు హ్యూయాన్ త్సాంగ్ ఈనగరమా కాలమున 10 లక్షల జనసంఖ్య గలిగి మహావైభవముతో నున్నదని ప్రశంసించెను. నేడిది 7 వేల జనసంఖ్యగల చిన్న గ్రామము. కాదంబరికృతికర్త భట్టబాణు డీస్థానేశ్వరవాసియే. ఇట గలస్థానేశ్వరాలయము నీటియూటలతో ఆంధ్రమున గలమహానందిక్షేత్రమును బోలియుండును.

వటవృక్షము :- ఇది శ్రీకృష్ణభగవాను డర్జునునకు గీతోపదేశము చేసిననాటినుండి నేటివరకు అనగా దాదాపు 6 వేల సం॥ క్రిందటినుండి అట్లే నిలిచియున్నదని యందురు. యాత్రికు లీపవిత్రస్థలమున అవకాశముకొలది గీతాపఠనము, ధ్యానాదులు గావింతురు.

వసతులు :- స్టేషనుకు 2 ఫర్లాంగులలో నొకధర్మశాల గలదు. స్టేషనుకు గ్రామమునకు మైలు దూరము. రిక్షాలు గలవు. 0-25 చార్జి. స్టేషనువద్ద గైడ్లు వేచియుండి యాత్రికుల కన్నిప్రదేశములను చూపుదురు. ముందుగనే రేటు నిర్ణయించుకొనవలెను. ఢిల్లీనుండి కురుక్షేత్రము వెళ్ళగోరువారు ఢిల్లీ జంక్షన్ స్టేషనులో 5వ నెం. ప్లాటుఫారమునుండి బయలుదేరుబండిలో వెళ్ళవలెను.

ఉత్సవములు :- మార్గశిర అమావాస్యకు, సూర్యగ్రహణములకును, లక్షలకొలది యాత్రికులు వత్తురు. రైల్వే ప్లాటుఫారముపొడవు చూచిననే యాత్రికు లెందరు వత్తురో తెలియగలదు. డాకోరుప్లాటుఫారముకన్న గొప్పది.

చూడదగినవి :- గీతాభవన్ లైబ్రరీ. ఇందు భగవద్గీత యెన్ని భాషలలో ముద్రించబడినదో వాని నన్నింటిని భద్రపరచిరి. దాదాపు 300 భాషలలో గలవు. ఇంగ్లీషు, జర్మన్, ఫ్రెంచి, మొదలగు భాషలలోగూడ గలదు. దీనిని గీతాభవన్ పుస్తకాలయమందురు. దీనిని రేవాధిమహారాజావారు నిర్మించిరి.

లక్ష్మీనారాయణాలయము, దుర్గానిలయము, గీతోపదేశమందిర్ (కాలాకంబళీవాలా ధర్మశాలలో) శ్రీ వ్యాసగౌడియామఠము, బాబాసర్వనాథ్, (పంచపాండవ, కౌరవ, పంచపూజా భాగవతీ దర్శన) రాధాకృష్ణమందిర్, సర్వేశ్వర్ మందిర్, గరుడభగవాన్ మందిర్, భద్రకాళి, బిర్లామందిర్ (బహువిశాల నూతనాలయము) కురుక్షేత్రి మనెడి చెరువు గలవు. ఇట గల ఆలయము ఒక ద్వీపమువలె చెరువునడుమ నొక వంతెనచే కలుపబడియుండును. ఇచ్చటనే యాత్రికులు విశేషముగ స్నానము గావించెదరు. కర్ణుడీప్రదేశమున 1½మ. బంగారము దాన మిచ్చెనని చెప్పెదురు. పండాలు పీడించి ధర్మము చేపట్టెదరు. దీనినే జ్యోతిసర్ అందురు. దీని విస్తీర్ణము 92 లక్షల చ. అడుగులు.

సూర్యకుండు :- తీర్థవిధులకు ప్రశస్తమైనదని శాస్త్రములు తెలుపుచున్నవి. 3550 అడుగుల పొడవు, 1950 అడుగుల వెడల్పు గలిగియున్నది. దీనినే పరశురామకుండు అందురు. ఇచ్చటనే పరశురాముడు క్షత్రియులరక్తముతో తండ్రికి తర్పణము గావించెననియు, యుద్ధానంతరము ధర్మరాజు పితరులకు పిండప్రదానము గావించెననియు జెప్పెదురు. శ్రీకృష్ణుడు, పాండవులు తీర్థయాత్రలకు బోయినప్పుడు సూర్యగ్రహణము వచ్చినదనియు, వారీకుండులో తర్పణములు గావించిరనియు, అందువలననే నేటికిని సూర్యగ్రహణసమయములలో లక్షలకొలది యాత్రికులు వచ్చెదరనియు ప్రసిద్ధి.

ప్రభుత్వమువారుకూడ లక్షలు వెచ్చించి యాత్రికులకు సౌకర్యములు గూర్తురు. సాధువులు విశేషముగ వత్తురు.

కురుక్షేత్రసమీపమున గలవి.

1. జ్యోతీశ్వర్ :- ఇది 5 మై. ఒక్కొక్కరికి రాను పోను బండి 1-25. ఇచ్చట శ్రీకృష్ణు డర్జునునకు గీతోపదేశ మొనరించెనని కొందరి యభిప్రాయము.

స్థానేశ్వర్ మహాదేవ్ :- ఇది కురుక్షేత్రపట్టణమునకు వెలుపల గలదు.

పాన్ గంగ లేక బాణగంగ: అర్జునుడు భూమిలోనికి బాణ ప్రయోగము గావించి, పాతాళమునుండి జలధారను దెప్పించి, భీష్మునిదాహము తీర్చినస్థలము. నేడిది కోనేరుగ నున్నది. జ్యోతీశ్వరునుండి 5 మైళ్ళు. అష్టాదశశక్తిపీఠములలో తొమ్మిదవదైన మహామాయీశక్తి కిది నిలయము. పాన్ గంగకు పోవుదారిలో ధానేశ్వర మనునొక పురాతనపట్టణము గలదు.

కపాల్ మోచన్

మార్గము :- అంబాలా-షహరన్ పూర్ మార్గమున గల జగధారీ (Jagadhari) రైల్వేస్టేషనులో దిగిన నీక్షేత్రము చేరనగును. జగధారీ అంబాలానుండి 32 మై. షహరన్ పూర్ నుండి 18 మై. జగధారీస్టేషనునుండి 9 మైళ్ళు. బస్సులు, జట్కాలు గలవు.

ఇచ్చట నొకఋషిపేర ననేకవాపీకూపతటాకములు, భవనములు, ఆలయములు వెలసినవి. ఇచ్చటి స్నానము చాల పుణ్యప్రదము. కార్తికమాసమున గొప్ప ఉత్సవము జరుగును.

## అలిగఢ్ (ALIGARH)

ఇది ఉత్తరప్రదేశములో ఢిల్లీ - మొగల్‌సరాయి లైనులో గలదు. ఇది విద్యాకేంద్రము. కోట, అందలి మసీదు ప్రసిద్ధమైనవి. ఇచ్చట మాఘమాసమున గుఱ్ఱములు, మొదలగు పశువులసంత గొప్పగ జరుగును. 1864 లో సైన్‌టిఫిక్ సొసైటీ, 1875 లో మహ్మాడెన్ ఆంగ్లో ఓరియంటల్ కళాశాల, 1920 లో రెసిడెంటల్ విశ్వవిద్యాలయము స్థాపింపబడినవి. ఇచ్చట తాళముల పరిశ్రమ మహాభివృద్ధిచెందినది. ఢిల్లీనుండి 52 మైళ్ళు.

## మీ ర ట్ (MERAT)

మీరట్ ఢిల్లీనుండి 42 మై. నార్తరన్ రైల్వేలైనులో గలదు. ఇది పెద్దనగరము. అన్నివసతులు గలవు. ఇట క్రీ॥ శ॥ 1714లో 'సూరజ్' అనునొక కుండమును నిర్మించి, దానిని కాలువద్వారా గంగాజలముతో నింపిరి. ఆకుండుతీరమున ననేకాలయములు, ధర్మశాలలు, భవనములు బహురమణీయముగ నిర్మించిరి.

ఇట ముఖ్యముగ దర్శింపదగినవి :– 1. సతీస్తంభములు, 2. బాలేశ్వరనాథాలయము (ఇది యీజిల్లాలో

నత్యంత పురాతన మైనది). 3. మనోహరనాథాలయము (జిల్లాలో బహువిశాలమైనది.) 4. పురాతనమనోహరనాథాలయము - దీనిని పాండవులసంతతివారు నిర్మించి రందురు.

ఇట జరుగునుత్సవములలో 'నౌచండీ' అనుఉత్సవము బహుజనాకర్షణీయము. ఇందు 1883 నుండి ప్రభుత్వమువారీయుత్సవమునకు తోడు అశ్వప్రదర్శనశాల (Horse Show) జతపరచిరి. దీనివల్ల దీనిప్రాముఖ్యము ద్విగుణీకృత మయ్యెను.

## అనందపూర్ సాహెబ్ (ANANDPUR SAHIB)

**మార్గము** :- ఇది నార్తరన్ రైల్వేలో రూపార్-నాన్గల్ డామ్ (RUPAR NANGAL DAM) లైనులోనిస్టేషను.

ఈ క్షేత్రము సిక్కులకు ప్రధానమైనది. ఇది 18 వ శతాబ్దమున స్థాపింపబడినది. దీని స్థాపనకు 9వ సిక్కుగురువగు శ్రీ గురుతేఘబహద్దూర్ (Sri Guru Tegh Bahadur) ప్రధానులు. దీని ఔన్నత్యమునకు 10వ గురువగు శ్రీ గురుగోవింద సింగు పాటుపడిరి. ఇచ్చటనే సిక్కుమతము పూర్ణస్వరూపమును దాల్చి ప్రప్రథమమున ప్రచారములోనికి వచ్చినది. అందుననే నేడిది శిక్కులమూలస్థానమైనది. ఇచ్చట శిక్కుల ఆలయమున (గురుద్వారా) ఏటేట మాఘమాసమున జరుగు ఉత్సవమున కనేకయాత్రికులు విధిగా వత్తురు.

వసతులు :- 1 మై. డాక్ బంగళా గలదు. గురుద్వారా లోనే యాత్రికు లుండుటకు వసతులు గలవు.

రోబాల్‌సర్ :- అమృతసర్ అనునట్లు దీనిని రోబాల్ సర్ అందురు. ఇ దొకనదము. అనగా తూర్పున జన్మించి పశ్చిమసముద్రములో కలియుచున్నది. దీనిమధ్య కొన్ని ద్వీపము లున్నవి. అందొకటి కదల్చిన గదలునట. ఈ ద్వీపమున గొన్నియాలయములుగూడ గలవు.

## వ్యాస (Beas) నది

వ్యాస (Beas) :- జలంధర్ - అమృతసర్ మార్గమున జలంధర్ నుండి 22మై. దూరమున వ్యాసస్టేషను గలదు. ఈనది హిమాలయమున బుట్టి సట్లేజిలో గలియుచున్నది. వసిష్ఠుడు పుత్రశోకమును భరింపలేక యీనదియందు బడెనని మహాభారతారణ్యపర్వమున గాధ గలదు. ఈనదీస్నానము సర్వపాపహర మనెడి ఫలశ్రుతి మహాభారతానుశాసనికపర్వమున గాంచనగును. ఇట సన్నివసతులు గలవు.

## త క్ష శి ల

ఇది పంజాబ్‌లో నేటిపాకీస్థానమందలి రావల్‌పిండి (RAWALPINDI) రైల్వేస్టేషనుకు 18 మై. దూరమున గలదు. ఒకప్పు డిది నలందవలె గొప్ప విశ్వవిద్యాలయముగ ప్రసిద్ధినొందెను. రాజనీతిశాస్త్రప్రవర్తకాచార్యుడు చాణక్యుడీవిశ్వవిద్యాలయముననే మహోపాధ్యాయుడు. దేశదేశముల నుండి విద్యార్థులిచటికి వచ్చి నానావిద్యల నభ్యసించెడి

వారు. అర్థశాస్త్ర, రాజనీతిశాస్త్ర, వైద్యశాస్త్రముల నిచ్చట బోధించెడివారు.

తూర్పున విక్రమశిలావిశ్వవిద్యాలయముగూడ నిట్టి విఖ్యాతిని బడసినదే.

## అమృతసర్ (AMRITSAR)

మార్గము :- ఇది ఇండియా పాకీస్థానుల సరిహద్దయిన వాగహా (WAGAH) కు 16 మై. దూరమున గలదు. అమృతసర్ జనాభా 4 లక్షలు. అంబాలానుండి అమృతసర్ 154 మై. అచ్చటినుండి పఠాన్‌కోట్ 67 మై. ఈనగరము 16వ శతాబ్దము నుండి సిక్కుల 4వ, 5వ మతగురువులైన రామదాస్, అర్జు

సువర్ణదేవాలయము - అమృతసర్



నుల కాలములో వృద్ధిపొంది ప్రధానత వహించెను. సిక్కు మతమును వ్యాప్తిజేయనెంచి 5వ గురువు రామ్‌దాస్ చక్కని ఆలయమును, దానిచుట్టు చలువరాతి మెట్లతో నౌకసరోవర మును 475′×475′ నిర్మించెను. ఆయన కుమారుడు అర్జున గురువు దీనిని మరింత వృద్ధిపరచెను. క్రమముగ నిది సిక్కుల యాత్రాస్థానముగ మారెను. ఇచటి సువర్ణాలయమునకు రంజిత్ సింగ్ క్రీ. శ. 1802 లో ఆలయముక్రిందనుండి 6 అ. యెత్తువరకు చలువరాతి కట్టుబడి జరిపెను. పై సగభాగము రాగిపై బంగారుమలామా చేసిన రేకుతో నిర్మించబడెను. అందువలననే దీని కిట్టిపేరు ప్రఖ్యాత మయ్యెను. (See golden temple and die) అను ఆంగ్లసూక్తి ప్రసిద్ధము. దీనినే హరిమందిరమనియు నందురు. తలుపులన్నియు వెండివే. తలపై టోపీగాని వస్త్రముగాని ధరించి లోనికి వెళ్ళవలెను.

గురుగోవిందశింగ్ నాటినుండి శిక్కులనామము 'శింగ్' అను పదముతో నంతమగు నాచార మేర్పడెను. శిక్కు అనగా గురువునకు విశ్వాసపాత్రుడగుశిష్యుడని గోవిందశింగు వ్యాఖ్యాన మొనరించిరి.

శిక్కుమతస్థున కైదుచిహ్నములు ప్రధానములని గోవిందశింగ్‌వారాదేశించిరి.

కచ్చా (లాగువంటిది), కుడిచేతికి 'కడా' అను నినుప కడియము ధరించుట, కత్తిని ధరించుట, పొడుగుపాటి కేశము లను, అందు దువ్వెనను గలిగియుండుట సంప్రదాయమట.

చూడదగినవి :- 1. అకల్ తఖత్ (AKAL TAKHT) ఇచ్చట శిక్కురాజుల పురాతనాయుధములు, వెండి, బంగారు నగలు మొదలగునవి గాంచనగును. 2. బాబా అకల్ గోపురము (Baba Akal Tower) ఇది 300గజములదూరమునగలదు. బాబా అకల్‌రాయి ప్రాణత్యాగ మొనరించిన స్థానము. ఈయన ఆరవగురువగు హరగోవిందశింగుకుమారుడు. ఇది తొమ్మిదంతస్తులు గలిగి క్రింద 112 అ. పై వారముతో 150అ. యెత్తున నిర్మించబడిన కట్టడము. ఇందు శిక్కుగ్రంథముల నుంచి అర్చింతురు. సమీపమున అన్నసత్రము గలదు. నిత్యము బీదలకు భోజనమిడుదురు. 3. బజారా మాయి సేవన్ (Bazara Mai Sevan) ఇది పెద్దబజారు. రాజపుటానా మ్యూజియము.

ఉత్సవములు :- గురునానక్, గురురామ్‌దాస్, (అమృతసర్ స్థాపకులు) మొదలగు శిక్కుగురువుల జయంతులు, దీపావళి మొదలగు సమయములలో మహోత్సవములు జరుగును.

## ఛాపార్ (CHHAPAR)

ఇది లూధియానా తాలూకాలో లూధియానా (LUDHIANA) నుండి 17 మై. దూరమున ఉత్తరరైలు మార్గమున గలదు. ఛాపార్ స్టేషనునుండి గ్రామము 2 మై. దూరము. ఇట 'గోగా' అనబడు నాగుపాము నర్చించెదరు. ఈనాగ దేవు నర్చించనిబాలుడు పాముకాటుచే మరణించునని యచటివారి నమ్మిక. ఈయాలయమున గలయొకకన్నమునుండి

చల్లనివాయువు వచ్చుచుండును. ఆవాయువు నాగదేవుడగు 'గోగా' ఊపిరి పీల్చివిడుచుటవలన వచ్చునందురు. సెప్టెంబరు మాసమున జరుగునుత్సవమునకు దాదాపు పాతికలక్షయాత్రికులకు పైగా వచ్చెదరు.

## జల్లియన్‌వాలా బాగ్ (JALLIANWALA BAGH)

ఇది సువర్ణదేవాలయమునకు 2 ఫ. ఇచ్చట స్వరాజ్యోద్యమ విజృంభణమును బడగొట్టుటకు బ్రిటిష్‌సేనాని జనరల్ డయ్యర్ 1919 ఏప్రిల్ 13న నిరాయుధులగు భారతీయులను కాల్చివేయ నాజ్ఞాపింపగా పొలిటికల్ మీటింగులో పాల్గొన్న వారిలో 2000 మంది ఆహుతులైరి. నూతిలోనుండి 150 శవములను దీసిరి. ఈదృశ్యమే మహాత్మాగాంధీజీని రాజకీయ రంగమున మూర్ధన్యుని జేసినది. తుపాకిగుండ్లదెబ్బలు నేటికిని తోటప్రాకారమున గాంచ నగును. సరస్సు నడుమ నున్న దుర్గాలయము చూడదగినది.

తారన్ తరన్ :- ఇది అమృతసర్ నుండి 15 మై. ఇట నొక గురుద్వారా (శిక్కుదేవాలయము) గలదు. ఇదియు అమృతసర్ ఆలయమును పోలియున్నది. ఇచ్చటి సరస్సు అమృతసరస్సుకన్న పెద్దది. ఈసరస్సు నీది, దాటిన నెట్టికుష్ఠరోగమైన పోవునని చెప్పుదురు 'తారన్‌తరన్' అనగా నిదే అర్థము.

అమృతసర్ నుండి 5 మై. దూరమున ఈస్టుఇండియన్ కార్పెట్ అండ్ వులెన్‌మిల్లులు గలవు. ఇందు తయారగు సేలువలు, తివాచీలు, ప్రపంచఖ్యాతి వహించినవి.

## మైని (MAINI)

ఇది లాహోర్ నుండి 136 మై. షాహాపూర్ జిల్లాలో గలదు. ఇది జీలంనది కెడమవైపున పిండదాడన్ ఖాన్‌కు నెదురుగ ఆవలియొడ్డున గలదు. రాతియుప్పుగనుల కిది చాలకాలమునుండి ప్రసిద్ధి. నేతివ్యాపారమునకును ప్రఖ్యాతి గనినది.

## నాన్‌గల్ డామ్ (NANGAL DAM)

మార్గము :- ఇది నార్తరన్ రైల్వేలో నొకస్టేషను. అంబాలానుండి 97 మై. ఆనందపూర్ సాహెబ్ నుండి 12 మై. నాన్‌గల్ డామ్‌స్టేషనుతో బ్రాంచిలైను అంత్యమగును.

ఇది భారతప్రభుత్వము నూతనముగ సాధించి నిర్మించిన గొప్ప ఆనకట్ట. దీనినిర్మాణమునకు 153.43 కోట్ల రూపాయలు ఖర్చుచేసిరి. వ్యవసాయాభివృద్ధితోపాటు విద్యుచ్ఛక్త్యభివృద్ధిగూడ అపారముగ పెరిగినది.

## భాక్రా డామ్ (BHAKRA DAM)

నాన్‌గల్ డామ్ పూర్తియైనది. ఈభాక్రాడామ్ నాన్‌గల్ డామ్‌నుండి 9 మై. కొండలలో గలదు. ఇది సట్లెజీనది కడ్డముగ కట్టబడుచున్న ఆనకట్ట. భాక్రాడామ్ పూర్తియగునప్పటికి దానియెత్తు 680 అడుగు లుండును, ప్రపంచమున నిది రెండవస్థాన మలంకరించును. ఇది పూర్తియైన దాదాపు 65 లక్షలయెకరములనేల సాగగును. 8 లక్షలకిలోవాట్ల విద్యు

చ్ఛక్తి ఉత్పత్తి యగును. దాదాపు 70 నగరములకు విద్యు త్ప్రసార మొసగును.

భాక్రా ఆనకట్ట

రూపకల్పనలో నిర్మాణములో ఇంజనీరింగు ప్రావీణ్యా నికి దీని కిదే సాటి అందురు.

సట్లెజ్ నదిలోని అపారమైన జలసంపదను వినియో గించుటకు నుద్దేశించబడినది. బహుళార్థసాధక ప్రాజెక్టునకు ఈ ఆనకట్ట వెన్నెముక.

ఇందుకు రూ. 72 కోట్లు ఖర్చయినది. ఆ ప్రక్కనే గోవింద్ సాగర్ అను పేరుతో మానవ నిర్మితమయిన 50 మైళ్ళ పొడవు సరోవరానికి ఈ ఆనకట్ట ఆధారము. సేద్యానికి, విద్యు చ్ఛక్తికి ఈనీరు ఉపయోగపడును.

దీనివలన 8 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదు. 65 లక్షల యకరాలకు క్రొత్తగా నీటిపారుదల సౌకర్యా లేర్పడును. ఇంతమాత్రమే గాకుండ, పంజాబు రాజస్థాన్ రాష్ట్రాలలో నీటిపారుదలసౌకర్యాలున్న ప్రాంతాల కెన్నిటికో నీటిసప్లయిపరిస్థితి మెరుగగును.

ఆ ప్రాంతములో చెఱుకు, నూనెగింజలు, ప్రత్తివంటిముడి పదార్థాలు విరివిగా లభించుట, చవుకగా విద్యుచ్ఛక్తి సప్లయి యగుటమూలముగా ఆప్రాంతములో త్వరగా పరిశ్రమలు

అభివృద్ధి చెందగలవని చెప్పవచ్చు. గృహవినియోగానికి, పరిశ్రమలలో వినియోగించుకొనుటకు, 5000 గ్రామాలకు మించి సప్లయ్ అగును. ఎంతోమంది గ్రామస్థులకు ఉపాధి అవసరాలు కలిగించే కుటీరపరిశ్రమలుకూడ వృద్ధికి వచ్చును.

అన్నింటిలో అతిప్రధానమయిన భాక్రాకాలువ, రూపార్‌లో నంగల్ పెంచర్ కాలువ చివరనుండి ఆరంభమగును. దీనికి సుమారు 3000 మైళ్ళ పొడవు పిల్లకాలువలున్నవి. పంజాబ్‌లో రోటక్, హిస్సార్ జిల్లాలకు, వాని పరిసరాలలోనున్న రాజస్థాన్ ప్రాంతాలకు, ఈ భాక్రాకాలువ వలన నీటిపారుదల సౌకర్యాలు కలుగును.

సట్లెజ్ నదిమీద నిర్మించవలెననుకొన్న ఆలోచన మొదటిసారిగా 1908 లోనే కలిగినది. ఈపథకమును విజయవంతముగా అమలుపరచినందుకు దేశము గర్వపడవలసియున్నది. పైన వివరింపబడిన నీటిపారుదల సౌకర్యాలకును, విద్యుదుత్పాదన సౌకర్యాలకును మాత్రమే గాక సట్లెజ్‌కి చెందిన ఇతర కాలువలకు నీటి సరఫరాకు గూడ దీనివలన శాశ్వతమైన యేర్పాటు జరుగును.

భాక్రా-నంగల్ ప్రాజెక్టు వలన గలిగెడి వ్యవసాయ-పారిశ్రామిక అభివృద్ధితో దేశానికి సిరిసంపదలు సమకూడి శక్తిమంత మైనది.

## చండిఘర్ (CHANDI GARH)

మార్గము :- ఇది అంబాలానుండి 30 మై. అంబాలా సిమ్లాలైనులో కాల్కా (KALKA) నుండి 10మై. నార్తరన్ రైల్వేలోనున్నది. పాకీస్తాన్ వేరుచేసినతరువాత దీనిని భారత ప్రభుత్వము పంజాబురాజధాని నగరముగ సర్వసౌకర్యము లతో నిర్మించిరి. దీని వైశాల్యము 14 మై. ఇచ్చటి జనులు కాళీభక్తు లగుటచే దీనికీపేరుపెట్టిరి. క్రొత్తయేర్పాట్లతో నిర్మించిన నగరము. ఢిల్లీనుండి చండీఘర్‌కు డీలక్సుబస్సు చార్జి రూ 9-25. నాన్‌గల్‌డామ్‌కు మామూలు బస్సుచార్జి రూ 8-00. ప్రయాణము గం.5-30 పట్టును. ఎయిర్‌కండిషన్‌డ్ బస్సు ఢిల్లీనుండి చండీఘర్‌కు రూ 15-10; ఢిల్లీనుండి నాన్‌గల్ రూ 13-10.

## పింజోరే (PINJORE)

ఇది కాల్కానుండి 3 మై. మెయిన్ లైనులో గలదు. ఇది బహుపురాతనమయ్యు రమణీయమైన ఉద్యానవనము.

## తల్‌వాన్‌డి (TALWANDI)

ఇది శిక్కుమతస్థాపకులైన శ్రీగురునానక్ వారి జన్మ స్థానము. నానక్ క్షత్రియపురుషు, గొప్పకవి, మతకర్త. శిక్కుల కిది ముఖ్యయాత్రాస్థలము.

## దేరానానక్

మార్గము :- ఇది అమృతసర్ - పఠాన్‌కోట మార్గమున బటాలా (Batala) రైల్వేస్టేషనుకు 24 మై. దూరమున

గలదు. ఇది గురునానక్ జీ నివసించి, పరమపదించిన స్థానము. శిక్కులు దీనిని పవిత్రముగ నెంచుదురు.

### మురలీవాలా

ఇది శ్రీస్వామి రామతీర్థుల జన్మస్థానము. ఇది గుజరన్ వాలా జిల్లాలోనిది. స్వామి వారు భారతదేశమున నేగాక శ్రీ వివేకానందునివలె ఖండఖండాంతరములలోగూడ వేదాంత విజ్ఞానప్రచార మొనరించిన మహనీయులు.

శ్రీ రామతీర్థులు క్రీ. శ. 1873లో జన్మించి, 1903లో పాశ్చాత్య దేశములలో బర్యటించి, భారతవేదాంత డిండిమమును మోగించి, విద్వాంసుల ముగ్ధుల గావించినధీశాలి. వీరు 33 ఏండ్లు నిండకముందే 1906 లో నొకనాడు గంగా నదిలో స్నానము జేయుచు నందు గలిసిపోయిరి.

వీరి సంప్రదాయమును బ్రచార మొనరించు నాశ్రమములు, మఠములు లక్నో, డెహరాడూన్ మొదలగు పలు ప్రాంతములలో నేర్పడి పనిచేయుచున్నవి.

### హరిద్వారము (HARDWAR)

మార్గము :- కురుక్షేత్రమునుండి అంబాలాజంక్షనువద్ద రైలు మారి షహరాన్‌పూర్-లాస్కర్ జంక్షనులమీదుగా హరిద్వారము చేరవచ్చును. రైల్వేస్టేషను గలదు. 131 మై

రూ. 4-95 చార్జి. సప్తమోక్షదాయక పురులలో నిది యొకటి. ఇది గంగాతీరము. మాయాపురి యనియు, గంగాద్వారమనియు నిది వ్యవహరింపబడుచున్నది. వైష్ణవులు హరిద్వారమనియు, శైవులు హరద్వార మనియు నందురు. ఏది యెట్లున్న నిది వైష్ణవులకు, శైవులకు నితరమతస్థులకు అనాదిగా ముఖ్య యాత్రాస్థానము. సముద్రమట్టమునకు 1000 అడుగుల ఎత్తు. హరిద్వారము జాతీయముగను, అంతర్జాతీయముగను ప్రకృతి సౌందర్యముతో నొప్పు గొప్పపట్టణము. ఒకప్పు డిది 36 మై. పొడవున మహాపట్టణముగ నున్నదని అక్బరు కాలమున దర్శించిన అబ్దుల్ ఫజల్ తన గ్రంథమున వ్రాసెను. కపిలమహర్షి తపస్సు చేసిన చోటు.

బ్రహ్మకుండు - హరిద్వారము



వసతులు :- 60 ధర్మశాలలకు మించి గలవు. మంచి వసతిగల మద్రాసు ధర్మశాల గంగ నానుకొని యుండును. బస్సుస్టాండుకు దగ్గర. తెనుగువారి కనుకూలము.

చూడదగినవి :- బ్రహ్మకుండు ముఖ్యము. ఇది గంగా నదిలో స్నానముచేయు రేవుపేరు. ఇచ్చట గంగోదక మతి స్వచ్ఛముగను, మంచు కరగి వచ్చునీరు కనుక మిక్కిలి చల్ల గను ఉండును. ఇటీవల బిర్లా యీ రేవును బహుసుందరముగ నిర్మించెను. ఈకుండులో (నదిలో) చాల పెద్ద పెద్ద చేపలు తండోపతండములు. యాత్రికులు వాని కాహారము తెచ్చివేయు దురు. చనిపోయినవారి అస్తికలిట గంగలో కలుపుదురు. ఈ ఘట్టమున 10 లేక 15 చిన్న సొగసైన ఆలయములు గలవు.

ముఖ్య మందిరములు :- గంగ, గాయత్రి, లక్ష్మినారా యణ, రామ, గణేశ, బ్రహ్మ, సత్యనారాయణమూర్తి మొద లగునవి. మాయాదేవి, బిల్వకేదారు మహాదేవ్ ఆలయము లతిముఖ్యములు. యాత్రికులు బ్రహ్మకుండుకడనే గంగను పట్టు కొందురు. గంగాతీరమున కుశావర్త మనుచోట శ్రాద్ధములు గావింతురు. ఇచ్చట ననేకమఠములు గలవు. విశేషముగ నివి సాధువులకే ఉపకరించుచుండును. సాధుపోషణము బహువిధ ముల జరుపుచుందురు.

దక్షప్రజాపతి ఆలయము :- ఇది ఊరికి 3 మైళ్ళలో నున్నది. రిక్షాకుగాని, టాంగాకుగాని 0-20. దీనినే కనఖల్

అందురు. దక్షుడు యజ్ఞము చేసిన చోటు. ఇచ్చట సతీకుండు, దక్షేశ్వర మహావీరాంజనేయాలయములు గలవు. ఇచ్చటి గంగాఘట్టము నగ్నికుండు అందురు. రామఘాట్ ముఖ్యము.

భీమగోడా:- ఇది హరిద్వారమున కుత్తరముగా మైలు దూరము. ఇచటినుండియే పాండవులు పాణాయామముచే స్వర్గారోహణమును గావించినారని చెప్పుదురు.

బిల్వకేశ్వరాలయము :- ఇది ఊరికి పడమరగా చిన్న కొండమీద గలదు. ఇచ్చట బిల్వవృక్షము లధికము. గౌరీకుండు దీనిప్రక్కనే గలదు. కోతులు హెచ్చు. ప్రకృతిశోభ రమణీయము. గుహలో దుర్గాదేవి ఆలయము గలదు.

సర్వనాథాలయము :- ఇది బౌద్ధదేవాలయము.

చండీపర్వతము లేక నీలపర్వతము :- ఇది గంగ కద్దరిని 3 మై. లో గలదు. క్రూరమృగసంచారముగల యిచటి అరణ్యము భీతిని గొలుపుచుండును. చండీఆలయము, నీలేశ్వరాలయము, మానసాదేవియాలయము కొండమీద గలవు.

గంగపూజ, హారతులు :- హరిద్వారమున నీయుత్సవము నేత్రానందకరముగ నుండును. ఇది నిత్యము సాయంతనము 5 గం. ల నుండి 8 గం. వరకు గంగలో యాత్రికులచే జరుపబడును. పూజకు కావలసిన పూలు, వత్తులు, నూనె, మట్టిప్రమిదెలు, పండ్లు మొదలైనవి అచ్చటనే దొరకును.

ఈ వేడుక బహువైభవముగ నుండును. యాత్రికులు దీనిని చూచితీరవలెను. గంగపై వేలకొలది హారతులు తేలుచుండును. ఎవరికి వారు ప్రశాంతముగా కూర్చుండి ధ్యాన నిమగ్నులై యుందురు. నదీఘట్టమున ప్లాటుఫారముమీద 2ఫర్లాంగులవరకు సత్సంగములు, కథాకాలక్షేపములు, ఉపన్యాసములు సంకీర్తనలు, చక్కగ నడచును. వేలకొలది ప్రేక్షకులు గుమిగూడుదురు. ఇదేసమయమున అన్ని దేవాలయముల లోను శ్రావ్యఘంటానాదములతో హారతి గావింపబడును. ఈ దృశ్యములు యాత్రికునిమనస్సున హత్తుకొనిపోవును. దీనినే హరిపారీ లేక బిర్లాఘాట్ అందురు. బ్రహ్మకుండు ప్రధానమైనది. స్త్రీలకు నదిలో స్నానముల యేర్పాటు ప్రత్యేకము.

మానసాదేవి ఆలయము - హరిద్వారము



కుంభమేళా జరుగునాలుగు ప్రదేశములలో హరిద్వార మొకటి. బృహస్పతి కుంభరాశిలో ప్రవేశించినప్పు డిచ్చట కుంభమేళోత్సవము జరుగును. దీనికి యావద్భారతమునుండి లక్షలకొలది యాత్రికులు వచ్చెదరు. ఇది 12 సంవత్సరముల కొకసారి వచ్చును. 1950 లో జరిగిన కుంభమేళాకు 7 లక్షల యాత్రికులు వచ్చిరి. ప్రభుత్వమువారును చక్కని యేర్పాట్లు గావించుచుందురు. ఇవిగాక వైశాఖశ్రావణాశ్వయుజమాసము లలో దాదాపు 3 లక్షల యాత్రికులు స్నానాదులకు వత్తురు.

హరిద్వార, కనఖలలలో దర్శనీయప్రదేశములు :- 1. గంగాజీమందిర్, 2. గోవుఘాట్, 3. చౌబీస్ అవతార్, 4. భీమగోడా, 5. మాయాదేవి, 6. ఆశాదేవి, 7. మాయాపూర్, 9. సప్తసరోవర్, 9. నహర్ గంగ.

ప్రధానసంస్థలు:- 1. ఋషికుల్ - 1906 లో స్థాపించ బడినది. ఇట వేద, వేదాంగ, (షడ్దర్శన), ఆయుర్వేదశిక్షణము నొసంగుదురు. గవర్నమెంటు పదివేల రూప్యములు సాహా య్యము చేయుదురు. 300 మంది బ్రహ్మచారివిద్యార్థులు గలరు. 2. గురుకుల్ - స్వామిశ్రద్ధానందచే నిది 1908 లో స్థాపితమై సాహిత్యసేవ గావించుచు, ధర్మప్రచారము చేయుచున్నది. 3. జ్వాలాపూర్ మహావిద్యాలయము:- ఇచ్చట ప్రాచీన సంప్రదాయానుసారము శిక్ష నొసంగుదురు. ఇందు వాన ప్రస్థశాఖ గలదు. 4. సంస్కృతపాఠశాల లిచ్చట హెచ్చు. 5. రామకృష్ణమిషన్ ఆసుపత్రి.

## సత్యనారాయణమందిర్

హరిద్వారమునుండి ఉత్తరముగా 8 మైళ్ళదూరములో హృషీకేశము వెళ్ళు రైలుమార్గములో రాయివాలాస్టేషనుకు మైలుదూరమున గలదు. మందిర్ మనోహర మైనది. ధర్మశాలలు, నీటికుండు గలవు.

## హృ షీ కే శ ము

మార్గము :- హరిద్వారమునుండి రైలుమీదగాని, బస్సుమీదగాని పోవచ్చును. హరిద్వారమునుండి 15 మై. మార్గ మంతయు అరణ్యము. ప్రకృతి బహురమణీయము. ఇది హిమాలయ శ్రేణిలోనిదే.

ఆంధ్రాశ్రమము :- అనేక ధర్మశాలలు గలవు; గాన ఆంధ్రదేశమునుండి వెళ్ళువా రందరు నిందు తప్పక దిగుచుందురు. ఈధర్మశాలను శ్రీసచ్చిదానంద సరస్వతీస్వాములవారు (పూర్వాశ్రమమున వీరు తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా అలిడివాస్తవ్యులు) హిమవత్పర్వతమునందలి పుణ్యక్షేత్రములను దర్శించుయాత్రికుల సౌకర్యార్థము ధర్మశాలను చాలచక్కగ నిర్మించిరి. వీరు చేయుసేవ అపారము. ఇందు 64 గదులు, 10 వరండాలు, భూగర్భములో 4 గుహాలును పూర్తిమైనవి. దూరప్రాంతమున ఆంధ్రుల సౌకర్యముకొరకు వారు చేయుమహాకార్య మెంతయు శ్లాఘ్యము.

వసతులు :- మనియార్డర్లు తెప్పించుకొన్న నిచ్చట 3 మాసములవరకు నిల్వయుంచు నేర్పాటు ప్రభుత్వమువారు ప్రత్యేకము గావించిరి. కారణ మేమన కొండలలో గంగోత్తరి, యమునోత్తరి, బదరీ, కేదారయాత్రలకు వెళ్ళిన యాత్రికులు తిరిగివచ్చుటకు నెలలు పట్టును; గాన నిట్టి యేర్పాటు చేసిరి.

త్రివేణీఘాట్ :- ఇచ్చట గంగ, యమున, సరస్వతి (చిన్నఊటలు) కలియును. యాత్రికులు స్నానము గావింతురు. నీట పెద్దచేపలుండును.



1. త్రివేణీఘాట్, 2 గీతాభవనము-హృషీకేశ్

ఋషికుండము:- ఇది త్రివేణీఘాటుకు ప్రక్కనే గలదు. ఇచ్చట స్నానము, సంకల్పము, పూజ గావించెదరు. శ్రీ రఘునాథాలయము గలదు.

భరతమందిర్ :- ఇది వీధిమధ్య గలదు.

పుష్కర్ మందిర్ :- ఇది శ్రీకోదండరామస్వామి ఆలయము. మేడపై గలదు. అందమైన పాలరాతిమూర్తులు.

కాలాకమ్లీ బాబాధర్మశాల :- ఇది హృషీకేశములోని కెల్ల పెద్దసంస్థ. ఈసంస్థ యొకనల్లకంబడి గలసాధువుచే స్థాపింపబడుటచే దీని కీపేరు వచ్చినది. ఈసాధువు గొప్పమహిమగల వారు. వారు సిద్ధిపొందినను, ఈధర్మశాలలో హృషీకేశమున నున్నసాధువు లందరకు నిత్యము భోజనము దొరకును. ఈధర్మశాలలో నుదయము 10 గంటలకును, సాయంతనము 6 గంటలకును ఆహార మిచ్చునప్పుడు సాధువులు గుంపులుగుంపులుగ విచ్చేయుదృశ్యమును తప్పక దర్శింపవలెను.

ఈ సంస్థవారు బదరీ, కేదారము, గంగోత్రి, యమునోత్రికి వెళ్ళుబీదసాధువుల కెల్ల సౌకర్యములను గూర్తురు. మార్గమున దుకాణములలో భోజనపదార్థములు, పండుకొనుటకు వసతి కల్పించు చక్కనియేర్పాట్లు గావించిరి. కాలాకమ్లీ సాధుసమాధి, గద్దీ దర్శనీయములు. మొదట ఋషికుండులో స్నానము గావించి తరువాత గంగలో స్నానముచేయవలెను.

కైలాసాశ్రమము:- ఇది సాధువుల ఆశ్రమము. దీనిని స్వామిధనరాజ్ గిరీజీవారు స్థాపించిరి. ఇందు శంకరభగవత్పాదులవారి మందిరము, రామాశ్రమము గలవు.

లక్ష్మణజూలామార్గము :- లక్ష్మణజూలాకు వెళ్ళు త్రోవలో ముఖ్యముగ భరత, లక్ష్మణ, రామమందిరములు గలవు. వీరు రావణుని, ఇంద్రజిత్తును చంపుటచే గల్గినబ్రహ్మహత్యాదోషమును బోగొట్టుకొనుట కిచ్చటనుండి రామా

దులు తపస్సు చేసిరని చెప్పుదురు. లక్ష్మణజూలాకు కాలినడకన వెళ్ళవచ్చును, లేదా గుఱ్ఱపుబండ్ల మీదకూడా వెళ్లవచ్చును. బండికి రూ. 5/– తీసికొందురు. బస్సులు గలవు.

లక్ష్మణజూలా :- ఇది హృషీకేశ్ నుండి 2½ మై. (జూలా = ఉయ్యాల) ఉయ్యాలవలె నూగువంతెన అనియర్థము. ఇది గంగానదిపై వ్రేలాడువంతెన. క్రింద స్తంభములు లేవు. దీనిపొడవు 80 అ., వెడల్పు 6 అ. ఇది తీగలపై వ్రేలాడుచుండును. చూడ విచిత్రముగ నుండును. దీనిపై మనుష్యులు గాడిదలు, గుఱ్ఱములుమాత్రము పోనగును. కార్లు, బండ్లు పోవు మార్గము వేరు గలదు.

లక్ష్మణజూలా దాటగనే సరిగా ఆబ్రిడ్జి ఆవలిఒడ్డుననే ఎడమప్రక్కకు నడచిన బదరీ, కేదారములకు వెళ్ళుత్రోవలు

లక్ష్మణజూలా వంతెన



వచ్చును. (బదరీ, కేదారములమార్గములు వానివివరములు ఈగ్రంథమున వేఱొక హిమాచలయాత్రావిభాగమున గాంచ నగును.) కుడివైపునకు నడచిన స్వర్గాశ్రమము వచ్చును.

స్వర్గాశ్రమము:- ఇదియు పెద్ద ఆశ్రమమే. సాధువులుండి యేకాంతసాధన గావించుకొందురని వసతి కల్పింతురు. హృషీకేశము అంతయు ఆశ్రమములే. ఇందుకొఱకు దాదాపు 300 కుటీరములు గలవు. వారివారియుపదేశసంప్రదాయానుసారము సాధనలు చేసికొనవచ్చును. ఈ ఆశ్రమము $\frac{3}{4}$ మైలుండును.



1. శ్రీశివానందాశ్రమము 2 స్వర్గాశ్రమమ్-హృషీకేశ్

శ్రీస్వామి శివానందసరస్వతి ఆశ్రమము :- స్వర్గాశ్రమమునుండి తిరిగి గంగను దాటిన, సరిగా ఆవలియొడ్డున ఆనందకుటీర్ చేరుదుము. స్వర్గాశ్రమము నాఫీసువద్ద పడవ యెక్కిన

శివానందాశ్రమము చేరుదుము. దీని నానందకుటీర మనియు, శివానందాశ్రమమనియు, శివానందనగర్ అనియు, డివైన్ లైఫ్ సొసైటీ యనియు వ్యవహరింతురు. ఇందలి విశ్వనాథ దేవాలయము చూడదగినది. ఆశ్రమమున భజనహాలు గలదు. స్వామి శివానందసరస్వతివారు గొప్ప వ్యక్తులు.

గీతాభవనము:- ఇదియు గంగాతీరమున బహురమణీయ ప్రదేశమున నిర్మించబడి యున్నది. గీతాప్రెస్ స్థాపకులగు శ్రీ జయదయాల్ గోయాంకావారు దీనిని నిర్మించిరి. ఇచ్చట గీతాప్రవచనము జరుగును. అనేకులు వచ్చి పాల్గొందురు. గీతాప్రెస్సువారు పత్రికలద్వారా, గ్రంథప్రచురణద్వారా, వైదిక మత ప్రచారము చేయుచుండుట యెల్లరకు విశదమే. వారి కేంద్రము ఘోరక్‌పూరు. గీతాభవనమున వారి గ్రంథవిక్రయశాల గలదు. యాత్రికు లుండుటకు పెక్కుగదులు గలవు. ముందుగ అనుమతి పొందవలెను.

పరమార్థనికేతన్:- ఇది గీతాభవన్ ప్రక్కనే గల పెద్ద ఆశ్రమము. సత్రముగూడ గలదు. ఇందందరకు గదుల నిచ్చెదరు. ఇచ్చట ఆర్తితో ననుష్ఠాన మొనరించువారికి తావు దొరకుట సులభము. విశాలాలయముగూడ గలదు. ఈనికేతనము 1924 లో స్థాపితమైనది. దైవీసంపద మహామండలికి సంబంధించినది. దీనికి శ్రీ108స్వామి శుకదేవానందజీ మహారాజుగా రధ్యక్షులు.

సంఘోద్దేశము:- గీత 16వ అధ్యాయములోని దైవీ సంపదను పెంపొందించుగుణముల నలవఱచుకొనుచు వానినే

బ్రిచార మొనరించుట. ఏటేటా ఏప్రిల్ 15 నుండి జూన్ 30వ॥ ఆశ్రమములో వేయిమంది ఉండి సత్సంగము జరిపెదరు.

☞ బదరీ కేదార యాత్రామార్గముల వివరణము నీగ్రంథసంబంధి "హిమాచల" యాత్రాభాగమున చూడుడు.

## మొరాదాబాద్ (MORADABAD)

హృషీకేశ్ నుండి తిరిగి హరిద్వార్, లక్సర్, నంజిరాబాద్ మీదుగా మొరాదాబాదు చేరవలెను. ఇది 128 మై. చార్జి రు 4-84. ఇది షాజహాన్ కుమారుడైన మొర్దా పేర కట్టబడిన పెద్దపట్టణము. ఇది యిత్తడిసామానులకు ప్రసిద్ధి. రామగంగానదీతీరమున నున్న జుమ్మామసీదు చూడదగినది. ఇది పెద్దరైల్వేకూడలి. కళాయిపాత్రలకు ప్రసిద్ధి. ఇట పోలీసు శిక్షణ కళాశాల గలదు.

## బరేల్లి (BAREILLY)

ఇది మొరాదాబాదునుండి 56 మై. రు 1-75 చార్జి. ఇది నార్తుఈష్టర్న్ రైల్వేమీదనున్న పెద్దజంక్షన్ స్టేషను. అమృతసర్, మొగల్సరాయివైపు వెళ్లు మెయిన్ లైనులో గలదు.

ఇది పాంచాలరాజ్యమునకు (నవీన రోహిల్ఖండ్కు) రాజధాని. ఇటనుండి పశ్చిమముగా 20 మై. లో రామనగర్ సమీపమున ఆహిచ్ఛత్రి మను నొకకోట గలదు. ఇది ఉత్తర పాంచాల ముఖ్యపట్టణము. ఇది మహాభారతమునాటిది.

ఈక్షేత్రమున బౌద్ధులు స్తూపముల నేర్పఱచిరి. అశోకుడే దీనిని కట్టించెనని చరిత్ర గలదు. ఇది పేము, అగ్గిపెట్టెలకు ప్రసిద్ధి.

## గోలాగోకంన్నాథ్ (GOLA GOKARANNATH)

మార్గము:- ఇది నార్తుఈష్టర్న్ రైల్వేలో బరేల్లి-లక్నో మార్గములో బరేల్లికి 92 మై. ఇది మిసిరిక్ నుండి 67 మై. సీతాపూర్ జంక్షన్‌లో మారవలెను. స్టేషన్ నుండి అరమైలులో గోకర్ణనాథ్ మహాదేవాలయము గలదు. ఇందు సాధువులు విశేషముగ నుందురు. ఈ గోకర్ణనాథ్‌ను వైద్యనాథ (గయవద్దనున్న వైద్యనాథ్ ధామ్ వేరు) చంద్రభాల్ మహాదేవు అనియు నందురు. శివగంగాసరోవరస్నానము గావించి మహాదేవుని దర్శింపనగును.

ఉత్సవములు :- శివరాత్రికి, చైత్రమాసమున గొప్ప ఉత్సవములు జరుగును. లక్షలకొలది యాత్రికులు వచ్చెదరు.

## హరగ్రామము

ఈగ్రామము లక్ష్మీపురమునుండి సీతాపురము పోవు రోడ్డుపై గలదు. ఇది ఉత్తరప్రదేశ్ లోనిది. ఇచటికి నేరుగా బస్సుమార్గము గలదు. కార్తికపూర్ణిమనాడిచట మహోత్సవము జరుగును. ఇక్కడ నొకచిన్నధర్మశాల గలదు. ఇక్కడ నొకప్రాచీనశివమందిరము, దానికడ సరోవరము, కొన్ని శిథిల మందిరములు గలవు. పాండవు లొక్కరాత్రి యీసరస్సును

ద్రవ్వగా, అర్జునుడు బాణముతో నీరు తెప్పించె నందురు. ఇది విరాటనగరమనికూడ ప్రసిద్ధి.సమీపమున గీచకసమాధి గలదు.

## మిస్రిక్‌తీర్థము (MISRIKH TIRTHA)

**మార్గము** :- బరేల్లీనుండి రోసా 49 మై. రోసానుండి సీతాపూర్ సిటీ 54 మై. సీతాపూర్ సిటీనుండి మిస్రిక్ తీర్థము 18 మై. మొత్తము 121 మై. చార్జీ 4-59 పైస లగును. ఇది నైమిషారణ్యమునకు ప్రక్కస్టేషనే.

పురాణప్రసిద్ధ మైనక్షేత్రము :- ఈ క్షేత్రమునకు 'మిస్రిక్' అను పేరు 'మిశ్రిత' అను సంస్కృతపదమునుండి వచ్చిన దట. సర్వతీర్థములను దెచ్చి యిందు గలిపినందున ఆమిశ్రిత మునకే 'మిస్రిక్' తీర్థమని క్రమముగ పేరు వచ్చెనట.

సీతాదేవి అవతారసమాప్తి గావించిన స్థల మిదియే. ఆస్థలములో ప్రస్తుత మొకకోనేరు గలదు. భూదేవి సీతాదేవిని తీసికొని వెళ్ళిన దిచటినుండియే అందురు.

మిస్రిక్‌లో శ్రీరామచంద్రుడు అశ్వమేధయాగము గావించుచుండగా కుశలవులు రామాయణము గానము చేసినచోటిదియే యందురు.

నైమిశారణ్యములో దిగి సామానుల నచ్చట జాగ్రత్త పరచుకొని, మిస్రిక్ వచ్చి, రాత్రికి తిరిగి నైమిశారణ్యము

(పైన) మిశ్రిక్ తీర్థము-మిసిరిక్ క్షేత్రము
(క్రింద) చక్రతీర్థము-నైమిశారణ్యము



చేరనగును. బ్రహ్మ యాజ్ఞానుసారము తీర్థములన్నియు నచ్చటికే వచ్చెననియు, దేవతలా తీర్థములచే దధీచి మహారాజును స్నానమాడించిరనియు, నందుననే అచ్చటి తీర్థమునకు సర్వతీర్థ మను పేరు వచ్చెననియు నందురు. ఫాల్గున మాసములో నిచ్చట గొప్ప ఉత్సవము జరుగును.

## నైమిశారణ్యము (NAIMISHARANYA)

ఇది మిసిరిక్ తీర్థమునకు 3 మై. రైల్వేస్టేషను గలదు. బాలాము జంక్షన్ నుండి గూడ రావచ్చును. ఇది పరమ పవిత్రమై పురాణప్రసిద్ధ మైన క్షేత్రము. ఇది గోమతీ తీరమున గలదు. అనేకాశ్రమములు గలవు. సూతుడు శౌనకాది మహర్షులకు పురాణగోష్ఠి జరిపిన పవిత్రక్షేత్రము. ఆనాటి చిహ్నము లనేకములు గలవు. చక్రతీర్థము, బ్రహ్మకుండము,

పాండవులకోట, ఆంజనేయస్వామి, వ్యాసమహర్షి ఆలయములు దర్శనీయములు. చక్రతీర్థములోని జల ముష్ణముగను, బ్రహ్మ కుండములోనినీరు చల్లగను నుండును. ఇది 102వ దివ్య దేశము.

చూడదగినవి : 1. చక్రతీర్థము :- ఇది శ్రీవిష్ణుభగవానుడు చక్రాయుధముచే నిర్మించెనని చెప్పుదురు. ఇందు నీరు మహానందిక్షేత్రములోవలె ఒకమార్గమున వచ్చి మరియొకమార్గమున పోవును. అతిస్వచ్ఛమైన నీరు. దీనికి 1937లో తిరిగి చక్కని మెట్లతో వలయాకారముగ చక్రమువలె గోడను నిర్మించిరి. మొదట గోమతిలో స్నానముచేసి తరువాత చక్రతీర్థమున స్నానముచేయుదురు. ఇది 125 గజముల విస్తీర్ణము గలకుండు. ఇందు స్నానమువలన సర్వరోగములు పోవునని చెప్పుదురు. తీర్థవిధులుగూడ నిచ్చటనే పెట్టుదురు. 2. దశాశ్వమేధఘాట్ : ఇది గోమతీ తీరమున గలదు. ఇచటి స్నానాదులు బహుపుణ్యప్రదములు. ఇచట రామలక్ష్మణ, లక్ష్మీనారాయణ, ఆనందాశ్రమము మొదలగు మందిరములు గలవు. 3. హనుమాన్ మందిర్ : చాల పెద్ద విగ్రహము. ఈ స్వామి పూజ సర్వకార్యసిద్ధిని గలిగించును. 4. పాండవఖిల్లా : పాండవులు 12 సం॥ వనవాస సమయమున ఇచట నుండిరట. 5. నరసింగభగవాన్ : వడఘల్ సంప్రదాయము. 6. రామానుజకూటము : దాక్షిణాత్యులమఠము. ఇందు వైష్ణవసంప్రదాయులుండవచ్చును. వసతిగ నున్నది. వీరు మాత్రము తెంగల్

సంప్రదాయము. తెనుగు స్వాములు గలరు. 7. సూతభగ వాన్ మందిర్ : కాలీకమ్లా ధర్మశాలకు సమీపమున గలదు. సూతగద్ది గలదు. ఇచటనే ఋషీశ్వరులకు సూతుడు పురాణ శ్రవణము గావింపజేసినది, 8. లలితాదేవి : 51 వ శక్తిపీఠము. ఆలయము పెద్దది. ప్రధానమైనది. ప్రతి అమావాస్యకు విశేషించి అమావాస్యా సోమవారమున పెద్దఉత్సవము జరుగును. 9. గాడియా మఠము, 10. వేదవ్యాస : ఇది చాలప్రశాంతముగ నుండును, గోమతీతీరము. సూతుడు పరీక్షితునకు భాగవతము నేడుదినములలో శ్రవణము గావింపజేసినస్థానము. ఈ స్థానము నానుకొని పుష్కర్, బ్రహ్మావర్త, గంగోత్రి, పంచతీర్థ మొదలగునవన్నియు ఒకేతావున గలవు. 11. హాత్యాహారణ : నైమిశారణ్యమునుండి 7 మై. ఇది సరోవరము. ఇందు స్నాన, తీర్థవిధులవలన త్రివిధపాపములు నశించును.

వసతులు :- స్టేషనుకు సమీపమున అనేకసత్రములు గలవు అందు కాలీకమ్లావాలా ధర్మశాల, శివరామదాసు, నిరంజనదాసు, సత్రములు ముఖ్యములు. స్టేషనునుండి ఊరు షుమారు 4 ఫ. ప్రతిరైలుకు ఎద్దుబండ్లు వచ్చును. కూలీలు లభించెదరు. బండికి రు 0-50 లు తీసికొందురు. సామానులతో నల్గురు కూర్చుండవచ్చును. నైమిశారణ్యములోని వివరములు చూపు గైడ్సుకు 0-50 పై. మొ॥ 1-00 వరకు చెల్లించవలెను.

నైమిశారణ్యపరిక్రమము 8 క్రోసులు. ఫాల్గునామావాస్య నుండి పూర్ణిమవరకు లక్షలకొలది జనులు పరిక్రమము గావిం

చెదరు. అనేకసాధువులు వచ్చి పాల్గొందురు. మార్గమున అష్టభుజభగవాన్, క్షేమకర్త్రాభగవాన్, జానకీకుండు, సత్యరూపారాణీ, రాజామను మొదలగునవి దర్శనీయములు.

## లక్నో (LUCKNOW)

మార్గము:- దీనిని లక్ష్మణపురి యనికూడ అందురు. ఇది బాలామాకు 43 మై. చార్జీ 1-66 పై. ఇది గోమతీతీరమున నున్నది. లక్నో పెద్ద రైల్వేజంక్షన్. 4 బ్రాడ్ గేజిలైన్లు రెండు మీటరుగేజిలైన్లు కలియుచోటు. గోరఖ్పూర్ వెళ్ళుచిన్న బండిలో నొకసిటీస్టేషను గలదు. ఈనగర ముత్తరప్రదేశ్కు రాజధాని దీనిపూర్వనామము లక్ష్మణపూర్. కాని 15 వ

కైసర్ బాగ్ - బారాదరి - లక్నో



శతాబ్ద ప్రాంతములో లక్నో అని నామకరణము చేయబడినది. ఈయుత్తరప్రదేశ్ విస్తీర్ణము 1,13,410 చ. మై. జనాభా 632 లక్షలు. జనసంఖ్యయం దన్నిరాష్ట్రిలలో దీనిదే అగ్రస్థానము. విస్తీర్ణములో నాల్గవస్థానము. రామజన్మస్థానము. కృష్ణజన్మ స్థలము, త్రివేణి, కాశీవంటి పుణ్యక్షేత్రము లిందే గలవు.

1784 లో క్షామనివారణార్థము నిర్మించిన బడా ఇమాం బారా ప్రపంచసువిశాలశాలలలో నొకటి. ఇంతవిశాలమైన హాలు అయినప్పటికి నిం దేమూలనుండి అగ్గిపుడక గీచినను ఆధ్వని సుస్పష్టముగా వినిపించునట్లు నిర్మించిన భారతీయ శిల్పుల నేర్పరితనము నేటికిని యావత్ప్రపంచము నాశ్చర్య

గవర్నమెంటుహౌస్ - లక్నో



చకితము గావించుచున్నది. బీజాపూరులోని గోలీగుమ్మాజు జ్ఞప్తికి వచ్చును.

బొటానికల్ గార్డెన్‌లో ప్రభుత్వపరిశోధన పెద్దయెత్తున జరుపబడుచున్నది. ఇందు గులాబిరకములలో 300 వరకు పరిశోధించి పెంచిరి. అందు నల్లగులాబి, సూర్యకాంతినిబట్టిరంగులు మారెడిగులాబి, పచ్చగులాబి, తెల్లగులాబి ద్రష్టల నాశ్చర్య చకితుల జేయును. లక్నోలో ముఖ్యమైన స్థలముల చూపుటకు రిక్షా యిద్దరకు 1-50 న. పై. లు. మొదలు రు 2-0 ల వరకు తీసికొందురు. 4గం. పట్టును. నదిపై గట్టినవంతెన దర్శనీయము.

ఈ పట్టణము పార్కులతో మహానందకరముగ నుండును. ఇది చారిత్రాత్మకమైన నగరము. చత్తార్ మంజిల్ ప్యాలెస్సు, ఫరాహత్ భక్షా - దర్బారుహాలు, దిల్‌కుష్ ప్యాలెస్సు, కైసర్ బాగ్, హూస్సానాబాద్, ఇమాంబ్రా (Palace of Lights), మచ్చీభవన్, జుమ్మామసీదు మొదలగున వన్నియు పూర్వపు ఔన్నత్యమును చాటుచున్నవి.

ఇమాంబ్రాహాలు:163′ × 53′ × 49′. ఇది భారత దేశము లోని హాలులన్నిటిలో గొప్పది. దీనిపైన (Bhool Bhulainy) అను రహస్యమార్గములు గలవు. దీని ప్రవేశమునకు 0-25 లు. ఒంటరిగా వెళ్ళరాదు. ఇది 1784 లో ఒక కోటిరూపాయల ఖర్చుతో క్షామనివారణార్థము నిర్మించిరి.

కైసర్ బాగులోని మ్యూజియముకూడ భారతదేశములో గొప్పదిగ నెన్నబడినది. నక్షత్ర పరిశోధనశాల గలదు. స్టేషనుకు ½ మై. లో ధర్మశాల గలదు.

గోమతీఘాట్:- జంక్షన్ స్టేషన్ నుండి నెం. 37 సిటీ బస్సులో వెళ్ళిన నదీతీరమున దింపును. 0-20 చార్జి. అచ్చట సింధియాఘాట్ గలదు.

స్టేట్ మ్యూజియం:- టిక్కెట్టు 0-12 లు. బాగుండును. రెసిడెన్సీ (Residency) :- ఇట 1857 లో సిపాయికలహమున ఇంగ్లీషువారిని సిపాయిలు వధించిన తావుల వివరములను బోర్డులపై చూడదగును. ఒక నమూనాగది (Model Room) గలదు. దీనినే బేలీగార్డెన్ అందురు. జంతుప్రదర్శనశాల (Zoo) పాములు చూడదగినవి. ప్రవేశరుసుము 0-16. చౌకు:- వెండి, బంగారు మార్కెట్. దీనినే హాజరత్ గంజి అందురు. హామీనాబాద్:- ఇది పెద్దబజారు. సిటీకి ముఖ్యవ్యాపార కేంద్రము.

## కాన్పూరు (KANPUR)

మార్గము :- ఇది లక్నోనుండి 45 మై. రైల్వేస్టేషను. ఇది గొప్ప పారిశ్రామిక పట్టణము. 1-73 చార్జి. ఇది గంగా తీరమున కుడివైపున గలదు. ప్రయాగ్ నారాయణ, రామనారాయణ (శ్రీ) గురుప్రసాద్ శుక్లాలయములు ముఖ్యము. షుగర్ టెక్నోలాజికల్ ఇన్‌స్టిట్యూట్ గలదు. (అనగా పంచదార పరిశోధన సంస్థ.) ఇట్టిది భారతదేశమున మరెచ్చటను

లేదు. ఇట చర్మవస్తువులు, ఉన్నిదుస్తులు, విశేషముగా లభించును. సిపాయిమ్యూటినీకి సంబంధించిన చిహ్నములు గలవు

## కాల్పి పట్టణము (KALPI)

మార్గము:- ఇది ఝాన్సీ - కాన్పూరు మార్గమున కాన్పూరు సెంట్రల్‌నుండి 46 మై. ఝాన్సీనుండి 97 మై. పెద్ద లైనులో గలదు. యమునాతీరము. కాన్పూరు - సాగర్ రోడ్డు మార్గమునగూడ చేరనగును.

వ్యాసమహర్షి స్మారకచిహ్నము:- వ్యాసభగవానుడు సకలశాస్త్రవేత్త; సకలకళానిధి; మహాకవి. ఆముని అనంతములగు వేదముల విభాగించినవిద్యావారిధి. మహాపురాణకర్త. అట్టి మేధానిధికి, ఆత్మవిద్యాఖనికి వివిధభాషలలోనికి భాషాంతరీకరింపబడిన భారతామ్నాయ మొక్కటియే భారతదేశమున శాశ్వతస్మారకచిహ్నమై యున్నను, యు. పి. రాష్ట్రములో కాన్పూరుకు 46 మైళ్ళదూరముననున్న కాల్పిపట్టణమునందు, యమునానదీతీరమున నొకకొండమీద 150 అడుగుల యెత్తుగల యొక స్తంభము తచ్చిహ్నముగా నిర్మించుటకు తలపెట్టబడినది. యు. పి. గవర్నరు శ్రీ కె యం. మున్షీగారు దానికి శంకుస్థాపనమును గావించినారు. శ్రీవేదవ్యాసస్మారకస్తంభము యావద్భారతీయులకును గయాప్రయాగాదులవలె యాత్రాస్థలము కాగలదు.

కాల్పిలో జౌథర్ నాలాకు దగ్గరగా వ్యాసునిగుట్ట గలదు. దీనికి దగ్గరగా నృసింహునిగుట్ట గలదు. ఈ వ్యాసునిగుట్టను వ్యాసాశ్రమమని చెప్పుచుందురు. నృసింహునిగుట్టను నృసింహస్వామి ప్రత్యక్షమై ప్రహ్లాదుని బ్రోచినస్థానముగ జెప్పుదురు. ప్రళయకాలమందు జౌథర్ నాలానుండి పెద్ద నీటిధార వచ్చి ప్రపంచమును జలమయ మొనర్చెనని ప్రజలు చెప్పుదురు.

## బ్రహ్మవర్తము (BRAHMAVART)

మార్గము: ఇది నార్త్-ఈస్టర్న్ రైల్వేలోని రైల్వేస్టేషను. ఆగ్రా-గోరక్‌పూర్ మార్గములో మన్‌థన (Mandhana Jn.) నుండి చీలి వెళ్ళిన బ్రహ్మావర్తస్టేషను చేరగలము. ఫిరోజాబాద్‌నుండి కాన్పూరు 132 మై. కాన్పూరునుండి 10 మైళ్ళలోనున్న బిటూర్ (Bithoor)వద్ద గంగాతీరమున గలదు. ఇది గొప్ప క్షేత్రము. ఈ పేరుతో రైలుస్టేషనుగూడ గలదు. బస్సులు గలవు. ఇచ్చట బ్రహ్మ సృష్టికాలమున అశ్వమేధయాగమును జేసెనట. అశ్వఖురచిహ్నము నేటికిని గలదు. దానిని యాత్రికులు పవిత్రముగ పూజింతురు. ఇచ్చటనే వాల్మీకి తన రామాయణరచన పూర్తి గావించెనట. వాల్మీకిఆలయము గలదు. శ్రీరామపరిత్యక్తయై సీతాదేవి యిచటివాల్మీకాశ్రమము జేరి కాలము గడపెనని చెప్పుదురు. లవకుశులు శ్రీరామునితో యుద్ధము చేసినతావుల చూపెదరు. ఇచ్చట ప్రతిసంవత్సరము మార్గశిరమాసమున గొప్పఉత్సవము జరుగును. బ్రహ్మావర్త

యాత్రచే చంద్రలోకము లభించుననియు, గంగాస్నానముచే దివ్యజ్ఞానము కలుగుననియు మహాభారతమున నిరూపింపబడినది. మహారాష్ట్రపాలకుడు బాజీరా విటకు తఱుమబడెను. ఆయన దత్తకుమారుడు నానాసాహెబ్ 1857 సిపాయి తిరుగుబాటున నాయకత్వము వహించెను. ఇట మహారాష్ట్రులు నివసించుచున్నారు.

బిటూరువద్ద గంగానది 4 మై. వెడల్పున అత్యంత గంభీరగమనముతో ప్రవహించుచున్నది. ఇటనే వాల్మీకి 24 వేల శ్లోకములతో రామాయణ కథాగానము గావించెనందురు.

ఇటకు 4 ఫర్లాంగుల దూరమున 'రణమేల్' అను గ్రామమున కుశలవులకును, శ్రీరామునకును అశ్వమేధ యాగ హయమును గుఱించి యుద్ధము జరిగినది.

శ్రీ మహావిష్ణువు వరాహమూర్తియై భూమిని పైకి నెత్తి బ్రహ్మ కిచ్చినప్రదేశ మిదియే యని యచటివారు తెల్పుదురు.

బ్రహ్మావర్తమునకు 4 ఫర్లాంగుల దూరమున "ధ్రువదేలా" అనుప్రదేశము కలదు. మనువు ఈ ప్రదేశమును రాజధానిగా జేసికొని రాజ్యపాలనము గావించెననియు, తరువాత ఉత్తానపాదు డిచ్చటనే రాజ్య మేలె ననియు, ధ్రువుడుగూడ నిటనే జన్మించెననియు, ఇటనే రాజ్య మేలెననియు నచ్చటివారందురు.

సంగ్రామపురము :- దీనిప్రాచీనగ్రామము ఉన్నావ జిల్లాలో మారువానుండి జబ్లిలామునకు బోవురోడ్డుపై దక్షిణముగ నొకమైలుదూరమున గలదు. రాత్రిపూట దశరథుడు శబ్దవేధితో శ్రమణునికుమారు డగుయజ్ఞదత్తు నిక్కడ చంపెనని చెప్పుదురు. చెరువుదగ్గర శ్రమణునివిగ్రహము గలదు. అతడు దప్పికతో చచ్చిపోయెనని చెప్పుదురు.

బ్రహ్మఘాట్ :- విష్ణునాభికమలమునుండి బ్రహ్మ యిచ్చటనే ఉద్భవించెనని చెప్పుదురు. బ్రహ్మ యిచ్చట వేయి సంవత్సరములు తపస్సుచేసెననియు, నొకగొప్పయజ్ఞము గావించెననియు చెప్పుదురు. పండాలు నేటికిని యజ్ఞసంబంధమైన భస్మమును యాత్రికుల కందజేయుచుందురు.

పరిహార్ :- బిట్టూరుసమీపమున గలదు. ఇచ్చట శ్రీ వాల్మీకితపోభూమి గలదు. బైల్వాగావ్ అనుగ్రామములో నేటికిని నొకపురాతన మైనబావి గలదు.

## ఉన్నావక్షేత్రతీర్థములు (UNNAO Jn.)

పరియదు :- గంగాపవిత్రతటమున ఉన్నావనుండి 14 మైళ్ళుత్తరమున బరియదుస్థానము గలదు. కార్తికపూర్ణిమ నాడు యాత్రికులు గంగాస్నానమునకై యిచటికి వచ్చెదరు. శ్రీరాము డశ్వమేధమునకై యిక్కడ నల్లనిగుఱ్ఱమును వదలగా లవకుశులు పరియదువనమందు దానిని బట్టుకొనగా యుద్ధ మారంభమయ్యెనని చెప్పుకొందురు. యుద్ధము జరిగిన

తావున నేటికిని 'రణమేల్' అను గ్రామము గలదు. ఇచ్చట లవకుశులు నిర్మించిన బాలకానేశ్వరనాథమహాదేవుని మందిరము, సీతాదేవిమందిరము గలవు. పరియదు సూఫీపురము పోవు మంచిరోడ్డులో గలదు.

కుసుంభి :- కాన్పూర్-లక్నో రైల్వేలైనుమీద కుసంభి స్టేషను (Kusumbhi) గలదు. ఇది ఉన్నావనుండి 12 మై. లేక లక్నోనుండి 22 మై. ఇక్కడ దుర్గాదేవిమందిరము గలదు. సమీపమున చెరువు గలదు. చైత్రపూర్ణిమయం దిక్కడ గొప్పయుత్సవము జరుగును. స్త్రీలిక్కడ బిల్లలకు కేశముండనము జేయింతురు.

దుర్గ - కుశహరి :- కుసంభిస్టేషనునుండి రెండుమైళ్లు దక్షిణముగ నవాబుగంజ్‌లో దుర్గాదేవియొక్క విశాలమందిరము గలదు. దానిపేరు దుర్గా - కుశహరి. ఈదేవి యుత్సవముగూడ చైత్రిపూర్ణిమయందు జరుగును. నవాబ్‌గంజ్ ఉన్నావనుండి 12 మైళ్ళ దూరమున, అజ్‌గేన్ (AJGAIN) రైల్వేస్టేషనునుండి 3 మైళ్ళు. లక్నోనుండి 25 మైళ్ళ దూరమున గలదు.

## ప్రాంతప్రదేశములు

ఎరచ్ :- ఝూన్సీ-కాన్పూరుమార్గములో ఝూన్సీనుండి 34 మైళ్ళదూరమున మోఠ్ (MOTH) స్టేషను గలదు. అక్కడినుండి తూర్పున కైదుమైళ్ళలో ఎరచ్ గలదు. ఇది

పూర్వము హిరణ్యకశిపునిరాజ్యము. వేత్రవతీనది కుత్తరతీరమున గలదు. ఇట బ్రహ్లాదునికొండ, ప్రహ్లాదహ్రదము గలవు.

బచీనా :- కాల్పి-హమీరాపురముగోడ్డుపై కాల్పినుండి 10మై. దూరమున గలదు. ఇచట వాల్మీకిమహర్షి యాశ్రమము గలదు. ఇప్పు డొకసరోవరము, ఒకమందిరము గలవు.

పరాసన్ :- బచీనానుండి 10 మై. దక్షిణవేత్రవతి యుత్తరతీరమున నీస్థానము గలదు. ఇచట నొకమందిరములో పరాశరమహర్షి విగ్రహము గలదు. ఇది యాయన తపోభూమి.

బేరీ:- పరాసన్నుండి 10 మైళ్ళు తూర్పుగను, బచీనా నుండి పదిమైళ్ళు దక్షిణముగను, బరమా, వేత్రవతీసంగమ స్థానమున నీప్రదేశము గలదు. ఇది కర్దమఋషీశ్వరునితపోభూమి. నదీతీరమున గోటీశ్వరశివమందిరము గలదు. హనుమంతునియొక్క, రాధాకృష్ణునియొక్క మందిరములును నిచట గలవు.

జఖేలా :- ఇది బేరీనుండి 4మై. ఉత్తరమున గలదు. ఇక్కడ మార్కండేయునితపోభూమి గలదు. ప్రసిద్ధమైన మార్కండేయమందిరముగూడ గలదు.

## అలహాబాదు (ప్రయాగ) (ALLAHABAD)

మార్గము :- దీనిని అలహాబాద్, ప్రయాగ, త్రివేణి అనియు నందురు. ఇది మొగల్‌షరాయ్-కాన్పూర్ రైలు

మార్గములో గలదు. కాన్పూరునుండి అలహాబాదు 131 మైళ్లు. రూ. 4-95 చార్జి. ఇది పెక్కు రైలుమార్గముల కూడలి. గంగా-యమునా-సరస్వతీ (అంతర్వాహిని) నదీత్రియము కలియు పవిత్రస్థలము. దీనిని త్రివేణీసంగమ మందురు. అందు వలననే దీనికి తీర్థరాజ మనుపేరు కలిగెను. అలహాబాదు గొప్పనగరము. జంక్షన్ స్టేషను చాలపెద్దది. దేవీమాధవేశ్వరి అమ్మవారు (అష్టాదశపీఠములలో 12వ పీఠము) ఇందలి దేవత.

చూడవలసినవి :- 1. భరద్వాజాశ్రమము, 2. వేణీ మాధవము, 3. తులసీదాస్ మఠము, 4. స్వరాజ్య భవనము, 5. ఆనందభవనము, 6. చౌకీబజారు, 7. వాసుకికోట, 8. వేణీ సంగమము, 9. గంగకు ఆవలియొడ్డున శ్రీప్రభుదత్త బ్రహ్మ చారిగారి ఆశ్రమము, 10. సముద్రకూపము, (దీనివర్ణన పద్మ పురాణమున గలదు), 11. దేవీమాధవేశ్వరి, 12. పశ్చిమ ముగా 8 మైళ్ళలో విమానాశ్రయము, 13. ఖుఘర్ బాగ్, 14. ఆల్ ఫర్డుబాగ్, 15. మ్యునిసిపల్ మ్యూజియం, 16. హైకోర్టు, 17. కళాశాలలు, 18. యూనివర్ సిటీ, 19. ఝల్లాకు వెళ్లుత్రోవలో సూరదాస్ గద్ది (తపస్సుచేసినచోటు), 20. దత్తా త్రేయమందిరము, నానక్ మఠము మొదలగునవి.

వసతులు :- సిటీబస్సులు, రిక్షాలు, (ఇద్దరు ఎక్క వచ్చు) టాంగాలు, ఎక్కాలు గలవు. అన్నివసతులు గలవు. ఆంధ్రపండాలు గలరు. దాదాపు 25 ధర్మశాలలు గలవు. స్టేషను ప్రక్కగా చక్కని వసతులుగల యొకధర్మశాల గలదు.

రైల్వేమార్గములు:- 1. కాశీనుండి వచ్చువారు ఝూసీ (గంగకు ఆవలిఒడ్డున-సముద్రకూపము, శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిగారిఆశ్రమము దర్శింపగోరువా రచ్చట దిగవలెను. లేదా యీవలికి వచ్చి బోటుమీదనైన పోవచ్చును.) ధారాగంజి (ఇది రేవుకు, కోటకు సమీపము) రాంబాగ్(ఇది సిటీకి దగ్గర). ఝూసి - ధారాగంజి స్టేషనులమధ్య గంగపై రైల్వేవంతెన గలదు. (బండ్లు పోవు నేర్పాటు లేదు.) చాల ఎత్తున పోవును. దీనిని ఇజాత్ బ్రిడ్జి ( Izat ) అందురు. 2. ఇటార్సీవైపునుండి వచ్చువారు నైని, అలహాబాద్ జంక్షనులలో దిగవచ్చును. నైనీ-అలహాబాదులమధ్య యమునపై నొకపెద్ద రైల్వేవంతెన గలదు. పైన రైలు, క్రింద బండ్లు, మనుష్యులు పోవునేర్పాటు గలదు. అందముగ నున్నది. దీనిపొడవు 3,235 అడుగులు. 3. అయోధ్యనుండి వచ్చువారు ప్రయాగ ఫఫాము (Phaphamu) స్టేషనులలో దిగవచ్చును. ఈ రైల్వేమార్గములో గంగపైన కర్జన్‌బ్రిడ్జి గలదు. (Curzon Bridge)

త్రివేణీసంగమస్థానము:-ప్రయాగస్టేషనునుండి సంగమునకు 3 మైళ్ళు. అలహాబాదుజంక్షన్ 3½ మైళ్ళు, నైనీ 3 మైళ్ళు, ఝూసీ 1½ మైళ్ళు. అలహాబాదుసిటీ స్టేషనునుండి 1½ మైళ్లు. ధారాగంజినుండి ½ మైలు. ధారాగంజిలో మకాంపెట్టుట అన్నింటికి దగ్గర. సిటీకిగూడ బస్సులు గలవు.

(శ్రీ)రామచంద్రమూర్తి తనవనవాసమున భరద్వాజాశ్రమమునకు నడచివచ్చె ననియు, త్రివేణీసంగమమున

స్నానము చేసెననియు రామాయణమున గలదు. భరద్వాజాశ్రమము నేటికిని ఆనందభవన (మోతీలాల్ నెహ్రూభవనము) సమీపమున గలదు.

కుంభమేళా : గరుడు డమృతభాండమును దేవతలకు గొనిపోవుచు నాలుగుప్రదేశములలో నాగెనట. 1. హరిద్వారము, 2. ప్రయాగ, 3. ఉజ్జయిని, 4. నాసిక్. కావుననే యీనాలుగుప్రదేశములలో కుంభమేళోత్సవములు జరుగును. ఈకుంభమేళా అనాది యైనది. ఈమేళాలు 7 వ శతాబ్దము నాటికే గలవనియు, హర్షుడు తనఖజానాలోనిధన మంతయు నొక్కదినమున పంచెననియు చరిత్రవలన తెలియుచున్నది. 1966 కుంభమేళాకు రైల్వేకు రూ 7½ కోట్లలాభము వచ్చెను. 707ప్రత్యేకరైళ్ళలో28.3 లక్షలయాత్రికులు ప్రయాణముచేసిరి.

కుంభమేళా ఊరేగింపు - హరిద్వారము



బుద్ధుడు స్వయముగ క్రీ. పూ. ఆరవశతాబ్దమున ప్రయాగలో తన ప్రబోధము గావించెను. ఆయన యనుచరుడగు అశోకుడు పిదప శతాబ్దమున ప్రయాగను దర్శించి, స్తూపముల నిర్మించి, గొప్పపండితులచే బౌద్ధమత ప్రచారము గావించెను.

దీనికి అలహాబాదు అను పేరు అక్బరు చక్రవర్తిచే నీయబడినది. అక్బరీసంఘమువద్ద నున్న కోటను 1575 లో నిర్మించెను.

కోట, వటవృక్షము :- కోట త్రివేణీసంగమము నాను కొని యున్నది. కోటగోడ లెత్తుగను, గట్టిగను, నిర్మింపబడి యున్నవి. ఇందులో భూగర్భమునందు అక్షయవటవృక్షము గలదు. అనేక దేవతా విగ్రహములు గలవు. ఈవృక్షమునకు కొమ్మలుగాని, ఆకులుగాని కనిపించవు. క్రింద మ్రానుమాత్రి మున్నది. ఈవృక్షము ననేకపర్యాయములు మహమ్మదీయ ప్రభువులు పెకలింప ప్రయత్నించిరికాని విఫలులైరి. చెట్టును నఱికి సీసముగూడ కఱిగించిపోసినట్లును, అది చిగిర్చినట్లును చరిత్రవలన తెలియుచున్నది.

కోటలో అశోక స్తంభము గలదు. ఇది దాదాపు 30అ. ఎత్తు గలది. కోటకు వెళ్ళుత్రోవలో గుంటలో పరుండియున్న శ్రీఆంజనేయస్వామివారు గలరు. చాల ప్రసిద్ధమూర్తి. భుజములపై రామలక్ష్మణులు, కాళ్ళక్రింద కాళీరావణులు గలరు.

శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిమహారాజుగారు, ఝూసీ :- వీరు గొప్ప తపోనిష్ఠాగరిష్ఠులు. అజన్మబ్రహ్మచారులు. కొన్ని సంవత్సరములుగా మౌనవ్రతమున నుండి గొప్పసాధనలు గావించిరి. ధారాగంజికి సరిగ ఆవలిఒడ్డున (పడవలలో దాటవలెను.)

శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిగారు



గంగ కిద్దరిని ప్రతిష్ఠానపురము (ఝూసి) గంగ నానుకొని వారి ఆశ్రమము గలదు. ఇది చాల పెద్ద ఆశ్రమము. ఇందు ప్రవచనశాలలో సంకీర్తన ప్రవచనములు ఎప్పుడును జరుగుచుండును. అనేకమహాత్ములు నిరంతరము వచ్చుచు పోవుచుందురు. హిందీభాషలో వీరు 'భాగవతీకథ' యను పేర భాగవతమును వచనములో 108 వాల్యూములుగ రచించిరి. అందు 80 గ్రంథములు ముద్రింపబడినవి. ఇంకను వీ రనేకగ్రంథములు వ్రాసి ముద్రించిరి. ఒక ప్రచురణాలయము, ఆఫీసు, గ్రంథాలయము, ప్రత్యేకము పోస్టాఫీసు, టెలిఫోను, నెం. 2143(Allahabad Extention) టెలిగ్రాం ఏర్పాట్లు, సిటికుళాయీలతో ఆశ్రమము కళకళలాడుచుండును. నామసంకీర్తన వారి ముఖ్యమైనసాధనము. 1944లో వీరు లక్షరూపాయల వ్యయముతో విరాట్ సంకీర్తనమహాయజ్ఞము గావించిరి. (ఆసందర్భమున గుంటూరు శ్రీ సీతారామనామసంకీర్తన సంఘసభ్యులు వెళ్ళి పాల్గొనిరి.) బ్రహ్మచారి మహోదయులు గొప్పమేధావులు, పండితులు. హిందూకోడుబిల్లును, గోవధను, నిరసించుచు విపరీతకృషి చేయుచున్నారు. కొన్నిప్రాంతములలో గోవధను శాసనరూపముగ బందు కావింపజేసిరి. ధర్మముకొఱకు నెహ్రూతో పోటీ చేసిరి.

ముఖ్యకర్తవ్యములు :- రామేశ్వరమునుండి తెచ్చు సేతువు నిచ్చటనే త్రివేణియందు కలుపుదురు. దంపతీసహితముగ పూజ గావించినతరువాత స్త్రీలు ముత్తైదువులు శిరోజ

ములను (కొన పెండ్లికత్తైన చాలును) వేణీపూజ గావించి సంగమున సమర్పింప ఆశిరోజములు నీటియందు మునుగును. ఇది విచిత్రముగ నుండును. తీర్థవిధులు తప్పక చేయవలెను. అన్నిటికి ముందుగనే పండాలతో నేర్పాటు చేసికొనవలెను. గంగ నింటికి తీసికొనివెళ్ళుటకు శుద్ధగంగను పట్టవలెను.

యమున కావలిఒడ్డున :- చక్రధర, సోమేశ్వర, శిథిల శివాలయము, శంకర, ఆంజనేయ (పాలరాతి) ఆలయ. బిందు మాధవాలయములు దర్శనీయములు.

సముద్రకూపము:- ఇది ఝూసీలో గంగదరిని శ్రీబ్రహ్మ చారిగారి ఆశ్రమసమీపమున గలదు. ఇది ఒకబావి. బక్కెట్టు, త్రాడు గలవు. దీనితీర్థము పుచ్చుకొన్నను లేక స్పృశించినను సూర్యగ్రహణాదికాలములలో సముద్రస్నానము చేసిన ఫలము వచ్చునని శాసనము గలదు.

సత్యానందాశ్రమము :- రైల్వేబ్రిడ్జి మొదట గలదు. ఇచ్చట యతీశ్వరు లుందురు.

చూడదగినవి :- భరద్వాజాశ్రమము, నాగేశ్వరాలయము, ఆనందభవన్ (నెహ్రూగారిభవనము) మయోకళాశాల, అలహాబాద్ విశ్వవిద్యాలయము, కంపెనీబాగ్ అను 2. మై. విస్తీర్ణము గల వనము. ధారాగంజినుండి పైవానిని దర్శించి, మరల ధారాగంజిలో వదలుటకు నలుగురకు టాంగాచార్జి 1-50.

☞ అలహాబాదునుండి యీక్రింది క్షేత్రములు దర్శించి తిరిగి అలహాబాదు చేరి ముందు ప్రయాణము సాగించవచ్చును. లేదా విజయవాడనుండి నాగపూర్, ఇటార్సీ, జబ్బల్ పూర్ మీదుగా నేరుగా అలహాబాదు వచ్చువారు ఈ క్షేత్రముల దర్శించుకొనుచు, అలహాబాదు చేరవచ్చును.

## శృంగిబేరపురము

ఇది అలహాబాదునుండి అయోధ్యకు వెళ్ళు రోడ్డులో 20 మై. దూరమున గలదు.

**మార్గము** :- తారురోడ్డుపై మన్సూరాబాదు, కన్ సాకాపూర్ వెళ్ళి (బస్సులు గలవు) అటనుండి 2 మై. కాలినడకన మట్టిరోడ్డుపై నడచిన శ్రీరామచంద్రునకు గుహుడు స్వాగత మిచ్చినప్రదేశము గలదు.

ఇటకు 4 ఫర్లాంగులలో విభండకకుండ మున్నది. విభండకముని తపమొనర్చిన స్థలము. ఆయనకుమారుడు ఋష్యశృంగమహర్షిని రోమపాదచక్రవర్తిచే పంపబడిన వేశ్యలు వశపరచుకొనినస్థల మగుటచేతనే దీనికి శృంగిబేరపుర మని ప్రఖ్యాతి గలిగెను. ఇట ఋష్యశృంగుని మందిరము, ఆయన భార్య శాంతాదేవిమందిరమును కలవు. ఐదు ధర్మశాలలు గలవు. ఒక సంస్కృత పాఠశాల గలదు. పూర్ణిమ, అమావాస్యలకు యాత్రికులు వచ్చి గంగాస్నానము గావింతురు.

శృంగిబేరపురమునకు 4 ఫర్లాంగులలో రాజఘాట్ అను చోట గుహుని, కోటలు, రాజసౌధములు శిధిలములై

గన్పట్టును. గంగాతీరమున లోహైనపునాదులతో కోటలు గట్టి నట్లు గన్పడును. ఇటకు 2ఫర్లాంగులదూరమున 'రామబేలా' అను స్థలమున సీతారామలక్ష్మణులు తృణశయ్యపై ఉపవాస ముతో శయనించిరి. ఇప్పు డచ్చట నొక సాధువు తప మొనర్చు చున్నాడు. ఇట గలమఱ్ఱిచెట్టును చూపి ఆచెట్టు పాలనుండియే శ్రీరామలక్ష్మణులు జటలు ధరించినా రందురు. ఇవన్నియు శృంగిబేరపురము నానుకొనియే గలవు—

## రీవా

రీవా చేర మొదట అలహాబాదు - ఇటార్సీమార్గమున గల 'సత్న' (SATNA) స్టేషను చేరవలెను. ఇది మాణిక్ పూర్ జంక్షనునుండి 48 మైళ్ళు. అటనుండి 36 మైళ్ళు. బస్సుమార్గమున రీవా చేరనగును.

కొన్ని సంస్థానములను గలిపి వింధ్యప్రదేశ మను నూతనరాష్ట్రము నేర్పఱచిరి. ఈరాష్ట్రమునకు రీవా రాజ ధాని నగరము. దీనిజనాభా దాదాపు 36 లక్షలు. ఇట నేల బొగ్గు విశేషముగ దొరకును. ఇది యీ ప్రాంతమున గల సంస్థానము లన్నిటిలో బెద్దది. ఇటగల కోట, నగరము దర్శ నీయము.

## పన్నా

ఇది బాందాజిల్లాలో గలింజార్ కు దక్షిణమున గల నగరము. ఈనగరము వజ్రములకు జాల ప్రసిద్ధి. ఇట గల

వజ్రపు గనులనుండి సాలీనా వేలకొలది విలువగల వజ్రములు లభించును.

## సతనా (SATNA)

సతనాస్టేషనుకు 2 మై. (కాలినడకన) దూరమున బృహస్పతికుండము గలదు. వరాహావతారమున స్వామి భూమిని మోయునప్పుడు భూదేవిశరీరమునుండి స్వేదము జాఱగా నిట నీకుండ మేర్పడె నందురు. ఈ జలము సర్వరోగ నివారకము.

సతనానుండి రీవా, పన్నానగరముల జేర కేంద్ర స్థానము. బస్సులు గలవు. సతనానుండి 8 మై. లో భారత స్తూప మనుపేర క్రీ శ. 909 లో నిర్మించిన బౌద్ధస్తూపము గలదు.

ఇటనుండి బోచార్ జలపాతము 52 మై. ఛాఛాయీం జలపాతము 64 మై. బస్సులు గలవు. మధ్యభారతమున దర్శనీయ మైనప్రదేశములు.

## చిత్రకూటము (CHITRAKOT)

మార్గము:- చిత్రకూటము సెంట్రల్ రైల్వే మీటర్ గేజిలో గలస్టేషను. లేదా ప్రక్కస్టేషన్ కర్వి (Karwi) స్టేష నులోనైన దిగవచ్చును. కర్విలో దిగుట మంచిది. బస్సులు గలవు. అచ్చటనుండి చిత్రకూటము 7 మైళ్ళు. ఇది మందాకినీ తీరము. కోతులు హెచ్చు. ఇచట తీర్థవిధులు పెట్టెదరు.

(పైన) శ్రీతులసీఘాట్ - మందాకినీతీరము



వసతులు :- కర్వీ స్టేషను నుండి చిత్రకూట్‌కు బస్సు 0-40. టాంగా (ముగ్గురకు) రూ 2/-లు. ఎద్దుబండి (అయిదుగురకు) రూ. 3/-లు. ధర్మశాలలు గలవు.

రామఘాట్:-ఇది ముఖ్యమైనది. ఇచ్చటనే శ్రీరాముడు వనములలోనుండగా దశరథుని మరణవార్త విని పిండప్రదాన మొనరించిరి. ఇచ్చటనే మహాభక్తుడగు తులసీదాసునకు సీతాలక్ష్మణులతో గూడ శ్రీరాముడు దర్శన మీయగా వారికి తిలకములు తీర్చి దిద్దిరి.

హనుమాన్ ధార:- కొండపైన చాలపెద్దవిగ్రహము గలదు. మెట్లు గలవు. అందముగ నుండును. ఒకజలధార ఆంజనేయుని చేతిలో పడుచుండును. గొప్పమహిమ గల స్వామి. మిఠాయీ లారగింపుచేయుదురు.

కామతగిరి పరిక్రమము



కామతగిరి:- దీని చుట్టు పరిక్రమము చేయుదురు. 3 మై. మంచిరస్తా గలదు. దీనిని 1725లో రాణి చాంద్ కుమారి అను నామె నిర్మించెను. మార్గమంతయు చల్లని చెట్లనీడతో నుండును. మార్గములో అనేకమందిరములు గలవు.

జానకీకుండము :- ఇది మందాకినీనదీతీరమున 2 మైళ్ళలో నున్నది. అతిసుందర మందిరము.

అనసూయాశ్రమము :- అత్రిమహాముని ధర్మపత్ని అనసూయ యిచ్చటనే సీతాదేవికి 'పాతివ్రత్య మాహాత్మ్యమును' గూర్చి ఉపదేశించినది.

కామతగిరి పరిక్రమములో చూడదగినవి:- 1. అక్షయవటము, 2. ధర్మపాఠశాల (సంస్కృతము), 3. కైలాసనాథేశ్వరము, 4. రాధామందిరము, 5. శ్రీరామనామవృక్షము,

6. కామధనాథ్ – (శ్రీరాముడు 12సం॥ అర్చించెను.) 7. పశ్చిమ దర్వాజా, 8. బిహారజి, 9. కాంతానార్.

దర్శనీయములు :– తులసీదాస్ మందిర్, జగవేదిమందిర్, పరంకుటీమందిర్, విజావర్ మందిల్ (ఆవలిఒడ్డున) జానకీకుండు (సాధువు లుందురు.) 2 మై.

కొండమీాద నున్న క్షేత్రములు :– 1. కోటితీర్థము: ఇది మందాకినిదాటి ఎడమచేతివైపుగా నడచిన కొంతచిట్టడవి తరువాత దట్టమైనఅడవి వచ్చును. అందొకచోట నిటారుగ 4 ఫర్లాంగులు మెట్లెక్కవలెను. ఊటధార ఒకతొట్టిలో పడుచుండును.

దేవాంగన :– 1½ మై. నడవవలెను. సమతల మైన భూమి. ఇచ్చటగూడ నొక ఊట గలదు.

తులసీదాసు జన్మభూమి

చిత్రకూటమునకు 23 మైళ్ళదూరమున రాజాపురము గలదు. ఇది యమునాతీరము. గోస్వామి శ్రీతులసీదా సిచ్చట జన్మించెనని చెప్పుదురు. వారి వంశస్థులు నేటికిని నిచట గలరు.

బందూక్‌పూర్ (BANDUKPUR)

మార్గము :– ఇది సెంట్రల్ రైల్వేలో కట్నీ (Katni) బీనా (Bina) బ్రాంచిలైనులో గల స్టేషను.

ఇది శివక్షేత్రము. జగేశ్వర్ మహాదేవు ఆలయము. 1781 నిర్మిత మైనది. ఇచట వసంతపంచమికి, శివరాత్రికి

బ్రిహ్మాండమైన ఉత్సవములు నేటికిని జరుగుచున్నవి. యాత్రికులు విశేషముగ వత్తురు. ఇది నర్మదాతీరము.

చిత్రకూటప్రాంతమున చూడదగినవి :- లక్ష్మణపర్వతము. 2. కోటితీర్థము, 3. సిద్ధబాబాకుటి, 4. గుప్తగోదావరి, 5. భరతకూప్, 6. రామశయ్యా. మహాభారతమునను, శివపురాణాదులలోను చిత్రకూటదర్శనమునుగూర్చి విశేషముగ జెప్పబడియున్నది.

## కలిన్‌జార్ (KALINJAR)

మార్గము :- ఇది సెంట్రల్ రైల్వేలోగల బడౌసా (Badausa) స్టేషనుకు 18 మై. ఝాన్సీ-మణిక్ పూర్ లైనులో చిత్రకూట్ నుండి 12 మైళ్ళలో నున్న రెండవ స్టేషను. ఇది చాందానగరమునకు 33 మై. ప్రకృతిసౌందర్యము అద్భుతము. ధర్మశాలలు గలవు. బండ్లు, బస్సులు గలవు. సముద్రమట్టమునకు 1230 అడుగులు.

అచటిపర్వతముపై పురాతనమైనకోట గలదు. యాత్రికులుండుట కిచట నొకతపాలాబంగళా గలదు. కొండక్రింద సురసరిగంగ యను నొక సరస్సు గలదు. సరోవరమునుండి పర్వతముమీదికి బోవునపుడు నడుమ వనఖండేశ్వర శివమందిరము గలదు. కోట కేడుప్రాకారములు గలవు. నాల్గవ ద్వారముముందు భైరవకుండ మనెడి సరోవరము, భైరవవిగ్రహము గలవు. ఆపైన హనుమాన్ కుండము గలదు. కోటలో

బాతాళగంగ గలదు. దానిమార్గము కఠినమైనది. అక్కడ నొకగుహ గలదు. ఇంకను జూడదగిన వెన్నియో గలవు.

ఈ నగరమునుగూర్చి పద్మ, శివపురాణములలోను, మహాభారతవనపర్వములోను గొప్పగ వర్ణింపబడినది. ఇది సత్యయుగమున 'రత్నకూట' మని, త్రేతాయుగమున 'మహాగిరి' యని, ద్వాపరమున 'పింగలు' అని, కలిలో 'కలిన్‌జార్' అని పిలువబడుచున్నది. ఇది అనాదినుండి తపశ్చరణమున కనుకూలస్థానము. ఇటగల సరోవరమున స్నానమాడిన సహస్రగోదానఫలము లభించునని మహాభారతమున గలదు. ఇట 30 అ. ఎత్తుగల కాలభైరవవిగ్రహము గలదు.

ఈకోట 5 మై. చుట్టుకొలత గలది. ఇట ననేక శాసనములు గలవు. నీలకంఠమహాదేవు నాలయము ప్రసిద్ధమైన యాత్రాస్థలము. జడభరతుడిచ్చటనే తప మొనరించెనని భాగవతగాథ. అనేక జైనాలయములు దర్శనీయములు.

ఇది బండేల్‌ఖండ్‌లోని అతిపురాతనమైనకోటలలో నొకటి. ఇచ్చట నివసించువా రందరు ముఖ్యముగ బ్రాహ్మణులే. ఈనగరము సప్తద్వారములు గలిగియున్నది. ప్రధానద్వారసమీపమున సీతాసజ్జ లేక రామసజ్జ అనబడు నొక ప్రదేశము గలదు. లంకనుండి తిరిగివచ్చునప్పుడిట సీతాదేవి విశ్రాంతి గైకొనెనట.

చూడదగినవి :- కోటితీర్థము - దీనినే కఠోరతీర్థ మందురు, 2. మృగధార, 3. నీలకంఠమహాదేవాలయము. పెక్కు చిన్నగుహాలుగూడ గలవు.

ఇచ్చటగల ఋషీశ్వరవిగ్రహములను యాత్రికులు భక్తితో సేవింతురు. పూర్వ మేడ్గురు ఋషులు గురునింద చేయ, గురువు వారిని మొదటిజన్మమున దశార్ణదేశమున కిరాతులుగను, రెండవజన్మమున కాలాంజనగిరిపై ['కలిన్ జార్న'] లేళ్ళుగను, 3వ జన్మలో శరద్వీపమున చక్రవాకములుగను, తరువాత మానససరోవరమున హంసలుగను, చిట్టచివరకు కురుక్షేత్రమున బ్రాహ్మణులుగను జన్మించి కైవల్యము నొందుడని శాపమిచ్చెనట. ఆమహర్షులవిగ్రహములే యవి.

కార్తికమాసమున గొప్పయుత్సవము జరుగును. అనేక యాత్రికులు నాల్గుమూలలనుండి వత్తురు.

## చం దే రీ

చేదిదేశమున దీనినే శిశుపాలునినగర మందురు. ఈనగరమును జేర సాగర్‌నుండి బీనాజంక్షన్ మీదుగా లలితపురము స్టేషను జేరి, అటనుండి 18 మై. పోవలెను. పూర్వ మీనగరము మహోన్నతస్థితి నుండెనని బహుగ్రంథములలో వర్ణించబడినది. నేడిది శిథిలావస్థలో నున్నది. ఒకప్పు డిందు వందలకొలది మసీదులు, భవనములు, చౌకులు (బజారులు), దేవాలయములు నుండెనట.

లలితపురమునుండి టీకంగడ్ మీాదుగా 10 మై. దూరమున బాణాపురము గలదు. బాణాసురు డిందు నివసించెనని చెప్పుదురు. ఈప్రదేశము మనోహరముగ నుండును.

## సా గ ర్ (SAUGOR)

ఇది మధ్యప్రదేశమున బీనా (BINA) కట్నీ (KATNI) బ్రాంచిలైనులో సెంట్రల్ రైల్వేలో గలనగరము. ఇది సాగర్ అనునొక సుందర సరస్తీరమున నిర్మింపబడినది. ఇది సముద్రమునకు 1940 అ. ఎత్తున నున్నది. ఈసర స్సొకమైలు వెడల్పు గలది. సరస్తీరమున నిర్మితముగాన సాగర్ అని పేరు కలిగెను. ఇట నొకమహారాష్ట్రులకోట యెత్తుగ నిర్మించబడియున్నది.

సర్ హరిశింగ్ గౌర్ గారిచే నిర్మితమైన విశ్వవిద్యాలయమట నుండుటచే నిది విద్యాలోకమున ఖ్యాతి వహించినది. ఇట రాష్ట్రపోలీసుతర్బీదు పాఠశాలయు గలదు. (Provincial Police Training School)

## వి రా ట్ పూ ర్

పాండవు లొకవత్సర మజ్ఞాతవాసము నడుపుచు విరాటరాజుకొలువులో నుండిన దీ వి రా ట్ పూ రు న నే. నే డిది 'సోహాగ్ పూర్' (SOHAGPUR) అను పేరుతో వ్యవహరింపబడుచున్నది. దీనిని జేర 'సాహడోల్' (SAHDOL) రైల్వే స్టేషనులో దిగవలెను. ఈస్టేషను కట్నీ (KATNI) స్టేషనుకు 78 మై.దూరము. లేక పింద్రారోడ్డుస్టేషనుకు 56 మై. దూరము.

ఇది తూర్పురైల్వేలైనునందు గలదు. పురాతననగరము. శిథిలమైనను దీనిని నేటికిని విరాట్‌పూర్ అని పిలుచుచుందురు. ఇటగల బాణగంగ, కాచ్ఛికాలయము, పాండవులాయుధముల నుంచినశమీవృక్షము దర్శనీయము. నవరాత్రములలో మహావైభవముగ నిట నుత్సవము సాగును. సూర్య, చంద్రగ్రహణ సమయములలో బాణగంగాతీరమున జరుగు నుత్సవములు చిత్రతరములు.

ఈప్రాంతమున బొగ్గు విశేషముగ లభించును. ఇటగలయడవులనుండి వచ్చెడిసరకులవ్యాపారము విశేషము.

## అమర్‌కంటక్

మార్గము :- కరవిస్టేషనునుండి మణిక్‌పూరు చేరి, అటనుండి కట్నీజంక్షన్‌లో మారి, బిలాస్‌పూర్ లైనులో పొండ్రారోడ్డుస్టేషనులో దిగవలెను. కట్నీవరకు సెంట్రల్ రైల్వే; పొండ్రారోడ్డు ఈష్టర్న్ రైల్వే. చిత్రకూట్‌నుండి పొండ్రారోడ్డు 275 మై. రూ. 10-24 చార్జి. అమర్‌కంటక్‌నకు రత్నపూర్ అని మరియొకపేరు. నర్మద, ఝహిలా, సోన్‌నదులకు అమర్‌కంటక్ పర్వతమే జన్మస్థానము.

వసతులు :- పండాలగృహములు గలవు. సత్రములు లేవు. స్టేషనునుండి 7 మై. నడచివెళ్ళవచ్చును; లేదా వాహనములు, గుఱ్ఱములు దొరకును. ఆమూనాకావరకు రోడ్డు బాగుగ నుండును. అచ్చటినుండి బదరీమార్గములోవలె

నుండును. భోజనపదార్థములు దొరకవు. పెండ్రారోడ్డునుండి పదార్థములు తెచ్చుకొనవలెను.

చూడదగినవి:- నర్మదకుండు : ఇది నర్మదాజన్మ స్థానము. రాజా వేంకటరమణ రేవా మహారాజు నర్మదకుండు, తీర్థస్థానములను పునరుద్ధరించిరి. క్షయరోగుల కారోగ్యకరమైన స్థానము. [2] కపిలధార: ఇది అమరకంటకపర్వతముపై 2 మై. గలదు. ఇందు యాత్రికులు స్నానము గావించెదరు. ధర్మశాల గలదు. మహాకవి కాళిదాసు మేఘసందేశ కావ్యరచనము నీస్థానముననే గావించె నందురు, (3) గాయత్రికుండు : ఇందు గాయత్రీమంత్రపురశ్చరణహవనాదులు సంపూర్ణసిద్ధి

నర్మదాజన్మస్థానము - అమర్‌కంటక్



ప్రిదములు. ఇందు రావణుడు చాలకాలము తపస్సు గావించె నట, (4) అమర్‌నాథ్ మహాదేవుమందిర్ : ఇది యుధిష్ఠిర ప్రతిష్ఠిత మందురు. ఇది రేవారాజ్యపరిపాలనలో నున్నది.

## గౌరీశంకరము

జబల్‌పూర్‌కు 13 మై. దూరమున నర్మదా, సరస్వతీ సంగమస్థానము, తీరమున గల గౌరీశంకరాలయము దర్శనీయములు. ఇట మట్టి తెల్లగ సుద్దవలె నుండును. ఈయాలయమును శాతవాహనుడు నిర్మించె నందురు. దీనికి దిగువభాగమున గొన్ని గుహలు గలవు. తంత్రశాస్త్రమునకు సంబంధించినవిగ్రహము లిచట పెక్కు గలవు.

జబల్‌పూరుకు దాదాపు 3 మై. లో నున్న గుప్తేశ్వర స్వామ్యాలయము దర్శనీయము.

☞ విజయవాడనుండి నేరుగ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఇటార్సీ మీదుగా ఉత్తరయాత్ర చేయువారు దర్శింపదగు క్షేత్రము లీక్రింద వ్రాయబడినవి.

## (మార్బుల్‌రాక్సు) జబ్బల్‌పూర్ (MARBLEROCKS)

మార్గము :— ఇది ఇటార్సీ–అలహాబాదు లైనులో నున్న జబ్బల్‌పూర్ (Jubbalpur) జంక్షనులో గాని, బేరాఘాట్ (Marble Rocks) స్టేషన్లలోగాని దిగిన సమీపము. జబ్బల్‌పూర్ నుండి 13 మై. బేరాఘాట్‌నుండి (Bheraghat) 3 మైళ్లు. కాని ఇచ్చట బండ్లు దొరకుట కష్టము.

నర్మదానది 30 అ. యెత్తైన పీఠమునుండి క్రిందికి దుముకుచుండును. జలపాతము (Water Falls) గలదు. ఇచటి ప్రకృతిసౌందర్య మతిరమణీయము. నది తెల్లని చలువ రాళ్ళకొండలనడుమ ప్రవహించును. పూర్ణిమనాటి వెన్నెలలో దీనిశోభ దర్శనీయము.

వసతులు :- ఇచ్చట రెండు చక్కని డాక్ బంగళాలు గలవు. టాంగాలు, బస్సులు, రిక్షాలు దొరకును. జలపాతము వరకు వెళ్ళుటకును, నదిపై చలువరాళ్ళనడుమ నదీప్రవాహము గాంచుటకును ప్రభుత్వమువారినావలు గలవు.

జబ్బల్పూర్ ప్రక్క మదన్ మోహన్ స్టేషనులో దిగిన పురాతనభవన మగుమదన్ మోహన్ దర్శింపనగును.

## వార్ధా (WARDHA)

మార్గము:- వార్ధా సెంట్రల్ రైల్వేలో బొంబాయి - నాగపూర్, మదరాసు-నాగపూర్ మార్గములలో నాగపూర్ నుండి 49 మై. లో గలదు. రూ. 1-86 చార్జి.

మహాత్మాగాంధీజీ 1930లో ఉప్పుసత్యాగ్రహ మారంభించి అహ్మదాబాదు సబర్మతి ఆశ్రమమునుండి బయలుదేరి వెళ్ళునప్పుడు భారతదేశమునకు స్వాతంత్ర్యము వచ్చువరకు తిరిగి తనయాశ్రమమునకు (సబర్మతికి) రానని నిర్ణయించుకొనగా గాంధీగారితో కాంగ్రెసు ముఖ్యసేవకుడును, వార్ధా

వాస్తవ్యుడునైన శేట్ జమ్నాలాల్‌బజాజీవారు వార్ధాలో నివాస మేర్పరచుకొనుడని గాంధీజీ నాహ్వానించెను. గాంధీజీ యంగీకరించి తమ ఆశ్రమము నిచ్చట నెలకొల్పి వార్ధాలోనే నివసించుచు భారతదేశమునకు స్వరాజ్యము వచ్చువరకు నచ్చటనే యుండిరి. ఇది రాజకీయకేంద్రముగ నుండెను. ఇందు నిర్మాణ కార్యక్రమానుసార మనేకపాఠశాలలు, సంస్థలు నెలకొల్పబడినవి. అందు అఖిలభారత సర్వసేవాసంఘము, ఆల్ ఇండియా విలేజి ఇండస్ట్రీస్ అసోసియేషన్, వస్తుప్రదర్శనశాల, మహిళాశ్రమము, కస్తూరిబాయిగాంధీ నేషనల్ మెమోరియల్‌ట్రస్టు (1944) గోసేవాసంఘము, మహారోగిసేవామండల్, సేవాగ్రామ్ - (వార్ధా నుండి 5మై.) అఖిల భారత చర్ఖాసంఘము

మహాత్మాజీ వాడిన పవిత్రవస్తువులు



మొదలైనవి. గాంధీఆశ్రమము - ముఖ్యముగా వారు నివసించిన చిన్న పెంకుటిల్లు నేడు ప్రపంచదర్శనీయస్థాన మైనది.

## బెరార్ (BERAR)

బెరార్ ఎలిచిపూర్ జిల్లాలో ఎలిచిపూరునగరమునకు 14 మైళ్ళదూరమునను, అమ్రోతి (AMRAOTI) నుండి 33 మైళ్ళ దూరమునను, గలదు. ఇట నొకశిలయెదుట హిందువులొకవైపు మహమ్మదీయులు మఱియొకవైపు వేలకొలది పశువుల బలిగావించెదరు. ఈశిలను జేర గొండపై గొన్ని మైళ్ళెక్కవలెను. చిత్రమేమోగాని యొక్క ఈగగాని, దోమగాని గాన్పించదు. ఇది యాశిలామహిమ యని జనశ్రుతి.

## అమ్రోతి (AMRAOTI)

మార్గము:- ఇది సెంట్రల్ రైల్వేలో గలదు. ఇది వార్ధా-భూసావల్ మార్గములో బడ్నీరా (Badnera) జంక్షన్ నుండి 6 మై. (బ్రాంచిలైను) వార్ధానుండి బడ్నీరా 60 మై. అచ్చటినుండి 6 మై. మొత్తము 66 మై. ఇది మధ్యప్రదేశ్ లో లక్షకు పైగా జనాభా గలనగరము. చుట్టు 3½ మై. కైవారముతో 25 అ. ఎత్తున కోటగోడ నిర్మింపబడియున్నది.

ఇచ్చట పురాణప్రసిద్ధమైన అంబాదేవాలయము గలదు. విదర్భరాజగు భీష్మకుని పుత్రిని రుక్మిణీదేవిని శిశుపాలుని కిచ్చి వివాహము గావింప సిద్ధపఱచిన సందర్భమున గౌరీపూజార్థ

మూ మె యీ అంబాదేవి ఆలయమునకు రాగా, శ్రీకృష్ణభగ వానుడు వచ్చి రుక్మిణీదేవిని తనరథముపై నెక్కించుకొని వెళ్ళి నది యిచ్చటనే. అతిపురాతనాలయ మగుటచే మహాపవిత్ర ముగ జూతురు. నవరాత్రములలో గొప్పయుత్సవములు జరుగును.

## కుండినపురము

మార్గము:-ఇది సెంట్రల్ రైల్వేలో వార్ధానుండి భూసా వల్ వెళ్లుమార్గమున పుల్గాన్ (Pulgaon) జంక్షన్‌నుండి న్యారోగేజి లైనులో చివరిదగు ఆర్వి (Arvi) స్టేషనులో దిగిన వార్ధానదీతీరము స్టేషనునుండి 6 మై. దూరమున గల దివాల్ వారాగ్రామము చేరి, అచ్చట వార్ధానదిని దాటగనే కుండిన పురము చేరనగును. అమ్రోతికి సమీపము. బస్సులు గలవు.

ఈకుండినపురము భాగవతదశమస్కంధమున వర్ణితము. రుక్మిణీకృష్ణ వివాహచరిత్రకు, లీలలకు సంబంధించిన రుక్మిణీ ఆలయము గలదు. ఇచ్చట ఒకమాసమువరకు గొప్పసంత జరుగును. దూరప్రాంతములనుండి యాత్రికులు వత్తురు.

## చికల్దా (CHIKALDHA)

ఇది వేసంగి మకాము. పర్వతప్రదేశము. అమ్రోతి నుండి 64 మై. ఉత్తరముగా బస్సుమార్గమున గలదు. మార్చి నుండి జులై, అక్టోబర్ నుండి నవంబరువరకు హాయిగ నుండును.

(శ్రీ) సమర్థ రామదాసుగారిచే నిర్మించబడిన మారుతి ఆలయ మిచ్చట గలదు. ఇది అమ్రావతికి 15 మై. ముక్తగిర్యాలయముగూడ గలదు.

## నాగపూర్ (NAGAPUR)

ఇది నేటి సెంట్రల్, ఈస్ట్రన్ రైల్వేలజంక్షన్ స్థానము. దీనిని 18వ శతాబ్దమున గొండప్రభువైన బఖాల్ బొలాన్ డ్ నిర్మించెను. ఇది 1861 నుండి (మధ్యపరగణాలకు) మధ్య ప్రదేశ్ కు రాజధాని. ఇచ్చట హైకోర్టు, విశ్వవిద్యాలయము, గవర్నమెంటు భవనములు, ఆఫీసులు గలవు. పూర్వచక్రవర్తుల భవనము లనేకములు గలవు. సీతాబుండికోట నేటికిని సైనికు లకు వినియోగపడుచున్నది. అంహాజారీ, తెలంఖేడీ, శుక్రి వారసరస్సులు నగరమునకు శోభను కలిగించుచున్నవి. మహారాజాబాగ్ బహురమణీయముగ పెంచబడుచున్నది.

నాగపూర్ కమలాపండ్లకు ప్రసిద్ధి. నాగపూర్ గ్లాసు ఫ్యాక్టరీలు గలవు. సెంట్రల్ మ్యూజియమును దర్శింపనగును.

వసతులు :- టాంగాలు, రిక్షాలు, టాక్సీలు గలవు. చక్రధర దేవాలయము, తాజుద్దీన్ బాబాసమాధి వద్దకు టాంగా రానుపోను నలుగురకు రూ. 2-50 తీసికొందురు. రెండు చోట్లకు కలిపి ముందుగనే మాట్లాడుకొనవలెను. నాగపూర్ సత్రముసమీపమున చలువరాతితో సొగసుగ నిర్మింపబడిన రామాలయము గలదు.

తాజుద్దీన్ బాబాసమాధి :- ఇది నాగపూరుకు 4 మై. (దారిలో 2 ఫర్లాంగులలో ప్రక్కగా నొకరోడ్డు చీలి చక్రధర [పాండురంగ] ఆలయమునకు పోవును.) దర్గాపై క్రొత్తగ నొక భవనమును నిర్మించిరి. గొప్పమహిమగల తాజుద్దీన్ మహమ్మదీయుడైనను పాండురంగస్వామినే ఆరాధించెడివారు. వారు మరణించిన వెంటనే వారికోర్కెకు విరుద్ధముగ వారిశరీరమును మహమ్మదీయులు వశపఱచుకొని మహమ్మదీయ విధానముగ దుర్గా నిర్మాణముగావించిరి. చక్రధరాలయము ప్రక్కనే పాండురంగమందిరము గలదు. పండాలబాధ హెచ్చు.

## రామ్ టేక్ (RAMTEK)

మార్గము :- ఇది సెంట్రల్ రైల్వేలో బొంబాయి-కలకత్తా మెయిన్ లైనులో నాగపూర్ సమీపమున గల(Kanhan) కన్ హాన్ జంక్షన్ నుండి 26 మై. బ్రాంచిలైనులో గలదు. ఇదియే ఆఖరుస్టేషను.

చూడదగినవి :- అంబాలాసరస్సు - ఇది రామ్ టేక్ నుండి 3 మై. ఇందు స్నానముగావించిన సమస్తవ్యాధులు పోవునని ప్రతీతి. యాత్రికులు దేశమునలుమూలలనుండి వచ్చి స్నానము గావించుచుందురు. ఇట్టివి 27 సరస్సులు గలవు.

రామ్ టేక్ ఆలయములు :- ఇవి రామ్ టేక్ కొండలపైన గలవు. ప్రకృతిసౌందర్యము రమణీయము. ఈ కొండ లెఱ్ఱరంగుగ నుండును. ఇచ్చటి ప్రకృతిసౌందర్యము ప్రపంచ

ప్రకృతిసంపదలలో పేర్కొనదగినది. శ్రీరాముడు వనవాస కాలమున నీప్రాంతములలో సంచరించెనట. అందుననే కాబోలు నిట అయోధ్యలోవలె శ్రీరామాలయములు, కోతులు సహజముగ నుండును. ఆలయము లన్నియు చక్కని కోటగోడలనడుమ గలవు. కార్తికామావాస్యనుండి 15 దినములు గొప్పయుత్సవము జరుగును. లక్షయాత్రికులు వత్తురు. ఇట తమలపాకులతోటలు విశేషము.

## హోషంగాబాద్ (HOSHANGABAD)

మార్గము :- ఇది ఇటార్సీనుండి మూడవస్టేషను. లేదా ఇటార్సీనుండి గంటగంటకు పోవు బస్సులపై పోవచ్చును. ఇది

నర్మదాతీరఘాట్లు - హోషంగాబాద్



నర్మదాతీరము. ఉత్తరయాత్రి వెళ్ళువారిచ్చట తప్పక దిగి నర్మదలో స్నానము చేసి వెళ్ళుదురు. ఇది మండలముఖ్యపట్టణము. నదీతీరమున బ్రహ్మాండమైనఘాట్లు గలవు. ప్రశాంతముగ నుండును. రైల్వేస్టేషనునుండి నగరము 2 ఫ. బస్సులు నేరుగ నదీతీరమునకు వెళ్ళును. (రైలుకన్న బస్సుస్టాండు ఫ. తక్కువ.) ఇటార్సీనుండి హోషంగాబాదునకు మార్గము 12 మై.

వసతులు :- టాంగా ఒక్కొక్కరికి [ఇటార్సీనుండి] 0-75 పై. నలుగురు కూర్చుండవచ్చును. బస్సుకు 0-50 పై. ఉదయము బస్సులో వెళ్ళి భోజనమునకు తిరిగి ఇటార్సీ చేరనగును. నదియావలిఒడ్డున రామజీమందిరము గలదు. హరేరాంబాబాగారి గృహము నగరములో గలదు. నదినుండి నగరములోనికి వెళ్లుమార్గమున 4 ఫ. లో గలదు. వారు మహనీయులు. వారి గృహమున నిరంతరము అఖండ హరిసంకీర్తన గావింపబడుచుండును.

## భోపాల్ (BHOPAL)

మార్గము :- ఇది సెంట్రల్ రైల్వేలోనిది. ఇది మద్రాసు - ఢిల్లీ మెయిన్ లైనులో నున్నది. ఇటార్సీనుండి హోషంగాబాదు వచ్చినతరువాత భోపాల్ వచ్చును. లేదా ఉజ్జయినీ చిన్నలైనుమీద వెళ్ళినవారు (బొంబాయి ప్రాంతము వారు) ఉజ్జయినినుండి పెద్దలైనులో భోపాల్ చేరనగును. హోషంగాబాదునుండి 45 మై. ఉజ్జయినినుండి 114 మైళ్ళు.

ఇది సముద్రపుమట్టమునుండి 1800 అడుగుల యెత్తున గలదు. భోజమహారాజీనగరమును నిర్మించె నందురు. అందు వలననే భోపాల్ పేరు. బెట్వా (Betwa) నదికి ఆనకట్టవలన నేర్పడిన సుందరసరోవరతీరమున నీనగర మున్నది. ఇది భోపాల్ రాజ్యమునకు రాజధాని యగుటచే చక్కనిరోడ్లు, నూతనభవనములతో శోభిల్లుచున్నది. భోపాల్ ప్రకృతి సౌందర్యమునకు పలువుర నాకర్షించుచున్నది. భోపాల్ తాల్ [సరస్సు] మహాసుందరసరోవరములలో నొకటి. అహ్మదాబాదు రాజభవనము,నవాబ్ భవనములు నదీతీరమున నుండుటచే మరింతవన్నె తెచ్చినవి.

చూడదగినవి :- మ్యూజియము, జుమ్మామసీదు, క్రొత్తమసీదు, అట్టలు [స్ట్రాబోర్డు] చేయుకర్మాగారము, గవర్నమెంటువారి నూలు-నూనెమిల్లులు.

ఈ నగరమున 1956 లో భారీ విద్యుత్ పరికరముల ప్రభుత్వ కర్మాగారము (Heavy Electricals Ltd. India.) పంచవర్ష ప్రణాళికలక్రింద నిర్మితమై గొప్పగ పనిచేయుచున్నది. అవశ్యము దర్శనీయము. ఈ కర్మాగారము, అచ్చటి నూతన నగరము దాదాపు రూ 73 కోట్లతో నిర్మాణమైనది. ఇట్టివి మనప్రభుత్వముచే హరిద్వారము, తిరుచునాపల్లి, హైద్రాబాదు లలో నిర్మాణము చేయబడుచున్నవి.

## సాంచి (SANCHI)

మార్గము:- ఇది సెంట్రిల్ రైల్వేలో భోపాల్-ఝాన్సీ మార్గములో భోపాల్ నుండి 28 మై. ఇది బౌద్ధస్తూపములు గల ప్రదేశము. సాంచీతో సమానమైన బౌద్ధక్షేత్రము లేద నియే చెప్పవచ్చును. ఈస్తూపము లొకకొండపై నిర్మించబడి నవి. ఈస్తూపద్వారములు వీనిశిల్పము దర్శనీయము. ఇందలి బుద్ధవిగ్రహాదులు కొన్ని లండన్ మ్యూజియమునకు గొనిపో బడెను; గాని 1949 లో తిరిగి ఇండియాకు తేబడెను. ఇచట పురావస్తుప్రదర్శనశాలయు గలదు.

## భీల్సా (BHILSA)

ఇది సెంట్రిల్ రైల్వేలో సాంచీప్రక్క స్టేషను. బొం బాయినుండి 555 మై. ఈప్రాంతమున ముఖ్యమైన బౌద్ధస్తూప ములు గలవు. ఈస్తూపములు తూర్పుపడమరలుగా 17 మై ళ్ళును, ఉత్తరదక్షిణములుగా ఆరుమైళ్లును వ్యాపించియున్నవి. ఇవి దాదాపు 65. ఇవన్నియు అశోకునికాలము [3వ శతాబ్ది] నాటివి. ఇట నొకయుక్కశర్మాగారమును నూతనముగ నిర్మించిరి.

## ఖజురహో ఆలయములు (KHAJURAHO TEMPLES)

మార్గము :- ఖజురహో ఆలయములకు సాంచీనుండి ఝాన్సీజంక్షన్ మీదుగా సెంట్రల్ రైల్వేలో ఝాన్సీ-మనిక్ పూర్ లైనులో నున్న హర్‌పల్‌పూర్ (Harpalpur) స్టేషనులో

దిగవలెను. సాంచీనుండి 206 మై. అచ్చటనుండి ఖజురహో ఆలయములు 75 మైళ్ళు. బస్సులు, టాక్సీలు గలవు.

భారతదేశమున ప్రసిద్ధతమమైన కళాపూర్ణమందిరములలో ఖజురహోమందిర మొకటి. ఇది మహాబానుండి 33 మైళ్లదూరము. ఆదేమార్గమున హరపాలుపురస్టేషను గలదు. అక్కడినుండి ఖజురహోకు మార్గము గలదు. ఇది ఛత్రపురమునుండి 27 మైళ్ళదూరమున, పన్నా నుండి 25 మైళ్ళదూరమున గలదు. వానినుండి యిక్కడికి బస్సులు గలవు. ఇందు

కండారియా దేవాలయము.



దుర్గామందిరము గలదు. ఇచ్చట మొత్తము 30 మందిరములు గలవు. అందు 8 జైనమందిరములు. హైందవమందిరములందు కండారియామహాదేవుని మందిరము ప్రసిద్ధమైనది.

ఇచ్చట P. W. D. బంగళా గలదు. ఇచ్చటి లక్ష్మణాజీ, ఘంటై. ఖాండవ్యమహాదేవుఆలయములు ముఖ్యమైనవి. ఖాండవ్యమహాదేవ (శివ) లింగము 102 అడుగులు పొడవు, 66అడుగులు వెడల్పు, 109 అడుగులు ఎత్తు గలిగియున్నది. ఈ లింగముపై గల అద్భుతశిల్పము దేశదేశములనుండి శిల్పకారులను, భక్తులను, కళాకారులను ఆకర్షించుచున్నది. హర్‌పల్‌పూర్ స్టేషనునుండి ధాసన్ నదిపై నిర్మించిన ఆనకట్టలను చూచుటకు గూడ యాత్రికులు దిగుచుందురు.

## మహోబా (MAHOBA)

ఇది సెంట్రల్‌రైల్వేలో నొకస్టేషను. ఇట పోలీసు స్టేషను, పోష్టాఫీసు, పాఠశాల, వైద్యాలయము మొదలగు సౌకర్యములు గలవు. ఇది తాలూకాపట్టణము. రాజా చంద్రవర్మ క్రీ.శ. 800 లో అతనితల్లిస్మారకముగ దీనిని నిర్మించెనట. ఏటేట నిట మహోత్సవము జరుగుచుండును. ఇది చందల్ రాజులచే నిర్మించబడిన 'మదన్‌సాగర్' సరోవరతీరమున గలదు. ఈవంశోద్ధారకు జైనచంద్రవర్మ మరణించినప్రదేశమున రామకుండము గలదు. ఇందు సర్వపవిత్రనదులజలము చేరునని ప్రతీతి. ఇచటికోట పూర్తిగా శిథిలమైనది.

ఇందలియాలయమును మూనియాదేవి కొంత రిపేరు గావించిన ట్లీసరస్సుమొదట నున్నద్వారమున గలదు. ఇట నొక స్తంభముపై మదనవర్మశాసనముగూడ గలదు.

జైన, బౌద్ధాలయములగూడ నిట గాంచనగును. ఇచటి సరస్సులు, పర్వతముపై గలకోటలు, తీరమునందాలయములు బహుమనోహరముగ నుండి, ప్రకృతిశోభ నినుమడింపజేయును.

ఇటకు సమీపమున 'కబరాయీ'లో చందల్ వంశీయులు త్రవ్వించిన బ్రహ్మకుండము, దానితీరమున రాజభవనములు, ఆలయము శిథిలావస్థలో నున్నను, అందముగా బొడ కట్టును. మహోబాస్టేషనునుండి కబరాయీ(KABRAI)14మై. సెంట్రల్ రైల్వేలో ఝాన్సీ - మాణిక్ పూరులైనుపై గలదు.

ఇటకు 19మై. దూరమున 'కేనా' నదీతీరమున బాందా (BANDA) గలదు. ఇచటి శిథిలభవనములు, కోట దర్శనీయములు. ఇట దాదాపు 200 మందిరము లొకప్పుడు వైభవముతో నుండెను. పాండవులు వనవాసమున నిట నివసించి రనుటకు పాండవేశ్వరమహాదేవునాలయము, హగు గూడ గలవు.

ఇటకు గలింజారుకోట 35మై. బస్సులు గలవు. క్రీ. శ. 1545 లో షేర్ షాసూరి మరణించెను. అద్భుతమైన కోట, ప్రాకారములు దర్శనీయములు.

మహోబా మానిక్ పూర్ - ఝాన్సీలైనులో మానిక్ పూరునుండి 95 మైళ్ళ దూరమున, బదౌసానుండి 59 మైళ్ళ

దూరమున మహోబాస్టేషను గలదు. రైల్వేస్టేషనునుండి కొద్దిదూరములో కీర్తిసాగర మను పెద్ద సరోవరమును, దాని సమీపమున మదనసాగరమును గలవు. దానికి నాల్గువైపుల దేవాలయములు గలవు. మదనసాగరమధ్యమందు ఖఖ్రామఠ మనెడి శివమందిరము గలదు. సరోవరమున కాగ్నేయముగ గంతేశ్వరశివ, చండికాదేవీ మందిరములు గలవు. అక్కడ శంకరాచార్యగుహ యొకటి గలదు. చండికాదేవి 18 భుజములు గల్గి 12 అ. యెత్తున నుండును. అనుష్ఠానార్థ మిటకు జాలమంది వత్తురు.

మదనసాగర పశ్చిమమున గోఖారపర్వతము గలదు. ఇది ప్రశాంత తపోభూమి. ఈపర్వతముపై పెద్ద చీకటిగుహ గలదు. ఈపర్వతమునుండి పట్టణమువైపుగా రావణస్థానమందు 12 అ. యెత్తుగల భైరవ విగ్రహము గలదు.

మహోబాకు పశ్చిమముగ నొకకొండపై వనఖండేశ్వర స్థానము గలదు. దీని నెక్కుటకు 30–40 పెద్దమెట్లు గలవు. మహోబా ప్రసిద్ధవీరులైన ఆల్హాపూదల్ యొక్క రాజధాని.

## ఝాన్సీకోట (JHANSI)

మార్గము:- హర్ పల్ పూర్ పోవుదారిలో ఝాన్సీ జంక్షన్‌లో దిగవలెను. ఇచటికోట దర్శనీయము. 1857 లో ఝాన్సీరాణి రణరంగమున తన ధైర్యశౌర్య సాహసములను చూపినప్పటినుండి కోటకు మరింతప్రాముఖ్య మేర్పడినది.

ఝాన్సీకోటలో నిప్పుడు మిలిటరీవారు మకాముచేసి యున్నారు. వారమున కొకసారి కోటలోనికి దర్శనార్థము ప్రేక్షకులను బోనిచ్చెదరు. ఇటకు సుకవాన్ డాము 21 మై. దుకవాస్ డామ్ 13 మై. పారిచ్ఛాడాము 4 మై. తప్పక దర్శనీయములు. రాణిచే హతులైన 66 బ్రిటిష్ ఆఫీసర్ల స్మారక చిహ్నమును చక్కని ఉద్యానవనమున నెలకొల్పిరి. ఝాన్సీకి 15 మైళ్ళలో దదియాస్టేషను గలదు. ఇట గల పురాతన రాజసౌధము ఆకర్షణీయముగ నుండును. దదియాకు 7 మై. ఉత్తరముగా సోనాగిరిస్టేషనుకు సమీపమున గలపర్వతముపై జైనస్మారకచిహ్నము లనేకములు గలవు. దర్శనార్థము యాత్రికులు వచ్చుచుందురు.

## గ్వాలియర్ (GWALIOR)

మార్గము:- ఇది బొంబాయి-ఢిల్లీ మార్గములో సెంట్రల్ రైల్వే మెయిన్ లైనులో గలదు. ఇది రైల్వేకూడలి. ఇచ్చటి నుండి మూడువైపులకు న్యారోగేజిలైన్లు గలవు. దీనిని గోప గిరి, గోపాద్రి అందురు.

వసతులు :- స్టేషనువద్ద గ్రాండ్ హోటల్, శ్రీకృష్ణ ధర్మశాల గలవు. బండ్లు, టాంగాలు, టాక్సీ లున్నవి. గ్వాలియర్ కోట భారతదేశమున గలకోటలలో మణిపూస అని పలువురు వర్ణించిరి. గుజరాతీమహల్ లో గలపురావస్తు ప్రదర్శనశాల ప్రశంసనీయము. ఈకోటలోనే ప్రఖ్యాతి వహించిన

సింధియాపాఠశాల గలదు. ఇది భారతదేశమున గలవిద్యాంసుల నాకర్షించుచున్నది.

క్రీ.శ. 875 లో నిర్మించిన విష్ణ్వాలయము, గుజారీమహల్ రాజామాన్‌సింగ్ ప్యాలెస్ 300′ పొ. 80′ వెడల్పు. ఆరుగోపురములతో శాస్ బొహు ఆలయము, తెలికమందిర్ - దీనిశిఖరశిల్పము ద్రవిడశిల్పము. 100 అ. యెత్తు గలదు. 57 అ. యెత్తు గలజైనవిగ్రహము, జైవిలాస్ ప్యాలెస్, మోతీమహాల్, దర్శనీయములు.

గాయకుడైన టాన్‌సెన్ సమాధివద్ద నొకచింతచెట్టు గలదు. గాయకులు గొప్పవిశ్వాసముతో వచ్చి ఆ చెట్టు ఆకులను తిందురు. అట్లు తినినవారికంఠము మధురమధురముగ నుండునని ప్రతీతి.

గ్వాలియర్ మధ్యభారతప్రభుత్వపు శీతకాలనగరము (Winter Capital) గను, ఉత్తరభారతకర్మాగారముగను (Industrial Centre) ప్రఖ్యాతివహించియున్నది. ఇందు పెద్ద బిస్కట్ ఫ్యాక్టరీ, పాటరీస్ (Potteries) బిర్లానగరులో పెక్కుసిల్కు, నూలుమిల్లులు గలవు. మ్యూజియము దర్శనీయము.

మహమ్మదుఘోష్, ప్రఖ్యాతగాయకుడైన టాన్‌సెన్ (Tansen) దర్గాలు కోటసమీపమున గలవు. ఇవి అక్బరు కాలము నాటివి. బ్రిటిషుసైనికులతో చివరవరకు పోరి తన శౌర్యమును పరాక్రమమును లోకమునకు చాటినరాణి లక్ష్మి

బాయి స్మారకచిహ్నము మహారాజా జయవిలాస్ భవనము నకు సమీపమున గలదు.

గ్వాలియర్ సంగీతమునకు ప్రధానస్థానమయి, 'గ్వాలి యర్ ఘరానా' అని ప్రఖ్యాతివహించినది. నేటికిని అనేక సంగీతకళాశాలలు గలవు.

## ముచికుందతీర్థము

గ్వాలియర్ నుండి ధోల్పూర్ (DHOLPUR) జంక్షనులో దిగిన నచటికి 3 మై. లో రోడ్డుమార్గమున ముచికుంద తీర్థము గలదు. ఆగ్రానుండి ధోల్పూర్ 31 మై. గ్వాలియర్ నుండి 41 మై. యాత్రికులకు స్టేషనువద్ద ధర్మశాలలు, బండ్ల వసతులు గలవు. ఈ తీర్థము చక్కని మెట్లుగల యొకయున్నత పర్వతముపై గలదు. ఇందలి ముచికుందుని గుహకూడ దర్శనీయము.

ఇక్ష్వాకుచక్రవర్తి ముచికుందు డీగుహయందు తప మొనరించుచున్న సమయమున శ్రీకృష్ణుడు కాలయవనుని దఱుముకొని వచ్చి వాని నీ గుహయందు బ్రవేశించునట్లు చేసెననియు, అందుచే ముచికుందుని తపమునకు భంగము వాటిల్లెననియు, నాతడు శపింపగా గాలయవనుడు భస్మమయ్యె ననియు భాగవతచరిత్ర. ముచికుందుడు చిరంజీవి యని ప్రసిద్ధి. భాద్రపదమున నిట గొప్పయుత్సవము జరుగును.

## శివపురి (SHIVPURI)

మార్గము :- గ్వాలియర్ నుండి న్యారో గేజి లైనులో 113 మై. ఇది సెంట్రల్ రైల్వేలో గలదు. ఇది ఆరోగ్యకర మైన పట్టణము. వేసవివిడుదులకు వేసవిమకాముగ ప్రసిద్ధినొందినది. జలపాత ములు, సరస్సులు, వనములు బహురమణీయములు.

## పంచమర్హి (PANCHAMARSHI)

మార్గము:- ఇటార్సీ-జబ్బల్‌పూర్ లైనులో నున్న పిపా రియా (Pipariya) స్టేషనులో దిగి, 32మై.బస్సులో వెళ్లిన పంచ మర్హి అను ప్రదేశము చేరవచ్చును. సెంట్రల్ రైల్వేలో గలదు.

అనేక జలపాతములచేతను సరస్సులచేతను సమశీతోష్ణ వాతావరణము గలిగి హాయిగొల్పు వేసవిమకాము. అన్నివస తులు గలవు. ప్రకృతి సౌందర్యము దర్శనీయము. ఇచట నొక గుట్టపై పాండవగుహలు గలవు. పాండవు లిట నివసించిరట. ఒకమైలుదూరమునగల మహాదేవాలయమునకు శివరాత్రి సమయమున 50 వేలు యాత్రికులు వత్తురు.

☞ తిరిగి అలహాబాదు చేరి, ప్రయాణము ముందుకు సాగించవలెను. బెజవాడనుండి నేరుగ నాగపూరు ఇటార్సీమీదుగా వచ్చువారు వీని నన్నిటిని దర్శించుచు రావచ్చును.

## వింధ్యాచల్ (VINDHYACHAL)

మార్గము :- అలహాబాదునుండి కాశీకి రెండు రైలు మార్గములు గలవు. 1. నార్తుఈష్టర్న్ రైల్వేచిన్నలైనుగలదు.

ఈ లైనులో వెళ్ళుటకు రాంబాగ్, ధారాగంజి, ఝూసీస్టేష నులనుండి వెళ్ళవచ్చును. ఇది చిన్నలైను 76 మై. రెండవది జంక్షన్‌స్టేషనుకు వెళ్ళి అచ్చటినుండి బ్రాడ్ గేజీమీాద ప్రయాణముచేయవలెను. ఇది నార్తరన్‌రైల్వే. అలహాబాదునుండి వింధ్యాచల్‌స్టేషను 51 మై. చార్జీ రు 1-94 పై. లగును. ఆరోగ్యకరమైనగాలి వీచును. ఇట శ్రీవింధ్యావాసినీదేవి ఆలయము గలదు. ఇచ్చటనే దేవి శుంభనిశుంభులను రాక్షసులను సంహరించెనని చెప్పుదురు. వింధ్యాచలపరిసరముల పంపాపురశిథిలములు గాననగును.

ఉత్తరరైలుమార్గమున నున్న మీర్జాపురమునుండి 4 మైళ్ళదూరమున వింధ్యాచలస్టేషను గలదు. స్టేషను నుండి 2 మైళ్ళదూరమున గంగాతీరము గలదు. అచ్చట ధర్మశాలలు గలవు.

మార్కండేయక్షేత్రము - గంగాగోమతీసంగమము :- కాశీఛావనీస్టేషనునుండి యీశాన్యముగ బదౌకండుమైళ్ళ దూరమున రజవారిస్టేషను (RAJAWARI) గలదు. ఇది నార్తుయీాస్టర్న్ లైనులో గలదు. బెనారస్ కంటోన్ మెంటు నుండి 10 మైళ్ళు గలదు. ఈ స్టేషనునుండి దాదాపు 3 మై. దూరమున గోమతీనది గంగానదిలో గలియును. ఈ సంగమస్థానము మిక్కిలి పవిత్రమైనది. ఇక్కడ మార్కండేయ క్షేత్రము గలదు.

కైలేశ్వరనాథ్ :- తూర్పు రైలుమార్గమున మొగల్ షరాయినుండి 12 మైళ్ళదూరమున సకల్ డీహా (SKALDIHA) స్టేషను గలదు. ఈస్టర్న్ రైల్వేలో గలదు. ఈ స్టేషను దగ్గర కైలేశ్వరనాథశివమందిరము గలదు. రెండవవైపున పెద్దసరోవరము గలదు. అచట శివమందిరము గలదు.

వింధ్యావాసిని :- ఈమందిరము బస్తీనడుమ నెత్తైన స్థానమున గలదు. ఈమందిరమందు వింధ్యావాసినీవిగ్రహము గలదు.

మహాకాళి:- ఈస్థానము వింధ్యాచలమునుండి 2 మైళ్ళ దూరమున గలదు. వింధ్యాచలమునుండి కొద్దిదూరమున వింధ్యాచలశ్రేణి ప్రారంభ మగును. ఒకవైపునుండి యీకొండ యెక్కునపుడు మొదట మహాకాళీమందిరము వచ్చును. ఈమందిరస్థానమును 'కాళీఖోహ్' అందురు.

అష్టభుజా :- కాళీఖోహ్‌నుండి మైలుదూరమున అష్టభుజామందిరము గలదు. ఈయష్టభుజాదేవిని గొందఱు సరస్వతి యందురు. వింధ్యవాసులు మహాలక్ష్మి యందురు. ఈ మందిరసమీపమున నున్న గుహలో కాళికాదేవి రెండవ మందిరము గలదు.

చూడదగినవి:- 1. తారకనాథకుండు, 2. నారాయణ సరోవర్, 3. సప్తఋషి, 4. బ్రహ్మ, 5. లక్ష్మణకుండ్లు గలవు.

త్రికోణీయాత్ర అనగా భాగవతి, అష్టభుజి, కాళి దేవతల దర్శనము.

ఉత్సవములు:-ఆశ్వయుజము, చైత్రము, నవరాత్రులలో గొప్ప ఉత్సవములు జరుగును. లక్షలకొలది జనులు వత్తురు.

జమదగ్నియాశ్రమము :- తూర్పు రైలుమార్గమున మొగల్‌షరాయ్‌నుండి 28 మైళ్ళదూరమున "జమానియా" (ZAMANIA) స్టేషనుగలదు. ఇచట గంగాతీరమున జమదగ్ని యాశ్రమ ముండెనని చెప్పుచుందురు. ఒకప్పు డిక్కడ మదను డనురాజు యజ్ఞ మొనరించెను. జమానియానుండి ఆగ్నేయ ముగ రెండుమైళ్ళదూరమున శహాపూర్‌గ్రామమున మదనేశ్వరశివమందిరమును, ఒక స్తంభమును ఆరాజు కట్టించెను.

## చునార్ (CHUNAR)

మార్గము :- ఇది నార్తరన్‌రైల్వేలైనులో మొగల్ షరాయ్‌జంక్షన్‌నుండి ఢిల్లీకి వెళ్లుమెయిల్‌లైనులోనిస్టేషను. పెద్దలైను. మొగల్‌షరాయ్‌నుండి 20 మైళ్ళు. ఇచ్చట రాతి క్వారీ గలదు.

దీనిపూర్వనామము చరణాద్రి. గంగానదీ తటమున అరమైలు వెడల్పున, మైలుపొడవున మానవపాదాకారమున కొన్నికొండ లుండుటచే దీని కీపేరు వచ్చెను. బలి వామనునికి మూడడుగులభూమి దాన మిచ్చినపుడు స్వామి మొదటియడు గిచట నిడెనని చెప్పుదురు.

ఇది ఉత్తరప్రదేశ్ లో పురాతనపట్టణము. ఇది గంగా జిర్గోనాలాప్రవాహములచేత చుట్టబడియున్నది. ఇచటి కోటను, బావిని, దర్గాను దర్శించుటకు యాత్రికులు దూరప్రాంతముల నుండి వచ్చెదరు. ఈకోట 1765 లో బ్రిటీషువారికి చెందినది. నేడిది స్త్రీల కర్మాగారముగ నుపయోగపడుచున్నది.

'సిద్ధనాథ్' అనుజలపాత మిచటికి 18 మైళ్ళలో గలదు. 300అ. యెత్తునుండి క్రిందికి దుముకును. దీని దిగువభాగమున నొకసరస్సు గలదు. ఈసరస్సునుండియే జిర్గోనాలానది పుట్టినది.

## మీర్జాపూర్ (MIRZAPUR)

మార్గము:- ఇది నార్తరన్ రైల్వేలో మొగల్ సరాయ్ జంక్షనునుండి 40మై. అనగా చునార్ నుండి 20మై. దూరమున గల రైల్వేస్టేషను. ఇది గంగాతీరము. ఇది ఉత్తరప్రదేశ్ లో వ్యాపార కేంద్రము. ఇచట తయారగు తివాచీలు ప్రపంచ ప్రసిద్ధములు. ఇటనుండి 6మై. దూరములో 60 అడుగుల యెత్తునుండి ప్రవహించు జలపాతము దర్శనీయము. అన్ని సౌకర్యములు గలవు.

పెద్దనగరము. ఒకధర్మశాల గలదు. గంగానదిపై నిచ్చట 20 ఘట్టములు గలవు. ఈ ఘట్టములందనేక దేవ మందిరములు గలవు.

## కాశి (BANARES)

**మార్గము :-** వింధ్యాచలనుండి బెనారస్ కంటోన్ మెంటుస్టేషన్‌లో దిగుట మంచిది. 55 మై. 2-08 చార్జీ. చిన్నలైను [మీటరుగేజిలో వచ్చిన నార్తుఈష్టర్న్ లైనులో బెనారస్ కంటోన్ మెంటులో దిగవలెను. కంటోన్ మెంటులో మీటరుగేజి, బ్రాడ్ గేజిలైన్లు గలవు.

కాశి అనాదిక్షేత్రము. కాశీయాత్ర గావింపనివాని జీవితము వ్యర్థమే. ఎందరు చక్రవర్తులు మారినను, ఎన్నిరాజ్యములు అంతరించినను, కాలచక్రమున యుగకల్పములు దొర్లుచుండినను కాశీక్షేత్రమహిమకును, గణ్యతకును, సుంతయు లోపము లేదు. దినదినాభివృద్ధి నొందుచున్నది. ఈక్షేత్రము ఆధ్యాత్మికముగనేగాక, చారిత్రికముగను, విద్యావిషయకముగను, నాటినుండి నేటికిని గణ్యత నొందియున్నది. కాశీక్షేత్రమునుగూర్చి వైజ్ఞానికయాత్రికు లెల్లరును తమగ్రంథములందు గొప్పగ వర్ణించిరి. హుయాన్‌సాంగ్ తనగ్రంథమున కాశీలో 100 శివాలయములు, 10,000 ఉపాసకులు (Votaries) గలవని వర్ణించెను. కాశిచుట్టును పంచక్రోశపరిక్రమ మనుయాత్ర 36¼ మై. గలదు. ఆరుదినములు పట్టును. కాశీనగర మంతయు చూడనగును. నేడు కాశీక్షేత్రమున 15000 కు పైగా దేవాలయాలు గలవు.

ముఖ్యగమనిక :- దక్షిణభారతమునుండి కాశికి వచ్చు యాత్రికులకు, అవసరమైన సమాచారముల తెలుపుటకై కంటోన్మెంటురైల్వేస్టేషన్ సమీపమున నొక కేంద్రమును 31-12-57 న నేర్పాటుచేసిరి.

శ్రీరామతారకాంధ్రధర్మశాల

14/92 మానససరోవర్ ఘాట్-వారణాసి, U. P. గౌరీ గంజి, లలితాటాకీస్ కును, సర్ విజయావారికోటకును ఎదురుగా నిది ఉన్నది. ప్రక్కనే పోలీసుఠాణా గలదు. ఇది ఆంధ్ర యాత్రికులకు వాసయోగ్యము. మానససరోవర్ ముహల్లా అనిన బండ్లవారికి తెలియును.

కాశీరాజ్ నిధివారు నిర్వహించుచున్న యీ కేంద్రమునకు మద్రాసుప్రభుత్వము రు 2 వేలు విరాళముగా నిచ్చినది.

నేటికాశీపట్టణ ముత్తరదక్షిణములు 5 మై. పొడవును, తూర్పుపడమరలు 2 మై. పొడవును కలిగి, నానాదేశస్థులతో దాదాపు 4లక్షలజనాభా కలిగియున్నది. ఈక్షేత్రమునకు కాశీ, వారణాసి బెనారస్ అనియు ప్రసిద్ధిచెందిన పేర్లు. ఈక్షేత్రమున కుత్తరమున ప్రఖ్యాతిజెందిన బౌద్ధక్షేత్రమగు 'సారనాథ్'ను, దక్షిణమున ప్రసిద్ధిచెందినహిందూవిశ్వవిద్యాలయమును గలవు.

మహాప్రళయమునగూడ కాశి ముప్పు గాంచకుండినట్లు పురాణములు ఘోషించుచున్నవి. అనేకమహర్షులు, మత కర్తలు, దర్శనకారులు, పలువురు చక్రవర్తులు నిందు వసించి,

విశ్వనాథు నారాధించి తరించిరి. గంగాస్నాన పానములను, స్వామికైంకర్యమును జేయుపుణ్యపురుషులకు ముక్తి కరతలామలకము. 'కాశ్యాం తు మరణాన్ముక్తిః' అనుసూక్తిని సార్థకపఱచుచు విశ్వనాథు డీక్షేత్రమున మరణించు ప్రతిజీవికి తారకోపదేశమున బ్రహ్మజ్ఞానమును బ్రసాదించి ముక్తుల గావించును. దీనిమహిమ వర్ణనాతీతము.

ఈక్షేత్రమున విశ్వామిత్రపరీక్ష కెదురు నిల్చి హరిశ్చంద్రుడు కాటికాపరియై సత్యనిష్ఠను విశ్వవిఖ్యాత మొనరించెను. గౌతమబుద్ధుడు తన అహింసా ప్రబోధమును, ఆదిశంకర భగవత్పాదులు తమ వేదాంత మతస్థాపనమును ఇచ్చటనే గావించిరి. తులసీదాసు తనరామాయణగానారంభ మిందె చేసెను. మదనమోహనమాలవ్యా సర్వకళాకలితమగు హిందూవిశ్వ

సువర్ణమయశిఖరము-విశ్వేశ్వరాలయము- 5 8



విద్యాలయము నిందే నెలకొల్పెను. పూర్వ మశోకు డిచట నాటిన మూడుసింహముల స్తూపాకృతిని నేటి భారత రిపబ్లిక్ అధికారులును రాజ్యాంగముద్రగ స్వీకరించి కాశీగౌరవమును బ్రకటించిరి.

విశ్వనాథాలయము :– కాశీక్షేత్రమున నిది ప్రధాన ప్రాచీనాలయము. విదేశీయ దండయాత్రాపరులచే కొంతయు, 1670 లో ఔరంగజేబుచే మఱికొంతయు విధ్వంసము చేయ బడెనట. హంతకులు లోన బ్రవేశించినంతనే వారికి దర్శన మీయ నొల్లక విశ్వేశ్వరమహాదేవు డంతర్ధాన మయ్యెనట. స్వామిని గనజాలక పరాభూతు లయ్యు మొఱకు తురక లాల యమునే మసీదుగ జేసికొనిరట. కాని స్వామి రాణీ అహల్యా బాయికి స్వప్నమున దర్శనమిచ్చి లింగాకృతితో తానున్న తావును (జ్ఞానవాపిని) తెలిపెనట. వెంటనే అహల్యాబాయి నేడు మనము చూచు 9 అడుగుల చౌకము గల చిన్న ఆల యమును క్రీ॥శ॥ 1785 లో నిర్మించి స్వామిని పునఃప్రతిష్ఠించెను. 1860 నుండి స్వామి ప్రధానార్చనలు, పూజలు దక్షిణభాగ మున ప్రసిద్ధిగాంచిన నాట్‌కోట్ చెట్టియార్ల యాజమాన్యమున ప్రారంభింపబడినవి. పంజాబుపాలకుడు మహారాణా రంజిత్ సింగ్ 22 మణుగుల బంగారముతో ఆలయవిమానమునకు మలాము చేయించెను. నిత్యము వచ్చి స్వామిని సేవించువారి సంఖ్య దాదాపు 50 వే లుండునట. ఆలయ ముదయము 5 గం.

నుండి రాత్రి గం. 9 వఱకు తెఱచియుండును. సర్వపిత యగు విశ్వనాథుని చాతుర్వర్ణ్యమువారును స్పృశించి అర్చించ వచ్చును. ఇది ద్వాదశజ్యోతిర్లింగములలో పదియవది.

అన్నపూర్ణ :- విశ్వేశ్వరాలయమునకు దాదాపు 50 గజముల దూరమున గలదు. ఆలయము కొంచెము విశాల మైనదే. కాశీవాసుల కెల్లరకు మాతవలె దేవియే 'అన్న ప్రదాత్రి'. ఈఆలయమున కెదురుగ నొకవిశాలమందిరమున గౌరీశంకర, సూర్య, హనుమాన్, గణేశమందిరములు గలవు. ఈ క్షేత్రమున గోవులు నిరభ్యంతరముగ గుంపులు గుంపులుగ సంచరించు చుండును. అష్టాదశపీఠములలో 10-వ దగు విశాలాక్షీ దేవి సకలభక్తసంసేవ్య. సువర్ణ అన్నపూర్ణాల యము ప్రతి సంవత్సరమునను ఒక్క దీపావళిపండుగకు ముందు రోజుమాత్రమే భక్తులదర్శనార్థము తెఱచెదరు. దేశము నలు మూలలనుండి భక్తులు దేవీదర్శనార్థ మరుదెంతురు.

గంగాతీరఘట్టములు :- కాశీనుండి వరుణవరకు గంగా తీరమున విశాలమైనఘాట్లు (స్నానఘట్టములు) కోట్లధనవ్య యముతో మహారాజ, భక్తులచే 64 ఘట్టములు నిర్మించ బడినవి. పడవలపై వెళ్ళి అన్నిటిని దర్శింపనగును. రానుపోను షుమారు 10 మై. గలదు. ఒక్కొక్కరికి 0-50 పై. తీసికొందురు. పడవకు పదిమందిగాని అంతకు తక్కువగాని యాత్రికు లున్న వచ్చెదరు. ఒక్కొక్కప్పుడు రూ. 2/-లకే నావలో అందరి

నెక్కించుకొని 5 లేక 6 గంటలలో అన్ని ఘట్టములను చూపించి తీసికొనివత్తురు. గంగ యిచ్చట ఉత్తరవాహిని.

గంగాతీర స్నానఘట్టము - కాశీ



ఘట్టములు :- 1. అస్సీఘాట్, 2. రీమామహాల్, 3. తులసీఘాట్, 4. పానీకల్ ఘాట్, 5. జానకీఘాట్, 6. ఆనంద మాయిఘాట్:- (ఆనందమాయి అనుగొప్పసిద్ధురాలు దీనిని గట్టించెను. ఆమెకు యావద్భారతమున శిష్యులు గలరు. ఇచటి భవనమున నిరంతరము గోష్ఠి, సంకీర్తన, ప్రవచనములు

స్నానఘట్టములు - కాశి



జరుగుచుండును.) 7. అక్రూరఘాట్, 8. జయినీ పాఠశాలా ఘాట్, 9. పంచకూట్ ఘాట్, 10. చేత్ సింగ్ ఘాట్, 11. నిరంజనీ, నిర్వాని అఖాడా (ఇచ్చట నాగ - దిగంబరసాధువు లుందురు), 12. శివాలా ఘాట్, 13. దండి ఘాటు (మహాత్ములు గలరు), 14. జున్నాఅఖాడా 15. హనుమాన్ ఘాటు : [దాక్షిణాత్యులు విశేషముగ నివసింతురు.] 16. మైసూర్ మహారాజాఘాటు, 17. హరిశ్చంద్రఘాటు : (రోడ్డువసతిగలదు.

ఇచ్చటనే హరిశ్చంద్రుడు పాముకాటుచే మరణించిన తన కుమారుని లోహితాస్యుని దహన మొనరించె నందురు. బీదల శవముల నిచ్చట దహన మొనరింతురు), 18. లీలాఘాటు, 19. విజయనగర్ మహారాజాఘాటు, 20. కేదార్ ఘాటు : (ఇచ్చటి ఆలయము చాల పెద్దది. తెలుగువారు విశేషముగ వచ్చు చుందురు. ఆలయకుడ్యములపైనను, రాళ్ళపైనను, తెలుగు వారి పేర్లు చాల గలవు.) 21. రుక్మాంగదఘాటు, 22. క్షేమే శ్వరఘాటు : (ఇది గుంటూరు కన్యకాపరమేశ్వరీ ధర్మశాలకు సమీపము) 23. మానససరోవరఘాటు, (ఇట శ్రీరామతార కాంధ్రధర్మశాల గలదు.) 24. నారదఘాటు, 25. అన్నపూర్ణా ఘాటు, (ఉచితభోజనము గలదు) 26. సర్వేశ్వరఘాటు, 27. పాండేఘాటు, 28. చౌచట్టి, 29. రాణాఘాటు (ఉదయగిరి), 30. ధర్మాంగ మహారాజఘాటు, 31. మున్షీఘాటు, 32. అహల్యాబాయిఘాటు : [ఇందూర్ మహారాణి అహల్యా బాయిచే నిర్మితము] 33. దశాశ్వమేధఘాటు: [స్నానముల కిది రెండవ ముఖ్యస్థానము. అన్ని ఘట్టములకన్న నిది చాల క్రిక్కిరిసి యుండును. ఇచ్చట బ్రహ్మ పదిఅశ్వమేధము లొనర్చెనట] 34. ప్రయాగఘాటు, 35. ఘోడాఘాటు, 36. మాన్ మందిల్ : [ఇది జయపూర్ మహారాజా నిర్మితము, 1590 లో నిచటిభవనముపై నక్షత్రశాలను (Observatory) నిర్మించిరి. పురాతన ఘట్టము,] 37. త్రిపురభైరవఘాటు, 38. విశాలాక్షీఘాటు, 39. భజనాశ్రమము, [అఖండ సంకీర్తన

జరుగును.] 40. లలితాఘటు : [నేపాల్ మహారాజ నిర్మితము] 41. మణికర్ణికాఘాటు : [ఇచట బిర్లాధర్మశాల గలదు. ఇది స్నానములకు 3వ ప్రధాన స్థానము. అన్నిఘాట్లలో నిది మధ్యగ నున్నది. పరమపవిత్ర మైనది. ఇదియు అహల్యాబాయిచే నిర్మించబడినదే. ఇందు రెండు భాగము లున్నవి. ఒక భాగము స్నానములకు ప్రధానము; రెండవభాగము శవదహనములకు ప్రధానము. మణికర్ణికను మోక్షక్షేత్ర మందురు. మహాదేవుని చెవికుండలము క్రింద పడినదనియు దానిచే మణికర్ణిక యనెడిపేరు సార్థకమనియు నందురు. ప్రతియాత్రికుడు చక్రతీర్థములో స్నానము చేసినతరువాత గంగలో స్నానము చేయును. స్నానమున కొక్కొకరికి 1-25 కట్టవలెను.)42.మాతృలింగేశ్వరఘాటు,43. శింధియాఘాటు: [ఇది నిత్యనూతనముగా సింధు దేశీయులచే బహురమణీయముగ సువిశాలముగ నిర్మించబడినది.] 44. సంకటాఘాటు, (గ్వాలియర్ మహారాజావారిది) 45. కోసలఘాటు, [నాగపూర్ మహారాజావారిది] 46. నయాఘాటు, 47. రామఘాటు, 48. భోర్ఘాటు, 49. బాలాఘాటు, 50. మంగళఘాటు, 51. పంచగంగాఘాటు, [ఇది స్నానములకు 4వ ముఖ్యస్థానము. చిట్టచివరది. 5వ స్నానము వరుణ. ఇది రైల్వేబ్రిడ్జికి అవల గలదు. పంచగంగాఘాటు నొడ్డున బిందుమాధవాలయము గలదు.] 52. దుర్గాఘాటు, 53. బ్రహ్మఘాటు, 54. రాజమందిల్ఘాటు, 55. లాల్ఘాటు: [బిర్లామకాం - పెద్దభవనము గలదు] 56. గాయ్ఘాట్

[దాల్మియాఖాభవనము గలదు.] 57. మాతాఘాటు, 58. త్రిలోచనఘాటు, 59. ఘోలాఘాటు, 60. క్షత్రియఘాట్ 61. ప్రహ్లాదఘాటు, 62. మహిషాసురఘాటు, 63. రాజఘాటు, 64 వరుణాఘాటు, (ఆదికేశవ, జ్ఞానకేశవమందిరములుగలవు

శవదహనదృశ్యములు - మణికర్ణికా ఘట్టములు - కాశి



పంచతీర్థస్నానములు:- 1. అస్సీ, 2. దశాశ్వమేధ 3. వరుణ, 4. పంచగంగ, 5. మణికర్ణిక. గంగలో సూాయిన్ అను నీటిగుట్టములు నీటిపైకి తేలుచు మునుగుచు నుండును.

మాలవ్యాబ్రిడ్జి:- ఇది 1885 లో 48 లక్షలతో నిర్మించ బడినది. $\frac{3}{4}$ మై.పొడవు. రైల్వేకు, బండ్లకు, కార్లకు, మనుష్యులకును ఉపయోగించునట్లు నిర్మించబడినది. ఈబ్రిడ్జి నుండి గంగాతీరమునగల కాశీఘట్టముల వైభవము గాంచ నగును.

కాశీపట్టణమున చూడదగిన ఆలయములు:- 1. దుర్గాలయము: ఇది పట్టణమునకు దక్షిణమున గలదు. దీని సమీపమున గౌరీబాయి ఆలయము గలదు. ముఖద్వారమున కెదురుగా 4 అ. వేదికపై అద్భుతశిల్పముగల 12 స్తంభములమంటపము గలదు. 2. సంకటవిమోచనాలయము: ఇది ప్రసిద్ధాంజనేయాలయము. దీనిని 300 సం॥ క్రింద శ్రీతులసీదాసువారు నిర్మించిరి. ఇది హిందూవిశ్వవిద్యాలయమునకు సమీపమున గలదు. దీనియెదుట ప్రశాంతప్రదేశమున శ్రీరామాలయము గలదు. పౌరులు యాత్రికులు అసంఖ్యాకులుగ వచ్చుచుందురు.

భారతమాత ఆలయము :- ఇది సిటీస్టేషనుకు 2 ఫర్లాంగులు. చాలపెద్దభవనము. అందు భారతదేశపటము మార్బుల్ రాతిపై బాబుశివప్రసాదగుప్తచే సుందరముగ నిర్మించబడినది. 1936 లో గాంధిగారు ప్రారంభోత్సవము గావించిరి.

కాశీహిందూవిశ్వవిద్యాలయము:- ఇది మదనమోహన మాలవ్యాజీవారిచే 1300 ఎకరాలలో 1916లో స్థాపించబడినది. దీనికి బిర్లా ఒక్కడే 15లక్షలు సమర్పించెను. ఇందు సంస్కృతమునకు ప్రాధాన్యము. మాలవ్యా దీనికొఱకు యావద్భారతదేశము సంచారము కావించి, ద్రవ్యము సంపాదించెను. విశ్వవిద్యాలయములో నిర్మింపబడిన విశ్వనాథాలయము దర్శనీయము. ఇది రైల్వేస్టేషనునుండి 4 మైళ్ళదూరము. దీని నిర్మాణమునకు కోటిరూపాయ లయ్యెను. కంటోన్ మెంటు

నుండి బజారుచేరుటకు సిటీబస్సు 0-09 పై. అచ్చటినుండి విశ్వవిద్యాలయమునకు 0-20 పై.

సరస్వతీభవనము:- ఇది క్వీన్సుకళాశాలకు సమీపమున గలదు. సంస్కృతవాఙ్మయమునకు ప్రసిద్ధిచెందినది.

శ్రీరామకృష్ణమిషన్ :- ఇది 1900 సం. స్థాపింపబడినది.

భారతకళాభవనము :- ఇది జనరల్ పోస్టాఫీసున కెదురుగ నున్నది. నగరప్రచారిణీసభ యిందు గలదు. ఇందొకప్రదర్శనశాలయు గలదు. 1920 లో నిది స్థాపింపబడినది.

కాలభైరవ :- ఇది చౌకునుండి నేరుగ 1½ మై. కాలభైరవుడు పోలీసు అధికారివంటివారు. నిత్యము రాత్రివేళ శునకవాహనస్థుడై కాశీనగరముచుట్టు గస్తీతిరుగునని ప్రతీతి.

వసతులు :- టాక్సీలు, రిక్షాలు, జట్కాలు గలవు. అన్నివస్తువులు దొరకును. గుంటూరు కన్యకాపరమేశ్వరీసత్రములో గదికి దినమునకు 1-00 అద్దె గలదు. సత్రము చేరుటకు కంటోన్మెంటు స్టేషనులో దిగి నారద లేక క్షేమేశ్వర ఘాటుకు రిక్షాలో పోవలెను. మెయిన్ రోడ్డులో 'పాడెవాళీ' అనుచోటునుండి ఒకగొందిలోనికి 100 గజములు పోవలెను. అచ్చట దిగి కూలీలచే సామానులు మోయించుకొని సత్రమునకు చేరవలెను. ఇద్దరకు రిక్షా 0-75 పై.

సత్రమునుండి దేవాలయమునకు సులువైనమార్గము :- పాడెవాళి వచ్చి అచ్చట రిక్షా ఎక్కి 'భాస్‌పటక్' వద్ద దిగిన నిద్దరకు రిక్షా 0-25. ఆసందునుండి ఆలయము ఫర్లాంగుండును.

చూడదగినవి :- 1. ఔరంగజేబ్ మాస్కు, 2. జ్ఞానవాపిమసీదు, 3. సందెసార్ కోఠీ, 4. మైదాన్ జన్ పార్కు, 5. విక్టోరియాగార్డెన్స్, 6. విజయనగరప్యాలెస్ (భిహెలుపురావద్ద), 7. కాశీరాజుకోట (గంగకు కుడివైపున), 8. చౌక్ బజారు (పెద్దవ్యాపార కేంద్రము), 9. తత్తేరీబజారు (యిత్తడి సామానులువిశేషము), 10. కబీరుచౌరా(కంటోన్ మెంటుస్టేషనుకు మైలు), 11. లహర్ తారా అను ప్రదేశములోని చెరువునొడ్డుననే కబీరు పసిపిల్లవాడుగ తనతల్లికి లభించెను. 12. కొత్వాలీ (వెనుకభాగమున తులసీదాసు నివాసగృహము గలదు. (గంగాఘాట్ మీాద నున్నది గాదు), 13. స్వామి భాస్కరానందవారి ఆలయము. (దుర్గాలయసమీాపమున) 14. మహారాజాగారిఆలయము, (శిల్పసౌందర్య మసమానము. ఇది మణికర్ణికాఘట్టముకడ నున్నది.) 15. మీారాఘాట్ లో శ్రీస్వామి కరపాత్రజీవారి యాధ్వర్యమున లక్షలవ్యయముతో నూతనవిశ్వనాథాలయము నిర్మింపబడినది.

ముఖ్యమైనతీర్థములు :- 1. జ్ఞానవాపి : (ఔరంగజేబ్ ప్రభృతిహంతకుల కదృశ్యుడై విశ్వనాథు డీబావిలో సన్నిహితుడై యున్న ట్లహల్యాబాయికి దెలుపుటచే యాత్రికులు దీనిని పుష్పములతో నర్చించి తీర్థముపుచ్చుకొందురు)2. అమృతకుండు: ఇందలి జలముల స్వీకరించిన కుష్ఠరోగాదులును నశించునని ప్రతీతి. 3. నాగకుండు, కాశీకర్వాటు : (ఇచ్చట మృతిజెందినవారికి పునర్జన్మ లేదని ప్రతీతి.) కాలకూపము ఇత్యాదులు.

విశాలాక్షీ దేవాలయము :- మీర్ ఘాటుకు సమీపమున గల యొకచిన్న గల్లీలో నీయాలయము గలదు. అతి ప్రాచీనము, గావుననే ప్రధానమైనది; పరమపవిత్రమైనది. విశాలాక్షి లక్ష్మీదేవియే. అందుననే యామె యైశ్వర్య ప్రదాత్రి యని ప్రసిద్ధి. యాత్రికులు విశేషముగ దర్శించి, యాతల్లిని సేవించి, ఆనందించు చుందురు.

స్వామిభాస్కరానంద సమాధిమందిర్

అద్భుతయోగ మహిమలు గల యీ యోగియొక్క సమాధిమందిరము దుర్గాలయమునకు సమీపమున గలదు. ఈ సమాధి చలువరాతితో మహాకర్షకముగ నొక సుందర వనమున నిర్మింపబడినది.

తులసీమానస్ మందిర్ :- 1964 లో దాదాపు 20 లక్షల రూపాయల వ్యయముతో రామ, సీత, విష్ణు, లక్ష్మి, అన్నపూర్ణల ఆలయములు నవీనశిల్పముతో నిర్మింపబడినవి. వీని కుడ్యములమీద తులసీదాసరామాయణ చౌపాయీలు చెక్కబడినవి. ఉద్యానవనమున శివుడు తన జటాజూటమున గంగను ధరించు దృశ్యము గల ఆలయము మిగులదర్శనీయము.

సంస్కృతవిశ్వవిద్యాలయము (Sanskrit University)

పూర్వ మీకళాశాలను క్వీన్సుకాలేజీ అనెడి వారు. ఆ కాలమున దానిని బ్రిటీషువారు నిర్మించిరి. అనేకాపూర్వ గ్రంథములు గల గ్రంథాలయ మిందు గలదు.

## సారనాథ్ (SARNATH)

మార్గము :- (BANARES-AUNRIHAR) ఇచ్చట బౌద్ధ స్తూపములు గలవు. ఇది కాశీనుండి 6మై. దూరము. రానుపోను రిక్షా ఇద్దరకు రు 2/- రిక్షాలో వెళ్ళుట మంచిది. రిక్షావాడే అన్నితావులు చూపును. నడచి చూడ సాధ్య పడదు. లేదా సారన్‌ద్ స్టేషనులో దిగిన సమీపము. ఇది నార్తుఈష్టర్న్‌లైనులో గలదు. గౌతముడు ప్రప్రథమమున నైదుగురు శిష్యులకు బౌద్ధమతబోధ గావించెను. దీనినే ఋషి పట్న మందురు. బౌద్ధు లాక్రమించకపూర్వ మీ ప్రదేశమున ఋషు లాధ్యాత్మికగోష్ఠి చేయుచుండెడివారట. బుద్ధుడు గయలో మహాబోధికిృంద జ్ఞానప్రాప్తుడై పాదచారియై సార నాథుకు చేరెను. దీని ప్రాచీనతను, పవిత్రతను ఫాహియాన్, హుయాన్‌సాంగ్ ప్రభృతు లెంతో ప్రశంసించిరి. 1194 లో కుతుబుద్దీన్ హంతకుడు దీనిని నిర్మూలించెను. దీనినే జింకల అడవి అందురు. నేటికిని జింకలను పెంచు తోట గలదు. బిర్లా ధర్మశాల వాసయోగ్యము.

చూడదగినవి :- 1. చౌఖండీ : ఇది యిటుకరాతితో 100అ.ఎత్తున నిర్మించబడినస్తూపము. దీనిపై పర్షియన్ భాషలో శాసనము గలదు. 2. ప్రధానస్తూపము: ఇది 11వ శతాబ్దము నాటిది. దీనికి పడమరగా అశోక స్తంభము గలదు. 3. ధామెక స్తూపము: ఇది దాదాపు 143అ. ఎత్తుగనున్నది. 93అ. వైవా

రముగల పీఠమునుండి కట్టబడినది. 4. మ్యూజియము: ఇందు శిల్పవైభవమును చాటెడువస్తువు లుంచబడినవి. ఇచటి అశోక చక్రము దర్శనీయము. మ్యూజియము ప్రదేశమునకు 0-15 లు టిక్కెట్టు గలదు. చైనాఆలయము (చైనా దేశీయులది) ఈఆలయము పాలరాతితో అందముగ 1938 లో నిర్మింపబడినది. మూలగంధకుటీ: ఈఆలయము 1932లో ప్రారంభించి 1936లో (A. H. Longlurst) చే నిర్మింపబడెను. ఇందు నాగార్జున స్తూపములో దొరకిన బుద్ధుని దంతము భద్రపరచియున్నది. విదేశముల వారును దానిని దర్శింపవత్తురు. జపాను బౌద్ధ శిల్పి దీని గోడలపై వ్రాసినచిత్రములు దర్శింపదగినవి. 5. మూలగంధకుటీవిహార్: ఇది 1931 లో మహాబోధి సొసైటీ వారిచే నిర్మించబడినది. చైనా, బర్మా, దేశీయాలయములు దీనిసమీపమున గలవు. 6. దిగం

భారతదేశచిహ్నము - సారనాథ్



బర జైన దేవాలయము :- ఇది 11 వ తీర్థంకరుడు శ్రీహంస నాథుని జ్ఞాపకార్థము నిర్మించబడినది.

వ్యాసకాశి:- దీనినే రామనగర్ అందురు. ఇది గంగ కద్దరిని కుడిప్రైపున గలదు. గంగపై బోటులో 2 మై. పోవలెను. కాశీరాజుకోట, మ్యూజియము, శ్రీవేదవ్యాసమహర్షి విగ్రహము దర్శనీయములు.

దుర్గాలయము :- కాశీరాజుకోటనుండి 1½ మై. రోడ్డు గలదు. రిక్షాలు దొరకును.

(పైన) మూలగంధ కుటీవిహార్, (క్రింద) ధేనుక స్తూపము-సారనాథ్





యజ్ఞేశ్వరనాథ్ :- కాశీనుండి చకియావరకు బస్సు గలదు. అక్కడినుండి నైరృతిగా 5 మైళ్ళలో బర్వతప్రదేశ మున యజ్ఞేశ్వరనాథ మహాదేవమందిరము చంద్రప్రభానది కనతిదూరమున గలదు.

దక్షయజ్ఞకుండము:-ఆజ్ మగడ్ జిల్లా, సగడి తాలూకా మహారాజగంజ్ బజారునం దొక బృహత్సరోవరము గలదు. పూర్వ మిచ్చట దక్షప్రజాపతి యజ్ఞ మొనరించెనట. ఈకుండ స్నానము బహుపవిత్రము.

దేవలాస్ :- దీనిపూర్వనామము దేవలార్కము. ఆజ్ మగడ్ జిల్లా యందు మవూశాహాగంజ్ రైల్వేలైనుపై ముహమ్మదాబాదు (MUHAMMADABAD) స్టేషనునుండి యీస్థానము 4 మైళ్ళలో నున్నది. ఇక్కడ ప్రాచీన సూర్యమందిరము గలదు. దీనిని దేవలమహర్షి ప్రతిష్ఠించె నందురు.

సంత ధనశ్యామసమాధి:- ముహమ్మదాబాదు స్టేషను నుండి 4 మై. దక్షిణమున గురాందరీగ్రామమున నీసమాధి గలదు. ఇచట నొకనిర్మలసరోవరము గలదు.

దూర్వాసధామము :- నార్త్ యీష్ట్రన్ రైల్వేలో మవూశాహాగంజి స్టేషనుపై ఖురాసన్‌రోడ్డు స్టేషనునుండి 3 మై. దక్షిణమున నీస్థానము గలదు. ఇక్కడ దూర్వాసముని తపస్సు చేసెనని చెప్పుదురు.

## దామ్‌రాన్ (DAMRAON)

మార్గము :- ఇది మొగల్‌సరాయి - పాట్నామార్గము లోని బుక్సార్ (Buxar) రైల్వేస్టేషనుకు 10 మై. అహల్యా శాపవిమోచన మైన దీస్థలముననే.

## అయోధ్య (AYODHYA)

మార్గము :- కాశీనుండి జఫరాబాద్-ఫైజాబాద్ జంక్షనులమీదుగా అయోధ్య 128 మై. చార్జి 4-84 పై.లు. ఇది నార్తురైల్వేలైనులో నున్నది. స్టేషనునుండి బస్తీ ఒకమైలు. ఇది సరయూతీరస్థము. సరయువు దాటుటకు లాంచీ 0-20. సరయూనదిలో తాబేళ్ళును, అయోధ్యలో కోతులును మెండు. అయోధ్యాఘాట్‌స్టేషనునుండి చూచిన ఆవలిఒడ్డున నున్నస్నానఘట్టములు శోభాయమానముగ గానిపించును. అయోధ్యనిండ సాధువులే పౌరులు. ఇది సప్తమోక్షదాయక పురులలో మొదటిది. ఇచ్చట దాదాపు 100 రామాలయములు గలవు. ఇది 106వ దివ్యదేశము.

వసతులు :- అనేక ధర్మశాలలు గలవు. రిక్షాలు, టాంగాలు, ఎక్కాలు, గలవు.

పూర్వచరిత్ర :- దీనిచరిత్ర తెలియని భారతీయుడుండడు. ఇది శ్రీరామచంద్రునిజన్మభూమి అని స్ఫురణకు రాగానే భారత స్త్రీ పురుషులశరీరములు పులకించును. సీతారామచం

ద్రులశీలసమగ్రతయే భారతదేశనాగరికతకు ప్రబలసాక్ష్యము. మనువునుండి 56వ సూర్యవంశచక్రవర్తి యగు దశరథ మహారాజునకు రాజధానియైన శ్రీరామచంద్రునినాటి అయోధ్య 12 యోజనముల (96 మై.) విస్తీర్ణమైనదైనను, కాలాంతరమున శిథిలమై నామమాత్రావశిష్టము కాగా, విక్రమాదిత్యుడు పరిశోధనగావించి, శ్రీరామచరిత్రకు సంబంధించిన ఆలయస్థలములలో రామకోట, రాజభవనము, నాగేశ్వరనాథాలయము, మహాదేవాలయము, మనిపర్వతము మొదలగువానిని పునరుద్ధరించెనట. రాజపుత్రుల తరువాత మహమ్మదీయులు ప్రభువులై అనేకాలయములను ధ్వంసమొనరించిరి. అయోధ్యనుండి ఫైజాబాద్‌కు తమరాజధానిని మార్చినప్పటినుండి అయోధ్య తలయెత్తి తనశోభను బడయగల్గుచున్నది.

చైనాయాత్రికుడు హుయాన్సాంగు 7–వ శతాబ్దమున అయోధ్యలో 20 బౌద్ధాలయములు, 3000 బౌద్ధసన్యాసులు, గలరని తనగ్రంథములో వ్రాసెను.

చూడతగినవి :– రామజన్మస్థానము : ఇచ్చటనే పుత్రకామేష్టి జరిగెను. పూర్వమిట నొక ఆలయముండగా 1520లో బాబరు దానిని నిర్మూలించి దాని స్తంభాదులతో నొకమసీదు నిర్మించెను. దీనిని గూర్చి హిందూమహమ్మదీయులకు కలహాములేర్పడగా బ్రిటీషువారు మసీదులోపల మహ్మదీయులును, వెలు

ప హిందువులును తమతమకైంకర్యముల జరుపుకొనునట్లు నిర్ణయించిరి. భారతరిపబ్లిక్ ఏర్పడిన తరువాత మసీదులో

సరయూతీరము - అయోధ్య



గూడ రామమందిరము నేర్పరచిరి. 2. హనుమాన్ ఘడీ :- ఇది ప్రధానమైనది. రామచంద్రాలయము - దీనినే రామ్ కోట్ అందురు. ఎత్తున నున్నది. నిరంతరము యాత్రికులు వత్తురు. 3. కనకభవనము :- పైదానికి నైఋతిమూలగ నున్నది. ఇదియే శ్రీరామచంద్రుడు స్వయముగ నివసించిన భవన మందురు. ఇందు బంగారు కిరీటములుగల సీతారాముల విగ్రహములును, బంగారుసింహాసనమును గలవు. 4. సంకట విమోచనహనుమాన్ ఆలయము, 5. రాజమహల్ : శ్రీరాముడు రాజ్యముచేసినచోటు, 6. రాజగద్దె : పట్టాభిషేకము

జరిగినచోటు, 7. కౌసల్యాభవనము, 8. రామాంతఃపురము, 9. ఆనందభవనము, 10. (కైకేయి) కోపగృహము, 11. హారిహారమందిర్, లేక అమావామందిర్ : దీని నిటీవల నిర్మించిరి. రాధాకృష్ణ, రామ, ఆంజనేయాద్యనేకమూర్తుల మందిరములు గలవు. దీనిని రూపకళాజీ కట్టించెను. 12. సరయూమందిర్, 13. నాగేశ్వర్ మందిర్, 14. కాలారామమందిర్ : దీనియందు రామకోటి గలదు. నిత్యపూజ జరుగును. 'శ్రీరామ జయరామ జయజయ రామ' అను నామమును వ్రాయించెదరు. ఇందలి విగ్రహము విక్రమాదిత్యునిచే ప్రతిష్ఠితము. 15. తులసీదాస్ మఠము లేక చౌరా : ఇచ్చట తులసీదాస్ తన రామాయణమును వ్రాసెను. 16. దదూఆజీమహారాజభవనము:- దీనిలో అయోధ్యారాజ్య గ్రంథాలయము గలదు. అయోధ్యలో 'బడేస్థాన్' అను పేరుగల సంస్కృతపాఠశాల గలదు. నిత్యము వేయిమంది విద్యార్థులు విద్యాభ్యాసము గావించెదరు. 17. మణిరాంమందిర్ : దీనినే మణిలాల్ చావునీ అందురు. ఇది 200 సాధువులకు ఆశ్రయము. పాలరాతితో కట్టిన 25 గదులు గలవు. సాధుసేవ అపారము. 18. విజయరాఘవమందిర్: ఇది వైష్ణవ సంప్రదాయసాధువులకుమాత్రమే. బడాచౌనీకి వెళ్ళుమార్గములో విశాలమైన రైదాస్ మందిర్ గలదు. ఇచ్చటినుండి స్టేషను దగ్గర. 18. బాబారఘునాథదాస్ ఛావునీ: ఇది వైష్ణవసాధు లుండుస్థానము. చౌకీదార్ ఉద్యోగియగు రఘునాథబాబా రామకథాశ్రవణతత్పరుడై యుండ

శ్రీరాముడే యాతనికి బదులు చౌకీదారుపని నిర్వహించెనట. 19. స్వర్గద్వార్: శ్రీరాము డిచటనే అవతారమును చాలించెనని చెప్పుదురు. శ్రీరాముడు సరయువులోనికి స్నానార్థము వెళ్లి యదృశ్యుడయ్యెనట. సరయూమధ్యమున నేటికిని ఆస్థలము గలదు. సాయంతనమున యాత్రికు లిచట పిండదానములు చేయుదురు. ఇట సాలగ్రామము లన్నిసైజులలోను గలవు. 20. మణిపర్వత్: ఇచ్చట ఝూలాఉత్సవములు జరుగును. సరయూనది పొడుగున జానకీఘాట్ (అఖండహరినామము గలదు.) రూపకళాఘాట్, పాపవిమోచనఘాటు, రామ్‌ఘాట్ (కాశీలో మణికర్ణికవంటిది) లక్ష్మణఘాట్ మొదలగు ఘట్టము లెన్నో గలవు. 21. నందిగ్రామ్: అయోధ్యనుండి 14 మై. భరతు డిచ్చటనే రామపాదుకల నుంచి, పరిపాలన చేసెను. 22. ఫైదాబాదులో ప్రభుత్వమువా రేనుగులతో వ్యవసాయము చేయుచున్న వ్యవసాయక్షేత్రము గలదు.

☞ అయోధ్యనుండి సరయువును స్టీమ్‌లాంచిలో దాటి ఆవలిఒడ్డున గల ఈస్టిండియారైల్వేలో గల లక్కర్‌మండి స్టేషనుమీదుగా గోరక్‌పూర్ చేరి, అచటినుండి గయకు పోవచ్చును. ఇట్లు ప్రయాణము చేయువారు ముందుగనే ప్రయాగ, కాశీక్షేత్రముల దర్శించవలెను.

## మఘర (MAGHAR)

మార్గము :- ఇది ఖలీలాబాద్‌నుండి 5 మై. ప్రక్క స్టేషను. ఇచ్చట భక్తకబీర్‌సమాధి గలదు. ఈయన హిందూ మహమ్మదీయులచే ఆరాధించబడిన భక్తమహానుభావుడు.

## గోరఖ్ పూర్ (GORAKHPUR)

మార్గము:- ఇది మఘర్ నుండి 16మై. రైల్వేజంక్షన్ స్టేషను. ఇది నార్తుయీస్టరన్ రైల్వే కేంద్రస్థానము. 'ఇది బాబా ఘోరక్ నాథ్ వారి సమాధి'. ఆలయములకు ప్రసిద్ధి. గోరక్ నాథాలయమునుబట్టి ఈపట్టణమున కీనామ మేర్పడినది.

గీతాప్రెస్:- ఇది రైల్వేస్టేషనునుండి 2మై.లో గలదు. ఇది ఒక మతప్రిచారకసంస్థ. వీరు 'కల్యాణ్' అనునొక హిందీ మాసపత్రికయు, 'కల్యాణకల్పతరు' వనునొక యింగ్లీషుమాస పత్రికయు, భగవద్గీతా రామాయణాద్యనే కాధ్యాత్మిక గ్రంథ ములను ప్రచురించి భారతదేశమున మహోజ్వలప్రచారము గావించుచున్నారు. ఈసంస్థకు ప్రధానులు శ్రీహనుమాన్ ప్రసాద్ పోద్దార్, శ్రీజయదయాల్ గోయంకగార్లు. వారి త్యాగము, ధార్మికబుద్ధి, మతాభిమానము, నిష్కామసేవాభి లాష వర్ణనాతీతము. వీ రీసంస్థను 1921 లో ప్రారంభించిరి. స్టేషను నుండి రిక్షాలు, టాంగాలు లభించును.

ఉత్సవము:- గీతాజయంతి ప్రధాన మైనది. మార్గశిర శుక్లత్రయోదశి ఉత్సవారంభము.

మహాపారినిర్వాణ:-గోరఖ్ పూర్ న కీశాన్యముగ 35మై. చక్కని మోటారురోడ్డు మార్గములో కాసియా (KASIA) అనుచోట బుద్ధుడు తన 80వ యేట సాలవృక్షవనములో క్రీ. పూ. 487 B. C. మే నెలలో నిట నిర్వాణమునొందెను.

ఈప్రదేశము కాశీనుండి తిన్నగ 112మై. దీనినే 'కుశినగర్' అందురు. ఈస్థానమున అశోకుడు 240 B. C. లో నొక గొప్ప స్తూపము నిర్మించెను. U. P. గవర్నమెంటుబస్సులు గలవు.

చూడదగినవి :- 1. బుద్ధవిగ్రహము - ఇది బుద్ధుడు మహాబోధివృక్షముక్రింద జ్ఞానోదయము గాంచి నప్పుడు కూర్చుండిన దృశ్యమును బోలియున్నది. 2. దేవిస్థాన్ లేక రమాభార్ తిలా :- ఇది హిరణ్యావతీ నదీతీరమున గలదు. ఇచ్చోటనే 'ముక్తిబంధన్' విహార్ గలదు. 3. అనిరుద్ధ: ఈ గ్రామ సమీపమున 500 చ. అ. విస్తీర్ణముగల యొక యిటుకలస్తూపము కట్టబడియున్నది. 5. బిర్లాధర్మశాల : ఇందులో రమణీయ బౌద్ధాలయముగూడ బిర్లాచే నిర్మించబడినది.

## రుమ్మిన్‌దేయి (RUMMINDEI)

మార్గము:- ముందుగా గోరక్‌పూర్-గోండా లూపు లైనులో ఆనందనగర్ జంక్షన్ మీదుగా నౌతన్వాజంక్షన్ చేరవలెను. మొత్తము 51 మై. 1-94 చార్జియగును. లుమ్బిని వనము. (Lumbini Garden) నౌతన్వాస్టేషనునుండి తూర్పుగా 10 మైళ్ళ దూరము. రుమ్మిన్ దేయిని చేరుటకు సీలూవు లైనులోగల నౌగర్ (Nowgarh) అనురైల్వేస్టేషనునుండి ఉత్తరముగా 21మైళ్ళు. కొన్నిసీజన్లలో బస్సులు తిరుగుచుండును. 21మైళ్ళలో 16మైళ్ళు భారతభూమిలోను, 5మై. నేపాల్ స్టేటులోను గలవు. కాన బుద్ధునిజన్మభూమి నేపాలులో గలదు.

ఈప్రయాణము గుఱ్ఱములమీద ప్రయాసతో చేయవలెను. ఇది సిద్ధార్థుని (గౌతమబుద్ధుని) జన్మభూమి. ఈభూమిని ఆసియా లోని నాల్గుప్రధానస్థానములలో నొకటిగ భావింతురు. ఈపట్టణమునకు ఉత్తరముగనొక మైలుదూరములో ఘుంఘీ(Ghunghi) నది నేపాలుసరిహద్దును భారతదేశమునుండి వేఱుచేయుచున్నది.

గౌతమబుద్ధుని జన్మభూమిపై 1896 లో పురావస్తు శాఖవారొకస్తంభమును గనుగొనిరి. దీని నశోకుడు నిర్మించి నట్లు తెలుపుదురు. దీనినిగూర్చి 7వ శతాబ్దమున వచ్చిన చైనాయాత్రికుడు హ్యూయాన్ త్సాంగ్ తనగ్రంథములో వర్ణించెను. అశోకుడీ లుమ్బినీవనతపాసీలు నీబౌద్ధమఠమున కిచ్చి వేసెనట. ఇచ్చోట మాయాదేవ్యాలయము గలదు.

గౌతముడు భూమిమీద పడినచోట నేర్పడినబావిలోని నీటిని బవిత్రముగ నెంచి నేటికిని యాత్రికులు పానమొనరించుచుందురు. ఇచ్చోటనే పూర్వము కపిలవస్తురాజ్యము విస్తరించియుండెననియు జెప్పుదురు. ఇది శాక్యరాజులకు రాజధానినగరమై యేడుప్రాకారములతో విలసిల్లెనట.

## బలరామ్‌పూర్

ఇటకు 4 మైళ్ళలో ఇకౌన అనుప్రదేశమున బుద్ధుడు తనయాధ్యాత్మిక శక్తివలన 500 మంది యంధులకు దృష్టిని గలిగించెనని చైనావారి గ్రంథములవలన విదితమౌను.

## తులసీపూర్ (TULSIPUR)

నౌతన్వానుండి తిరిగి ఆనందమీదుగా లూపులైనులో తులసీపూర్ చేరవలయును. మొత్తము 87 మై. రు. 2-75 చార్జీ. ఇచ్చటికి కొద్దిదూరమున దేవీపట్నము గలదు. ఇది కర్ణుని స్థానమని చాల ప్రసిద్ధి జెందినది.

## శ్రావస్తి (SRAVASTI)

మార్గము :- నేడు దీనికి శాహెత్-మాహెత్ అనగా తలక్రిందులైన (Topsyturvy town) నగరమని అర్థము. చక్కనిబాట గలదు. బలరామ్‌పూర్ నుండి 7 మై. మోటారు మార్గము గలదు. ఇది తులసీపూర్ నుండి 9 మై. బుద్ధుడు B.C. 487 నుండి B.C. 567 వరకు స్వయముగ 9 సంవత్సరము లిచ్చోట నివసించెనట. దీనిని బౌద్ధులు పవిత్రముగ నెంచుదురు.

## సోనెపూర్ (SONEPORE) లేక హరిహరక్షేత్రము

మార్గము:- బలరామ్‌పూర్ నుండి తిరిగి గోరఖ్‌పూర్, చుప్రా, సవాన్ జంక్షనుమీదుగా సోనేపూర్ చేరవలెను. ఇచ్చట శ్రీరామచంద్రుడు హరిహరనాథాలయము నిర్మించెనని చెప్పుదురు. ఇది గంగా గండకీసంగమస్థానము. యాత్రికులు వేలకొలది కార్తికపూర్ణిమకు వత్తురు. ఈఆలయమునకు సమీపమున 'హరిహరక్షేత్రమేలా' అనుపేరుతో నొకపెద్దసంత యేర్పాటగును. ఈసంత దాదాపు 10 చ. మై. విస్తీర్ణమున

నుండును. లక్షలకొలది యాత్రికులు వత్తురు. ఈ సంత 15 దినము లుండును. ఇచ్చట జరుగుపశువులసంత ప్రపంచము లోనికెల్ల పెద్దది. వేలకొలది ఏనుగులు, గుఱ్ఱములు, ఒంటెలు, గొఱ్ఱెలు అమ్మకమునకు వచ్చును. ఈదృశ్యము గాంచ మహా నందముగ నుండును సోనేపూర్ రైల్వేస్టేషను ప్లాటుఫారము ప్రపంచములోనివానికెల్ల పెద్దది.

## పాట్నా (PATNA)

మార్గము:- బల్‌రామ్‌పూర్ నుండి గొండా (Gonda), బాంకుసకాపూర్, గోరక్‌పూర్, భట్నీ, సావన్, చుప్రా, సోన్‌పూర్, దిఘూఘాట్ జంక్షన్మీదుగా పాట్నా చేరవలెను. దిఘూఘాట్ గంగ దాటవలెను. ఈవలకి చేరి(పడవలలో)పాట్నా చేరవలెను. 254 మై. ఇది గంగాతీరమున సోన్‌నదీసంగమస్థల మున నున్నది. ఇది హౌరా-ఢిల్లీ మెయిన్‌లైన్‌లో గలదు. పాట్నాసిటీస్టేషనుకు, జంక్షన్‌స్టేషన్లకు మధ్య 6మై. ఈనగరము గంగాతీరమున 8 మై. పొడుగున అలంకరింపబడియున్నది.

వసతులు:- జిల్లాబోర్డుడాక్‌బంగాళా గలదు. టాక్సీలు, బస్సులు గలవు. మూడుసత్రములు గలవు. నగరమును చూచి వచ్చుటకు బస్సు గలదు. చార్జి రు. 2-00 లు. ఇందు 25 మంది యాత్రికులకు అవకాశ ముండును. ఇది ప్రతి ఆదివారము టూరిస్టు ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌నుండి (Mazharul Haque Path)నుండి ఉ.గం. 8 బయలుదేరి సాయంతనము గం. 3 తిరిగి

వచ్చును. అనుభవముగల గైడు ఉండి అన్నింటిని గూర్చి చెప్పును. బస్సులో దర్శించుప్రదేశములు:- మార్టైయస్ మెమోరియల్ (Martyrs' Memorial) రాజభవన్, సదాకత్ ఆశ్రమము గోల్ ఘూర్, పాట్నామ్యూజియము, ప్రాచీన పాటలీపురము, శిక్కుగురువైన గోవిందుశింగు జన్మమందిరమైన హరిమందిర్, మరియు జలాన్ మ్యూజియము.

పూర్వచరిత్ర:- చంద్రగుప్తుడు పాటలీపుత్ర మనియు, మెగస్తనీస్ పాలిభోత్రా (Palibothra) అనియు, మహమ్మదీయులు అజీమాబాద్ అనియు నేటిపాట్నాను బిలిచిరి. దీనినే మన వాయుపురాణమున 'కుసుమపుర' మనిరి. చంద్రగుప్తుడు, అశోకుడు దీనినే రాజధానిగ నేర్పఱచుకొనిరి. గ్రీకురాయబారి మెగస్తనీస్ చంద్రగుప్తునిదర్బారునకు గ్రీస్ నుండి రాయబారిగ బి.సి. 300లో వచ్చినది ఈపాటలీపుత్రమునకే. మెగస్తనీసు గ్రంథమున దీనివైశాల్యము 24 మైళ్ళనియు, చుట్టు పెద్దకోట గోడలు గలవనియు, 570 గోపురములతో, 64 ద్వారములతో శోభాయమానముగ నున్నదనియు వర్ణించెను. నేడిది బీహారునకు రాజధానిగ నున్నది.

చూడదగినవి:- 1784లో వారన్ హేస్టింగ్సుచే నిర్మింపబడిన [90 అ. ఎత్తు, 420 అ. కైవారముగల] పురాతన ధాన్యపుకొట్లు గొప్పభవనము, దీనిమీద 'గోలా' (Whispering Gallery) గలదు. గ్రంథాలయబాగ్. హార్డింగ్ మెమోరియల్

పార్కు, విదనజార్జి మెమోరియల్, బవార్ పౌఖర్ పార్కు, మ్యూజియం, శిక్కుల హరిమందిర్-శిక్కుమతగురువగు గురు గోవిందశింగు జన్మస్థానము [క్రీ॥ శ॥ 1666.]

సదాకత్ ఆశ్రమము

ఇచ్చటనే భారత ప్రథమ ప్రసిడెంట్ రాజేంద్రబాబు నిర్యాణము చెందినది. ఈఆశ్రమము ప్రశాంతవాతావరణమున నెలకొల్పబడినది. ఆశ్రమ ప్రదర్శనశాలయందు రాజేంద్రబాబు వారికోటు, వారు వాడిన అనేకవస్తువులు, రాష్ట్రపతిగా నున్న కాలములో వారికి బహూకరించిన వస్తువులు ఉంచబడినవి. దర్శింపదగినవి.

## నలంద (NALANDA)

మార్గము:- ఇది భక్తియార్‌పూర్-రాజ్‌గిర్ లైట్ రైల్వేలో భక్తియార్‌పూరుకు 25 మైళ్ళు. రాజ్‌గిర్‌నుండి యగుచో 7 మైళ్ళు. నలంద అనుస్టేషనుగూడ గలదు.

నలంద బౌద్ధయుగమున గొప్పప్రఖ్యాతి వహించిననగరము. బుద్ధుడీప్రదేశమును పలుమార్లు దర్శించినట్లు చరిత్ర వలన దెలియుచున్నది. ఇచ్చట లభించిన శాసనములను, శిల్పములను, వ్రాతలను బట్టిచూడ నలంద 5వ శతాబ్దమునుండి 12వ శతాబ్దిచివరవరకు మహౌన్నత్యమున నుండినట్లు తెలియుచున్నది. ఇది ఇప్పుడు 'బార్‌గోన్' అనుపేర నొక సాధారణ గ్రామముగ నున్నది.

నలంద విశ్వవిద్యాలయశిథిలములు



వసతులు:- రాజ్‌గిర్ వద్ద దిగిన అనేక ధర్మశాలలు గలవు. శిథిలములవద్ద మ్యూజియమువద్ద ముందుగ తెలిపిన వసతి యేర్పాటు చేయుదురు.

చైనాయాత్రికుడు హుయాన్‌సాంగ్ ఇట కొంతకాల ముండెను. ఆయన ఇట పదివేలమంది బౌద్ధసన్యాసులు, విద్యార్థులు నుండిరనియు హర్షుడు మొదలైన ప్రభువులు దీనిని శ్రద్ధతో పోషించుచుండి రనియు వ్రాసిరి. ఇత్‌సింగ్ (It-sing) మరియొక చైనాయాత్రికుడు తనగ్రంథమున నలందపోషణకు 200 గ్రామములు జాగీరులు ప్రభువులొసంగినట్లు, వాని ఆదాయముచే బౌద్ధభిక్షువులు పోషింపబడుచుండినట్లును వర్ణించెను.

## రాజగృహ లేక రాజగిర్

మార్గము:- ఇది భక్తియార్ పూర్ - రాజగిరి లైటు రైల్వేలోనిది. గయనుండి 103 మై. పాట్నానుండి భక్తియార్ పూర్, (Kiul) రైల్-లక్కీ-షరాయి జంక్షన్ సమీపముగా చేరవలె.

ఇది హిందూ, మహమ్మదీయు, బౌద్ధ, జైన యాత్రా స్థలము. ఇది కొండలనడుమ గలదు; గాన దీనికి 'గిరివ్రజ' మనియు నామాంతరము గలదు. జరాసంధుని రాజధాని యిచ్చటిదే. రామాయణమున దీనినే 'వసుమతి' యనియు, మహాభారతమున 'గిరివ్రిజ' మనియు బేర్కొనబడియున్నది. ఇది పాట్నాకు 62 మై. బీహార్‌కు 13 మై. దూరము.

దీనినే బౌద్ధులు రాజగిర్ లేక రాజగృహ అని వారి గ్రంథములందు గుర్తించిరి. మగధచక్రవర్తుల కనేకశతాబ్దులిది రాజధానిగ నుండి యుండుటచేతను, రాజసౌధము లుండుటచేతను 'రాజగృహ' అని నామ ముదయించినది. రాజధానిని పాటలీపుత్రమునకు మార్చినతరువాత రాజగృహవిలువ తగ్గినది. ఇచ్చట గడ్డి విశేషముగా బెరుగుటచే 'కుషనగర్' అనియు బౌద్ధులు వ్యవహరించెడివారు.

ఈనగరము వైభద్రి, వరాహ, వృషభ, ఋషిగిరి, చైత్యక యనునైదుశిఖరములచేత జుట్టబడియున్నదని మహాభారతమున గలదు. వాని ప్రస్తుతనామములు వైభద్రి, విపుల, రత్న, ఛాతా, శైల, ఉద్య, సోన.

ఈనగరము సరస్వతి, బాణగంగానదుల మధ్యమున నున్నది. జరాసంధునిరాజ్యము వైభద్రి, రత్నాచలముల మధ్య నుండెడిదట. సోనపర్వత ప్రాంతమున జరాసంధుడు ఓడించినరాజులను కారాగారమం దుంచెనని గుర్తించబడినది.

హిందువులు వేడినీటిధారల స్నానార్థము విశేషముగ యాత్రికు వచ్చుచుందురు. సరస్వతీనదితీరమున రెండువైపు లను, వైభద్రిపర్వతము దిగువభాగమున నేడు వేడినీటిబుగ్గలు, విపులపర్వతమునొద్ద నాలు వేడినీటియూటలు గలవు.

శృంగిఋషికుండునొద్దున మహమ్మదీయసాధువు కొన్ని దినము లుపవాసదీక్షలో నుండెనట. అందువలన దానిని 'మఖాడుమ్ కుం' డని పిలుతురు.

బుద్ధునికాలమున నీనగరమును బింబిసారుడు పాలించె నట. ఈరాజధాని నగరమునకు 96 ద్వారము లుండెడివని చెప్పు దురు. ఇతని కుమారు డజాతశత్రువు పాటలీపుత్రమును నిర్మించి రాజగృహమునుండి రాజధాని నచ్చటకు మార్చెను.

బుద్ధు డిచ్చోట తనమతమును బోధించెను. కృష్ణశిల అనుగుహలో బింబిసారు డశోకుని గలిసెను. సప్తవర్ణగుహలో బుద్ధనిర్వాణానంతరము బౌద్ధసభికులు మొదటిసభ గావించిరని వారిగ్రంథములలో గలదు. అజాతశత్రు విచ్చట బౌద్ధస్తూ పము నిర్మించెను.

ఇది జైనులకును యాత్రాస్థలమే. వారి 24వ తీర్థంకరు డిట నొకసంవత్సర ముండెనట. 20వ తీర్థంకరుడు రాజగృ

హాలో జన్మించెనట. అందుచేత జైనులీకొండలపైన విశేష ముగ జైనాలయములు నిర్మించిరి.

ఇట్లు సర్వులకు యాత్రాస్థలమైన యీపవిత్రక్షేత్రము దర్శించి ఆనందింతురుగాక!

ఇది సరస్వతీనదీతీరమున గలదు. దీనినే జరాసంధుని రాజధాని యందురు. ఇచ్చట నెన్నో కుండ్లు గలవు. కొన్నిటిలో వేడినీటిధారలు, కొన్నిటిలో చలినీటిధారలు గలవు. సరస్వతీ నదినే కొంతదూరము పోయినతరువాత వైతరణి అందురు. మఱికొంత తరువాత సాలగ్రామనది యందురు.

సోనబండార్ గుహ:- ఇచ్చట సరస్వతి, గోదావరి (రాజమండ్రివద్దనున్న గోదావరి కాదు.) సంగమము గలదు. ఇచ్చట నొకపర్వతముపై సోమనాథ్, సిద్ధనాథ్ అను శివక్షేత్రములు గలవు. ఎక్కుడు హెచ్చు.

సోనెబ్రిడ్జి:- ఇది మొగల్‌సరాయినుండి గయకు వచ్చు మార్గములో సోననదిపై బ్రహ్మాండమైన రైల్వేబ్రిడ్జి. భారత దేశములోనికెల్ల యీరైల్వేబ్రిడ్జి పెద్దది.

సోనేబ్యారేజి పొడవు 4616 అ. భారతదేశములోని కెల్ల పొడవైన బ్యారేజి. 14 కోట్లరూపాయల వ్యయముతో నిర్మింపబడినది. 1962 ప్రారంభింపబడి 65 నవంబరున పూర్తి గావింపబడినది.

## వైశాలి

వైశాలి బహుశతాబ్దులనుండి ప్రసిద్ధిచెందిన నగరము. నేడీప్రదేశముననే అది 'బసర్హా' (Basarh) అనెడి పట్టణముగ నుత్తరబీహార్ రాష్ట్రమున, ముజఫర్ పూర్ జిల్లాలో నున్నది.

ఇది జైన 24వ తీర్థంకరులజన్మస్థానముగ ప్రసిద్ధి నొందినది. విశాలచక్రవర్తిచే బరిపాలింపబడినదిగాన వైశాలి యను పేరు గలిగెను. బుద్ధుడీనగరమును బలుమారు దర్శించెను. ఈనగరము వేలకొలది రాజభవనములను దాదాపు రెండు లక్షల జనసంఖ్యను గలిగియుండెనట.

అశోకుడిట నొకస్తూపమును నిర్మించెను. చైనాయాత్రికులీనగరమును దర్శించి దానివైభవమును వ్రాసిరి.

## ముద్గరపురము (మాంఘిర్) - (MONGHYR)

రాజగృహమునుండి మాంఘీర్ స్టేషన్‌లో దిగవలెను. ఇది హౌరానుండి 288 మై. దూరము. ఇట ముద్గరముని తప మొనర్చుటచే దీనికీ పేరు కలిగెను. ఇది బీహారురాష్ట్రమున నొకజిల్లా ముఖ్యస్థానము. ఇది గంగకు బ్రాక్తీరమున గలదు. ఇది సముద్రమట్టమునకు 134 అ. ఎత్తు. ఇది యారోగ్యకరమైన ప్రదేశము.

సీతాకుండము:- ముంగేర్ స్టేషనునుండి 5 మై. సీతాకుండమను వేడినీటికుండు గలదు. మరి 3 చన్నీటికుండ్లుగూడ గలవు.

ఇట మాఘమాసమున గొప్పయుత్సవము జరుగును. మొగార్ చరిత్రప్రసక్తియు గలదు. మీర్జాఖాసీమ్ బ్రిటీషువారి పురోగమనమును నిరోధించుట కిటకు 3 మై. దూరమున 'దుకాని నుల్లా' వద్ద నొకపెద్దవంతెనను ధ్వంసమొనర్చెను. దీనిగుర్తులు నేటికిని గాంచనగును.

ఇటకు 5 మై. లో చండీమందిరము గలదు. ఈమందిర స్థలపురాణము విశేషముగ జెప్పుదురు. కర్ణుడీదేవి యనుగ్రహమున నే దినమునకు 10 వీసెలబంగారము నొందెనట.

## గయ (పితృగయ) (GAYA)

మార్గము:- గయ పాట్నానుండి 46 మై. ఈస్టరన్ రైల్వే లైనులో గలదు. ఇది గయాజిల్లాకు ముఖ్యపట్టణము. గయ నాల్గురైళ్ళ కలియుజంక్షను; రు 1-73 చార్జి. ఇందు నిత్యము వేలకొలదియాత్రికులు శ్రాద్ధములు పెట్టుటకు వచ్చుచుందురు. ఇది ఫల్గునీనదీతీరము. నది యెండిపోయినను అంతర్వాహినిగ ప్రవహించును. (లోగడ మాతృగయను దర్శించితిమి.)

వసతులు :- టాంగాలు, రిక్షాలు, ధర్మశాలలు గలవు.

గయావర్జనము :- విష్ణుపాదమువద్దగాని అక్షయవటము వద్దగాని యాత్రికులు ఫల, శాకవర్జనము గావింతురు. పండాలీకార్యమును మంత్రయుక్తముగ జేయించెదరు. దీనికి రూ. 1-25 రేటు,

ప్రాతగయ, క్రొత్తగయ, అని గయ రెండుభాగములుగ నున్నది. క్రొత్తగయను సాహెబ్‌గంజ్ అందురు. క్రొత్త గయలో రైల్వేస్టేషను, కొత్వాలీఠాణా, పెద్దపోష్టాఫీసు, ఆఫీసులు, ధర్మశాలలు, స్కూళ్ళు, మొదలైనవి గలవు.

ప్రాతగయలో గయావాల్స్ (పండాలు) గృహములు, ఆలయములు, పుణ్యతీర్థములు గలవు. ఇచ్చటి పండాలను గయావళీ లందురు.

విష్ణుపాదాలయము :- ఈఆలయము స్టేషనుకు 1½ మై. దూరమున ప్రాతగయలో నున్న ఫల్గునీ, మధుసేర్వానదుల సంగమువద్ద నున్నది. ఈవిష్ణుపాదము 13 అం. ఇచ్చట విష్ణుభగవానుడు తనకుడిపాదముతో గజ అనురాక్షసుని హతమార్చెను.

సభామందిర్ విశాలమైనది. దీనిమధ్య పెద్దగంట వ్రేలాడుచుండును. దీనికి తూర్పున హనుమాన్‌విగ్రహము గలదు. పుష్పము లమ్ముచోట గదాధరభగవానుని ఆలయము గలదు.

అర్చన రేట్లు:- సంకల్పము 1-25, అష్టోత్తరశతనామార్చన 3-50, సహస్రనామార్చన 5-50, అభిషేకము రూ. 7-50.

గదాధరభగవాన్ ఆలయము:- ఇది గదాధర్ ఘాట్‌లో గలదు. ఈఆలయములో గదాధరుడు చతుర్భుజరూపమున విరాజిల్లును. ఇట్టి మూర్తిని మరియెచ్చటను కనుగొనజాలము.

చూడదగినవి :- సూర్యకుండు : ఇది దేవుఘాట్‌లో నున్నది. పెద్దకోనేరు. ఇందు మూడుతీర్థము లున్నవి. ఇచ్చట

పిండములు వేయుదురు. ఈకుండుకు పశ్చిమమున చతుర్భుజములు గల సూర్యభగవాన్ గలదు. కృష్ణద్వారక : ఇది సూర్యకుండుకు వాయవ్యమున గలదు. ఇచ్చట కృష్ణాలయము గలదు. త్రిజోగినాథ్ : ఇది నారదగంజ్ ఘాట్‌కు సమీపమున మహల్లా భవానీఘాట్‌లో గలదు. ఉత్తరమానస్ : ఇది ఒక కొలను. ప్రాతగయకు ఉత్తరముగా మైలు దూరము. ఇచ్చట గూడ పిండములు వేయుదురు. వైర్‌లెస్ స్టేషన్ (Wireless Station) నగరమునకు 8 మై.లో గలదు. విమానాశ్రయము 6 మై.లో గలదు. సీతకుండు, రామగయ, రామశిలాపర్వతము. భాగేశ్వరీదేవి ఆలయము : సంస్కృత కళాశాల, అక్షయవటము :- ఇది విష్ణుపాద బ్రహ్మయోని పర్వతముల మధ్య గలదు. ఇచ్చటగూడ పిండములు వేయుదురు. గయా శ్రాద్ధములు పూర్తిఅయినతరువాత చివర కీప్రదేశమున శ్రాద్ధములు చేయుదురు. అక్షయవటము త్రేతాయుగమునుండి యున్నదట. గయావళులీవృక్షముక్రిందనే పితృకర్మలు గావింపజేయుదురు. మంగళగౌరి :- ఇది అష్టాదశ శక్తిపీఠములలో 13వ పీఠము. బ్రహ్మయోని - మాతృయోని - ఇత్యాదులు.

## కకోలాట్ జలపాతము

ఇది గోవిందపూర్‌కు సమీపమున 'నవాదహ' (Nawadh) అనుచోట గలదు. చాల ఎత్తునుండి పడుచుండును. అనేక ప్రాంతములనుండి యాత్రికులు చూడ వచ్చుచుందురు.

## బుద్ధగయ

గయనుండి బుద్ధగయ 7 మైళ్ళు. చక్కనిరోడ్డు గలదు. బండ్లు, రిక్షాలు, బస్సులు గలవు. ఇచ్చటి ఆలయములు భూగర్భమున దిబ్బలవలె నుండగా, 1881 లో గవర్నమెంటు వారిచే పైకి తీయబడినవి. ఇచ్చటగూడ హిందువులు మహాబోధి వృక్షము (రావిచెట్టు) క్రింద పిండములు వేయుదురు. బుద్ధగయనే బోధగయ, సంబోధి, మహాబోధి అనియు నందురు.

వసతులు:- బౌద్ధవిశ్రాంతిగృహము గలదు. బీదలకు సాధువులకు నిచ్చటి మహాంతు సదావర్తి నిచ్చెదరు.

జగన్నాథమందిరము:- ఇది అహల్యాబాయిచే నిర్మింపబడెను. ఇచటి నిరంజన నదివద్ద పిండదానము చేయుదురు.

గుహాలు:-ఇవి అతిప్రాచీనములై గయనుండి 12మై. లో 25గ. పొడవు, 6గ. వెడల్పు గల్గియున్నవి. అశోక నిర్మితములు.

## జహ్నుముని ఆశ్రమము

ఇది భాగల్‌పూర్‌కు 13 మై. దూరమున గల సుల్తాన్ గంజ్ (Sultangunge) స్టేషనుకు సమీపము. ఇట నొకశివాలయము గంగాతీరమున గలదు. ఇట నుండెడి బైజుభక్తుడు గంగాజలమును భక్తితో గొనిపోయి వైద్యనాథస్వామి కభిషేక మొనర్చెనట. అందుచే నాక్షేత్రము వైద్యనాథక్షేత్రమయ్యెనని ప్రతీతి. ఇచ్చటనే పూర్వము జహ్నుముని ఆశ్రమముండెడిదని చెప్పుదురు.

## బారాబార్ పర్వతము

ఈ పర్వతమును జేర బేలా (BELA) రైల్వేస్టేషను చేరవలెను. ఇది గయాస్టేషనునుండి 12 మై. దూరమున తూర్పురైలుమార్గమున గలదు.

ఈ పర్వతముపై గల యెత్తైనశిఖరమున సిద్ధేశ్వరమహాదేవునాలయము బారారాజాచే నిర్మితమైనది. ఇట 'అనంత చతుర్దశి' ఉత్సవ మత్యద్భుతముగా జరుగును. నలుమూలల నుండి యాత్రికులు వత్తురు. ఇట గల లింగమును రాత్రిలం దర్చింతురు. ఈపర్వతము దిగువభాగమున 'నాత్ ఘర్' అను పేరుతో నేడుగుహాలు గ ల వు. అందు మూడుగుహాలు పూర్తిగా తొలవబడి యద్భుతాశ్చర్యమును గొల్పువెరుగును గడలిగియున్నవి. నాల్గవగుహా యసంపూర్తిగా నున్నది. మిగిలిన మూడుగుహాలు నాగార్జునగిరి యనబడుపర్వతసమీపమున నే గలవు. పాతాళగంగ యనునది పీనిసమీపముగ బ్రవహించును. ఇట నెంతో యెత్తై యాశ్చర్యము గలిగించు బుద్ధవిగ్రహము గలదు.

## హజారీబాగ్ (HAZARIBAGH)

మార్గము:– గయనుండి 77 మై. ఇది బీహార్ స్టేటులో ప్రసిద్ధిచెందిన చల్లనిప్రదేశము. ఇది సముద్రమట్టమునకు 2000 అ. ఎత్తు. ఇటనుండి 42 మై. బస్సులో పోయి హజారీబాగ్ చేరనగును. ఇట నొకశిఖరము 2817 అ. ఎత్తున మనోహరముగ నుండును.

## పరేశ్‌నాథ్ (PARESNATH)

మార్గము :- పరేశ్ నాథ్ హజారీబాగ్‌నుండి 17 మై. ఇది బీహారులో నున్న జైన క్షేత్రము. ఇది స్టేషనునుండి 12 మై. ఈస్టర్న్ రైల్వే. 4,479 అ. యెత్తున నొకశిఖరముపై నిర్మింపబడినది. ఈ శిఖరముపై 24 జైనాలయములు గలవు.

## రాంచీ (RANCHI)

మార్గము:- పరేశ్ నాథ్‌నుండి గోమోహాజంక్షన్ చేరి, అటనుండి బాల్ కాకానా లైనులో 30 మైళ్ళలోనున్న బొకారో నుండి 30 మై. రైలుప్రయాణము చేసిన రాంచీరోడ్డుస్టేషను చేరనగును. అటనుండి రాంచీటౌనుకు బస్సులు గలవు. సెలవులలో కలకత్తానుండి నేరుగ రైళ్ళిచటికి వచ్చుచుండును.

ఇది బీహార్ హిల్ స్టేషన్ (వేసవిమకాము.) కలకత్తా నుండి ఒకరాత్రి ప్రయాణముచేసిన రాంచీ చేరనగును. చివరి భాగములో న్యారోగేజిమీాద రైలు పోవును. ఇచ్చట మోటారుప్రయాణ మద్భుతము. స్టేషనుకు 3 మైళ్ళలో రాంచీ కొండ గలదు. ఇటనుండి 30 మై.లో హుంద్రూ జలపాతమును, 4 మై. లో జోహ్నా జలపాతమును, రవీంద్రు నాకర్షించిన 'మోరాబది' పర్వతములును మార్గమున గలవు.

## ధాన్‌బాద్ (DHANBAD)

మార్గము - రాంచీనుండి రాంచీరోడ్డుస్టేషను చేరి అటనుండి గోమోహాజంక్షనువరకు తిరిగివచ్చి, ఇటనుండి 18 మై.

గాంధియో కార్డులైనులో పోవలెను. ఇది కలకత్తానుండి 161 మైళ్ళు. ఇచ్చటకు 15 మై. దూరమున సింద్రీ (SINDRI) వద్ద ఎరువుల (FERTILISERS FACTORY) యు, 9. మై. దూరమున దిగ్వాడీ (DIGWADIH) వద్ద నొక (FUEL RESEARCH INSTITUTE) ను గలవు.

ఇది ఝూరియా (JHARIA) బొగ్గుగనులవారి రైల్వే యెగుమతిస్థానము. స్టేషనునుండి 2 మై.లో INDIAN SCHOOL OF MINES AND GEOLOGY గలదు. ఇట్టిది భారతదేశమున మరెచ్చటను లేదు.

## చిత్తరంజన్ (CHITTA RANJAN)

మార్గము:- ధాన్ బాద్ స్టేషనునుండి సీతారాంపూర్ జంక్షన్ 31 మై. అటనుండి చిత్తరంజన్ స్టేషను 10 మై. ఇది మొగల్ సరాయి-హౌరా మెయిన్ లైనులో గలదు.

ఇది బీహార్ సరిహద్దున పశ్చిమ బెంగాల్‌లో చేరినది. అసన్ సోల్ (ASANSOL) జంక్షన్‌నుండి 15 మై. దేశబంధు చిత్తరంజన్ దాస్ పేరిట నిర్మింపబడిన చిన్న స్టేషను నేడు రైల్వే కర్మాగారములతో మహానగరమైనది. ఇచ్చట స్థాపించిన కర్మాగారయంత్రములు ఆసియాలోనే కెల్ల పెద్దవని చెప్పవచ్చును. ఇట రైలు ఇంజన్లు తయారగును. వారమున కొక రైలు ఇంజను తయారగునట.

## వైద్యనాథధామ్ (BAIDYANATHDHAM)

మార్గము :- చిత్తరంజన్ స్టేషనునుండి 5 మైళ్ళలోని మధుపూర్ జంక్షనునుండి జసిధిజంక్షన్‌లో (Jasidhi) దిగిన, అట

నుండి 4 మైళ్ళలో వైద్యనాథధామ్‌స్టేషను చేరనగును. ఈస్టేష నునే దేవోఘుర్ (Deoghur) అనియు నందురు.

ఇది ద్వాదశజ్యోతిర్లింగములలో 11 వది. ఇచ్చట 22 ప్రధానాలయములు గలవు. అందు వైద్యనాథస్వామిఆలయము అతిముఖ్యమైనది. ఇచటి 11 అం. ల లింగముశిరస్సుపై రావణుని బొటనవ్రేలి నొక్కు గలదు. గంగాభిషేకార్థము లక్షల కొలది యాత్రికులు వచ్చెదరు.

వసతులు:- జసిఢీవద్ద పండాలు కలియుదురు. ధర్మశాలలు గలవు. ఇచ్చటి జలవాయువు, శివగంగాస్నానము కుష్ఠరోగమును పోగొట్టును. బొంబాయి, కలకత్తాధనికు లనేకు లిచట భవనములు నిర్మించుకొని నివసించుచున్నారు.

దర్శనీయాలయములు :- 1. శివగంగ, 2. భగవతీ జగదంబ, 3. బైజుభక్త మందిరము.

వేడినీటి బుగ్గలు

తూర్పురైల్వేలోగల సూరి (SURI) నగరమునకు 10 మై. దూరమున బక్రేశ్వర్ (BAKRESWAR) అనుగ్రామమున నెన్నో వేడినీటిబుగ్గలు గలవు. కలకత్తానుండి అసన్‌సోల్ మీాదుగా సూరినగరము 150 మై. ఇన్ని వేడినీటి బుగ్గలు ఒకేచోట నుండుట భారతదేశమున మరెచ్చటను లేవు.

ఇటగల శివాలయము, తెల్లని పద్మములు యాత్రికుల నాకర్షించును.

అందు పాపహార అను వేడినీటిబుగ్గ 100 గ. పొడవు, 15 గ. వెడల్పు, 4 అడుగుల లోతు గలిగి, 67° వేడిమితో నుండును. ఇట్లనేకములు గలవు.

వీనిలో స్నానమాడిన అనేకవ్యాధులు మటుమాయ మగునని జనశ్రుతి. ఇవి నిరంతరము ప్రవహించుచు నేయుండును.

బక్రేశ్వర్‌లో నొకచిన్న ధర్మశాల గలదు. సౌకర్యము లకు యాత్రికులు తిరిగి సూరినగరమునకు రావలెను.

ప్రభుత్వమువారీప్రదేశమును వసతిరక్షణములతో అభివృద్ధిచేయు టుచితము.

## శాంతినికేతన్

మార్గము :- వైద్యనాథధామ్‌నుండి వెనుకకు సీతాపూర్ జంక్షన్‌వరకు వచ్చి, ఓండల్ (ONDAL) సెయింతాయ్ (SAINTHAI) జంక్షనులమీాదుగా, ఖాన (KHANA)సెయింతాయ్ జంక్షనులమధ్యగల బోల్‌పూర్ (BOLPUR )స్టేషనులో దిగిన శాంతినికేతనము చేరనగును. కలకత్తానుండి 130 మైళ్ళు దూరము. ఇచ్చట 50'' వర్షపాతము, 70° మొదలు 100 డిగ్రీల ఫారన్‌హీట్‌గలదు. ఇది 'విశ్వభారతి'అను స్థానిక విశ్వవిద్యాలయము (Residential University-Visva Bharati.)

వసతులు :- శాంతిని కేతనములో విశ్వభారతి అధికారులచే అతిథిగృహము నడుపబడుచున్నది. స్టేషనుసమీపమున ధర్మశాలయు నున్నది. విశ్వకవి శ్రీరవీంద్రనాథ్‌టాగూర్‌చే 1921లో స్థాపింపబడిన విశ్వభారతీకళాశాల గలదు. శాంతిని కేతనము దాదా పౌక చదరపుమైలు విస్తీర్ణముగల ప్రదేశము.

చూడదగినవి:- ఛతింతోలా (Chhatimtola) ప్రార్థనాలయము, గ్రంథాలయము, వినయభవన్, స్త్రీభవన్, కళాభవన్, సంగీతభవన్, సాలవృక్షవనము, చేతిపరిశ్రమల కర్మాగారములు. ఇచ్చట విద్యార్థులు నానా దేశములనుండి వచ్చి పక్షుల కిలకిలారావములలోను, సెలయేళ్ళ ప్రశాంతప్రవాహముల చెంతను, వృక్షమూలములయందును గూర్చుండి ప్రకృతి విద్యాభ్యాసము చేయుచుందురు.

1951లో విశ్వభారతీ విశ్వవిద్యాలయము శాసనసభవారి బిల్లులో కేంద్రవిశ్వవిద్యాలయముగ ఆమోదించబడి భారత గవర్నమెంటువారిచే నడుపబడుచున్నది. దీనికి శ్రీజవహర్‌లాల్ నెహరూ అధ్యక్షుడు, మొదటి ఛాన్సలర్‌గను, టాగూరు కుమారుడు శ్రీరతీంద్రనాథ్‌టాగూర్ వైస్‌ఛాన్సలర్‌గను నియమింపబడిరి.

## దుముర్దహ (DUMURDAHA)

ఇది బండెల్‌నుండి 9 మై. రైల్వేస్టేషను. హౌరా నుండి బండెల్ 25 మై. ఇచటికి సమీపమున శ్రీరామాశ్రీ

మము గలదు. ఇది పశ్చిమ బెంగాల్‌లో ప్రసిద్ధినొందిన శ్రీ సీతారాందాస్ ఓంకార్‌నాథ్‌గారి ఆశ్రమము. వీరు గొప్పమహిమోపేతులు. వీరి శిష్యకోటి బ్రహ్మానందముతో సంకీర్తనము జేయుదురు. శ్రీవారు మూడుపర్యాయములు గుంటూరు శ్రీరామనామక్షేత్రమునకు విజయము చేసిరి. వారు గ్రామగ్రామమున భగవన్నామసంకీర్తనము గావించి అపరగౌరాంగు లనుప్రసిద్ధి నొందిరి. వీరికి పూరీలోను ఓంకారేశ్వరములోను మరి అనేక ప్రాంతములలోను ఆశ్రమము లున్నవి.

శ్రీసీతారాందాస్ ఓంకారనాథ్‌జీ



## నవద్వీపధామము (NABADWIP DHAM)

మార్గము :- ఇది దుమూర్దహానుండి 32 మై. ఈస్టర్న్ రైల్వేలో నొకస్టేషను. ఇది హౌరా-బారహార్వా లూపు లైనులో గలదు. ఇది శ్రీ శ్రీ నామావతారమూర్తులగు శ్రీగౌరాంగ, లేక చైతన్య మహాప్రభువుయొక్క జన్మస్థానము. దాదాపు లక్ష జనసంఖ్య గలది. ఇది ఒకప్పుడు లక్ష్మణసేన్

యొక్క రాజధానినగరముగ నుండెను. ఈయనయే బెంగాలున చిట్టచివరి హిందూపరిపాలకుడు. నవద్వీపము సంస్కృత పాండిత్యమునకు ప్రఖ్యాతము. సర్వదార్శనికపండితప్రకాండులు గలరు. నేడు భాగీరథిపై గల ఘాట్లన్నియు శిథిలావస్థలోనున్నవి.

గౌరాంగదేవుడు 1485 లో ఫాల్గునశుద్ధ పూర్ణిమనాడవతరించిరి. వంగదేశీయు లీపూర్ణిమనే హోలీపండుగ అనియు డోలాపూర్ణిమ యనియు నందురు. బాల్యప్రభృతి యావజ్జీవము ప్రయాణసౌకర్యము లేని 16 వ శతాబ్ది ప్రారంభమున శ్రీప్రభువువారు పాదచారులై భారతదేశము నాల్గుమూలలు శ్రీకృష్ణభగవన్నామసంకీర్తనము చేయుచు తన్మయులై నృత్యమొనరించుచు ప్రచారప్రబోధము లొనరించుచు 48వ యేటనే (1533) నిర్యాణమందిరి.

వసతులు:- గుఱ్ఱపుసార్టుబండ్లు గలవు. స్టేషనునుండి 1½మై. పండాలు, ధర్మశాలలు మెండు.

చూడదగినవి:- భాగీరథి, మహాప్రభు (గౌరాంగుని) జన్మస్థానము, (శ్రీ) వాసుగృహము, సువర్ణ గౌరాంగ, రాధాకృష్ణమందిరము, రాధాకృష్ణభాగ్, మణిపూర్‌లోని నందకుమార్ మందిరము, నిత్యసంకీర్తన మందిరము.

భజనాశ్రమము:- ఇచ్చట నిత్యము 1000 నుండి 3000 వరకు భక్తజనులచే రాత్రిపగలు తెంపులేకుండ భగవన్నామ

సంకీర్తన జరుగుచుండును. ఇది గీతాప్రెస్సువారి పరిపాలనలో నున్నది. సంకీర్తనపరులకు భోజనసదుపాయము గలదు.

శ్రీవాసుగృహము:- గౌరాంగమహాప్రభువు ప్రథమమున సంకీర్తనగావించిన స్థానము- ఇచట గౌరాంగచరిత్రను తెలుపు నట్టి మట్టివిగ్రహములు వయఃక్రమమున నమర్చబడియున్నవి.

ఉపాశ్రమము :- ఇది స్టేషను కొక మైలుదూరము. రిక్షాలు, టాంగాలు, గలవు. ఉపామాయి బలరామకృష్ణులను యశోదవలె వాత్సల్యభక్తితో సేవించి తరించిన భక్తురాలు. కృష్ణజన్మాష్టమి వైభవముతో గావింపబడును.

## కెన్దులి (KENDULI)

ఇది 'గీతగోవింద' మను సంస్కృతాష్టపదులు రచించిన ప్రఖ్యాతభక్తకవి యగుజయదేవుని జన్మస్థానము. ఇది పశ్చిమబెంగాలులో భీరుభూమి యనుజిల్లాలో అజయనదీతీరమున గలదు. జయదేవకవి గౌరవార్థ మేటేట మాఘూమావాస్యకు గొప్పయుత్సవము గావించెదరు. దాదాపు 50 వేలు యాత్రికులు వచ్చి సేవించుచుందురు.

## మాయాపూర్

మార్గము:- ఇది భాగీరథికి ఆవలియొడ్డున గలదు. కలకత్తాలో సియాల్డా (SEALDAH) అనుస్టేషనులో రైలెక్కి-నను నవద్వీపధామ్ స్టేషనులో దిగవచ్చును. గౌడియామఠస్థులు

మాయాపూర్ ను గౌరాంగజన్మస్థాన మందురు. కలకత్తానుండి నవద్వీపధామ్ 90 మై. కనుచూపుమేరవరకు సస్యములు, ఫల వృక్షములు, తోటలు, ఆనందమును గూర్చుచుండును. నిరంతరము యాత్రికులు వచ్చుచుందురు. నవద్వీపమునుండి తిరిగి బండేల్ చేరి తారకేశ్వరము వెళ్ళవలెను.

## తారకేశ్వరము (TARAKESWAR)

మార్గము :- బండేల్ నుండి షోరాఫూలి జంక్షన్ మీదుగా తారకేశ్వరస్టేషను చేరనగును. మొత్తము 30 మై. కలకత్తానుండి 34 మై. ఇది బ్రాంచిలైను చివరిస్టేషను. స్టేషను నుండి ఆలయము 4 ఫర్లాంగు లుండును. తారకేశ్వరదర్శనార్థము యాత్రికులు వేనవేలు వత్తురు. ముఖ్యముగ వ్యాధిగ్రస్తులు వచ్చి సేవలుచేయుదురు. రోగనివారణమునకు గుఱియైన స్వామి.

## కలకత్తా (CALCUTTA)

మార్గము:- తారకేశ్వర్ నుండి హౌరా 34 మై. ఇట నుండి నిత్యము నేరుగ హౌరాకు పదిబండ్లు పోవును.

ఇది హుగ్లీనదీతీరమున ఎడమప్రైపుగ నున్నది. ఈనది కావలియొడ్డున హౌరా యనునొక పట్టణము దినదినాభివృద్ధి నొందుచున్నది. హౌరా యీస్టిండియన్ రైల్వే తుదిస్టేషను. కలకత్తా హౌరాలను కలుపుచు హుగ్లీనదిపై నొక బ్రహ్మాండ

1. కిడ్డర్ పూర్ డక్సు 2. హుగ్లీ నదిదృశ్యము



మైన రోడ్డువంతెన (మధ్య స్తంభములు లేకుండ) Cantilever Bridge గలదు. ఈరోడ్డుపై బస్సులు, ట్రాములు, మనుష్యులు వేరు వేరుగ పోవుచున్నవి. కలకత్తా ప్రపంచములో నున్న అతిసమ్మర్దమైన (Busiest) విమానాశ్రయములలో నొకటి. ప్రపంచ జాతులవా రందఱు నిట నివసించుచుందురు. హౌరాబ్రిడ్జి 1874 లో నిర్మించబడినది. దీనిపొడవు 1528 అడుగులు.

వసతులు :- గవర్నమెంటు నిర్ణయించిన రేట్ల ప్రకారము చిన్నకార్లు లభించును.

1) పెద్ద లగ్జరీకార్లు మైలుకు రూ. 1 లేక గంటకు రూ 5. మినిమం చార్జీ రు 20, వెయిటింగు చార్జీ గంటకు రు 5.

2) హిందూస్థాన్ అంబాసిడర్ కారు, మైలుకు రు 1 లేక గంటకు రు 3, మినిమమ్ చార్జి రు 12, వెయిటింగు చార్జి గంటకు రు 3.

కలకత్తానగరము చూచివచ్చుటకు 15 మై. ప్రయాణమునకు టిక్కెట్టు రు 5. ఈ బస్సుకు టిక్కెట్లు టూరిస్టుబీరో, 3/2 డల్‌హౌసీ స్క్వేయర్, యీస్టుకలకత్తా-1. లభించును.

(పైన) విక్టోరియా మెమోరియల్
(క్రింద) జైన ఆలయము





ఇందులో విక్టోరియా మెమోరియల్, ఇండియన్ మ్యూజియం, జూలాజికల్ గార్డెన్సు, నేషనల్ లైబ్రరీ, లూబెరు మఠము, దక్షిణేశ్వరము, జెయిన్ దేవాలయము, రవీంద్రనాథ టాగూర్ నివాస గృహము దర్శింపనగును.

చూడదగినవి :- విక్టోరియా మెమోరియల్; మైదాన్

అనెడి ప్రదేశములో మధ్యనున్నది. ఇది నగరములోని అందమైనవానిలో నొకటి. 1921 సంవత్సరములో దీని నిర్మాణమునకు 76 లక్షలు వ్యయమైనదట. ఇందొక మ్యూజియమున హిందూదేశ చరిత్రకు సంబంధించిన చిత్రములు, శిల్పములు, డాక్యుమెంట్లు మొదలగునవి నిండియున్నవి. శుక్రవారముతప్ప అన్నిదినములలో దర్శింపనగును. సోమవారము మూయబడియుండును. ఈ మైదానమున చక్కని ఉద్యానవనమును, 7వ ఎడ్వర్డుచక్రవర్తి మెమోరియల్ ఆర్చి, విక్టోరియారాణి కంచువిగ్రహము, టుర్కి ష్‌గన్, లార్డుకర్జన్ విగ్రహము గలవు.

బిర్లా ప్లానటోరియం : ఇది కలకత్తా రాకెట్‌క్లబ్బునకు సమీపమున అనగా ప్రఖ్యాతమైన విక్టోరియా మెమోరియల్‌కు ఎదుట గలదు. ఇది 1962లో రూ 2.3 మిలియన్ల రూపాయల వ్యయముతో భారతదేశములోనికెల్ల నిదొక్కటే నిర్మాణమైనది. ఇందు 500 ప్రేక్షకులు కూర్చుండు వసతి గలదు.

ఇట ఒకగంటకాలములో సూర్యాస్తమయము, సూర్యోదయములు, నక్షత్రమండల గమనము మొదలగు అద్భుతములు గాంచనగును. తప్పక చూడదగినవి.

చలువరాతి రాజభవనము :- (The Marble Palace) ఇది కలకత్తా ములిఖీవంశస్థులకు చెందినది. ఇది చోరేబాగన్‌లో ముక్తారాంబాబూవీధిలో నున్నది. దీనిని నిత్యము దర్శించుటకు

వీలుగ నుంచెదరు. చార్జి లేదు. అద్భుతశిల్పచాతుర్యమును చూపు విగ్రహములు గలవు. హైకోర్టు దర్శనీయము.

జైనదేవాలయము :- యాత్రికు లీయాలయమును చూడ మఱువరాదు. ఇది లోయర్ సర్క్యులర్ రోడ్డులో గలదు. 1807లో హిందూశిల్పముతో నిర్మితము. ఇందు సరోవరము, పుష్పవనము మొదలైనవి గలవు.

ఇండియన్ మ్యూజియం :- దీనినే 'జాదూగ్రహ్' (JAD GARH) అందురు. మైదానుకెదుట చౌరంగీలోనున్నది.

జూలాజికల్ గార్డెన్సు :- ఇది కలకత్తా రేస్‌కోర్సు కెదుట నున్నది. ఇందు 'జూ' (Zoo) గలదు. ఇందు చిత్రవిచి

హైకోర్టు భవనములు



నఖోడామసీదు - కలకత్తా.



త్రిములైన పశుపక్షులకు స్వాభావిక పరివేశములను కల్పించి స్వేచ్ఛగ విహరించునటుల చేసిరి.

కాళీఘాట్ ఆలయము :- ఈ కాళికాలయము ఆలీ పూరునందు గలదు. హౌరానుండి 5 మై. ఇది యెప్పుడును యాత్రికులతో క్రిక్కిరిసియుండును. ఈ దేవిని దర్శింప భారత దేశము నలుమూలలనుండి వత్తురు. చైత్ర, ఆశ్వయుజ నవ రాత్రములలో మహోత్సవము జరుగును. 52 శక్తిపీఠములలో నిది యొకటి.

కలకత్తా చీకటికొట్టు (Black Hole of Culcutta) ఇది డల్‌హౌసీస్క్వాయిర్‌లో గలదు. దీనికథ సర్వవిదితమేగదా.

కాళీఘాట్ ఆలయము * దక్షిణేశ్వర ఆలయము



విలియమ్‌ఫోర్టు :- ఇది హుగ్లీనదీతీరమున 1781 లో నిర్మించబడినది. యుద్ధములో వశపరచుకొన్న తుపాకు లిందు భద్రపరచబడినవి.

ఈడెన్‌గార్డెన్సు :- 1856లో నిర్మించబడిన బర్మావారి ఆలయ మీపార్కులో గలదు. రేస్‌కోర్సు (Race Course) :- డల్‌హౌసీస్క్వాయిర్ - దానిలోనిసరస్సు, వనములు, టౌన్ హాల్, ఇంపీరియల్ లైబ్రరీ.

కలకత్తా పరిసరములలో చూడదగినవి :- బొటానికల్ గార్డెన్సు:- ఇవి సిబ్‌పూర్‌లో హుగ్లీనదికి పశ్చిమతీరమున గలవు. కారులోగాని, బోటుమీదగాని చేరనగును. బోటుకు రూ. 0-75 చార్జి. బస్సులో హౌరాబ్రిడ్జిమీదుగా హౌరా వెళ్లి అచ్చటినుండి గార్డెన్సు చేరనగును. ఇందు నానాలతా పుష్పవృక్షజాతులు కనులపండువుగ నుండును.

డైమండుహార్బరు :- ఇది రైలుమీ 37 మై. దూరములో నున్నది. హుగ్లీనుండి వచ్చుచు పోవుచుండు స్టీమర్లు ఈహార్బరుగుండ పోవును. మనోహరముగ నుండును.

డమ్‌డమ్‌విమానాశ్రయము:- ఇది కలకత్తా కేడుమైళ్ళ దూరములో నున్నది. ఇది రైల్వేకూడలి. మోటారుమీదను చేరవచ్చును. ప్రపంచములోని పెద్ద విమానాశ్రయములలో నిది యొకటిగ పేరు గాంచినది.

బేలూరు:- ఇది హౌరానుండి 4 మై. రైల్వే స్టేషను. ఇది నదీతీరమున గలదు. శ్రీరామకృష్ణ మఠమువారి మిషను గలదు. సులువుగ హౌరానుండి నెం. 54 బాలీ బస్సులో 0-15 చార్జీతో చేరనగును.

ఇది శ్రీరామకృష్ణ మఠమునకు ప్రధాన కేంద్రము. భారతదేశమునను, విదేశములలోను రామకృష్ణామఠమువారు అపారమైనమానవసేవ మాధవసేవగా నిర్వహించుచున్నారు. ఈ మఠస్థాపకులు శ్రీవివేకానందస్వామివారు. ఒకప్పుడు పాడు పడిన శ్మశానవాటికలోని గృహమునందు స్థాపించిన ఈ సంస్థ యీనాడు ఖండఖండాంతరములలో అద్భుతసౌధములు గలిగి శాఖోపశాఖలుగ ఆధ్యాత్మికవిజ్ఞానమును వెదజల్లుచు విఖ్యాత మైనది. విద్యాజ్ఞానాదులతో పాటు, రోగపీడితాది ప్రజాసామా న్యమునకు సేవాకార్యములు గావించు నిట్టిసంస్థ మఱియొకటి యెందును గానరాదు. మరియు లమూల్యగ్రంథముల నాయా ప్రాంతీయభాషలలో ప్రచురించి విజ్ఞానప్రచార మొనరించు చున్నారు. ఈ పట్టణమున శ్రీ శారదామణిదేవి ఆలయాదు లెన్నో గలవు.

దక్షిణేశ్వరము:- ఇది బేలూరుమఠమునుండి దూర ముగ గంగ కద్దరిని పెద్ద గోపురములతో గాన్పించుచుండును. నెం. 54 బస్సులోనే వెళ్ళి ఆబస్సు టర్మినస్ అగుబాలీఖాల్ (Bali Khal) నుండి విల్లింగ్డన్‌బ్రిడ్జిమీదుగా గంగను దాటిన

ఆవలియొడ్డున నే దక్షిణేశ్వరము గలదు. ఇది మహాప్రశాంత ముగ నుండును. రాణీరాస్‌మణి నిర్మించిన ఆలయము చాల పెద్దది. అందు రాధాకృష్ణాలయము, కాళీఆలయము, శివాలయములు ముఖ్యములు. శ్రీరామకృష్ణపరమహంస నివసించిన గృహము, వారు వాడినవస్తువులు ఒకగదియందు పవిత్రముగ నున్నవి. శారదాదేవివారిగదియు అట్లేయున్నది. కొద్దిదూరములో పరమహంసవారు ధ్యానసమాధిలో నున్నతావగు పంచవటీ వృక్షచ్ఛాయలు, గంగాతరంగశీకరశీతలాల్పవాయువులు చిత్తప్రశాంతిని కూర్చును.

యోగోడామఠము లేక యోగోడాసత్సంగసొసైటీ:- ఇది 1939 లో దక్షిణేశ్వరములోనే స్థాపితమైనది. వీరి ముఖ్యాశయము ఆత్మను క్రియాయోగముచే ఉత్తమస్థితికి గొనిపోవుటే.

దక్షిణేశ్వరఘాట్



వీరికి పాశ్చాత్య దేశములలో వందలకొలది మఠములు గలవు. వీరి గ్రంథము లెన్నో భాషలలో ముద్రింపబడినవి.

యోగోదామతము

పరమహంస యోగానందవారు గొప్ప తపశ్శక్తులు గల వారు. వీ రాంగ్లవిద్యాభ్యాసము గావించిరి. వీరు 1920 లో పాశ్చాత్య దేశముల కేగి యటనుండి అమెరికాలో కాలిఫోర్ని యాలో లాస్ ఏంజల్సునందు 'Self Realization Fellowship' సంస్థను నెలకొల్పి దానికి యావత్పాశ్చాత్య దేశములలో శాఖ లేర్పఱచి, మహత్తరమైన యాధ్యాత్మిక ప్రచార మొనర్చుచున్నారు. శ్రీ యోగానందుల నపరక్రీస్తుప్రభువే యని వారెంతగనో యారాధించుచున్నారు. వీ రనేక గ్రంథములను, పత్రికలను, ప్రార్థనామందిరములను నడుపుచున్నారు. 29 సం॥ల నుండి Self Realization Magazine ద్వైమాసపత్రికను అమెరికానుండి వెలువరించుచున్నారు.

వీరి 'Autobiography of a Yogi' అను శ్రీ పరమహంస యోగానందులవారి జీవితకథ యావత్ప్రపంచమున ప్రశంసాపాత్రమై నానాభాషలలో ననేక పర్యాయములు ముద్రితమైనది.

వీరు కాలిఫోర్నియాలో లాస్ ఏంజిల్సులో 1952 మార్చి 7వ తేదీన సిద్ధిపొందిరి. వీరిమరణానంతరము వీరిశరీరచ్ఛాయ, ముఖవర్చస్సు దేదీప్యమానముగ కొన్నివారములవరకు ప్రకా

శించినది. (దుర్వాసన కలుగ లేదు.) అమెరికా వైద్యవేత్త లీశవ కాంతి కాశ్చర్యపడి వారి శక్తినిగూర్చి యనేక పత్రికలలో బ్రకటించిరి.

అమెరికామఠమునకు 'సోదరి దయా' నేడు సర్వాధికారి ణిగ బనిచేయుచున్నది.

గాడియామిషన్:- శ్రీకృష్ణ చైతన్య మహాప్రభువువారి సంప్రదాయమును ప్రచార మొనరించుమఠము. బెంగాలులో నిది శాఖోపశాఖలుగ నామసంకీర్తనము, భక్తిప్రచారమును జేయుచున్నది. దీని కేంద్రస్థానము 16 A కాళీప్రసాద్ చక్రవర్తి వీధి, భాగ్ బజార్, కలకత్తా 3-గొప్పఆలయము, మఠము దర్శనీయము. యావద్భారతమున దాదాపు 32 బ్రాంచీలు గలవు. లండన్‌లో నొకశాఖయు గలదు. 16 వ శతాబ్దమున మొదట శ్రీ జీవగోస్వామివా రొక సంఘమును స్థాపించిరి. శ్రీ రూప గోస్వామివారు మొదటి అధ్యక్షులు. ఆ సంస్థయే 1886 లో శ్రీ శ్రీ ఠాగూర్ భక్తివినోబావారిచే 'గాడియామిషన్' అని వ్యవహరింపబడుచున్నది.

గాడియామిషన్ (రిజిష్టర్డు):-ఇది శ్రీ గౌరాంగమహాప్రభు సంప్రదాయానుసారము భాగవత ప్రామాణ్యముతో సంకీర్తనయే ప్రధానముగ నొప్పుసంస్థ. 1893లో స్థాపితము.

మార్గము:- హౌరా స్టేషనుకు పశ్చిమముగ 3½ మై. గంగాపశ్చిమతీరమున గలదు. స్టేషనునుండి హారిసన్ రోడ్డుకు

పోవు బస్సులో వెళ్ళి చిత్తపూర్ కార్నర్‌లో దిగి, అటనుండి 5A బస్సులో బాగ్‌బజారులో దిగి ఫర్లాంగు నడచిన గౌడియా మిషన్ చేరగలము.

మందిర్:-చక్కని కృష్ణమందిరము, గౌరాంగుని విగ్రహములు గలవు. భక్తిశ్రద్ధలతో అర్చన గావింతురు.

మందిర దర్శన వేళలు:- ఉ 5-0 నుండి 11-30, సా.3-30నుండి 9-30 వరకు. శ్రీకృష్ణజయంతి, గౌరుజయంతి, అన్నకూట్ ఉత్సవము, గురుపూజామహోత్సవములకు హెచ్చుగ భక్తులు వత్తురు. గౌరాంగ, నిత్యానందప్రభువుచే పవిత్రమైనస్థానము లెన్నో గలవు.

## భాగల్‌పూర్ (BHAGALPUR)

కలకత్తానుండి 265 మైళ్ళ దూరమున యీస్ట్రన్ రైల్వేలో గలస్టేషను. సముద్రమట్టమునకు 157అడుగులయెత్తు. లక్షపైగా జనాభా గలనగరము. ఇది గంగాతీరస్థము. ఇది పరదాలు, తివాచీలు, బ్లాంకెట్లు, సిల్కులనేతకు ప్రఖ్యాతము. స్టేషనునుండి 3 మై. లో నొక జైనఆలయము గలదు. జైన్ యాత్రికులు విశేషముగా వత్తురు. ఇటనుండి 4 మై. లో బౌద్ధకేంద్రమగు చందనాగోర్ గలదు. ఇటనుండి 14 మై. దూరమున సుల్తాన్‌గంజ్ అనుచోట ప్రఖ్యాత గోపీనాథాలయము గలదు. ఇది గంగనడుమ నున్న రాతిగుట్టపై నిర్మితము.

## గంగాసాగర్

**మార్గము :-** కలకత్తానుండిగాని హౌరానుండిగాని డైమండ్ హార్బరువరకు రైలుమీద వెళ్ళవచ్చును. అచ్చటి నుండి స్టీమర్‌పై పోయిన గంగాసాగర సంగమస్థానమును చేర వగును. మాఘమాసములో మకరసంక్రాంతిసమయమున మేళా (ఉత్సవము) జరుగును. ఆసమయమున సాధువులు, సన్న్యాసులు, గృహస్థులు విశేషముగ వత్తురు. సాధువులకు స్టీమరు భోజనవసతులు కలకత్తాసేట్లు ఏర్పాటుచేయుదురు. స్టీమర్లలో కూర్చుండుటకు ముందే యాత్రికులు భోజనసామగ్రి, మంచి నీరు వస్త్రాలు సిద్ధముగ నుంచుకొనవలెను. మార్గములో రెండుమూడు స్థలములలో స్టీమరు ఆగి తరువాత గంగాసాగర్ చేరును. ఇచ్చట నొకమంచినీటి సరోవరము గలదు.

ఆదినాథక్షేత్రము:- ఇది సముద్రతీరమున నున్నది. ఇది అష్టాదశశక్తిపీఠములలో 14-వ స్థానము గలది.

## అగ్రద్వీపము

ఇది భాగీరథీనదియందొకద్వీపము. పశ్చిమబెంగాలులో నాడియాజిల్లాయందు బెత్తూయదహారీ (BETHUADAHARI) రైల్వేస్టేషను (తూర్పురైల్వే) నుండి 8 మై. దూరమునను, కలకత్తానుండి 79 మైళ్ళలోను, ప్లాసీస్టేషనునుండి 14 మై.దూరమునను నిది కలదు.

శ్రీనామావతారమూర్తియైన శ్రీచైతన్యమహాప్రభువు వారిశిష్యులైన శ్రీఘోష్‌ఠాగూర్ వారిట గొంతకాల ముండి శ్రీగోపీనాథ్ అను శ్రీకృష్ణాలయమును నిర్మించిరి. శ్రీఠాగూర్‌గారు గొప్పభక్తులు. వారి జ్ఞాపకార్థ మేటేట మార్చి నెలలో గొప్పయుత్సవ మీగోపీనాథాలయమున జరుగును. యాత్రికులు, ఠాగూరుగారి యభిమానులు విశేషముగ వత్తురు. స్టేషనుకడ నెల్ల వసతులు గలవు.

## ప్లాసీ (PLASSEY)

మార్గము :- ఇది చరిత్రాత్మకమైన ప్రదేశము. కలకత్తానుండి 93 మై. ప్రత్యేకముగ వెళ్ళవలెను. ఇది సురాజుద్దౌలా క్లైవుచే నోడిపోయిన స్థానము. ఈయుద్ధము 1757 లో జూన్ 23 తేదీన జరిగినది. ఇటనుండి 5మై.లో సురాజుద్దౌలా జనరల్ యొక్క సమాధి ఫరీద్‌పూర్‌లో గాంచనగును.

## టిటాఘర్

ఇది కలకత్తానుండి బాన్‌పూర్ వెళ్ళుమార్గమున గల రైల్వేస్టేషను. కలకత్తానుండి 13మై. భారతదేశమున హెచ్చుగ రకరకములకాగితము తయారుచేయు మిల్లులలో నిది గొప్పది.

## ఖరగ్‌పూర్ (KHARGPUR)

మార్గము:-హౌరానుండి నేరుగ ఖరగ్‌పూర్ 72 మై. రూ 2-50 చార్జి. ఇది రైల్వే వ్యాగన్లు, క్యారేజీలు, తయారు చేయు పెద్ద కర్మాగారము. ఇది పెద్ద రైల్వేకూడలి.

## దాన్తన్ (DANTAN)

మార్గము:- ఇది బుక్నార్ నుండి 10 మై. ఈష్టర్న్ రైల్వేలో గలదు. హౌరా-వాల్తేరుమార్గము. ధర్మశాలలు గలవు. స్టేషనునుండి ధర్మశాలకు 1½ మై. బండ్లు దొరకును. ఖరగ్‌పూర్‌నుండి 32 మై.

దర్శనీయము:- శ్యామలేశ్వరాలయము. దీనిని భోజరాజు నిర్మించిన ట్లందురు. ఈగ్రామమునకు దాన్‌తన్ అని పేరు వచ్చుటకు శ్రీకృష్ణచైతన్యుడు జగన్నాథయాత్రలో నీప్రదేశమున నాగి దంతధావనము గావించెనట. అందుచే దాన్‌తన్ అను పేరు గలిగెనని చెప్పుదురు. ఇచ్చట ప్రసిద్ధమైనవిధ్యాధార్, షాషంకర్ అను రెండు చెరువులు గలవు. ఈచెరువులు రాజా త్రిలింగముకుందదేవ్‌చే నిర్మింపబడెనని చెప్పుదురు.

## కంటాయ్‌రోడ్డు స్టేషన్ (CONTAI ROAD STATION)

ఇది యీష్టర్న్ రైల్వేలో గలదు. ఇచ్చటినుండి కంటాయ్‌నగరము 35మై. ఖరగ్‌పూర్‌నుండి హౌరా వెళ్లుమార్గములో ఖరగ్‌పూర్‌నుండి 22 మైళ్ళలో నీస్టేషను గలదు. ఇటనుండి 10మై. దూరములో కస్సైరే (Kassiaree) అనుప్రదేశమున పురాతనపుకోటలు, శిథిలములు, మహాదేవాలయము, అందలిబావి ప్రసిద్ధములు.

## జయరాంబాటీ

మార్గము:- ఖరగ్‌పూర్‌నుండి విష్ణుపూర్ 53 మై. ఇది విష్ణుపూర్ స్టేషనునుండి 28మై. బస్సులో వెళ్ళవలెను. ఇది

(శ్రీ) రామకృష్ణపరమహంసవారిసతీమణియైన శ్రీరత్నా శారదా మణి దేవి జన్మస్థానము. (శ్రీ) రామకృష్ణమిషన్ వారిట నొక ఆల యము నిర్మించి యాత్రికులకు సౌకర్యము లేర్పఱచుచున్నారు.

శారదా దేవి క్రీ.శ. 1853 డిశంబరు 22వ తేదీన జన్మిం చిరి. 1953-54లో శ్రీరామకృష్ణమిషన్ వారు యావత్ప్రపంచ మున వారిశతవార్షికోత్సవములు చాల వేడుకగా నొనరించిరి.

వీరు క్రీ.శ. 1920 జులై 20 తేదీన శరీరమును చాలిం చిరి. వారిబోధ లమృతప్రాయములు. ఎట్టి కఠినచిత్తునైన నాక ర్షించగలవు.

## కమరపుకూర్

ఇది శ్రీరామకృష్ణునిజన్మస్థానము. జయరాంబాటినుండి 3½ మై. శ్రీరామకృష్ణమఠమువారిచటగూడ నొక ఆలయ మును నిర్మించి, సర్వసౌకర్యముల నేర్పఱచుచున్నారు.

పరమహంసవారిపూర్వనామము గదాధరుడు. వీరీ గ్రామమున క్రీ. శ. 1836 ఫిబ్రవరి 18 వ తేదీన జన్మించిన పుణ్యజీవులు. కాళీభక్తులై వారి తీవ్రసాధనలవలన కాళీ మాతను బ్రత్యక్ష మొనరించుకొనగలిగిరి.

వీరిశిష్యుడే శ్రీవివేకానందుడు. ఈయన గుర్వనుగ్రహ మును సంపాదించి వారికీర్తిని, భారతదేశఖ్యాతిని ఖండ ఖండాంతరములలో వ్యాప్తిగావించెను.

శ్రీరామకృష్ణపరమహంసవారు క్రీ. శ. 1886 ఆగష్టు 16-వ తేదీన నిర్యాణము చెందిరి.

వారిపేరుతో దేశదేశములందు మఠములు వెలసి దిగ్విజయముగ పనిచేయుచున్నవి.

## సోనాముఖి (SONAMUKHI)

**మార్గము :-** విష్ణుపూర్ నుండి బంకూరా 19 మై. (అదే లైనులో) బంకూరానుండి సోనాముఖి స్టేషను 26 మై. రూపాయిచార్జి. వేరొక లైనులో వెళ్లి తిరిగి బంకూరా చేరవలెను. హౌరానుండి బంకూరా నేరుగ 114 మై. భగవన్నామ ప్రచారప్రబోధము లొనరించిన శ్రీప్రభు హారనాథుని జన్మస్థానము. వీరు 3-7-1865 లో జన్మించిరి. వీరిసతి శ్రీకుసుమకుమారీదేవి భక్తుల నాశీర్వదించుచు నిటీవలనే సిద్ధిపొందిరి. దర్శనీయమైనస్థానము. ఆంధ్రరాష్ట్రమున గుంటూరు, భద్రాచలము మొదలగు తావులలో శ్రీహారనాథాలయములు గలవు. (శ్రీ) ప్రభు హారనాథుడు 1927 లో సిద్ధి నొందెను.

## జాజ్‌పూర్ (JAJPUR - KEONJHAR)

మార్గము:- అదే మార్గములో నిల్‌గిర్ నుండి జాజ్‌పూర్ కెన్‌జ్‌హర్ రోడ్డు స్టేషను (JAJPUR-KEONJHAR) 59 మై. స్టేషనునుండి వైతరణి 11 మై. ఇది ఒరిస్సాలోనిది. హౌరానుండి 210 మై. కటక్ నుండి 44 మైళ్ల ప్రయాణము.

పూర్వ మీపట్టణము ఒరిస్సాకు రాజధాని. ఇట నందమైన త్రిలోచనాలయము గలదు. నృసింహ, జగన్నాథాలయములు గూడ ప్రఖ్యాతమైనవి. జాజ్‌పూర్‌ను విరజాక్షేత్ర మందురు. ఇచ్చట నాభిగయ గలదు. వైతరణీనదీతీరమున బ్రహ్మకుండు కడ యాత్రికులు తీర్థవిధులు పెట్టుదురు.

## వైతరణి

దీనిని విరజాక్షేత్ర మనియు, పురుషోత్తమక్షేత్ర మనియు బిలుతురు.

51 శక్తిపీఠములలో నొకటియగు విరజాదేవ్యాలయ మిచట ప్రసిద్ధము. ఇచటికిని, నాభిగయకును యాత్రికులు విశేషముగ వచ్చి సేవింతురు. ఒకమైలు దూరమున గరుడ స్తంభము గలదు. దానిసమీపమున బ్రహ్మకుండము గూడ గలదు.

## భువనేశ్వర్ (BHUBANESWAR)

మార్గము:– ఇది కటక్‌నుండి 18మై. ఇది ఒరిస్సారాజ ధాని నగరము. 1500సం॥ల నుండి ప్రాధాన్యము వహించినది. ఇటీవల 'శిశుపాలగ్రహ' అను గ్రామ సమీపమున త్రవ్వి తీయ బడిన శిథిలమైన కోటనుబట్టి భువనేశ్వరమున 2-వ శతాబ్దిలో కర్వేల అను జైనచక్రవర్తి పరిపాలించినట్లు గలదు. ముందుగ 'భువనేశ్వర' దర్శనముచేసిననే జగన్నాథయాత్ర పూర్తియగు

నని శాస్త్రజ్ఞులందురు. రైల్వేస్టేషనుకు ఆవలివైపున ఒరిస్సా రాజధానినగరము బ్రహ్మాండముగ తయారగుచున్నది.

వసతులు:–స్టేషనువద్ద సత్రము గలదు. అందు సామాను లుంచి క్షేత్రమును దర్శించి రావచ్చును. ఆలయము స్టేషను నుండి 1½ మై. సిటీబస్సులో 0–20 చార్జి.

రాజధానినగరము:– ఒరిస్సారాజధానికి నూతన నగరము సర్వసౌకర్యములతో పురాతనపట్టణమునకు (రైలులైనుకు) ఆవలివైపున నిర్మింపబడుచున్నది. ఇందు ప్రతిగృహము నవీనపద్ధతులలో తులతూగుచున్నది. పూర్వపట్టణ నూత్న

ప్రేమలేఖ శిల్పము * లింగరాజాలయము-భువనేశ్వర్



పట్టణముల నిర్మాణ సంస్కృతుల నిందు బాగుగ గ్రహించ వచ్చును. దీని కున్నన్ని సౌకర్యములు మఱి యేనగరానికి లేవని చెప్పవచ్చును. నూత్నపట్టణనిర్మాణానికి 4 కోట్లు వ్యయ పరచిరట. ఇచటిగాలి మహారోగ్యకరము. ఇచటికి రెండు మైళ్ళలో త్రవ్వగా లభించిన శిథిలములు పూర్వ రాజధాని తుశాలీకి సంబంధించినవనియు, ఈశిల్పసంపద బౌద్ధయుగానికి మూడు వేల సంవత్సరములకు లోగడిదనియు తలపబడుచున్నవి. సమకాలమున నూతనపంజాబురాజధానినగరము చండీఘర్ ఇట్లే నిర్మాణ మగుచున్నది.

చూడదగినవి:-భువనేశ్వర మాలయసముదాయ మన వచ్చును. పూర్వము దాదాపు 7 వేలఆలయములు నిర్మించబడి యున్నట్లు చరిత్ర తెలుపుచున్నది. కాని నేడు 500 ఆలయ ములు మాత్రము శిథిలావస్థలో నున్నవి. నూఱు ఆలయము లొకమాదిరిస్థితిలో నున్నవి. అన్నియు బహుముఖముల శిల్ప చాతుర్యమును చాటుచున్నవి. భువనేశ్వరములో ప్రధాన మైనది లింగరాజాలయము. దీనిశిల్పము భారతదేశములోని యితరశిల్పములకన్న ఖ్యాతిగాంచినది. ఇందలిలింగము స్వాభా వికమైనశిలయే. లింగముకైవారము 7 మూరలు. వెడల్పు 9 మూరలు. ఎత్తు 8 అంగుళములు. ఈక్షేత్రమున హరిహార సమ్మేళనము గలదు. అందుననే ఇచ్చటగూడ జగన్నాథస్వా మికి వలెనే ప్రసాదనివేదనములు జరుగును. ఇచ్చట చాతు

వర్ణ్యములవారు లింగమును స్పృశించి అభిషేక మొనరింప దగును. స్వామికి నిత్యము 22 విధము లగుసేవల జేసెదరు.

ప్రసాదము – జగన్నాథ క్షేత్రములోవలె ఇచ్చటను మధ్యాహ్నము 12 గం॥లకు భోగములు దొరకును. 50పై. లేక 75 పై. కుకుండలు లభింపగలవు. రు. 0–75, 0–40 లకు కూరలు దొరకును. పండాలే అన్ని యేర్పాట్లు చేయుదురు.

అర్చన :– అభిషేకము రూ. 1–25, రుద్రాభిషేకము 2–50, (అమ్మవారికి) కుంకుమార్చన 1–25.

బిందుసరోవర్ :– ఇది పవిత్రమైన సరస్సు. మహాదేవు డీసరస్సును గల్పించి, యిందు భారతదేశములోని నదులనుండి, సరస్సులనుండి ఒక్కొక్క బిందువుచొప్పున వచ్చి చేరవలసిన ట్లాజ్ఞ చేయగా నట్లే అన్నిటిజలములు దీనిలోనికి వచ్చి చేరె ననియు ప్రతీతి. దీని విస్తీర్ణము 1400 × 1100 అడుగులు. ఈసరోవరస్నానముతో భువనేశ్వరయాత్ర ప్రారంభమగును. సరస్సునడుమ జలమంటపము గలదు.

ముక్తేశ్వరాలయము:– ఇది లింగరాజాలయముకన్న చిన్నదైనను శిల్పములో నేమాత్రము తీసిపోదు. దీని 'తోరణ' లేక 'ఆర్చి' శిల్ప మాశ్చర్యచకితుల గావించును.

రాజారాణి ఆలయము:– ఇది 13వ శతాబ్ది ప్రారంభమున నిర్మింపబడెను. దీనిశిల్పమును గనిన ఆకళలో ఒరిస్సా

అగ్రస్థాన మధిష్ఠించె ననవచ్చును. భువనేశ్వరమున రాష్ట్రి మ్యూజియమును దర్శింపనగును. ఇవిగాక పార్వతీ, బ్రిహ్మే శ్వర భాస్క రేశ్వరాలయములు మొదలగున వెన్నియో గలవు.

### ఖండగిరి, ఉదయగిరి గుహలు

ఇవి భువనేశ్వర్ నుండి 6 మైళ్ళదూరమున గలవు. ఇవి క్రీ.పూ. 400 సం॥ల నాటి బౌద్ధసన్యాసులగుహాలని యిచ్చ టివా రందురు. వీనిలోనిశిల్ప మాకాలమున నెట్లు తొలచిరో యాశ్చర్యమును గొలుపును.

పరిసరముల చూడదగినవి:- ధేవులీకొండ (Dhauli Hill) లో అశోకునిచే చెక్కింపబడిన శాసనములు, జైనగుహాలు, ఉదయగిరి, ఖండగిరి మున్నగునవి తప్పక చూడదగినవి.

### సోరోన్ (లేక) వరాహ క్షేత్రము (SORON)

పూర్వోత్తరరైలుమార్గము :- (North Eastern Ry.) కాస్‌గంజ్ స్టేషను జంక్షనునుండి 9 మైళ్ళదూరమున సోరోన్ స్టేషను గలదు. ఇది ఎటాజిల్లాలోనిది.(BAREILLY Jn.)నుండి 53 మై. వరాహక్షేత్రప్రదేశములలో సోరోన్ ఒకముఖ్య స్థానము. ఇచట చాల ధర్మశాలలు గలవు.

సోరోన్‌కు దూరముగ గంగాప్రవాహ మెప్పుడును ప్రవ హించుచుండును. దీనిని వరాహగంగ అనికూడ నందురు. ఘాట్‌సమీపములయందు బెక్కుమందిరములు గలవు. అందు వరాహభగవానునిమందిరము ముఖ్యమైనది. అందు జతుర్భుజు

డైన శ్వేతవరాహమూర్తి గలదు. వామభాగమందు లక్ష్మీ దేవి గలదు.

ఇట బ్రాహ్మణులు హెచ్చు. నదీతీరమున నాలయములు, ఘాటు ఆకర్షణీయముగ నుండును. ఇట ఆలయప్రదేశములు 60 రావిచెట్లతో బందిరి వేయబడినట్లున్నవి. భగీరథుడు గంగావతరణార్థ మిచటికి రెండుమైళ్ళలో దప మొనరించెనని చెప్పుదురు.

సోరోన్ పరిక్రమము 5 మైళ్లు గలదు. మార్గశీర్ష మాసమం దిచట శుక్ల పక్షమున నుత్సవములు జరుగును. ఇచట హరిపదిగంగాకుండమం దస్థికలు కలుపుటకై దూరప్రదేశముల నుండిగూడా ప్రజలు వత్తురు.

అచటిప్రజ లిది తులసీదాసు జన్మభూమి యందురు. నందదాసస్వామి స్థాపితమైన శ్యామాయనమందిరము, సూర్యకుండము నిట ముఖ్యములు.

## పూరీ జగన్నాథము (PURI)

మార్గము:- ఇది నాల్గు ధామములలో తూర్పుతీరమున బంగాళాఖాతము నానుకొనియున్న క్షేత్రరాజము. శక్తిపీఠములలో నిది 17వ పీఠము. అమ్మవారు విమలాదేవి. భువనేశ్వరమునుండి ఖుర్దారోడ్డు జంక్షన్ స్టేషన్‌లో దిగి అచ్చటినుండి నేరుగ పూరీక్షేత్రము చేరనగును. మొత్తము భువనేశ్వరము

నుండి పూరీక్షేత్రము 38మై. ఇచ్చట శ్రీజగన్నాథస్వామిదర్శ నార్థమన్నిప్రాంతాలవారు జాతి, మత, కులభేదాలు లేక యీదేవు నారాధించి, మహాప్రసాదము స్వీకరింతురు. స్వామికి కుండలతోనే మహాప్రసాదము తయారుచేయబడును. అవి ఏడుదొంతరలుగా పేర్చి వండుదురు. సుమారు నాలుగు వందల భాండాలలో మహాప్రసాదము తయారగును. రోజు కొరకు కావలసిన కుండలు చేసియిచ్చుటకు 360 కుమ్మరి కుటుంబా లవా రిక్కడ స్వామివారి ఆదరణక్రింద జీవించుచున్నారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి సంస్థానమువలె నిది యొక మహా సంస్థానము. భోయవంశానికి చెందిన పూరీరాజు లీ దేవాల యానికి ధర్మకర్తలు.

వసతులు:- స్టేషనునుండి ఆలయము 1½ మై. ఇద్దరు కూర్చుండు రిక్షాకు 0-40. టౌన్ బస్సు గలదు. 0-20 చార్జి.

పంచతీర్థములు:-1. మార్కండేయతీర్థము (ఆలయము నుండి 3ఫ.) 2. బడేకృష్ణ, 3. రోహిణి (2-3 తీర్థము లాలయ ములోనే గలవు) 4. మహోదధి (సముద్రము) దీనినే స్వర్గ ద్వార్ అందురు. 5. ఇంద్రద్యుమ్నతీర్థము.

చందనతీర్థము లేక నరేంద్రతీర్థము :- ఇందలి స్వచ్ఛ జలమున తప్పక స్నానము చేయవలెను.

భోగములు:-1-. బాలభోగము (మఖన్ మిస్రి) 2. రాజ భోగము (అన్నము) 3. ఛత్రభోగము (అన్నము, పప్పు)

4. మధ్యాహ్నభోజనము, 5. సంధ్యాహారతి, 6. సోమధూపము (రాత్రి 9 గంటలకు), 7. బడేసింగార్ (రాత్రి 12 గం.)

ఆషాఢమాసములో రథోత్సవము జరుగును. లక్షల కొలది యాత్రికులు విచ్చేయుదురు.

చూడదగినవి:-1. శ్రీజగన్నాథాలయము: ఇందనేకాలయములు గలవు. పండాలు వివరములు తెలియజేయుదురు. 2. హరిదాస్ఠాకూర్ సమాధి:- హరిదాస్ శ్రీచైతన్య మహాప్రభువువారి మహమ్మదీయశిష్యుడు. సమాధి సముద్రతీరమున గలదు, 3. నూతనగౌడీయామఠము, 4. శంకర్ మఠము, (పూరీ

జగన్నాథాలయము



గోవర్ధనమఠము,) 5. నీలాచలాశ్రమము (చటక్ పార్,) 6. (శ్రీ)ఓంకారనాథ్ గారి ఆశ్రమము) (శ్రీ)బాగ్‌బజారుగాడీయా మఠము, 7. తోటాగోపీనాథాలయము (గాడీయామఠమునకు వెనుక,) 8. స్వర్గద్వార్ - సముద్రతీరము - స్నానమునకు పి. కారునకు సిచ్చటికి వత్తురు, 9. సిద్ధబకుల్, 10. (శ్రీ)గంభీర్ (కాశిమిశ్రా భవన్,) 11. (శ్రీ)గంగామాతమఠము, 12. సేతు గంగ, 13. జగన్నాథవల్లభమఠము, 14. (శ్రీ)గుండీచామందిర్ (రథవీధిచివర,) 15. చక్రతీర్థము, 16. బేడీహనుమాన్ ఆలయము, 17. సువర్ణగౌర్ ఆలయము, 18. శ్రీరామకృష్ణమఠము.

సాక్షిగోపాల్:-ఇది ఖుర్దారోడ్డు-పూరీ బ్రాంచిలైనులో పూరీనుండి 10మై. దూరము. స్టేషనునుండి ఆలయము 1 మై. దూరమున గలదు. ఈ ఆలయము కొబ్బరివనములతో నిండి ఆలయగోపురములను మఱుగుపరచుచున్నవా యన్నట్లుండును. శ్రీకృష్ణు డిచ్చట నిలిచి శిలారూపముగ నైనట్లు చెప్పుదురు. ఈఆలయముచుట్టు అనేకాలయము లేర్పడినవి. కృష్ణుని మనోమోహినీమూర్తి అందురు. ఈ ఆలయమును దర్శింపక పూరీ యాత్ర పూర్తిగా దందురు. మందిరప్రదక్షిణమును బూర్తి చేసి యాత్రికులు నిజమందిరములోని జగన్మోహన్ మందిరమున ప్రవేశించెదరు. జగన్మోహనమందిరములో గరుడస్తంభము గలదు. శ్రీచైతన్యమహాప్రభు విక్కడనుండియే జగన్నాథస్వామిదర్శనము చేసెడివారు. అక్కడ నొక చిన్నగడ్డ

భూమిలో గలదు. ఆగష్ట మహాప్రభువుయొక్క కన్నీటితో నిండిపోయెడిదని చెప్పెదరు.

## కోణార్క్ (KONARK)

శ్రీకృష్ణభగవానునికుమారుడైన సాంబుడు గోపికలతో అక్రమప్రవర్తనకు రాజ్యమును వీడ, కుష్ఠరోగివి గమ్మని శపించబడి, ప్రార్థింప, 'ఉత్కళ (ఒరిస్సా) దేశమున సముద్ర ప్రాంతమున సూర్యభగవానునిగూర్చి తప మొనరించుచుండుము. నీటిపై తేలియాడు సూర్యభగవానుని విగ్రహము నీకు లభింపగలదు. ఆ విగ్రహప్రభావప్రభావమువల్ల నీ కుష్ఠరోగము మాయమగు'నని శ్రీకృష్ణుడు తనకుమారునకు ఆనతిచ్చెను. ఆ రీతిగ సాంబునకు లభించిన సూర్యవిగ్రహమునకు లోక

సూర్యాలయము - కోణార్క్



ములో అసామాన్యమైన ప్రఖ్యాతి కలుగులాగున నాతడు దేవాలయము నిర్మించినాడు. ఆ దేవాలయమే నేటి కోణార్కు ఆలయమునకు ప్రాతిపదిక.

మార్గము:- పూరీనుండి బస్సులో 21 మై. దూరములో నీశాన్యముగా నున్నది. ఈఆలయము 1238 A. D. నరసింగ దేవ పరిపాలనమున నిర్మించబడినది. సూర్యభగవానునాలయ మిచట గలదు. ఇది ఒక గొప్పరథాకృతిగ నున్నది. 12 జతల చక్రములు గలయీరథమును 7 గుఱ్ఱము లతివేగమున నాకాశ

సూర్యనారాయణభగవానుడు - కోణార్కు



మార్గమున లాగుచుండ సూర్యభగవానుడందు నిలుచుండినట్లు నిర్మించబడియున్నది. ఈఆలయశిల్పము వర్ణనాతీతము. యావత్ప్రపంచ కళాకారుల నాకర్షించెడి శిల్పముతో వెలయు నీ యాలయ మిప్పుడు శిథిలావస్థ నున్నది. ప్రపంచమున 7 అద్భుతములు గలవనిరి గాని, కోణార్కాను ఎనిమిదవ అద్భుతముగ పరిగణింపవచ్చును. యాత్రికు లసంఖ్యాకులు వచ్చుచుందురు.

☞ మాఘ, ఫాల్గునమాసములలో బస్సులు నడచును. మార్గమున మూడు నదు లుండి మార్గము సరిలేనందున నితరమాసములలో బస్సులు నడవవు.

## గోపాల్‌పూర్

గోపాల్‌పూర్ గంజాంజిల్లాలో ప్రసిద్ధ మగు వేసవి మకాము. ఇది సముద్రతీరము. చాలహాయిగొల్పును. బరహాంపూర్ (BERHAMPUR) రైల్వేస్టేషనుకు 30మై. దూరము. బస్సులు గలవు. ఇట వేడినీటికుండు ఆహాటకేశ్వర దేవాలయము గలవు. దీని నీప్రాంతీయులు 'తప్తపానీ' అందురు. దీనిని జేరుటకు గీకారణ్యామయపర్వతపార్శ్వమున మనోహరమైన ప్రకృతినడుమ ప్రయాణము చేయవలెను. ఖుర్దారోడ్డు స్టేషనునుండి 6 మైళ్ళదూరములో 'బాఘీమూర్' గ్రామము ననే యీాతప్తకుండు గలదు. సంక్రాంతికి నెలదినము లుత్సవము జరుగును.

## మహేంద్రగిరి

మార్గము:- బరంపురమునుండి మందసారోడ్డుస్టేషన్‌లో దిగవలెను. 46మై. అటనుండి బస్సులోగాని, బండ్లమీాదగాని

20మైళ్ళు పోయిన నీక్షేత్రము చేరనగును. ఇది దాదా పౌక మైలు ఎత్తుండెడి పర్వతము. ఇది భారత రామాయణాది గ్రంథ ములలో పేర్కొనబడినది. పరశురాము డిచటనే బహు కాలము తప మాచరించెనట. 10-వ శతాబ్దమునాటి శాసన ములు కొన్ని లభించినవి. ఇట పాండవ ఆలయములు గలవు. కొండశిఖరమున గోకర్ణేశ్వరాలయము గలదు.

ఇచ్చట భీమాలయము, యుధిష్ఠిరాలయము, గోకర్ణే శ్వరాలయము మొదలగునవి చక్కని శిల్పములతో నలరారు చున్నవి. ఇది సముద్రమునకు 16 మై.

రథచక్రముపై శిల్పము - కోణార్క



## బ లి గ ట్ట ము

బలిగట్టము చేరుటకు దక్షిణరైలుమార్గమున గల నరస పట్నము (NARASAPATNAM) రైలుస్టేషనులో దిగవలెను. ఇది వాల్తేరుస్టేషనుకు 44 మై. దూరము. నరసపట్నము నుండి బలిగట్టము 23 మై. బస్సులు గలవు.

ఇచ్చట శివుని బ్రహ్మేశ్వరు డను పేరుతో బహుభక్తి శ్రద్ధలతో నర్చించెదరు. ఈయాలయము 'వరాహానాడ' ను నదీతీరమున బశ్చిమముఖముగ నున్నది. కాని నది యుత్తర వాహిని యగుటచేత యాత్రికులు దీనిని గొప్ప పుణ్యక్షేత్రముగ భావింతురు.

## శ్రీ కూ ర్మ ము

మార్గము:–బరంపూర్ స్టేషనునుండి శ్రీకాకుళంరోడ్డు స్టేషనులో దిగవలెను. 91 మై. దూరము. అచటినుండి దక్షిణముగ 19 మై. బస్సుప్రయాణము చేసిన నీక్షేత్రము చేరగలము. అన్నివసతులు గలవు. ఇచ్చట శ్రీకూర్మనాథస్వామి, శ్రీరామానుజాచార్యులు, శ్రీవరదరాజస్వామి, శ్రీమధ్వాచార్యులు, శ్రీకోదండరామస్వామి ఆలయములు దర్శనీయములు.

ఇది మొదట శివక్షేత్రముగనుండెననియు, శ్రీరామానుజులవారు దీనిని వైష్ణవక్షేత్రముగను, దివ్యదేశముగను మార్చిరనియు చెప్పుదురు. దీని కాధారము సంస్కృత గ్రంథమైన

'ప్రసన్నమిత్ర'లో గలదు. విష్ణుమూర్తి దశావతారములలో కూర్మావతారమున వెలయుక్షేత్ర మిదియే గాన యాత్రికు లెల్లప్పుడు దర్శించుచుందురు. ఇచ్చట ననేక పుష్కరిణులు గలవు. శ్రీకూర్మాలయ మతిప్రాచీనము. దీనిచుట్టు సుందరమంట పాదులు గలవు. స్తంభాలశిల్ప మద్భుతము. ఉత్తర, దక్షిణ గోపురములపై విశ్రాంతి గొనదగినంత విశాలస్థల మున్నది. శ్రీకూర్మమునుండి 6 మై. దూరములో నున్న అరసవల్లి క్షేత్రమున గాయత్రీ మంత్రాధీన సూర్యనారాయణస్వామి సంసేవ్యుడు. భారతదేశమున గల కొలది సూర్యదేవాలయ ములలో నిది యొకటి. డోలయాత్ర వైభవముగా నుండును. హర్షమును ఫలింపజేయునదిగాన హర్షఫలిక్షేత్రమై క్రమముగ అరసవల్లి యయ్యెను. శ్రీకాకుళంరోడ్డుస్టేషనుకు ఉత్తరముగా వంశధారానదీతీరమున కోటిలింగములతోనున్న 'ముఖలింగ' క్షేత్రము దర్శింపదగియున్నది.

## విజయనగరము

ఇది రాయపూర్ వెళ్ళు రైలు సంధిస్థానము. ఇట గల కోటయందలి పురాతన రాజభవనములు చూడదగినవి. ఈ నగరపాలకు లతిధార్మికులు. నాటినుండి నేటివరకు వారిదాతృ త్వ మట్లే వర్ధిలుచున్నది. వీరికి విద్యాలలితకళాభిమానములు హెచ్చు. గొప్పగొప్ప విద్వాంసులను బోషించుచుందురు. సుప్రసిద్ధ సంగీతవిద్వాంసులు శ్రీద్వారం వేంకటస్వామినాయు డుగా రచటి సంగీతకళాశాలవారే.

ఇటనుండి 33 మైళ్ళలో బొబ్బిలిస్టేషను గలదు. మార్గము బహురమ్యముగ నుండును. తాండవ పాపారాయునిపాటలు కథలు బొబ్బిలి ప్రభువులవే. ఇట గల పూర్వయుద్ధచిహ్నములు దర్శనీయములు.

### మాచ్‌కుండ్ - డుడుమాజలపాతము

నౌపాడాస్టేషనునుండి గుణుపురము చేరి యటనుండి బస్సుమార్గమున నీజలపాతము మాచ్‌కుండు హైడ్రో ఎలెక్ట్రిక్ పవర్ స్టేషన్ మొదలగువానిని జేరవలెను. ఇవి కడుదర్శనీయములు. ఈమార్గము పర్వతారణ్యములతో మనోహరముగ నుండును. ఈ జలపాత మనేకుల నాకర్షించుచున్నది.

### సింహాచలము

మార్గము :- తిరిగి శ్రీకాకుళంరోడ్డు స్టేషనుకు వచ్చి విజయనగరమువిూదుగా సింహాచలము స్టేషనులో దిగవలెను. శ్రీకాకుళంరోడ్డునుండి సింహాచలము 76 మై. స్టేషనునుండి క్షేత్రము దాదాపు 3 మై. దూరము. మార్గమంతయు అనాస, కొబ్బరి, అరటితోటలతో శోభాయమానముగ నుండును.

ఇది నృసింహక్షేత్రము. స్వామిని వరాహనృసింహస్వామి యందురు. ఆప్రాంతీయులు 'అప్పన్న' అనియు నందురు. ఆలయము కొండమీాద 2 ఫర్లాంగుల ఎత్తున నున్నది. మార్గమున నీటిధారలు పడుచుండును. కొండమీాద గంగ, గోదావరి,

కూర్మ, మాధవ, ఆకాశధారలను హనుమద్ద్వారమువరకును గాంచనగును. స్వామికి వైశాఖ మాసమున శుద్ధతదియనాడు బ్రహ్మోత్సవము జరుగును. సంవత్సరమంతయు చందనముతో మెత్తివేయబడియున్న స్వామి నిజరూపదర్శన మానాడెల్లరకు లభించును. 11-వ శతాబ్దమున చాళుక్యప్రభువు నరసింహుడు ముఖమంటప నాట్యమంటపముల నిర్మించెను. శ్రీకృష్ణదేవరాయ లీక్షేత్రమును దర్శించి సంతుష్టుడై స్వామికి భోగములు గావించిరట. ఈ భోగములు శాశ్వతముగ జరుగులాగు కొన్నిగ్రామముల సమర్పించుటే గాక అనేకాభరణముల గూడ నొసంగిరి. చైత్రమాసమున కల్యాణము రథోత్సవము జరుగును.

(పైన) అప్పన్నస్వామివారు (క్రింద) గర్భాలయము-సింహాచలము



అర్చనలు :- సహస్రనామము రు 1-75, (కర్పూర హారతితో అష్టోత్తరశతనామము 1-15, కర్పూరహారతి 0-50, దర్శనమునకు 0-15, శిఖాఖండనము రూ. 1-00 (మంగలి కేమియు నీయ బనిలేదు.)

భోగములు:- భోగమంటపమున శ్రీరంగము, తిరుపతి, జగన్నాథములలోవలె ప్రసాదములు విక్రయింతురు. ఏరకమైనను 0-50. ఉదయము పులిహోర, పొంగలి, గారెలు, లభించును. ప్రతిదినము మధ్యాహ్నము 12 గంటలకు అన్నభోగము లభించును. 0-78 పై. యిచ్చిన ఇద్దరకు సరిపడు అన్నము, కూర, పప్పు, ఇచ్చెదరు.

వసతులు:-స్టేషనునుండి బండ్లు గలవు. వాల్తేరునుండి బస్సులుగూడ నేరుగ క్షేత్రముమీదుగా పోవును. పైన, క్రింద యాత్రికులకు సత్రములు గలవు. అన్నివస్తువులు దొరకును.

## విశాఖపట్టణము

మార్గము:- ఇది సముద్రతీరమున నున్న అందమైన పట్టణము. సింహాచలము స్టేషనునుండి 7 మై. జిల్లాకు ముఖ్యమగు ఆఫీసు లన్నియు వాల్తేరునందు గలవు. వాల్తేరు దక్షిణ రైల్వేకును, తూర్పురైల్వేకును కూడలిస్థానము. విశాఖపట్టణ మొక చిన్నగ్రామముగ నుండియు, నేడది పెద్దపెద్ద స్టీమర్లు ఆగునట్టిహార్బరుగను,హిందూస్థాన్ షిప్ బిల్డింగుయార్డును స్థాపించుటచేత పెద్దపెద్దనౌకలతయారుచేయు కేంద్రముగను, ఆంధ్ర

విశ్వవిద్యాలయపీఠముగను గొప్ప ఔన్నత్యమును పొంది యున్నది. సముద్రతీరమున పేరిమ సమాజము, మహారాజ భవనములు, ఋషికొండ, బీచి, శ్రీస్వామిఓంకార్ వారి శాంతి ఆశ్రమమును, గార్డెన్సు మొదలైనవి దర్శనీయములు.

## శాంత్యాశ్రమము - తోటపల్లికొండలు

మార్గము:- మద్రాసు-కలకత్తా గ్రాండుట్రంకురోడ్డులో గల కట్టిపూడి అనుగ్రామమునకు 7 మై. దూరమున నీయాశ్రమము గలదు. కట్టిపూడినుండి జట్కాలు దొరకును. రైలుమీద వచ్చువారు పిఠాపురము స్టేషనులోగాని, తుని స్టేషనులోగాని దిగి కట్టిపూడి చేరవచ్చును.

హార్బరు, ఓడలనిర్మాణ కర్మాగారము - విశాఖపట్టణము



శాంత్యాశ్రమము శ్రీస్వామిఓంకార్ మహోదయులచే సుందర పర్వతారణ్యములలో నొకసారవంతమైన లోయలో ఫలవృక్షములనడుమ నిర్మించబడినది. ఇది 80 యకరములవిస్తీర్ణము గల ప్రదేశములో వివిధభవనములు, కుటీరములు, ధ్యానాలయము, పఠనాలయము, ఉచిత వైద్యాలయము, విద్యాలయము, తపాలాఫీసు, దివ్యగంగ గల కూపములు, సెలయేళ్ళుగలిగి కళకళలాడుచున్నది. ఈ ఆశ్రమమున సర్వమతస్థులు, నానా దేశములవారు చేరి శాంతిని పొందు నవకాశము గలదు. శాంతిప్రచారము గావింప నీ ఆశ్రమమునుండి 'శాంతి' అను తెలుగుమాసపత్రికయు, 'PEACE' అను ఆంగ్ల మాసపత్రికయు ప్రచురింపబడుచున్నవి. నిరంతర మీాఆశ్రమ దర్శనార్థము అమెరికా, ఇంగ్లాండు, డెన్మార్కు, చైనా, సిలోన్, జపాన్ మొదలగు విదేశములనుండియు, భారతదేశము నలుమూలలనుండియు ప్రేక్షకులు వచ్చుచుందురు.

## అన్నవరము (ANNAVARAM)

మార్గము:- వాల్తేరు - విజయవాడల మధ్యగల రైల్వే స్టేషను. అన్నవరము స్టేషనులోనే దిగి అటనుండి బండిమీాద వెళ్ళవలెను. చిన్న గుట్టపై ఆలయము గలదు. ఇది స్టేషను నుండి ఒకమైలు. పంపానదీతీరమున గలదు.

వసతులు:- బండ్లు గలవు. కొండ క్రిందను, కొండపైనను దేవస్థానమువారిధర్మశాలలు గలవు.

(పైన) శ్రీసత్యనారాయణస్వామి ఆలయము. (మధ్య) సత్యవ్రతమంటపము, (క్రింద) కొండకు వెళ్ళుదారి



**శ్రీసత్యనారాయణస్వామి:-** కలిలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము మహాప్రధానమైనది గాన, నిత్యము వందల కొలది యాత్రికు లిచటికి వచ్చి వ్రతము గావించి వెళ్ళుచుందురు. ఈవ్రతమునకుగాను దేవస్థానమువారికి రు. 5-25 చెల్లించిన సమస్తము వారే జరిపించెదరు. వైశాఖశుద్ధదశమికి కల్యాణోత్సవము జరుగును.

## కుమారారామక్షేత్రము

ఇది పంచారామక్షేత్రములలో నొకటి సామర్లకోట స్టేషనుకు సమీపమున పెద్దాపురము తాలూకాలో గలదు. ఈస్వామిని సామర్లకోట భీమేశ్వరు డందురు. ఈలింగముగూడ జాలనెత్తైనది. మూడంతస్తుల మేడపైకి వ్యాపించుటచే పూజాదికము మూడవయంతస్తునుండి జరుగును.

ఇటగల 'ఊయలమంటప' నిర్మాణమున శిల్పచాతురీ మహిమ పొగడదగినది. ఇది నల్లరాతిచెక్కడము, వేదికనుండి

పైకప్పువరకు 15అ. యెత్తున నాలుగు స్తంభములపై నీమంటప మున్నది. కాని యీ స్తంభములు క్రిందివేదిక కంటకయున్నవి. ఇంత బరువైనమంటపము చిన్నపిల్లలు కదల్చినను గదలును. ఉయ్యాలవలె నూగును. స్వామి నిం దుంచి యూగింతురు. ఇట్టి మంటపము తిరుపతిలోగూడ గలదు.

ఇట భీమనది యను కుండము, చీకటికోణము, బాలా త్రిపురసుందరి దర్శనీయములు. మాఘమాసమున బ్రహ్మో త్సవములు జరుగును.

## పి తా పు ర ము (PITHAPURAM)

పిఠాపురము అన్నవరము స్టేషనునుండి 15 మై. రైల్వే స్టేషను. ఇది సదరన్ రైల్వేలోనిది. దీనిని పాదగయ యందురు. ఇచ్చటి దేవిఆలయము అష్టాదశ శక్తిపీఠములలో 18 వది. ఇచ్చటిదేవి పురుహూతిక; దేవుడు శ్రీకుక్కుటేశ్వరస్వామి వారు. కుక్కుట మనగా కోడి. లింగము కోడియాకార మున నుండుటచే నీపేరు కలిగెనట. ఆ కోడిముక్కునుండి నిరంతరము నీరు పడుచు నొకకుండులోనికి బోవుచుండును. ఆలయప్రాంగణమున విష్ణుపాదము గలదు. అందులకే దీనిని పాదగయ అందురు. ఇచ్చట పిండప్రదానములు గావించెదరు.

## దా క్షా రా మ ము

మార్గము:- కాకినాడకు 20 మై. బస్సులు గలవు. రాజమహేంద్రవరము నుండియు బస్సులు గలవు. ఇది శివ

క్షేత్రము. ఆలయముచెంతనే పెద్ద సత్రములు గలవు. రామచంద్రపురమునకు 6 మైళ్లు.

ఆంధ్రదేశమందలి క్షేత్రములలో నిది బహుప్రాచీనమైనది; ఇది ద్వాదశజ్యోతిర్లింగములలో 12వది. దక్షప్రజాపతి అనేకయజ్ఞము లిచట గావించుటనే దీని కీపేరు గలిగినదట. ఇచటి దేవాలయ ప్రాకార, గోపురాదులను చాళుక్య భీముడు నిర్మించుటచే నిచటిలింగమునకు భీమేశ్వరస్వామియను పేరు ప్రసిద్ధమైనట్లు కొందరందురు. భీమేశ్వరస్వామి స్ఫటిక లింగము భూమినుండి పైకి 15 అ. 3 అ. వర్తులమైన స్ఫటిక శిలతో వ్యాపించియున్నది. రెండవఅంతస్తుపై కెక్కి స్వామి కభిషేకాదులు గావింతురు. భారతదేశమున గల పెద్దలింగములలో నిది యొకటి. ఆంధ్రప్రదేశమునకు త్రిలింగదేశ మను నామాంతరము గలిగించిన త్రిలింగములలో దాక్షారామ భీమేశ్వరలింగ మొకటి. ఇది పంచారామములలో నొకటి. అమ్మవారు మాణిక్యాంబ. ఆలయమహిమను మహాకవులు బహుగుణితము గావించిరి. 12వ శతాబ్దిచివర వేములవాడ భీమకవి ఇచ్చట నివసించి స్వామి నారాధించి అమోఘ వచస్కుడయ్యెను. అట్లే 15వ శతాబ్దిని ప్రౌఢకవి మల్లన తన రుక్మాంగద చరిత్రమును, క్రీ.శ. 1450లో కవిసార్వభౌముడు శ్రీనాథుడు తన భీమేశ్వరపురాణమును స్వామి కంకితము చేసిరి. మల్లికార్జునపండితుడు, సూరనకవి మున్నగువా రెం

దళో స్వామిని గీర్తించిరి. దేవాలయావరణములో ప్రాచీ నాశ్వత్థవృక్ష మనేకులచే ప్రదక్షిణింపబడుచుండును. దేవాలయము ప్రక్కగానున్న సప్తగోదావర మనెడి పావనపుష్కరిణిలో ఏడు మహానదులు సన్నిహితములై యున్నవట. ఈ క్షేత్రమాహాత్మ్యము స్కాంద, బ్రహ్మాండపురాణములలో వర్ణింపబడినది. 'భీమసభ' యను 108 లింగములుగల ఏక లింగము దర్శనీయము.

## కోటిఫలి (కోటిపల్లి)

మార్గము:- ఇది ద్రాక్షారామమునకు ఆరుమైళ్ళు. కాకినాడనుండి 23 మై. రాజమహేంద్రవరమునుండి 37 మైళ్ళు. బస్సులు గలవు. ఇచట 3 ధర్మశాలలు, ఒక రెష్టుహౌసును గలవు. ఇచటి సోమేశ్వరలింగమున కోటిలింగములు తొలవబడినవి. ఈ క్షేత్రము గోదావరీతీరస్థము. ఇట పిండప్రదానములు చేయుదురు. ఇట్టి కోటిశివలింగమును శ్రీశైలమునగూడ గాంచనగును. ఈ క్షేత్రమహిమ బ్రహ్మాండపురాణాదులలో విశేషముగ నిరూపింపబడినది.

ఇది తూర్పుగోదావరిజిల్లా, రామచంద్రపురము తాలూకాలో గోదావరీతీరమున గలదు. దీనికి 'ఛాయా సోమేశ్వరు'డనిగూడ పేరు గలదు. ఇటగావించెడి తపో, దాన, యజ్ఞాదులు కోటిరెట్లధికఫల మొసగునుగాన దీనికి 'కోటిఫలి' యను పేరు గలిగెను.

కోటేశ్వరాలయ మొకపైపున గలదు. ఇది యింద్ర ప్రతిష్ఠితము. ఈ లింగము నీటిలో మునిగియుండును. అనగా గర్భాలయమున కొన్ని మాసములలో లింగము మునిగి గజము లోతు నీరుండును. కొన్ని మాసములలో నేలమట్టమునకు నీరుండి స్వామి పైకి కనిపించుచుండును.

ఇట శివరాత్రికి వేయిదీపములు వెలిగింతురు. ఆనాడు వేయి పెద్ద మూకుళ్ళలో తెల్లగుడ్డవత్తులు వెలిగించుటకు దాదాపు 40 డబ్బాలనూనె ఖర్చుచేయుదురు. అనేకోత్స వాదులు వైభవముగా జరుగును.

## పట్టిసీమ

ఇది పశ్చిమగోదావరిజిల్లాలో పోలవరమునకు దక్షిణముగా 6 మైళ్ళ దూరమున నొకగుట్టపై గలదు. వర్షాకాలమున గోదావరివరదనీటితో చుట్టబడి యాలయము జేర వీలుగాకుండును. ఈ యాలయము దక్షయజ్ఞమును బీభత్సము చేయుటకై శివునిచే సృష్టింపబడిన 'వీరభద్రస్వామి' వారిది. భారతదేశమున గల మైదు వీరభద్రాలయములలో నిది యొకటి.

సంతానహీనలైన స్త్రీ లీయాలయమున ఆరీశ్వరి, తులసీశ్వరీ దేవతల విశేషముగ నర్చించెదరు.

శివరాత్రికి లక్షయాత్రికులు వచ్చి యిట స్వామియను గ్రహపాత్రులగుదురు.

## రాజమహేంద్రపురము (RAJAHMUNDRY)

దాక్షారామము, కోటిపల్లి దర్శించి తిరిగి కాకినాడ చేరి అటనుండి రైలులో నేరుగ రాజమహేంద్రవరము చేర నగును. దాక్షారామమునుండి నేరుగ బస్సులు గలవు. ఇది అఖండగోదావరీ తీరమున లక్ష జనాభా గలనగరము. గోదావరి మీాద రైల్వేవంతెన గలదు. గోదావరి త్ర్యంబకేశ్వరమువద్ద పుట్టి దాదాపు 900 మై. ప్రవహించి రాజమహేంద్రవరము చేరుచున్నది. ఇది చాళుక్యవంశ రాజులలో ప్రధానుడైన రాజరాజ నరేంద్రుని రాజధాని. ఈయన ఆస్థానకవులలోని నన్నయ భట్టు మహాభారతమును కొంతవర కాంధ్రీకరించి రాజాంకితము గావించెను. ఈనగర మాప్రభువు పేర విఖ్యాతమయ్యెను.

ఉత్తర దేశయాత్ర చేసికొని వచ్చువా రిచట దిగి గోదావరీస్నానము గావించెదరు. తా మటనుండి తెచ్చెడిగంగ చెంబులకు పూజ గావించి, కొంత గంగతో గోదావరిని (వృద్ధగంగను) పూజించి, వెలితిని పూర్తిచేయ గోదావరీజలమును గంగ చెంబులలో నింపుకొని సీలుచేయించి కొంపోవుదురు. 12సం॥ల కొకసారి గోదావరీ పుష్కరము రాజమహేంద్రవరమున విశేషముగ జరుగును. యాత్రికులు గోదావరిస్టేషనులో దిగవలెను.

వసతులు:- రిక్షాలు, జట్కాలు గలవు. ఫలములు చౌక.

చూడదగినవి:- శ్రీరామకృష్ణమఠము (వీరభద్రపురము), మార్కండేయాలయము, సారంగధరునిగుట్ట, కోటిలింగాల రేవు, పుష్కరతీర్థము, పేపరుమిల్లు, ఆర్ట్సుకాలేజీ, సెంట్రల్ జైలు, ధవళేశ్వరమువద్ద గోదావరి ఆనకట్ట మొదలైనవి. ధవళేశ్వరమువద్ద 1845 (శ్రీ) Major Cotton ఆనకట్టపని ప్రారంభించి 237 లక్షల వ్యయముతో 1890 లో పూర్తి గావించిరి. 1299 వేల యకరముల మాగాణి యేర్పడినది. గోదావరి ఆవలియొడ్డున కొవ్వూరు గలదు. ఇది గోపాదక్షేత్రము. ఇట సంస్కృతపాఠశాల, గౌడియామఠము దర్శనీయములు. గోదావరిపై 2వ రైలువంతెన నిర్మింప ప్రయత్నములు సాగుచున్నవి.

## ర్యాలి

ఈక్షేత్రము రాజమహేంద్రవరమునుండి 16 మై. ఇట జగన్మోహిని, కేశవస్వామిఆలయము గలదు. మూర్తి బహు సుందరముగ నుండును. విగ్రహము ముందుభాగము విష్ణు స్వరూపము, వెనుకభాగము జగన్మోహినీ స్వరూపముగ నుండును. స్వామిపాదములచెంత నెల్లప్పుడు నీటిబొట్లు పడుచుండును. ఆనీరేమార్గమున బోవునో యాచిత్ర మెవ్వరును గనుగొనలేరు.

పూర్వచరిత్ర:-రాజా విక్రమదేవ్ వేటకై యీప్రాంతము వచ్చి యలసి నిద్రించగా స్వప్నములో స్వామి కనిపించి నీరథచక్రముచీల యేప్రదేశమున బడునో అచ్చోట నన్ను

గుర్తించి యాలయనిర్మాణము గావించుమని చెప్పెనట. ప్రభువు పయనించుచుండ నిచట రథముచీల పడగా త్రవ్వింప నీవిగ్రహము దొరికెనట. అత డచ్చోట నాలయము నిర్మించెనట. ఆ గ్రామమునకు ర్యాలి అని నామకరణము జరిగినదట.

## భీ మ వ ర ము (BHIMAVARAM)

పద్మపురాణ పూర్వఖండమున 28 వ అధ్యాయములో రామాగస్త్యసంవాదమున నీ క్షేత్రమాహాత్మ్యము వర్ణింపబడి యున్నది. చంద్రుడు తనగురువగు బృహస్పతి పత్నినితారను గామించి పాపియై, తన్మహాపాపనివారణార్థమై 'అమృతలింగ' భాగము నొకదానిని దేవలోకమునుండి తెచ్చి తనపాప విముక్తికై దాని నిచట ప్రతిష్ఠించెనట. ఈపేరుతో నొక కొలను కూడ గలదు. చంద్రు డనగా సోముడుగాన నీ క్షేత్రమునకు సోమేశ్వరక్షేత్రమని పేరు గలిగెను.

చంద్ర ప్రతిష్ఠ గావున నేటికిని లింగముపై చంద్రగతి జంద్రుని 16 కళలమార్పు దర్శింపనగును. అమావాస్యనాడు లింగ మంతయు నల్లగ నుండును. పూర్ణిమనాడు లింగము స్ఫటికమువలె దెల్లగ నుండును.

సోమకుండ స్నానము, సోమేశ్వర దర్శనము గురుపత్నీ గమనాది పంచమహాపాపముల హరించునని ఫలశ్రుతి.

కొవ్వూరునుండి నిడదవోలు వెళ్లి, అచట బండి మారి, నేరుగ నర్సాపురము వెళ్ళుబ్రాంచిలైనుపై పయనింప27మై.లో

భీమవరము గలదు. ఇందలి జనాభా 40 వేలు. ఇది పంచారామములలో నొకటి. భీమవరము స్టేషను నానుకొనియున్న గునుపూడిలో సోమసుందరేశ్వరాలయము దర్శింపదగినది.

## క్షీరారామము (పాలకొల్లు)

ఇది భీమారామము నుండి 13 మై. రైలు స్టేషను. ఇచ్చటి ఆలయగోపురములు చాలపెద్దవి. స్వామి రామలింగేశ్వరుడు. పంచారామములలో నిది యొకటి. బస్సులు, అన్ని వసతులు గలవు. ఇచటి బత్తాయిపండ్లకు ప్రత్యేకత గలదు.

క్షీరారామ మనగా పాలకొలను. కౌశిక డనుఋషి పుత్రు డుపమన్యుడు స్వామిని క్షీరములకొఱ కార్తితో ప్రార్థింపగా, శివుడు తన త్రిశూలముతో నొక సరోవరమును (తటాకము) నిర్మించి, క్షీరసాగరమునుండి పాల నాకర్షించి, యీతటాకమును నింపెనట. అందుచే దీనికి 'పాలకొలను' అని పేరు వచ్చెను. దీనినే నేడు 'పాలకొల్లు' అనుచున్నారు.

ఈలింగము 18అం. ఎత్తున పాలరాతితో స్వయంభువు. స్వామికి వెనుకభాగమున జటలవలె మూడుచారలు. గలవు. లింగముపై జటామకుటము గలదు. దీనినిబట్టి యిది తారకాసురుడు పూజించిన అమృతలింగమునకు శిరోభాగమని కొందఱందురు. ఈదేవాలయగోపురము 11 అంతస్తులతో 125 అ. ఎత్తున క్రీ.శ. 1777లో నిర్మింపబడినది. ఆంధ్రలో గలయెత్తైన గాలిగోపురములలో నిది నాల్గవది.

## పెనుగొండ

ఇది పాలకొల్లునుండి 8 మై. బస్సులు, రిక్షాలు, జట్కాలు గలవు. నిడదవోలునుండిగూడ బస్సులు పోవును. ఇచ్చట కన్య కామ్మవారి ఆలయము ప్రధానము. యాత్రికులు విశేషముగ వచ్చి సేవింతురు. ఇట నొక యీశ్వరాలయమును గలదు. ఇచ్చటనుండి రేవు దాటిన పలివెలి చేరవచ్చును. ఇది కవిసార్వ భౌమబిరుదాంకితుడగు శ్రీనాథునిస్వగ్రామమని చెప్పుదురు. ఇచటికి సమీపమునగల కొత్తపేటమీదుగా మందపల్లి యను గ్రామము గలదు. ఇచటి మందేశ్వరస్వామి 'శని' ఆలయము దర్శనీయము. శనిగ్రహపీడితు లిచట శనిదేవతకు తైలాభిషేక మొనర్చి శనిపీడ వదలించుకొందురు. శనిత్రయోదశికి విశేష ముగ యాత్రికులు వత్తురు.

## అంతర్వేది

మార్గము:- పాలకొల్లునుండి నర్సాపురము 6 మై. రైలుమీదగాని, బస్సుమీదగాని చేరనగును. అచ్చటినుండి గోదావరిపై నావమీద 8 మై. ప్రయాణముచేసిన అంతర్వేది క్షేత్రము చేరగలము.

వసతులు:-ధర్మశాలలు లేవు దేవాలయము పెద్దది; గాన అందే బస చేయనగును. ఇచ్చట అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయమే ముఖ్యము. ఈక్షేత్ర మతిప్రాచీ నము. స్వామి స్వయంభుమూర్తి. వసిష్ఠమహర్షి తపోబలము

చేతను, సీతారామచంద్రాదులపాదాంబుజరజఃప్రసారమునను పవిత్ర మైనస్థలము. ఈఆలయము వసిష్ఠాగోదావరీసాగరసంగమమునకు సమీపమున గలదు. నావవారే తీసికొనిపెళ్ళుదురు. నీలకంఠేశ్వరాలయముగూడ గలదు. దేవస్థానపు ఆధ్వర్యాన నర్సాపూరునుండి అంతర్వేదికి లాంచి 3-10-63 వ తేదీనుండి నడుపబడుచున్నది. నర్సాపురమున బయలుదేరుట ఉ॥ గం. 10-30, సా॥ 3-00. అంతర్వేదినుండి ఉ॥గం. 10-0, సా॥ 5-00.

ఇది తూర్పుసముద్రతీరమున గలదు. ఎట్టిసౌకర్యములు లేనిక్షేత్రము. చేరుటకే కష్టము. కాని, సముద్రపుహోరుతో ప్రకృతిదృశ్యముతో యాత్రికులు ముగ్ధులగుచు నసౌకర్యముల సంగతినే మఱతురు.

సూరన్న అనెడిపల్లెకారిభక్తునివలన ఈస్వామి ప్రాచీనాలయము మాత్రము నిర్మాణమైనట్లు సింహద్వారము నొద్దనున్న శాసనమునుబట్టి తెలియుచున్నది. ఈప్రాంతపుపల్లెకార్లు నేటికిని సర్వమునకు స్వామినే నమ్ముకొని రక్షింపబడుచున్నారు. ఈఆలయము నల్లరాతితో నిర్మితమై చెక్కుచెదరక యున్నది. సౌకర్యాలు లేని యాదినములలో నాభక్తుడీయాలయము నెట్లు కట్టించెనో యెవరికెరుక!

ఈ యాలయానికెంతో భూమి పరిచారకుల కీనాములుగా నీయబడినది. చివరకు చిత్రవిచిత్రముగ ముగ్గులువేయువారికిగూడ నీనాములు గలవు. భీష్మైకాదశినుండి పూర్ణిమ

వరకు నుత్సవము వైభవముగా సాగును. వేలకొలదియాత్రికులు వత్తురు. యాత్రికులు స్వామివారిచక్రమును ధరించి చక్రస్నాన మనెడిసముద్రస్నానమును చేయునాచారము గలదు. ఒక ప్పుడు స్నానముచేయుచుండగా నాచక్రము సముద్రములో బడిపోయెనట. ఎంత వెదికినను దొరకలేదట. అంత నిద్దరు వేద శాస్త్ర పండితోత్తములు సముద్రతీరమున నొకరు, లోపల నొకరు నిలిచి వారముదినములు వేదపఠనము గావించిరి. ఈచిత్రమును జూడ తీర్థప్రజ వేనవేలు చేరియుండిరి. ఎనిమిదవ నాడొకయలలోనుండి యాచక్రము లేచి నీటిలో నిల్చి వేదము పఠించుపండితునిశిరమున నుండెనట! అంత బ్రజలు వారిని బ్రహ్మరథము పట్టి యాలయమునకు గొనిపోయిరట. వారి వంశ్యులు పారంపర్యముగా నేటేట వచ్చి స్వామికల్యాణోత్స వములో బాల్గొనునేర్పాటు గావించిరి. నేటికిని సాగుచున్నది. ఏటేట రథోత్సవము జరుగును. ఆలయధర్మకర్తలైన మొగలు తుర్రు జమీందారులో వారివంశస్థులో వచ్చి రథమును లాగి ననేగాని రథము కదలదని ప్రతీతి.

ఉత్సవములు:- మాఘశుద్ధ ఏకాదశికి కళ్యాణ, రథో త్సవములు జరుగును. లక్షకు పైగా యాత్రికులు వత్తురు.

సూచన:- నర్సాపురములోని ఎంబెరుమానార్ కోవెల దర్శనీయము. ఇది అతిప్రాచీనము. మహోపధిలో గలియుటకు ముందు గోదావరి యేడు పాయ లగుటచే సప్తగోదావరీసంగమస్థానము లేర్పడెను. అవకాశము గలవా రన్నిటిని సేవింపవగును.

## ద్వా ర కా తి రు మ ల

మార్గము:- అంతర్వేది సేవించుకొని తిరిగి నిడదవోలు జంక్షనుకు వచ్చి అటనుండి విజయవాడకు వెళ్ళు రైనులో భీమడోలు స్టేషనులోగాని ఏలూరుస్టేషనులోగాని దిగిన నటనుండి బస్సులలో బోవచ్చును. ఏలూరునుండి 24 మై. భీమడోలు నుండి 11 మై. ఇట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ మొకచిన్న గుట్టపై గలదు. 50 మెట్లుమాత్రము గలవు. క్రింది గ్రామమును దిగువతిరుపతి అందురు. స్వామి కన్నిభోగములు జరుగును. ఈప్రాంతమువారు విశేషముగ వచ్చుచుందురు. వివాహోపనయనాది శుభకార్యములు విశేషముగ జరుగుచుండును. అన్ని సౌకర్యములు గలవు.

ఈక్షేత్రమును ద్వారకాతిరుమల యందురు. ఈచిన్న గుట్టను 'శేషాచల' మనియు 'అనంతగిరి' యనియు నందురు.

ఈ క్షేత్రమాహాత్మ్యము బ్రహ్మాపురాణమున గలదు. అందీగిరిపై గల కుంకుమచెట్టుపై నెప్పుడు గరుడపక్షి వ్రాలునో యానాడు స్వామి తిరుపతినుండి ద్వారకాతిరుమలకు వచ్చుననియు, నాచెట్టునకు దాపున గల పుట్టలో స్వామి యుండుననియు గలదట. అట్లే నేటికిని దర్శింపనగును. తపోబలమున స్వామి నాకొండపై నిలుపగల్గిన ద్వారకమహర్షి స్వామి నర్చించుచుండ వారిపై బుట్ట పెరిగెనట. అట్లే నేటికి నా పుట్టలో స్వామిపాదములు గలవు. స్వామి నాభిపై భాగము మాత్రమే దర్శనమగును.

స్వామి పూర్తిదర్శనార్థము తిరుపతినుండి మఱియొక మూర్తిని దెచ్చి వెనుక ప్రతిష్ఠించిరి. అందువలన నీక్షేత్ర మున రెండుమూర్తులు గలవు.

ఇట దొరకు ప్రతిశిలయందును సుదర్శనముద్ర కన్పించుట గొప్పవిశేషము. (సాలగ్రామములవలె) రెండవమహిమ ఆలయసింహద్వారములు వేసియున్నను, మబ్బుపట్టియున్నను ఆలయగోపురమునుండి యొకదివ్యజ్యోతి గోచరించుచుండును. ఇది దగ్గరనుండిచూడ చిన్నదీపమువలెను, నొకటి, రెండు ఫర్లాంగుల దూరమునుండి చూడ పెద్దవెలుగువలెను గాన్పించుట గొప్ప విశేషము. దీనికి గారణ మీపర్వతమున 'తేజోమణి' యున్నదని కొందఱు తలంతురు.

స్వామివారికి లక్షరూపాయలవిలువగల సువర్ణాభరణములు గలవు. అనేకోత్సవము లతివైభవముగా జరుగును. శక్తిచాలనివారు తిరుపతికి బదులు ద్వారకాతిరుమలలో తమ మ్రొక్కుబడులు తీర్చుకొందురు.

## విజయవాడ (VIJAYAWADA)

మార్గము :- ఇది నేటి సదరన్ రైల్వేలో కలకత్తా-మద్రాసులైనులో ప్రధానమైన రైల్వేకూడలి. ఇటనుండి నేరుగ ఢిల్లీ, హైద్రాబాదు, పూనా, మద్రాసు, మార్మగోవ, మచిలీబందర్, కలకత్తాలకు వెళ్లురైలుమార్గములు గలవు. మహాజన సమ్మర్దముగలనగరము. 1961లో దాదాపు రెండులక్షలఏబదివేల

జనాభా గలదు. కృష్ణానదీతీరము. నగరము నడుమ గొప్ప రైల్వేస్టేషను న్నది. ఇది వ్యాపార కేంద్రము. పెక్కు రైల్వేల కూడలి యగుటయు, దాదాపు 300 మై. పొడవుగల్గి దేశము నలువంకలకు బారెడి కృష్ణకాలువ లుండుటయు, ఉక్కు, దూది, నూనె మున్నగు పెక్కు కర్మాగారము లుండుటయు ఇచటి వ్యాపారాభివృద్ధి కారణము. దక్షిణభారతమున నింత వ్యాపారాభివృద్ధిగల నగరములు తక్కువ. రైల్వేవారు తమ భవనస్థలములపై మ్యునిసిపాలిటికి రూ. 54,300 సాలీనాపన్ను చెల్లింతురన్న దీని వ్యాపారోన్నతి యెంతో తెలియగలదు.

వసతులు :- జట్కాలు, రిక్షాలు, టాక్సీలు, సిటీ బస్సులు విరివిగ గలవు. స్టేషనుసమీపమునను నగరములోను సత్రములు గలవు.

పూర్వచరిత్ర :- ఇది రాజకీయముగను, ఆధ్యాత్మికము గను అనాదినుండీ ప్రసిద్ధిజెంది నాటినుండి నేటివరకు నభివృద్ధి పొందుచునే యున్నది. అర్జునుడు పాశుపతాస్త్రముకొరకు తపస్సుగావించిన యింద్రకీలాద్రి కృష్ణాతీరముననే యున్నది. దీనిపై అర్జునాలయముగూడ గలదు. అగస్త్యమహర్షి ఇచ్చట మల్లీశ్వరస్వామి నారాధించినట్లు చెప్పుదురు.

ఆలయములు :- విజయవాడ గొప్పతీర్థయాత్రాస్థలము. 12 సంవత్సరముల కొకసారి జరుగు కృష్ణాపుష్కరము లక్షల కొలది యాత్రికుల నిచటి కాకర్షించును. నదీతీరమున పిండ

దానములు చేయ యాత్రికులు నిరంతరము వచ్చుచుందురు. కాశీ, రామేశ్వరములకు వెళ్ళుయాత్రికులు తప్పక విజయ వాడలో దిగి కృష్ణాస్నానము, కనకదుర్గా మల్లీశ్వరదర్శనము గావించుకొని వెళ్లుట పరిపాటియైనది.

కనకదుర్గాలయము :- కొండమధ్యభాగమున దుర్గాలయము గలదు. క్రిందినుండి శంకరమఠము ముందుగా దుర్గాలయము చేర 204 మెట్లు నిర్మింపబడియున్నవి. అమ్మవారు మహాతేజోమహిమోపేత. నిత్యము ఉ. గం. 7 నుండి రాత్రి గం. 9 వఱకు దుర్గాపూజలు జరుగును. ఈఆలయమునకు 158 యకరముల మాగాణియు, 73 యకరముల మెరకయు గలదు.

ప్రతిశుక్రవారము అమ్మవారి ఆలయమును, శ్రీమల్లికార్జునాలయమును విద్యుద్దీపములతో బహు రమణీయముగ అలంకరించుచుందురు. విద్యుజ్జలప్రసార, ప్రవాహములతో రాసలీల, గంగావతరణదృశ్యములు గాంచనగును. ఆలయముల నుండి నగరదృశ్యమద్భుతముగనుండును. అమ్మవారిని దర్శించి ఉత్తరముఖముగాచదునైన బాటన నడిచి వెళ్లుచుండిన(శ్రీమల్లికార్జునస్వామి ఆలయమువైపు) మొదట నూతనముగ సుందరముగ కట్టబడుచున్న శ్రీనటరాజశివకామసుందరీ దేవాలయము గాంచనగును. అచ్చట కొంతదూరము వెళ్ళిన శ్రీదుర్గానాగభూషణధర్మశాల గలదు. ఇటనుండి అదేత్రోవన బోయి షుమారు 80 మెట్లు దిగి, అటనుండి మరల 24 మెట్లెక్కిన

శ్రీమల్లీశ్వరాలయము చేరవచ్చును. ఇదియు అనాదిక్షేత్రము. స్వామి సంసేవ్యుడు. కొండ దిగిన నటనుండి 100 గజములలో 'క్రొత్తగుళ్ళు' అని ప్రసిద్ధిగాంచిన పెద్దఆలయము గలదు. అందు శ్రీవేంకటేశ్వర, కోదండరామ, శివాలయములు గలవు. అన్నియు నొకేపెద్దఆవరణములో నున్నవి. దీనికి ఫర్లాంగులో శ్రీకన్యకాపరమేశ్వరీధర్మశాలకు సమీపమున పెద్ద ప్రాతశివాలయము గలదు. ఇచటికి రెండుమైళ్ళలో సత్యనారాయణపురమున శరభయ్యగారిగుళ్ళు అని పిలువబడునాలయములు గలవు.

కృష్ణానది కవలియొడ్డున సీతానగర మున్నది. ఇచటి కొండప్రక్కనే శివ, కోదండరామ, ఆంజనేయాలయములు

1. కృష్ణానదిపై రైల్వేవంతెన - విజయవాడ
2. గుహాలయములోని శ్రీరంగనాయకస్వామి - ఉండవల్లి



బహురమణీయప్రదేశమున గలవు. ఇచటి అద్దాలమేడ యను పవళింపుసేవాగృహము దర్శనీయము. విశాలమగు సత్రము గలదు. పాత్రసామగ్రి నిచ్చెదరు. రైల్వేబ్రిడ్జిపై గలమార్గాన గూడ నడచి పోవచ్చును. రోడ్డు రిగ్యులేటరు బ్రిడ్జిపై రావచ్చును. వివాహములకు రు. 20/- కట్టడి గలదు. తగిన స్థలమిచ్చి పాత్రసామగ్రి మేళము వగైరా ఉచితముగా గూర్తురు.

చూడదగినవి:- రెండు పెద్ద సిమెంటుఫ్యాక్టరీలు నగరోత్తరదక్షిణాంతములందు గలవు. కృష్ణారైలుబ్రిడ్జి:- ఇంజనీరింగు నేర్పు ప్రకటించుస్థానము. ఇటు నటు కోటబురుజులవలె ఎత్తైనగడ్డలపై జనులు నడచుచుండ, క్రింద వానినడుమగా రైలుబండ్లు నిరంతరముపోవుదృశ్య మద్భుతమును గొల్పును. దీనిపొడవు సుమారు $\frac{3}{4}$ మైలు. Francis J. E. Spring C. I. P. (యింజనీయరు) చే డిశంబరు 1890 లో ప్రారంభింపబడి రూ. 35,18,000 వ్యయముతో నిర్మింపబడినది. 17-3-1893 న ఈరైల్వే బ్రిడ్జిమీదుగ ప్రప్రథమము రైలుబండి నడుపబడెను. ప్రపంచమునందలి మిక్కిలి పొడవైన రైల్వేప్లాటుఫారములలో విజయవాడ ప్లాటుఫార మైదవస్థాన మలంకరించినది. దీనిపొడవు 2210 అ. థర్మల్ విద్యుత్కేంద్రము :- ఇది కృష్ణాబ్రిడ్జి నానుకొని యున్నది. ఇచ్చటినుండి నలువైపులకు విద్యుచ్ఛక్తి, ఆల్ ఇండియా రేడియోద్వారా వార్తలు ప్రసారము గావింపబడుచున్నవి.

1. కృష్ణానది ఆనకట్ట - విజయవాడ
2. గుహాలయము - ఉండవల్లి
3. కొండపల్లి ఖిల్లా శిథిలములు





కృష్ణానది ఆనకట్ట:- సర్ ఆర్థర్ కాటన్ దొరగారిచే నిది 3713 అ. పొడవున నిర్మించబడినది. ఇది 1850 జనవరిలో ప్రారంభించి 1858 అక్టోబరులో ముగింపబడెను. కృష్ణా ప్రవాహము తీసినప్పుడు దీనిమీద బస్సులు బండ్లు పోవుచుండును.

కృష్ణా రెగ్యులేటర్ రోడ్డు వంతెన:- ఇది కృష్ణానదిపై ఆనకట్ట కెగువ నిర్మింపబడి నట్టి బ్రహ్మాండమైన కట్టడము. ఆంధ్ర ముఖ్యమంత్రి గారిచే 24-12-57 న నిది తెరువబడినది. ప్రపంచమున గల రెగ్యులేటర్ రోడ్డు బ్రిడ్జిలలో నిది ద్వితీయస్థాన మలంకరించెను. దీని నిడివి **4045** అడుగులు, వెడల్పు **24** అ. దీని పూర్తినిర్మాణమునకు **2** కోట్ల 9 లక్షలు వ్యయపడెను.

## కొండపల్లి (KONDAPALLI)

మార్గము:- ఇది సెంట్రల్ రైల్వేలో గలదు. విజయవాడ - డోర్నకల్ బ్రాడ్ గేజిలైనులో విజయవాడనుండి 10 మై. రెండవస్టేషను. బస్సులుగూడ గలవు. తిరువూరు, మైలవరము వెళ్లుబస్సులు కొండపల్లి మీదుగా పోవును.

వసతులు :- స్టేషనుసమీపమున సత్రము గలదు. కొండక్రిందిభాగమున రహదారిబంగళా గలదు.

ఖిల్లా:- ఇది సుందరారణ్యావృతపర్వతశిఖరముపై నిర్మితము. ఇది యుండుపర్వతము గ్రామమునకు వెనుకభాగమున గలదు. ఈ ప్రాంతమున ప్రకృతి అతిరమణీయము. క్రూరమృగములు, కొండముచ్చులు విశేషముగ కనుపించును. ఈ ఖిల్లా 14 వ శతాబ్దమున కొండవీటి ప్రభువైన అనవేమారెడ్డి ప్రభువు నిర్మించినట్లు చెప్పెదరు. చారిత్రికముగ దీని ప్రాముఖ్య మెంతో కలదు.

కొండపై (ఖిల్లామీద) గల కుతుబ్ షాభవన మిప్పుడు విడిది గృహముగ (Rest House) ఉపయోగింపబడుచున్నది. అచ్చట మకాముచేసి కొండపైగల వివిధవినోదముల దర్శింపనేగవచ్చును. నిరంతరము విద్యార్థులు విహారములకు వచ్చుచుందురు. చరిత్రజిజ్ఞాసువుల కిది మహోత్కృష్టస్థానము.

బొమ్మలపరిశ్రమ:- బహుకాలమునుండి యిచటి జనులలో పెక్కుర కిది పరంపరాగత గృహపరిశ్రమము. ఇచట

దారకు 'పొణికికఱ్ఱ'తో పౌరాణికవిగ్రహములు, సామాజిక దృశ్యములు, కృష్ణలీలలు, భవనములు, ఆలయములు, మహాకర్షణీయముగ సిద్ధపఱతురు. ఈబొమ్మలకు వేసెడిరంగులకొఱకు పరదేశములపై నాధారపడకుండ యింగిలీకము, నీలిమందు జిగురులతో స్వయముగ వీరే తయారు జేసికొందురు. అందు కనియే వారిబొమ్మలరంగు లెన్నాళ్ళకును మాసిపోవు. ఇప్పటికిని వీరి బొమ్మలకు ప్రాధాన్యము గలదు.

## నేలకొండపల్లి

ఇది ఖమ్మమ్మెట్టు స్టేషనులో దిగి బస్సుపై 16 మైళ్ళు వెళ్ళిన చేరనగును. శ్రీభద్రాద్రిరామదాసభక్తమహాశయుల జన్మస్థానము. వారిజన్మగృహమును కొన్నిప్రాచీన దేవాలయములును నేటికిని దర్శనీయములు.

## వేదాద్రి

విజయవాడ నుండి బస్సుమీద జగ్గయ్యపేట చేరి, అటనుండి బండ్లమీద దీనిని చేరనగును. ఇది కృష్ణాతీరమున గల నృసింహక్షేత్రము. ఇచ్చట కృష్ణ ఉత్తరవాహిని. యాత్రికులు విశేషముగ స్వామివారికి ప్రదక్షిణములు గావించి సఫలమనోరథు లగుచుందురు. ఈఆలయమునకు కొద్దియెత్తుగా పైన యోగానంద నృసింహాలయము గలదు. సత్రములు గలవు.

నదీగర్భమున లింగాకారముగలనృసింహస్వామి గలరు. నీరు తీసినప్పు డాస్వామిని సేవింపనగును. కృష్ణలోనికి దిగుటకు చక్కని మెట్లు గలవు. (ఇచ్చట నుండి తిరిగి విజయవాడ చేరవలెను.)

శ్రీనృసింహస్వామి ఆలయము - వేదాద్రి



చి ల క ల పూ డి

మార్గము:-విజయవాడ - బందరు లైనులో బందర్ నుండి యిది రెండవస్టేషను. ఇది బందర్ (మచిలీపట్నము)లో నొకభాగము. స్టేషనునుండి అరమైలులో పాండురంగాలయము గలదు. దీనిని 'క్షీరపండరి'అని వ్యవహరింతురు. బందరు సముద్ర తీరము. ఇది కృష్ణాజిల్లాకు ముఖ్యపట్టణము. ఇట 36 దేవా లయములు గలవు. నాగేశ్వరస్వామి ఆలయము దర్శనీయము.

వసతులు:-స్టేషనువద్ద రిక్షాలు, జట్కాలు లభించును. ఆలయమువద్ద భోజనపదార్థములు లభించును.

పాండురంగాలయము :- శ్రీ పండరిపురములోని విఠల్ ఆలయమువలె విశాలమైన ఆలయము. భగవంతుడే శ్రీ టేకు నరసింహముగారియందు ప్రవేశించి యింతటి మహానిర్మాణము నొనరింపజేసెను. పాండురంగనిసన్నిధి కెదురుగ శ్రీరుక్మిణీ అమ్మవారి ఆలయము గలదు. పాండురంగస్వామి నందరు ఆలింగనము గావించుకొనవచ్చును. ఈయాలయము చుట్టు నామదేవు, తుకారాము, జ్ఞానదేవు, సక్కుబాయి, జనాబాయి మొదలగు భక్తుల మందిరములు నిర్మించి పాలరాతి విగ్రహముల ప్రతిష్ఠించిరి. భక్తులు నివసించుటకు సత్రము గలదు. పండరిపురము వెళ్ళ శక్తి జాలనివా రాంధ్రదేశమున నీక్షేత్రమును దర్శించి ధన్యు లగుదురుగాక. ఆషాఢ కార్తికశుక్ల ఏకాదసులలో గొప్ప ఉత్సవములు జరుగును. యాత్రికు లనేకులు వత్తురు.

## శ్రీ కా కు ళ ము (కృష్ణాజిల్లా)

మార్గము:-ఇది కృష్ణాతీరమున గలదు. ఈపేరున రెండు గ్రామములు కలవు. ఒకటి విశాఖపట్టణముజిల్లాలో కలదు. దానినే చికాకో లందురు. రెండవది కృష్ణాజిల్లా దివితాలూకాలో కృష్ణాతీరముననే కలదు. తెనాలి - రేపల్లెలైనులో వేమూరుస్టేషను లేక కొల్లూరురోడ్డుస్టేషనులో దిగి, కొల్లూరు

చేరి, అచ్చట కృష్ణ దాటిన ఆవలియొడ్డే శ్రీకాకుళము. ఇచట రెండు ప్రసిద్ధ దేవాలయములు కలవు. ఒకటి కాళేశ్వరస్వామి శివాలయము, రెండవది ఆంధ్రమహావిష్ణునాలయము. ఈ దేవాలయశిల్పము, మూర్తివైభవము చూడదగినవి. ఈ స్వామి మహిమ అపారమైనది. స్వామితలపై ఒకప్పుడు వెంద్రుకలు మొలచెనట. అందులకేగాబోలు స్వామికి కుంకుళ్ళమాన్యము గూడ గలదు.

ఈఆలయములు 3 లేక 4 సార్లు నదీగర్భమున మునిగిపోవ జివరకు నేడు మనము గాంచు నాలయము నొక చోళ చక్రవర్తి నిర్మించెనట. ఇట గల శ్రీకాకుళేశ్వరస్వామి స్వయంవ్యక్తము. స్థలపురాణమునుబట్టి చూడ నిది యత్రిమహర్షిచే బ్రతిష్ఠగాబడినట్లు గలదు. దీని మాహాత్మ్యము బ్రహ్మాండ, స్కాందపురాణములలో గలదు.

స్వామికి చక్రవర్తులచే నొసంగబడిన బంగారుకవచము, రత్నాభరణములు గలవు. 108 సాలగ్రామములమాల యొకటి వెండితో జుట్టబడియున్నది. అమ్మవారు రాజ్యలక్ష్మి. ఆనందమును గొలుపుచుండును.

శ్రీకృష్ణదేవరాయల కిచ్చటనే యీస్వామి స్వప్నమున దర్శనమిచ్చి 'ఆముక్తమాల్యద' యనుగ్రంథమును రచియించవలసినదని యాదేశింపగా నట్లే గావించిరట. రాయలీక్షేత్రమాహాత్మ్యమునకు సంతసించి 5 గ్రామములు దాన

మిచ్చిరట. ఇవి దేవరకోట (చల్లపల్లి) సంస్థానాధీశ్వరుల యధీనమున నున్నవి.

## హంసలదీవి

(శ్రీ) కాకుళమువద్ద నావపై కృష్ణను దాటి ఆవలియొడ్డుకు వెళ్లిగాని లేక దిగువగా నాగాయలంకవరకు వెళ్లి అటనుండి గాని హంసలదీవికి నడచియో బండ్లమీదనో వెళ్ళనగును.

ఇది కృష్ణాసాగరసంగమక్షేత్రము. ఇట శ్రీవేణుగోపాల స్వామి ఆలయము దర్శనీయము.

## మోపిదేవి

పూర్వము:-ఇది కృష్ణాతీరముననే చల్లపల్లికి 5 మైళ్ళలో గలదు. ఇట సుబ్రహ్మణ్యేశ్వరాలయము ప్రసిద్ధమైనది. దూర దూరమునుండి వచ్చు యాత్రికులు మొక్కులు తీర్చుకొని పోవుచుందురు. ఈదేవాలయముప్రక్కనే సకలేశ్వరస్వామి దేవాలయముగూడ చూడదగినది. ఈలింగము పాతాళము వఱకున్నదని ప్రతీతి.

## పెదకళ్లేపల్లి

ఈ క్షేత్రమే కదళీక్షేత్రమని బ్రహ్మపురాణమున వర్ణింపబడియున్నది. ఇది కృష్ణాతీరమున దివి తాలూకాలో మచిలీపట్టణమునకు 15 మైళ్ళ దూరమున నున్నది. ఈక్షేత్రము పురాతనేతిహాసప్రసిద్ధి గాంచినది. శివరాత్రికి గొప్ప బ్రహ్మోత్సవము జరుగును. ఇట కృష్ణానది ఉత్తరవాహిని యగుటచే

నిది పరమపవిత్ర తీర్థ మాయెను. శ్రీ దుర్గానాగేశ్వరస్వామిని సేవింప శివరాత్రికి లక్షలకొలది యాత్రికు లరుదెంతురు. ఈ యాలయము చల్లపల్లి ప్రభువుల యధీనమున గలదు.

## ఉండవల్లి

**మార్గము:-**(తిరిగి విజయవాడ చేరిగాని లేక చిలకల పూడి, శ్రీ కాకుళము వెళ్ళకపూర్వముగాని, ఉండవల్లి దర్శింప నగును.)ఉండవల్లి కృష్ణానది కావలియొడ్డున విజయవాడనుండి 3 మై. దూరమున గలదు.

ఇది యొక కొండలో తొలచిన నాలుగంతస్తుల గుహాలయము. దీని ఐదవఅంతస్తు అసంపూర్తిగ నున్నది. పైవఱ కెక్కుటకు మెట్లున్నవి. సర్వసాధారణముగ గుహాలయములు బౌద్ధ, జైనులకు సంబంధించి గాన్పించునుగాని ఉండవల్లి గుహాలయ నిర్మాణము, దాని శిల్పము అందలి విగ్రహములను బట్టి చూడ నిది విష్ణ్వాలయమని స్పష్టమగుచున్నది. ఇందలి అనంత శయనస్వామి సంసేవ్యుడు. విగ్రహము చాలపెద్దది. శ్రీరంగము లోనిస్వామిని బోలియుండును. 14, 16, శతాబ్దులనాటి రెడ్డి రాజుల శాసనములనుబట్టి యీఆలయప్రాశస్త్యము వ్యక్త మగును.

వసతులు:- చిన్నసత్రము గలదు. నీటివసతి గలదు. కాని భోజనపదార్థములను బెజవాడనుండి కొనిపోవలెను.

## మంగళగిరి

మార్గము:- ఇది విజయవాడ - గుంటకల్ మీటర్ గేజిలో విజయవాడనుండి 7 మై. గుంటూరునుండి బస్సులు గలవు. 12 మై. 0-50 బస్సుచార్జి. అట్లే విజయవాడనుండిగూడ బస్సులు గలవు. ఆలయము, స్టేషనుకు 2 ఫర్లాంగులదూరము. స్టేషను నిటీవల సుందరముగను, విశాలముగను నిర్మించిరి.

ఇది గొప్పక్షేత్రము. ఇచ్చట గొప్ప నృసింహాలయములు రెండు గలవు. ఒకటి కొండక్రిందను, మఱియొకటి

శ్రీ నృసింహస్వామి ఆలయము - మంగళగిరి



కొండపైనను గలదు. క్రిందిది శ్రీలక్ష్మీనృసింహస్వామివారి ఆలయము. ఇది విశాలమై నాల్గుప్రక్కల పెద్దగోపురములతో నున్నది. కొండపైది శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి ఆలయము. ఉత్తరదేశీయులు దీనిని 'పన్నానరసింగ' అందురు. ఇది యొక యగ్నిపర్వతమని ప్రతీతి.

మంగళగిరిక్షేత్రమాహాత్మ్యము బ్రహ్మవైవర్తపురాణము నందు భవానీశంకర గీతారూపమున వివరింపబడియున్నది.

నముచిని జంపిన భయంకరాకృతితో శ్రీమహావిష్ణువు శ్రీనృసింహమూర్తియై అర్చారూపమున మంగళాద్రియందుండెను. ఆ భయంకరమూర్తిని ప్రసన్నునిజేయుటకు దేవతలు ప్రార్థించగా శ్రీనృసింహమూర్తి భక్తులతో అమృతము తెమ్మనియు, తా నచ్చట నారగించెదనని యు జెప్పెను. అంతట దేవత లమృతము తెచ్చిరి. శ్రీనృసింహస్వామి లక్ష్మీసమేతుడై ఆ యమృతకలశములో సగము తా నారగించి, మిగిలిన సగమును దనభక్తులకు నిచ్చెను. అప్పుడు శ్రీస్వామివారు దేవాదిభక్తులతో కృతయుగమున నమృతమును, త్రేతాయుగమున నేతిని, ద్వాపరయుగమున పాలను, గలియుగమున బటిక బెల్లము, బెల్లముపానకములను దాను సగ మారగించి, మిగిలినసగమును భక్తులకు నిచ్చెదనని చెప్పెను. అప్పటినుండియు న దేవిధముగా యుగధర్మానుసారముగా జరుగుచున్నది.

దిగువసన్నిధి:- పాండవులలో అగ్రజుడగు యుధిష్ఠిరునిచే కొండక్రింది నృసింహస్వామి ప్రతిష్ఠింపబడెనని బ్రహ్మవైవర్త పురాణమునందే చెప్పబడినది. విజయవాడయందలి యింద్ర కీలాఖ్యపర్వతముపై నర్జునుడు తపంబొనర్చుటచే బాండవుల కీ వైష్ణవాశ్రమము చిరపరిచితమే. ధర్మరాజు శ్రీమన్నారాయ ణుండైన శ్రీకృష్ణస్వామిచే బ్రేరితుడై, భీమునిచే దీసికొనిరాబడిన గండకీశిలను నృసింహమూర్తిగా శిల్పి చిత్రించగా, వైష్ణవా శ్రమవాసుల సాయమున తనతమ్ములతోను, భార్యయగు ద్రౌపదితోడను శ్రీలక్ష్మీనృసింహస్వామివారి అర్చాబింబ మును మంగళాద్రికి దక్షిణభాగమున బ్రతిష్ఠచేయించెను.

కొండక్రింది శ్రీలక్ష్మీనృసింహాలయము దక్షిణదేశా లయములను బోలి, ప్రాకార గోపురాద్యలంకారములు గల్గి, మహావైభవముతో జూపట్టును. ముఖద్వారముపై మహో న్నతమగు పదొకండంతస్తుల గాలిగోపురము గలదు. అమ్మ వారు శ్రీ రాజ్యలక్ష్మీదేవి. ఈ ఆలయగోపురములు మైళ్ళ కొలది దూరమునకు కనిపించుచుండును.

ఉత్సవము - 1. ముక్కోటి ఉత్సవము - ఇది మార్గశిర శుద్ధ దశమి ఏకాదసులలో జరుగును. 2. బ్రహ్మోత్సవములు: ఫాల్గునశుద్ధపంచమి మొదలు పూర్ణిమవరకు. (రథోత్సవము)

క్రీ. శ. 1783 ప్రాంతమున శ్రీరాజా వాసిరెడ్డి వేంక టాద్రినాయుడు బహదరుగారు పూర్వ మీ యాలయప్రాకార

గోపురశిఖరముల నిర్మించి కలశములకు బంగారు మలామా చేయించి ధన్యులైరి. మహాభక్తులైన శ్రీమల్లాది సుబ్బదాసు గారు నలువదేండ్లక్రింద ఆ కలశముల కన్నిటికి మరల బంగారు మలామా చేయించి, నూతనశోభను గల్పించి సిద్ధిపొందిరి.

నిరతాన్నదాత్రి, తపస్విని కీ॥ శే॥ కైవారం బాలాంబ గారిపేరు వినని ఆంధ్రు డుండడు. ఆమె యిట నిరతాన్న సత్రము నేర్పఱచి యాత్రికుల కత్యాదరముతో భోజనాది వసతులు, సపర్యలు గావించి, తమజీవిత మంతయు నృసింహ స్వామి కైంకర్యమున గడపి తరించిరి.

ఎగువసన్నిధి :- కొండ పైభాగమున శ్రీ పానకాల లక్ష్మీనృసింహస్వామివారి ఆలయము గలదు. కొండపైకి దాదాపు 500 మెట్లు గలవు. స్వామిమహిమ అద్భుతము. భక్తులు శక్తికొలది బిందెడుగాని, చెంబెడుగాని, పానకము సమర్పించిన, స్వామి అందు సగమునే గ్రహించి మిగిలిన సగ మును వెడలగ్రక్కును. ఇది సర్వులకు ప్రత్యక్షము. నిరంతరము పానకముతో ఆలయ మంతయు బంకలు సాగుచుండినను చిత్రి మేమోగాని ఒక్కచీమగాని, ఈగగాని అచ్చట కన్పించదు.

## పెదకాకాని

మార్గము :- మంగళగిరినుండి రైలుమీాద వచ్చి, నంబూారు స్టేషనులో దిగిన సుమారు 2 మై. ఉండును. అచ్చట నుండి బండ్లు గలవు. మంగళగిరినుండి బస్సులో వచ్చిన కాకాని

లోనే దింపును. అటనుండి షుమారు రెండుమైలు దూరములో ఆలయములు గలవు. లేదా గుంటూరునుండి 6 మై. సిటీబస్సు 0-31. నేరుగ ఆలయమువద్దకు పోవుబస్సులు గలవు. రిక్షా 0-37. జట్కాలును పోవును.

నంబూరుస్టేషను కెదురుగ రేడియోబ్రాడ్ కాస్టు స్టేషను, హేమలతా టెక్స్టైల్సు మిల్లు గలదు. (నూలుమిల్లు)

### శ్రీ మల్లేశ్వరస్వామివారి ఆలయకైంకర్యపు కట్టడులు

| | | | |
|---|---|---|---|
| విఘ్నేశ్వరపూజ | 0-50 | రుద్రాభిషేకము | 6-00 |
| ఏకాభిషేకము | 1-50 | మహారుద్రాభిషేకము | 25-00 |
| స్వామికి సహస్రనామార్చన | 2-00 | పొంగలి త్రిప్పినందుకు | 0-12 |
| ,, అష్టోత్తరనామార్చన | 0-50 | పోగులు కుట్టినందుకు | 0-50 |
| వీరభద్రస్వామికి అష్టోత్తరము | 0-50 | కర్పూరహారతి | 0-06 |
| శాంతికళ్యాణము | 100-00 | కర్పూరహారతి 40 రోజులకు | 2-50 |
| వివాహము | 10-00 | దేవాలయముచుట్టు త్రిప్పినందుకు పెద్దపశువునకు | 0-25 |
| ఉపనయనము | 6-00 | | |
| సత్యనారాయణవ్రతము | 10-00 | దేవాలయముచుట్టు త్రిప్పినందుకు చిన్నపశువునకు | 0-12 |
| అన్నప్రాశనము | 1-00 | | |
| నామకరణము | 1-00 | గొఱ్ఱె, మేక 100కి | 1-50 |
| బండిపూజ | 1-50 | బస్సు, లారీ త్రిప్పినందుకు | 1-00 |
| వీపుప్రభ అర్చన | 0-25 | ఆంజనేయస్వామిపూజ | 1-00 |
| కేశఖండనము | 0-50 | నందికేశస్వామిపూజ | 1-00 |

N. B. 1. రుద్ర, మహారుద్రాభిషేకములు, 2. కళ్యాణము, 3. సత్యనారాయణవ్రతము, మొ॥ 7 ముందుగా తెలుపవలెను. శాంతికళ్యాణ, వివాహములలోని తలంబ్రాలబియ్యము చాకలివాండ్రకు చెందును. దర్శనవేళలు : ఉ. గం. 6-12. సా. గం. 6-8 గం.

సాంబశివాలయము:- ఈ దేవుని మహాప్రతిభ యిటీవల బహుగుణితమయ్యెను. ప్రతి ఆదివారము వేనవేలు యాత్రికులు బండ్లు, ప్రభలు కట్టుకొనివచ్చి మ్రొక్కుబడులు చెల్లించి గొప్ప తిరునాళ్ళు జరుపుచుందురు. ఇట వివాహోపనయనములును జరుగును. వ్యాధిగ్రస్తులు, సంతానవిహీనులు మొదలగు వారచటనే యుండి నిత్యము ప్రదక్షిణములు చేయుచుందురు. సత్రములు గలవు. అన్ని వస్తువులు దొరకును. ఇచటినుండి 6 మైళ్ళలోనున్న స్వస్థానమగు గుంటూరునగరము చేరనగును.

సమాప్తము.



జూపిటర్ ప్రింటింగ్ ప్రెస్, బ్రాడీపేట, గుంటూరు-2.

# యాత్రా మార్గదర్శి

## అనుబంధములు


1. నానాభాషాపదములు-వాక్యములు
2. సత్రములు వానివివరములు
3. సామానులుంచుకొను విధానము
4. వస్తువుల జాబితా
5. తర్పణములు వంశావళి
6. వివిధ యాత్రామార్గములు
7. యాత్రిల ఖర్చుల వివరము
8. యాత్రామార్గదర్శి-అభిప్రాయము
9. అకారాదివరుసలలో క్షేత్రముల జాబితా [లు


### 1. నానాభాషాపదములు, వాక్యములు

ఆయాక్షేత్రములందు యాత్రికు లచటిజనులతో సంభాషించుట కుపకరించువాక్యముల నాలోచించి, యీయవి తయారుచేయబడినవి. ఈవాక్యములతోను, మాటలతోను, యాత్రికులు పరభాషలవలన ఇబ్బంది లేకుండ యాత్రలు సేవించి రావచ్చును. మాటలు, వాక్యములు ఉత్తరభారత దేశమున వ్యవహరింపబడు ముఖ్యభాషలలో వ్రాయబడినవి ; మిగిలినభాషలలో దక్షిణ యాత్రామార్గదర్శియందు వ్రాయ బడెను గాన పాఠకులు గమనింప ప్రార్థన.

యాత్రోద్దేశములు, ప్రాచీనకాలయాత్రలు, యాత్రాదీక్ష, యాత్ర కనుకూలమైనకాలము, సమారాధనలు మొదలగు ముఖ్యాంశముల గూర్చి దక్షిణభారత యాత్రామార్గదర్శియందు చూడగోరుచున్నాము.

| తెలుగు | ఇంగ్లీషు | మహారాష్ట్రం | గుజరాతు | హిందీ | బెంగాలీ | ఓఢ్రము | |
|---|---|---|---|---|---|---|---|
| **దైవసంబంధము** | | | | | | | |
| 1. టెంకాయ | కోకోనట్ | నారెల్ | నారిఏల్ | నారెల్ | నారికూల్ | నొదియా | 1. |
| 2. కర్పూరము | క్యాంఫర్ | కాపూర్ | కపూర్ | కపూర్ | కపూర్ | కొర్పూరొ | 2. |
| 3. అగరువత్తులు | అగర్‌బత్తీస్ | ఊద్బత్తి | అగర్‌బత్తీ | అగర్‌బత్తీ | బత్తీ | గుప్పాఖరి | 3. |
| 4. దేవాలయము | టెంపిల్ | మందిర్ | మందిర్ | దేవాలా | మందిర్ | దెవళొ | 4. |
| 5. పూలమాల | గార్లండు | ఫూలాంచా హార్ | మాలా | ఫూల్ కా హార్ | మాలా | ఫుల్లొ మాళొ | 5. |
| **సంఖ్యావాచకములు** | | | | | | | |
| 1. ఒకటి | వన్ | ఏక్ | ఏక్ | యేక్ | ఏకటా | ఏకొ | 1. |
| 2. రెండు | టు | దోన్ | బె | దో | దూటా | దూయి | 2. |
| 3. మూడు | త్రి | తీన్ | త్రిణ | తీన్ | తీన్‌టా | తీని | 3. |
| 4. నాలుగు | ఫోర్ | చారో | చార్ | చార్ | చార్‌టా | చారి | 4. |
| 5. ఐదు | ఫైవ్ | పాచో | పాంచ్ | పాంచ్ | పాంచటా | పాంచొ | 5. |
| 6. ఆరు | సిక్స్ | సహా | ఛ | ఛె | ఛటా | ఛొ | 6. |
| 7. ఏడు | సెవెన్ | సాతో | సాత్ | సాత్ | సాట్టా | సాతే | 7. |
| 8. ఎనిమిది. | యైట్ | ఆటో | ఆఠ్ | ఆట్ | ఆటా | ఆఠొ | 8. |
| 9. తొమ్మిది | నైన్ | నవ్ | నవ్ | నౌ | నవ్‌టా | నోహొ | 9. |
| 10. పది | టెన్ | దాహా | దస్ | దస్ | దస్‌టా | దోసొ | 10. |

వంటసంబంధము

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. దుకాణము | షాప్ | దుఖాన్ | దుకాన్ | దుఖాన్ | దుఖాన్ | దుఖాణో | 1. |
| 2. విస్తరి | లీఫ్ | పత్రివాళి | పాత్రర్ | పత్ తా | పతాత్రివళీ | ఖొల్లిపాత్రొరా | |
| 3. వక్క | నట్ | సుపారి | సోపారి | సూపరి | సూపరీ | గువా | 3. |
| 4. తమలపాకు | బీటెల్ | పాన్ | పాన్ | పాన్ | పాన్ | పన్నొ | 4. |
| 5. ఆవాలు | మస్టర్‌సీడ్స్ | | రాయి | రాయి | సున్‌సూ | సొరిసొ | 5. |
| 6. ఉప్పు | సాల్టు | మీఠు | మీఠు | నమ్మక్ | నూన్ | నునొ | 6. |
| 7. అన్నము | రైస్ | భాత్ | భాత్ | ఖానా | చావల్ | భత్తొ | 7. |
| 8. వంటచెఱకు | ఫైర్‌వుడ్ | లాకుడ్ సర్పన్ | లాకిడా | లకిడి | లక్‌డికాల్ | కట్టొ | 8. |
| 9. పప్పు | డాల్ | దాల్ | దాళ్ | దాల్ | డాల్ | దళ్లి | 9. |
| 10. పెరుగు | కర్డ్స్ | ధయి | దహీ | వూత్ | దహీ | బొసాదొయి | 10 |
| 11. పొయ్యి | అవెన్ | చూలా | సగడి | చుల్లా | చులీ | చుల్లి | 11. |
| 12. చీపురు | బ్రూం | కెరొసాని | సావరణి | ఝూడు | గాచ్ర | ఐంముని | 12. |
| 13. బియ్యము | రైస్ | తాందోళ | బొఖా | చావల్ | చావల్ | చవులొ | 13. |
| 14. గోధుమపిండి | వీట్ ఫ్లావర్ | కనిక్ | ఘువునోలోట్ | గేహూ కా ఆటు | ఆటా | గొహొమ చున్న | 14. |
| 15. కందిపప్పు | మెయిన్ | తురుచిదాల్ | తువెరసీవాళి | తుఒర్ కేదాల్ | డల్లి | హొరొదొదళ్లి | |
| 16. మిర్చి | చిల్లీస్ | మిర్చి | మర్చా | మిర్చా | మర్చి | మొరిచొ | 16. |
| 17. మిరియాలు | పెప్పర్ | మిరి | తీఖ | కాళిమిర్చి | గోల్‌నే | కొళొమొరిచొ | |

| తెలుగు | ఇంగ్లీషు | మహారాష్ట్రం | గుజరాతు | హిందీ | బెంగాలీ | ఓఢ్రము | |
|---|---|---|---|---|---|---|---|
| 18. చింతపండు | టామరిండ్ | చించ్ | ఆమల్ | అంలి | ఉమ్లీ | తెంతులి | 18. |
| 19. పాలు | మిల్క్ | దూద్ | ధూద్ | ధూద్ | దూద్ | ఖీరో | 19. |
| 20. బెల్లము | జాగరీ | గూడ్ | గోళ్ | గూడ్ | గుడ్ | గుడో | 20. |
| 21. కారము | చిల్లీ పౌడర్ | టిక్కట్ | మర్చ్ | ఫ్యారు | జాల్ | రగ్గో | 21. |
| 22. అగ్గిపెట్టె | మాచ్ బాక్సు | అగ్గిపెట్టె | మాతీస్ | ఆగీ కీ పేటీ | మాతీస్ | గ్యాసిలి(నియా పెది) | 22. |
| 23. మంచినీరు | ఫ్రెష్‌వాటర్ | పాని | పాణీ | విరా పానీ | పానీ, బోలీ | బొళ్లోపా | 23. |
| 24. నెయ్యి | ఘీ | తూప | ఘీ | ఘీ | ఘీ | ఘియో | 24. |
| 25. పంచదార | షుగర్ | శాకర్ | ఖాండ్ | షకర్ | చీనీ | చెన్ని | 25. |
| 26. మజ్జిగ | బట్టర్ మిల్క్ | తాక | ఛాస్ | ఛాచీ | మఠా | చోల్ల | 26. |
| 27. కూరలు | వెజిటెబులు | తర్కారీ | సాక్ | తర్కారీ | తర్కారీ | తోర్కారి | 27. |
| 28. ఆకుకూర | లీఫ్ వెజిటెబుల్ | | శాకీ | | ఛాచీ | సగ్గో | 28. |
| 29. బీరకాయ | | దోడకె | తురియు | తురయి | | జొన్ని | 29. |

ఇతర వస్తువుల పేర్లు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. గది | రూమ్ | ఖోలీ | ఓరడీ | కమరా | బాడీ | గొరిభిరి | 1. |
| 2. ఉత్తరము | లెటరు | పత్ర్ | కాగళ్ | ఖత్ | చీటీ | చిటు | 2. |
| 3. ఔషధము | మెడిసన్ | ఔషధ్ | దవా | దవా | అసూద్ | ఔషదో | 3. |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 4. కొండ | హిల్ | డోంగర్ | డూంగర్ | పహాడ్ | పాహాడ్ | పార్వతో | 4. |
| 5. దీపము | ల్యాంప్ | దివా | దివో | చిరాక్ | దివా | దివా | 5. |
| 6. తాళము | లాక్ | కిలువ్ | తాళూ | ఖోపుల్ | తాళా | కొంచి | 6. |
| 7. బండి | కార్టు | గాడి | గాడీ [పాత | గాడీ [న్ | గాడీ (న్ | సాగాదొ | 7. |
| 8. పండ్లపొడి | టూత్ పౌడర్ | రాక్ | దాంతఘసవా | దాంతూమంజ | దాంతూమంజ | దంతోగోసా | 8. |
| 9. సిరా | ఇంక్ | శాయి | శ్యాయీ | శ్యా | సిరా, కాళీ | సిరా | 9.(గుండు |
| 10. వేపపుల్ల | మార్గోసాస్టిక్ | నింబాచికాడ్ | | నీంబుకాదాః | నీంకాదాతూ | నిమ్మొకట్టు | 10. |
| 11. బాడుగ | హైర్ | బాడేచిగాడి | ఖదూ | ఖాడా (తూ | కిరయూ | బోదా | 11. |
| 12. కూలి | కూలీ | గారి | హేళ్ మజూరి | మజ్దూర్ | కూలీ | కుల్లి (ములియా) | |
| 13. బొక్కెన | బకెట్ | బాల్టి | బాల్టిదోళ్ | బాల్టిడోల్చి | జాలీ | బాల్చి | 13. |
| 14. త్రాడు | రోప్ | దోర్, సోల్ | రాంఘంవ్రూ | రశీ | రస్సీ | దోవుద | 14. |
| 15. బావి | వెల్ | విహిర్ బారవ | కులో | బావడీ | కువా | కుంవో | 15. |
| 16. మరుగుదొడ్డి | లెట్రిన్ | సెత్ఖానా | సండాస్ | టట్టీ | పాయిఖానా | పయిఖానీ | 16. |
| 17. మార్కెట్టు | మార్కెట్టు | మండయి | శాక్ మార్కెట్ | మార్కెట్ | మార్కెట్ | హట్టో | 17. |
| 18. గ్రామం | విలేజ్ | గాల్ | గామదు | ఖేడా | గావు | గాః | 18. |
| 19. సముద్రం | సీ | సముద్ర | దరియోావ | దర్యా | సముద్రం | సాముద్రో | 19. |
| 20. నది | రివర్ | నది | నదీ | నద్దీ | నదీ | నొది | 20. |
| 21. కాలువ | కెనాల్ | | నాళూ | నాలా | నర్దవా | నళో | 21. |
| 22. చెఱువు, కొలను | టాంక్ | తళె | | కుంతా | తలావ్ | పొక్రి (బొందో) | 22. |
| 23. దోమ [ను | మస్కిటో | | మచ్ఛర్ | మచ్ఛర్ | మచ్ఛ | మొచ్చా | 23. |

| తెలుగు | ఇంగ్లీషు | మహారాష్ట్రం | గుజరాతు | హిందీ | బెంగాలి | ఓఢ్రము | |
|---|---|---|---|---|---|---|---|
| 24. వేపచెట్టు | మార్గోసాట్రీ) | నింబాచాఝాడ్ | లీమడనుఝాడ్ | నీమాకాఝాడ్ | నింబ | నిమ్మొగాచ్చొ | |
| 25. నిమ్మపండు | లైమ్ | లింబుఫల్ | లీంబూ | లీమూ | లెము | పచిలాలెంబు | 25 |
| 26. పసుపు | టర్ మెరిక్ | హళద | హళదవ్ | హల్దీ | హల్దీ | హళోలాది | 26. |
| 27. ధనియాలు | కోరియాండర్ | ధని | దాణా | ధనియా | ధనియా | ధోనియా | 27. |
| 28. ఇంగువ | ఇసఫెటీడా | హింగ్ | హింగ్ | హీంగ్ | హింగ్ | హింగు | 28. |
| 29. సున్నము | చునామ్ | చూనా | చూనో | చున్నా | చున్ | చున్నొ | 29. |
| 30. అల్లము | గ్రీన్ జింజర్ | ఆలా | ఆదూ | అద్రక్ | అర్ద్రా | వోద్దా | 30. |
| 31. పొట్లకాయ | స్నేక్ గోరడ్ | పాడూడో | బీచెండుపండో | చిచ్చింగాయ | చిచ్చింగాయ | పుట్లొ | 31. |
| 32. దోసకాయ | కుకుంబర్ | భీభడ | కంకిడీ (శా | కంకిడీ | | కకుడి | 32. |
| 33. వంకాయ | బ్రింజాల్ | వాంగు | రీంగణ | బయగన్ | బెగునూ | బంగిణో | 33. |
| 34. పులుసు | భాత్ | | ఖట్టాశ్ (పానీ | ఖట్టా | కట్టా | అంబిలొ | 34. |
| 35. చారు | పెప్పర్‌వాటు | సారు | మినూబాఆటా | చార్ | | (తెలుపని) | 35 |
| 36. నిప్పుపుల్ల | మాచ్ | | దీపాసళి | అంగార్ కాడీ | గ్యాసలై | నియాఖది | 36. |
| 37. బొగ్గులు | చార్‌కోల్ | కోళసె | కోల్‌సా | కోల్సా | కోయిల్ | ఒంగారొ | 37. |
| 38. రోలు | మార్‌టర్ | వుఖళీ | | వక్లీ | | చెసడా | 38. |
| 39. రోకలి | పెసిల్ | ముసళీ | సాంబేలు | ముస్సల్ | | ఆదె | 39. |
| 40. సూది | నీడిల్ | సూయ | సోయ్ | సూయియా | సూయి | చుంచి | 40. |
| 41. దారము | త్రెడ్ | దోరా | దోరో | త్రాగా | సుత్తా | సుత్తా | 41. |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 42. తలనొప్పి | హెడేక్ | డో కోదుఖ | మాథానోదుఖా | సిర్_దర్ద్ | మొత్తాపెదం | ముందొబొత్తా | |
| 43. పాలవాడు | మిల్క్ మన్ | గౌళి | దూద్ వాళో } (వో | దూద్ వాలా | గువాలా | ఖిరోలాహి - (గాదా) | 43. |
| 44. మంగలి | బార్బర్ | నావిసా | నావి | హజారి | నాపిత్ | బొందారి | 44. |
| 45. చాకలివాడు | వాషర్ మన్ | పరీట్ | ధోభి | ధోబీ | ధూబి | దుభా | 45. |
| 46. వైద్యుడు | డాక్టర్ | వైద్య | డాక్టర్ | హకీం | వైద్య | బొయిదో | 46. |
| 47. వెల | ప్రైస్ | భావు | భావ్ | ఖీమత్ | కొత్త | ధగా (ముల్లొ) | |
| 48. చరిత్ర | హిష్టరి | | ఇతిహాస్ | తాకీర్ | ఎకయినబారో | చారిత్రొ | 48. |
| 49. నేడు | టుడే | ఆజ్ | ఆజ్ | ఆజ్ | ఆజ్ కె | అజి | 49. |
| 50. రేపు | టుమారో | ఉదయ్ | కాల్ | సచా, కల్ | కల్ | కల్లికి | 50. |
| 51. నిన్న | యెస్టర్ డే | కాల్ | గంలకాల్ | కల్ | కల్ | కల్లి | 51. |
| 52. గంట | అవర్ | గంట | వఖత్ | గంతా | కొత్తొ టైము | గొంటొ | 52. |
| 53. చిల్లర | ఛేన్ జి | చిల్లర | చిల్లర్ | చిల్లర్ | రుజురా [ఓంను | రెజ | 53. |
| 54. ఎచ్చట | హ్వేర్ | కుటోర్ | క్వాc | కహా | కుత్తాయు | కోటె | 54. |
| 55. ఎంత | హౌమచ్ | కెతి | కేటలు | కితా | కొత్తొ | కెతె | 55. |

క్రియలు

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. చేయు | డూ | కరా | కర్ | కర్ | కరో | కొరొ | 1. |
| 2. వెళ్ళు | గో | జావా | జా | జా | చలెజావు | జా | 2. |
| 3. నడచు | వాక్ | చలా | చాల్ | చల్ | హెంటేజవా | చెల్లె | 3. |

| తెలుగు | ఇంగ్లీషు | మహారాష్ట్రం | గుజరాతు | హిందీ | బెంగాలీ | ఓఢ్రము | |
|---|---|---|---|---|---|---|---|
| 4. పరుగెత్తు | రన్ | పాలా | దోడ్ | ధౌడ్ | దేడె | ధవుడె | 4. |
| 5. తిను | ఈట్ | ఖావా | జమవు | ఖా | ఖేతే | ఖా | 5. |
| 6. కొను | బై | ఘ్యా | ఖరీదవు | ఖరీదు | కికిన్న | కిన | 6. |
| 7. అమ్ముట | సెల్ | వికుండకా | వెంచవు | బేచ్ | కిర్బా | బిక | 7. |
| 8. ఇచ్చుట | గివ్ | ద్యా | దేవు (ఆపవు) | దే | దిబ్బి | దే | 8. |
| 9. చూచుట | సీ | దేఖా | జోవు | దేఖ్ | దకితేచి | దఖే | 9. |
| 10. పరుండు | స్లీప్ | సోజావ | సూవు | లేట్ | సోయిజావో | సో | 10. |
| 11. వండు | కుక్ | రాన్దా | రాంవుద్ | పకానా | రాంధ్నకరో | రాందె | 11. |
| 12. సెనగపప్పు | రెడ్ గ్రామ్ధా | చనాగాదాల్ | చనాణిదాల్ | | చోనాడాడ్ | చణాజాయి | 12. |
| 13. మినపపప్పు | బ్లాక్ గ్రామ్(ల్ | ముగాదాల్ | అడద్నిదాళ్ | | ఉరుదాడాళ్ | బిరిజాయి | 13. |
| 14. పెసరపప్పు | గ్రీన్ గ్రామ్ | ముగాబాదాల్ | మగన్నీదాళ్ | | మూంగడాళ్ | ముగ్గొజాయి | 14. |
| 15. సెనగలు | రెడ్ గ్రామ్ | చణా | చణా | | చోనా | చొణా | 15. |
| 16. గోధుమ | వీట్ | ఘేూ | ఘవుం | గేవ్ | గోధుమ | గోహమో | 16. |

# నా నా భా షా వా క్య ము లు

తె=తెలుగు, మ=మహారాష్ట్రము, గు=గుజరాష్ట్రము, హిం=హిందీ, బెం=బెంగాలీ

## 1

తె : తమది యేయూరు ?

మ : ఆప్లాచె కాంచ్ గావ్ ?

గు : తమె క్యాంవా రహేవాసీఛో ?

హిం : ఆప్ కా క్యా గాఁవ్ హై ?

బెం : ఆపని కోన్ దేశేర్ లోక్ ?

## 2

తె : ఇది యేయూరు ?

మ : ఏ కంచే గావ్ ?

గు : ఆజగ్యామను నామశుం ?

హిం : ఇస్‌కా క్యా గాఁవ్ హై ?

బెం : ఏఇస్థానేర్ నామ్‌కి ?

## 3

తె : దేవాలయ మెంతదూరమున్నది ?

మ : హికడేహానూంకాడేదూర్ హై మందిర్?

గు: మందిర్ కేరలుం దూర్ చే ?

హిం: మందిర్ కిత్‌నా దూర్ హై?

బెం : మందిర్ కత్ దూరే ఆఛే ?

## 4

తె : దేవాలయమునకు దారి యేది?

మ : మందిర్‌లా కంచబాజూలావాట్ హై ?

గు : మందిర్ మాంవానోరస్తోకయో?

హిం : మందిర్ కో జానే కేలియే రాస్తా క్యా హై?

బెం : మందిరే జాయిబార్ రాస్తా కోన్‌టి ?

## 5

తె : స్వామిదర్శన మెప్పుడగును ?

మ : కంవ్హా భగవాన్ సే దర్శన్ హోతే?

గు : కయేకయే వఖ్ తే శ్రీభగవాన్ నాం దర్శన్ థాయేఛే ?

హిం: భగవాన్ కా దర్శన్ కబ్ హోగా?

బెం : ఠాకూర్‌దర్శన్ కోన్‌కోన్? సమయే హాయ్ ?

## 6

తె : ఇప్పుడెన్ని గంటలైనది?

మ : అధా కత్తి ఘంటావాజులా?

గు : అత్యారే కేటలా వాగ్యాఛే?

హిం : అబ్ కితనే బజే హై?

బెం : వస్తూహానే కటా బేజేఛే!

## 7

తె : మార్కెట్టు ఎక్కడ? దారియేది?

మ : ఇకడే కంణావాట్ మార్కెలా ?

గు : బజార్‌క ఇతరఫ్ ఛేనేకయోరస్తేథీ జఇశకాయే?

హిం : మార్కెట్ కహాఁ హై? ఉసకా రాస్తా క్యా హై?

బెం : బజార్ కోన్‌దికే ఎపంజా ఇవార్ రాస్తా కోన్‌టి!

## 8

తె : స్నానమునకు నదిగలదా? లేక చెరువు గలదా?

మ : హికడ్డాస్నానాలానదీహై కాయ్?

గు : స్నానకరవా మాటె నదీ కే తలావ్ ఛేకే ?

హిం : క్యా నహానే కేలియే నదీ హై? యా తలాబ్ హై?

బెం : స్నానేర్ జన్యనదీ వా పుష్కరిణీ ఆఛే కి?

## 9

తె : బావియెంత దూరములోనున్నది?

మ : హిక్కడా స్నానాల్ ఘంటా కట్టహై?

గు : కూవో కేటలో దూర్ ఛే?

హిం : కువాఁకిత్ దూర్ పర్ హై?

బెం : కుయాపర్యంత్ కత్ దూర్ రాస్తాహ ఇవే?

## 10

తె : ఏసత్రములో దిగుట మంచిది ?

మ : కాంబా సత్రమాంది సౌఖ్యహై ?

గు : తమే కఇ ధర్మశాలా మా టెధలా మణ్ కరోచో?

హిం : కిస్ ముసాఫర్ ఖానేమేఁ రహనా అచ్ఛాహై ?

బెం : ఆప్నికోన్ ధర్మశాలరి భాల్ మనేకరేన్?

## 11

తె : సత్రముఎంతదూరములోఉన్నది?

మ : సత్రయిక్కడే హాసుంకోడా దూర్ హై?

గు : స్టేశన్ థీధర్మశాలా కేటలీ దూర్ ఛే ?

హిం : ముసాఫర్ ఖానాకిత్ నేదూర్ పర్ హై?

బెం : స్టేశన్ హఇనేధర్మశాలా కత్ దూరే ఆఛే ?

## 12

తె : బండిబాడుగ ఎంత? కూలిఎంత ?

మ : గాడీచకిరాయ్ కోడా? మజూరి కోడడాహై ?

గు : గాడీభాడుత థాకులీ ఖర్చు కేట్లు పడ్ శే?

హిం : గాడీకాకిరాయా కిత్ నాహై?

బెం : గాడీభాడా ఓకులీఖర్చు కత్ లాగిలే ?

## 13

తె : వంటచెరుకు అమ్మునుకాణం ఏది?

మ : లాకడా కుట్టా మిల్తా?

గు : కోల్ సా తథాలాక్ డానీ వఖార్ క్యాంఛే ?

హిం : రసోఈకే లర్ డే బేచ్ నేకా దుకాన్ కహాఁ హై ?

బెం : కయేలా వాకాఠేర్ దోకాన్ కోథాయ్ ?

## 14

తె : బియ్యము, పప్పు, అమ్ముఅంగడి యెక్కడ కలదు ?

మ : తాందల్, దాల్ వగైరాచ దుకాణకుట్టా హై?

గు : మోదీ (కరియాణా) నీ దుకాన్ క్యాంఛే?

హిం : చావల్ దాల్ బేచ్ నేదుకాన్ కహాఁ హై?

బెం : ముదీర్ దో కాన్ కోథాయ్?

## 15

తె : కూరలు, పెరుగు ఎచ్చట అమ్ముదురు?

మ : తర్కారీ, ధై కుఠ్ఠే మిళె?

గు : శాక్ భాజీ తథా దహీ క్యాం మళ్ శే?

హిం : తర్ కారీ ఔర్ దహీ కహాఁ మిల్ తీ హై?

బెం : శాక్ సబ్జీఓదఇ రేబాజార్ కోన్ దికే?

## 16

తె : వెల ఎంత?

మ : కాఁడ మోలు హై?

గు : శీకిమంత్ ఛశే?

హిం : దామ్ కిత్ నా హై?

బెం : దామ్ కి?

## 17

తె : ఈసత్రములో ఎన్ని దినములుండ వచ్చును?

మ : యేచత్రిమాంది కేత్తె దివసు రాయలా హోయిల్?

గు : ఆధర్మశాలా మాంఅమే కేటలాదివస్ రహీశకీశుం?

హిం : ఇస్ముసాఫర్ ఖానామే కిత్ నేదిన్ తక్ టహర్ సక్ తేహూ?

బెం : ఎఇచౌల్ ట్రినే ఆమ్రా కత్ దిన్ థాకితే పారిల్?

## 18

తె : ఈక్షేత్రములో చూడదగిన విశేషము లేవి?

మ : ఎక్షేత్రిమాం దిఖ్యావిశేషహై?

గు : అహీంజోవాజే హూంసారాంస్థలో కయాంఛే?

హిం : ఇస్ క్షేత్రమేఁ దేఖ్ నేలాయక్ చీజే క్యాహైఁ?

బెం : ఎఖానే దర్శనీయ్ కోన్ కోన్ స్థాన్ ఆఛే?

## 19

తె : చుట్టుపట్ల చూడదగిన ముఖ్య ప్రదేశములు గలవా?

మ : అజూబాజూమాందెఇక్కడముఖ్య బగా బెజీజ్ కాయ్ హై?

గు : అజుబాజు మాంచ్ జాంకోఇజో వా వాంస్థలో ఛేకే?

హిం : క్యా ఆస్ పాస్మే దేఖ్ నే లాయక్ ముఖ్యప్రదేశ్ హైఁ?

బెం : నిక్ టే కోన్ విశేష్ దర్శన్ జోగ్యస్థాన్ ఆఛేకి?

## 20

తె: ఈప్రాంతమున గొప్పమహాత్ములు గలరా?

మ : హిక్కడాతోల్లాసాధూసంతాన్ హై ఖ్యా?

గు:అహీంకోఇసాధుమహాత్మా ఓఛేకే?

హిం : క్యా ఇస్ ప్రాంత్ మే బడే మహాన్ లోగ్ హైఁ ?

బెం : ఎఖానే కోన్ విఖ్యాత్ సాధు మహాత్మా ఆఛెన్ కి ?

## 21

తె : ఈప్రాంతములో ఆశ్రమములు కలవా ?

మ : ఇక్కడ గానాందేహాశ్రమ హైా క్యా ?

గు : నజీకీ మాం కోఇ ఆశ్రమ్ ఛకే ?

హిం : క్యాఇస్ ప్రాంత్ మేఆశ్రమ్ హైఁ?

బెం : నిక్ టే కోన్ మఠ్వా ఆశ్రమ్ ఆఛెకి?

## 22

తె : తమ అడ్రసు ఏమి?

మ : ఆప్లబాటి ఖానాకోం బాహైా ?

గు : తమా రుంసర్ నాముం శుం ?

హిం : ఆప్ కా పతా క్యా హైా?

బెం : ఆప్ నార్ ఠికానా కి?

## 23

తె : టిక్కెట్టు ఎంత ?

మ : టిక్కెట్టు పైసాకాడాహైా?

గు : రెల్వేగాడీనుంభాడు శుంథశే?

హిం : టిక్కెట్ కా దామ్ కిత్ నా హైా ?

బెం : రేల్ గాడీర్ భాడా కత్ ?

## 24

తె : మరుగుదొడ్డి ఎచ్చట కలదు.

మ : పైకానా కుట్టా హైా?

గు : జాజ్ రుక్యాంఛే?

హిం : పాయిఖానా కహా హైా?

బెం : పాయ్ఖానా కోథాయ ?

## 25

తె : మంచి బ్రాహ్మణ హోటలు ఎచ్చట కలదు?

మ : హిక్కడా చంగ్లా బ్రాహ్మణ హోటల్ కట్టాహైా?

గు : సారాం బ్రాహ్మణ్ నీ హోటల్ క్యాంఛె ?

హిం : బ్రాహ్మణ్ కాఅచ్ఛా భోజన్ హోటల్ కహాహైా?

బెం : బాల్ బ్రాహ్మణేర్ భోజనా లయ కోథోయ ?

## 26

తె : భోజనము పూటకు ఎంత ?

మ : ఏక్ వెళాలా భాతాలా కాయ గెతోయిహోటల్ లామాండె?

గు : ఏక్ టంక్ జమ్ వానుంశుంపడ్ శే ?

హిం : భోజన్ కై సే దేతే హైా ?

బెం: ఏక్ భార్ భోజన్ కరితే కత్ ఖరచ్ డే ?

## 27

తె : ఒక్కరూపాయి చిల్లర ఈయండి?

మ : ఏక్ రూపాయిచా చిల్లర దయా?

గు : మహేర్బానీకరీనే ఏక్ రూపియా నుంపర్చురణ్ ఆపో ?

హిం: ఏక్ రూపియేకా చిల్లర్ దీజియే?

బెం : దయాకరియా ఏక్ టా కార్ ఖుచరాపచ్ సాదేన్ ?

## 28

తె : కొండపైకి దారి యేది ?

మ : ఏపాడలా కంచబాజూంనా వాటకి?

గు : బహాడ్ ఊపర్ చఢ్‌వానో
రస్తో కయో?

హిం : పహాడ్ ఊపర్ జానే కా రాస్తా
క్యా హై?

బెం : పర్వత్‌టిర్ ఉతేజాఇబార్
రాస్తాకో థాయ్?

## 29

తె : బస్సుస్టాండుకు దారి యేది ?

మ : బస్సుస్టాండు లాకంచబాజూందా
వాటే?

గు : బస్‌స్టాండ్ పర్ జవానో రస్తో
కఇ తరఫ్ ఛే?

హిం : బస్‌స్టాండ్ కా రాస్తా క్యా హై?

బెం : మోటర్ బాసేర్ ఆడ్డాయ్
కోన్ రాస్తాయ్ జాలల్?

## 30

తె : గ్రామమునకు చార్జి యెంత ?

మ : బాజాకడే చార్జ్ హే? కిరాయ్
హే?

గు : భాడు కేట్‌లుంపడ్ శే?

హిం : గావ్ జానే కేలియే కిత్‌నా
చార్జ్ హై?

బెం : భాడా కత్ లాగిలే?

## 31

తె : ...మందికిబస్సులోసీటుగలవా ?

మ : ...అస్లాంచిలా బస్సామాంది
థాంవుమిళి కాయ్?

గు : బస్‌మాంబేస్ వానో బందో
వస్త్ కరీఆపీశక్ శోకే

హిం : లోగోంకో బస్ మేజగహ్ హై ?

బెం : మోటార్ బాసేబసిబార్ వ్యవ
స్థాకరితే పారబేస్‌కి ?

## 32

తె : ఇచ్చటికి ఎన్నిమైళ్ళదూరము ?

మ : ఇక్కడూనా గావుకెత్తిమైల్ హై ?

గు : అహీంథీ కేటల్ మాఇల్ థశే?

హిం : గాంవ్ యహాంసె కిత్ నే మేల్
దూర్ పర్ హై ?

బెం : ఏఖాన్‌హాఇతేకత్ మాఇల్
హాఇనే?

## 33

తె : అచ్చటకు బస్సులు గలవా? సత్ర
ములు గలవా ? హోటళ్లు గలవా?

మ : తిక్కడే మోటారు హై క్యా?
చత్రి హై క్యాయి? హోటల్
హై క్యాయి ?

గు : బస్‌చాలే ఛకే? అహీంకో ఇధర్మ
శాలాకే హోటేలే ఛకే?

హిం : క్యావహాం మోటార్ గాడీ హై?
ఔర్ ముసాఫర్ ఖానే హై?
ఔర్ హోటల్ హై?

బెం : మోటర్ బాస్ చలాచల్ కరేక?
ఎఖానే కోనే చాల్ టిరివా
భోజ్ నాలయ్ అఛేకి ?

34

తె : దేవాలయములో ప్రిసాదములు
అమ్మెదరా?

మ : మందిరమాంది ప్రిసాద్ వగైరా
విక్తోయి కాయ్?

గు : ప్రసాద్ చాతోమళే ఛకే?

హిం : క్యా మందిర్ మేఁ ప్రసాద్ బేఛె
తేహైఁ?

బెం : సేఖానే ప్రసాద్ బిక్రయ్ హామ్‌కి?

35

తె : ఈదారి ఎచ్చటకి పోవును?

మ : ఏరాస్తా కోట్లా జాతే?

గు : ఆరస్తో కఇరఫ్ జాయ్ ఛే?

హిం : యహ్ సడక్ కహాఁ జాతీ హైఁ?

బెం : ఏఇరాస్తా టికోన్ స్థానేపౌఁ
ఛాయ్ ?



# సత్రములు - వాని వివరములు

## గమనిక

1. ప్రతిసత్రములోను అడ్వాన్సు రు 2/- మొదలు రు 5/- వరకు తీసికొందురు. తిరిగి వెళ్ళునపుడు వాపసు యిచ్చెదరు.
2. సత్రములకు మనసొంత కట్టితాళములు వేసికొనుట మంచిది.
3. సత్రములలో విద్యుద్దీపములకు దినమునకు కొద్దిచార్జి చేయుదురు.
4. కొన్ని సత్రములలో మంచములు, పరుపులు, లాంతర్లు, అలమర్లు కొద్ది రుసుమునకు అద్దెకు ఇచ్చెదరు.
5. ఇందు గుర్తించిన మై. ఫ. గజములు రైల్వేస్టేషన్లనుండి ధర్మశాలలకు గల దూరముగ భావించవలెను. హిమాలయమున చట్టీలనే ధర్మశాలలుగ భావించనగును.

ఈజాబితా అకారాది వరుసలలో వ్రాయబడినది. కాన ఆవిధముగ తమకు కావలసిన గ్రామమును చూచుకొనవలెను. ఈవివరములు కొన్నినెలల నాటివి సంపాదింపబడెను. ఆవివరములలో పెక్కుమార్పులు గలిగియుండ వచ్చును. అట్టివానికి మే మేమాత్రము బాధ్యులము కాదని మనవి చేయు చున్నాము.

### అ

#### అళంది

1 బొంబాయి మండీసమాజ ధర్మశాల
2 రాజాశాంగ్లీకరకర్ ,,
3 ఘాట్ వాలే ,,
4 ఫూ్రిట్ వాలే ,,
5 గోడీవాలే ,,
6 కోళీసమాజ్ ,,
7 ఫూనేదార్ వాలే ,,
8 ముఖం ధర్మశాల
9 గాడ్కే మహారాజా ,,
10 దేవదాస్ ,,
11 జనాబాయి ,,
12 రాధాబాయి ,,
13 గరూడ్ వాలా ,,

#### అహమ్మదాబాదు

రేవాబాయి ధర్మశాల 10గ
పైగదికి 1-25 క్రిం. గ 0-25

### అజ్మీర్

1 బెంగాలీ ధర్మశాల 1ఫ
2 జైన్ „ 1 „
3 హిందూ „ 1 „

### అయోధ్య

1 నాటుకోటువారి సత్రము 7ఫ
2 గంగాబాయి „ 1 మై
3 బన్సీలాల్ ధర్మశాల 1 „
4 అమ్మాజీమందిర్ 1 „
5 శ్రీమహాదేవ్ ప్రసాద్ ధర్మశాల
6 రాయగంజిలోని వారి నారాయణ ధర్మశాల
7 అచ్చటనే కిషన్ హైలాల్ „
8 నయాఘాట్ లోని మహంత్ సుఖ రామదాసు ధర్మశాల
9 వాసుదేవఘట్టమందలి లాలాసన్నా లాల్ గోండేవాల్ ధర్మశాల
10 స్వర్గద్వారఘట్టమందలి కరీందాస్ బొంబాయివారి ధర్మశాల
11 రాయగంజిలోని ఛంగామల్ కానూపువారి ధర్మశాల
12 రాయగంజిలోని రూసీరాణి ధర్మశాల
13 బజారులోనిహారిసింహుని ధర్మశాల
14 నాగేశ్వరనాదుదగ్గరి బిందువాసి ధర్మశాల

### అలహాబాద్

రస్తోగీధర్మశాల 100గ
శ్రీవైష్ణవధర్మశాల - ధారాగంజికి ½ఫ
(వైష్ణవులకు ఉచితభోజనం కలదు.)

### అమృతసర్

గురురామదాస్ ధర్మశాల 300గ

## ఆ

### ఆబూరోడ్డు

వైష్ణవ ధర్మశాల 3ఫ
కొండపైన రఘునాథఆలయు „ 3ఫ

### ఆగ్రాఫోర్టు

1 హిందూ ధర్మశాల 100గ
2 జైన్ „ 150గ
3 శేవీ „ 1ఫ
4 లాల్ రాంకిషన్ దాస్ ధర్మశాల 400గ

### ఆగ్రాసిటీ

1 ఖత్రీకే ధర్మశాల
2 వైశ్య „

## ఉ

### ఉదయపూర్

1 రామచంద్రచంపాల్ ధర్మశాల 2మై
2 పత్తేమెమోరియల్ 2మై 1ఫ
3 శ్రీనాథ్ జీకహవేళి 3మై
4 మహారాణీ ధర్మశాల 2ఫ

### ఉజ్జయిన్

1 కార్తీక్ చౌక్ వద్ద ధర్మశాల
2 సంస్థాన్ శ్రీమతిసఖ్యారాజసిందె 2ఫ
3 వెంకటేశ్వర ధర్మశాల

4 గజాపూర్ కే ధర్మశాల
5 మొకొంకి (పంచాయితీ) ,
6 గజపర్ కే ,
7 హాల్వాయి కే ,
8 బొంబాయి ,
9 రామానుజకూటం ,

## ఓ

ఓంకారేశ్వర్ రోడ్డు
(ఓంకారేశ్వర్ క్షేత్రం)

1 శ్రీరాయబహద్దూర్ శేట్ జీ ధర్మశాల
2 జఘురూ బైద్యనాథ ధర్మశాల - గోధర్ పురనాలా
జైకిషన్ గోపీకిషన్ ధర్మశాల

## క

కొల్హాపూర్

దేవస్థానం ధర్మశాల 2 మై

కాంక్రోలి

1 హార్ జీవన్ ఆశ్రమధర్మశాల (క్రింద)
2 అహమ్మదాబాదు , పైన
3. గోద్ వాలా ,
4 మంజికేశవజీభాటియా ,

కురుక్షేత్రము

1 బెంగాలీ ధర్మశాల స్టేషన్‌కు అర ఫ
2 అగన్ వాలా , పట్టణమున 1 మై
3 కాళీకంబలీ వాలా ధర్మశాల
4 భారత్ సేవాసంఘం

కాశీ

1 శ్రీకృష్ణ ధర్మశాల అర ఫ
2 కన్యకాఅమ్మవారి , 2 మై
3 శృంగేరిమఠం , 2 మై
4 ఆంధ్రధర్మశాల-మానససరోవర్ ముహల్లా 3 మై

కలకత్తా

1 రాయసూర్యమల్ ధర్మశాల మల్లిక్ వీధి నెం 6 రు
2 సేట్ బాబూరా ధర్మశాల 1½ మై హారిసన్ రోడ్ నెం. 169 రు
3 సత్యనారాయణ ధర్మశాల 150 గ

ఖండ్వా

శ్రీ పార్వతీబాయి ధర్మశాల 100 గ

## గ

గోవర్ధన్

1 లష్కర్ వాలీ ధర్మశాల 10 గ
2 చాంనీవాలీ (ఆగ్రా) , ,
3 సింఘీ శేట్ వాలీ , ,
4 అగర్ వాలీ (ఆగ్రా) , 1 ఫ
5 తులారాం నానూరాం , ,

గయ

1 శ్రీరాయబహద్దూర్ సూర్యజ్ మల్ అంజివాలా (మార్వాడి ధర్మశాల జిల్లాగయ) 2½ మై
2 , (చిన్నది) స్టేషన్ వద్ద

### గాండ్గపూర్

1 సదానంద ధర్మశాల
2 కేడాపల్లి ,

### గోరక్ పూర్

హర్షకేశ్వరమ్ ధర్మశాల

### గ్వాలియర్

1 శ్రీకృష్ణ ధర్మశాల స్టేషన్ వద్ద
2 మహాసిర్ , టౌన్ మధ్య

### గుంటూరు

1 శ్రీరామా వైశ్య సత్రం అర ఫ
2 రిహదారిబంగళా 1 మై
3 పాదర్తి కనకయ్య సత్రం 1¼ ,
4 రామానుజకూటం ¾ ,
5 అన్నసత్రం 4 ఫ
6 శ్రీరామనామ క్షేత్రం 1 మై
7 ఏకాదండయ్య సత్రం ½ ,

## చ

### చార్ భుజ్ లేక (గడబోరు)

1 ఉదయపూరువాలా ధర్మశాల
2 మార్వాడీగోవర్ధనదాస్ ,

### చిత్తోర్ గడ్

జైన ధర్మశాల 1 ఫ

### చిత్రకూట్

1 పూరణకిశోర్ ధర్మశాల 7 మై
2 సేట్ సాధూరాంతులారాం , ,
3 రాటీజీ కేట్ , ,
4 రాఘువవర్ధన్ దాస్ , ,
5 పండిట్ వైద్య నాథ్-అగ్రావాలా } , ,

## జ

### జునాగడ్ (గిరినార్)

బలిగూడ ధర్మశాల 100×

పట్టణములోగూడ ధర్మశాలలు గలవు. గిరినార్ కొండ క్రిందగూడ వసతియైన ధర్మశాలలు గలవు. కొండమధ్య జైన దేవాలయములు ప్రక్క ధర్మశాల గలదు.

### జాంనగర్

రత్నసిమోనాజీ ధర్మశాల 100×

### జోధ్‌పూర్

1 జైసన్ సరాయి 50×
2 రఘునాద్ మాలికా ధర్మశాల ,
3 శాంతిభవన్

### జయపూర్

1 పంచాయితీ ధర్మశాల అర ఫ
2 దామోదర్ భవన్ 3 మై
3 జనక భవన్ ,
4 రామభవన్ ,
5 భక్తీజీకా ధర్మశాల ,
6 సూరజ్ భవన్ ,

### జౌన్‌పూర్

కృష్ణాకుటీర్ ధర్మశాల

### జెజూరి

అహల్యాబాయి ధర్మశాల

## డ

### డాకూర్

1 దామోదర భవన్ 4 ఫ
2 రాంజీభవన్ 4 ఫ

3 విద్యాభవన్ 4ఫ
4 వల్లభనివాస్ 4,
5 మురార్ భవన్ (గోమతిఒడ్డున) 5,
6 విఠల్ నివాస్ , 6,
7 పసన్ వాడే 6,
8 రామానుజకూటము 5,
9 మాణిక్ నివాస్ 6,
10 రామభాగ్ 4,
11 బేటక్ ధర్మశాల

## ఢిల్లీ (జంక్షన్)

1 లక్ష్మీనారాయణ ధర్మశాల 12ఫ
2 మార్వాడీ , 1 ,
3 బిర్లా , 3 మై
4 చున్నామల్ వార్ ,
జంక్షన్ స్టేషన్ వద్ద 4,5ధ.శా.లుగలవు.

# త

## తుల్జాపూర్

గవర్నమెంటు ధర్మశాల

## త్ర్యంబకము

శ్రీ గాడ్గే బాబా ధర్మశాల 10గ

## తారకేశ్వర్

1 సతీశ్చంద్రగిరి ధర్మశాల
2 విపిన్ బిహారీసేన్ ,

# ద

## దేహూ

గాడ్గేబాబా ధర్మశాల

## ద్వారక

1 దేవీభవన్ ధర్మశాల 2ఫ
2 భద్రకాళి , 1మై2ఫ
3 రామానుజకూటము 1మై
4 బలదేవ్ దాస్ బసంతిలాల్ మూద్ వాలే మార్వాడీధర్మశాల } 1మై
5 కాన్ భవన్ ధర్మశాల 1మై2ఫ
6 లాల్ భవన్ , 1 - 0
7 సాగర్ భవన్ , 1 - 5
8 రాంగాం , 1 - 3

## దిల్వాడా

జైనఆలయు ధర్మశాల

# న

## నాసిక్

గాడ్గేబాబా ధర్మశాల బ॥స్టా॥కు 4ఫ

## నాథద్వార్ (శ్రీనాథ్‌జీ)

1 బొంబాయిబడీ ధర్మశాల
2 లాలాజీ వసంజీ వాలీ ,
3 బొంబాయివాలీమణీబాయి ,
4 చెవిగాడా ,
5 ఢిల్లీ వాలా ,
6 చోటీ ,
7 లక్ష్మీవిలాస్ ,
8 కేసరభవన్ ,
9 మదన్ మోహన్ రాయాభవన్ ,
10 తేలీవాలె ,
11 విఠల్ నాథ్ జీకా ,
12 వన్ మాలీవాలీ ,
13 కృష్ణమండల్ కీ ,

### నైమిశారణ్యము

1 కాలాకామల్లీవాలాపంచాయతీ
ధర్మశాల ½ మై
2 శ్రీరామనిరంజనదాస్ „ „
3 మహాప్రభువుఠం „ 3 ఫ
4 శ్రీరామానుజకూటం 4 „

### నాగపూర్

యమునాదాస్ ధర్మశాల 2 ఫ

## ప

### పండరిపూర్

గాడ్గేబాబామహారాజాధర్మశాల 3ఫ
అనేకమఠములు గలవు.

### పూనా

1 శ్రీ గాడ్గేమహారాజుఆకుల్ ధ. శాల
369 సోమవార పేట, పూనా 3ఫ
2 శేట్ మురార్జిగోకల్ దాస్ ధర్మ॥10గ

### పంచవటి

1 శింగాణీధర్మశాల బ॥స్టా॥కు అరమై
2 శంకరాచార్యమఠము „ „

### ప్రభాసపట్నం

1 భాట్యాకా ధర్మశాల }
2 కట్ పారా „ } 3 మై
3 మార్వాడీ „ }

### పోర్ బందర్ (సుధామాపురి)

1 ఛట్ సాదీ ధర్మశాల
2 గోపాల్ జీకాంజీకా „ అరమై
3 „ „

### పుష్కర్

1 రామకృష్ణనామ్ నాధ్ అగర్ వాలా
2 శ్రీకృష్ణభవన్
3 సూర్య ధర్మశాల
4 శ్రీరిసా „
5 శోనో „
6 గుజరాతీ „
7 బెంగాలీ „
8 జేరీ „
9 శింధీ „
10 ఖత్రీ „
11 దక్షణీ „
12 మెతుల్ „
13 మూందడా „

### పూరీ

1 దూద్ వాలా ధర్మశాల 12ఫ
2 భారత సేవాసంఘము „
3 గోయంకా ధర్మశాల 1 మై
4 బాటియా „ 1½ „
5 గుజరాతి „ అర „
6 (మోచీశాయి) బెంగాలీ „ 2 „

## బ

### బొంబాయి

1 హీరావంద ధర్మశాల 1½ మై
2 లక్ష్మీనారాయణదేవాలయ „
3 శ్రీ వేంకటేశ్వరఆలయములో
ధర్మశాలపసట్ వాడి „
4 మాధవభాగ్ ధర్మశాల „

### భేట్ ద్వారక

1 బాబిడిభవన్ ధర్మశాల
2 కన్నయ్యా ,
3 లక్ష్మి ,

### బృందావనము

1 ఢిల్లీధర్మశాల మొదలగు 300 పైగా ధర్మశాలలు గలవు.
2 మీర్జాపూర్ ధర్మశాల
3 బసంతివాలా ,
4 కలకత్తావాలా ,

### భువనేశ్వరము

1 భద్రిదాసపతంగియాధర్మశాల 100గ
2 హజారీమల్ దూద్‌వాలా , అర మై
3 విశ్వేశ్వర్‌లాల్ హరిగోపాల్ , ,

### భాగల్‌పూర్

1 జైన్‌ధర్మశాల(రాయిధన్‌పత్ శింగుబహద్దూరు నిర్మించినది) 100గ
2 తోర్‌ముల్స్ ధర్మశాల ,

## మ

### మొరటా సిటీ

1 చార్‌భుజ్ ధర్మశాల 1ఫ
2 , 10గ

### మధుర

1 కలకత్తావాలా ధర్మశాల:
2 బొంబాయివాలా ,
3 రాజాసాహేబ్ త్రిలోహికా ,
4 రాజాసాహేబ్ అవాడ్‌గడ్‌కీ ,
5 హరముఖరాందులీచంద్ ,
6 హరినందరాయిపూల్‌చంద్ ధర్మ॥
7 మహేశ్వరోయింకీ ,
8 సింఘీ ,
9 బికానీరి ,
10 భాటియోంకా ,
11 పంజాబీ ,
12 లాహోరోంకీ ,

### మీరట్

1 గంగారామ్ ధర్మశాల 1మై
2 బడన్‌గాట్ వద్ద 2ధర్మశాలలు $1\frac{1}{2}$ ,
3 జైన ధర్మశాల 6ఫ
4 తోటారాం , $1\frac{1}{2}$మై
5 హనుమదాలయ , 1 ,

### మిస్రిక్

కోల్‌మల్‌ఉదయరాం ధర్మశాల 3ఫ

### మాణిక్‌నగర్

ధర్మశాల గలదు

### మంగళగిరి

1 లోకల్‌ఫండ్ సత్రము 2ఫ
2 పేరుకలపూడివారి సత్రము ,,
3 దేవస్థానంవారి స్ర ము
4 రామానుజకూటము 3 ,,
5 పాతమంగళగిరి సత్రము 1 మై

## ర

### రాజకీమండ స్టేషన్

1 జైన ధర్మశాల స్టేషనుదగ్గర
2 హిందూ ,
3 చతరీమల్ రాం దయాల్ ధర్మశాల } జేరోగంజ్ లో

### రాజమహేంద్రవరము

1 మార్వాడీధర్మశాల గో॥ స్టే॥ వద్ద 10గ
2 నాళంవారి సత్రిము 12ఫ
3 చందాసత్రము
4 దర్భావారి సత్రము
5 కంభంవారిసత్రిము

## ల

### లక్నో

1 మగయాప్రిసాద్ ధర్మశాల అర ఫ
2 జైన్ , ,
3 వినాయక , పిటీస్టే॥ వద్ద

## వ

### వీరవల్

ధర్మశాల 25

### వింధ్యాచల్

1 శివనారాయణ బలదేవ్ దాస్‌కి ధర్మ॥
2 సారస్వత్ రాత్రి ,
3 ఖరవాలగందు ,

### వైద్యనాథ్

1 రాయబహద్దూర్ సేట్ హజారీమల్
2 దూద్‌వాలా ధర్మశాల
3 సర్‌హరీరాంగోయంకా ,

### వైతరణి

కులారాంధన్నాజీ ధర్మశాల

### విజయవాడ

1 రాంగోపాల్ ధర్మశాల అర ఫ
2 కన్యకాపరమేశ్వరి , అరమై
3 శ్రీదుర్గానాగభూషణ , కొండపైన
4 అరండేల్ సత్రిము గవర్నరుపేట
5 కొత్తా పూర్ణానందంగారిసత్రం ,

## స

### సజ్జన్‌ఘడ్

సమర్థమత్, (కొండపైన)

### సిద్ధపూర్

1 సరస్వతీమందిర్ కా ధర్మశాల 1మై
2 మాధవలాల్ మూల్ చంద్ బనియా,
3 బాటియాధర్మశాల ,

### సాక్షిగోపాల్

1 శ్రీరా॥ బ్రి॥ విశ్వేశ్వరలాలు సాల్యాపియా ధర్మశాల

### సింహాచలం

1 దేవస్థానసత్రములు కొండమీదను క్రిందను గలవు. } 3మై1ఫ
2 తీగెల తిమ్మయ్యశెట్టిధర్మశాల పైన

## హ

### హరిద్వార్

1 మద్రాస్ ధర్మశాల 4ఫ
2 లక్నో , 2 ,
3 సింధి ,
4 సేట్ కుషీరాం ,
5 సూరజ్ మల్ ,
6 మోతీలాల్ బన్సీలాల్ ,
7 దేవదయాల్ సుక దయాల్ అమృతసర్ ,
8 సేట్ సదాసురీజీ ,
9 సేట్ కెందూలాల్ పెరూలాల్,

### హృషీకేశము

1 ఆంధ్రాశ్రమం బస్సుస్టాండుకు 1ఫ
2 శివానందాశ్రమం 1మై
3 గీతామందిర్ ,
4 పరమార్థనికేతన్ ,
5 స్వర్గాశ్రమమ్ ,

### హారా

1 సత్యానారాయణ ధర్మశాల 1ఫ
2 శివవినాయక్ మిశ్రా ,

### హోషంగాబాద్

1 జానకీటానీ ధర్మశాల 3ఫ
2 ఝునియాబాయి ,
3 రాంజీబాబా ,

# యాత్రచేయునపుడు సామాను లుంచుకొను విధానము

యాత్రకు బయలుదేరుటకు ముందీపుస్తకములో సూచించిన సామానుల నన్నిటిని సేకరించి సాధారణముగా ఒకే పెద్దమూటగా కట్టుటయో లేక ఒకే పెట్టెలో గజిబిజిగా వేయుటయో మనము జూచువిషయమే. అట్లువేసిన సామానుమూటను మనము కిక్కిరిసియుండు రైలుపెట్టెలో నేమూలనో పెట్టుకొని మన మొకమూల కూర్చుండి ప్రయాణముచేతుము. ఒక్కొక్కప్పుడు 2, లేక 3 దినములుగూడ రైలు దిగకుండ కూర్చుండి ప్రయాణము చేయవలసియుండును. అట్టిసమయములలో ప్రతిక్షణము మనమూటలో నున్న ఒక్కొక్కవస్తువుతో పని కలుగుచుండును. మూట విప్పుదమన్న జనులు క్రిక్కిరిసి యుండుటచే మూటనుండిగాని పెట్టెనుండిగాని తడవతడవకు సామానులు తీయుటకు వీలుండదు. అనగా చెంబు కావలెనన్న మూట విప్పి మరల కట్టవలెను. కొంతదూరము పోయినతరువాత చిల్లర కావలసివచ్చును. మరల మూట విప్పవలయును. ఇంకకొంతదూరము పోయినతరువాత తుండుగుడ్డ, పండ్లపొడి, అద్దము, దువ్వెన, మొదలగునవి అనేకవిధములైన వస్తువులు తడవ తడవకు అవసరము కలుగుచుండును. అవసరము కలిగినప్పుడెల్ల తీయుట మనకు విసుగుగానుండును. ప్రక్కనున్నవారు విసుగుకొనుచుందురు. సాధ్యపడినను హడావుడిలో కొన్నివస్తువులు బయట పడిపోవచ్చును. లేదా దొంగలు మనపెట్టెలలోని వస్తువులను గుర్తించి కాపలావేసి వాని నపహరింప జూతురు.

ఇట్టి యిబ్బందులు కలుగకుండుటకై మన మొత్తము సామానులను ముఖ్యముగ 3 భాగములు చేయవలసియుండును. (1) మనశరీరముపై ధరించుసామానులు (2) చిన్నచేతిసంచిలో లేక 3దినముల ప్రయాణములోపు కావలసిన సామానులు. (3) బస చేసినతావులలో ఉపయోగించుకొను సామానులు. పైసామానులు బహుజాగ్రత్తగ ఆలోచించి కడ తేలికగ

నుండి, కొద్దిస్థలము నాక్రమించునవిగనుండి, యాత్రికుడు సామానంతయు తానే మోయునంత తేలికదై యుండవలెను. యాత్రలో మనసామానులు మనమే మోసికొనుచు అభిమానమును చంపుకొనవలెను. ఒక్కొక్కప్పుడు బండ్లు, కూలీలు దొరకని సమయమునగాని, మనము భరింపలేని చార్జీలు బండ్లవాండ్రు చేయునప్పుడుగాని మనసామాను మనము సులభముగా మోసికొని పోవునంత సుళువుగ (తేలికగ) నుండవలెను. అట్లుచేయుట సాధ్యమా? తప్పక సాధ్యము. అనుభవము లేనివారు మాత్రమే సాధ్యముకాదని బండెడు సామానులు మోసికొనిపోవుదురు.

## (1) శరీరముపై ధరించుసామానులు:—

కౌపీనము, దానిపై ప్రయాణపు మాపునకు ఆటుదోవతి, దానికి లోపల నడుమునకు డబ్బులసంచి (నోట్లు పెట్టినసంచి) దానిపై ముఖము తుడుచుకొనుట మొదలైనవానికి పనికివచ్చునట్లు ఒక తేలిక కొల్లాయిగుడ్డ, జేబుగల బనియను, దానిపై లోపలజేబులు మూత గలిగి పిన్నీసులు పెట్టియుండు జేబులుగలచొక్కా, దానిపై Waist (వెస్టు) కోటులోపల జేబులలో రూ10 చిల్లర (ఇది నిత్యకృత్యములో వాడుకొనుటకు), పైజేబులో ఒకకలము, పెన్సిల్, నోటుపుస్తకము, ముఖముపుల్ల లేక పండ్లపొడి నాల్కబద్ద (Tongue cleaner) బొట్టుసామాను, చిన్న అద్దము, దువ్వెన, టికెట్టు, ఇవి అన్నియు జేబులలోనుంచి ఉదయము పనికాగానే చేతి సంచిలో వేసి యుంచుకొనవలెను. మన్నెంముల్లు, చాకు, దూది, మఫ్లర్, గొడుగు, చెప్పులు (అవసరమైన) గ్రంథము, జపమాల మొదలగునవి చేతి సంచియందుంచవలయును. చేతిలో రైల్వేగైడు 'యాత్రామార్గదర్శి' రెండును సిద్ధముగ నుంచికొని, ముందుస్టానులు వేసికొనుచుండవలెను.

(2) చిన్న చేతిసంచిలో 2 లేక 3 దినముల ప్రయాణములోపు కావలసిన సామానులు :- ఇదియు నెప్పుడును యాత్రికునిచేతి నుండవలెను. ఇందు చెంబు, కాన్వాస్ బక్కెట్టు, తాడు, గ్లాసు ఉద్ధరిణ, పైన, 1వ దానిలోని గైడు, బొట్టుసామాను, పండ్లపొడి, మొదలైనవి యుందు చేయుచుం

డును. ఫ్యాకటరీలైటు. అగ్గిపెట్టె, ఇత్తడిప్రమిద, వత్తులు నూనెసీసా (గట్టి బిరడాగల చిన్నసీసా లేక డబ్బా) దేవతార్చన లేక పటము, పండ్లు లేక ఫలహారము, ఒక చిన్న గొంగళి లేక మైనపుపట్టా (పండుకొనుటకు). కాళ్లకు కట్టు పట్టుబట్ట, చిన్నతాళము, గొలుసు తక్కిన మనసామానులను కలుపుచు రైలుబల్లకుగాని కూర్చుండుసీటు క్రోటికిగాని తాళము వేసిన దొంగభయము లేక రాత్రులందుకూడ నిర్భయముగ నిద్రింపవచ్చును), మన పేరు గల అడ్రెస్సు కార్డులు (Visiting cards) ఉండును.

(గ) బస చేసిన తావులలో నుపయోగించు సామానులు:- ఇది గట్టిగా బిగించి ఒక మూటగా గాని పెట్టెయందు గాని యుంచవచ్చును. అనగా నిందు పైనుదాహరించిన సామానులు గాక మిగిలిన వన్నియు నిందుండును. ఇది బస చేసిన క్షేత్రములయందు మాత్రమే విప్పు నవసరము కలుగునట్లుండవలెను.

విమానములలో ప్రయాణము చేయువారు పైసామానులను మరింత తేలిక చేసికొనవలెను. మొత్తము మొక హోల్డాల్ లో సరిపోవునట్లు చూచుకొనవలెను

☞ తీసికొని వెళ్ళవలసిన సామానులజాబితా వేరొకచోట గాంచనగును.

# వస్తువుల జాబితా

యాత్ర చేయ దలచినవారు తమతో చాల తేలికయైన సామానులనే తీసికొని వెళ్లవలెను. జాగ్రత్తగ నాలోచించి నూతనమార్గముల తెలిసికొని ఒకే వస్తువయ్యు చాలపనుల కుపకరించుదానిని సేకరించవలెను. ఎవరిసామానులు వారు మోయునంతవిగ నుండవలెను. పెద్ద స్టేషనులలో ప్లాటుఫారా

మునుంచి సేవను వెలుపలకు వెళ్లుటకు వంతెన లెక్కి దిగవలసియుండును. చాలదూరము నడువవలసివచ్చును. అట్టి సమయములలో బరువైన సామానులైనచో మనము మోయలేము. ఒక్కొక్క సమయములో బండ్లు గాని కూలీలు గాని లభింపరు. ఒకవేళ లభించినను హెచ్చుధర నడుగుదురు. కాన తేలిక సామానుతో యాత్ర చేయవలెను.

సామానులు ఉండవలసిన తూకముకన్న హెచ్చుగనున్న లగేజి వేయించి రసీదు పొందవలెను. లేనిచో మధ్య బండ్లలో [illegible]. ప్రయాణము సాగనీయరు. ప్రయాణారంభమునుండి హెచ్చుచార్జీ వసూలు చేయుదురు.

తేలికయైన వంటపాత్రి సామానులు తీసుకొని వెళ్ళవలయును. ఒక దినమునకు సరిపోవు బియ్యము, పప్పు వగైరా సిద్ధముగ నుంచవలెను. ఉత్తర దేశయాత్రికులు (ఆంధ్రులు) చింతపండు గాని, ఉప్పుగాని ఆ దేశములో దొరకదు గాన తప్పక తీసికొనిపోవలెను. అప్పడము మంచిది దొరకదు గాన నెయ్యిగూడ తీసికొని వెళ్ళవలెను. మన యాంధ్రదేశములో దొరకు, పొట్లకాయ, కంద, వెండలము, మొదలైనవి దొరకవు. ఉత్తర దేశస్థులు గోధుమరొట్టె పప్పుపులుసుతో తిందురు. దాక్షిణాత్యులు అన్నము, రసము (చారు) కొళంబు అనుపులుసు విశేషముగ వాడుదురు. ఫలహారముల క్రింద ఇడ్లీ, దోసె, రవఉప్పుమావు, కాఫీ ఎక్కువగ వాడెదరు. ఉత్తరమున "చా" అనగా శేనీరు మిఠాయిలు (తీపివి) హెచ్చుగా వాడుదురు. ఉత్తర పశ్చిమ దేశములలో దృష్టిదోషము పాటింపరు.

తీసికొనిపోయెడి పైసామానంతయు డిపార్టుమెంట్సు (Departments) గానుండి ప్రతిడిపార్టుమెంటు (each department)కు నొక్కొక్క సెక్షను (Section) కు సంచి లేక పెట్టె అట్లు వివిధస్థలములు (different places) గానుండవలెను. ఆ(section) లేక సంచిలోనున్న వస్తువుల పేర్లు నాయాసంచులకు దగిలించిన లేక అంటించిన అట్టముక్కపైన

వ్రాసియుండవలెను. ఏసామానవసరమైన దానినిమాత్రము నేరు (direct) గా ఆలస్యము లేకుండ, వెదకుట లేకుండునట్లు తీసికొన వీలుగ నుండవలయును. మొత్తముసామాను కిలగూరగంపగా కుప్పగా క్రింద పోసినను 2 నిమిషములలో సమస్తద్రవ్యములను మరల వాని స్వస్థానములో పెట్టి మూటకట్టుట పూర్తియగున ట్లుండవలెను. అంతియేగాని యొక్కవస్తువునకై యన్నియు గుమ్మరించి యిల్లంతయు మార్కెట్టు చేయున ట్లుండరాదు.

# వస్తువుల జాబితా

### దైవసంబంధము

జపమాల
అగరువత్తులు
కర్పూరము
గంధము
బొట్టుసామాను
కుంకుమ
మంత్రములపుస్తకము
దీపారాధన
వత్తులు
శ్రీరామకోటిపుస్తకము
చిత్రాసనము
జందెములు
కలకండ
భగవద్గీత
కీర్తనలపుస్తకము

### భోజనపదార్థములు

కారము
పచ్చళ్ళు
వడియాలు
అప్పడాలు
కారపుపొళ్లు
బియ్యము } ఒకరోజునకు
పప్పులు } సరిపోవునవి
గోధుమరవ్వ
పంచదార
చింతపండు
బియ్యము, సెనగ మొ॥ పిండ్లు
నెయ్యి
వక్కలు లేక వక్కపొడి
శుద్ధికి పసుపు
వరుగులు

ఖర్జూరపు కాయ
పోపుదినుసులు

## మందులు

వాము
శొంఠి
దూది
గాజుగుడ్డ
అజీర్ణమాత్రలు
గాయాలకుమందు
పెప్పరమెంటుపూవు
నేత్రబిందు
ఆస్ప్రిబిళ్ళలు
జె. జె. డేవిన్ మందులపెట్టి-పుస్తకం
మందుతాగు గ్లాసు
చెవిలోమందు
వ్యాసులైన్ (చలికి పగిలిన రాచుకొనుటకు)
అమృతాంజనము
విరేచనములు అగుటకు కట్టుటకు మందులు

## పాత్ర సామగ్రి

ఇనుపబక్కెట్టు లేక క్యాన్వాస్ బక్కెట్టు
అన్నమువండుగిన్నె, మూత
కూరవండుగిన్నె, మూత
మజ్జిగ లేక పాలకు పాత్ర, మూత
నేతికి సీసా, గరిటె
జర్మన్ సిల్వర్ గరిటె
రొట్టె పెనము, పొయ్యి
అట్లకాడ
చెంబు, మరచెంబు, టిఫిన్ క్యారియర్
చెంబులో గ్లాసు ఉద్ధరిణ
పైసామానులు పెట్టుటకు డబ్బా
(దానినే నీళ్ళకు వాడుకొన వచ్చును
భోజనపాత్ర లేక విస్తళ్లు
గిన్నెలన్నియు నొకదానిలో నొకటి
యిముడున ట్లుండవలయును.

## బట్టలు

గొంగళి పడకకు, కప్పుకొనుటకు
మఫ్లర్
ఫ్లానల్ బనియన్
ధావళి
దోవతులు 2
చొక్కాలు 4
బనియన్లు 2
ఉత్తరీయాలు 3
తుండు గుడ్డలు 2
పాతగుడ్డలు 4
కౌపీనములు 2
నడుమునకు కట్టుకొను డబ్బుసంచి
పట్టుపంచె, శాలువ, భార్యవాడిన పాతరవిక (భర్త) ఒకడే యాత్ర వెళ్ళిన, అట్లే భర్తదుస్తులు

## ఇతర వస్తువులు

పండ్లపొడి
అద్దము, దువ్వెన
బట్టలసబ్బు
వాటర్ బాటిల్

ఒడలిసబ్బు
రకరకములైన మేకులు
దబ్బనము
పురికొస
తాళములు 2
భోజనపదార్థములకు 8 గుడ్డసంచులు
చాకు
మాన్కిముల్లు
దండెములకు త్రాళ్ళు
బొగ్గులు, (సంచిలో) కట్టెలు వాడుటకు తగినపొయ్యి
సీమసున్నము
గడియారము
డబ్బుసంచి
గొడుగు
చేతికఱ్ఱ
నాలుకబద్ద
సూట్ కేస్
గొలుసు, తాళము
పండరి సంచి
పెద్దపిన్నీసులు
రూ. 10-00 చిల్లర
సేతువు (ఉత్తరదేశము వెళ్లువారు)
గంగ (రామేశ్వరమునకు వెళ్లువారు)
విజిటింగుకార్డు
గోత్ర, వంశముల జాబితా
ఇత్తడిప్రమిద
చేతిసంచులు 2
నోటుపుస్తకము
తెల్ల కాగితములు
కాపీయింగు పెన్సిలు
పంచాంగము
సూది, ట్వయిన్ దారము
రైలుగైడు
యాత్రామార్గదర్శి
అలుకుగుడ్డ
సంకీర్తనకు తాళము
చెప్పులు
రైల్వే తాళముచెవి
తంతి, మనియార్డరు ఫారములు
తలనూనె
పిన్నీసులు 12
బ్యాటరీలైటు (బ్యాటరీలతో)
ఫ్లాస్కు
లాంతరు
మైనపు వత్తులు
విసనకఱ్ఱ లేక అట్ట
అగ్గిపెట్టె
క్యాలెండరు
కరక్కాయలు
చిత్తుకాగితములు
సద్గ్రంథము
రైలు, రోడ్డు భారతదేశ పటము

వారి వారి హోదా ననుసరించి వారి కవసరమగు వస్తువులు ఆయా స్థాయిలలో సమకూర్చుకొనవలెను.

# కాశ్మీర కైలాస మానససరోవర బదరీ, కేదారయాత్రలకు

1. ఉన్ని రగ్గులు 3 (గర్బ్యాంగులో అద్దెకు దొరకును.)
2. ఉన్ని చొక్కా - 1
3. కాళ్ళకు, చేతులకు ఉన్ని దుస్తులు
4. ఉన్ని మఫ్లర్
5. ఉన్ని కోటు
6. రెయిన్ కోటు (తేలికది)
7. ఆయిల్ క్లాత్ 3 (వస్తువులను కప్పుటకు)
8. నిప్పుకుంపటి (కాశ్మీరులో మాదిరి) శరీరమును వేడిగనుంచుటకు కాచుటకు
9. స్టవ్-స్పిరిట్, కిరసనాయిల్ తో (ఆల్మోరానుండి)
10. కుక్కరు (10.000' అ. ఎత్తుకు పైన బియ్యము మామూలు పాత్రలలో తయారు గాదు)
11. ప్లాస్కు
12. తాళము వేసుకొను మూతడబ్బా (తినుబండారములు పెట్టుకొనుటకు)
13. గోనెసంచులు - 4 (సామానులుంచి కూలీలు మోయుటకు)
14. ఖాళీసంచులు - 2 (అచ్చటి రాళ్లు మట్టి పవిత్రవస్తువులు తెచ్చుకొనుటకు)
15. చిన్న గొడ్డలి (కట్టెలు వగైరాలకు)
16. బట్టలకు, ఒంటికి సబ్బు
17. ఇనుపమొనగల కర్ర (మంచులో గుచ్చి నడచుటకు)
18. పచ్చద్దముల కండ్లజోడు (Green goggles) (చల్లనిగాలి లోనికి పోకుండుటకు, మంచుకొండల కాంతులకు కండ్లు చెదరకుండుటకు)
19. కెమెరా (ఫిల్ములతో)
20. మాగ్నెషియం వైర్ (ఎలక్ట్రిక్ తీగ గుహాలలో వెలిగించి శిల్పములు చూచుటకు)
21. ఒరుగులు, ఊరుగాయపచ్చళ్లు, చింతపండు (మామిడిఒరుగు)
22. ఎండుపండ్లు - ద్రాక్ష, కిస్మిస్, ఖర్జూరం, బాదం మొదలైనవి
23. పాలపొడి, టీ, కాఫీ, ఓవల్ టిన్ మొదలైనవి
24. గట్టిమూతగల సీసాలు (కైలాస, మానససరోవర, తీర్థపురి తీర్థములు తెచ్చుటకు)

అతిముఖ్యములైన వస్తువులు గుర్తించబడినవి. యాత్రికులు తమ తమ ఆచారవ్యవహారములను, స్థితిగతులను, యోగ్యతలను అనుసరించి నిర్ణయించుకొనవలెను. మొత్తముపై అన్నియు తేలికగా నుండునట్లు చూచుకొనవలెను. కైలాసయాత్రకు జూన్ మధ్యభాగములో బయలుదేరిన వర్షబాధ తప్పును. రెండుమాసములు పట్టును. బదరీ, కేదారములకు ఈ సామానులలో కొన్ని తగ్గును.

# తర్పణములు

శ్లో. ఆదౌ పితా, తథా మాతా, సాపత్నీ జననీ తథా
మాతామహా స్సపత్నీకా, ఆత్మపత్న్యస్త్వనన్తరమ్,
సుత భ్రాతృ పితృవ్యాశ్చ, మాతులా స్సహ భార్యకాః
దుహితా భగినీచైవ, దౌహిత్రో భాగినేయకః.

పితృష్వసా మాతృష్వసా శ్యాలకో భావుకః స్నుషా
శ్వశురాచార్యగురవః స్వామినో గురురక్షిణః.

| సంస్కృత పదము | తెలుగు పదము | గోత్రము | గతించినవారి పేర్లు |
|---|---|---|---|
| 1 పితరం | తండ్రి | | |
| 2 పితామహం | తాత | | |
| 3 ప్రపితామహం | ముత్తాత | | |
| 4 మాతరం | తల్లి | | |
| 5 పితామహీం | తండ్రితల్లి | | |
| 6 ప్రపితామహీం | తాతతల్లి | | |
| 7 సాపత్నీమాతరం | సవతితల్లి | | |
| 8 మాతామహం | తల్లితండ్రి | | |
| 9 మాతుఃపితామహం | తల్లితాత | | |
| 10 మాతుః ప్రపితామహం | తల్లిముత్తాత | | |
| 11 మాతామహీం | తల్లితల్లి | | |
| 12 మాతుః పితామహీం | తల్లి తండ్రితల్లి | | |
| 13 మాతుః ప్రపితామహీం | తల్లి తాతతల్లి | | |

| సంస్కృత పదము | తెలుగు పదము | గోత్రము | గతించినవారి పేర్లు |
|---|---|---|---|
| 14 ఆత్మపత్నీం | తనభార్య | | |
| 15 సుతం | కొడుకు | | |
| 16 భ్రాతరం | అన్న లేక తమ్ముడు | | |
| 17 పితృవ్యం | పెదతండ్రి లేక పినతండ్రి | | |
| 18 మాతులం | మేనమామ | | |
| 19 దుహితరం | కూతురు | | |
| 20 భగినీం | అక్క లేక చెల్లెలు | | |
| 21 దౌహిత్రం | కూతురికొడుకు | | |
| 22 భాగినేయకం | మేనల్లుడు | | |
| 23 పితృష్వసారం | మేనత్త | | |
| 24 మాతృష్వసారం | పెదతల్లి లేక పినతల్లి | | |
| 25 జామాతరం | అల్లుడు | | |
| 26 భావుకం | అక్కచెల్లెండ్రి పెనిమిటి | | |
| 27 స్నుషాం | కోడలు | | |
| 28 శ్వశురం | మామగారు | | |
| 29 శ్యాలకం | భార్యఅన్న లేక భార్యతమ్ముడు | | |
| 30 స్వామినం | మతగురువు | | |
| 31 గురుం | తండ్రి లేక ఉపనయనంచేసినవారు | | |
| 32 రిక్థినం | తనచే సద్గతినొందిన దిక్కులేనివారు | | |

☞ యాత్రికులు ప్రతిపదమునకు ఎదురుగానున్న ఖాళీలయందు గోత్రములు, గతించినవారి పేర్లు ముందుగా విచారించి వ్రాసికొని వెళ్ళవలెను. జీవించినవారి పేర్లు వ్రాయ నవసరము లేదు.

# వివిధ యాత్రా మార్గములు

భారతదేశము నలుమూలలగల క్షేత్రముల నొకేసారి దర్శింప నెల్లరకు వీలు గలుగదు; గాన వివిధమార్గములలో పలుసార్లు పోయి దర్శించులాగున క్రింద మార్గములు పొందు పర్చబడియున్నవి. ఇందలి మైళ్లు, చార్జీలు పై క్షేత్రమునుండి దిగువ క్షేత్రమునకు గుర్తించబడియున్నవి. 'వయా' అనగా రైల్వేకు, బస్సురూట్లకు సంబంధించిన జంక్షనులేగాని క్షేత్రములు కావు. ఇందలి చార్జీ లన్నియు మెయిలు చార్జీలు.

1500 మైళ్ళకు తక్కువగాని చుట్టు ప్రయాణములకు రైల్వేవారు ప్రతి రూ. 100 లకు రూ. 25 లు మినహాయించి చార్జీకట్టి టిక్కెట్లు నిచ్చెదరు. ఆ టిక్కెట్లు 3 మాసముల వరకు చెల్లును. అవి స్టాండర్డు టూరుటిక్కెట్లనియు, సర్క్యులర్ టూర్ టిక్కెట్లనియు రెండువిధములు. మొదటిరకపు టిక్కెట్లతో పోవగిన మార్గమును వారే నిర్ణయించెదరు. రెండవరకపుటిక్కెట్లకు మార్గమును మనయిచ్చ వచ్చినట్లు 1500 మైళ్ళకు మించెడి చుట్టుప్రయాణమును మనమే నిర్ణయించుకొనవలెను. రెంటికిని వారు రూ. 100 లకు రూ. 25 లు తగ్గించెదరు. కాలము రెంటికిని 3 మాసములే.

| యాత్రా మార్గములు | రైల్వే అసలుచార్జీ | ¼ వంతుతగ్గింపు చార్జీపోను |
|---|---|---|
| 1. సంపూర్ణ ఉత్తరయాత్ర | రు 239-80 | రు180- 0 |
| 2. పుష్కర్, హరిద్వార్, కాశీయాత్ర | 138-71 | 104-03 |
| 3. పండరీపుర, హరిద్వార్, కాశీయాత్ర | 121-90 | 91-43 |
| 4. హరిద్వార, కాశీయాత్రి | 104-46 | 78-34 |
| 5. కాశీ, జగన్నాథయాత్రి | 88-70 | 66-52 |

# 1. సంపూర్ణ ఉత్తర భారత యాత్రామార్గము

| క్షేత్రము పేరు | మైళ్ళు | చార్జి | క్షేత్రము పేరు | మైళ్ళు | చార్జి |
|---|---|---|---|---|---|
| గుంటూరునుండి | | రూ.న.పై. | షిర్డీ, శకోరి | 9≀ | 0-56 |
| శ్రీశైలము | 137≀ | 7-50 | మన్మాడ్ (తిరిగి) | 26 | 0-87 |
| నంద్యాల (తిరిగి) | 061 | -75 | ఔరంగబాద్ (వయా) | 71 | 2-66 |
| గుంటకల్ (వయా) | 90 | 3-38 | ఎల్లోరా | 15≀ | 1-90 |
| హాస్పేట్ (వయా) | 71 | 2-66 | అజంతా | 55≀ | 4-00 |
| విజయనగరము | 7≀ | 0-25 | ఔరంగబాద్ | 55≀ | 4-00 |
| హాస్పేట | 7≀ | 0-25 | మన్మాడ్ (తిరిగి) | 71 | 2-66 |
| మంత్రాలయము | 128 | 4-84 | భూసావల్, ఖాండ్వా (వయా) | 174 | 6-62 |
| రాయచూరు (వయా) | 18 | 0-65 | ఓంకారేశ్వర్ రోడ్డు | 71 | 2-66 |
| కురుద్వాడి (వయా) | 209 | 7-79 | ఓంకారేశ్వర్ | 7≀ | 0-31 |
| పండరిపురము | 38 | 1-29 | ,, రోడ్డు (తిరిగి) | 7≀ | 0-31 |
| కురుద్వాడి (తిరిగి) | 38 | 1-29 | చంద్రవతీనగర్ (వయా), ఉజ్జయిని | 126 | 4-72 |
| పూనా (వయా) | 115 | 4-81 | రత్లామ్, నగడా (వయా) డాకోర్ | 61 | 2-50 |
| దేహూ | 18≀ | 0-87 | ఆనంద్, గోద్రా (వయా) | 147 | 5-60 |
| అళంది | 18≀ | 0-62 | అహ్మదాబాదు | 40 | 1-51 |
| పూనా (తిరిగి) | 18≀ | 0-62 | డోల్లా, బొటోడ్, (వయా) భావనగర్ | 183 | 6-97 |
| సతారా (వయా) | 78 | 2-94 | డోల్లా (తిరిగి), తలాలా, కనిజాదియా, విబారన్‌దార్ (వయా) | 139 | 5-32 |
| సజ్జన్‌గడ్ | 14≀ | 0-75 | దెల్‌వాడా | 44 | 1-66 |
| సతారా (తిరిగి) | 14≀ | 0-75 | తలాలా (తిరిగి) | 44 | 1-66 |
| కొల్హాపూర్ | 112≀ | 4-25 | వేరవల్ (వయా) | 18 | 0-44 |
| పూనా (తిరిగి) | 196 | 7-40 | ప్రభాసపట్నము | 8≀ | 0-19 |
| బొంబాయి | 119 | 4-46 | వేరవల్ (తిరిగి) | 8≀ | 0-19 |
| నాసిక్ రోడ్డు | 117 | 4-40 | | | |
| నాసిక్ సిటీ | 5½≀ | 0-25 | | | |
| నాసిక్ రోడ్డు (తిరిగి) | 5½≀ | 0-25 | | | |
| మన్మాడ్ (వయా) | 45 | 1-73 | | | |
| కోపెర్‌గావ్ (వయా) | 26 | 0-91 | | | |

10 మైళ్లు=16 కి.మీ. ≀ బస్‌రూట్లకు గుర్తు

| క్షేత్రము పేరు | మై. | చార్జి | క్షేత్రము పేరు | మై. | చార్జి |
|---|---|---|---|---|---|
| సాన్ పూర్ (వయా) | 44 | 1-66 | ఉదయపూర్ | 69 | 2-59 |
| జునాగడ్ | 7 | 0-25 | చిత్తోర్ ఘడ్ (తిరిగి) | 69 | 2-59 |
| జటల్ సార్ (వయా) | 16 | 0-59 | అజ్మీర్ (వయా) | 116 | 4-40 |
| పోర్ బందర్ | 78 | 2-94 | పుష్కర్ | 7♦ | 0-25 |
| జటల్ సార్ (తిరిగి) | 78 | 2-94 | అజ్మీర్ (తిరిగి) | ♦ | 0-25 |
| రాజకోట్ | 47 | 1-79 | పుల్లేరా (వయా) | 49 | 1-86 |
| జాంనగర్ | 50 | 1-94 | మెర్తారోడ్డు | 93 | 3-52 |
| ద్వారక | 86 | 3-28 | జోధపురము | 64 | 2-44 |
| ఓఖాపోర్టు (వయా) | 18 | 0-65 | బికనీర్ | 161 | 6-11 |
| బేటిద్వారక | 3 | 0-31 | పుల్లేరా (తిరిగి) | 161 | 6-11 |
| ద్వారక (తిరిగి) | 18 | 0-65 | జయపూర్ | 37 | 1-44 |
| రాజకోట్ | 135 | 5-18 | భరతపూర్ | 117 | 4-40 |
| వెంకనీర్, సురేంద్రనగర్, | | | ఆగ్రాఫోర్టు | 33 | 1-29 |
| వీరుగము, కోటసాన్, | | | మధుర | 33 | 1-29 |
| మేహసానా (వయా) | | | బృందావనము | 6 | 0-25 |
| సిద్ధపూర్ | 175 | 6-69 | మధుర (తిరిగి) | 6 | 0-25 |
| ఆబూరోడ్డు (వయా) | 51 | 1-94 | ఢిల్లీ | 94 | 3-52 |
| ఆబూ | 18♦ | 0-87 | కురుక్షేత్రము | 97 | 3-67 |
| ఆబూరోడ్డు | 18♦ | 0-87 | అంబాలా (వయా) | 26 | 0-91 |
| అంబికా | 13♦ | 0-62 | చండీఘర్, సిమ్లా | 30 | 1-05 |
| ఆబూరోడ్డు (తిరిగి) | 18♦ | 0-62 | అంబాలా (తిరిగి) | 30 | 1-05 |
| పాలన్ పూర్, మార్వార్ | | | అమృతసర్ | 154 | 5-89 |
| (వయా) | 103 | 3-93 | పఠాన్ కోట్ | 67 | 2-52 |
| నాథద్వార్ స్టేషన్ | 84 | 3-16 | శ్రీనగర్ | 267♦ | 20-0 |
| నాథద్వార్ క్షేత్రము | 7♦ | 0-37 | పఠాన్ కోట్ (తిరిగి) | 267 | 20-0 |
| మావిలీ (వయా) | 10 | 0-37 | అమృతసర్ (తిరిగి) | 67 | 2-52 |
| చిత్తోర్ ఘడ్ | 45 | 1-73 | అంబాలా (తిరిగి) | 154 | 5-89 |

10 మై=16 కి.మీ.   ♦ బస్ రూట్లకు గుర్తు

| క్షేత్రము పేరు | మై. | చార్జి | క్షేత్రము పేరు | మై. | చార్జి |
|---|---|---|---|---|---|
| సహరన్‌పూర్, లక్సర్ (వయా) | 84 | 3-16 | బెనారస్‌కంటోన్మెంటు (కాశీ) | 104 | 4-00 |
| హరిద్వారము | 17 | 0-59 | గయ | 187 | 5-25 |
| హృషీకేశము | 14 | 0-50 | హౌరా | 281 | 10-71 |
| హరిద్వారము (తిరిగి) | 14 | 0-50 | నవద్వీపధామ్ | 66 | 2-52 |
| బరేలీ (వయా) | 160 | 6-11 | హౌరా (తిరిగి) | 66 | 2-52 |
| కోటగోదాం (వయా) | 62 | 2-37 | ఖుర్దారోడ్డు | 283 | 10-78 |
| బరేలీ (తిరిగి) | 62 | 2-37 | పూరీ | 27 | 0-99 |
| సీతాపూర్ (వయా) | 101 | 3-87 | ఖుర్దారోడ్డు (తిరిగి) | 27 | 0-99 |
| నైమిశారణ్యము | 24 | 0-85 | సింహాచలము | 259 | 9-85 |
| మిసిగ్రిక్ | 3 | 0-12 | వాల్తేరు | 5 | 0-19 |
| బాలాము (వయా) | 16 | 0-59 | విజయవాడ | 217 | 7-21 |
| లక్నో | 43 | 1-66 | మంగళగిరి | 8 | 0-31 |
| ఫైజాబాదు (వయా) | 80 | 2-10 | గుంటూరు | 12 | 0-44 |
| అయోధ్య | 4 | 0-19 | మైళ్ళు 7797 రైలుచార్జి | | రు239-80 |
| ఫైజాబాదు (తిరిగి) | 4 | 0-19 | ,, 987 బస్‌చార్జి | | రు 74-15 |
| అలహాబాదు | 98 | 3-74 | మొ॥ ,, 8784 మొ॥ చార్జి | | రు313-95 |

## 2. పుష్కర్, హరిద్వార, కాశీయాత్ర

| గుంటూరునుండి | మై. | చార్జి | | | |
|---|---|---|---|---|---|
| మంగళగిరి | 8 | 0-31 | నాసిక్ పట్టణము | 6≀ | 0-25 |
| విజయవాడ | 12 | 0.44 | త్ర్యంబకము | 18≀ | 0-75 |
| సికింద్రాబాదు | 227 | 8-94 | నాసిక్‌రోడ్డు (తిరిగి) | 24 | 0-85 |
| కురుద్వాడీ (వయా) | 257 | 8-61 | జల్‌గామ్ (వయా) | 235 | 8-99 |
| పండరిపురము | 33 | 1-29 | సూరత్ | 194 | 7-33 |
| కురుద్వాడీ (తిరిగి) | 33 | 1-29 | బ్రోచ్ | 37 | 1-44 |
| పూనా | 115 | 4-31 | బరోడా | 44 | 1-66 |
| బొంబాయి | 119 | 4-46 | ఆనంద్ | 19 | 0-64 |
| నాసిక్‌రోడ్డు (వయా) | 117 | 4-40 | డాకోర్ | 37 | 1-44 |
| | | | అహ్మదాబాదు | 40 | 1-51 |

10 మై.=16 కి.మీ. ≀ బస్‌రూట్లకు గుర్తు

| క్షేత్రము పేరు | మై. | చార్జి | క్షేత్రము పేరు | మై. | చార్జి |
|---|---|---|---|---|---|
| సిద్ధపూర్ | 64 | 2-44 | హృషీకేశము | 14 | 0-50 |
| మేహసాణా (వయా) అబూరోడ్డు (వయా) | 51 | 1-94 | హరిద్వారము (తిరిగి) | 14 | 0-50 |
| | | | మొరదాబాదు | 104 | 4-00 |
| అబూపర్వతము | 18* | 0-87 | బరేలీ | 56 | 2-15 |
| అబూరోడ్డు (తిరిగి) | 18* | 0-87 | బాలాము (వయా) | 125 | 4-72 |
| అంబికాజీ | 13* | 0-62 | నైమిశారణ్యము, మిశ్రిక్ | 16 | 0-59 |
| అబూరోడ్డు (తిరిగి) | 13 | 0-62 | బాలాము (తిరిగి) | 16 | 0-59 |
| మార్వార్ (వయా) కాంక్రోలీ | 206 | 7-87 | లక్నో | 48 | 1-66 |
| | | | ఫైజాబాద్ (వయా) | 80 | 3-01 |
| నాథద్వారా | 9 | 0-31 | అయోధ్య | 4 | 0-19 |
| ఉదయపూర్ | 24 | 0-85 | ఫైజాబాద్ (తిరిగి) | 4 | 0-19 |
| మావులీ (వయా) చిత్తోర్ ఘడ్ | 45 | 1-78 | అలహాబాద్ | 98 | 3-74 |
| | | | కాశీ | 104 | 4-00 |
| అజ్మీర్ (వయా) | 115 | 4-40 | గయ | 137 | 5-25 |
| పుష్కర్ | 7* | 0-25 | హౌరా | 281 | 10-71 |
| అజ్మీర్ (తిరిగి) | 7* | 0-25 | ఖుర్దారోడ్డు (వయా) పూరీ | 310 | 11-80 |
| ఫుల్లేరా, వయా జయపూర్ | 77 | 2-66 | ఖుర్దారోడ్డు (తిరిగి) | 27 | 0-99 |
| ఆగ్రా | 150 | 5-75 | సింహాచలము | 259 | 9-85 |
| మధుర | 38 | 1-44 | వాల్తేరు | 5 | 0-19 |
| బృందావనము | 6 | 0-25 | రాజమహేంద్రవరము | 125 | 4-72 |
| మధుర (తిరిగి) | 6 | 0-25 | విజయవాడ | 92 | 3-45 |
| ఢిల్లీ | 94 | 3-52 | గుంటూరు | 20 | 0-72 |
| కురుక్షేత్రము | 97 | 3-67 | మైళ్ళు 4584 రైలుచార్జి | | రు138-71 |
| అంబాలా 26, సహారన్ పూర్ 51, లక్సర్ (వయా) 33, హరిద్వారము(17, | 127 | 4-80 | ,, 87 బస్ చార్జి | | రు 3-86 |
| | | | మొ॥ ,, 4671 మొ॥ చార్జి | | రు144-57 |

10 మైళ్ళు=16 కి.మీ.  * బస్ రూట్లకు గుర్తు

## 3. పండరిపుర, హరిద్వార, కాశీయాత్ర

| క్షేత్రము పేరు | మైళ్ళు | చార్జి | క్షేత్రము పేరు | మైళ్ళు | చార్జి |
|---|---|---|---|---|---|
| గుంటూరునుండి | | రు.న.పై. | అంబాలా | 26 | 0-91 |
| మంగళగిరి | 8 | 0-31 | సహారన్‌పూర్, లక్సర్ వయా | 84 | 3-16 |
| విజయవాడ | 12 | 0-44 | హరిద్వారము | 17 | 0-59 |
| హైదరాబాద్, సికింద్రాబాద్ | 227 | 8-61 | హృషీకేశము | 14 | 0-50 |
| వాడి (వయా) | 119 | 7-55 | మొరాదాబాదు | 104 | 4-00 |
| బిజాపూర్ | 51 | 1-94 | బరేల్లీ (వయా) | 56 | 2-15 |
| వాడి (తిరిగి) | 51 | 1-94 | సీతాపూర్ (వయా) | 101 | 3-87 |
| కురుద్వాడీ (వయా) | 58 | 2-28 | నైమిశారణ్యము, మిసిరిక్ | 24 | 0-85 |
| పండరిపురం | 33 | 1-29 | బాలాము (వయా) | 16 | 0-59 |
| కురుద్వాడి (తిరిగి) | 33 | 1-29 | లక్నో | 43 | 1-66 |
| పూనా | 115 | 4-31 | ఫైజాబాద్ (వయా) | 80 | 3-01 |
| బొంబాయి | 119 | 4-46 | అయోధ్య | 4 | 0-19 |
| నాసిక్ రోడ్డు (వయా) | 117 | 4-40 | ఫైజాబాద్ (తిరిగి) | 4 | 0-19 |
| నాసిక్ నగరము | 5¼ | 0-25 | అలహాబాద్ | 98 | 3-70 |
| త్ర్యంబకేశ్వర్ | 18[illegible] | 0-75 | బెనారస్ (కాశీ) | 104 | 4-04 |
| నాసిక్ రోడ్డు (తిరిగి) | 18[illegible] | 0-75 | గయ | 137 | 5- 5 |
| మన్మాడ్ (వయా) | 45 | 1-73 | హౌరా, (కలకత్తా) | 281 | 10-71 |
| అజంతా, ఎల్లోరా | 160[illegible] | 5-00 | భువనేశ్వరము | 272 | 10-85 |
| మన్మాడు (తిరిగి) | 45 | 1-73 | ఖుర్దారోడ్డు (వయా) | 11 | 0-37 |
| భుసావల్, ఖండ్వా, ఇటార్సీ (వయా) హోషంగాబాదు | 368 | 14-02 | పూరి | 27 | 0-99 |
| ఝాన్సీ | 226 | 8-58 | ఖుర్దారోడ్ (తిరిగి) | 27 | 0-99 |
| ఆగ్రా | 133 | 5-10 | సింహాచలము | 259 | 9-85 |
| మధుర, బృందావనము | 33 | 1-29 | వాల్తేరు | 5 | 0-19 |
| ఢిల్లీ | 89 | 3-38 | రాజమహేంద్రవరము | 125 | 4-73 |
| కురుక్షేత్రము | 97 | 3-74 | విజయవాడ | 92 | 3-45 |
| | | | గుంటూరు | 20 | 0-72 |

మైళ్ళు 4090 రైలుచార్జి రు 121-90

,, 201½ బస్సుచార్జి రు11-25

మొ॥,, 4291½ మొ॥ చార్జి రు 128-15

10 మై.=16 కి.మీ.

శ్రీ బల్గూట్లకు [illegible]

## 4. హరిద్వార్, కాశీయాత్ర

| క్షేత్రము పేరు | మై. | చార్జి |
|---|---|---|
| గుంటూరునుండి | | రు. న.పై. |
| మంగళగిరి | 8 | 0-81 |
| విజయవాడ | 12 | 0-44 |
| డోర్నకల్ భద్రాద్రి చలంరోడ్డు (వయా) | 111 | 4-18 |
| భద్రాచలము | 30* | 1-18 |
| భద్రాచలంరోడ్డు (తిరిగి) | 30* | 1-13 |
| వరంగల్ | 58 | 2-23 |
| కాజీపేట (వయా) | 6 | 0-25 |
| వార్ధా | 229 | 8-67 |
| నాగపూర్ | 48 | 1-79 |
| రామ్‌టేక్ | 8 | 0-31 |
| నాగపూర్ (తిరిగి) | 8 | 0-31 |
| ఇటార్సి | 186 | 7-04 |
| హోషంగాబాద్ | 12 | 0-44 |
| భూపాల్ (వయా) | 45 | 1-78 |
| ఉజ్జయినీ | 114 | 4-31 |
| భూపాల్ (తిరిగి) | 114 | 4-31 |
| సాంచీ | 28 | 0-99 |
| భీల్సా | 6 | 0-25 |
| ఝాన్సీ | 147 | 5-60 |
| ఆగ్రా | 138 | 4-10 |
| మధుర | 33 | 1-29 |
| బృందావనము | 6 | 0-25 |
| మధుర (తిరిగి) | 6 | 0-25 |
| ఢిల్లీ | 94 | 3-52 |
| కురుక్షేత్రము | 97 | 3-67 |
| అంబాలా (వయా) సహా | | |
| రిస్‌పూర్ (వయా) | | |
| లక్సర్ (వయా) | | |
| హరిద్వార్ | 111 | 4-18 |
| హృషీకేశము | 14 | 0-50 |
| హరిద్వార్ [తిరిగి] | 14 | 0-50 |
| మొరాదాబాద్ (వయా) | 104 | 4-04 |
| బరేల్లి (వయా) | 56 | 2-15 |
| బాలాము (వయా) | | |
| నైమిశారణ్యము | 101 | 3-87 |
| బాలాము (తిరిగి) | 16 | 0-55 |
| లక్నో | 43 | 1-66 |
| ఫైజాబాద్ (వయా) | 80 | 3-10 |
| అయోధ్య | 4 | 0-19 |
| ఫైజాబాద్ (తిరిగి) | 4 | 0-19 |
| అలహాబాద్ | 93 | 3-52 |
| బెనారిస్ (కాశీ) | 104 | 4-00 |
| గయ | 137 | 5-25 |
| హౌరా | 281 | 10-71 |
| ఖుర్దారోడ్డు(వయా)పూరీ | 310 | 11-80 |
| ఖుర్దారోడ్డు (తిరిగి) | 27 | 0-99 |
| సింహాచలము | 259 | 9-85 |
| వాల్తేరు | 5 | 0-19 |
| రాజమహేంద్రవరము | 125 | 4-72 |
| విజయవాడ | 92 | 3-45 |
| గుంటూరు | 20 | 0-72 |

మైళ్ళు 3509 రైలుచార్జి రు104-46

,, 64 బస్‌చార్జి రు 2-26

మొ॥ ,, 3573 మొ॥చార్జి రు106-72

10 మై=16 కి.మీ.     * బస్‌రూట్లకు గుర్తు

## 5. కాశీ, జగన్నాథయాత్ర

| క్షేత్రము పేరు | మైళ్ళు | చార్జి | క్షేత్రము పేరు | మైళ్ళు | చార్జి |
|---|---|---|---|---|---|
| గుంటూరునుండి | | రు.న.పై. | చిత్రకూటము, హార్పల్ | | రు.న.పై. |
| మంగళగిరి | 8 | 0-31 | పూర్, ఝాన్సీ | 181 | 6-90 |
| విజయవాడ | 12 | 0-44 | మణిక్‌పూర్ (తిరిగి) | 181 | 6-90 |
| డోర్నకల్, భద్రా | | | అలహాబాద్ | 68 | 2-37 |
| చలమురోడ్డు (వయా) | 111 | 4-18 | అయోధ్య | 84 | 3-16 |
| భద్రాచలము | 80 ( | 1-18 | జౌన్‌పూర్ (వయా) కాశీ | 117 | 4-40 |
| భద్రాచలమురోడ్డు(తిరిగి) | 80 ( | 1-18 | గయ | 137 | 5-25 |
| డోర్నకల్ (తిరిగి) | 24 | 0-85 | హౌరా | 281 | 10-71 |
| ఖాజీపేట (వయా) | 59 | 2-23 | ఖుర్దారోడ్డు (వయా) | 283 | 10-78 |
| వార్ధా | 229 | 8-67 | పూరీ | 27 | 0-99 |
| నాగపూర్ | 48 | 1-79 | ఖుర్దారోడ్డు (తిరిగి) | 27 | 0-99 |
| రామ్‌టేక్ | 8 | 0-31 | సింహాచలము | 259 | 9-85 |
| నాగపూర్ (తిరిగి) | 8 | 0-31 | వాల్తేరు | 5 | 0-19 |
| ఇటార్సీ (వయా) | 186 | 7-04 | రాజమహేంద్రవరము | 125 | 4-72 |
| హోషంగబాద్ | 12 | 0-44 | విజయవాడ | 92 | 3-45 |
| ఇటార్సీ (తిరిగి) | 12 | 0-44 | గుంటూరు | 20 | 0-72 |
| జబల్‌పూర్ | 152 | 5-82 | మైళ్ళు 2935 రైలుచార్జి | | 88-70 |
| | | | ,, 60 బస్‌చార్జి | | 2-36 |
| మణిక్‌పూర్ (వయా) | 161 | 6-11 | మొ॥,, 2995 మొ॥ చార్జి రు | | 91-06 |

10 మైళ్ళు=16 కి.మీ. ( బస్‌రూట్లకు గుర్తు

☞ ఇందలి రైలు, బస్సుచార్జీలు ఎప్పటికప్పుడు మారుచుందురు; గాన నివి యించుమించుగ నున్నట్లు గ్రహించవలెను.

కైలాస్, బదరి, కేదార్, గంగోత్రి మొ॥ వెళ్లునప్పుడు చివరి మకాములలో (Last camps) లో Post offices లేనిచో, P.O. గల చోటినుండియే ముందుగ ఇంటికి నీవిధముగ వ్రాయవలయును — "నేను పోస్టాఫీసు లేనిప్రదేశములకు వెళ్ళుచున్నానుగాన 10 లేక 15 దినములవరకు ఉత్తరాలు వ్రాయుటకు వకాశముండదు. భయపడవలదు" అని ముందుగనే యుత్తరములు వ్రాయవలెను. అచ్చట పోష్టుమాష్టరు C/o. అడ్రసు యిచ్చి వచ్చిన ఉత్తరములు నిలుపుమని చెప్పి తిరిగివచ్చి ఉత్తరములను చూడవచ్చును.

## యాత్రలకు కాగల ఖర్చుల వివరము

ఖర్చులు వ్యక్తులపై ఆధారపడియుండును. కొందరు మిక్కిలి తక్కువ ఖర్చుతో సర్దుకొందురు. కొందరు విరివిగ ఖర్చుచేయుదురు. వారివారి స్వభావమునుబట్టి, ధనమునుబట్టి యుండును. ఇచ్చట సర్వసామాన్యముగ తప్పనిసరి ఖర్చులు మాత్రము గుర్తింపబడినవి. వానినిబట్టి యెవరివీలు ననుసరించి వారు ఖర్చుచేసికొనవచ్చును.

ఉత్తరదేశము :-

8784 మైళ్ళ ప్రయాణము, సామాన్యమైన వ్యక్తికి అగుఖర్చు రోజుకు సగటున

| | | | | |
|---|---|---|---|---|
| సగటున | రోజుకు | రైలు | ఖర్చులు | రూ 2-50 |
| ,, | ,, | బండి | ,, | ,, 0-50 |
| ,, | ,, | భోజన | ,, | ,, 1-50 |
| ,, | ,, | సామానుకొనుటకు | | ,, 2-00 |
| ,, | ,, | తీర్థవిధికి | | ,, 2-00 |
| ,, | ,, | దేవాలయ, ధర్మములకు | | ,, 1-50 |
| | | | మొత్తము | 10-00 |

ఇది యుత్తరదేశము వెళ్ళివచ్చినయొక యాత్రికుని యనుభవము.

ఉత్తర దక్షిణదేశయాత్ర అన్ని క్షేత్రములు :-

| | | | |
|---|---|---|---|
| ఉత్తరదేశము రైలుప్రయాణము | 8784 | మైళ్ళు | రూ 240-00 |
| దక్షిణదేశము ,, | 2500 | ,, | 80-00 |
| ఉత్తరదక్షిణదేశములలో మోటారుప్రయాణము | 700 | మైళ్లు | 60-00 |

| | |
|---|---|
| బండ్లమీద 350 మైళ్ళు | రూ. 25-00 |
| కాలినడక 260 మైళ్ళు | |
| స్టేషనులనుండి యాత్రాస్థలములకు బసలోనికి బండ్లబాడుగ | 50-00 |
| స్టేషనులలో లగేజిమోయు పోర్టర్లకు | 30-00 |
| హైపరిదేశములలో యాత్రచేయుటకు 6 మాసములైన పట్టును, గాన భోజనమునకు దినమునకు రూ. 1-00 | |
| చొప్పున (ఒకపూట మాత్రమే) | 200-00 |
| దానధర్మములు, కానుకసుఫులకు | 150-00 |
| తీర్థవిధులు, అన్నశ్రాద్ధములు | 125-00 |
| ఉత్తర, దక్షిణయాత్రల కన్నివిధములైన ఖర్చులు మొత్తము | 1000-00 |

కైలాసయాత్ర :-

ఆల్మోరానుండి కైలాస, తీర్థపురి, మానససరోవరములను దర్శించి తిరిగి ఆల్మోరా చేరుటకు 581 మై. 2 మాసములు పట్టును.

| | |
|---|---|
| దినమునకు భోజనము రూ. 1 చొ॥ | 60-00 |
| గుడ్డలకు | 50-00 |
| అచ్చటికూలీలకు బహుమానములు | 12-00 |
| గుడారము అద్దె (గర్బ్యాంగునుండి) | 10-00 |
| సామానుల మోతకు అద్దె - యాక్ జంతువుమీద | 100-00 |
| చిల్లర ఖర్చులు | 18-00 |
| మొత్తము రూ. | 250-00 |

ఈ ప్రయాణపు ఖర్చులు రూ 250 నుండి రూ 800/- వరకు యాత్రికుల స్వభావమునుబట్టి పెరుగుచుండును. దీనినే ఒకసాధువు రూ. 60/- ఖర్చుతోను, మరియొకస్వామి రూ. 150/- ఖర్చుతోను చేసివచ్చినట్లు వారి అనుభవమును తెలిపిరి. సామాను లేకుండగాని, ఉన్నచో వారే మోయుకొనుచో చార్జీలు తగ్గును. ఇవి ఒకానొకనాటి రేట్లననుసరించి యీయబడినవి. అవి మారుచుండును. దానిని సుమారుగ చూచుకొని తగినంత డబ్బు ఉంచుకోవలెను.

## బదరీయాత్రఖర్చులు :

| | |
|---|---|
| హృషీకేశమునుండి బదరీఆలయమువరకు బస్సులు రాను పోను రూ. | 59-00 |
| దస్తూలు | 35-00 |
| భోజనము 15 రోజులకు | 25-00 |
| కూలీ రైల్వేమజుగునకు | 35-00 |
| తీర్థవిధులు పొందవలెనవానికి | 15-00 |
| మొత్తము | 164-00 |

## దక్షిణదేశ యాత్ర :-

కన్యాకుమారి వరకు వైష్ణవదివ్యదేశములు సేవించిన యొక భక్తుని యనుభవము.

| | |
|---|---|
| రైలుచార్జీలు | 95-00 |
| అర్చన, బస్సు, భోజనము వగైరా ఖర్చులు | 52-00 |
| దివ్యదేశములకు యాత్రకే అయిన మొత్తము ఖర్చు | రూ. 147-00 |

## హిమాలయపర్వతయాత్రల ప్రయోజనము :

1. శరీరములోని అనవసరపదార్థమును తీసివేసి, సన్నగను, చురుకుగను, అందముగను నుండులాగున చేయును.
2. శరీరములో నున్న కొద్దిపాటి జబ్బులను నివారించును.
3. రక్తమును శుద్ధిపరచి నూతనరక్తమును తయారుచేయును.
4. హృదయము, ఊపిరితిత్తులను దృఢపఱచును.
5. మానసికానందాభివృద్ధి నొనరించును.
6. యాత్రగావించి తిరిగివచ్చినప్పటినుండి నూతనోత్సాహముతో, చుఱుకుగ, స్వకార్యముల నొనరించు శక్తిని కలిగించును.
7. ఆరోగ్యముకొఱకు సం॥లో ఒకమాసమైనను హిమాలయములలో యాత్ర గావించినచో సంపూర్ణారోగ్యమును గూర్చును.
8. ఒక్కసారి యాత్రగావించిన దానిఅనుభవముతో యాత్రికుడు మరల యాత్రగావింపవలెనను దైవభక్తివిశ్వాసములను స్థిరపఱచును.

# మే లు కొ ను ము !

ఆర్యా,

భగవన్నామము పరమ పవిత్రమైనది. మహత్తర శక్తివంతమైనది. కల్యాణప్రదమైనది. మానవుని శారీరక, మానసిక ఆధ్యాత్మికాభివృద్ధి నొందించును. మరుగుపడియున్న ఆత్మతత్త్వమును వ్యక్తపరచును. సత్యము, అహింస, ఆస్తికత, శాంతి స్వధర్మనిర్వహణ, భక్తి, జ్ఞానాది దివ్యలక్షణముల నభివృద్ధి పరచును. సర్వజనులయందు సుహృద్భావము పరస్పరప్రేమాదులు పెంపొందించును. ఆదిభౌతిక, ఆదిదైవిక, ఆధ్యాత్మిక తాపములనెల్ల సమయించును. క్రమముగా అమూల్యమగు మానవజీవిత పరమావధియగు శాశ్వతానంద (మోక్ష) ప్రాప్తి కలిగించును. అందులకు ప్రహ్లాద ఆంజనేయ, వాల్మీకి, చైతన్య తుకారాం, కబీరుదాసు, రామదాసు, గాంధీజీ, మొదలగు మహనీయుల జీవితములే సాక్షి.

(1) వ్యక్తిపరిణామముపై, ప్రపంచ పరిణామము ఆధారపడియున్నది. కావున ప్రతివ్యక్తియు నైతిక, ధార్మిక శాస్త్ర విధిత పథమున నడచుటకు యత్నింపవలెను. పరమ పవిత్రమగు భగవన్నామమును జపించుటకు దీక్షవహించవలెను. కోట్లుగా భగవన్నామమును లిఖింపవలెను. సర్వవేళల ఆ పవిత్రనామమును స్మరింపవలెను. ఉచ్చైస్స్వరముతో కీర్తింపవలెను. శరీరమును మరచి ఆనందరసాబ్ధిని నోలలాడువరకు ఈభగవన్నామ సాధనను వదలి పెట్టరాదు.

(2) ప్రతి గ్రామమునందు కనీసము 5 గురు సభ్యులతో సంకీర్తన సంఘములను నెలకొల్పుడు. ఇందు వారమున కొకసారి సమావేశమై సమిష్టిప్రార్థన. సంకీర్తన, సద్గోష్ఠి, జరుపుచుండుడు మీగ్రామమున లోగడనే భజనసంఘము గాని, మఠముగాని, ఆశ్రమముగాని యేర్పడియున్నచో అందరు ఉత్సాహముతో అందుచేరి కృషిచేయుడు. ★

# శ్రీ సీతారామనామ సంకీర్తన సంఘము, (రిజిష్టర్డు)
# శ్రీరామనామక్షేత్రము, గుంటూరు.

ఉదార మహాశయా !

గుంటూరుపట్టణమున అగ్రహారములో 1926 సం॥నుండి నైతిక, ధార్మిక, భక్తి, జ్ఞాన ప్రచారమును మానవసేవయు చేయుచు ఆంధ్రప్రదేశమంతటను వ్యాప్తమై యున్నట్టియు, భారతదేశమునగల అనేకమంది మహనీయుల ఆదరణాభిమానములు పొందినట్టియు శ్రీ సీతారామ నామసంకీర్తన సంఘము (రిజిష్టర్డు) అను సంస్థను, సుస్థాపితమైన శ్రీరామనామ క్షేత్రమును తమరు స్వయముగా దర్శించియే యుందురు. లేక కనీసము కర్ణాకర్ణికగా వినియైన యుందురు.

ఇచ్చట 1937 సం॥ న ప్రారంభింపబడి నేటివరకు ఆపుదల లేకుండ అఖండహరినామసంకీర్తన జరుపబడుచున్నది. షుమారు 460 కోట్ల శ్రీరామనామము భక్తులచే లిఖింపబడి శ్రీరామ కోటిస్థంభమున ఉంచి అర్చింపబడుచున్నది. భారతదేశమున ప్రఖ్యాతిగణించిన మహాపురుషుల తైలచిత్రములు అలంకరింపబడి వారి జయంతి ఉత్సవములు జరుపబడుచున్నవి. అనేక ఉత్తమ ఆధ్యాత్మిక గ్రంథములు ప్రకటింపబడినవి. భారత తీర్థయాత్రలను వివరించు "యాత్రామార్గదర్శి" అను గ్రంథము ఆంగ్లప్రతులు ఆమెరికా, రష్యా ఐరోపా మొదలగు విదేశములలో విశేషవ్యాప్తినొంది సంఘకీర్తిని కొనయాడబడుచున్నది. కర్మ, భక్తి, భగవన్నామ, జ్ఞాన, ప్రబోధకరమగు "మోక్షసాధని" అను ఆధ్యాత్మిక సచిత్రమాసపత్రిక 1940 నుండి ప్రతి నెల ప్రకటింపబడుచున్నది. నూతనముగా 'Path Divine' అను ఆంగ్ల మాస పత్రిక ప్రకటింపబడుచున్నది. శబ్ద విస్తర్ణయంత్రములు

ఏర్పాట్లుగల సొంత మోటారుశకటమున గ్రామాంతరములందు అనేక శాఖాసంఘములు స్థాపింపబడి యథాశక్తి ప్రచారము గావింపబడుచున్నది. మోక్షాసక్తులగువారికి జపధ్యానాదులందు ఆధ్యాత్మిక సాధనయందు శిక్షణనొసంగబడుచున్నది. అవకాశము కొలది బీదలకు అన్నవస్త్రదానములు గావింపబడుచున్నవి. వైద్యశాల నిర్మింపబడి అందు నిత్యము బీదలకు ఉచితముగా మందులు, నొసంగబడుచున్నవి. ఈకార్యక్రమములన్నియు షుమారు 7 యకరముల విస్తీర్ణముగలిగి, అనేక వాపీ, కూప, తటాకములు, పుష్పవనములు, శ్రీ కోదండరామ ఆంజనేయాది సుందరమందిరములు, వసతి గృహము వివిధ కార్యాలయములు, సంపూర్ణ రామాయణ విగ్రహములచే అలంకరింపబడిన శ్రీకోదండరామ శ్రవణసదనము, కల్యాణసదనములచే అతిసుందరమును, అనుపమానమును పవిత్రమునగు "శ్రీ రామనామ క్షేత్రము"న జరుపబడుచున్నవి.

కావున వివరములు కనుగొని సాధనశాఖ, దాత, పాలక సభ్యులుగాచేరియు, లక్ష్మీసంపన్నులైనవారు ద్రవ్య సహాయముచేసియు, మహాత్ములగువారు తగిన సలహాలను ఆశీర్వాదముల నొసంగియు ఈసంస్థ పురోభివృద్ధికి తోడ్పడ సవినయముగా ప్రార్థించుచున్నాము.

గుంటూరు,
15-8-1967.
ఇట్లు,
శ్రీ సీతారామనామ సంకీర్తన సంఘ సభ్యులు.

షరా :- శ్రీరామకోటి లేఖనగ్రంథములు, దినచర్యాఫారములు దరఖాస్తుఫారములు ఉచితము. ఆఫీసువేళలు : ఉ. 7-30 నుండి 11-30 వరకు సా. 2-30 నుండి 7-00 వరకు. దైవదర్శనవేళలు : ఉ.గం.7-30 నుండి 11- 0 వరకు. సా. గం. 4-00 నుండి గం. 8-00 వరకు.

# శ్రీ సీతారామనామ సంకీర్తన సంఘము, [రిజిష్టర్డు]

## శ్రీరామ నామక్షేత్రము, గుంటూరు-4 :: ఫోన్ నెం. 254

### ఆధ్యాత్మిక గ్రంథములు

| | |
|---|---|
| Pilgrim's Travel Guides (Eng.) North | Rs. 6-50 |
| South | 5-00 |
| * యాత్రామార్గదర్శి ఉ.భా. | రు6-50 |
| • ,, ద. భా. | 5-00 |
| చైతన్యచరితావళి (బైండు) | 8-00 |
| శ్రీరామపూజ (6వ ముద్రణ) | 1-50 |
| భక్తనరసింహమెహతా | 1-50 |
| నామసంకీర్తన (పీఠికతో) | 1-25 |
| శ్రీమద్భగవద్గీత (తాత్పర్యముతో) | 1-25 |
| రామనామము (గాంధిగారిచే) | 1-00 |
| ఆధ్యాత్మిక సాధనక్రమము | 1-00 |
| రామగీత | 1-00 |
| హిమాచల యాత్రామార్గదర్శి | 1-00 |
| భక్తజీవనము | 0-75 |
| నామసంకీర్తన మహిమ | 0-75 |
| ముకుందమాల | 0-75 |
| నామసంకీర్తన (చిన్నది) | 0-65 |
| మానసబోధ | 0-50 |
| ప్రణవప్రభావము | 0-50 |
| ప్రభాత, పవళింపుసేవలు | 0-50 |
| తగణోపాయము | 0-50 |
| బ్రహ్మచర్యము | 0-40 |
| LIFE DIVINE (ఇంగ్లీషు) | 0-40 |
| శ్రీరామనామప్రభావము | 0-37 |
| శ్రీరామపటలము | 0-37 |
| శ్రీరామపూజ (చిన్నది) | 0-30 |
| సాధక గురువులు | 0-30 |
| శివాజీ-సమర్థరామదాసు | 0-25 |
| శ్రీరామకోటి లేఖనమహాత్మ్యం | 0-25 |
| తత్త్వత్రయము | 0-19 |
| సంకీర్తనరామాయణము | 0-15 |
| శ్రీరామగుణసంకీర్తన | 0-18 |
| నిత్యజపగీతా | 0-18 |

### సాధనసామాగ్రి

| | |
|---|---|
| కార్పెట్ ఆసనము 4-50, | 4-00 |
| నామతోరణం (శంఖు, చక్రం) | 1-25 |
| పండరిచిరుతలు 6" 1-75, 4" | 1-25 |
| అచ్చ తులసిమాల | 1-00 |
| కాశీదర్భాసనము | 1-50 |
| శ్రీరామకోటి (లక్ష) | 0-75 |
| మూలవిరాట్ (త్రివర్ణపటం) | 0-25 |

☞ రు 1-00 లోపు ఆర్డర్లు వి. పి. ద్వారా పంపబడవు. వానిఖరీదు, పోష్టుఖర్చులు ముందుగా M.o. ద్వారాపంపిన పోష్టుద్వారా పంపబడును.

1. *Approved for Public and School Libraries. Dis No. 4010/54. 22-11-54. •2. Dis No. 11156. 5-4-56.

---

**మోక్ష సాధని** ఆధ్యాత్మిక మాసపత్రిక సం॥ చందా రూ 3-50

**PATH DIVINE** Yearly Subscription Rs. 4-00

---

శాంతిశ్రీ ప్రెస్, అగ్రహారము, గుంటూరు - 4. 8-67 10,000 కా.

UNIVERSITY OF HYDERABAD.
A.B.H
LIBRARY.

**UNIVERSITY OF HYDERABAD LIBRARY**

Acc. No. T 541

Call No. 910.202 V55Y

Author వెంకటేశ్వర్లు, రాంగం

Title యాత్రా మార్గదర్శి

| Due on | Borrower's Signtaure | Returned on |
|---|---|---|